# చరిత్ర

## భారత స్వాతంత్రోద్యమం, 1857 - 1947

ఖండాలు : I - III

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్
2003

BRAOU

# పరిచయం

అనాదినుండి ప్రఖ్యాతి గాంచిన భారతదేశ సంస్కృతీ చరిత్రలో, అనేక ముఖ్యఘట్టాలు కనిపిస్తాయి. అన్నింటికన్నా ఎక్కువ ప్రాముఖ్యం వహించిన ఘట్టం, ఆధునిక కాలంలో భారత స్వాతంత్రోద్యమం. అహింస, సత్యాగ్రహం ముఖ్య సాధనాలుగా సాగిన భారత స్వాతంత్రోద్యమం, ప్రపంచ చరిత్రలో ఆధునిక శకంలోని అన్ని అభ్యుదయ లక్షణాలకు ప్రతీకగా నిలిచి, ప్రపంచ ఉద్యమాలన్నింటిలోనూ, ఒక ప్రత్యేక విశిష్టతను సంతరించుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ తన భారత దర్శిని (Discovery of India) లో "ప్రపంచంలోని ఏ ఇతర జాతీయోద్యమాలు దీనికి సాటిరావు" అన్నమాటలు అక్షరాలా నిజం.

వ్యాపార నిమిత్తమై భారతదేశానికి వచ్చి, క్రమక్రమంగా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకున్న బ్రిటీష్‌వారి పాలన 1757 లోనే ప్రారంభమైనా, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన పోరాటం, 1857 తిరుగుబాటు రూపంలో ఆరంభమైంది. బ్రిటీష్ వారి పాలనా పద్ధతులు, భారతీయుల్లో జాతీయతా భావాల ఆవిర్భావానికి దారితీసి, మౌలిక, నైతిక, మేధోపరమైన, ఆర్థిక, రాజకీయ మార్పులను కలుగచేసి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతీయులను సుసంఘటితం చేశాయి. భారత స్వాతంత్రోద్యమం ఒక్క స్వపరిపాలనాధికారం కోసమేకాక, నవభారత నిర్మాణానికి కూడా పునాదులను వేసింది.

చరిత్రలో ప్రథమ సంవత్సర స్నాతకోత్తర పాఠ్యాంశాలను అధ్యయనం చేసే డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు 'భారత స్వాతంత్రోద్యమం, 1857-1947' ఒక కోర్స్‌గా రూపొందించబడింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో సంభవించిన మార్పులకు ప్రాధాన్యతనిస్తూ, భారత స్వాతంత్రోద్యమంలోని వివిధ ఘట్టాలను, దశలను విశ్లేషించడం జరిగింది.

ఈ కోర్స్‌లో మొత్తం ఐదు ఖండాలు, ఇరవైనాలుగు భాగాలున్నాయి. పఠనా సౌలభ్యంకోసం, దీనిని రెండు పుస్తకాలుగా ముద్రించడమైంది. మొదటి పుస్తకంలో, మొదటి మూడు ఖండాలకు సంబంధించిన పన్నెండు భాగాల వివరణ ఉంది. వీటిలో, భారత స్వాతంత్రోద్యమానికి భూమికగా నిలచిన 1857 తిరుగుబాటు, జాతీయతావాద ఆవిర్భావం, సాంఘిక, మత సంస్కరణోద్యమాలు, 1905 నుండి 1918 వరకు జరిగిన స్వదేశీ, హోంరూల్ ఉద్యమాలను గురించి, విపులంగా చర్చించడం జరిగింది. రెండో పుస్తకంలో, చివరి రెండు ఖండాలకు చెందిన పన్నెండు భాగాలను పొందుపర్చడమైంది. వీటిలో, 1919 నుండి మహాత్మాగాంధీ సారధ్యంలో సాగిన వివిధ స్వాతంత్రోద్యమ ఘట్టాలు, విప్లవ వీరుల వీరోచిత పోరాటాలు, రాజ్యాంగ సంస్కరణలు, క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటీష్ వారి రాయబార వైఫల్యాలు, చివరగా, స్వదేశీ సంస్థానాల్లో ప్రజా ఉద్యమాలను గురించిన విశ్లేషణ ఉంది. వీటి అధ్యయనం ద్వారా, ఉత్సాహాన్నీ, స్ఫూర్తినీ కలిగించే భారత స్వాతంత్రోద్యమ స్వరూపాన్నీ, వివిధ ఘట్టాలను గురించీ, విద్యార్థులకు సరైన అవగాహన ఏర్పడుతుందని ఆశిస్తున్నాం.

ప్రఖ్యాతిగాంచిన భారత స్వాతంత్రోద్యమ చరిత్రతో పాటు, ఆనాటి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల గురించి, విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకునేందుకు ఈ పాఠ్యభాగాలు తోడ్పడగలవని విశ్వవిద్యాలయం ఆశిస్తూంది.

# విషయక్రమం


పుట నెం.

**ఖండం - I : 1857 తిరుగుబాటు**

భాగం - 1 : బ్రిటీష్ పాలనకు ప్రతిఘటన - 1857 పూర్వపు తిరుగుబాట్లు ... 3

భాగం - 2 : 1857 తిరుగుబాటు; కారణాలు, స్వభావం, ఫలితాలు ... 26

**ఖండం - II : జాతీయతావాద ఆవిర్భావం**

భాగం - 3 : బ్రిటీష్ ఆర్థిక విధానాలు, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలపై ప్రభావం ... 51

భాగం - 4 : పాశ్చాత్య విద్య, భావాల ప్రభావం ... 71

భాగం - 5 : నూతన సామాజిక వర్గాల ఆవిర్భావం ... 92

భాగం - 6 : సాంఘిక, మత సంస్కరణోద్యమాలు ... 119

భాగం - 7 : వార్తాపత్రికల వ్యాప్తి ... 163

**ఖండం - III : జాతీయోద్యమం, 1905 - 1918**

భాగం - 8 : అతివాద యుగావిర్భావం ... 182

భాగం - 9 : స్వదేశీ ఉద్యమం ... 201

భాగం - 10 : విప్లవోద్యమంలో ఉగ్రవాదుల పాత్ర-పూర్వరంగం ... 219

భాగం - 11 : మతతత్వ ఆవిర్భావం ... 244

భాగం - 12 : హోంరూల్ ఉద్యమం ... 266

పాఠ్యప్రణాళిక

మాదిరి పరీక్షా పత్రం

అభ్యాసాలు




BRAOU

# భాగం-1 : బ్రిటీష్ పాలనకు ప్రతిఘటన - 1857 పూర్వ తిరుగుబాట్లు

విషయక్రమం


1.0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 తిరుగుబాట్లకు కారణాలు

- 1.2.1 రాజకీయ కారణాలు
- 1.2.2 ఆర్థిక కారణాలు
- 1.2.3 గిరిజనుల అసంతృప్తి

1.3 సివిల్ తిరుగుబాట్లు

- 1.3.1 కేరళవర్మ తిరుగుబాట్లు (1793-97, 1800-1805)
- 1.3.2 విజయరామరాజు తిరుగుబాటు (1794)
- 1.3.3 వేలుతంపి తిరుగుబాటు (1809)
- 1.3.4 సన్యాసుల తిరుగుబాటు (1763-1800)
- 1.3.5 ఒరిస్సాలో పాయికుల తిరుగుబాటు (1817-18)
- 1.3.6 గడ్కారి తిరుగుబాటు (1844)
- 1.3.7 దయారామ్ తిరుగుబాటు (1814-17)

1.4 గిరిజన తిరుగుబాట్లు

- 1.4.1 కోల్ గిరిజనుల తిరుగుబాటు (1831-32)
- 1.4.2 ఖోండ్‌ల తిరుగుబాటు (1846)
- 1.4.3 సంథాల్ తిరుగుబాటు (1855-56)

1.5 సిపాయిల తిరుగుబాట్లు

- 1.5.1 విశాఖపట్టణం సిపాయి తిరుగుబాటు (1780)
- 1.5.2 వెల్లూరు తిరుగుబాటు (1806)
- 1.5.3 బారక్‌పూర్ సిపాయిల తిరుగుబాటు (1824)


BRAOU

### 1.2.1 రాజకీయ కారణాలు

1857కు పూర్వం జరిగిన తిరుగుబాట్లకు ముఖ్య కారణం, రాజకీయ అసంతృప్తి. ఈ రకమైన అసంతృప్తిని పొందిన వర్గం, ప్రముఖ వర్గం లేదా ప్రభు వర్గం. ఈ నాటి పరిభాషలో వీరు, ఫ్యూడల్ వర్గానికి చెందినవారు. ప్రాంతీయ రాజుల సామంతులు, సంస్థానాదీశులు, జమీందార్లు, తాలూకాదార్లు, జాగీర్దార్లు, పాలెగార్లు ఈ వర్గానికి చెందినవారు. వీరు స్థానిక స్థాయిలో స్వేచ్ఛకు, అధికారానికి, తిరుగుబాటు చర్యలకు అలవాటు పడినవారు. వీరి అసంతృప్తికి కారణాలు మూడు. కంపెనీ ప్రభుత్వం వీరి స్వేచ్ఛను, అధికారాన్ని, ఆదాయాన్ని తగ్గించే లేదా, క్రమబద్ధం చేసే విధానాలను అమలు చేయడం; కప్పం గాని, ప్రభుత్వం తరపున వసూలు చేసిన పన్నులను గాని, సకాలంలో చెల్లించి తీరాలని నిర్ణయించడం, బకాయీ పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం, జమీన్‌లను స్వాధీన పర్చుకోవడం, వారి స్వాభిమానాన్ని మన్నించని రీతిలో వ్యవహరించడం. ఆనాటి సాంఘిక వ్యవస్థలో వీరికిగల ప్రముఖ స్థానం వలన వీరు, అనేక తిరుగుబాట్లకు నాయకత్వం వహించారు. జీవనోపాధి కోసం రైతులు, వృత్తి పనిదార్లు, కొలువుల నుండి తొలగించబడిన సైనికులు వారికి సహకరించారు. వారి తరపున పోరాడారు.

### 1.2.2 ఆర్థిక కారణాలు

కంపెనీ ప్రభుత్వ భూమిశిస్తు విధానం వల్ల రైతాంగం, ఆర్థిక విధానం వల్ల వృత్తి పనివారు దుస్థితి పాలయ్యారు.

బ్రిటీష్ వారు భారతదేశంలో భూమి శిస్తు వసూలు విధానంలో తీవ్రమైన మార్పులు చేశారు. ఈ మార్పుల లక్ష్యం, వారి పాలనకు సుస్థిరత పొందడం, ఎక్కువ ధనాన్ని సంపాదించడం. ఇందుకోసం వారు జమీందారీ పద్ధతి, రైతువారీ విధానం, మహల్వారీ పద్ధతి అనబడే మూడు ప్రధానమైన రెవిన్యూ పద్ధతులను ప్రవేశ పెట్టారు. ఈ నూతన విధానం వల్ల, భారతదేశ వ్యవసాయిక సాంఘిక వ్యవస్థ (Agrarian Society) చిన్నాభిన్నమైంది. పల్లె ప్రాంతాలలోని ఆర్థిక వ్యవస్థ, పూర్తిగా మారిపోయింది. ఒక స్వల్ప సంఖ్యాకవర్గం జమీందారీ వర్గం బాగు పడింది. ఈ వర్గం బ్రిటీష్ వారిని బలపరచింది.

నూతన భూమిశిస్తు విధానాల వల్ల, ఎక్కువ బాధపడింది రైతాంగ వర్గం. వీరు అధిక శిస్తు చెల్లించాల్సి వచ్చింది. వ్యవసాయాభివృద్ధికి ఏరకమైన చర్యలు తీసుకోక పోవడం వల్ల వ్యవసాయం నానాటికి దిగజారింది. నూతన విధానం వల్ల రైతు కష్టపడి పనిచేస్తే, ఫలితాన్ని జమీందారు అనుభవించేవాడు. క్రమేణ, రైతులు ఋణ బాధలకు గురికావడం, వారి భూములు వడ్డీ వ్యాపారులకు సంక్రమించడం జరిగింది. ప్రభుత్వం, భూస్వామి, వడ్డీ వ్యాపారి అనే ముగ్గురి కబంధ హస్తాలలో చిక్కుకు పోవడం జరిగింది. శిస్తులను నగదు రూపంలో చెల్లించవలసి ఉన్నందున, ధాన్యపు ధరలు పడిపోయినప్పుడు, రైతాంగం అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. పన్నులు వసూలు చేయడంలో ప్రభుత్వోద్యోగులు తీసుకునే అమానుష చర్య, చిత్రహింసలను రైతులు మౌనంగా భరించడం సర్వసామాన్యమైంది. రైతాంగం బాధలను మరింత చేసే మరొక అంశం. పాలకులు పెంపుచేసిన్న శిస్తులో ఒక భాగమైన వ్యవసాయాభివృద్ధికి గాని, వ్యవసాయదారుని సంక్షేమానికి గాని ఉపయోగించక పోవడం. 1770-1857 మధ్య సంభవించిన పన్నెండు ప్రధాన కరువులు, రైతాంగ ఆర్థిక దుస్థితికి అద్దం పట్టాయి.

BRAOU

## 1.3 సివిల్ తిరుగుబాట్లు (Civil Revolts)

1763 నుండి 1856 వరకు కొనసాగిన ప్రతిఘటన, ముఖ్యంగా మూడు రూపాలలో వ్యక్తమైంది. సివిల్ తిరుగుబాట్లు, గిరిజన తిరుగుబాట్లు, సిపాయిల తిరుగుబాట్లు.

పదవీచ్యుతులైన సంస్థానాధిశులు, లేక వారి సామంతులు, వారసులు, జమీందార్లు, పాళెగార్లు, మాజీ సైనికులు, దేశీయ రాజుల అనుచరులు, అధికార్లు ఈ తిరుగుబాట్లు లేవదీసారు. తమకు ఎదురైన కష్టనష్టాల దృష్ట్యా రైతులు, వృత్తిపనిదార్లు, ఈ తిరుగుబాట్లలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భూమిశిస్తు అధికం చేయబడడం, చేనేత కుటీర పరిశ్రమలు క్షీణింప చేసే విధానాలు అవలంబించడం, జమీందార్లపై పెత్తనం చెలాయించడం, కొన్ని సందర్భాలలో వారిని తొలగించడం వల్ల, ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫలితంగా, ప్రతి జిల్లాలోను, రాష్ట్రంలోను ఈ విధమైన తిరుగుబాట్లు అనేకం చెలరేగాయి.

బెంగాల్, బీహార్‌లలో బ్రిటీష్ పాలన ప్రారంభమైనప్పటి నుండి సివిల్ తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి.

సన్యాసుల తిరుగుబాట్లు (1763 - 1800), చూర్ (Chaur) 1799, దళ్‌భమ్ (Dhalbhum) (1769-74), రంగపూర్ (1783), బిష్ణుపూర్ (Bishnupur) 1789, ఒరిస్సా పాయికుల (1804-17) తిరుగుబాట్లు తూర్పు భారతంలో గమనించ దగిన తిరుగుబాట్లు.

దక్షిణ భారతంలో తిరునవ్వేలి, రాయలసీమ, ఉత్తర ఆర్కాట్, విశాఖ, గంజామ్ జిల్లాలలోని పాళెగార్లు, జమీందార్లు తిరుగుబాటు చేసారు. 1794 లో విజయరామరాజు, 1793-97, 1800 - 1805 మధ్య కేరళవర్మ, 1809 లో వేలుతంపి, 1798-1802 మధ్య కట్టబొమ్మన్, మరుదు పాండ్యన్‌లు బ్రిటీష్ వారి నెదిరించి వీరోచితంగా పోరాడారు. పాలకొండ విజయరామరాజు (1831-32), గుంసూరుశి, కరభంజి (1800 - 1805), ధనంజయ భంజి (1835-37), కోయి లకుంట్ల నరసింహారెడ్డి (1846-47) లేవదీసిన తిరుగుబాట్లు కూడా ముఖ్యమైనవే. 1830-31లో మైసూర్‌లో రైతులు తిరుగుబాటు చేసారు.

బొంబాయి, పశ్చిమ భారతంలో కిట్టూర్ (Kittur), (1824, 1829) రామోసి ( Ramosi) (1826-29), గద్కారి (Gadkari) (1844) తిరుగుబాట్లు పేర్కొన దగ్గవి.

ఉత్తర భారతంలో కూడా అనేక తిరుగుబాట్లు సంభవించాయి. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోను, హర్యానాలోను 1824లో తిరుగుబాట్లు జరిగాయి.

గోరఖ్‌పూర్ (1778-81), బరైలి (1816)లలో చెలరేగిన తిరుగుబాట్లు, వజీర్ ఆలీ (1799), దయారామ్ (1817) లు లేవదీసిన ప్రతిఘటనలు అత్యంత ప్రాముఖ్యత గలవి. 1848-49 లో జరిగిన పంజాబ్ యుద్ధం ప్రజలు, సైన్యం కలసి చేసిన తిరుగుబాటు కోవకు చెందింది.

ఈ తిరుగుబాట్లన్నింటినీ ఇక్కడ వివరించడం సాధ్య పడదు కాబట్టి, కొన్ని ముఖ్య తిరుగుబాట్లను మాత్రమే వివరించడం జరిగింది.

BRAOU

వీరోచిత ప్రతిఘటన, 1800 జూన్‌లో ప్రారంభమైంది. కన్నావత్ శంకరన్ నంబియార్, కుంగన్ నాయర్, తలక్కల్ చందు మొదలగు నమ్మిన బంట్లు అతనికి అండగా నిలిచారు. వ్యూహరచనలో ఆరితేరిన వాడైన కేరళవర్మ నాయకత్వంలో శక్తిమంతమైన సైన్యం రూపొందింది.

ఆర్థర్ వెల్లస్లీ, మలబార్ బ్రిటీష్ సైన్యానికి నాయకత్వం వహించాడు. బ్రిటీష్ సైన్యానికి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఈ పోరాటం, నాలుగు సంవత్సరాలపాటు కొనసాగింది. పోరాటం ఉధృతమైన కొద్దీ, దేశీయ సైన్యాలకు పరాజయం ఎదురైంది. 1803 మేనాటికి, వైనాడ్‌లో కీలకమైన ప్రదేశాలు బ్రిటీష్ వారి హస్తగతమయ్యాయి. శంకరన్ నంబియార్ ఉరితీయబడ్డాడు. అతని మరణం కేరళవర్మను కుంగదీసింది. అతడు తన అనుచరులతో అడవులలో తిరుగాడవలసి వచ్చింది. అయితే, ఈ మధ్యలో మలబార్ కలెక్టర్ శిస్తును పెంచడం, పెంచిన శిస్తును కఠినంగా వసూలు చేయడం వల్ల, ప్రభుత్వం పట్ల ప్రజలకు నిరసన భావం ఏర్పడింది. ఈ మారిన రాజకీయ పరిస్థితి, ఆరిపోతున్న తిరుగుబాటుకు ఊపిరిపోసింది. 1803లో మలబారు ప్రజానీకం యావత్తు తిరగబడింది. ఈ కాలంలో, రాజుకు చెప్పుకోదగ్గ విజయాలు లభించాయి. కాగా, 1804లో ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడడం, ప్రజల బాధ్యతని ప్రకటించి ప్రజలలో భయాందోళనలను రేకెత్తించి, ప్రజలను తిరుగుబాటుకు దూరం చేసింది. 1805 జూన్‌లో పఝస్సీ రాజును, అతని అనుచరులను పట్టిచ్చిన వారికి బహుమానం ప్రకటించింది. బ్రిటీష్ సైన్యాలు వైనాడ్ అడవులలో గాలింపు చర్యలు ప్రారంభించాయి. అన్ని మార్గాలు మూసివేయబడ్డాయి. తుదకు, 1805 నవంబర్ 30న కేరళవర్మ వీర మరణం పొందాడు. ఆధునిక ఆయుధాలు గల సుశిక్షిత సైన్యం విజయం సాధించింది.

### 1.3.2 విజయరామరాజు తిరుగుబాటు, 1794

ఉత్తరసర్కారుల చరిత్రలో విజయనగర జమీందారులకు ఘనమైన స్థానం ఉంది. వారు, కుతుబ్ షాహీల పాలన నుండి బ్రిటీష్ పరిపాలన వరకు, ఈ ప్రాంత రాజకీయాలలో కీలకపాత్ర నిర్వహించారు. మొదటి విజయరామరాజు (1734 -1757) కాలం నుండి, రెండవ విజయరామరాజు మరణం (1794) వరకు, విశాఖ జిల్లా చరిత్ర విజయనగర జమీందార్ల చరిత్రయే. వారి విధానాలే, ఈ ప్రాంతంలో సంభవించిన అతిముఖ్య రాజకీయ ఘటనలకు మూలమయ్యాయి. ఒక రాజ్యానికి సరితూగే విస్తీర్ణం కలిగి, బలీయమైన సాయుధ సేనతో, సుసంపన్నమైన ఈ జమీందారి బ్రిటీష్ వారికే కన్ను కుట్టే రీతిగా ఉండేది.

1753 లో ఉత్తర సర్కారులు ప్రప్రథమంగా విదేశీయుల-ఫ్రెంచ్ వారి వశమైనాయి. అనూహ్యంగా శీఘ్రగతిలో మారిపోతున్న రాజకీయ పరిస్థితుల పరిణామాల వల్ల, 1765 లో షాఆలమ్ ఫర్మానా వల్ల, 1766లో నైజామ్ అయిష్టంగా అంగీకరించిన సంధి వల్ల, 1768లో బ్రిటీష్ వారి ప్రాబల్యం దృష్ట్యా, ఉత్తర సర్కారుల స్వాధీనాన్ని నైజామ్ ధృవపరచడం వల్ల, ఆప్రాంతమంతా బ్రిటీష్ వారికి శాశ్వతంగా ధారాదత్తమైంది. ఈ విధంగా, ఆంధ్ర, కోస్తాపై నైజాం నవాబుల పాలన రద్దై కంపెనీ బహదూర్ల పాలన 1768 లో ఆరంభమైంది.

మొదటి విజయరామరాజు బొబ్బిలి యుద్ధం (1757) తర్వాత చంపబడగా, అతని తర్వాత రాజైన ఆనందరాజు, 1760 లో అనేక ముఖ్య ఘటనలకు కారకుడై, పిన్న వయస్సులో మరణించగా, 1760 లో రెండవ విజయరామరాజు విజయనగర జమీందారికి ప్రభువైనాడు. అతని కాలంలోనే ఉత్తర సర్కారుల చరిత్ర ముఖ్యంగా, విశాఖ జిల్లా చరిత్ర తలపులకందని అనేక మలుపులు తిరిగింది.

3. సైన్యం అంతటిని తీసివేయటం వల్ల, 4 లక్షలు ఆదా అవుతుందని అంచనావేయబడింది. ఈ 4 లక్షల రూపాయలను ప్రస్తుతం కట్టవలసిన 5 లక్షల పేష్కష్‌తో కలిపి, ప్రతి సంవత్సరం తొమ్మిది లక్షల రూపాయల పేష్కష్ కంపెనీ వారికి కట్టడం.

4. జయపురం జమీందారీని విజయనగరంతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా కౌలుకివ్వడం.

ఈ సిఫార్సులు, విజయనగర ప్రాబల్యాన్ని కుదించడానికి ఉద్దేశించబడినవి.

మద్రాస్ ప్రభుత్వం కమిటీ నివేదికను పరిశీలించిన తర్వాత, 1788 లో విజయరామరాజు తన సైన్యాన్ని తగ్గింప వలెనని, కమిటీ చేసిన సిఫార్సు ప్రకారం సాలునకు 9 లక్షల రూపాయలను ప్రభుత్వానికి జమీందారు చెల్లించవలెనని, ఒక కౌలును విజయరామరాజుకు పంపింది.

విజయరామరాజు కంపెనీవారి అనేక షరతులను అంగీకరించడానికి సిద్ధ పడ్డాడు. అప్పటికే, అప్పులలో మునిగిపోయి ఉండడం వల్ల, పేష్కష్ పెంపుదలను మాత్రం అతడు వ్యతిరేకించాడు. కొంత కాలం వరకు ప్రభుత్వం వత్తిడి చర్యలు చేపట్టలేదు. అయితే, ఈ సదవకాశాన్ని అతడు సద్వినియోగం చేసుకోలేదు. జమీందారి ఆర్థిక పరిస్థితిలో మెరుగుదల కనబడలేదు. 1790-91 సంవత్సరాలలో అనావృష్టి పరిస్థితులు, క్షామం సంభవించడం వల్ల, ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించింది. బకాయి మొత్తం పెరిగిపోయింది. మరొకవైపు, ప్రభుత్వం బకాయీల చెల్లింపు విషయంలో, కఠిన వైఖరి అవలంభించింది. ఇది, విజయరామరాజుకు ఇబ్బందికరమైంది.

ఆర్థిక పరిస్థితి విషమించడానికి, విజయరామరాజు స్వయం కృతాపరాధం కూడా లేకపోలేదు. అతడు పరిపాలకుడుగా సమర్థుడు కాడు. రాజకీయాలలో రాణించలేని బలహీన వ్యక్తిత్వం అతనిది. గౌరవ ప్రతిష్ఠలకు అధిక ధనం వ్యయం చేసేవాడు. కొలువులోని వారిని నొప్పించలేక, ప్రభుత్వాన్ని ఒప్పించలేక సతమతమైనాడు. కఠోర సత్యాలను గ్రహించక పోవడం, గ్రహించినా, కఠిన నిర్ణయాలు తీసుకోలేక పోవడం, పరిస్థితులతో రాజీపడే మనస్తత్వం లేకపోవడం అతని తప్పిదాలు.

ఫలితంగా, ప్రభుత్వానికి బాకీ పడిన ధనం తడిసి మోపడైంది. 1793 నాటికి జమీందార్ కంపెనీకి $6\frac{1}{2}$ లక్షల వరకు పేష్కష్ బాకీ పడడం జరిగింది. ఈ బకాయీని తీర్చడానికి విజయరామరాజు కొన్ని ప్రతిపాదనలు చేసినప్పటికి, స్థానిక అధికారులు జమీందార్‌కు మరి కొంత అవకాశం, వ్యవధి ఇవ్వవలెనని సూచించినప్పటికి, మద్రాస్ అధికారులు వారి సూచనను తిరస్కరించి, విజయనగర జమీందారీ బలవదాక్రమణకు ఆజ్ఞాపించారు. విజయనగర కోటను 1793 ఆగస్టులో, బ్రిటీష్ వారు ఆక్రమించుకున్నారు. జమీందారి వారి అధీనమైంది.

అయినప్పటికే, జమీందారీని పాలించడం వారికి సాధ్యపడలేదు. తమ ప్రభువుపై వారికి గల అభిమానం చేత, ప్రజలు కంపెనీ పాలకులకు సహకరించలేదు. శిస్తు వసూళ్లు అవడం బాకీ ధనాన్ని రాబట్టుకోవడం, స్థానిక పాలకులకు చేతకాలేదు. విజయరామరాజు జమీందారీలో నున్నంత వరకు భూములను కౌలుకు తీసుకునేందుకు ఎవరూ ముందుకు రారని గ్రహించి, ప్రభుత్వం అతనిని విజయనగరం వదలి, మచిలీపట్నం వెళ్ళవలసిందిగా ఆజ్ఞాపించింది. నెలకు 1200 రూపాయల పెన్షన్ నిశ్చయించింది.

విజయరామరాజుకు దేశం విడిచిపెట్టడం సుతరామూ ఇష్టంలేదు. ప్రభుత్వ ఉత్తరువు మిక్కిలి కఠినమైందిగాను, ఆత్మ గౌరవానికి భంగకరంగా ఉందని అతడు భావించాడు. పలుకుబడి దృష్ట్యా, కూడా దేశం వదలివెళ్ళడం మంచిది కాదని, తనని అవమానపరచే ప్రభుత్వ ఉత్తరువును ధిక్కరించాడు. ఏమైనా సరే, ఎదురొడ్డి పోరాడడానికే నిశ్చయించుకున్నాడు.

అధిక మొత్తం చెల్లించవలసి రావడం వల్ల, ఎంత చెల్లించినా మరికొంత బాకీగా ఉండేది. ఈ బాకీని తక్షణమే చెల్లించి తీరాలని, రెసిడెంట్ వత్తిడి చేయడం పరిపాటి అయింది. దేశ సుస్థిరతకు ప్రమాదకరంగా తయారయింది. యుద్ధానికి దారితీసే బ్రిటీష్ వ్యతిరేక వైఖరి నెలకొంది. బ్రిటీష్‌వారి దురాలోచన గ్రహించిన వేలుతంపి, పోరాటం తప్పదని 1805 నుండే యుద్ధానికి సన్నిద్ధుడయ్యాడు. పరిస్థితిని చదివిన రెసిడెంట్ కోరిక మేరకు, మద్రాస్ సైన్యాలు తిరువాన్కూర్‌కు తరలించబడ్డాయి.

1808 డిసెంబర్‌లో కొచ్చిన్ వద్ద మెకాలేపై హత్యా ప్రయత్నం చేయడంతో, తిరుగుబాటు ప్రారంభమైంది. ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా ఈ ప్రయత్నం విఫలమైంది. మెకాలే తప్పించుకో గలిగాడు. అలెప్పీ నుండి వేలుతంపి క్విలాన్‌కు వెళ్ళాడు. సమీప ప్రదేశమైన కుందర నుండి అతడు, 1809 జనవరి 11న విఖ్యాతి చెందిన దేశభక్తి ప్రబోధం చేసాడు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నెదుర్కొని, రాజ్య స్వాతంత్ర్యాన్ని పరిరక్షించు కోవాలని, అందుకు అందరూ నడుంకట్టాలని పిలుపు నిచ్చాడు. ప్రజలు స్పందించారు. అతని సైన్యం 30,000 కు పెరిగింది. వీరిలో క్విలాన్ ఆక్రమించ డానికి ప్రయత్నించాడు. కాని, సుశిక్షితమైన, వ్యూహరచనలో మెరుగైన బ్రిటీష్ సైన్యంతో జరిగిన యుద్ధాలలో వేలుతంపికి పరాజయమే ఎదురైంది. క్విలాన్‌ను, కొచ్చిన్‌ను హస్తగతం చేసుకోవడానికి అతడు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అపజయాల పరంపర అతనిని నిరుత్సాహ పరిచింది.

ఈ పరిస్థితులలో బ్రిటీష్ ప్రభుత్వం, ఒక పథకం ప్రకారం వ్యవహరించింది. మరింత సైన్యాన్ని రంగంలోకి దింపింది. కొచ్చిన్ బ్రిటీష్ వారి వశమవడంతో తిరువాన్కూర్ కూడా వారి దాడిని ఎదుర్కోవలసి వచ్చింది. కొట్టార్, నాగర్ కోయిల్, ఉదయగిరి, పద్మనాభపురం బ్రిటీష్ వారి వశమైనాయి. తిరుగుబాట్లను అణచివేయడానికి సహకరించాలని, ప్రజలకు, వారి ఆస్తిపాస్తులకు, మత సంస్థలకు పూర్తి రక్షణ ఉంటుందని, ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. 1809 ఫిబ్రవరిలో గెలుపు, ఓటమి నిర్ణయించే క్విలాన్ యుద్ధం జరిగింది. వేలుతంపి, అతని సైన్యం వీరోచితంగా పోరాడారు. కాగా, రాజు సైన్యానికి భారీ నష్టం కలిగింది. బ్రిటీష్ వారు తమ సైన్యానికి అండగా ఉపబలాన్ని పంపారు. దీనితో, బ్రిటీష్ సైన్యపాటవం అధికమైంది. పరిస్థితులు తమకు అనుకూలంగా లేవని గ్రహించిన రాజు, ఓటమిని అంగీకరించి, బ్రిటీష్ వారితో సంధి చేసుకున్నాడు. విధిలేక, వారి షరతులన్నింటికి అంగీకరించాడు. వారు కోరిన ధనం చెల్లించడానికి, తన రక్షణ కొరకు నియమించుకొన్న దళాలను తొలగించడానికి, బ్రిటీష్ వారి రక్షణ కిందకి రావడానికి ఒప్పుకొన్నాడు. వారి సలహాపై వేలుతంపిని దివాన్ పదవినుంచి తొలగించి, ఉమ్మినితంబి అనే అతనిని దివాన్‌గా నియమించాడు. దేశశ్రేయస్సు దృష్ట్యా, బ్రిటీష్ వారితో సంధి చేసుకోమని, తనను దేశద్రోహిగా ప్రకటించమని రాజుకు సలహా ఇచ్చిన వాడు, వేలుతంపి అని కొందరు చరిత్రకారులు పేర్కొన్నారు. దీనితో, తిరుగుబాటు సమసిపోయింది.

అయితే, మెకాలే మాత్రం వేలుతంపి పట్ల కక్షసాధింపు వైఖరిని, శత్రు భావనను వీడలేదు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అతనిని పట్టిచ్చిన వారికి 50,000 రూపాయలు నగదు బహుమతి ప్రకటించబడింది. రాజును కలుసుకున్న తర్వాత వేలుతంపి ఉత్తరంగా సాగుతూ, క్విలాన్ దగ్గర ఉన్న మన్నాడి చేరాడు. అక్కడ భగవతి ఆలయంలో ఆశ్రయం తీసుకోగా గాలింపు బృందాలు ఆ ఆలయాన్ని చుట్టుముట్టాయి. వారు అతనిని చేరేలోగా అతడు తనని తాను గాయపరచుకొని చావు బ్రతుకుల్లో ఉన్నాడు. వారికి అతని శవం మాత్రం లభించింది. అప్పటికీ, మెకాలే కసి తీరలేదు. ముఖ్య పట్టణానికి అతని శవాన్ని తీసుకువచ్చి ఉరి మ్రానుకు వేలాడదీసి బహిరంగ ప్రదర్శన జరిపాడు. ఈ హీనాతిహీనమైన చర్యను, ఆనాటి గవర్నర్ జనరల్ ఖండించడం కూడా జరిగింది.

దక్కన్ వైపు మరలింది. వీరు, మహారాష్ట్ర సైన్యాలలో విలీనమైనట్లు తెలిపే ఆధారాలున్నాయి. సుమారు 1800 నుండి వీరు, తమ సాహసకృత్యాల జ్ఞాపకాలు మిగిల్చి తెరమరుగయ్యారు.

## 1.3.5 ఒరిస్సాలో పాయికుల (Paiks) తిరుగుబాటు (1817-18)

1803లో ఒరిస్సా కంపెనీవారి వశమైంది. కాని, స్థానిక అధికారులు మాత్రం, బ్రిటీష్ ప్రభుత్వానికి తలయొగ్గలేదు. పాయికులని పిలవబడే వీరు, స్థానిక భూస్వామ్య సైన్యం (landed militia)గా వ్యవహరించేవారు. వీరు, వారి ప్రభువులకు మిక్కిలి విధేయులుగా ఉండేవారు. మహారాష్ట్రుల పాలనలో వీరు సైనిక, పోలీసు విధులు నిర్వహించేవారు. ప్రతిఫలంగా వీరికి కొంత భూమి ఇవ్వబడేది. ఈ భూమికి వారు శిస్తుపన్ను చెల్లించ నవసరం లేదు. కాగా, బ్రిటీష్‌వారు ఈ భూములను తమ అధీనంలోకి తీసుకొని, ఇతరులతో సమానంగా ఈ భూములపై కూడా పన్ను విధించడం జరిగింది. ఎప్పటినుంచో తమకు చెందిన భూమిని ప్రభుత్వం స్వాధీన పరచు కోవడం, ఇతరులతో సమానంగా పన్నులు చెల్లించవలసి రావడం వీరిని కృంగదీసింది. దీనికి తోడు, న్యాయం పొందడానికి అవకాశం కల్పించని నూతన న్యాయవ్యవస్థ, బాధించే పోలీసు యంత్రాంగం తమ వంతు పాత్ర నిర్వహించాయి. వీరు కూడా గుడ్డకు దూరమై, ఇల్లు వాకిలి వదలి అడవులకు పారిపోయారు.

కటక్ రాష్ట్రం, బెంగాల్ ప్రెసిడెన్సీలో ఒక భాగమైన తర్వాత, బ్రిటీష్ వారు భూస్వాములతో శిస్తు ఒప్పందాలు చేసుకోవడానికి కమీషనర్లను నియమించారు. వీరు, శాశ్వత పద్ధతిలో కాకుండా, కొన్ని సంవత్సరాల కాలం వరకు శిస్తు ఒప్పందం కుదుర్చుకునేవారు. అందువలన, శిస్తు మొత్తాన్ని మళ్ళీ మళ్ళీ పెంచడానికి వీలు కలిగింది. ప్రభుత్వానికి అధిక ధనాన్ని సమకూర్చడమే వీరి లక్ష్యం. అధిక శిస్తును తమ ఇష్టానుసారంగా నిర్ణయించడం, ఆ పన్నును కాలక్రమంగా వృద్ధి చేయడం అసంతృప్తికి బీజాలునాటింది. నిర్ణయించిన శిస్తు మొత్తం సకాలంలో చెల్లించనిచో ఆ భూస్వామిని తొలగించి, అతని జమీందారీని ప్రభుత్వం ఆక్రమించేది. అందువలన, జమీందార్లు నిరంతర భయంతో, రైతులపై అధిక వసూళ్ళ కోసం వత్తిడి చేస్తుండేవారు. కాని, శిస్తు మొత్తం అధికంగా ఉండడం వల్ల, అతివృష్టి, అనావృష్టి ఈతి బాధలకు గురవుతుండడం వల్ల వారి ప్రయత్నాలు విఫలమయ్యేవి. కటక్ రాష్ట్రంలో జమీందారుల సంఖ్య 1803లో 3000 నుండి, 1817 -1818 కి 1,450కి తగ్గిపోవడం ప్రభుత్వ దోపిడీ విధానాన్ని చెప్పకనే చెప్పింది. ఈ పరిస్థితిని మరింత విషమింపజేసే విషయమేమంటే, బకాయి పడ్డ ఎస్టేటులను కలకత్తాలో బ్రిటీష్ పెట్టుబడి వర్గాల ప్రయోజనాలను రక్షింపచేసే విదేశీ వ్యక్తులకు చాలా తక్కువ ధరకు అమ్మడం, ఈ విధానాల వల్ల, దేశ ఆర్థిక సాంఘిక వ్యవస్థ బీటలువార సాగింది. అందువలన ఒరిస్సాలో, ముఖ్యంగా కటక్ రాష్ట్రంలో ఉద్రిక్తత నెలకొంది.

బ్రిటీష్ వారి దురాక్రమణ వల్ల బాధపడిన వారిలో, ఖుర్దారాజు కూడా ఒకడు. అతడు ప్రజాభిమానం చూరకొన్నవాడు. ప్రభుత్వం అతడు చెల్లించవలసిన పేష్కష్‌ను, సంవత్సరానికి 15,000 రూపాయలనుండి ఒక లక్ష రూపాయలకు పెంచింది. ఇంత భారీ మొత్తాన్ని అతడు చెల్లించలేక పోయాడు.

1804 లో అతడు బ్రిటీష్ వ్యతిరేకచర్యలకు పాల్పడుతున్నాడనే నిందను మోపి, అతని సంస్థానాన్ని ప్రభుత్వం 1805 లో జప్తుచేసింది. రాజుకు కొంత మొత్తాన్ని ఖర్చుల కోసం మంజూరు చేయసాగింది. ఇందువలన, అతని కింద పనిచేసే పాయికులపై కూడా ఈ చర్య ప్రభావం పడింది. స్థానిక పాయికులకు నిలవనీడ లేకుండా పోయింది. వారి ప్రాచీన ఆస్తిపాస్తులను ప్రభుత్వం స్వాధీన



Dr. BRAOU LIBRARY Acc. No. 115056 Class No. 954 CHE
BRAOU

ద్వారాలను మూసివేసి, వాటిని తమ అధీనంలోకి తెచ్చుకోవడంతో వీరి తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటీష్ సైన్యాలు, సామాన్‌గడ్ దుర్గాన్ని స్వాధీన పర్చుకొనడానికి ప్రయత్నించి విఫలమైనాయి. అసంతృప్తి త్వరిత గతిలో వ్యాప్తి చెందింది. స్థానిక సైన్యం, కొల్హాపూర్‌లో ఉన్న సిబ్బంది కూడా గడ్కారీలతో చేతులు కలిపాయి. దాజి పండితుడు బంధించ బడ్డాడు. సమానాంతర ప్రభుత్వం నెలకొల్పబడింది. అనేక దురాగతాలు చేయబడ్డాయి. అనేక దుర్గాలు వీరి అధీనమైనాయి.

అధిక సంఖ్యలో తమ సైన్యాన్ని తరలించి, 1844 అక్టోబర్ లో భీకరపోరాటం తర్వాత, సామాన్‌గడ్ కోటను బ్రిటీష్ వారు వశపర్చుకున్నారు. దాజి పండితుడు విడుదల చేయబడ్డాడు. తర్వాత భుదర్‌గడ్, పెన్‌హాల, పవన్‌గడ్, రంగ్న, విశాల్‌గడ్ మొదలగు కోటలు బ్రిటీష్ వారి స్వాధీనమైనాయి. బాబాజీ అహిరేకర్ వంటి నాయకులు వీరమరణం పొందారు. స్వాధీన పరచుకున్న కోటలన్నీ, నేల మట్టం చేయబడ్డాయి. కొల్హాపూర్‌లో ఒక బ్రిటీష్ అధికారి నియమించ బడ్డాడు.

## 1.3.7 దయారామ్ తిరుగుబాటు (1814 -17)

అలిఘర్ జిల్లాలో భూమిశిస్తును అధికం చేయడం వల్ల, చిన్న చిన్న భూస్వాములు, తాలుకాదార్లు గొప్ప కష్టాలకు గురయ్యారు. ప్రభుత్వం నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించని వారి సంస్థానాలను అమ్మడం జరిగింది. సైనిక వృత్తులు కోల్పోయిన వారు, అవిధేయులైన భూస్వాములు కలిసి, జిల్లాలో అశాంతిని, కల్లోలాన్ని సృష్టించారు. వీరు తమ నివాసాలను బలీయమైన దుర్గాలుగా మార్చి, తమకు తగిన భద్రతను ఏర్పరచుకున్నారు. దీనికి తోడు వీరు, బధికులు (Badhiks), మేవాతిలు (Mewatis) వంటి దోపిడీ గుంపులకు ఆశ్రయ మివ్వడంతో, పరిస్థితి మరింత విషమించింది. ముర్‌సన్ (Mursan) హాత్రస్ ( Hathras) సంస్థానాలలో ప్రధాన కేంద్రాలు గల ఈ దోపిడి గుంపులు, తమ కార్య కలాపాలను విస్తరించ సాగారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం, 1814 లో సైనిక చర్యతో జమీందార్ల అక్రమ చర్యలను, దోపిడీ గుంపుల ఆటలను కట్టించడానికి సత్వర చర్యలు ప్రారంభించింది.

అలిఘర్ జిల్లా తాలుకాదార్లలో ప్రముఖుడు దయారామ్. జిల్లాలో అనేక గ్రామాలు అతడి స్వంతం. ఆ ప్రాంతంలో అతని మాటకు తిరుగులేదు. అబేధ్యమైన దుర్గంలో అతడు నివసించేవాడు. అతనికి 8 వేల సైన్యం ఉండేది. బ్రిటీష్ వారు ఆ ప్రాంతంలో బందోబస్తు చేసినపుడు, హాత్రస్‌ను దయారామ్‌కు, ముర్‌సన్‌ను భగవంత్ సింగ్‌కు కౌలుకిచ్చారు. అయితే, వీరు చెల్లించవలసిన శిస్తు మొత్తం మూడు సంవత్సరాలలో విపరీతంగా పెంచబడింది.

వీరిద్దరు ప్రభుత్వానికి చెల్లించవలసిన సొమ్మును సక్రమంగా చెల్లించేవారు కారు. కిస్తీలు (Instalments) బాకీపడుతూ ప్రభుత్వ ఆగ్రహానికి గురవుతూ వుండేవారు. విద్రోహ చర్యలకు పాల్పడిన వారికి ఆశ్రయమిచ్చి వీరు, ప్రభుత్వ విరోధాన్ని కొని తెచ్చుకున్నారు. హత్యలకు పాల్పడిన వారిని ప్రభుత్వానికి అప్పగించడానికి దయారామ్ నిరాకరించడం గూడా జరిగింది. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని, తాలూకాదార్ల ప్రాబల్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం కోటలను పడగొట్టడం, వారికి గల ప్రత్యేక అధికారాలను తీసివేయడానికి నిర్ణయించింది. దుర్గాన్ని కూల్చుమని, సైన్యాన్ని తొలగించుమని ప్రభుత్వం దయారామ్‌ను ఆజ్ఞాపించింది. ఈ విధంగా చేసి, ప్రభుత్వం పట్లగల విధేయతను నిరూపించుకోమని ఆదేశించింది. కాగా, దయారామ్ సమాధానం కోసం ఆగకుండా మేజర్. జనరల్ మార్షల్ నాయకత్వంలో ఒక పటాలం, హాత్రస్ దుర్గం పైకి దాడి చేసింది.

### 1.4.2 ఖోండ్‌ల (Khonds) తిరుగుబాటు, 1846

నర బలులను, శిశు హత్యలను నిషేధిస్తూ, ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు తమ మతానికి, అలవాట్లకు, ఆచారాలకు విరుద్ధమనే కారణంతో, ఒరిస్సాలోని ఖోండ్‌లు 1846-48 లో ఎదురుతిరిగారు. వీరు నివసించే ఖోండ్‌మల్ (khondmal) పర్వత ప్రాంతం బోద్ (Boad), దస్‌పల్లా రాజ్యాలకు సమీపంలో ఉంది. ఈ గిరిజనుల పెద్దలు కొంతవరకు ఆ రాజుల చెప్పుచేతలలో ఉండేవారు. 1837 నుంచే బ్రిటీష్ వారు, ఈ ప్రాంతంలో నర బలులను నిషేధించాలని నిర్ణయించడంతో తమకేదో అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం తమ ఆచార వ్యవహారాలలో అనవసర జోక్యం కలుగజేసుకుంటోందని ఖోండ్‌లు భావించి, ప్రభుత్వం పట్ల ద్వేషాన్ని, శతృత్వాన్ని పెంచుకోసాగారు.

కాగా, బోద్, దసపల్లా రాజుల జోక్యంతో ఖోండ్ సర్దారుల వద్ద, బలి ఇవ్వడానికి బందీలుగా వుంచబడిన నిస్సహాయులను రక్షించడం జరిగింది. 1843 చివరిలో, ఈ కిరాతక దురాచారాన్ని అణచివేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం, ఖుర్దా (Khurda), బలాసోర్ (Balasore) పాయికుల కంపెనీల సేనకు హిక్స్ (Hicks) ను కమాండర్‌గా నియమించి, ప్రత్యేకించింది. అయితే, అతడు ఖోండ్ ప్రభువుల సహకారాన్ని పొందలేక పోయాడు. వారు, శిస్తులు కట్టడం మానేశారు. బోద్ రాజు అధికారాన్ని గుర్తించడానికి తిరస్కరించారు. వీరి కబంధ హస్తాలనుంచి శిశువులను కాపాడడానికి, బ్రిటీష్ పరిపాలకులు ఎంతో కృషిచేసారు.

ఇంతవరకు చేసిన ప్రయత్నాలు, అనేక కారణాలవల్ల అంతగా విజయవంతమవలేదు. 1845 జూలైలో ప్రభుత్వం నర బలులను, ఆడ శిశు హత్యలను అంతమొందించేందుకు మెరియా (Meriah) ఏజెన్సీని నెలకొల్పింది. ఈ భయంకర కర్మకాండలకు ప్రధాన కేంద్రమైన బోద్, మేజర్ మాక్‌ఫర్‌సన్ అధీనంలో వుంచబడింది. భయాన కాకుండ, నయాన వారిని దారికి తీసుకురావాలని నిర్ణయించి, ప్రభుత్వం వారిపట్ల నచ్చ జెప్పే ధోరణి అవలంభించింది. ఫలితంగా, గిరిజనుల చెరలోనున్న అభాగ్యులు విముక్తి పొందారు. ఈ విధానం విజయవంతమైంది. అయితే, త్వరలోనే ఖోండ్‌లు ప్రభుత్వ చర్యలను, విధానాన్ని శంకించారు. రహస్య సమావేశాలు జరిపారు. తమ భూములను స్వాధీన పర్చుకొని, తమచేత వెట్టి కూలీ చేయిస్తారని, అధిక పన్నులు విధించి వేధిస్తారని ముమ్మాటికీ నమ్మారు. దానితో వారు, ప్రభుత్వానికి అప్పగించిన వారిని తమకు తిరిగి ఇచ్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను అంగీకరించక పోతే తమ హక్కులను తొలగించినట్లేనని భావించవలసి వస్తుందని తెగేసి చెప్పారు.

1846 లో ఖోండ్‌లు మూకుమ్మడిగా తిరుగుబాటు జరిపారు. మెరుపుదాడి చేసి, మాక్‌ఫర్‌సన్ అధీనంలో నున్న 170 మందిని తమ బందీలుగా చేసుకున్నారు. అతని అధీనంలో నున్న తమ రాజును విడిపించుకోవడానికి కూడా, వారు ప్రయత్నించారు. ఏప్రిల్‌లో వీరు, మద్రాస్ సిపాయీల దళాన్ని ప్రతిఘటించారు. బాణాలు, గొడ్డళ్ళే వీరి ఆయుధాలు. విజయం సాధించ లేక, అడవుల్లోకి వెళ్ళి పోయారు. వర్షాకాలం తర్వాత వీరు, తిరుగుబాటును ఉధృతం చేశారు. 1846 చివరకు గుంసూరు, ఆ పరిసర ప్రాంతాలలో ఖోండ్‌లందరు చక్రబిసాయ్ నాయకత్వంలో రెచ్చిపోయారు. తిరుగుబాటు అన్ని ప్రాంతాలకు విస్తరించింది. పోరు మూడు సంవత్సరాల పాటు కొనసాగింది. గ్రామాలు దగ్ధం చేయబడ్డాయి. కీలక ప్రాంతాలు స్వాధీన పరచుకొనబడ్డాయి. అడవులలో ప్రభుత్వ సైనిక గాలింపు చర్యలు ముమ్మరమైనాయి. కాగా, పరాజయాలను లెక్కచేయక ఖోండ్‌లు, తమ పర్వతశ్రేణుల స్థావరాలనుండి పోరాటాన్ని కొనసాగించారు. 1848 వరకు ఈ పరిస్థితి కొనసాగింది.

నాయకులు గ్రామాలలో ఊరేగింపులు జరిపిస్తే, పురుషులను సమీకరించారు. 1500 నుండి 2000 వరకు గల దళాలుగా విడిపోయి, బీర్‌భమ్, రాజ్‌మహల్, భగల్పూర్ జిల్లాలలో వీరు స్వైర విహారం చేసారు. గొడ్డళ్ళు, విషం పూయబడిన బాణాలు వీరి ముఖ్య ఆయుధాలు. వలస అధికార దోపిడీ విధాన చిహ్నాలపై, వీరు తమ దృష్టిని కేంద్రీకరించారు.

జమీందార్ల, సాహుకార్ల గృహాలపైన దాడిచేసి దోపిడి చేసారు. అనేక గ్రామాలను దగ్ధం చేసారు. తెల్లదొరల బంగళాలను దోచుకున్నారు. తోట యజమానులను, రైల్వే ఉద్యోగులను, పోలీసు అధికార్లను, వర్తకులను, రైతులను, వారి భార్యా పిల్లలను నిర్దాక్షిణ్యంగా హత్య చేసారు. పోలీసు స్టేషన్లపై దాడిచేసి, రైళ్ళ రాకపోకలకు తంతి తపాలా కార్యక్రమాలకు పూర్తిగా అవరోధం కలిగించి, వర్తక వ్యాపారాలను స్తంభింప చేసారు. ప్రభుత్వానికి సవాల్‌గా నిలిచారు. కొంతకాలంపై జిల్లాలలో బ్రిటీష్ ప్రభుత్వం అంతమైనట్లు కనిపించింది. వీరికి, గిరిజనేతర బడుగు వర్గాల మద్దతు లభించింది.

ప్రభుత్వం తిరుగుబాటు తీవ్రతను గుర్తించి, సైన్యాన్ని ఆ ప్రాంతాలకు పంపింది. ఒక కంపెనీ సైన్యాన్ని ఎదుర్కొని, తిరుగుబాటుదార్లు ఓడించారు. పరిస్థితి విషమించడంతో, అధికారులు సైనిక శాసనం ప్రవేశపెట్టారు. అధిక సంఖ్యలో సైన్యాన్ని, వారి పైకి తరలించారు. నాయకులను పట్టిచ్చిన వారికి, పదివేల రూపాయలు నగదు బహుమతి ప్రకటించారు. భీకర పోరు సాగింది. నిర్దాక్షిణ్యంగా, కఠినంగా, ఈ తిరుగుబాటు అణచివేయబడింది. 15,000 లకు పైగా సంథాలులు చంపబడ్డారు. అనేక గ్రామాలు దగ్ధం చేయబడ్డాయి. 1855 ఆగస్టులో విద్రోహుల సహకారంతో సిధుని బంధించి, తర్వాత చంపేసారు. 1856 ఫిబ్రవరిలో కన్హు, విధివశాత్తు బ్రిటీష్ వారికి చిక్కాడు. దీనితో, తిరుగుబాటు తీవ్రత తగ్గింది. క్రమ క్రమంగా, సంథాలుల వశంలో నున్న జిల్లాలు బ్రిటీష్ వారి స్వాధీనమైనాయి. రాజ్‌మహల్ కొండలు, సంథాలుల రక్తధారలతో చెమరించాయి.

## 1.5 సిపాయిల తిరుగుబాట్లు

దేశాన్ని జయించడంలో కంపెనీ అధికారులకు సహకరించిన సిపాయిలు, దేశీయ సైనికులు కూడా తిరుగుబాట్లు లేవదీసారు. వీరు ఆర్థిక, సాంఘిక అసంతృప్తి వల్ల, తిరుగుబాట్లు చేసారు. జీతభత్యాలు గాని, గౌరవ మర్యాదలు గాని, ఉచిత రీతిలో లభించక పోవడం; గుర్తింపు లభించని ఉద్యోగ స్థితిగతులు, నియమ నిబంధనలు; అధికారుల అహంకార, అహంభావ వైఖరి; సాంప్రదాయ విరుద్ధమైన సముద్ర యానానికి వత్తిడి; మతం పట్ల మతాచారాల పట్ల, కుల కట్టు బాట్ల విషయంలో, కంపెనీ అధికారులు సిపాయిల మనస్తత్వానికి విరుద్ధంగా నిర్ణయాలు చేయడం వల్ల, సిపాయిలు ఆందోళనకు పూనుకున్నారు.

ఈ తిరుగుబాట్లు, దేశంలోని వివిధ ప్రాంతాలలో అనేకం జరిగాయి.

### 1.5.1 విశాఖపట్టణం సిపాయి తిరుగుబాటు, 1780

కంపెనీ వారికి వ్యతిరేకంగా లేవదీసిన సిపాయి తిరుగుబాట్లులో, విశాఖపట్టణ సిపాయిల తిరుగుబాటుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ తిరుగుబాటుకు మూలకారణం ఉద్యోగ నిబంధనలు, బ్రిటీష్ అధికారుల బాధ్యతా రహిత వైఖరి. దేశీ సిపాయిలు స్థానికంగా విధులు నిర్వహించడానికి మాత్రమే నియమింప బడేవారు. వీరిని చిన్న చిన్న జట్లుగా విడదీసి, పన్ను వసూళ్ల విధులకు సంబంధించిన కార్యక్రమాల్లో నియోగించేవారు. కాగా, వీరు తమకు కేటాయించిన జిల్లాలలో కాక ఇతర జిల్లాలకు

కానీ, ఈ మార్పులన్నీ తమ ఆచారాలకు, కట్టుబాట్లకు విరుద్ధమని, తమను క్రైస్తవులుగా మార్చే దురుద్దేశంతోనే ప్రభుత్వం వాటిని తలపెట్టిందని భావించి, హిందూ సిపాయిలు, ముస్లిం సిపాయిలు అందరు కలిసి, 1806 జూలై 10న తిరుగుబాటు చేశారు.

మొట్టమొదట వెల్లూరు కోటను స్వాధీనం చేసుకున్నారు. అందుబాటులో నున్న ఇంగ్లీష్ సైనికులను, అధికారులను చంపివేశారు. సిపాయీలు తమ ఉన్నతాశయాన్ని, క్రమశిక్షణను మరిచిపోయి, అందిన ధనాన్ని దోచుకోవడం పైన, హత్యలు కొనసాగించడం పైన తమ దృష్టిని కేంద్రీకరించారు. ఈ వార్తలు ఆర్కాట్ చేరగానే, అదనపు బలగాలు వెల్లూరుకు పంపబడ్డాయి. గుంపులు గుంపులుగా ఉండి, బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్న సిపాయీలు, వీరిని ప్రతిఘటించ లేక పోయారు. కోట, ప్రభుత్వ సైన్యాల వశమైంది. వందల సంఖ్యలో దేశ సిపాయిలు ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారు అనేకులు కఠిన శిక్షలను అనుభవించారు. తిరుగుబాటు చల్లారింది. కాగా, పూర్వాపరాలు విచారించిన తర్వాత ప్రభుత్వం ఈ ఉత్తర్వును 1807లో రద్దు చేసింది.

### 1.5.3 బారక్‌పూర్ సిపాయిల తిరుగుబాటు, 1824

1824 లో బర్మాతో యుద్ధం సంభవించింది. దీనిని పురస్కరించుకొని, బారక్‌పూర్ శిబిరంలోని 47వ దేశీ కాల్బల దళాన్ని రంగూన్‌కు ప్రయాణమవ వలసిందిగా బ్రిటీష్ ప్రభుత్వం ఆజ్ఞాపించింది. భాష, ఆచార వ్యవహారాలు వాతావరణం బేధించినా, దేశం కాని దేశంలో, యుద్ధం చేయడానికి వారు అయిష్టత వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యాలు లోపించడం వల్ల, సిపాయిలు తమ సామాన్ల రవాణాకు వారే ఏర్పాట్లు చేసుకోవాలంటూ నిర్ణయం చేశారు. ఈ నిర్ణయం దృష్ట్యా, సిపాయిలు తమ భత్యాన్ని రెట్టింపు చేయాలని, లేనిచో, బర్మాకు తరలేది లేదని భీష్మించారు. అన్నింటికంటె ముఖ్యంగా, సముద్ర ప్రయాణాన్ని సిపాయీలు వ్యతిరేకించారు. సముద్ర ప్రయాణం తమ మతానికి విరుద్ధమని, సాంప్రదాయ నిషిద్ధమని వారు నిరసించారు. 1824 నవంబర్ 1న ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించారు.

తన ఆజ్ఞను సిపాయిలు పాటించక పోవడంతో, చండశాసనుడైన ఆ పటాలం అధికారి, తిరుగుబాటును అణచి వేయాలని నిశ్చయించాడు. తక్షణమే, శిబిరాల్లోంచి రెండు ఇంగ్లీష్ పటాలాలు, ఒక ఫిరంగి దళ పటాలం రంగంలోకి దిగాయి. నిరాకరించిన ఆ వంగ సిపాయిలపై, గుండ్ల వర్షం కురిపించాడు. నిరాయుధుల్ని నిలువునా కాల్చి చంపాడు. అనేక మంది, యీ మారణహోమంలో సమిధలైనారు. మొత్తం పటాలమే ఆహుతైపోయింది. తరవాత, ఆ 47వ పటాలం రద్దు చేయబడింది.

బారక్‌పూర్ తిరుగుబాటు తర్వాత కూడా, 1857 లోపల అనేక సిపాయి తిరుగుబాట్లు జరిగాయి.

## 1.6 తిరుగుబాట్ల స్వభావం, ప్రాముఖ్యత

బ్రిటీష్ సామ్రాజ్య విస్తరణ కీలకదశలో నిరంతరం కొనసాగిన ఈ తిరుగుబాట్లు మొత్తంగా పరిగణిస్తే, హోరాహోరీగా సాగినవే. అయితే, అవి పూర్తిగా స్థానికమైనవి. ఒకేసారి అన్ని ప్రాంతాలకు వ్యాపించినవికావు. ఏక కాలంలో జరిగినవికావు. స్థానిక కారణాల వల్ల, అక్కడ నెలకొన్న అసంతృప్తి వల్ల జరిగినవి. అందుచేత వాటి ఫలితాలు, ప్రభావాలు తిరుగుబాటు జరిగిన ప్రాంతానికే పరిమితాలు. వాటి స్వభావంలో సారూప్యత స్పష్టంగా గోచరిస్తుంది. సమయంలో, ప్రాంతం లోను విడదీయబడినప్పటికీ, ఒకే విధమైన పరిస్థితులకు ప్రాతినిధ్యం వహించడమే ఇందుకు కారణం.

## 1.7 సంగ్రహంగా

1. ప్రభువర్గంలో నెలకొన్న రాజకీయ అసంతృప్తి, కంపెనీ ప్రభుత్వ ఆర్థిక విధానం వల్ల ఏర్పడిన దుస్థితి, గిరిజనుల అసంతృప్తి, 1857 పూర్వ తిరుగుబాట్లకు ముఖ్యకారణాలు.
2. 1857 పూర్వ తిరుగుబాట్లను ముఖ్యంగా సివిల్, గిరిజన, సిపాయి తిరుగుబాట్లుగా విభజించవచ్చు.
3. స్వభావ రీత్యా, ఈ తిరుగుబాట్లు స్థానికమైనవి. అందువలన, వాటి ఫలితాలు తిరుగుబాటు జరిగిన ప్రాంతానికే పరిమితాలు. ఈ ప్రతిఘటన విఫలమైనప్పటికీ తర్వాత జరిగిన స్వాతంత్ర్య సమర కాలంలో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలుగ చేసింది.

## 1.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయుండి.**

1. 1857 పూర్వ తిరుగుబాట్లకు కారణాలు వివరించండి.
2. విజయరామరాజు తిరుగుబాటును గురించి విశదంగా తెల్పండి.
3. సంథాలుల తిరుగుబాటు ఎందుకు ప్రారంభమైంది? దాని ప్రాముఖ్యత ఏమి?

**II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. సన్యాసుల తిరుగుబాటు గురించి క్లుప్తంగా రాయండి.
2. 'సాంప్రదాయాలకు కట్టుబడి ఉండడమే సిపాయిల తిరుగుబాట్లకు ముఖ్యకారణం' చర్చించండి.
3. "1857 పూర్వ తిరుగుబాట్లు ప్రజా ఉద్యమాలు కావు" వ్యాఖ్యానించండి.

BRAOU

## 1.9 ఉపయుక్త గ్రంథాలు


1. Anjaneyulu, M.S.R. : **Visakhapatnam District.**
2. Bipan Chandra : **India's Struggle for Independence.**
3. Chaudhuri, S.B : **Civil Disturbances during the British Rule in India.**
4. Chopra, P.N., Ravindran, T.K. Subramaniyan : **History of South India, Vol. III**
5. Majumdar, R.C. : **History of the Freedom Movement in India, Vol. I**
6. Tara Chand : **History of the Freedom Movement in India, Vol. II**
7. వెంకట రంగయ్య, మామిడిపూడి : **భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర - మొదటి భాగం.**

## 2.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడం వల్ల మీరు,

1. తిరుగుబాటు కారణాలను వివరించ గలగాలి.
2. తిరుగుబాటు గమనాన్ని తెలుప గలగాలి.
3. తిరుగుబాటు సఫలం కాకపోవడానికి గల కారణాలను సమీక్షించ గలగాలి.
4. తిరుగుబాటు ఫలితాలను, స్వభావాన్ని చర్చించ గలగాలి.

## 2.1 పరిచయం

భారతదేశ చరిత్ర గతిని, రీతిని ప్రభావం చేసిన మహత్తర సంఘటనలలో 1857 తిరుగుబాటుకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సఫలం కాకపోయినప్పటికీ, విదేశీపాలనను అంతమొందించడానికి కావించిన వీరోచిత కృషి, ఈ తిరుగుబాటు. తక్కెడతో వచ్చిన కంపెనీవారు, తుపాకీతో భారతదేశాన్ని ఆక్రమించారు. ప్లాసీ (1757) నుండి 1857 నాటికి, నూరు సంవత్సరాల సుదీర్ఘ కాలం గడచినప్పటికీ, వారు విజాతీయులుగా, దోపిడీదారులుగా కొనసాగారు. వారి లక్ష్యంలోగాని, దృక్పథంలోగాని మార్పురాలేదు. సామ్రాజ్య విస్తరణకు వక్రమార్గాలు, కుటిలనీతి అవలంభించారు. పరిపాలనా విధానంలో దేశ ప్రజలకు పరిచయంలేనివి, అయిష్టమైనవి, అర్థంకానివి ఎన్నో పెను మార్పులు చేసారు. భాష, భావం, జాతి, నీతి, భేదం కావడంతో, ప్రభుత్వం ప్రజలకు దూరమైంది. వారి వలస విధాన ప్రవృత్తి, సామ్రాజ్యవాద సంస్కృతి, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో ప్రజాజీవనంపై, విపరీత ప్రభావాన్ని చూపించాయి. రాజకీయంగా నిరంకుశత్వాన్ని, సాంఘికంగా అసమానత్వాన్ని, ఆర్థికంగా దోపిడితత్వాన్ని, బ్రిటీష్ వారు అవలంభించడం వల్ల, భారతదేశ యావత్ ప్రజానీకం పాలకుల పట్ల విరోధాన్ని, క్రోధాన్ని పెంచుకున్నారు. వారు ప్రవేశపెట్టిన కొన్ని సంస్కరణలు అపోహలకు దారితీసాయి. అన్ని వర్గాలలో అసంతృప్తి వ్యాపించింది. ఈసారి తిరుగుబాటు ప్రారంభమైంది, పలుకుబడి గల వర్గం నుంచి కాదు, బ్రిటీష్ వారికి అండగాఉన్న సిపాయిల నుంచి. కనుక, ఈ మేటి తిరుగుబాటుకు కారకులు సిపాయిలు. వీరు, ఇదివరలో ఎన్నో సార్లు తిరుగుబాట్లు లేవదీసారు. అయితే, 1857 లో వీరు ప్రారంభించిన తిరుగుబాటు సాటిలేనిది, సాహసోపేతమైనది.

BRAOU

## 2.2 తిరుగుబాటుకు కారణాలు

దీనికి ఎన్నో కారణాలు ఉన్నాయి. సౌలభ్యం కోసం, ఈ కారణాలను రాజకీయ, ఆర్థిక, మత, సాంఘిక, సైనిక కారణాలుగా వర్గీకరించవచ్చు.

### 2.2.1 రాజకీయ కారణాలు

బ్రిటీష్ వారు భారతదేశంలో తమ సామ్రాజ్యాన్ని నెలకొల్పి, అధికారాన్ని విస్తరించడానికి రెండు విధానాలు అవలంభించారు. యుద్ధాల ద్వారా రాజ్యాలను జయించే యుద్ధనీతి మొదటిది. స్వదేశీ రాజ్యాలను తమ అధికారానికి లోనుచేసుకునే వెల్లస్లీ సైన్య సహకార పద్ధతి, సంస్థానాధీశులకు

ఈ అవ లక్షణాలతో కూడిన బ్రిటీష్ పాలనా స్వభావం, సంఘంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీసింది. అధిక పన్నుల భారం వల్ల రైతుజనం రుణగ్రస్తులవడం, నిరుపేదలవడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోనైనా శిస్తును తగ్గించడం జరగలేదు. చివరకు గడ్డిని అమ్మి అయినా సరే, శిస్తును రాబట్టుకోవలసిందిగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు సూచించింది.

సాంప్రదాయక ప్రభు వర్గానికి కూడా బాధలు తప్పలేదు. తిరుగుబాటుకు తుఫాను కేంద్రమైన అయోధ్యలో తాలూకాదార్లందరు తమ అధికారాన్ని, ప్రత్యేకాధికారాలను కోల్పోయారు. వారి సంస్థానాలను ప్రభుత్వం జప్తు చేసుకోవడం వల్ల, ఏ విధమైన ఆదాయ వనరులు లేక వారు నిరాధారులయ్యారు. పనిచేసే సామర్థ్యం లేక, అభిజాత్యం వల్ల, యాచకులుగా మారలేక, దారిద్ర్యం కోరలలో వారు చిక్కిపోయారు. అవమానానికి గురిచేయబడిన వీరు, సెగలు పొగలు గక్కుతూ సిపాయీ తిరుగుబాటు సమయంలో, బ్రిటీష్ వారిపై పగతీర్చుకోవడానికి ప్రయత్నించారు.

చేతిపనుల వారికి, చేనేత వృత్తివారికి బ్రిటీష్ పాలన దుఃఖాన్నే పంచింది. స్థానిక సంస్థానాలను ఆక్రమించుకొనడం వలన వారిని పోషించేవారు, వారి వస్తువులను కొనేవారు, కనుమరుగయ్యారు. బ్రిటీష్ ప్రభుత్వం భారతీయ కుటీర పరిశ్రమలను నిరాదరించి, వాటి పతనానికి కృషి చేసింది. బ్రిటీష్ వస్తువులకు ఎంతో ప్రోత్సాహం కలుగజేసింది. దానికి తోడు, జమీందార్లు, ధనిక వర్గానికి చెందిన ఇతరులు, విదేశీ వస్తువులపై మోజు పెంచుకొనడం జరిగింది. వాటిని కలిగి ఉంటే తమ హోదా, స్థాయి పెరుగుతుందని భావించడం కూడా జరిగింది. స్వదేశీ వస్తువులకు గిరాకి తగ్గిపోయింది. తమ వృత్తులను కోల్పోయినవారు వ్యవసాయంపైనే ఆధారపడవలసి వచ్చింది.

విద్యావంతులైన భారతీయులకు కూడా మంచి ఉద్యోగాలు లభించక, అసంతృప్తికి లోనయ్యారు.

## 2.2.3 సాంఘిక, మత కారణాలు

బ్రిటీష్ వారు, తమ అధికారాన్ని భారతదేశంలో స్థిరపరచుకొనుటకు మత, సాంఘిక విషయాలలో కూడా జోక్యం చేసుకున్నారు. 1813 తర్వాత నుంచి, ఈ జోక్యం అధికమైంది. మతం హృదయాలను స్పందింప చేసేది కాబట్టి, మతం ద్వారా హిందువులను ఆకట్టుకుని, వారిని తమ పాలనకు మరింత దృఢంగా, శాశ్వతంగా కట్టివేయాలనేది వారి ధ్యేయం. హిందువులను క్రైస్తవులుగా మార్చడం బ్రిటీష్ వారి తప్పనిసరి కర్తవ్యమని, కంపెనీ డైరక్టర్ల అధ్యక్షుడైన మాంజెల్స్ నుండి సైనికాధికారులగు వీలర్, ఎడ్వర్డ్స్ మొదలైనవారు స్పష్టంగా, బహిరంగంగా పేర్కొనడం జరిగింది.

భారతీయులను క్రైస్తవులుగ చేయుటకు ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత, మత వ్యాప్తిని విద్యా వ్యాప్తితో జోడించారు. ఫలితంగా, కాలక్రమాన విద్యారంగంలో కొన్ని ప్రధాన మార్పులు చేసారు. ఇంగ్లీష్ భాష అధికార భాష అయింది. పాశ్చాత్య విద్యావ్యాప్తికి కళాశాలలు స్థాపించబడ్డాయి. విద్యాలయాలలో క్రైస్తవమత బోధన, ఒక పాఠ్యాంశమైంది. ఇంగ్లీష్ బోధనా భాష అయింది. ఇంగ్లీష్ విద్యను నేర్చుకున్న భారతీయులు జాతీయ సంస్కృతి పట్ల, విముఖతను ప్రదర్శించ సాగారు. వారిలో కొందరు మతం మార్చుకోవడం కూడా జరిగింది. వీరు, బ్రిటీష్ పరిపాలన పట్ల సానుభూతిని వ్యక్తం చేసారు.

కంపెనీ ప్రభుత్వం ఇనాం చట్టం ఒకటి తీసుకువచ్చి, విద్వాంసులు మొదలగువారు అనుభవిస్తున్న అగ్రహారాలపై కూడా పన్నులను విధించింది. వారి ఆర్థిక స్తోమతపై దెబ్బతీసింది. విద్వాంసులకు,

అసంతృప్తి, ఆ తిరుగుబాటుకు ఆయువుపట్టు. కంపెనీ ఉద్యోగం ప్రతిష్ఠాకరమైందిగాను, ఆర్థిక స్థిరత్వాన్ని కలిగినదిగాను భావించబడ్డ రోజులవి. కాగా, ఈ ప్రయోజనాలను కాదని అనిశ్చిత భవిష్యత్తును వీరు ఎంచుకోవడానికి, ముఖ్యంగా మూడు బలవత్తర కారణాలున్నాయి. అవి, సైనిక, మత, పరిపాలనా సంబంధమైనవి.

1856 లో కంపెనీ సైన్యంలో, 2,32,234 మంది స్వదేశీ సైనికులు ఉండగా, బ్రిటీష్ సైనికులు 45 వేల మంది మాత్రమే. భారతీయులు సైన్యంలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, బ్రిటీష్ వారి తరఫున పోరాడుతున్నప్పటికి జీత భత్యాలలోను, పదోన్నతిలోను, ఉద్యోగ ... వ్యత్యాసం, పక్షపాతం చూపించబడేది. కష్టానికి తగిన ఫలితం లభించేదికాదు. ఎన్ని సంవత్సరాలు సర్వీసులో ఉన్నా, సుబేదారు మించిన హోదా లభించేదికాదు. ఎదుగు బొదుగులేని ఉద్యోగం, చాలీచాలని జీత భత్యాలు, జాతి పరంగా విచక్షణ, పదోన్నతి, ప్రత్యేక సౌకర్యాల విషయంలో తీవ్ర విషక్షత ఉండేది. కింది స్థాయి బ్రిటీష్ సైనికుల నుండి, పైస్థాయి అధికారి వరకు తమను లోకువగా చూడడం, ఆజ్ఞలు జారీచేయడం, దేశీ సైనికులు అభిజాత్యాన్ని దెబ్బతీసింది. వారి అసంతృప్తి క్రమంగా కక్షగా మారింది.

కంపెనీ సైన్యానికి, కంటోన్మెంట్లకు సంబంధించిన ఉద్యోగ పరిస్థితులు సిపాయీల మతన మ్మకాలను, కట్టుబాట్లను కించపరచేవిగా ఉండేవి. బెంగాల్ సైన్యంలో అగ్రకులాలవారు అధికంగా ఉండేవారు. మొదట్లో ప్రభుత్వం, సిపాయీల డిమాండ్లను సానుభూతితో అర్థం చేసుకుని, వారు తమ కుల, మత కట్టుబాట్లకు అనుగుణంగా నడుచుకోవడానికి అవకాశం కల్పించింది. అయితే, సైనిక కార్యక్రమాలు భారతదేశ వివిధ ప్రాంతాలకే కాక, దేశాంతరాలకు కూడా విస్తరించడంతో, ఈ అవకాశం లేకుండా పోయింది. సముద్ర ప్రయాణం చేసి, విదేశాలలో యుద్ధం చేయడం దేశ సిపాయికి సాంప్రదాయ విరుద్ధం. తన కులం నుండి వెలివేయబడతాననే భయం ఉండేది. మతభ్రష్టులమౌతామని, భారతీయ సైనికులు భావించేవారు.

వీటన్నింటికి తోడు, ప్రభుత్వం తమ మతాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నదని, తమను క్రైస్తవులుగా మార్చేందుకు అనేక కుతంత్రాలు పన్నుతున్నదనే అనుమానం, వారిని పీడించ సాగింది. ఇతర కారణాల కంటె ఈ భయం, సందేహాలు వారిలో ఎక్కువ అసంతృప్తిని కలిగించాయి. అప్పుడప్పుడు వారి విషయమై అధికారులు తీసుకున్న నిర్బంధ చర్యలు, వీటికి మరింత బలాన్నిచ్చాయి. సిపాయీల కట్టు, జుట్టు, బొట్టు, బాహ్యరూపం గురించిన విషయాలలో క్రమశిక్షణ పేరుతో జోక్యం చేసుకోవడం, 1856 లో కానింగ్ సామాన్య సేవా నియుక్త చట్టము (General Service Englistment Act) ను అమలు చేయడం, సిపాయిలలో అలజడిని రేపింది.

కొన్ని కంటోన్మెంట్లలో మిషనరీల ప్రచారం బహిరంగంగా, చురుకుగా సాగింది. వీరికి అధికారుల ప్రోత్సాహం లభించేది. సతీ సహగమనం వంటి పూర్వాచారాలను నిషేధిస్తూ (1829) చట్టాలను చేయడం వీరి అనుమానాలకు మరింత పుష్టి నిచ్చింది. ఫిరంగితోబాటు బైబిల్ పుచ్చుకుని, భారతీయుల మత ధర్మాలను బ్రిటీష్ వారు మంటగలుపుతున్నారనే భావం, భారతీయ సైనికుల్లో ఏర్పడింది.

1856 లో కానింగ్ కొత్త రకమైన బారు (ఎన్‌ఫీల్డ్) తుపాకులను ప్రవేశపెట్టడంతో, సిపాయీల అసంతృప్తి జ్వాల భగ్గుమన్నది. ఈ తుపాకుల తూటాలపైన ఆవు, పంది, కొవ్వును పూశారని ప్రచారం జరిగింది. కొవ్వు పూసిన తూటా చివరి భాగాన్ని నోటితో కొరికి, తుపాకీలో వుంచవలసి వచ్చింది. ఇది హిందువులను, మహమ్మదీయులను బాధించింది. వారి నిరసనను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇది తమ మతంపై దాడి తప్ప మరేమి కాదని, తమ మతం కష్టాల్లో పడిందని వారు భావించారు. పతనం కానున్న మతాన్ని పరిరక్షించడమే, తమ కర్తవ్యమని వారు భావించారు.

తిరుగుబాటు ధోరణి ప్రబలమవడానికి, బ్రిటీష్ వారిలో జీర్ణించుకు పోయిన అహంకార భావం కూడా తోడ్పడింది. వారు, ఈ తిరుగుబాటు ధోరణులను, హెచ్చరికలను తేలిగ్గా తీసుకున్నారు. ఇది హిందువుల ఉద్యమమని, అగ్రకులాల ప్రేరితమని, త్వరలో సమసిపోతుందని అపోహపడ్డారు. తాము శక్తివంతులమని, తమ అధికారానికి ఎదురులేదని, దాదాపు 100 సంవత్సరాల నుండి భారతీయుల స్వభావాన్ని, ప్రకృతిని తాము చదివామని, వారిలో తిరుగుబాటుకు సాహసించే మనోవైఖరి శూన్యమని, వారు గట్టిగా నమ్మారు. ముస్లింలు హిందువుల మధ్య ఐక్యత కొనసాగదని, అందువలన తిరుగుబాటు తాత్కాలికమని వారు భ్రమపడ్డారు. ఈ విధమైన ధోరణితో బ్రిటీష్ ప్రభుత్వం, తిరుగుబాటు హెచ్చరికలను పట్టించుకోలేక, అశ్రద్ధ చేసింది. సకాలంలో సరైన చర్యలు చేపట్టలేదు. ఇది, తిరుగుబాటు తీవ్రతకు కారణమైంది.

## 2.4 తిరుగుబాటు - మీరట్ సంఘటన

ఆనాడు, ఉత్తర హిందూస్థానంలో మీరట్ కంటోన్మెంట్ చాలా ముఖ్యమైనది. బారక్‌పూర్‌లో జరిగిన సంఘటన వార్త మీరట్‌కు చేరింది. ఏప్రిల్ 24న కర్నల్ స్మిత్, మూడవ అశ్వదళానికి చెందిన సిపాయీలను, కొత్త తూటాలను ఉపయోగించవలసిందిగా ఆజ్ఞాపించాడు. ఈ దళానికి చెందిన 90 మందిలో 85 మంది, తూటాలను ఉపయోగించడానికి నిరాకరించారు. అధికారులు వారిని సైనిక న్యాయస్థానంలో విచారణ చేసి, వారికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను విధించారు. ఇది, సిపాయిలలో మరింత అసంతృప్తిని కలుగచేసింది. మిగిలిన సిపాయీలకు గుణపాఠం నేర్పేందుకు, మే 9న అధికారులు శిక్షితులను అందరిని తోటి సిపాయిల ఎదుట, కవాతు మైదానంలో అవమానించారు. వారి సైనిక దుస్తులను తొలగించి, ఇనుప బేడీలు వేశారు. ఈ చర్య, వారి తిరుగుబాటుకు దారి తీసింది. మే 10న తిరుగుబాటు ప్రారంభమైంది. సంధలాది సిపాయీలు సాయుధులై, జైలుకు వెళ్ళి, నిర్బంధంలో ఉన్న సిపాయీలను విడుదల చేసారు. అందిన ఆయుధాలను తీసుకొని, కంటికి కనిపించిన ప్రతి బ్రిటీష్ వారిని చంపేశారు. ప్రభుత్వ ఖజానాను దోచుకున్నారు. ఢిల్లీకి గల ప్రాముఖ్యత దృష్ట్యా, వారు ఆనగరాన్ని ఆక్రమించడానికి నిశ్చయించారు. ఢిల్లీ వైపు బయలు దేరారు. 1857 మే 10న, మీరట్ సిపాయీలు తిరుగుబాటును ప్రారంభించడం వల్ల, అంతా తారుమారైంది. తిరుగుబాటు గమనం అస్తవ్యస్తమయింది. తిరుగుబాటును ఏక కాలంలో లేవదీసేందుకు ముఖ్య నాయకులు నిర్ణయించుకొనిన తేదీ, 1857 మే 31. అంతకు ముందే తిరుగుబాటు ప్రారంభం కావడం వల్ల, కొంత అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఈ తొందరపాటు చర్య, బ్రిటీష్‌వారు తగిన చర్యలు తీసుకోవడానికి, తిరుగుబాటును అణచివేయడానికి తోడ్పడే పరిస్థితులను, అవకాశాన్ని కలుగచేసింది.

## 2.5 తిరుగుబాటు వ్యాప్తి

మీరట్ నుండి బయలు దేరిన తిరుగుబాటుదార్లు, మే 11న ఉదయం ఢిల్లీ చేరుకున్నారు. మీరట్‌లోని బ్రిటీష్ దళాలు వీరిని వెంటాడక పోవడంవల్ల, వీరు ఢిల్లీ చేరుకోవడం సునాయాసమైంది. యమునా నదిని దాటి, ఎర్రకోట వైపు పురోగమించారు. అప్పుడు, అక్కడ వీరిని ఎదుర్కోవడానికి సరిపోయినంత బ్రిటీష్ సైన్యం లేదు. జనసందోహం వెంటరాగా, వీరు ఎర్రకోటలో ప్రవేశించారు. రెండవ బహదూర్‌షాను కలిసి తమకు నాయకత్వం వహించ వలసిందని, బ్రిటీష్ ప్రభుత్వాన్ని తొలగించే ఉద్యమాన్ని సాగించ వలసిందని వత్తిడి చేసారు. డెబ్బై ఏళ్లు దాటిన వృద్ధుడతడు. బ్రిటీష్

బ్రిటీష్ వారి వశమైంది. అందువలన, ఢిల్లీ ముట్టడి బ్రిటీష్ వారికి సులభమైంది. అయినప్పటికీ, వారు తమ సైనికబలం వృద్ధిచెందే వరకు రక్షణాత్మక వైఖరినే అవలంభించారు. జూన్ 24 న, నెవైల్ చేంబర్లైన్ దళాలు, ఆగస్టు 14న, నికోల్సన్ దళాలు రావడంతో, వారి సైనికబలం వృద్ధి చెందింది. సెప్టెంబర్ 3న, కోట గోడలను ఛేధించడానికి కావలసిన యంత్ర సామాగ్రి కూడా రిడ్జికి చేరింది. ఈ నాలుగు నెలల కాలాన్ని, సిపాయిలు సద్వినియోగం చేసుకోలేదు. వారికి వ్యూహ రచనలో నిపుణులు లేరు. అందరిని ఒకే తాటిపై నడపించగల సమర్థుడైన నాయకుడులేడు. తగినంత ఆయుధ సామాగ్రి లేదు. కొత్త వాటిని తయారు చేసుకోవడానికి, కావలసిన కార్ఖానాలు లేవు. రాకపోకల విషయంలో, సమాచారాన్ని పంపుకునే విషయంలో సౌకర్యాలులేవు. వారి అనైక్యతను, వైఫల్యాలను బ్రిటీష్ వారు సొమ్ము చేసుకున్నారు.

సర్వసన్నద్ధులైన బ్రిటీష్ దళాలు, సెప్టెంబర్ 11 నుండి ఎదురుదాడులు ప్రారంభించాయి. కోట గోడలపైన, ప్రధానమైన ముఖ ద్వారాలపైన దాడులు మొదలైనాయి. అది మొదలు, తొమ్మిది రోజులు భీకర పోరాటం జరిగింది. ఎడతెరపిలేని దాడులు సాగించి, క్రమ క్రమంగా ఒక్కొక్క ప్రదేశాన్ని, ఒక్కొక్క ముఖద్వారాన్ని ఆక్రమించారు. ముఖ్యంగా, సబ్జి మండి, కాశ్మీర్ గేట్ వద్ద జరిగిన భీకర పోరాటాలలో విజయం, బ్రిటీష్ వారిని వరించింది. విజయ సారథియైన నికోల్సన్, గాయం తగిలి మరణించాడు. 1857 సెప్టెంబర్ 20న ఢిల్లీ బ్రిటీష్ వారి వశమైంది. హుమయూన్ గోరీ వద్ద తలదాచుకున్న బహదూర్‌షా, హాడ్సన్ అనే సైనికాధికారికి బందీ అయ్యాడు. అతని కుమారులను, మనుమణ్ణి పరాభవించి, కాల్చి చంపివేశారు. బహదూర్‌షాను, అతని భార్యను విచారణ చేసి, యావజ్జీవ ఖైదు శిక్ష విధించారు. దేశ బహిష్కరణ గావించి, రంగూన్‌కు పంపారు. ఢిల్లీ నగర పతనంతో, తిరుగుబాటు వెన్నెముక విరిగింది. బ్రిటీష్ వారి సైనికశక్తి, వ్యూహరచన గెలిచింది. తిరుగుబాటుదార్లకు ఒక ఆశయం, ఒక గుర్తు లేకుండా పోయింది. బ్రిటీష్ వారు ఇతర కేంద్రాలలో తిరుగుబాట్లను అణచివేయడానికి, మార్గం సుగమమైంది.

ఢిల్లీ పతనం, తిరుగుబాటు అంతానికి ఆరంభం. అది, తిరుగుబాటు విధిని నిర్ణయించిన ఘటన. భారతదేశంలో బ్రిటీష్ వారి అస్తిత్వం ఖాయమైంది.

### 2.5.2 కాన్పూర్

తిరుగుబాటు కేంద్రంగా మారి, యుద్ధ రంగమైన ముఖ్య నగరాలలో రెండవది, కాన్పూర్. ఇది, ఆనాటి సిపాయి దళాల స్థావరాలలో ప్రాధాన్యం కలది. అక్కడ లేవదీయబడిన తిరుగుబాటు తీవ్రమైంది, ఘనమైంది. మే 14 నుండి కాన్పూర్‌లోని సిపాయిలు కూడా ఉద్రేకపూరితులై ఉన్నారు, కాని, వారు తిరుగుబాటుకు పూనుకొనలేదు. వారి దళాధిపతి వీలర్ వీరి విధేయతను, విశ్వసనీయతను శంకించి, కొన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాడు. ఈ రెచ్చకొట్టే చర్యలవల్ల, సిపాయీల మనోవైఖరి మారసాగింది. నిరాయుధులను గావించి, తమను శిక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భావించి, జూన్ 4న తిరుగుబాటు చేసారు. నానాసాహెబ్ అధీనంలో ఉన్న సిపాయీలు కూడా వీరితో చేతులు కలిపారు. కోశాగారాన్ని, ఆయుధాగారాన్ని వశపర్చుకున్నారు. నానాసాహెబ్‌ను తమ నాయకునిగా ఎన్నుకున్నారు. వీలర్ ఏర్పర్చిన తాత్కాలిక శిబిరాన్ని ముట్టడించారు. మూడు వారాల తర్వాత, బ్రిటీష్ దళం లొంగిపోయింది. కాన్పూర్ నానాసాహెబ్ అధీనమైంది. జూన్ 28న అతనిని పీష్వాగా ప్రకటించారు. నానాసాహెబ్ దేశంలోని ఆఖరు హిందూ సామ్రాజ్యానికి ప్రాతినిధ్యం వహించిన వాడు కావడం వలన, ఈ తిరుగుబాటుకు అధిక ప్రాముఖ్యం ఉంది.

## 2.5.3 అయోధ్య

డల్హౌసి అయోధ్యను 1856 లో ఆక్రమించుకున్నాడు. రాజ్య దురాక్రమణను, రాజును, రాజ కుటుంబాన్ని అవమాన పర్చడాన్ని ప్రజలు తీవ్రంగా నిరసించారు. కొత్త రెవిన్యూ బందోబస్తులు గ్రామీణ ప్రజానీకంలో ఆవేశ, కావేషాలను తీవ్రతరం చేశాయి. రాజ ప్రాసాదాలను దుర్వినియోగం చేయడం, గిడ్డంగులలో ఉంచిన ఆస్తులను కొల్లగొట్టడం, పశువులను వేలం వేయడం మొదలైన చర్యలు, ఉద్రేకాన్ని కలుగ చేశాయి. ప్రజల ఆర్థిక పరిస్థితి క్రమేపీ దిగజారసాగింది. ధాన్యం ధరలు విపరీతంగా పెరగడంవల్ల, సాధారణ జనం కష్టాలపాలయ్యారు. రాజపోషణలో ఉన్న వందలాది విద్వాంసులు, కళాకారులు, చేతివృత్తులవారు జీవనోపాధిని కోల్పోయి, నిరుపేదలయ్యారు. వందలాది తాలూకాదార్లు, వారి భూములను పోగొట్టుకొన్నారు. ఉన్నతోద్యోగాలను అనుభవిస్తూ వచ్చిన ప్రముఖులు, సైన్యంలో పనిచేస్తున్న సైనికులు, కొలువులు కోల్పోయి బికారులయ్యారు. రాజవంశం వారికి తగిన భరణాలు ఇవ్వకపోవడం వల్ల, వారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. బ్రిటీష్ దళాలలోని సిపాయిలు అనేకులు అయోధ్య రాష్ట్రానికి చెందినవారు. పై విధంగా నష్టపడిన వారనేకులు వారి కుటుంబాలకు, బంధువర్గానికి చెందినవారు. ఈ పరిస్థితులలో, అయోధ్య రాజ్యంలోని అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి పాలై, తిరుగుబాటులో పాల్గొనడం జరిగింది.

అయోధ్యలో తిరుగుబాటు, జాతీయ తిరుగుబాటు రూపాన్ని దాల్చింది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. లక్నోకు నానాసాహెబ్, అజీముల్లాలు ఏప్రిల్‌లో వచ్చి వెళ్ళడం, తిరుగుబాటు సన్నాహాలను ఉధృతం చేసింది.

రాజ్యానికి ప్రధాన నగరమైన లక్నోలో సిపాయిలు, మే 31న తిరుగుబాటు లేవదీశారు. తిరుగుబాటు అయోధ్య అంతా దావానలంగా వ్యాపించింది. జూన్ 15 నాటికి, రెసిడెన్సీ ప్రాంతం తప్ప మిగిలిన రాజ్యమంతా స్వతంత్రమైంది. రాజ్యంలో బ్రిటీష్ వారి అధికారం అదృశ్యమైంది. దళాలు తిరుగుబాటు చేశాయి. ప్రజలు ప్రభుత్వం పట్ల, తమ విధేయతను చూపడం మానేశారు. ఈ పరిస్థితులలో బ్రిటీష్ రెసిడెంట్ హెన్రీ లారెన్స్ (Henry Lawrence) 1000 మంది బ్రిటీష్ సైనికులు, 700 మంది సిపాయిలతోను రెసిడెన్సీ భవనాన్ని, అందులోని ఇండ్లను ఒక శిబిరంగా మార్చాడు. జూన్ 29న వివిధ కేంద్రాలలోని సిపాయిలు, లక్నోను ఆక్రమించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. లారెన్స్ లక్నోకు దగ్గరలో చిన్‌హట్ అనేచోట వారిని ఎదుర్కొన్నాడు. ఆ యుద్ధంలో అతడు పరాజితుడై, అతికష్టం మీద తన మిగులు సైన్యంతో రెసిడెన్సీని చేరుకున్నాడు. సిపాయిలు వెంటబడి, రెసిడెన్సీని ముట్టడించారు. ఆగస్టులో ఒక స్వతంత్ర ప్రభుత్వం ఏర్పడింది. బందీగా వున్న వజీద్ ఆలీషా భార్య, బేగం హజరత్ మహల్ తన మైనర్ కుమారుడికి పట్టం గట్టి, అతని పేరిట పరిపాలన సాగించింది. తిరుగుబాటుదార్లకు నాయకత్వం వహించింది. ఆమె దృఢ నిశ్చయం, అచంచల దీక్ష కలది. పౌరుషం, నేర్పును ప్రదర్శించి తిరుగుబాటును కొనసాగించింది.

జూన్ 30 నుండి సెప్టెంబర్ 25 వరకు రెసిడెన్సీ ముట్టడిలో ఉంది. సిపాయిలు జరిపిన కాల్పులలో, కొందరు బ్రిటీష్ సైనికులు, రెసిడెంట్ లారెన్స్ మరణించారు. కాని, ఈ కాల్పులు రెసిడెన్సీని వశపర్చుకోడానికి తోడ్పడలేదు. కాగా, పరిస్థితులు నానాటికి క్షీణించసాగాయి. వెంటనే సహాయం అందకపోతే, రెసిడెన్సీ బ్రిటీష్ వారి చేతుల నుండి జారిపోయే పరిస్థితి ఏర్పడింది. వారిని ఆదుకొనడానికి హేవ్‌లాక్ (Havelock), తన సైన్యంతో రెసిడెన్సీకి బయలు దేరాడు. జమీందార్లు, తాలూకాదార్లు తమ సైన్యాలను సమీకరించి, అతనికి అవరోధం కల్పించారు. ప్రతి అడుగు అడుగున

తిరుగుబాటు నాయకులలో మిక్కిలి ఆకర్షణీయమైన అగ్రశేణి నాయకురాలు, ఝాన్సీరాణి లక్ష్మీబాయి. 1835లో కషి (Kashi) అనేచోట ఆమె జన్మించింది. ఆమె తండ్రి మోంపంత్ బల్వంతరావు. ఆమె అసలు పేరు మణికర్ణిక. తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు, ధైర్య సాహసాలు కల ధీశాలి. కత్తిసాము, గుర్రపుస్వారీలో అసమాన ప్రావీణ్యం కల వీరనారి. 1851 లో ఆమెకు ఝాన్సీ మహారాజైన గంగాధర్ రావుతో వివాహమైంది. వారి ఏకైక పుత్రుడు బాల్య దశలోనే మరణించాడు. వారు, అయిదేళ్ళ దామోదరరావు అనే బాలుని దత్తత చేసుకున్నారు. ఆమె భర్త 1853 నవంబర్ 21న దివంగతుడయ్యాడు. తర్వాత లక్ష్మీబాయి సంరక్షురాలిగా, తన కుమారుని పేరిట పరిపాలన కొనసాగించింది. సమర్థవంతమైన పరిపాలనతో ప్రజలకు దగ్గరైంది. 1854 ఫిబ్రవరి 27న డల్హౌసి దత్తత స్వీకార రద్దు చట్టం ద్వారా ఝాన్సీ సంస్థానాన్ని, బ్రిటీష్ సామ్రాజ్యంలో కలుపుకున్నాడు. ఆమెకు ఏటా 60 వేల రూపాయలు భరణం ఇచ్చే ఏర్పాటు చేశాడు. ఈ అక్రమ ర్యను ఆమె ఆక్షేపించింది, నిరశించింది. 19 సంవత్సరాలు ఆమె, మార్గాంతరం లేక, బ్రిటీష్ వారి అక్రమ చర్యలను సహించింది. తనకు జరిగిన అన్యాయాన్ని మాత్రం, ఆమె మరవలేదు. ప్రభుత్వ బాధింపు, వేధింపు చర్యల వలన, ఆమె బ్రిటీష్ వారి భీషణ శత్రువుగా మారింది.

1857 జూన్ నెలలో ఝాన్సీలోని సేనలు ఎదురు తిరిగాయి. కోశాగారాన్ని ఆయుధగారాన్ని వశపరచుకొని, అధికారులలో కొందరిని హత్య గావించారు. కోటలోకి వెళ్ళి, అక్కడ తలదాచుకున్న బ్రిటీష్ వారిని చంపారు. ఈ హత్యలు "జోఖన్‌బాగ్ హత్యాకాండ" గా ప్రసిద్ధి. ఈ తిరుగుబాటులో లక్ష్మీబాయి ఎలాంటి పాత్రను నిర్వహించలేదు. అదే విషయాన్ని ఆమె లేఖల ద్వారా, స్థానిక బ్రిటీష్ కమీషనర్‌కు తెలిపింది. సిపాయిల దుష్ప్రవర్తనను, వారు గావించిన హత్యలను తీవ్రంగా ఖండించింది. కమీషనర్ కూడా, రాణి ప్రమేయం లేదన్న సంగతిని గ్రహించాడు. బ్రిటీష్ వారి అధికారం పునః స్థాపితమగుటకు కొంతకాలం పడుతుందని, అప్పటి వరకు వారి ప్రతినిధిగా ఆమె ఝాన్సీని పరిపాలించడం మంచిదని, ప్రభుత్వానికి నివేదిక పంపాడు. అతడు పంపిన అజ్ఞాపత్రాన్ని అనుసరించి , లక్ష్మీబాయి, పరిపాలన బాధ్యతను చేపట్టింది. దేశంలో సుస్థిర పాలనను మంచి ఏర్పాటు గావించింది. కలకత్తాలోని అధికారులకు మాత్రం, ఆమెపట్ల విశ్వాసం కుదరలేదు. జూన్ హత్యాకాండకు ఆమెయే కారకురాలని, తిరుగుబాటులో ఆమెకు జోక్యం ఉన్నదని వారు నమ్మారు. ఆమెను శిక్షించడానికి కూడా నిశ్చయించారు. బ్రిటీష్ వారి చేతులలో ఉరిశిక్షకు గురికావడం కంటె, తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకొనుటకు వారితో పోరాడి వీరమరణం పొందటయే మంచిదని ఆమె నిర్ణయించుకొంది. ప్రతిఘటనకు అవసరమైన సైనిక చర్యలతో సహా అన్ని చర్యలు చేపట్ట సాగింది. తాంతియా తోపేతో సంప్రదింపులు ప్రారంభించింది. యుద్ధానికి సిద్ధమైంది.

BRAOU

తిరుగుబాటు నేరం మోపి, ఝాన్సీని ముట్టడించడానికి, హ్యూ రోస్ (Hugh Rose) అనే ఆంగ్ల సేనానిని ప్రభుత్వం నియమించింది. అతడు 1858 మార్చిలో కోటను ముట్టడించాడు. రోస్ రాకను తెలుసుకున్న రాణి, సిపాయిలకు నాయకత్వం వహించింది. ప్రజలందరిని కూడగట్టి, ఒక్క తాటిమీద నిలబెట్టింది. బ్రిటీష్ సైన్యానికి ఆహార పదార్థాలు అందకుండా చేసింది. కాని గ్వాలియర్, తెహ్రి, ఘర్వాల్ సంస్థానాధీశులు వారికి ఆహార పదార్థాలు అందజేసి ఆదుకున్నారు. మార్చి 24న యుద్ధం ప్రారంభమైంది. ఎనిమిది రోజుల పాటు భయంకర పోరాటం కొనసాగింది. లక్ష్మీబాయి స్వయంగా యుద్ధంలో పాల్గొన్నది. కోట గోడలను బేధించడానికి రోస్ చేసిన ప్రయత్నాలను ఎదుర్కొంది. స్త్రీలు కూడా అనేకులు ఆమెతో కలసి పోరాడారు. సైనికులందరు అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించారు. కాని, 30 న రోస్ కోట గోడలలో ఒక ప్రదేశాన్ని బేధించ గలిగాడు. ఆ సమయంలో తాంతియా తోపే పెద్ద సైన్యంతో ఝాన్సీని చేరుకున్నాడు. రోస్‌కు ముందు ఝాన్సీ కోట ముట్టడిని కొనసాగించాలా లేక తాంతియా సైన్యాలను ఎదుర్కొనడమా అనే సమస్య ఎదురైంది. తాంతియానే ఎదుర్కొని, అతని సేనలను చెల్లా చెదరు చేసాడు. ఏప్రిల్


THE
MUTINY
Showing
THE DISTRICTS CHIEFLY AFFECTED
Scale - 1 Inch 95 Miles
NEPAL
ROHILKHAND
OUDH
DOAB
RAJPUTANA
SINDHIA
BUNDELKHAND
HOLKAR
DELHI
AGRA
LUCKNOW
Cawnpore
Allahabad
Benares
Jhansi
Jeypur
Nasirabad
Indur
R Ganges
R Jamna
R Chambal
R Nerbudda
R Gandak

వారు గ్రహించారు. వారి విధానాల్లో, వైఖరిలో గమనించ దగిన మార్పు వచ్చింది. తమ మనుగడకు, పాలన సుస్థిరతకు విధేయవర్గం అవశ్యకత గుర్తించబడింది. పాలిస్తూ విభజించడం, విభజిస్తూ పాలించడం అమలు చేయడం ప్రారంభించారు. పౌర పరిపాలన, సైనిక పరిపాలనలోని కీలక పదవులను తమ వారితో నింపుకుని, పరిపాలనపై తమ పట్టును మరింత దృఢం చేసుకోవడం జరిగింది. 1858 నవంబర్ 1న విక్టోరియారాణి, తాము అమలు చేయబోయే ఘన కార్యాలను, చేసిన తప్పులను సరిదిద్దుకునే విధానాలను, తన ప్రకటన ద్వారా తెలియ చేసింది.

### 2.7.1 కంపెనీ పాలన రద్దు

పరిపాలనాధికారం చేతులు మారింది. కంపెనీ పాలన రద్దయింది. బ్రిటీష్ ప్రభుత్వ ప్రత్యక్ష పాలన ప్రారంభమైంది. భారతదేశంలో పరిపాలనా వ్యవస్థలో పెద్ద మార్పులు జరగలేదు. గవర్నర్ జనరల్, రాజ ప్రతినిధి (Viceroy) అనే బిరుదు చేర్చబడి అత్యున్నత అధికారిగా కొనసాగాడు. 1858 చట్టం వల్ల ఇంగ్లండ్‌లో మాత్రం 'భారతదేశ కార్యదర్శి' అనే అధికారి భారతదేశ పరిపాలనా విషయాలను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి నియమించ బడ్డాడు. అతడు బ్రిటీష్ మంత్రి మండలిలో సభ్యుడు కూడా.

### 2.7.2 బ్రిటీష్ ప్రభుత్వ విధానాలలో మార్పు

దేశీయ రాజ్యాల పట్ల, బ్రిటీష్ వారి విధానంలో మార్పు వచ్చింది. తిరుగుబాటు సమయంలో దేశీయ సంస్థానాధీశులనేకులు ప్రదర్శించిన విధేయత, సహకరించిన తీరు, దాని వల్ల తమకు కలిగిన ప్రయోజనాన్ని బ్రిటీష్ వారు ఉపేక్షించలేదు. వారి పట్ల, విరోధం కంటె మైత్రీభావం తమకు లాభదాయకమని గ్రహించారు. వారి పట్ల అనుకూల వైఖరి ప్రదర్శించ సాగారు. సంస్థానాలను, రాజ్యాలను బ్రిటీష్ సామ్రాజ్యంలో కలుపుకోబోమని, వాటి మనుగడకు భంగకరమైన చర్యలు చేపట్టడం జరగదని హామీ ఇచ్చారు. తిరుగుబాటుకు ముఖ్య కారణమైన రాజ్య సంక్రమణ సిద్ధాంతం రద్దు చేయబడింది. వారి అధికారాలు, హక్కులు, గౌరవ మర్యాదలు మన్నించబడతాయని వాగ్దానం చేసారు. సాధారణ పరిస్థితులు నెలకొనడానికి వీలుగా, తిరుగుబాటుదార్లలో అనేకులకు క్షమాభిక్ష ప్రకటించారు. అయోధ్యలో తిరుగుబాటులో పాల్గొన్న తాలూకాదార్లందరికి వారి వారి ఎస్టేటులు తిరిగి ఇవ్వడం జరిగింది. వీరందరు బ్రిటీష్ వారికి వత్తాసు పలుకుతూ సామ్రాజ్యవాద, ముద్దు బిడ్డలుగా వ్యవహరించారు.

విజాతీయులు, విదేశీయులైన బ్రిటీష్ వారు, తమకు సువిశాలమైన దేశాన్ని పాలించడానికి ప్రజల మద్దతు కూడా అవసరమన్న విషయం గుర్తించారు. తమ శాశ్వత ప్రయోజనాల దృష్ట్యా, శాంతి భద్రతల పరిరక్షణకు, పాలనా యంత్రాంగం సాఫీగా నడవడానికి కొన్ని సంస్కరణలు, విధాన నిర్ణయాలు అవసరమని తెలుసుకున్నారు. అణచివేత విధానం నిరసనను, ప్రతిఘటనను సంపాదించి పెడుతుందని గ్రహించారు. ప్రజల అసంతృప్తిని తొలగించడానికి కృషి జరగాలని, కనీసం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలనే స్పృహ కలిగింది. వారిని కొన్ని రంగాలలోనైన, పరిమితంగా నైన భాగస్వాములను చేయడం గురించి తర్జన భర్జనలు ప్రారంభమయ్యాయి. మత విషయాలలో జోక్యం కలిగించుకోబోమని తెలియ చేయబడింది. వారు ఏ జాతికి, ఏ మతానికి చెందినవారైన విద్య, ప్రతిభ, నిజాయితీ, సమర్థత గలవారైతే ప్రభుత్వోద్యోగాలకు అర్హులని ప్రకటించారు. ముఖ్యంగా, రాజకీయ వ్యవస్థలో దేశ ప్రజలను భాగస్వాములను చేయాలనే భావన కలిగింది. ఆ విధంగా చేయడం వల్ల, అభిప్రాయ విభేదాలు తగ్గుతాయని భావించారు. 1861 కౌన్సిల్ చట్టం ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉద్దేశింపబడింది. న్యాయపరమైన విషయాలలో దేశీయ ఆచారాలకు, అలవాట్లకు, ప్రాచీన సాంప్రదాయాలకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొనబడింది.

పట్ల కక్ష పూనినవి. ప్రభుత్వం తిరుగుబాటును అణచివేసి, తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చింది". ఇది వీరి వాదన. కాగా, తిరుగుబాటు సైనిక పితూరీగా ప్రారంభమైన మాట వాస్తవమైనప్పటికీ, అది అన్ని ప్రాంతాలలో సైన్యానికి మాత్రమే పరిమితం కాలేదు. పైగా, సిపాయీలందరు ఇందులో పాల్గొనలేదు. చాలా మంది ప్రభుత్వం తరపున పోరాడి, దాని అణచివేతకు సహకరించారు. తిరుగుబాటుదార్లలో, అన్ని వర్గాల ప్రజలు ఉన్నారు. అయోధ్యలోను, బీహార్‌లోని కొన్ని జిల్లాలలోను ప్రజాబాహుళ్యం దానిని ఆదరించింది. 1858-59 లో సైనికులతో పాటు, వేల సంఖ్యలో ప్రజలను కూడా అపరాధులుగా పరిగణించి, విచారించడం జరిగింది.

T.R. Holmes మరికొందరు ఇంగ్లీష్ చరిత్రకారులు, 1857 తిరుగుబాటు "నాగరికతకు అనాగరికతకు మధ్య జరిగిన సంఘర్షణ" అని పేర్కొన్నారు, (a conflict between civilization and barbarism). ఈ విధమైన వివరణలో సంకుచిత జాతి దురహంకారం వ్యక్తమవుతోంది. తిరుగుబాటు సమయంలో బ్రిటీష్ వారు, భారతీయులు, ఉభయులు విపరీతాలకు పాల్పడ్డారు. సిపాయిలు ఢిల్లీ, కాన్పూర్, లక్నోలలో అరాచక చర్యలకు పాల్పడితే, ఢిల్లీ, అలహాబాద్, బెనారస్ ప్రాంతాలలో బ్రిటీష్ వారి ఖాతా కూడా కిరాతక చర్యలతో నిండివుంది. హడ్సన్ (Hodson), నీల్ (Neill) చర్యలు సభ్యసమాజాన్ని తలవంచుకునే రీతిలో కొనసాగాయి. కక్ష, పగ, మానవత్వాన్ని కించ పరచాయి. వాస్తవం ఇలా వుండగా, భారతీయులే అనాగరికులని, బ్రిటీష్ వారు నాగరికులని భావించడం, సమంజసంగా తోచదు అన్నారు.

బెంజమన్ డిజ్‌రేలి (Benjamin Disraeli) 1857 తిరుగుబాటును 'జాతీయ తిరుగుబాటు' గా (a national rising) గా అభివర్ణించాడు. అది, క్షణిక ఆవేశంలో చెలరేగింది కాదు. సామ్రాజ్యాల క్షీణత, పతనం, కొవ్వు పూసిన తుపాకీల విషయాలు కావు. అది, యధోచిత కారణాలవల్ల, యధోచిత కారణాల కలయిక వల్ల, చెలరేగిన తిరుగుబాటని నిర్ధారించాడు. 'The Great Rebellion' అనే గ్రంథంలో అశోక్ మెహతా ఈ తిరుగుబాటు, జాతీయ స్వభావం గలదని నిరూపించేందుకు ప్రయత్నించాడు. వీర్ సావర్కర్ (Vir Savarkar) అది 'యోజిత జాతీయ స్వతంత్ర సమరమని' (planned war of national independence) వక్కాణించాడు. ఈ తిరుగుబాటు అనేక రిహార్సల్స్ తర్వాత, 1857 లో ప్రదర్శించబడిందని తెలిపాడు. ఆర్. సి. మజుందార్, ఎస్. ఎన్. సేన్. (S. N. Sen) ల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి; విఖ్యాత చారిత్రక పరిశోధకులైన వీరు ఈ తిరుగుబాటుకు సంబంధించిన రికార్డు లన్నింటిని అధ్యయనం చేశారు. 1857-58 లో జరిగిన సంఘటనల అర్థ నిర్ణయంలో విభేదించారు. ముందుగా పథకాలు వేసుకుని జరిపింది గాదని, అది దానంతటే అది ఉత్పన్నమైందని వీరు భావించారు. నానాసాహెబ్ లక్నోకు, అంబాలాకు 1857 మార్చి- ఏప్రిల్‌లో వెళ్ళడం, తిరుగుబాటు మే లో ప్రారంభమవడం కాని, చపాతీలు, కలువపూవుల ద్వారా సందేశాల నందించడం కాని, తిరుగుబాటు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం జరిగిందని స్పష్టీకరించలేవు. 19వ శతాబ్ది మధ్యకాలంలో భారత జాతీయత, పుట్టుక దశలోనే వుందని కూడా వీరిరువురు అంగీకరించారు. అపుడు దేశంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలు, తామందరం ఒకటే నని, ఒకేజాతి వారమని గ్రహించలేదు. జాతీయ నాయకులు కూడా లేరు. బహదూర్‌షా జాతికి రాజు కాదు. నానాసాహెబ్ తనకు భరణం వచ్చే అవకాశం లేనే లేదని తెలుసుకున్న తర్వాతనే, తిరుగుబాటు ధ్వజం ఎగురవేసాడు. వారసత్వ హక్కు, దురాక్రమణ ఝాన్సీలో వివాదాన్ని రేపింది. "నాఝాన్సీని ఇవ్వనుగాక ఇవ్వను" అనేది రాణి లక్ష్మీబాయి నినాదం. లక్ష్మీబాయి వీరమరణం పొందినప్పటికీ, ఏ దశలోను ఆమె తన వివాదం జాతి వివాదం అనే తీరును ప్రదర్శించలేదు. అయోధ్య తాలూకాదార్లు తమ భూస్వామ్య హక్కుల కోసం పోరాడారు. కాని, దేశం కొరకు కాదు. అనేక మంది నాయకులు

BRAOU

## 2.9 సంగ్రహంగా

1. అనేక రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సైనిక పరమైన కారణాలవల్ల, 1857 తిరుగుబాటు జరిగింది.

2. మీరట్, ఢిల్లీ, లక్నో, అలహాబాద్, కాన్పూర్, ఝాన్సీ తిరుగుబాటుకు ముఖ్యకేంద్రాలు.

3. అనేక ప్రాంతాలలో ప్రజలు తిరుగుబాటు పట్ల అనాసక్తత ప్రదర్శించడం, దక్షిణ భారతం తిరుగుబాటుకు దూరంగా ఉండడం, బ్రిటీష్ వారి సైనిక ఆధిక్యత వలన తిరుగుబాటు విఫలమైంది.

4. ఈ తిరుగుబాటు బ్రిటీష్ పాలకుల వైఖరిలో మార్పు తెచ్చింది. కంపెనీ పరిపాలన ముగిసి, భారతదేశం ప్రత్యక్షంగా, బ్రిటీష్ ప్రభుత్వ పాలనలోకి వచ్చింది. ప్రభుత్వం, భూస్వాములతో రాజీపడింది. అనేక రంగాలలో మార్పులు, చేర్పులు చేశారు.

5. 1857 తిరుగుబాటు పూర్తిగా చారిత్రక దుస్సంఘటనకాదు. విఫలమై కూడా, అది తాను సాధించలేని గమ్యాన్ని, తర్వాత జరిగిన జాతీయ విముక్తి పోరాటానికి స్ఫూర్తిని, ప్రేరణను కలుగ చేసింది. సాయుధ పోరాటం సాగించి, విజయాన్ని సాధించలేమన్న సత్యం బోధపడింది. చట్ట బద్ధం, శాంతియుతమైన ఆందోళనా విధానమే ప్రజలకు శరణ్యం అనే నిర్ణయానికి భారతీయులు వచ్చారు. స్వాతంత్ర సమర నాయకత్వం, విద్యాధికులైన మధ్యతరగతి వారి అధీనమైంది.

## 2.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు రాయండి.**

1. "1857 తిరుగుబాటు భారతీయ ప్రధమ స్వాతంత్ర్య సమరం" చర్చించండి.

2. "1857 తిరుగుబాటు విఫలమవడానికి సిపాయిలే కారకులు" దీనిని నీవు అంగీకరింతువా? వివరించండి.

3. 1857 తిరుగుబాటులో సంస్థానాధీశుల పాత్రను వివరించండి.

**II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. 1857 తిరుగుబాటుకు కొవ్వుపూసిన తూటా ఎంతవరకు కారణమో వివరించండి.

2. "అయోధ్య, తిరుగుబాటుకు తుఫాను కేంద్రం" చర్చించండి.

## 2.11 ఉపయుక్త గ్రంథాలు


1. Arati Guha : **Rising of 1857 - An Examination of the Views of the Historians on the Event (The Quarterly Review of Historical Studies, Vol. XXIII)**

# ఖండం-II : జాతీయతావాద ఆవిర్భావం

ఈ ఖండంలో, 3, 4, 5, 6, 7 భాగాలున్నాయి. 3వ భాగంలో, బ్రిటీష్ ఆర్థిక విధానాలు, వ్యవసాయం, పరిశ్రమలపై వీటి ప్రభావం గురించి తెల్పబడింది. 4వ భాగంలో, పాశ్చాత్య విద్య, భావాల ప్రభావం వివరించబడింది. 5వ భాగంలో, నూతన సామాజిక వర్గాల ఆవిర్భావం చర్చించబడింది. 6వ భాగంలో సాంఘిక, మత సంస్కరణోద్యమాల గురించి వివరించబడింది. చివరిదైన 7వ భాగంలో, వార్తాపత్రికలు, వాటి ప్రగతి, వాటి ద్వారా ఉత్పన్నమైన వాఙ్మయ, జాతీయతావాద అభివృద్ధి చర్చించబడ్డాయి. ప్రధానంగా గమనించాల్సిన విషయమేమంటే, పైన ఉదహరించిన పరిణామాలన్నీ, బ్రిటీష్ ఇండియాలో జాతీయతావాదాభివృద్ధికి దోహదమయ్యాయి.

BRAOU

# భాగం-3 : బ్రిటీష్ ఆర్థిక విధానాలు : వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై ప్రభావం

విషయక్రమం


3.0 లక్ష్యాలు

3.1 పరిచయం

3.2 బ్రిటీష్ పరిపాలనలో ప్రధాన ఘట్టాలు

3.3 బ్రిటీష్ వారి మిగులు పెట్టుబడులు

3.4 సంపద తరలింపు (Drain of Wealth.)

3.5 బ్రిటీష్ పరిపాలనకు ముందు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

3.5.1 గ్రామీణ స్వయంసమృద్ధి

3.5.2 వ్యవసాయం

3.5.3 పరిశ్రమలు

3.5.4 పనిముట్లు

3.5.5 పట్టణాలు

3.6 బ్రిటీష్ వారి పారిశ్రామిక పెట్టుబడులు

3.7 కుటీర పరిశ్రమల ధ్వంసం

3.7.1 విదేశీ వ్యాపార విధానం

3.7.2 స్వేచ్ఛా వ్యాపారం

3.7.3 పారిశ్రామిక పద్ధతులు

3.8 వ్యవసాయ వాణిజ్యీకరణ

3.8.1 వ్యవసాయ రంగంపై ప్రభుత్వ ప్రభావం

3.8.2 భూమి శిస్తు విధానాలు

3.8.3 వాణిజ్య పంటలకు ప్రాధాన్యత

3.8.4 ప్రభుత్వం తీసుకొన్న చొరవ

3.8.5 రైతులపై దుష్పరిణామాలు

3.8.6 గ్రామీణ రుణ భారం

3.8.7 సనాతన పద్ధతులపై కొనసాగిన వ్యవసాయం


BRAOU

## 3.2 బ్రిటీష్ పరిపాలనలో ప్రధాన ఘట్టాలు

భారతదేశంలో బ్రిటీష్ వారు తమ ఆధిపత్యాన్ని కేవలం స్వీయ ప్రయోజనాల లక్ష్యసాధనకే వినియోగించ సాగారు. కాని, వారి పాలనా విధానాలు ఆద్యంత్యం ఒకే విధంగా కొనసాగలేదు. దాదాపు రెండు శతాబ్దాల వారి పాలనా కాలంలో, భిన్న, విభిన్న ఘట్టాలు మనకు గోచరిస్తాయి. వారి దేశంలోని సాంఘిక, రాజకీయ, ఆర్థిక విధానాల్లో కలిగిన మార్పుల కనుగుణంగానే, భారతదేశంలో కూడా వారి పరిపాలన, సామ్రాజ్యవాదం, ఆర్థిక ప్రణాళికలు మారుతూ వచ్చాయి.

ప్రారంభంలో, అంటే 1757 కు ముందు నుండి కూడ, తూర్పు ఇండియా కంపెనీ మన దేశంలో ధన సంపాదనపై మాత్రమే ఉత్సాహం చూపింది. వ్యాపారంలో గుత్తాధిపత్యాన్ని పొంది, మరి ఏ ఇతర ఐరోపా దేశం పోటీ పడకుండా, భారతదేశంతోను, ఇతర తూర్పు దేశాలతోను వర్తక సంబంధాలు బాగా పెంపొందడానికి కృషి చేస్తూవచ్చింది. భారతదేశంలోని వర్తకులు తనతో పోటీ పడడం సహించలేని కంపెనీ ప్రభుత్వం, భారతీయ వస్తువుల కొనుగోలుకు, అలాగే అమ్మకానికి కూడ స్వయంగా శ్రద్ధ చూపింది. అంటే, భారతీయ వస్తువులను అతి తక్కువ ధరలకు కొనుగోలుచేసి, అతి ఎక్కువ ధరలకు అమ్మడానికి ప్రయత్నించింది. మామూలు వ్యాపార పద్ధతులు కొనసాగి, అనేక కంపెనీలు, వర్తకులు పోటీ పడితే, కంపెనీకి అట్టి లాభాలు తక్కువ. బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఒప్పించి, తూర్పు ఇండియా కంపెనీ తప్ప తక్కిన సంస్థలకు భారతదేశంలో వ్యాపార సంబంధాలకు వీలు లేకుండా గుత్తాధిపత్యాన్ని పొందింది. కాని, ప్రైవేట్ సంస్థలు అట్టి వ్యాపారాన్ని కొనసాగించడం, లేదా ఇతర ఐరోపా దేశాలలోని వ్యాపార సంస్థలు భారతదేశంతో వర్తకం కొనసాగించడాన్ని నిరోధించేందుకు తగిన బ్రిటీష్ చట్టాలు లేవు. అందువల్ల, బ్రిటీష్ కంపెనీ తమ వ్యాపార అవసరాల అభివృద్ధి కోసం అనేక యుద్ధాలు చేయవలసిన అవసరం ఏర్పడింది. సైన్యం, నౌకాదళాన్ని, ఆ ఉద్దేశంతోనే పటిష్టం చేయడం జరిగింది.

భారతదేశంలోని అప్పటి స్థానిక వ్యాపారులు మొగల్ సామ్రాజ్యంలో ప్రభుత్వ రక్షణ పొంది ఉన్న కారణంగా, వారి పోటీని ఎదుర్కొనడం బ్రిటీష్ కంపెనీకి అంత సులువుగా లేదు. 17, 18వ శతాబ్దంలో గూడ కంపెనీ అధికార్లు భారతదేశంలో వ్యాపార స్థావరాలకై, వ్యాపారాభివృద్ధికై మొగల్ చక్రవర్తులను, వారి ప్రాంతీయ సామంతులను ఆశ్రయించి, అభ్యర్థించ వలసిన అవసరం ఉండేది. కాని, మొగల్ అధికారం క్షీణించడంతో, సుదూర తీరప్రాంతాలు స్వతంత్రించడం వల్ల, కంపెనీ తన సైనిక శక్తిని ఉపయోగించి, భారతీయ సముద్ర తీరాలలోని వాణిజ్యాన్ని హస్తగతం చేసుకొని, భారతీయ వ్యాపారులను నిస్సహాయులను గావించింది. తమ వ్యాపారాభివృద్ధికై భారత భూభాగంపైన, సముద్రంపైన, అనేక సందర్భాలలో కంపెనీ యుద్ధాలను కొనసాగించింది. దానికై తగు సైనిక, నౌకాబలాన్ని చేకూర్చుకొనడానికి అధిక ధనం అవసరమైంది. అంత పెద్ద మొత్తాలు బ్రిటీష్ ప్రభుత్వం వద్దగాని, కంపెనీ వద్దగాని లేని కారణంగా, కనీసం కొద్ది మొత్తాలైనా భారతదేశంలో చేకూర్చాల్సిన అవసరం ఏర్పడింది. అందుచేత, సైనిక పాటవం కలిగిన రేవు పట్టణాలలో, ప్రెసిడెన్సీ కేంద్రాలైయిన మద్రాస్, బొంబాయి, కలకత్తాలలో, కంపెనీ స్థానిక పన్నుల, వసూలు చేసింది. అధిక పన్నులు విధించి, తద్వారా, ఆర్థిక వనరులను అభివృద్ధి చేయడానికై, కంపెనీ క్రమేపి తన రాజకీయ అధికార విస్తరణకు ప్రాధాన్యత నిచ్చింది.

BRAOU

పద్ధతులు చొచ్చుకొని వెళ్లవలసిన అవసరం లేదని భావించారు. అందువల్ల, తలపెట్టిన మార్పులు, చేర్పులు, కూర్పులు పాలనా యంత్రాంగపు ఉన్నత శ్రేణులకు మాత్రమే పరిమితమై, శిస్తు వసూలు విధానాలను పటిష్ఠం చేయడానికి ఉపకరించాయి.

విద్య, వైజ్ఞానిక రంగాలలో పాశ్చాత్య ప్రపంచం లోని జీవన విధానాన్ని పూర్తిగా ప్రభావితం చేసిన కొత్త పోకడలు, మన దేశంలో ప్రచారం చేయడానికి ఎట్టి చర్యలు గైకొనలేదు. కలకత్తా, బెనారస్ వంటి చోట్ల తప్ప, తక్కిన ఏ ప్రాంతంలోను ఉన్నత విద్యా సంస్థలు 18వ శతాబ్దంలో స్థాపించబడలేదు. క్రైస్తవ మిషనరీలు గూడ, కంపెనీ పాలిత ప్రాంతాలకు అతీతంగానే కొనసాగి పనిచేశాయి.

## 3.5 బ్రిటీష్ పాలనకు ముందు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

భారతదేశంలోని జాతీయతా భావం ఆవిర్భావం, దాని ప్రభావం, ఆర్థిక జాతీయతా ఐక్యతతో ముడిపడి వుంది. ఇట్టి ఐక్యత, భారతదేశంలో అప్పుడు ఉత్పాదక రంగంలో కొనసాగిన పెట్టుబడి దారి పూర్వ రంగ పరిస్థితులను తొలగించి, దాని స్థానే ఆధునిక పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థను స్థాపించడంలో విజయవంతమైంది. ఆర్థిక రంగంలో సంభవించిన ఈ మార్పు, భారతదేశాన్ని బ్రిటీష్ వారు సైనికంగా ఆక్రమించుకొన్న వెంటనే సాధ్యమౌతూ వచ్చింది. ఈ మార్పులను గూర్చిన అవగాహనకు, బ్రిటీష్ ఆక్రమణకు ముందు, భారతదేశంలోని ఆర్థిక పరిస్థితులను స్థూలంగా తెలుసుకోవడం అవసరం.

### 3.5.1 గ్రామీణ స్వయంసమృద్ధి

బ్రిటీష్ పాలనకు ముందు సనాతన భారతీయ ఆర్థిక జీవనం, స్వయం సమృద్ధిగల గ్రామీణ ఆర్థిక విధానంపై ఆధారపడి ఉండేది. ప్రాచీన పద్ధతులననుసరించి నాగలి, గొర్రుతో వ్యవసాయం, సర్వసాధారణమైన పనిముట్లతోటి చేతిపనులు, ఆనాటి గ్రామీణ ఆర్థిక విధానానికి సంకేతాలు. స్వయం సమృద్ధిగల గ్రామాలు ఏండ్ల తరబడి, బ్రిటీష్ అధికార స్థాపన వరకు, ఆర్థికాభివృద్ధి విషయంలో మూలకందాలుగా కొనసాగాయి. రాజకీయ ఒడుదుడుకులకు, మతవైషమ్యాలకు, యుద్ధ వైపరీత్యాలకు కూడ అతీతంగా ఆనాటి గ్రామాల ఆర్థిక స్వాతంత్ర్యత కొనసాగింది. విదేశీ దండయాత్రలు, రాజవంశాలలో మార్పులు, అంతఃరాష్ట్ర రాజకీయ కల్లోలాలు కూడ, గ్రామీణ వ్యవస్థను మార్చలేదు. రాజ్యాలు పెరగడం, తరగడం జరిగిందే గాని, స్వయం సమృద్ధిని సాధించిన గ్రామం మాత్రం, అట్లే కొనసాగింది. "గ్రామాలు చిన్న గణతంత్రాలు (Republics) గా తమకు కావలసినవన్నీ సమకూర్చుకొని, బాహ్య ప్రపంచంలో అట్టే సంబంధం లేకుండా కొనసాగాయి. రాజకుటుంబాలు ఒక దాని తర్వాత మరొకటి నశించాయి. విప్లవాలు సంభవించాయి, హిందూ, పఠాన్, మొగల్, మరాఠా, శిక్కు జాతీయులు, విదేశీయులైన ఆంగ్లేయులు, ఇలా ఒకరి తర్వాత ఒకరు, రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు, కాని, గ్రామీణ వ్యవస్థ ఒకే రకంగానే ఉండి పోయింది"

### 3.5.2 వ్యవసాయం

గ్రామీణ జనం ప్రధానంగా వ్యవసాయదార్లు. భూమి కమతాలు గలిగిన రైతు కుటుంబాలు, స్వయంగా వ్యవసాయం కొనసాగించాయి. పాత పద్ధతులతో నాగలి, ఎద్లను ఉపయోగించి, పారంపర్యంగా తమ అధీనం లోని భూమిని సాగుచేసేవారు. గ్రామీణ జీవనం అక్కడి కుటుంబాల

### 3.5.4 పనిముట్లు

సాంకేతికంగా గ్రామీణ వ్యవసాయం, పరిశ్రమలు మిక్కిలి తక్కువ స్థాయిలో వుండేవి. 1800 సంవత్సర ప్రాంతంలో అనేక భారతీయ గ్రామాలను సందర్శించిన ఒక బ్రిటీష్ యాత్రికుడు డాక్టర్ బుఖానన్, అక్కడి ఆర్థిక జీవనాన్ని గూర్చి రాసిన మాటలివి. " మిక్కిలి సాధారణమైన వ్యవసాయ పనిముట్లు, చేతులతో మాత్రమే రూపొందిన ఉత్పత్తి సాధనాలు ఉపయోగించ బడ్డాయి. గాలి మరలు, నీటి చక్రాలు వంటివి వాడుకలో లేవు. కొడవలి, నాగలి, రంపం, ఉలి, రాట్నం, మగ్గం వంటి వన్నీ అతితక్కువ శ్రమతో చేయబడిన సాధనాలైనా, అవి అనేక తరాలు ఉపయోగించ బడేవి."

గ్రామీణ ప్రజలు శతాబ్దాల తరబడి మార్పులేని ఆర్థిక జీవనాన్ని అనుసరించి, స్వయం సమృద్ధిగల గ్రామీణ వ్యవసాయం పరిశ్రమలను కొనసాగించారు. అట్టి గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండా, పెద్దగా సాంఘిక పరమైన మార్పులకు లోనుగాకుండా, శతాబ్దాల తరబడి ఏకాంతవాసానికి లోనయ్యాయి.

### 3.5.5 పట్టణాలు

అనేక వేల సంఖ్యలోని స్వయం సమృద్ధిగల గ్రామాలతో బాటు, దేశంలో కొన్ని పట్టణాలు కూడ లేక పోలేదు. భారతదేశంలో ఆనాటి పట్టణాలు, సాధారణంగా మూడు రకాలుగా ఉండేవి. రాజకీయంగా ప్రధాన నగరాలు, మతపరమైన యాత్రాస్థలాలు, వర్తక కేంద్రాలుగా ప్రసిద్ధి చెందినవి.

పట్టణాలలో కొనసాగిన పరిశ్రమలు, గ్రామీణ చేతి పనులకు భిన్నంగా, ఉన్నత వర్గీయుల, సంపన్న వర్తకుల అవసరాలకైన విలాస వస్తువులను, నగిషీ పనిముట్లను, సైన్యాలకు కావలసిన యుద్ధ సామగ్రిని తయారు చేసేవి. పట్టణాలలోని పనివారు దుర్గాల నిర్మాణానికి, అందమైన రాజప్రాసాదాల నిర్మాణానికి, ఎత్తైన గోపురాలు కట్టడానికి, ఉపయోగించబడ్డారు. పెద్ద పెద్ద కాలువల నిర్మాణం కూడ, నగర పారిశ్రామిక వర్గీయుల మూలంగా కొనసాగింది.

పలు శతాబ్దాలుగా కొనసాగిన పట్టణపు చేతి వృత్తులు, బ్రిటీష్ పాలనకు ముందు పతాకస్థాయి నందు కొన్నాయి. ఆ వస్తువుల పనితనాన్ని, వాటి నైపుణ్యాన్ని అనేక దేశాలు హర్షించాయి. భారతీయ పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్టు ఉండేది. వి. ఎఫ్. క్లావిట్టోన్ (V. F. Clavitone) అన్నట్లు: "ప్రాచీన కాలంలో రోమ్ నగరం లోని రాజ ప్రాసాదాలను, ప్రభువుల గృహాలను భారతీయ వస్త్రాలు, రత్న కంబళ్లు, ముత్యాలు, నగిషీ వస్తువులు ముంచెత్తిన సమయంనుండి, పారిశ్రామిక విప్లవం ప్రారంభమగువరకు సకల ప్రపంచం మిక్కిలి ఆకర్షణీయమైన, విలువైన వస్తుజాలానికై భారత దేశం వైపే చూసేది."

గ్రామాలు ఆర్థికంగా సమగ్రత కలిగి, "ఏకాంత దీవులు"గా కొనసాగినా పట్టణాలు మాత్రం దీనికి భిన్నంగా, మిక్కిలి సంపన్నంగా, బాహ్య ప్రపంచంతో సన్నిహిత సంబంధాలు గలిగి ఎంతో అభివృద్ధి పంథాలో కొనసాగాయి. వర్తక వర్గాలు తమ లాభాలను పట్టణాలలో వెచ్చించాయి. నగరాలు రాజకీయ కేంద్రాలైన కారణంగా ప్రభువర్గాలు అక్కడే నివసించాయి. అట్టి సంపన్న వర్గాలకు అవసరమైన నూలు, ఉన్ని, పట్టు వస్త్రాలు, అందమైన లోహ సామగ్రి, దంతపు వస్తువులు, నగిషీ కత్తులు మొదలైనవన్నీ, పట్టణాలలోనే తయారయ్యేవి. రాజ్యం నలుమూలల నుండి మిగులు ధనం

బ్రిటీష్ వలస పాలన పారిశ్రామిక పెట్టుబడి ఘట్టానికి చేరుకొన్న కారణంగా, భారతదేశం నుండి సంపద తరలింపు ఎక్కువ కాజొచ్చింది. దిగుమతైన వస్తువులకై భారతదేశం, అమిత ధనాన్ని వెచ్చించ వలసి వచ్చింది. కంపెనీ వాటాదార్లు ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు భారతీయ ధనంతో చెల్లించారు. బ్రిటీష్ వర్తకులు, తోటల యజమాన్ల లాభాలు మొత్తం దేశం నుండి తరలించ బడింది. మన దేశంలో పెట్టిబడి పెట్టిన పెద్దమొత్తాలకయ్యే వడ్డీ రేట్లను భారతదేశం నుండి వసూలు చేశారు.

## 3.7 కుటీర పరిశ్రమలు ధ్వంసమగుట

పారిశ్రామిక విప్లవ ఫలితంగా తయారైన బ్రిటీష్ వస్త్రోత్పత్తులు, సరసమైన ధరలకు భారతీయ మార్కెట్టులలో లభ్యంగావడం చేత, కుటీర పరిశ్రమలు తిరిగి కోలుకోలేనంతగా కూలబడ్డాయి. దిగుమతైన వస్తువులను సుదూర ప్రాంతాలకు కూడా చేరవేయడానికై ప్రభుత్వం 1853 నుండి నిర్విరామంగా కృషిచేసి, దేశ వ్యాప్తంగా రైలు రోడ్ల నిర్మాణాలను చేపట్టింది. 1880 లో 15 వేల మైళ్ల రైలు మార్గాలుండగా, 1900 నాటికి 25 వేల మైళ్లకు పెరిగింది. 1920 లో 35 వేల మైళ్లు, 1947 నాటికి దాదాపు 40 వేల మైళ్ల రైలు మార్గాలు వేయబడ్డాయి. భారతీయ ముడివస్తువులను రేవు పట్టణాలను తరలించడానికి, ఇంగ్లండ్‌లో తయారై వచ్చిన వస్తువులను రేవు పట్టణాలనుండి మార్కెట్టులకు అందజేయడానికి ఈ రైలు మార్గాలు ఎంతగానో పనికి వచ్చాయి. ఇర్ఫాన్ హబీబ్ మాటలో చెప్పాలంటే, 'బ్రిటీష్‌వారి వలస విధానాలు మన దేశంలో అనువణువునా చొచ్చుకొని పోవడం రైలు మార్గాలు వచ్చిన పిదపనే' అనేది యధార్థం.

"భారతదేశంలో వేసిన రైలు లైన్‌లోని ప్రతి మైలు, జాతీయ కుటీర పరిశ్రమల శవపేటిక లోనీ ఒక క్రొత్త మేకు"గా పరిణమించిందని జాతీయ నాయకులు వాపోయారు. రైలు రోడ్లకు తోడు, ఇతర ప్రయాణ సాధనాలు గూడ బ్రిటీష్ వలస పాలనా విధానాలకు సర్వవిధాల సహకరించాయి.

### 3.7.1 విదేశీ వ్యాపార విధానం

భారతదేశంలోని విదేశీ వ్యాపార సరళి గూడ కుటీర పరిశ్రమల తరుగుదలకు దారితీసింది. చైనా అధికారికంగా నల్లమందు దిగుమతిని నిషేధించినా, భారతదేశం నుండి కంపెనీ అధికార్లు నల్లమందును చైనా దేశానికి ఎగుమతి చేసేవారు. ముడిప్రత్తి, జనుము, పట్టు, నూనె గింజలు, గోధుములు, జంతు చర్మాలు, నీలిమందు, తేయాకు వంటి అనేక వస్తువులు గూడ మన దేశం నుండి ఎగుమతి అయ్యేవి. ఆ విధంగా, మన దేశంలో విదేశీ వ్యాపారం త్వరితగతిగా గొప్ప మార్పు పొందింది. దీనివల్ల, లాభం పొందింది భారతదేశం గాదు. తరతరాలుగా నూలు బట్టలను, ఇతర ఉన్నత శ్రేణికి చెందిన చేతి వస్తువులను ఎగుమతి చేసిన భారతదేశం, 19వ శతాబ్దానికి నూలు బట్టలను ఇతర వస్తువులను దిగుమతి చేసుకొని, ప్రత్తి, జనుము వంటి ముడి సరకులను ఎగుమతి చేసే దుస్థితికి వచ్చింది.

### 3.7.2 స్వేచ్ఛా వ్యాపారం

భారతదేశం బ్రిటీష్ ఆర్థిక అవసరాలకు తగిన విధంగా రూపొందించడానికై, అప్పుడున్న రాజకీయ, సాంస్కృతిక పద్ధతులను మార్చవలసిన అవసరం ఏర్పడింది. బ్రిటీష్ ఆర్థిక అవసరాలను అభివృద్ధి పరిచే విధంగా అక్కడి పద్ధతులు అన్ని సమీకరించ బడ్డాయి. భారతదేశపు సనాతన ఆర్థిక పద్ధతిని,

### 3.7.3 పారిశ్రామిక పద్ధతులు

19వ శతాబ్దాంతంలో వలస ప్రభుత్వం అనుసరించిన పారిశ్రామిక విధానం కూడ భారతీయ పరిశ్రమల వినాశానికి దారితీసింది. కంపెనీ డైరెక్టర్ల భారతీయ వాణిజ్యానికి బ్రిటీష్ నౌకలను మాత్రం వినియోగించాలని నిర్ణయించింది. ప్రైవేట్ వ్యక్తులు ఆయుధాలను ధరించరాదని ప్రభుత్వం ఆదేశించి నందువల్ల కత్తులు, బాకులు మొదలైన వాటి తయారీ, వాటి నగిషీ పనులు అంతరించినాయి. ఇనుము పోతపోయడం వంటి పరిశ్రమలు కూడ స్థానికుల ప్రోత్సాహం లోపించడం వల్ల, కనుమరుగయ్యాయి. దీనికి తోడు, బొగ్గు ఖరీదు ఎక్కువ కావడం, అడవులను 'రిజర్వ్' ప్రాంతాలుగా ప్రకటించి, రైల్వేలను అభివృద్ధి పరచిన కారణంగా, వారి దేశం నుండి ముడి ఇనుమును దిగుమతి చేసినందువలన స్థానికంగా ఇనుము కరిగించే పద్ధతికి చుక్కెదురైంది. ఆ విధంగా, దేశీయ పరిశ్రమలు ఒక దాని తర్వాత మరొకటి, ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల మూలంగా అదృశ్యమయ్యాయి.

## 3.8 వ్యవసాయ వాణిజ్యీకరణ

బ్రిటీష్ వలస పాలనలో సంభవించిన అనేక ఆర్థిక మార్పులలో భారతీయ వ్యవసాయ రంగంలో ఏర్పడినవి ప్రధానమైనవి. బ్రిటీష్ పరిపాలనా విధానాల మూలంగా, 19వ శతాబ్దానికి భారతదేశం ఒక ఖచ్చితమైన వలస ప్రాంతానికి చక్కని దృష్టాంతంగా రూపొందింది. అది, బ్రిటీష్ పెట్టు బడులకు అనువైన దేశంగా, వారి ఉత్పత్తులకు మంచి మార్కెట్టుగా, వారి పరిశ్రమలకు కావలసిన ముడి సరకుల సమకూర్చు ప్రాంతంగా, ఆహార పదార్థాలను అందించు దేశంగా ఉపయోగ పడింది. దేశంలోని వ్యవసాయరంగం బ్రిటీష్‌వారి అవసరాలను తీర్చడానికి తగువిధంగా రూపొంద దలచారు. భారతదేశంలోని రవాణా సాధనాలు, గనులు, పరిశ్రమలు, బ్యాంకులు, భీమా సంస్థలు, విదేశీ వ్యాపారం, తీర ప్రాంత వాణిజ్యం, అంతర్జాతీయ నౌకాయానం, అన్నీ కూడ విదేశీయుల ఆధ్వర్యంలో కొనసాగాయి. వేలాది బ్రిటీష్ అధికార్లకు భారతదేశం ఉద్యోగాలు కల్పించింది. దాదాపు మూడు వంతుల శిస్తు మొత్తం, వారి జీత భత్యాలకు వినియోగించ బడింది. సుదూర ప్రాంతాలకు కూడా విస్తరించిన బ్రిటీష్ ఎల్లలలో నియమించబడిన భారతీయ సేనలు వారి వలస అధికారాన్ని నిలబెట్టుకోడానికి వినియోగించబడ్డాయి.

భారతదేశంలోని ఆర్థిక విధానాలు, సాంఘిక వికాసం, పూర్తిగా బ్రిటీష్ ఆర్థిక పద్ధతికి దోహద కారిగా ఏర్పడింది. భారతీయ ఆర్థికస్థితి బాహ్య ప్రాపంచిక పెట్టుబడిదారీ స్థితికి లొంగి కొనసాగే రీతికి తీసుకు రావడం జరిగింది. 1760 తర్వాత కాలంలో, ఇంగ్లండ్ ఆర్థికంగా ప్రధానమైన దేశంగా అభివృద్ధి చెందుతూండగా, భారతదేశం మిక్కిలి ప్రధానమైన బడుగు దేశంగా మారింది. నిజానికి ఈ రెండు పరిణామాలు ఒక దానిపై ఒకటి ఆధారపడి జరిగాయి. ఈ ఆర్థిక పరిణామానికి కేవలం, వ్యాపార వాణిజ్యాలు, ఆర్థిక విధానాలు, సాంకేతిక పరిజ్ఞానాలు, మొదలైన వాటితో బాటు వాటితో సంబంధంగల వ్యవసాయ రంగంలోని మార్పులు గూడ, కారణమని చెప్పవచ్చు.

### 3.8.1 వ్యవసాయ రంగంపై ప్రభుత్వ ప్రభావం

భారతదేశంలో బ్రిటీష్ పాలన ప్రభావం వలస పాలనకు వ్యతిరేకంగా, ఒక శక్తిమంతమైన ఉద్యమాన్ని సృష్టించడమేగాక, దేశప్రజలు ఐక్యంతో సంఘటితం కావడానికి పటిష్ఠమైన ఒక జాతిగా రూపొందడానికి కూడ దారితీసింది. బ్రిటీష్ పాలకులు స్వలాభంతో అనుసరించిన పద్ధతులు, భారతీయ



BRAOU

వలస పాలకులు భూమి శిస్తు వసూలు విషయంలో అనేక పద్ధతులను అనుసరించినా, తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందాలి అన్న పథకాన్ని అనుసరించిన కారణంగా, రైతులపై తరచు పన్నుల భారాన్ని మాత్రం మిగిల్చింది. కార్ల్‌మార్క్స్ అన్నట్లు " బ్రిటీష్ వారు భారతదేశంలో ప్రవేశపెట్టిన జమీందారీ విధానం, ఐరిష్ భూస్వామి వ్యవస్థకు ప్రతీక. రైత్వారి పద్ధతి ఫ్రాన్స్‌లోని స్వతంత్ర వ్యవసాయదారుని వ్యవస్థకు నమూనా; రెండు పద్ధతులు కూడా అభివృద్ధి నిరోధకాలే. అవి, సొంత దారుడైన భూకామందుకు గాని, పండించిన రైతుకు గాని ఉద్దేశించినవి కావు. అవి, శిస్తు వసూలు చేయడానికై ప్రభుత్వానికి మాత్రమే సహాయ పడినవి."

బ్రిటీష్ పాలనా కాలంలో, వ్యవసాయదార్లు అనేక సమస్యలకు లోనయ్యారు. అధిక భూమి శిస్తులు చెల్లించడమేగాక, కౌలుదార్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వచ్చింది. వారు, అనేక ప్రత్యక్ష, పరోక్ష పన్నులు చెల్లించుటయేగాక, భూస్వాములకు ఉచితంగా అనేక ఊడిగాలు చేయవలసి ఉండేది. 1901 తర్వాత భూమి శిస్తు రేట్లు తగ్గించినప్పటికీ, రైతులు భూస్వాముల మూలంగా, వ్యాపారుల రుణదాతల కబంధహస్తాలలో నానా దురవస్థలు పడాల్సి వచ్చింది.

## 3.8.3 వాణిజ్య పంటలకు ప్రాధాన్యత

19వ శతాబ్దంలో బ్రిటీష్ ప్రభుత్వం, తమకు కావలసిన ముడి సరకులపై వ్యవసాయ రంగానికి అంతకు ముందు లేని విధంగా ప్రాధాన్యత నిచ్చింది. భూమి శిస్తు వసూలుకు మాత్రమే పరిమితమైన ప్రభుత్వ దృష్టి, భారతీయ వ్యవసాయ రంగంపై మరలింది. రైతు పండించే పంట, సరాసరి బ్రిటీష్ వస్తూత్పత్తికి లేదా బ్రిటీష్ దేశ ప్రజల ఆహారానికై వినియోగించాలి అనే ఉద్దేశం ఏర్పడింది. భారతదేశంలో రైతులు బ్రిటీష్ వారి రాక పూర్వం మిక్కిలి సాధారణమైన పద్ధతులు అనుసరించి, సహజమైన ఎరువులతో వ్యవసాయాన్ని కొనసాగించారు. భూసార రక్షణకై, పంటల మార్పిడి విధానాన్ని అనుసరించారు. సాధారణంగా, ఆహార ధాన్యాల పండించే రైతులు, తమ ఇతర అవసరాలకు కూడా, ధాన్యాన్ని వినియోగించారు. బ్రిటీష్ పాలనకు ముందు భారతీయ వ్యవసాయ రంగం, స్థానిక అవసరాలను తీర్చడానికి మాత్రమే వినియోగించ బడిందని చెప్పవచ్చు.

BRAOU

కంపెనీ ప్రభుత్వం, 18వ శతాబ్దాంతానికి వ్యవసాయ ఉత్పత్తులైన నీలిమందు, ప్రత్తి, జనుము, నూనె గింజలు మొదలగువాటికి ఎగుమతి ప్రాధాన్యత కలదని నిర్ణయించుకొన్నారు. తమ దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తులకై, అనేక రకాలైన ముడిసరకుల దిగుమతి అవసరమైంది. వారి పరిశ్రమలు స్థాపించబడిన తర్వాత, భారతీయ వస్తువుల దిగుమతులను నిలిపి, ముడి సరకులను మాత్రం దిగుమతి చేయడం ప్రారంభించారు. వాణిజ్య పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించింది. రైలు మొదలైన రవాణా సౌకర్యాల వల్ల వాణిజ్య పంటలు బహుళ ప్రచారాన్ని పొందాయి.

బ్రిటీష్ పాలనకు ముందు భారతీయ రైతు, తాను కేవలం భుజించడానికి మాత్రమే పంటలను పండించేవాడు. కాని, బ్రిటీష్ ప్రభుత్వం స్వలాభాలకై తెచ్చిన మార్పుల కారణంగా, రైతు మార్కెట్టులో విక్రయించే ఉద్దేశంతో పంటలను పండించ సాగాడు. ఇట్టి మార్పువల్ల, భారతీయ వ్యవసాయం వ్యాపారీకరణమైంది.

## 3.8.4 ప్రభుత్వం తీసుకొన్న చొరవ

ప్రభుత్వం స్వశ్రద్ధ వహించి వాణిజ్య పంటలను ప్రవేశ పెట్టడానికి అనేక కారణాలున్నాయి. రైతులనుండి ధన రూపంలో శిస్తును వసూలు చేయడానికే వాణిజ్య పంటలను ప్రోత్సహించింది.

ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల, మార్కెట్ అవసరాల దృష్ట్యా, వాణిజ్య పంటలు అభివృద్ధి చెందడం చేత, ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి, కరువు కాటకాలకు దారితీసింది. 1866లో బెంగాల్, బీహార్ ప్రాంతాలలో సంభవించిన కరువు,మిక్కిలి ఉధృతం అయ్యేందుకు ప్రధాన కారణం, ఆప్రాంతాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని విరమించి, క్రమంగా వాణిజ్య పంటల ఉత్పత్తికి ప్రాముఖ్యం ఇవ్వడమే. వ్యవసాయం వాణిజ్యపరం చేయుటకు తోడ్పడిన ప్రభుత్వం, అవసర సమయాలలో ఆహార పదార్థాలను కరువు ప్రాంతాలకు తరలించక, ఆకలి చావులకు కారణభూతమైంది. వాణిజ్యీకరణకు ముందు వ్యవసాయ ఉత్పత్తులకు అట్టి మార్కెట్లు లేవు. కాని, వాణిజ్య పంటల మూలంగా గ్రామాలలోని పంటలు కూడ జిల్లా మార్కెట్టుతోను, జాతీయ మార్కెట్టుతోను అఖరికి బయట ప్రపంచ మార్కెట్టుతో సంబంధాలు ఏర్పర్చుకొన్నాయి.

భారతీయ వ్యవసాయ రంగంలో జరిగిన వాణిజ్యీకరణ మూలంగానే, అంతకు ముందెన్నడూ లేని విధంగా భూమి విలువ పెరిగింది. భూములు మామూలు వస్తువులాగ కొనడానికి అమ్మడానికి వీలుగా, ఎంతో విలువ పెరిగింది. భూములకు ఒక నిర్దుష్టమైన మార్కెట్టు ఏర్పడింది. వ్యవసాయ రంగంలో "రైతు కూలి" అను వర్గం కొత్తగా ఏర్పడింది. వ్యవసాయ విధులు నిర్వర్తించడానికి, కార్మికులు లభించారు. వారికి ప్రతిఫలంగా కూలి ఇవ్వడం చేత, వ్యవసాయ కూలీ మార్కెట్టు ఏర్పడింది. కూలీల మూలంగా వ్యవసాయం కొనసాగించే వీలు కలుగుటచే, పరోక్ష భూస్వామికవర్గం ఏర్పడింది.

### 3.8.6 గ్రామీణ రుణభారం

వ్యవసాయ రంగంలో కలిగిన ప్రధాన మార్పుల మూలంగా, వ్యవసాయిక రుణభారం పెరుగుదల మిక్కిలి గమనించదగ్గది. వలస పాలనలో భూమిశిస్తు రొక్కంగా కట్టవలసిన పరిస్థితి, వాణిజ్య పంటల పెరుగుదల వలన సంభవించిన దుష్పరిణామాలలో ముఖ్యమైంది. గ్రామీణ రుణగ్రస్తత (Rural Indebtedness). బ్రిటీష్ ప్రభుత్వ భూమి శిస్తు విధానాలు రైతులను రుణాల బారికి గురిచేసింది. వడ్డీ వ్యాపారుల నుండి తీసుకొన్న రుణాలను తిరిగి చెల్లించని సమయాలలో, భూములను పోగొట్టు కొనడంచేత వడ్డీ వ్యాపారులు, రైతులను దోపిడికి గురిచేసి, పరోక్ష భూస్వాములుగా (Absentee Land Lords) మారారు. అట్టి లోపాలను సరిచేయడానికి, భూములు ఎన్నో చేతులు మారకుండా ఉండటానికి ప్రభుత్వం, కొన్ని గట్టి చర్యలు చేపట్టింది. ఉదాహరణకు, "దక్కన్ వ్యవసాయదారుల రుణబాధ నివారణ చట్టం", "మధ్య పరగణాల కౌలుదారి చట్టం", "పంజాబ్ భూమి మారకపు చట్టం" మొదలైనవి కొంత వరకు, భూమి మార్పులను అరికట్ట గలిగాయి.

భూములు పెద్ద ఎత్తున మారుటను ప్రభుత్వం అరికట్ట కలిగిందే కాని, వడ్డీ వ్యాపారుల దురాగతాలను మాత్రం శక్తివంతంగా అరికట్ట లేకపోయింది. రైతుల రుణభారాన్ని కూడా తగ్గించలేక పోయింది. 1939 నాటి లెక్కల ప్రకారం, భారతదేశంలో గ్రామీణ రుణభారం, 800 కోట్ల రూపాయలు ఉండిందని అంచనా. వడ్డీ వ్యాపారి వ్యవసాయాన్ని, తాను స్వయంగా చేసేవాడు కాదు. భూమి సాగు కౌలుకిచ్చేవాడు. ఆ కౌలుదారుల నుంచి అధిక ధనాన్ని వసూలు చేసేవాడు. అందుచేతనే, వ్యవసాయ రంగంలో అనేక రకాలైన కౌలుదారి వర్గాలు ఉత్పన్నమయ్యాయి. 19వ శతాబ్దంలో జరిగిన దక్కన్ అలజడులు (Deccan Riots), గ్రామీణ ప్రాంతాలలోని రైతుల రుణభారం దుష్ఫలితాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చింది. ప్రభుత్వం మొదట వడ్డీ వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడానికి మాత్రమే తన దృష్టిని కేంద్రీకరించింది. కాని, క్రమేపి ఈ దురాచారానికి మూలకారణాలను పరిశీలించి, వాటిని తొలగించడానికై కృషిచేసింది. వడ్డీ వ్యాపారుల నుండి రైతులను రక్షించడానికై, సంస్థాగత రుణ సదుపాయాలను (Institutional financing) కలిగించింది. వడ్డీ రుణాల చట్టాన్ని ప్రవేశపెట్టి, వడ్డీ

కూడ పెంపొందినవి. కాని, వీటి మూలాన మన దేశంలో, పారిశ్రామిక విప్లవానికి తగు చర్యలు తీసుకోబడినవనుకోడానికి వీలులేదు. స్థాపించబడిన అన్ని పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులతో నెలకొల్పబడినవే. పారిశ్రామికా రంగం అభివృద్ధి చెందుతూ వచ్చినా, అది మందగొడిగా మాత్రమే కొనసాగింది. మన దేశ సువిశాలతను, జనాభా సంఖ్యను పరిగణించి గమనించినచో, పారిశ్రామికీకరణ ఎంత తక్కువ ప్రమాణంతో జరిగిందో తెలుస్తుంది.

### 3.9.2 ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు

1919 లో మాంట్‌ఫోర్డ్ చట్టం ప్రకారం, దేశంలో పారిశ్రామికాభివృద్ధి అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి, పై కార్యక్రమాల్ని రాష్ట్రాలకు అప్పగించింది. కాని, ఈ రంగంలో చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదు. మొదటి ప్రపంచ యుద్ధం, 1930 ప్రాంతంలోని ద్రవ్యోల్బణం, భారతీయ పెట్టుబడుదారులకు కొంత ఉత్సాహపరచింది. విదేశీ దిగుమతుల పోటీ లేనందు వల్ల ప్రభుత్వం సైతం భారతీయ శ్రామిక నేతలు, వ్యాపారులు, మొదలైన వారితో మంచి సంబంధాలు ఏర్పరచుకోవలసి వచ్చింది. పెట్టుబడిదార్ల లాభాలు గడించినప్పటికి, యుద్ధం ముగియగానే విదేశీ వస్తువుల పోటీ మూలంగా, పరిశ్రమలు దెబ్బతిన్నవి.

భారతదేశంలో పై విధంగా పారిశ్రామికాభివృద్ధి చాల మందకొడిగాను, బలహీనంగాను కొనసాగింది. అది ఎటువంటి ప్రగతికి గాని, పారిశ్రామిక విప్లవానికి గాని దారితీయలేదు. సాధించిన ఆ కొద్ది అభివృద్ధి గూడ స్వతంత్రమైనది గాక, విదేశీయుల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి మాత్రమే. ఇక్కడి పారిశ్రామికాభివృద్ధి బ్రిటీష్ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడింది. భారీ పెట్టుబడి, ఉత్పాదక పరిశ్రమలు, రసాయనిక ఉత్పత్తులు మొదలైనవి పూర్తిగా లోపించిన, స్వతంత్ర పారిశ్రామిక అభివృద్ధి జరగడం కల్ల. సాంకేతిక విషయాలలో భారతదేశం ఇంగ్లండ్‌పై ఆధార పడినందు వల్ల, పారిశ్రామిక ప్రగతి సాధించుట కష్టతరమైంది.

### 3.9.3 పెరగని స్థానిక పెట్టుబడులు

భారతదేశంలో బ్రిటీష్ పరిపాలన క్రింద జరిగింది వాణిజ్య మార్పులేకాని, పారిశ్రామిక విప్లవం కాదు. కొనసాగిన ధోరణి, స్వతంత్రమైన పారిశ్రామిక పెట్టుబడిదారీ ఆర్థిక విధానం కాదు. పరాధీనమైన, అభివృద్ధి లోపించిన, వలస ప్రాతిపదిక గల ఆర్థిక పద్ధతి మాత్రమే. ఇదేగాక, పారిశ్రామిక విస్తరణ గూడ లోపభూయిష్టమై ఉండేది. స్థాపించబడిన పరిశ్రమలు, దేశంలోని ఏ కొద్ది ప్రాంతాలకు నగరాలకు మాత్రమే పరిమితమై ఉండేవి. నీటి పారుదల, విద్యుదుత్పాదన సౌకర్యాలు క్రమ బద్ధంగా లేవు. దీనివల్ల, ఆదాయం విషయంలో వ్యత్యాసం, ఆర్థికాభివృద్ధి, సాంఘిక వర్గీకరణలో, తారతమ్యాలు గోచరించాయి.

బ్రిటీష్ పరిపాలన వలన ఏర్పడిన ఒక ప్రధాన ఫలితం, దేశవ్యాప్తంగా ప్రబలిన పేదరికం. కరువు కాటక సమయాలలో, ప్రజలు అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ప్రజలేకాక పశువులు కూడ గ్రాసం, నీరు లేక మరణించాయి. నిరుద్యోగం బాగా పెరిగింది. పెరిగిన పేదరికం కారణంగా అనారోగ్యం, తక్కువ జీవన ప్రమాణాలకు, అధిక సంఖ్యలో శిశు మరణాలకు దారి తీసింది. బ్రిటీష్ పాలనా కాలంలోని అనేక భయంకర కరువులు, సామాన్య ప్రజల ఆర్థిక కష్టాలకు ప్రతీకలు. భారత దేశపు పేదరికం, దాని భౌగోళిక పరిస్థితులవల్ల గాని, లేక సహజ సంపదలు లోపించినందు వల్ల కాని

పంటల పెంపుదలకు ఎక్కువ ఆసక్తి చూపింది. ప్రత్తి జనుము, నీలిమందు, చెరకు, నూనె గింజలు మొదలైనవే గాకుండా వరి, గోధుమ పంటలను గూడ ప్రోత్సహించి, ఎగుమతులను ముమ్మరం చేసింది. ఈ విధానం, భారతదేశంలోని రైతులపై దుష్పరిణామాలకు దారి తీసింది. గ్రామీణ రుణ భారం ఎక్కువైంది.

వ్యవసాయం వలె పారిశ్రామిక రంగం కూడ, అనేక సమస్యల నెదుర్కొనింది. దేశీయ పరిశ్రమలు విచ్ఛిన్నతి తర్వాత, బ్రిటీష్ పెట్టుబడులు భారీ పరిశ్రమల స్థాపనకు వినియోగించ బడ్డాయి. ముడి సరకులు లభ్యం గావడం చేత, కార్మిక జనం సులభంగా దొరకడం చేత, భారతదేశంలో పరిశ్రమల స్థాపన సులువుగా తోచింది. కాఫీ, తేయాకు, రబ్బరు, నీలిమందు వంటి తోటల పెంపకం పరిశ్రమల పద్ధతిలో కొనసాగింది. ఇనుము, ఉక్కు పరిశ్రమలు, నూలు మిల్లులు, బొగ్గు గనులు, కాగితం, చక్కెర మొదలైన పరిశ్రమలన్నీ ప్రధానంగా బ్రిటీష్ వారి పెట్టుబడుల మూలంగా ఏర్పాటయ్యాయి. ఐనా, దేశంలో పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా మాత్రం కొనసాగింది. దేశీయ పెట్టుబడుల ప్రోత్సాహం పూర్తిగా లోపించింది.

వలస పాలనా కాలంలోని వ్యాపార, వ్యవసాయ, పారిశ్రామిక విధానాల మూలంగా దేశంలో పేదరికం పెరిగింది. కరువు కాటకాలు ఉధృతమయ్యాయి. మరణాల సంఖ్య పెరిగింది. నిరుద్యోగం అధికమైంది. బ్రిటీష్ ప్రభుత్వపు ఆర్థిక దుష్పరిణామాలను గూర్చి, రచయితలు నాయకులు విడమరచి చెప్పడంతో, ప్రజలలో ఆర్థిక జాతీయతా భావం పెరిగింది. దీనితో జాతీయోద్యమం బలం కూర్చుకొని సామాన్య ప్రజలు గూడ, బ్రిటీష్ వ్యతిరేకోద్యమంలో చేరి, స్వాతంత్ర్య సమరాన్ని ఉధృతం చేయడం జరిగింది.

## 3.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. బ్రిటీష్ వారి పరిపాలనకు ముందు భారతీయ గ్రామీణ వ్యవస్థను సమీక్షించండి.
2. భారతీయ కుటీర పరిశ్రమలు విచ్ఛిత్తి చెందడానికి దారితీసిన పరిస్థితులను వివరించండి.
3. వ్యవసాయం వాణిజ్యీకరణ చెందడమనగా నేమి? దానివలన ఆర్థిక ఫలితాలెట్టివి?
4. 19వ శతాబ్దంలో జరిగిన పారిశ్రామిక పెరుగుదల ఎట్టిది? వాటి ఫలితాలను వివరించండి.

**II. కింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. సంపద తరలింపు (Drain of Wealth) గురించి క్లుప్తంగా రాయండి.
2. బ్రిటీష్ ఆర్థిక విధానాలు భారతదేశంలో జాతీయోద్యమానికి ఏ విధంగా దోహదపడినాయో వివరించండి.

## 3.12 ఉపయుక్త గ్రంథాలు

Bhatia, B.M. : **Famines in India.**

Blyn, G. : **Agricultural trends in India, 1891-1947**

B R A O U

# భాగం-4 : పాశ్చాత్య విద్య, భావాల ప్రభావం

విషయక్రమం


4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 బ్రిటీష్ వారు రాక ముందు ఉన్నత విద్య

4.3 1813 కు పూర్వం ప్రభుత్వ విద్యా విధానం

4.4 1813 తర్వాత ప్రభుత్వ విద్యావిధానం

4.4.1 ఎర్ల్ ఆఫ్ మొయిరా నివేదిక, 1815

4.4.2 సాధారణ విద్యా బోధనా సంఘం

4.4.3 బెంటింక్ ప్రభుత్వ విధానం

4.4.4 ప్రాచ్య, పాశ్చాత్యవాదుల వివాదం

4.4.5 మెకాలే నివేదిక, 1835

4.4.6 పాశ్చాత్య విద్యా లక్ష్యాలు

4.4.7 విద్యా మండలి నియామకం

4.4.8 ఛార్లెస్ ఉడ్ విద్యా నివేదిక, 1854

4.4.9 సర్ విలియం హంటర్ కమీషన్, 1882

4.4.10 కర్జన్ విధానం

4.4.11 ద్వంద్వ పాలనా కాలం

4.4.12 సార్జంట్ నివేదిక, 1944

4.5 పాశ్చాత్య భావాల ప్రభావం

4.5.1 సాంఘిక, మత రంగాలలో వచ్చిన మార్పులు

4.5.1.1. హిందూమత సంస్కరణ

4.5.1.2 బానిసత్వ నిర్మూలన

4.5.2 ఆర్థిక రంగంలో వచ్చిన మార్పులు

4.5.3 రాజకీయ రంగంలో వచ్చిన మార్పులు

4.6 సంగ్రహంగా

4.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

4.8 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 4.3 1813 కు పూర్వం ప్రభుత్వ విద్యా విధానం

ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు భారతదేశంలో విద్యను ప్రోత్సహించడం, తమ బాధ్యతలలో భాగంగా తొలుత గుర్తించలేదు. విద్య, సాంఘిక అంశాలలో జోక్యం చేసుకోలేదు. ఈ విధానం, 1813 వరకు కొనసాగింది. కాని, అప్పటికే క్రైస్తవ మిషనరీలు, కొంతమంది కంపెనీ పౌర అధికారులు, పాశ్చాత్య విద్య ఉపయోగాన్ని గుర్తించిన కొద్దిమంది, భారతీయులు దేశంలో పాశ్చాత్య విద్యా వ్యాప్తికై కృషిని ప్రారంభించారు.

## 4.4 1813 తర్వాత ప్రభుత్వ విద్యావిధానం

బెంగాల్ గవర్నర్ జనరల్ జాన్ షోర్ (1751-1834), ఈస్ట్ ఇండియా కంపెనీ డైరెక్టర్లలో ఒకడైన చార్లెస్ గ్రాంట్ (1746-1823); బ్రిటీష్ పార్లమెంట్ సభ్యుడు విలియం విల్బర్ ఫోర్స్ (1759-1833), హెన్రీ థార్న్‌టన్ (1760-1815) వంటి వారు భారతదేశంలో విద్యా సౌకర్యాలు కల్గించటానికి, ఆంగ్ల భాషాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారు. బ్రిటన్‌కు చెందిన ఆసియా వాసుల సాంఘిక స్థితి, భారతదేశంలో విద్యావిధానం రూపొందించటంలో ప్రభావాన్ని చూపిందని చార్లెస్ గ్రాంట్ అభిప్రాయం. ఇంగ్లీష్ విద్య ద్వారా ఉత్తమమైన రీతిలో పాత అలవాట్లను, విలువలను మార్చవచ్చని గుర్తించిన వారిలో గ్రాంట్ మొదటివాడు. వాస్తవానికి, చార్లెస్ గ్రాంట్, విల్బర్ ఫోర్స్‌ల పలుకుబడి, ఒత్తిడివల్ల బ్రిటీష్ పార్లమెంట్ క్రమం తప్పని విద్యావిధానం రూపొందించటానికి, చొరవ తీసుకుంది. 1813 చార్టర్ చట్టం భారతదేశంలో విద్యాభివృద్ధికై లక్షరూపాయలను కేటాయించింది. ఈ గ్రాంట్‌ను సారస్వత పునరుద్ధరణ, అభివృద్ధికి, భారతీయులను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వ్యాపింప జేయడానికి ఖర్చు చేయవలసి వుంది.

BRAOU

### 4.4.1 ఎర్ల్ ఆఫ్ మొయిరా నివేదిక, 1815

1814లో మాత్రమే 1813 చార్టర్ చట్టంలోని కొత్త విద్యా విధానానికి సంబంధించిన సూచనలు డైరెక్టర్ల నుండి భారతదేశం చేరాయి. 1815 అక్టోబర్ 20 వ తేదీన, న్యాయపాలనా నివేదికలో గవర్నర్ జనరల్ ఎర్ల్ ఆఫ్ మొయిరా తన ప్రతిపాదనలను సమర్పించాడు. మొయిరా ప్రభువు గ్రామీణ పాఠశాలలనే గుర్తించాడు. గ్రామీణ ప్రజలను విద్యావంతులుగా చేయాలని అతని కోరిక. వారికి పాఠశాలలు ఉన్నప్పటికీ, విద్యా బోధనలో నీతి బోధన ఒక పాఠ్యాంశంగా లేదు. గ్రామీణ పాఠశాలలను సంస్కరించడానికి ప్రతిజిల్లా ప్రధాన కేంద్రంలో హిందువులకు ఒకటి, ముస్లింలకు ఒకటి చొప్పున రెండు ప్రయోగాత్మక పాఠశాలలను స్థాపించదలచాడు. కాని, కేటాయించిన సొమ్మును మొయిరా ప్రభువు పాలనా కాలంలో ఖర్చుచేయలేదు. డైరెక్టర్లు, గవర్నర్ జనరల్‌ల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తడం వల్ల, ఒక నిర్దుష్ట విద్యావిధానం కొరకు ఆడబ్బును ఖర్చు చేయలేదు.

### 4.4.2 సాధారణ విద్యా బోధనా సంఘం

1823 లో మొయిరా ఇండియాను విడిచి వెళ్ళాడు. అదే సంవత్సరంలో, బ్రిటీష్ ప్రభుత్వం, సాధారణ విద్యా బోధనా సంఘం (General Committee of Public Instruction) ను నియమించింది. హోరేస్ హైమాన్ విల్సన్ దాని కార్యదర్శి. ప్రభుత్వ విద్యా సంస్థలు, లక్షరూపాయల గ్రాంట్

వినియోగించే స్వేచ్ఛ, అధికారం ప్రభుత్వానికి గలదని, ప్రజలనాడి ఆంగ్లభాషకు అనుకూలంగా వుందని, సంస్కృతం, అరబిక్ భాషలు నేర్చుకోవాలనే కోరిక వారికి లేదని, భారతీయులను మేధావంతులుగా చేసే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ("........ I think it is clear that we are not fettered by any pledge expressed or implied, that we are free to employ our funds as we choose, that we ought to employ them in teaching what is best worth knowing; that English is better worth knowing than Sanskrit or Arabic, that the natives are desirous to be taught English and are not desirous to be taught Sanskrit or Arabic; that neither as the languages of law nor as the languages religion have Sanskrit and Arabic any peculiar claim to our encouregement; that it is possible to make natives of this country thoroughly good English scholars, and that to this end our efforts ought to be directed".) మెకాలే తన నివేదికలో పేర్కొన్నాడు. ఆంగ్లభాష వల్ల, భారతదేశంలో ఒక కొత్త తరగతి ఉద్భవించ గలదని, ఈ తరగతి వారు రక్తం, రంగులో భారతీయులుగా, భావాలు, ఆచార వ్యవహారాలు, మేధస్సులో ఆంగ్లేయులుగా ఉంటారన్న నమ్మకం మెకాలేకు కల్గింది.

మెకాలే అభిప్రాయాలతో ఏకీభవించిన బెంటింక్ ప్రభుత్వం, ఆంగ్ల భాషను బోధనాభాషగా గుర్తిస్తూ తీర్మానించింది. భారతీయులలో ఆంగ్ల సాహిత్యం, శాస్త్రాలకు సంబంధించిన పరిజ్ఞానం పెంపొందించుట బ్రిటీష్ ప్రభుత్వ లక్ష్యమని, విద్య కొరకు కేటాయించిన నిధులు, ఆంగ్ల విద్యా విధానం కొరకు మాత్రమే ఖర్చుచేయాలని తీర్మానంలో పేర్కొనబడింది. తీర్మానం అమలుకు వెంటనే, బెంటింక్ ప్రభువు ఆదేశాలిచ్చాడు. ప్రభుత్వం, అధోముఖ వడపోత విద్యా విధాన సిద్ధాంతాన్ని (Downward filtration theory of education) అనుసరించింది. భారతదేశంలో బ్రిటీష్ పరిపాలనకు సంబంధించిన రాజకీయ అవసరాలకు, ఆంగ్ల విద్యా విధానం అవసరమని భావించబడింది. కాని, ఈ దశలో ప్రభుత్వ విధానం కేవలం పట్టణాలలో నివసించే ఉన్నత, మధ్య తరగతుల వారికే విద్యను పరిమితం చేసింది. ఈ వర్గాల వారికి ఆర్థిక స్థోమత, సలుకుబడి ఉన్నందున, వారు ఉపాధ్యాయులుగా సులభంగా శిక్షణ పొందగలరు. పాశ్చాత్య విద్యను అభ్యసించిన వారు తమతోటి భారతీయులను తమ తమ భాషలలో విద్యావంతులను చేయగలరని విశ్వసించబడింది.

## 4.4.6 పాశ్చాత్య విద్యా లక్ష్యాలు

సదవకాశాలను వినియోగించుకొనే స్వేచ్ఛ మీద ఆధారపడిన జాతీయతయే విద్య, అని పాశ్చాత్యుల భావన. ఉదారవాదం బ్రిటీష్ విద్యా ప్రణాళికకు మూలం. ఏ విధమైన గుత్తాధిపత్యాన్ని అది అంగీకరించదు. జ్ఞాన సంపాదనలో గుత్తాధిపత్యాన్ని నిరోధించటం, మానసిక ఉత్తేజాన్ని కల్గించటం, ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకుపోవడం, వారిని ఒక ప్రత్యేక జాతికి లొంగి వుండే బానిసత్వ స్థితి నుండి విముక్తులను చేయడం పాశ్చాత్య విద్య లక్ష్యమని సి. ఇ. ట్రెవెల్యాన్ అన్నాడు.

భారతీయులైన ప్రభుత్వ అధికారులు న్యాయ, రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖలలో తమ బాధ్యతలను దక్షతతో నిర్వహించునట్లు, చేయడం ఆంగ్ల విద్య రెండవ లక్ష్యం. ఉద్యోగులలో మేలైన రెవిన్యూ అధికార బృందం, బ్రిటీష్ పాలకులకు అత్యంతావశ్యకమైంది. ఎందుకనగా, వారు వ్యవసాయంపై ఆధారపడిన వివిధ తరగతుల వారి హక్కులను సర్వే, సెటిల్‌మెంట్‌ల ద్వారా నిర్వహించి, నమోదు చేసి, బ్రిటీష్ భూ విధానాన్ని అమలు చేయవలసి వుంది. రెవిన్యూ విభాగాన్ని భారతీయాకరణ చేసే విధానంలో తగిన శ్రద్ధ తీసుకోవడం మొయిరా ప్రభువు కాలం నుండి ఆరంభమైంది. బెంటింక్ కాలంలో కొన్ని కొత్త ఉద్యోగాలు సృష్టించ బడ్డాయి. వాటిలో, 600 రూపాయల నుండి 1000 రూపాయల వరకు జీతం వచ్చే ముఖ్య సదర్ అమీన్, డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాలు ముఖ్యమైనవి.

115056
Dr. BRAOU LIBRARY Acc. No.

సంబంధించి అభ్యుదయ భావాలు నాటుకున్నాయి. పేరెన్నికగన్న ఎల్ఫిన్‌స్టన్ కళాశాల 1827 లో బొంబాయిలో స్థాపించబడింది. 1837లో ఏండర్సన్ స్థాపించిన మద్రాస్ క్రైస్తవ కళాశాల, ఆదిలో ఒక పాఠశాల. అల్లే 1841 లో రాబర్ట్ నోబుల్‌చే మచిలీ పట్నంలో నోబుల్ కళాశాల, 1844 లో స్టీఫెన్ హిస్లాప్‌చే నాగపూర్‌లో ఒక కళాశాల, 1853లో ఆగ్రాలోని సెయింట్ జాన్స్ కళాశాలలు స్థాపించ బడ్డాయి.

## 4.4.8 చార్లెస్ ఉడ్ విద్యా నివేదిక, 1854

బోర్డు ఆఫ్ కంట్రోల్ అధ్యక్షుడు ఛార్లెస్ ఉడ్ (Charles Wood) 1854 జూలైలో విద్యా విధానంపై తయారు చేసిన నివేదిక భారతదేశంలో ఆంగ్ల-ప్రాంతీయ (Anglo-Vernacular) భాషల యుగానికి నాంది పలికింది. ఆ నివేదిక, భారతదేశంలో ఆంగ్ల విద్యకు 'మాగ్నాకార్టా' గా వర్ణించబడింది. నివేదిక చేసిన సూచనలు ఒక సమగ్రమైన పంథాను వ్యక్తంచేశాయి. ఆపంథా ఉత్తరోత్తరా, భారతదేశ విద్యా విధానానికి, పురోగతికి ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలను సూచించింది. ఉడ్స్ ప్రణాళిక కోర్ట్ ఆఫ్ డైరెక్టర్లు (Court of Directors) ద్వారా భారతదేశానికి చేరింది. ఆ డైరెక్టర్లు 1835 నాటి విద్యా విధానానికి కట్టుబడి ఈ ప్రణాళిక ఉండాలని, భారతీయులందరికి, పాశ్చాత్య విజ్ఞానాన్ని అందించుట తమ కర్తవ్యమని చెప్పారు. ఉడ్స్ ప్రణాళికలో మౌలికమైన విధానపు మార్పులేమీ లేవు. ఉన్నత విద్య ఆంగ్ల భాష ద్వారాను, సామాన్య ప్రజలకు అవసరమైన ప్రాథమికవిద్య ప్రాంతీయ భాషల ద్వారాను జరగాలని ఉడ్ ప్రకటించాడు.

డైరెక్టర్లు అనేక సిఫారసులు చేశారు. ఆంగ్లభాష, ప్రాంతీయ భాషలలో విద్యాబోధన విషయమందు అభివృద్ధి సాధించాలని, ఉన్న అవకాశాలను మెరుగుపరచే దిశలో ప్రభుత్వ ప్రయత్నాలు ఉండాలని అభిప్రాయ పడ్డారు. అందుకోసం వారు, ఈ దిగువ సిఫార్సులను చేశారు.

1. ప్రతి రాష్ట్రంలోను ఒక విద్యా శాఖను స్థాపించి, అర్హత గల నిర్వహణాధికారులను నియమించాలి. ఆ అధికారులు విద్యా విషయాలను ప్రోత్సహిస్తూ, వాటిపై పర్యవేక్షణ జరపాలి.
2. విద్యా వ్యాప్తికి విశ్వ విద్యాలయాలను స్థాపించాలి. వాటిలో లండన్ విశ్వ విద్యాలయం ప్రాతిపదికన, వృత్తి సాంకేతిక విద్యలకు ప్రాధాన్యత వుండాలి.
3. ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను స్థాపించాలి.
4. సక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థలు యధాతథంగా కొనసాగాలి. వాటి సంఖ్యను అవసరమైనచో పెంచాలి.
5. ప్రాథమిక విద్యాబోధన ప్రాంతీయ భాషలందు జరపించడానికి శ్రద్ధ వహించాలి.
6. విద్యారంగంలో ప్రభుత్వ ధన సహాయం ప్రభుత్వేతర పాఠశాలలకు కూడా లభించాలి.
7. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి.
8. ఉపాధ్యాయుల శిక్షణకై సంస్థలు స్థాపించాలి.

ఉడ్ ప్రణాళిక వల్ల ఉన్నత విద్యా బాధ్యతలు, తత్సంబంధిత వ్యక్తులకు క్రమేపీ సంక్రమించాయి. అందుచే ప్రభుత్వం తన ప్రత్యేక కార్యక్రమాలను బడుగు, మధ్యతరగతి వర్గాలవారి సంక్షేమానికి తోడ్పడునట్లు రూపొందించుకొనుట సులభం అయింది.

## 4.4.10 కర్జన్ విధానం

విద్యావిధానాన్ని పునర్నిర్మాణం చేయుటకు, విద్యా సంస్థలకు నియంత్రీకరించుటకు కర్జన్ ప్రయత్నించాడు. బోధన, పరీక్ష ప్రమాణాలు, విద్యాశాఖ సిబ్బంది నియామకాలు తక్కువ ప్రమాణ స్థాయిలో ఉండేవి. దశలవారిగా విశ్వవిద్యాలయాలకు పునరుజ్జీవన కల్పించి, ఉన్నత విద్యాభివృద్ధికి కర్జన్ పాటుపడ్డాడు. విశ్వవిద్యాలయాలను పరిశీలించడానికి థామస్ ర్యాలీ అధ్యక్షతన 1902 లో విశ్వవిద్యాలయ కమీషన్‌ను కర్జన్ నియమించాడు. కమీషన్ సూచనలు ఆధారంగా, విశ్వవిద్యాలయాల రాజ్యాంగం మార్చబడింది. వాటి సెనేట్, సిండికేట్, బోధనా విభాగాల పునర్నిర్మాణం జరిగింది. వాటిలో అధికార, అనధికార వర్గాలకు ప్రాతినిధ్యం లభించింది. విశ్వవిద్యాలయాలన్నింటికి బోధనా హక్కులు కల్పించబడ్డాయి. బోధనా సిబ్బంది పెరిగింది కాని, విద్యార్థుల సంఖ్య మాత్రం పరిమితం చేయబడింది. కళాశాలల సాధన సంపత్తి, భవన సముదాయాల నిర్మాణం, వసతి, నివాస గృహ సదుపాయాలను అభివృద్ధి చేయుటకు 25 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. 1904 లో శాసన సభ ఆమోదముద్ర భారతీయ విశ్వవిద్యాలయాల చట్టం (Indian Universities Act) నకు లభించింది.

ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఉపాధి అవకాశాలను కల్పించాయి. ప్రభుత్వ విద్యావిధానం; ఆర్థిక, సామాజిక పరిస్థితుల ప్రభావం వల్ల, విద్యాసంస్థలలో 1907-1917 మధ్య కాలంలో విద్యార్థుల సంఖ్య అమితంగా పెరిగింది. విద్యార్థుల సంఖ్య కళాశాలల్లో 17, 356 నుండి 61,200కు, ఉన్నత, మధ్యశ్రేణి పాఠశాలల్లో 473,000 నుండి 1,107,000లకు పెరిగింది. సాంకేతికవిద్య ద్వారా తరుణోపాయం పొందవచ్చు అనే భావన, కొంతమంది విద్యాధికులకు కల్గింది. వారికోసం మద్రాస్‌నందు తోలు, తోలును శుద్ధిచేసే పరిశ్రమలను ప్రభుత్వం స్థాపించింది. వైద్య, సాంకేతిక, వ్యవసాయ, వృత్తి విద్యాసంస్థలు కూడా ఈ కాలంలోనే స్థాపించబడ్డాయి.

## 4.4.11 ద్వంద్వ పాలనా కాలం (Period of Dyarchy)

1921లో అమలులోకి వచ్చిన ద్వంద్వప్రభుత్వ రాజ్యాంగం అనుసరించి, విద్యాశాఖ రాష్ట్రీయ సంబంధిత విషయం (Transferred Subject) గా వర్గీకరించబడింది. అందువల్ల, ప్రతి రాష్ట్రమందు విద్యావిధానం, విద్యాశాఖ పాలన ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులైన మంత్రుల నిర్వహణలో ఉన్నాయి. ఈ కాలమందు ఆర్థిక సంక్షోభం, రాజకీయ ఉద్యమాలు సంభవించాయి. ప్రభుత్వ విద్యా సంస్థలను బహిష్కరించుటకు, విద్యావసరాల నిమిత్తం, జాతీయ విద్యాసంస్థలను నెలకొల్పుటకు భారత జాతీయ కాంగ్రెస్ నిర్ణయించింది. జాతీయ విద్యా ప్రణాళికలో అఖిల భారత జాతీయ భాషగా ఇంగ్లీష్ స్థానాన్ని హిందీ ఆక్రమించింది. రాట్నం వదుకుట ప్రోత్సహించబడింది. నిరాడంబర జీవనవిధానం అవసరమని కాంగ్రెస్ వాదులు ప్రచారం చేశారు. కాని, ఈ జాతీయ విద్యాసంస్థలు ఎంతోకాలం సక్రమంగా పనిచేయలేదు. ఈ కారణాల ఫలితంగా, 1920-22 మధ్య కాలంలో ఉన్నత పాఠశాలల్లోను, కళాశాలల్లోను ప్రవేశించిన విద్యార్థుల సంఖ్య తగ్గింది.

ఆర్థికమాంద్యం పోయిన వెంటనే, నూతన విద్యాసంస్థలు స్థాపించబడ్డాయి. వాటిలో విద్యార్థులు అశేషంగా ప్రవేశించారు. ఈ కాలంలోనే, నిర్బంధ విద్యావిధానం ప్రవేశ పెట్టారు. 1929 సర్ ఫిలిప్ హార్‌టాగ్ సంఘం నిర్బంధ శాసనం సాధించిన పురోగతిని మెచ్చుకుంది. స్వచ్ఛంద విధానంలో కల్పించే దుబారా, అసమర్థతలను సరిదిద్దుటకు నిర్బంధ చట్టం ఉపయోగ పడుతుందని ఆసంఘం నమ్మింది.

BRAOU

భావనలకు ప్రభావితులయ్యారు. సాంప్రదాయకంగా వస్తూన్న భావనలు, గ్రామీణ జీవనవిధానంలో మార్పు అతి సూక్ష్మంగా కన్పిస్తుంది. గ్రామాలలో పాఠశాలలు ఉన్నప్పటికీ, కొందిమంది మాత్రమే విద్యనభ్యసించేవారు. ప్రాథమిక స్థాయిలో ఆంగ్ల విద్యాబోధన వుండేది కాదు. ప్రభుత్వ విద్యా విధానం ఆ దిశలో రూపొందలేదు. కాని, తూర్పుబెంగాల్‌లోని కొన్ని మాధ్యమిక పాఠశాలలో మాత్రం ఆంగ్ల బోధన వుందని తెలుస్తుంది.

ఆంగ్ల విద్యను అభ్యసించిన వారు, భారతీయ భాషలలో విద్యార్జన చేసిన పాతతరం వారి కంటె భిన్నమైన దృక్పథం అలవర్చుకున్నారు. పాత తరంవారు, మహమ్మదీయులైనా, హిందువులైనా, సాంప్రదాయక నియమానుసారం విద్యనభ్యసించారు. వారికి వేరే ప్రమాణాలు లేవు. పాశ్చాత్య భావనల తాకిడికి గురైన భారతీయులు బ్రాహ్మణులకు, మౌల్వీలకు మేధాసంపత్తిలో వారసులుగా కొనసాగలేదు. వారిలో చాలామంది, విమర్శనాత్మక వైఖరిని అనుసరించారు. భావ వ్యక్తీకరణలోను, విషయాన్ని అన్వయించుట లోను, స్వతంత్రంగా ఆలోచించే హక్కు వున్నట్లు వారు ప్రకటించుకున్నారు. మూఢవిశ్వాసాల స్థానే, తర్కబద్ధమైన ఆలోచనావిధానం వారికి అలవడింది. ఫలితంగా, ఉదారవాద అభ్యుదయ విధానాలకు అడ్డుగావున్న మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేశారు. ఫలితంగా, సమాజంపై పాత భావాలు, విశ్వాసాల పట్టు సడల నారంభించింది. అదే సమయంలో, లాంఛన ప్రాయమైన ఆచారాలకు అతీతంగా హిందూమత పునరుజ్జీవనానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. కాని, చాలా సందర్భాలలో ప్రతిదాన్ని ప్రశ్నించే ధోరణి ప్రబలి, నాస్తిక వాదానికి దారి తీసింది. భారతదేశం నాస్తిక దేశంగా మారిపోతుందనే భయం వ్యక్తమయింది. బొంబాయిలో 'ఇందుప్రకాష్' అనే పత్రిక ఆంగ్ల విద్యా విధానం వాస్తవానికి నాస్తికత్వాన్ని బోధిస్తోందని 1866లో ప్రకటించింది. విద్యాధికులకు అన్ని మతాలలోను మూఢవిశ్వాసాలు కన్పించాయి. వారు మతం పట్ల ఉదాసీనత ప్రదర్శించారు. మత కర్మ కాండలను, మూఢ నమ్మకాలుగా సదాలోచన చేయు వ్యక్తులందరూ నిరసించాలని వారు అన్నారు.

నూతన విద్యావ్యాప్తి, సమాచార సౌకర్యాల విస్తరణ అను ప్రక్రియలకు భారతీయ జీవన విధానం, భారీ ఎత్తున గురైంది. ఫలితంగా, సాంఘిక, మత, రాజకీయ రంగాలలో మౌలిక మార్పులు సంభవించాయి. పాశ్చాత్య సంపర్కంతో మేధో సంబంధమైన అపస్మారక స్థితి నుండి భారతదేశం మేల్కొని, పాశ్చాత్య సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, వేదాంతాలనుంచి ఉత్తేజాన్ని పొందింది. ఆలోచనల లోను, భావ వ్యక్తీకరణలోను పాశ్చాత్య విధానాలనే ఆశ్రయించడం జరిగింది. ఉద్దేశ పూర్వకమైన కొంత అనుకరణ ముఖ్యంగా బెంగాల్‌లో కన్పించింది. మత, సాంఘిక సంస్కరణోద్యమాలు తలెత్తాయి.

మొదటి తరానికి చెందిన ఆంగ్ల విద్యాధికులు బ్రిటీష్ వారికి విధేయులు. వారికి పాశ్చాత్య సంస్కృతి, నాగరికతలలో ఎటువంటి దోషం కన్పించలేదు. ఆ సంస్కృతి లోని అసాధారణత, దానికిగల శక్తి, వ్యక్తికి గల పౌరహక్కులు, వారసత్వంగా పొందే అధికారం స్థానే, వైయక్తికమైన న్యాయాన్ని పొందే హక్కు, ఆచారం కంటె విధి నిర్వహణకు వుండే గుర్తింపు మొదలైన విదేశీ లక్షణాలు, వారిని ముగ్ధులను చేశాయి. ఇంగ్లాండ్‌కు చెందిన ప్రతిదీ వారికి మంచిదే, అనుసరణ యోగ్యమైనదే. పాశ్చాత్య మానవతా విలువలను వారు గౌరవించారు. ఫ్రెంచ్, ఇంగ్లీష్ హేతువాదుల ప్రభావం వారిపై అధికంగా పడింది. వారిలో ఒక వర్గం మరింత ముందుకు వెళ్ళి, పాశ్చాత్య మత సిద్ధాంతాలను, వేదాంతాన్ని, పరోపకార శీలతలను స్వీకరించారు.

కొంత కాలానికి పాశ్చాత్య దేశాలకు చెందిన ప్రతిదాన్ని అధికంగా గౌరవించే స్వభావం నుండి, కొంతమంది భారతీయులు బయటపడి, తమ ప్రాచీన సంస్కృతిని, ఔన్నత్యాన్ని, తరతరాలుగా గౌర

BRAOU

సంఘాలు, 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా' సొసైటీ కుల, మత భేధాలు లేకుండా అన్ని వర్గాల శ్రేయస్సును కాంక్షించాయి. యువ మేధావి వర్గానికి సాంఘిక, సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కల్గించాయి.

### 4.5.1.1 హిందూమత సంస్కరణ

హిందూమత సంస్కరణకు పూనుకున్న తొలి సమాజం బ్రహ్మసమాజం. దీని అవతరణకు పాశ్చాత్య భావనలతో ఏర్పడిన పరిచయం పాక్షికంగా కారణం. రామ్‌మోహన్‌రాయ్ బ్రహ్మసమాజాన్ని స్థాపించాడు. శెరంపూర్ మిషనరీ కారే (Carey), అతని అనుచరులకు తాను ఎంతో రుణపడి వున్నానని, ఆంగ్ల సాహిత్యం, సమాజాల పరిజ్ఞానం బ్రహ్మసమాజ స్థాపనకు పురిగొల్పాయని రాయ్ ఒప్పుకున్నాడు. రామ్‌మోహన్ సిద్ధాంతాలను అంగీకరించిన వారు క్రైస్తవ మత నీతిసూత్రాల గొప్పద నాన్ని అంగీకరించారు. వారు, హిందుమతంను అంటిపెట్టుకొని, దానిని సంస్కరించ పూనుకున్నారు. కొత్త ఆలోచనలను ఆకలింపుచేసుకున్న వ్యక్తిగా రామ్‌మోహన్‌ను ప్రత్యేకంగా ఉదహరించవచ్చు. ఏకేశ్వరోపాసన పట్ల ఆకర్షితుడై, విగ్రహారాధనను, కులబేధాలను, సతీ సహగమనం మొదలైన దురాచారాలను ప్రతిఘటించాడు. బ్రహ్మసమాజంలో అతని వారసులైన దేవేంద్రనాథ్ టాగూర్, కేశవచంద్రసేన్‌లు పాశ్చాత్య భావనల వల్ల ఉత్తేజం పొందారు. టాగూర్ హేతువాదే కాకుండా మానవతావాది కూడా. సర్ విలియం హామిల్టన్, ఎమర్సన్, థియోడర్ పార్కర్‌లు తమ రచనలలో వెల్లువరించిన సిద్ధాంతాలతో పరిచయంవున్న సేన్, కులాంతర వివాహాలకు తన ఆశీస్సులను అందజేశాడు. కుల వ్యవస్థ, బాల్య వివాహాలు, స్త్రీజనోద్ధరణలకు సంబంధించి బ్రహ్మసమాజం ఉదార వైఖరి అవలంభించింది. బ్రహ్మసమాజికులు సతీ సహగమన దురాచారానికి వ్యతిరేకంగా అందోళన చేశారు. 1829 లో విలియం బెంటింక్ ప్రభుత్వం దీనిని నిషేధించింది. మద్రాస్, బొంబాయిలలో కూడ 1830 లో సతి ఆచారం నిషేధించబడింది. వితంతు వివాహాలు 1856 లో చట్ట సమ్మతం చేయబడ్డాయి. తరువాత బాలికల వివాహ వయోపరిమితి పెంచబడింది. స్త్రీలకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా, సామాజిక ప్రాధాన్యత గల శాసనాలు మరికొన్ని చేయబడ్డాయి.

B R A O U

### 4.5.1.2 బానిసత్వ నిర్మూలన

ఇంగ్లండ్ ప్రజలను ఆకర్షించిన మానవతా సిద్ధాంతం, ఇండియా ప్రభుత్వం 'బానిసత్వ నిర్మూలన చట్టం' చేయడానికి ప్రేరేపించింది. భారతదేశంలో హిందూ, ముస్లిం న్యాయ సూత్రాలు బానిసత్వాన్ని గుర్తించాయి. కారన్ వాలీస్ వ్యక్తిగతంగా దానిని నిర్మూలించాలని తలంచాడు. కాని, స్వార్థపర శక్తుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేయటానికి జంకాడు. కాని, పిల్లల్ని ఎగుమతి చేసే వ్యాపారాన్ని నిషేధిస్తూ, 1789 లో, ఒక చట్టాన్ని చేశాడు. 1811 లో ఇతర దేశాలనుండి బానిసలను దిగుమతి చేసుకోరాదని ప్రభుత్వ ఉత్తర్వు వెలువడింది. 1832 లో బానిసల కొనుగోలు, అమ్మకాలు, వివిధ జిల్లాల మధ్య కొనసాగరాదని, అది చట్టరీత్యా నేరమని ప్రభుత్వం ప్రకటించింది. 1843లో చేయబడిన చట్టంవల్ల, బానిసత్వానికి చావుదెబ్బ తగిలింది. దీని ప్రకారం, సివిల్ న్యాయస్థానాలు బానిస యజమానుల దావాలను చట్టరీత్యా విచారణ చేయరాదు. అంటే, పరోక్షంగా ఇది బానిసత్వ నిర్మూలనమే. 1860 పీనల్ కోడ్ బానిసలను కల్గివుండటాన్ని, బానిసవ్యాపారం చేయటాన్ని పూర్తిగా నిషేధించింది. ఫలితంగా, బ్రిటీష్ ఇండియాలో బానిసత్వం కనుమరుగైంది.

స్త్రీ విద్య విషయంలో పార్శీలు మిగిలిన మతస్థులతో పాటు, పాశ్చాత్య భావనలకు స్పందించారు. 1860 నుండి వారు, ఆంగ్ల భాషను ఉత్సాహంతో అభ్యసించారు. స్త్రీ విద్యకై పాఠశాలలు స్థాపించి, తమ అభ్యుదయ భావాలను రుజువు చేశారు.

ఆంగ్ల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ హిందువులే ఎక్కువగా చూపించారు. ముస్లింలు మొదట ఆంగ్లవిద్యను వ్యతిరేకించారు. 1857 తిరుగుబాటు తర్వాత, పలుకుబడి గల ముస్లింలు తమ ప్రయోజనాలను రక్షించుకోడానికి తాము కూడ పాశ్చాత్య విద్య నేర్చి, హిందువులతో పోటీపడి ముందంజ వేయాలనీ, మారుతున్న కాలంతోపాటు తాముకూడా మారవలసిన అవసరం వుందని గుర్తించారు. ఈ మార్పుకు ప్రధానంగా సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ కారకుడు. తన మతస్థుల సంక్షేమం కోసం వారు, పాశ్చాత్య విద్యను నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా వుందని విశ్వసించాడు. దాని తక్షణ ఫలితమే, 1877 లో ఆలీఘర్‌లో స్థాపించబడిన ఆంగ్లో-ఓరియంటల్ కళాశాల. ఉన్నత మహమ్మదీయ వర్గాల అవసరాలను తీర్చడానికి ఈ సంస్థ కృషిచేసింది. స్వేచ్ఛా విచారణ చేయు సిద్ధాంతకులను ఇది తయారు చేసింది. కురాన్‌ను హేతుబద్ధంగా వ్యాఖ్యానించాలని వీరు అభిప్రాయపడ్డారు. కురాన్ అనుమతించిన సాంఘిక వ్యవస్థలోని బహుభార్యత్వం, విడాకులు, పరదా పద్ధతి మొదలగు వాటిని సంస్కరించే ప్రయత్నం వారు చేశారు. కాని, సనాతన ముస్లింలు ఈ ప్రయత్నాలను వ్యతిరేకించారు. ఆ ఆచారాలకు కురాన్ గుర్తింపు గలదని సనాతనులు వాదించారు. వీరు, సాంప్రదాయం పట్ల అనురక్తులు. అయితే, పాశ్చాత్య విద్యవల్ల ప్రభావితులైన అభ్యుదయ వాదులు తర్కానికి, స్వీయ న్యాయ నిర్ణయ హక్కుకు, వ్యాఖ్యానానికి ప్రాధాన్యత యిచ్చారు.

## 4.5.2 ఆర్థిక రంగంలో వచ్చిన మార్పులు

పాశ్చాత్య భావాలతో ఏర్పడిన పరిచయం ఆర్థిక రంగంలో పారిశ్రామికీకరణకు దారితీసింది. 1907 లో మూడో భారతీయ పారిశ్రామిక సమావేశంలో మాట్లాడుతూ, టి.కె. గజ్జార్ (T.K. Gajjar) పారిశ్రామిక పద్ధతులు, భౌతిక పురోభివృద్ధికి సంబంధించిన వివరాలను ఇంగ్లండ్, జర్మనీ, అమెరికాల నుండి నేర్చుకోవాలని చెప్పాడు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే దేవాలయాలను, మసీదులను మించిపోయే రీతిలో సాధారణ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలను స్థాపించాలని భారతీయులను కోరాడు. నాల్గవ భారతీయ పారిశ్రామిక సమావేశానికి అధ్యక్షుడైన ఆర్. ఎన్. ముధోల్కర్, 1908లో భారతీయ కళల, పరిశ్రమల క్షీణతకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల నుండి ఎదురైన పోటీ, బ్రిటీష్ ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానం, భారతీయుల పారిశ్రామిక వ్యతిరేకదృక్పథం, జీవితంపట్ల విరక్తిభావాలు కారణమని చెప్పడానికి సాహసించాడు.

బిపిన్‌చంద్రపాల్, అనిబిసెంట్ వంటి మేధావులు పారిశ్రామిక విధానానికి అనుకూలురు. పారిశ్రామికీకరణ జాతి సంపదను పెంచుతుందని, సామాన్య మానవుల న్యాయమైన కోర్కెలను తీర్చగలదని వారు ఆశించారు.

1877 లో కె. టి. తెలాంగ్ బ్రిటీష్ రాజనీతివల్ల భారతీయులకు నష్టం కలుగుతుందని, ప్రజా ప్రతినిధుల ఆమోదం లేకుండా ప్రజలపై పన్నులు విధించరాదనే సూత్రం, భారతదేశంలో అమలు చేయడం లేదని, బ్రిటన్‌లో అమలులో వున్న స్వేచ్ఛా వ్యాపార విధానం భారతదేశంలో ఎందుకు అనుసరించాలని వాదించాడు. వెనుకబడిన భారతదేశం వంటి దేశాల్లో ఈ విధానం, హాని కలుగజేస్తుందని చెప్పాడు.

భారత పాత్రికేయులు దేశీయ పరిశ్రమలకు ప్రభుత్వ రక్షణ అవసరమని చెప్పారు. రానడే, దాదాభాయ్ నౌరోజీ వంటివారు ఆర్థిక సమతుల్యం, ఆర్థిక కార్యకలాపాల విస్తరణ సాధించడానికి, పరిశ్రమలకు ప్రభుత్వ రక్షణ అవసరం అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. 1923 లో ప్రభుత్వం పాక్షిక రక్షణ (discriminating protection), అమలు చేసింది.

(Cavour), మాజినీ (Mazzini), బిస్మార్క్ (Bismarck), పార్నెల్ (Parnell) మొదలైనవారు ఆదర్శ వ్యక్తులయ్యారు. పాశ్చాత్య భావనలేగాక, పాశ్చాత్య రాజకీయ ఉద్యమాల పద్ధతులను, పదజాలాన్ని వారు స్వీకరించారు. పాశ్చాత్య ఆందోళనా యంత్రాంగం, పత్రికలు, వేదికలు, ఉపన్యాసాలు, కరపత్రాలు, సభలు, సమావేశాలు, విజ్ఞాపనలు మొదలైనవి ఏర్పడ్డాయి. రాజకీయ సంఘాలు స్థాపించబడినవి. పాశ్చాత్య దేశాలలోని పేర్లు వాటికి పెట్టబడ్డాయి. జాతీయ కాంగ్రెస్, హోమ్‌రూల్ లీగ్‌లు అట్టివే.

19వ శతాబ్దంలో ఆంగ్ల విద్యను అభ్యసించి, పాశ్చాత్య రాజనీతి భావాలను జీర్ణించుకున్న భారతీయులు భారత రాజ్యాంగాభివృద్ధి పాశ్చాత్య పద్ధతులలో జరగాలని అభిలషించారు. రక్తపాతంతో కూడిన విప్లవాలకు బదులు, శాంతియుత పరిణామాన్ని వారు కోరుకున్నారు. క్రమానుగత రాజ్యాంగాభివృద్ధి కొరకు, వారు ఎదురు చూశారు. జాతీయ ప్రాతినిధ్య సభ నిర్మాణం వారి అంతిమ లక్ష్యం. అందుకొరకు, బ్రిటీష్ పరిపాలన అంతం కావల్సిందేనని, భారతీయులు తమను తామే పరిపాలించుకొనే అర్హత, సామర్థ్యం సాధించే సమయానికి క్రమంగా, బ్రిటీష్‌వారి అధికారం తొలగి పోవలసిందేనని వారు కోరుకున్నారు.

భారతీయ విద్యాధికులు రాజకీయంగా తాము అశక్తులనే నిందను త్రోసిపుచ్చారు. స్వపరిపాలనకు కావలసిన అర్హత, శక్తి కలవని ప్రకటించారు. ప్రభుత్వం చట్టాలను చేసే ముందు, ప్రజా ప్రాతినిధ్య సభలలోని భారతీయుల అభిప్రాయాలు వినాలని కోరారు. బర్క్, బెంథామ్, మిల్, ఇతర తత్వవేత్తల బోధనలకు సంబంధించిన వివరాలు సమకాలీన ఐరోపా దేశాల్లో సంభవిస్తున్న పరిణామాలను పరిశీలించేట్లు చేశాయి. మాజినీ రచనలు రాజకీయ మేధావులను అమితంగా ఆకర్షించాయి. ఇటలీ, ఇటలీ వారికే నన్న పిలుపు ఇండియాలో ప్రతిధ్వనించి, 'ఇండియా- ఇండియా వారికే'గా విన్పించింది. మాజినీ ప్రవచించిన 'రాజకీయ హత్యల'ను వారు సమర్థించారు. విప్లవం ద్వారా, బ్రిటీష్ వారిని దేశం నుండి తరిమి వేయాలని, ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని వాదించారు. స్వాతంత్ర్య పోరాటాన్ని వారు ప్రభోదించారు. జనవరి 26ను స్వాతంత్ర్య దినంగా ప్రకటించి, జాతీయ కాంగ్రెస్ చేసిన ప్రతిజ్ఞ, ప్రధానంగా అమెరికా స్వాతంత్ర్య ప్రకటనవల్ల పొందిన స్ఫూర్తి ఫలితమే.

పాశ్చాత్య విద్యను అభ్యసించిన కొద్దిమంది భారతీయుల మనస్సులలో పార్లమెంటరీ పద్ధతిలో ప్రభుత్వాన్ని నడపాలి అనే ఆలోచన పాతుకుపోయింది. పాశ్చాత్య ప్రజాస్వామ్య సూత్రాలను భారత దేశ ప్రభుత్వ విధానాలకు అనుసంధించాలని వారు కోరారు. సరిగ్గా, ఇదే వర్గం బ్రిటీష్ పాలనను వ్యతిరేకించి, దానిని ఘాటుగా విమర్శించింది. రాజకీయ పురోభివృద్ధి బాటలో క్రమంగా ముందడుగు వేయగలమనే భ్రమలో వారు, బ్రిటీష్ వారిని సమర్థించారు. మద్రాస్ నేటివ్ అసోసియేషన్ (Madras Native Association), బాంబే అసోసియేషన్ (Bombay Association), బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్ (British Indian Association) లు 1853 లో ఒక విజ్ఞాపనను సమర్పించాయి. శాసన సభలలో భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా, వారికి ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించవలసిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. నిజానికి 1861 శాసన మండలి చట్టం (Legislative Councils Act) శాసనమండలులను సంస్కరించి, భారతీయులకు కొన్ని స్థానాలను కేటాయించింది. ఈ స్వల్ప పురోగతి, రాజకీయ హక్కులను సాధించాలనే కోరికకు ప్రేరణ నిచ్చింది. 1857 తిరుగుబాటు తర్వాత, రాజకీయాలు ప్రజలను ఆకర్షించాయి. పురపాలక సంఘాల్లోను, జిల్లా బోర్డులలోను ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించబడింది.

మొలకెత్తుతున్న జాతీయతా భావాన్ని 'పూనా సార్వజనిక్ సభ (1870),' ఇండియన్ అసోసియేషన్ (1878) వంటి రాజకీయ సంఘాలు పెంచి పోషించాయి. ఇండియన్ అసోసియేషన్

మొదటి ప్రపంచ యుద్ధానంతరం రెండు ఉద్యమాలు కొత్తగా తలెత్తాయి. అవి పూర్తిగా, పాశ్చాత్య ప్రభావంవల్ల ఉద్భవించినవే. అవి, కార్మికసంఘోద్యమం (Trade Union Movement), కమ్యూనిస్ట్ ఉద్యమం. వివిధ వ్యక్తిగత కార్మిక ఉద్యమాలను సమైక్యం చేసి, ఒక ఉమ్మడి విధానాన్ని అనుసరించడానికి 1920 లో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ స్థాపించబడింది. అదే సంవత్సరంలో భారతదేశంలో కమ్యూనిజం వ్యాప్తి చేయడానికి లెనిన్, అతని అనుచరులు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ శాఖను నెలకొల్పారు. భారత యువతరం కారల్‌మార్క్స్ పట్ల గొప్ప అభిరుచి కనబరచింది. అట్లే, రష్యా విప్లవ సాహిత్యం యువకులను ఆకర్షించింది. గోర్కీ, టర్గెనిఫ్ (Turgenieff) రచనలను వారు చదివారు. కొద్దిమంది భారతీయులు తాష్కంట్, మాస్కోలలో శిక్షణ పొందారు. పర్యవసానంగా, 1923 నాటికి కలకత్తా, బొంబాయి, మద్రాస్, లాహోర్, కాన్పూర్‌లలో కమ్యూనిస్ట్ సంఘాలు ఏర్పడ్డాయి. 1929 నాటికి బొంబాయి, బెంగాల్, మద్రాస్‌లలో గల ముఖ్య కార్మిక సంఘాలు కమ్యూనిస్టుల అధీనంలోకి వచ్చాయి. రష్యాలో లాగా శ్రామిక, కర్షక ప్రభుత్వ స్థాపనావశ్యకతను వారు వాంఛించారు. బహిరంగ సభలను వారు ఎక్కడైతే నిర్వహించారో అక్కడ, బోల్షివిక్ గుర్తు అయిన సుత్తి, కొడవలి వున్న ఎరుపురంగు జెండాలను ఎగురవేశారు. సంయుక్త పరగణాలలోను, బీహార్‌లోను కమ్యూనిస్ట్‌లు వ్యవసాయ ఉద్యమాలను నిర్వహించారు. రైల్వేలు, ఓడలు, గనులు మొదలైన వాటిని, జాతీయం చేయాలని కోరారు.

స్త్రీకి ఓటింగ్ హక్కు అనే ప్రక్రియ పూర్తిగా పాశ్చాత్య భావనయే. తరతరాలుగా స్త్రీకి సంఘంలో సరియైన గౌరవం, ప్రతిపత్తి లేవు. తమకు సమానత్వం కావాలనే భావం, స్త్రీలలోనే కలగలేదు. కాని, ఈ పరిస్థితి మారింది. ఉన్నత విద్యను అభ్యసించి, పాశ్చాత్యీకరణ సాధించిన మహిళలు తమదేశం ఇంగ్లండ్‌ను అనుకరించవలెనని, పార్లమెంట్‌రీ ఎన్నికలలో పాల్గొనే హక్కు భారతీయ స్త్రీలకు ఇవ్వాలని డిమాండు చేశారు. కాని, ఇంగ్లండ్‌లో వలె, భారతదేశంలో స్త్రీల ఓటు హక్కుకై పోరాటం జరగలేదు. రాజకీయ ఓటు హక్కు స్త్రీలకు అడిగిన వెంటనే, ప్రభుత్వం గుర్తించింది. ఎందుకనగా ఆధునిక పాశ్చాత్య భావనలతో ప్రోత్సాహం పొందిన కొంతమంది భారతీయులు, భారతదేశంలోగల దురభిమానాల్ని తొలగించే ప్రయత్నంలో స్త్రీల స్థితి మెరుగుదలకు కృషిచేస్తూ, ఈ కోరిక కోరారు. రాజకీయ సమానత్వ సాధన చాలవరకు మహిళల కోరిక ఫలితమే. కాని, స్త్రీల సామాజిక స్థితి మెరుగుదల కోసం ఉద్యమించిన తొలినాయకులు ప్రధానంగా పురుషులే. స్త్రీకి రాజకీయ ఓటింగు హక్కు కోసం కొనసాగిన ఉద్యమం మాత్రం, పూర్తిగా స్త్రీల ఉద్యమమే. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఈ దిశలో ఉద్యమం ఆరంభమైంది. అప్పుడు ఉన్నత విద్యను అభ్యసించిన భారతీయ మహిళలు అనేక మంది ఐరోపా వాసుల జీవన స్థితి, తత్వ విచారాలతో సంబంధం ఏర్పడిన ఫలితంగా, కుల, మత, వర్గ భేదాలు విస్మరించి, అఖిల భారతస్థాయిలో సంఘటితమయ్యారు.

## 4.6 సంగ్రహంగా

1. భారతదేశంలో బ్రిటీష్ పాలకులు విద్యా సంస్కరణలను, 19వ శతాబ్దంలో ప్రారంభించారు. అవి స్వాతంత్ర్యం వచ్చేవరకు కొనసాగాయి.

2. ఉన్నత విద్యాలయాల్లో ఆంగ్లం బోధనా భాష అయింది. క్రమేపి, పాశ్చాత్య విద్యార్జనయందు భారతీయులకు ఆసక్తి పెరిగింది. ప్రాచ్య భాషలకు ఆకర్షణ, ఆదరణ తగ్గాయి.

BRAOU

4. Mishra, B.B. : **The Indian Middle Classes : Their Growth in Modern Times.**

5. O' Malley, L.S.S (Ed)., : **Modern India and the West**

6. Tara Chand : **History of the Freedom Movement in India.**

BRAOU

## 5.0 లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి:

1. ఆధునిక భారతదేశంలో నూతన సామాజిక వర్గాలు ఆవిర్భవించడానికి దారితీసిన పరిస్థితులను విశ్లేషించడం.

2. పట్టణాలలో ఆవిర్భవించిన సామాజిక వర్గాల గురించి వివరణ.

3. గ్రామ ప్రాంతాలలో ఆవిర్భవించిన వర్గాల గురించి వివరించడం.

4. మధ్య తరగతికి చెందిన వృత్తి వర్గాల ఆవిర్భావం గురించి విపులీకరించడం.

5. జాతీయోద్యమంలో మధ్య తరగతి వృత్తి వర్గాల పాత్రను గురించి అంచనా వేయడం.

## 5.1 పరిచయం

BRAOU

బ్రిటీష్ పరిపాలన వల్ల ఆధునిక భారతదేశంలో కొత్త సామాజిక వర్గాలు ఏర్పడ్డాయి. బ్రిటీష్ ఈ పాలకులు ఆర్థిక, విద్య, పరిపాలన రంగాలలో అనుసరించిన విధానాలు, ఇండియాలో కొన్ని కొత్త పరిస్థితులు ఏర్పడటానికి కారణమయ్యాయి. సమన్యాయం (Rule of Law), ప్రైవేట్ వ్యాపారానికి కల్పించిన భద్రత, వ్యవసాయ వర్గాలకు నిర్దేశించబడిన హక్కులు, జాతీయ విద్యా విధానం, మెరుగుపడిన శాంతిభద్రతలు, ఆర్థిక రంగంలో నిర్నిరోధ వ్యక్తి స్వేచ్ఛ, సాంఘిక సంస్కరణ, ఉద్యోగ విషయాల్లో ఉదార విధానం మొదలైన పరిస్థితులు, కొత్త వర్గాల ఆవిర్భవానికి, వాటి అభివృద్ధికి సహాయపడ్డాయి. ఈ అనుకూల పరిస్థితులవల్ల, మూలధన, పంపిణీ స్వేచ్ఛగా జరిగింది. సంస్థాగత ఉత్పత్తి, ఉమ్మడి రంగంలో భారీ ఉత్పత్తి సూత్ర విధానాలకు అధిక ప్రోత్సాహం లభించింది.

ఆధునిక భారతదేశంలో కొత్త సామాజిక వర్గాల ఆవిర్భావం వివిధ ప్రాంతాలలో ఒకే సమయంలో ఒకే రకంగా జరగలేదు. బ్రిటీష్ వారి అధికార వ్యాప్తి, దశల వారీగా జరగడమే దీనికి కారణమని చెప్పవచ్చు. దశలవారీగా బ్రిటీష్ వారు ఇండియాను ఆక్రమించారు. వారి పరిపాలనా యంత్రాంగం ముందుగా పనిచేయ ప్రారంభించిన ప్రాంతాలలో, మొదట కొత్త వర్గాలు ఆవిర్భవించాయి. వారి పరిపాలన క్రిందికి వచ్చిన తొలి ప్రాంతం, బెంగాల్ రాష్ట్రం. కనుక, అక్కడ ప్రైవేట్ భూస్వామ్య విధానాన్ని జమీందారీ విధాన రూపంలో, బ్రిటీష్ వారు సృష్టించారు. ఫలితంగా, జమీందార్లు, కౌలుదార్లు అనే వర్గాలు ఏర్పడ్డాయి. బెంగాల్, బొంబాయి రాష్ట్రాలలోనే మొట్టమొదటి జనపనార, జౌళి పరిశ్రమలు ప్రారంభించబడ్డాయి. వీటి ఫలితంగా, ఆ ప్రాంతాలలో పారిశ్రామికవేత్తలు, కార్మికులు, (Proletariat) అను వర్గాలు ఆవిర్భవించాయి. ఆధునిక శాస్త్రవిజ్ఞాన బోధనకై, ఆంగ్ల విద్యా సంస్థలు స్థాపించబడ్డాయి. దాని పర్యవసానమే, వృత్తి వర్గాల అభివృద్ధి. ఇండియాలో బ్రిటీష్ వారి రాజకీయాధికార వ్యాప్తి పూర్తికావడంతో, వారి నూతన విధానాలు యావద్భారత దేశమంతటా వ్యాపించాయి. అందువల్ల, నూతన సామాజిక వర్గాల సృష్టి కూడా దేశవ్యాప్తంగా జరిగింది.

ఆనందరంగ పిళ్ళే పనిచేశాడు. కలకత్తాలో మాత్రం 1757 తర్వాత నూతన, సామాజిక వర్గాలు అభివృద్ధిచెంది బలపడ్డాయి. వీరిలో, కంపెనీ సేవకులకు, భారతీయ సమాజానికి మధ్య వ్యవహారం నడిపిన మధ్యవర్తులూ, కంపెనీకి రాజకీయాధికారం సంక్రమించిన పిదప పాలనా పరిజ్ఞానాన్ని అందజేసినవారూ వున్నారు. వారు, కంపెనీ ఉద్యోగుల ప్రైవేట్ వ్యాపారానికి అవసరమైన ధనాన్ని సమకూర్చి క్రమంగా ధనికులయ్యారు. బెంగాల్ సంపదను లూటీ చెయ్యడంలో కంపెనీ సేవకులకు సహాయపడి, వారివంతు వాటాను వారు దక్కించుకొన్నారు. ఆ విధంగా, ఒక కొత్త ధనిక వర్గం బెంగాల్‌లో తలఎత్తింది. వారు వ్యాపార నిమిత్తం ఆంగ్లభాషను నేర్చుకొని, తర్వాత, పాశ్చాత్యుల ఆచార వ్యవహారాలు అవలంబించి, పాశ్చాత్య భావాలపట్ల అభిమానం పెంచుకున్నారు.

18వ శతాబ్దం మధ్యకాలం నాటికి మద్రాస్, కలకత్తా, బొంబాయి నగరాలు ప్రముఖ వర్తక, వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. పాశ్చాత్యుల ప్రభావానికి గురైన తొలి ఆధునిక పట్టణాలివి. సమాజ ఆధునుకీకరణకు అవి కేంద్రస్థానాలుగా మారాయి. రాజకీయంగా, బ్రిటీష్ అధికారానికి అవి కేంద్రాలు. ఇంచుమించు ఇండియాలో 19వ శతాబ్దంలో వచ్చిన అన్ని రాజకీయ, సాంఘిక ఉద్యమాలు ఈ మూడు పట్టణాలలో ఎక్కడో ఒకచోట ప్రారంభమయ్యాయి. 18వ శతాబ్దం ద్వితీయార్ధంలో ఆ పట్టణాలలో వ్యాపార మధ్యతరగతి వర్గ ఆవిర్భావం ప్రారంభమైంది. అక్కడ ప్రజలు వివిధ బృందాలుగా ఏర్పడి, వాణిజ్య సంస్థలకూ, బ్యాంకింగ్ సంస్థలకూ ఏజంట్లుగా వ్యాపారాన్ని సాగించారు. వారు గుమస్తాలు, వైశ్యులు లేక బనియాలు అను పేర్లతో పిలువబడ్డారు. మద్రాస్‌లో వారు దుబాసీలుగా కూడ గుర్తించబడ్డారు. కాని, ఆంగ్లేయులు సాధారణంగా వారిని బనియాలు లేక బ్రోకర్లు అని పిలిచేవారు. వ్యాపార లావాదేవీలతో సంబంధమున్న అనేక విధులను వారు నెరవేర్చేవారు. ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి బ్రోకర్లుగా, దుబాసీలుగా వారు పనిచేశారు. తమ పెట్టుబడులకు వడ్డీలు పొందుతూ, తిరిగి పెట్టుబడి పెట్టేవారు. అకౌంట్‌లను రాసేవారు. అంతేగాక ఇంగ్లీష్ వారికి వ్యాపారంలో పెట్టుబడి పెట్టడంలోను, వారి వస్తువులను అమ్మడంలోను సహాయపడేవారు. 1632లో సుందరదాసు ఆగ్రానుండి పాట్నా వరకు పీటర్ మండీ (Peter Mundy) తోపాటు ప్రయాణం చేసి ప్రత్తి, సిల్కు వస్తువుల కొనుగోలులో సహకరించాడు. బండ్లను, ఎద్దులను, ఒంటెలను రవాణాకై ఉపయోగించే ఆరోజులలో వాటిని అమ్మడానికి, కొనడానికి బ్రోకర్లను కంపెనీ పోషిస్తూ ఉండేది. వారంతా ఇంగ్లీష్ మాట్లాడేవారు. ప్రధాన నగరాలలో నివసిస్తూ ఐరోపావారికి దుబాసీలుగా తమ సేవలను అందజేసేవారు.

బ్రోకర్లు, దుబాసీలతో పాటు షరాబులు (Shroffs) అనే మరొక నూతన వర్గం కూడ ఆవిర్భవించింది. కరెన్సీ వ్యవహారాలలో వారికిగల ప్రత్యేక నైపుణ్యం వల్ల, కంపెనీ వారిని కాషియర్లుగా నియమించింది. భారతీయ కరెన్సీ 17వ శతాబ్దంలో ప్రాంతప్రాంతానికి భిన్నంగా వుండేది. అందువల్ల, వారి నియామకం తప్పనిసరి అయింది. 1651లో సూరత్‌లో తులసీదాస్ ఖాన్ కంపెనీ సేవలో ఉన్నటువంటి షరాబులలో ఒకడు. తన యజమానికి అప్పులను సమకూర్చి పెట్టడంలో విఫలుడైనందున, కంపెనీ ప్రభుత్వం అతని నియామకాన్ని రద్దుచేసి, బేణీదాసు (Beni Das) ను నియమించింది. కంపెనీకి ధనాన్ని సమకూర్చి పెట్టడానికి ఇతడు అంగీకరించడమేగాక, ఒక స్థానిక పాలకుని నుండి రావలసిన బాకీ వ్యవహారాన్ని చక్కదిద్దడానికి ప్రయత్నించుటలో బ్రోకరుగా కూడ వ్యవహరించాడు.

వేరొక దళారీ బృందానికి చెందినవారు పాయకార్లు (Paikars) వారు ధనాన్ని అడ్వాన్సుగా ఇచ్చి, వస్తువులను ఖరీదు చేయు కాంట్రాక్టు పద్ధతిని అవలంభించేవారు. బెంగాల్‌లో నూలు వస్త్రాలను

అతని కుమారుడు అశుతోష్ 1835 లో కలకత్తా యూనియన్ బ్యాంక్‌కు డైరక్టరయ్యాడు. గోపీనాథ్ సేర్, రామకృష్ణ సేర్, లక్ష్మీకాంత్ సేర్, ఒమీచంద్‌లు ఇతర ప్రముఖ డైరక్టర్లు. ఆర్థిక భద్రత పట్లగల శ్రద్ధ, భూములపై యాజమాన్య హక్కులను స్థిరపరచడం కోసం భూసంస్కరణ చట్టాలను బ్రిటీష్ ప్రభుత్వం చేసింది. కాని, ఐరోపా దేశాలలోగల వ్యాపారస్తుల వలె, భారతదేశం లోని బడా వ్యాపారస్తులు ఉత్పత్తిదార్లుగా, పారిశ్రామిక వేత్తలుగా మారలేదు.

వ్యాపార పంటలైన నీలిమందు, చెరకు ఉత్పత్తులను అధికం చేయడానికి ఐరోపా వారికి అనుమతి లభించింది. దీని కనుగుణంగానే కంపెనీ బెంగాల్, బీహార్‌లలో నీలిమందు సాగును ప్రోత్సహించింది. 1785 లో ఐరోపా తోటల యజమానులకు నీలిమందు వ్యాపారం చేసుకోడానికి అనుమతి లభించింది. ఐరోపా వారి నైపుణ్యం, పెట్టుబడుల ఫలితంగా, నీలిమందు ఉత్పత్తిలో రాశీ, వాసీ కూడా పెరిగి, మొత్తం ఐరోపా అవసరాలు తీర్చే స్తోమతు బెంగాల్, బీహార్‌లకు లభించింది. నీలిమందు తయారీ ఆ తర్వాత గంగానదీ సమతల ప్రాంతాలలోను, గంగానది పై భాగంలోగల రాష్ట్రాలలోను, మద్రాస్ లోను ప్రవేశపెట్టబడింది.

నీలిమందు భారీ ఉత్పత్తి కారణంగా, గ్రామీణ ప్రాంతాలలో గుమస్తాలు, అమలాలు అని పిలవబడే సూపర్‌వైజర్లు, అడ్వాన్సులిచ్చి మొక్కలను సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఆవిర్భవించారు. వీరితో పాటు, భూములను నీలిమందు ఫ్యాక్టరీలకు కౌలుకు ఇచ్చే మధ్య తరగతి కూడా ఆవిర్భవించింది. పై వర్గాలన్నీ కలిసి, గ్రామీణ బూర్జువాలుగా పిలవబడ్డారు. వారి జీతాలు, మధ్యవర్తుల కమీషన్లేగాక వడ్డీ వ్యాపారం వల్ల గూడ వారికి ఆదాయం వచ్చేది. పొదుపు మొత్తాలను పెట్టుబడులుగా పెట్టి వారు నీలిమందు మొక్కలను కొనేవారు. పాత జమీందార్లవలెగాక, వీరు తెలివైనవారు, వ్యవస్థాపక లక్షణాలు గలవారు. స్వయంగా వ్యవసాయం చేసుకొనే భూస్వాములు. వారు కొంత భూమిని సాగుచేసి, మరికొంత భూమిని కౌలు కిచ్చేవారు. వ్యవసాయ మూలధనం ఈ విధంగా ఏర్పడసాగింది. పంచదార, టీ, నల్లమందు, కాఫీ వంటి వ్యవసాయ ఉత్పత్తులలో వ్యాపారం కూడా సత్ఫలితాలనే ఇచ్చింది. తొలి తోట యజమానులలో పదవీ విరమణ చేసిన బ్రిటీష్ ప్రభుత్వ సివిల్, సైనిక అధికార్లే ఎక్కువ మంది. ముఖ్యంగా, వారే కాఫీ, టీ, తోటల యజమానులు.

వ్యాపార వర్గం ఆవిర్భవానికి దోహదం చేసిన స్వేచ్ఛా వ్యాపార విధానం, క్రమంగా వ్యాపారాభివృద్ధికిగల అవరోధాలను తొలగించింది. స్వేచ్ఛా వ్యాపార పోటీ సూత్రం అభివృద్ధికి సహకరించి, వ్యాపార విస్తరణను ప్రోత్సహించింది. 1833లో భారతదేశ వర్తకంపై కంపెనీకి గల గుత్తాధిపత్యం పూర్తిగా తొలగించబడింది. రవాణా ఛార్జీలు, పంచదార, ప్రత్తి ఎగుమతులపై సుంకాలు, బ్రిటీషేతర ఓడలపైగల ద్వంద్వ పన్నులు రద్దు చేయబడ్డాయి. పర్యవసానంగా, దేశంలో వర్తక, వాణిజ్యాలు విశేషంగా వృద్ధి చెందాయి.

వర్తకాభివృద్ధి వల్ల ప్రధానంగా హిందూ వర్తకులు అమితంగా లాభాలను పొందారు. ఒకప్పుడు ఐరోపా వ్యాపార సంస్థలకు బనియాలు, బ్రోకర్లుగా పనిచేసిన వీరు, వర్తకంలోని కిటుకులను తెలుసుకొని, స్వంత వ్యాపార సంస్థలు స్థాపించారు. బెంగాలులోని బ్యాంకుల్‌లోను, వర్తక సంస్థలలోను, వేర్‌హౌస్‌లలోను గుమస్తా ఉద్యోగాలను హిందువులు స్వంతం చేసుకున్నారు. అదే విధంగా, బొంబాయిలో పార్శీలు, మద్రాస్‌లో బ్రాహ్మణులు గుమస్తా ఉద్యోగాలలో చేరారు.

## 5.4 పారిశ్రామిక యాజమాన్య వర్గం

భారతదేశంలో పారిశ్రామిక యాజమాన్య వర్గం ఆవిర్భావం నెమ్మదిగా జరిగింది. కాని, వారు ఆర్థికంగా, సామాజికంగా అతిశక్తివంతమైన వర్గంగా రూపొందారు. పారిశ్రామిక కార్మికుల పేదరికం, వారి సామాజిక అశక్తత పారిశ్రామిక సమాజాభివృద్ధికి ప్రధాన అవరోధాలయ్యాయి. భారతదేశంలో ప్రత్తి నాణ్యతను పెంచడానికి, కంపెనీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నది. విస్తారంగా ప్రత్తిసాగు ప్రోత్సహించబడింది. గుజరాత్, బొంబాయి, మలబార్, మధ్యప్రదేశ్‌లు గొప్ప ప్రత్తి ఉత్పత్తి కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. ఈ అభివృద్ధి యావత్తూ ప్రధానంగా, వ్యవసాయ పరమైందే. సాలె వారికి పారిశ్రామిక ఉపాధిలేకుండా చేసినందున, వారందరూ పూర్తిగా భూమిపై ఆధారపడవలసిన పరిస్థితి తప్పలేదు. సన్నకారు సాలీలకు పొదుపు చేసుకొన్న సొమ్ము లేనందున, వారు నెలకు రెండు లేక మూడు రూపాయల కూలీకి పనిచేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అంతేగాక, పారిశ్రామిక వృత్తి వారికి గౌరవప్రదమైందిగా కనిపించలేదు. ఈ పరిస్థితుల్లో, ఐరోపా దేశాలలో అభివృద్ధి చెందినట్లుగా భారతదేశంలో పారిశ్రామిక మధ్య తరగతి అభివృద్ధి చెందలేదు.

వ్యాపారస్తులు సామాన్యంగా, ఉత్పత్తిదార్లతోనే సంబంధాలు పెట్టుకొనేవారు, లేదా, దళారులను ఏజంట్లుగా నియమించేవారు. కాని, కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా, బనారస్‌లో సాలెవారు, సరాసరి వర్తకులతోనే వ్యాపార లావాదేవీలు కలిగివుండేవారు. ఉత్పాదక వస్తువుల నాణ్యతపట్ల, దళారులు శ్రద్ధ చూపించవలసి వుండేది. వారికి కనీస లాభం వుండేదికాదు. అందువల్ల, వారు లాభాల కోసం అక్రమ మార్గాలను అనుసరించారు. ఈ విధంగా, భారతీయ దళారులు పారిశ్రామిక సూపరింటెండెంట్లుగా, నిర్దేశకులుగా కాక, వ్యాపార వస్తువుల సరఫరా చేసే ఏజంట్లుగానే వ్యవహరించారు.

1837 కి పూర్వం నుండే, కంపెనీ సేవలో ఉన్న పౌర ఉద్యోగులు (Civil Servants) ఐరోపావారికి మూలధనాన్ని అప్పుగా ఇస్తూ వచ్చారు. భారతీయ పారిశ్రామిక రంగంలో ప్రవేశించిన తొలి పెట్టుబడిదార్లు వీరే. భారతదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న ఐరోపా వారు, రెండవ శ్రేణి యజమానులుగా మాత్రమే గుర్తింపు పొందారు. ఈ పౌర ఉద్యోగులే ప్రప్రధమంగా పరిశ్రమలలో యంత్రాలను ప్రవేశపెట్టారు. బెంటింక్ కాలంలో గ్లొసెస్టర్ కాటన్ ట్విస్ట్ మిల్లులు, బర్ద్వాన్‌లో స్థాపించబడ్డాయి. కలకత్తాలోని అలెగ్జాండర్ హౌస్ కంపెనీకి చెందిన జె. యమ్. హీత్ 1832 లో మద్రాస్ రాష్ట్రంలోని పోర్టోనోవో వద్ద, ఇనుము పోత పోసే పరిశ్రమను స్థాపించాడు. భారీ ఎత్తున పోత ఇనుము, ఉక్కు ఇచ్చట ఉత్పత్తి చేయబడింది. అదే కంపెనీ మలబార్, సేలంలో కూడా కర్మాగారాలను స్థాపించింది. ఆ కంపెనీ 1859 వరకు పనిచేసి మూత బడింది.

ఐరోపా వారు స్వంత భూమిని కల్గి వుండటానికి ప్రభుత్వానుమతి 1837 లో లభించింది. ఆ తరువాతి కాలంలో, వ్యక్తిగత ఐరోపా పెట్టుబడులు ఇండియాకు ప్రవహించ నారంభించాయి. నీలిమందు పరిశ్రమ, జనపనార, తేయాకు, కాఫీ, పంచదార పరిశ్రమలలో ఐరోపా వారు ఎక్కువగా పెట్టుబడి పెట్టారు. 1855 లో జార్జి ఆక్‌లాండ్ (George Auckland) అనే ఐరోపా జాతీయుడు బెంగాల్‌లోని రిష్రావద్ద నారగుడ్డ తయారు చేసే జనపనార మిల్లును స్థాపించాడు. 1862 నాటికి, అటువంటి మిల్లులు మరొక మూడు వెలిశాయి.

భారతదేశంలో రైల్వే మార్గాల నిర్మాణం కోసం ఐరోపా కంపెనీలైన ఈస్ట్ ఇండియా, గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్, బొంబాయి, బరోడా, మధ్య ఇండియా, దక్షిణ ఇండియాలు ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. నిస్సందేహంగా, పారిశ్రామికీకరణలో ఇది తొలిచర్య. వారి సొమ్ము అధిక మొత్తాలలో చలామణి లోకి వచ్చింది. ఫలితంగా, అనేక రకాల కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయి.

BRAOU

మిల్లు యజమానుల సంఘం (1875), భారత జౌళి మిల్లుల సంఘం (1894), అహ్మదాబాద్ మిల్లు యజమానుల సంఘం (1891), భారత వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య (1927), అఖిల భారత పారిశ్రామిక యజమానుల సంఘం (1933) అతి ముఖ్యమైనవి.

## 5.5 శ్రామిక వర్గం

19వ శతాబ్దం రెండవ అర్ధ భాగంలో, ఇండియాలో పుట్టి పెరిగిన ఆధునిక పరిశ్రమల ఫలితంగా, పారిశ్రామిక కార్మిక వర్గం (Industrial Proletariat) ఏర్పడింది. సంఖ్యా పరంగా, ఇది ఒక చిన్న సామాజిక వర్గం. 1894 లో ఇండియాలో, మొత్తం కార్మిక జనాభా 4,00,000 లకు మించలేదు. వారు, ముఖ్యంగా కలకత్తా, బొంబాయి, ప్రెసిడెన్సీలలో పనిచేస్తూ వుండేవారు. 1921 నాటికి, పారిశ్రామికీకరణ కొంత ప్రగతి సాధించింది. ఆ సమయానికి వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలలోని పారిశ్రామిక కార్మికుల సంఖ్య, 31.9 కోట్ల జనాభాగల భారతదేశంలో, 27 లక్షలు దాటలేదు. ఫ్యాక్టరీ కార్మికుల సంఖ్య, 12 లక్షల 70 వేలు మాత్రమే.

ఈ దశలో, కార్మికులు వ్యవసాయేతర పరిశ్రమలకు సంబంధించిన పనులలో కూలి పనివారుగా ఉపాధి పొందేవారు. కాని, ఈ శ్రామిక శక్తి గ్రామ సీమల నుండి లభించింది. గ్రామీణ శ్రామిక వర్గం వలెనే వారిలో ఎక్కువ మంది అనుభవం, నైపుణ్యం లేనివారు. ఈ పరిస్థితుల్లో పారిశ్రామిక శ్రామిక వర్గం చాలాకాలం వరకు అధిక గ్రామీణ శ్రామికులకు భిన్నంగా, ఒక ప్రత్యేక వర్గంగా అభివృద్ధి చెందలేదు. వారు, గ్రామాలతో సంబంధం పూర్తిగా వదులుకోలేదు. వారు, ఫ్యాక్టరీలు, తోటలు, గనులు మొదలైన వాటిలో పనిచేస్తున్నప్పటికి, వారి కూలి తమ సమీప గ్రామీణ కార్మికుల కన్నా అంత ఎక్కువ కాదు. పారిశ్రామిక రంగంలోని తక్కువ కూలిరేట్లు, పట్టణాలలో స్థిరత్వం లేని ఉపాధి, నివాసాల కొరత, శక్తికి మించిన అద్దెలు, బస్తీలలోని కలుషిత వాతావరణం, గ్రామసీమల నుండి ఎక్కువ మంది శ్రామికులు పారిశ్రామిక కేంద్రాలకు వలసవచ్చి, అక్కడ శాశ్వతంగా స్థిరపడి పోవడానికి అవరోధాలయ్యాయి. కార్మికులలో అధిక శాతం పొందే వేతనం చాల తక్కువ. అందువల్ల, వారు కుటుంబాలను పోషించుకో లేక, రుణగ్రస్తులయ్యారు. మూడింట రెండు వంతుల మంది రుణ భారంతో గడిపేవారు. ఇండియన్ పోర్ట్స్ చట్టం (1931), కార్మిక నష్టపరిహార చట్టం (1934), ఫ్యాక్టరీ చట్టం (1934), గనుల చట్టం (1935) మొదలైన చట్టాలు, కార్మికులకు పూర్తి రక్షణను కల్పించలేక పోయాయి.

## 5.6 కార్మికోద్యమం

మొదటి ప్రపంచ యుద్ధానంతరం మాత్రమే, భారతదేశంలో కార్మికోద్యమం బలపడింది. అంతకు పూర్వం, కొంత చెదురుమదురుగా కార్మిక సంరంభం వుంది. 19వ శతాబ్దపు చతుర్థ భాగంలో, అనేక నిరసన ప్రదర్శనలు, సమ్మెలు జరిగాయి. 1877 లో నాగపూర్‌లోని ఎంప్రెస్ మిల్లు కార్మికులు, తమకు చెల్లించే తక్కువ వేతనాలకు నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె చేశారు. 1882-1890 మధ్య, దేశంలో 25 పారిశ్రామిక సమ్మెలు జరిగాయి. జౌళికార్మికులలో నెలకొన్న అశాంతికి ప్రధాన కారణాలు, శెలవు దినాలు, మధ్యాహ్న భోజన విరామ సమయం, వేతనాల చెల్లింపులు మొదలగు విషయాలకు సంబంధించినవి. సుసంఘటిత కార్మిక సంఘాలు ఆ రోజుల్లో లేవు. నిరసన ప్రదర్శనలు కూడా అక్కడక్కడ మాత్రమే జరిగాయి. అవి, తాత్కాలిక ఫలితాలను ఇచ్చాయి. ప్రదర్శనలు నిర్వహించినవారికి నిర్దిష్ట కార్యక్రమం, వర్గప్రయోజనాలూ అంతంత మాత్రంగానే వుండేవి.

1927 తరువాత, భారతీయ శ్రామిక వర్గం, స్వతంత్ర రాజకీయ శక్తిగా రూపొందింది. జాతీయోద్యమంలో కార్మికులు పాలు పంచుకున్నారు. కార్మికులు తమ స్వంత పతాకంతో, సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలలో కాంగ్రెస్ వారితోపాటు పాల్గొన్నారు. 1930-33 మధ్య, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన శాసనోల్లంఘనోద్యమంలో కూడ, కొంతమంది కార్మికులు పాల్గొన్నారు.

1934 తర్వాత, కార్మిక పోరాటాలకు పరిస్థితులు బాగా అనుకూలించాయి. 1935 లో, కలకత్తాలోని కేశోరాం జౌళి మిల్లులోను, అహ్మదాబాద్ జౌళి మిల్లులోను, 1936-37 లో, బెంగాల్, నాగపూర్ రైల్వేలోను, 1936 లో, కలకత్తా జనపనార పరిశ్రమ, కాన్పూర్ జౌళి పరిశ్రమలలో వివాదాలు తలెత్తి, కార్మికుల సమ్మెలకు దారితీశాయి.

## 5.7 భూస్వాములు (Landed Class)

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో, మొగల్ చక్రవర్తుల పాలనా కాలంలో, మధ్య తరహా భూస్వామ్య వర్గాలు ఉండేవి. వారు, జమీందార్లు, లేదా జాగీర్దార్లు, వ్యవసాయదార్ల మధ్య గల కౌలుదారీ యజమానులు. ఈ మధ్య తరహా స్వాములు, తాలూకాదార్లుగా ప్రసిద్ధి పొందారు. ఈ పద్ధతి, బెంగాల్, గుజరాత్, బొంబాయి, మద్రాస్ పశ్చిమోత్తర రాష్ట్రాలలో ఉండేవి. ఈ రకం భూస్వాములు, కొంత భూమిని సాగుచేసే వారు ; కొంత కౌలు కిచ్చేవారు. శాశ్వత కౌలు ప్రాతిపదికపై, చిన్న కౌలు దార్లుగా వీరు గుర్తింపు పొందారు. బెంగాల్, బీహార్‌లలో ముకర్రారిదార్లు అనీ, బొంబాయి, మద్రాస్ రాష్ట్రాలలోని అత్యధిక భాగాలలో, మిరాసీదార్లు అనీ వారిని పిలిచేవారు. తమపై గల పెద్ద జమీందార్ల ప్రమేయం లేకుండానే, తమ అధీనంలో గల భూములను తనఖా పెట్టడానికి, ఇతరులకు స్వాధీనం చేయడానికి, వారికి హక్కు లుండేవి. బనారస్, ఉత్తర రాష్ట్రాలలో ఆంగ్లేయులు, వారిని గ్రామీణ జమీందార్లని పిలిచేవారు.

1765 నాటికి బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో పౌరపాలన కంపెనీ స్వీకరించి, భూమిశిస్తు వసూలు చేయడానికి, ఒక ప్రత్యేక పద్ధతి రూపొందించి దానిని అమలు చేసింది. ప్రతి జిల్లాను పరగణాలుగా విభజించి, వంశ పారంపర్య జమీందార్లనూ, వారులేని ప్రాంతాలలో రెవిన్యూ వసూలు చేసే అధికారులను (farmers) నియమించింది. రెవిన్యూ అధికార్లు ప్రభుత్వం నుండి పొందిన అధికారం ప్రదర్శించి, క్రమంగా, వంశపారంపర్య హక్కులు గలిగి, చట్టబద్ధంగా గుర్తింపు పొందిన యజమానులయ్యారు. ఈ పద్ధతి, సెస్సుల రూపంలో అన్యాయమైన పన్నులను అధికంగా వసూలు చేయడానికి అవకాశం కల్పించింది. మధ్య, క్రింది స్థాయిలలో వ్యవసాయదార్ల మూలధనం, అధికారుల దోపిడీకి గురైంది. క్రింది స్థాయి కౌలుదార్లకు భద్రత లేకుండా పోయింది. ప్రభుత్వ యంత్రాంగం సహాయంతో పై రెవిన్యూ అధికార్లు, దిగువ స్థాయి కౌలుదార్ల (under- tenures) ను అణచివేసే వారు లేదా వారిని తొలగించేవారు. రెవిన్యూ అధికార్లు, జమీందార్లు తమ తమ ప్రాంతాలలో పోలీసు బాధ్యతలను కూడా, నిర్వహించే వారు. ఈ పరిస్థితులు, 1772లో ప్రత్యక్ష పౌర అధికార బాధ్యత వారన్ హేస్టింగ్స్ స్వీకరించే వరకూ కొనసాగాయి.

1772 వరకు, బెంగాలులో భూమిని ప్రతి సంవత్సరం, వేలం పాట ద్వారా, కౌలుకిచ్చే పద్ధతి కొనసాగింది. ఆ సంవత్సరంలో, వారన్ హేస్టింగ్స్ ఐదు సంవత్సరాల వరకు అమలులో వుండే వేలం పద్ధతిని, ప్రవేశపెట్టాడు. భూమి శిస్తు నిర్ణయం ద్వారా తాలూక్‌దార్ల, అప్పుడున్న జమీందారి, హక్కులు గుర్తించబడ్డాయి. ఈ పద్ధతిలో, నిర్ధారితమైనపన్ను (assessment) చాల అధికంగా ఉండేది.

వ్యాపారుల నుండి అప్పులు తెచ్చారు. అప్పులు విపరీతంగా పెరిగినందు వల్ల, వారి ఎస్టేట్లలో కొంత భాగాన్ని అమ్మివేయడం జరిగింది. శాశ్వత భూమిశిస్తు విధానం అమలులోకి వచ్చిన 20 సంవత్సరాలలో, భూమి శిస్తును చెల్లించలేక, మూడవ వంతుకు పైగా, బెంగాల్ జమీందారీ భూములు అమ్మివేయడం జరిగింది. ఈ పద్ధతి వల్ల, జమీందార్లు రుణగ్రస్తులై, దయనీయ స్థితికి దిగజారారు. వారసుల, మధ్య ఎస్టేట్లను వాటాలుగా పంచుకోవచ్చు అనే సౌకర్యం వల్ల, ఎస్టేట్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. వారన్ హేస్టింగ్స్ కాలంలో, బెంగాల్ రాష్ట్రంలోని జమీందారీ భూముల సంఖ్య, వందకు మించలేదు. కాని, 1872-73 నాటికి జమీందార్ల సంఖ్య, 1,54,200 లకు పెరిగింది. ఒక్కొక్క ఎస్టేట్ పరిమాణం తగ్గింది. జమీందారీ గ్రామాలలో సక్రమమైన సర్వే జరగనందున, హక్కుల విషయంలో ప్రత్యర్థుల మధ్య దావాలు ఎక్కువయ్యాయి. దీనివల్ల, పలుకుబడి గల లాయర్లు ఆవిర్భవించి ఆర్థికంగా బలపడ్డారు.

జమీందారీల విచ్ఛిన్నత, భూముల పంపిణీ అనేవి, యాజమాన్య హోదాలను మార్చివేశాయి. పతనావస్థలో ఉన్న జమీందార్ల స్థానాన్ని, కొత్తగా ఏర్పడిన ధనవంతుల వర్గానికి చెందిన వర్తకులు, బ్రోకర్లు, ప్రభుత్వాధికారుల ఏజంట్లు, రుణదాతలు ఆక్రమించుకొన్నారు. చక్రవడ్డీలకు వారిచ్చిన అప్పులను వసూలు చేసుకోవడానికి కంపెనీ వారు, నూతనంగా స్థాపించిన న్యాయస్థానాలు, క్రయ, విక్రయ చట్టాలు, వారికి సహాయ పడ్డాయి. పర్యవసానంగా, పాత జమీందార్లు తెరమరుగయ్యారు.

శాశ్వత శిస్తు విధానం ఫలితంగా, జమీందార్లు, రైతుల మధ్య సంబంధాలలో మార్పులు వచ్చాయి. వారి మధ్య, కొత్తరకం మధ్యవర్తులు ఏర్పడ్డారు. జమీందార్లు, తమ ఎస్టేట్లలోని కొన్ని భాగాలను శాశ్వత ప్రాతపదికపై నిర్వహించడానికి మధ్య వర్తులకు (middle men) కౌలుకిచ్చారు. అది సాధ్యం కాని ప్రాంతాలలో అధిక కౌలు రేట్లు ఇచ్చే రైతులకు భూములను ఇచ్చారు. బెంగాల్‌లో ఈ విధానాన్ని పట్నీ-కౌలు (Patni-tenure) పద్ధతి అని అనేవారు. జమీందారీ భూములను శాశ్వత ప్రాతిపదికపై, కొంత సొమ్ము ఇచ్చికాని, తగినంత విలువను ముట్టచెప్పి కాని, పట్నీదారులు కొనేవారు. ఇలా ఖరీదు చేసినవారిలో అధిక శాతం, పట్టణవాసులు, లేదా పట్టణాలతో సంబంధం వున్నవారు. పరోక్ష భూస్వామ్య విధానం దిశలో మార్పులు వచ్చాయి. జమీందార్ల వద్ద నుండి, భూములు పొందిన యజమానులు, సాధారణంగా కౌలు పొందే వర్గంవారే, కాని వ్యవసాయం చేసేవారుకాదు.

ఆధునిక జమీందార్లు, పూర్తిగా బ్రిటీష్ వారిచేత సృష్టించబడినవారే. అందువల్ల, వారిలో ఎక్కు మంది బ్రిటీష్ ప్రభుత్వ విధానాలను ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాకాని సమర్థించారు. శాసన సభలలోను, బయట కూడ జమీందార్లు జాతీయశక్తులను వ్యతిరేకించి, బ్రిటీష్ వారి పక్షం వహించారు. జాతీయ కాంగ్రెస్ ప్రజాస్వామ్య హక్కుల కొరకు, పాలనా సంస్కరణల కోసం, స్వరాజ్య స్థాపనకు, విదేశీ పాలకులతో ఘర్షణ పడినపుడు, కొంతమంది జమీందార్లు విదేశీ ప్రభుత్వాన్ని సమర్థించడానికి వెనుకాడలేదు. జమీందారీ వర్గం, సాంఘిక సంస్కరణలను వ్యతిరేకించింది. దర్భంగా మహారాజు బహిరంగంగా, కుల వ్యవస్థను సమర్థించాడు.

రైత్వారీ పద్ధతిని, మద్రాస్ రాష్ట్రంలోని దత్తమండలాల్లో థామస్ మన్రో, బొంబాయిలో ఎల్ఫిన్‌స్టోన్ ప్రవేశపెట్టారు. మధ్య తరగతి భూస్వాములకు, ఇందులో ఎటువంటి పాత్రలేదు. ప్రభుత్వం, సరాసరి రైతుతో మాత్రమే సంబంధాలు పెట్టుకొంది.

## 5.8 రైతు యాజమాన్యం (Peasant Proprietorship)

రైతుస్వాములు ప్రధానంగా నాల్గు రకాలు. శాశ్వతంగా భూమిని కల్గివుండి, దానిని ఇతరులకు బదిలీ చేసే అధికారంగల రైతులు, మొదటి రకానికి చెందినవారు. పశ్చిమోత్తర రాష్ట్రాలందు సెటిల్ మెంటు జరిగిన జిల్లాల్లో నివసిస్తున్న రైతులు, రెండవ రకంవారు. వీరు, అప్పుడు అమలులోవున్న కౌలు రేట్ల కంటె 25 శాతం తక్కువకు భూములను పొందేవారు. వారు, స్వయంగా గాని, కూలి, మనుషుల ద్వారా గాని, భూమిని సాగు చేసేవారు. కొన్ని ప్రత్యేక హక్కులు గల కౌలుదార్లు మూడవ రకానికి చెందినవారు. వారికి భూములపై వారసత్వ జిరాయితీ (occupancy) హక్కు వుండేది. నిర్ణయించబడిన కౌలురేట్లకు భూములను పొంది, ఇతర ఉపభూస్వాముల (Sub-Proprietors) కు కౌలుకు ఇచ్చేవారు. నాల్గవ రకానికి చెందిన జిరాయితీ కౌలుదార్లు, వారసత్వ హక్కులుండి స్వయంగా భూమిని సాగుచేసేవారు. చిన్న చిన్న జమీందార్లు కూడ, రైతుస్వాముల వర్గానికి చెందినవారే. ఈ తరగతికి చెందిన వారు మద్రాస్, బొంబాయి, బీరార్, పంజాబ్, పశ్చిమోత్తర రాష్ట్రాలు, అయోధ్యలోని కొన్ని ప్రాంతాలలో ఉండేవారు. పట్నీదార్లు, ముక్తరారీలు కూడ, ఈ తరగతికే చెందుతారు.

1881 లో వెలువడిన వివరాల ప్రకారం, ఈ రైతు స్వాములు, చిన్న జమీందార్లలో ఎక్కువ మంది, అభివృద్ధి చెందిన వ్యవసాయ వర్గంగా ఆవిర్భవించారు. వారు, వృధా ఖర్చులు చేసేవారు కాదు. పొదుపరితనం వారికి ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో వారివద్ద కొంత మూలధనం పోగుబడింది. అయితే, వారిలో కొంతమంది రుణగ్రస్తులైన వారూ వున్నారు. 1873 దక్కన్ వ్యవసాయ తిరుగుబాట్లలో వీరి పాత్ర కొంతైనా లేకపోలేదు.

వాటా దావాల వల్లా, భూములను అమ్ముకొనే హక్కు లభించడం వల్లా, చిన్న కమతాల సంఖ్య బాగా పెరిగింది. ఈ పరిణామం, సాంఘిక ప్రాధాన్యంగల ఫలితాలను కలుగజేసింది. రైతుస్వాములలో అధికులు గౌరవనీయమైన హిందూ కుటుంబాలకు చెందిన ఉన్నత కులాలవారు. ఆస్తిపంపకాల వల్ల, వాటి పరిణామం తగ్గిపోయి వ్యవసాయాభివృద్ధి కుంటువడింది. ఈ పరిస్థితుల్లో వారు, ఆంగ్ల విద్య నేర్చుకొని, తద్వారా, జీవనోపాధికై ప్రభుత్వోద్యోగం సంపాదించుకోవడానికి ప్రయత్నాలు చేశారు. పర్యవసానంగా, విద్యార్హతలు కలిగి, ఉపాధి లభించక అసంతృప్తి చెందిన వర్గాలు, ప్రతి ఏటా పెరుగుతూవచ్చాయి. వారికి కల్గిన ఆశాభంగం, స్వదేశీ పత్రికలలో, వృత్తి ఆందోళనకారుల మాటలలో ప్రతిధ్వనించింది. విద్య, ఆర్థిక రంగాలలో వచ్చిన మార్పు ఫలితంగా, కొత్తవారు ముందుకువచ్చి, నిర్భయంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయనారంభించారు. వీరే, వృత్తి ఆందోళనకారులు. వీరు, ఒకప్పుడు పలుకుబడి గల జమీందార్లు ప్రదర్శించిన ప్రభుభక్తిని వ్యక్తం చేయడానికి, మొదట్లో ఉద్యోగ స్వామ్యంతో పోటీపడ్డారు.

కౌలుదార్లకంటె ముందుగా, రైతుస్వాములలో జాతీయ చైతన్యం తలెత్తింది. దీనికి కారణం, భూమిశిస్తు విషయంలో రైతుస్వాములు ప్రభుత్వంతో ప్రత్యక్ష సంబంధం కల్గివుండడమే. జమీందారీ ప్రాంతాలలో కౌలుదార్లు తమ కౌళ్ళను జమీందార్లకు చెల్లించడం చేత, ఆ రెండు వర్గాల మధ్యనే తగాదాలు వచ్చేవి. ఈ ప్రాంతాలలో రైతులు, ప్రభుత్వంతో ఘర్షణకు దిగలేదు. రైతు ఉద్యమం కల్గించిన ఒత్తిడి వల్ల, జాతీయ కాంగ్రెస్ కౌలురైతుల డిమాండ్లను కూడ తన కార్యక్రమంలో పొందు పరచింది. స్వామి సహజానంద, యన్. జి. రంగా, ఇందూలాల్ యాజ్ఞిక్ మొదలైనవారు జమీందారీ రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

చెందినవారు వడ్డీ వ్యాపారం చేశారు. వర్తకులు, బ్రాహ్మణులు, భూస్వాములు, ఉద్యోగస్తులు, డబ్బులున్న వారంతా ఈ వ్యాపారం చేపట్టారు. వడ్డీ వ్యాపారుల వర్గం, బ్రిటీష్ వారి పాలనలో అధికంగా అభివృద్ధి చెందింది. అందుకు పరిస్థితులు అనుకూలించాయి. వ్యాపారాభివృద్ధి, పెరిగిన ఉద్యోగ అవకాశాలు, భూమి కౌళ్ళకు కల్పించబడిన భద్రత, డబ్బు పెట్టుబడిని ప్రోత్సహించాయి. పొదుపరులైన వడ్డీ వ్యాపార్లు, అమాయకులైన కౌలుదార్లను, సోమరిపోతు కులీనులను ఒకే విధంగా కొల్లగొట్టారు. విత్తనాలు, పశువులు, ధాన్యం కొనుగోలుకై కౌలుదార్లు అప్పులు చేశారు. కులీనులు దుబారా ఖర్చులకు, కుటుంబ గౌరవాన్ని కాపాడుకొనుటకు అప్పులు చేశారు. రెండు వర్గాల వారూ, వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కుకొని చితికిపోయారు.

మార్వాడీలు బలప్రయోగం ద్వారా, వడ్డీలు వసూలు చేశారు. బ్రిటీష్ పరిపాలన దక్కన్‌లో ప్రారంభమైన 50 సంవత్సరాల లోనే, మార్వాడీలు వడ్డీ వ్యాపారులుగా స్థిరపడ్డారు. గ్రామాల్లో యాజమాన్య హక్కులు కూడా సాధించారు. వడ్డీ వ్యాపారులు, 36 శాతం వడ్డీ రేట్లపై జమీందార్లకు అప్పులు ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో, అసలు, వడ్డీ చెల్లించలేని జమీందార్లు ఎస్టేట్లను వడ్డీ వ్యాపారస్తులకు స్వాధీనం చేశారు.

## 5.10 గ్రామీణ శ్రామికులు (Rural Proletariat)

వ్యవసాయ కూలీల స్థితి మరింత అధ్వాన్నంగా వుండేది. 1888 నాటికి, చిన్నకారు రైతులు, కూలీలు చాలీచాలని ఆదాయాలతో జీవితాలను వెళ్ళబుచ్చుతూ వుండేవారు. వ్యవసాయ ఆదాయం, ఉత్పత్తుల పంపిణీ మధ్య దళారులకు, పరోక్ష భూస్వాములకు, వడ్డీ వ్యాపారులకు, ధాన్యం వర్తకులకు అనుకూలంగా వున్నందున, వ్యవసాయ కూలీలు ఆర్థికంగా దెబ్బతిన్నారు. కష్టపడి పండించిన దాని నుండి భూస్వాములకు శిస్తు, వడ్డీ వ్యాపారులకు వడ్డీ, ధాన్యం వ్యాపారులకు కమీషన్లు చెల్లించి, మిగిలిన దానితో నిరుపేదలుగా జీవితాన్ని గడుపుతూ వుండేవారు. వ్యాపార విప్లవం ధనవంతులకు లాభాన్నిచ్చి చిన్న, బక్క రైతులను బాధలకు గురిచేసింది. దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో గ్రామీణ శ్రామిక వర్గం, కటిక దారిద్ర్యంలో మునిగిపోతూ వుంది. పలస ఆర్థిక విధానం వల్ల, వ్యవసాయ ఆదాయంలో అధిక శాతం, ఉత్పత్తి రంగానికి చెందని దళారులే మింగేశారు. సాధారణ సంవత్సరాలలో, బ్రతకడానికి సరిపడే మొత్తం మాత్రమే వ్యవసాయదారునికి మిగిలింది.

20 వ శతాబ్దం ప్రారంభంలో, సంవత్సర వ్యవసాయం రాబడి, 3000 మిలియన్ల రూపాయలు. అందులో, 560 మిలియన్లు వడ్డీ వ్యాపారులు వడ్డీగా పొందారు. భూస్వాముల వాటా, సంవత్సర వ్యవసాయ ఉత్పత్తిలో 40 శాతానికి తగ్గదు. ధాన్యం వ్యాపారి వాటా, 5 నుండి 10 శాతం. సర్వ సాధారణంగా, ధాన్యం వ్యాపారి గ్రామంలో సరుకులు అమ్ముతూ వడ్డీ వ్యాపారిగా, వ్యవహరించేవాడు. భూమి శిస్తు రూపంలో ప్రభుత్వానికి చెల్లించే మొత్తం, మధ్య దళారుల వాటా కలిపితే, సంవత్సర దేశ వ్యవసాయ ఉత్పత్తిలో 60 శాతానికి మించింది.

1929 తర్వాత, ఆర్థిక మాంద్యం కాలంలో వ్యవసాయ ఉత్పత్తులు, ముడిసరుకుల్ల ధరలు విపరీతంగా పడిపోయాయి. ఆ కారణంగా, రైతులు ఎక్కువగా నష్టపోయారు. తాను చెల్లించవలసిన భూమిశిస్తు, కౌలురేట్లు, అప్పులపై వడ్డీ నికరంగా ఉండగా, రైతుకు పండించిన పంటలను అమ్మగా వచ్చే ఆదాయం మాత్రం, బాగా పడిపోయింది. 1928-29 తో పోల్చితే, 1933-34లో వ్యవసాయ

## 5.11 మధ్య తరగతి వర్గాలు (Middle Classes)

వివిధ వృత్తి పనివారలతో మధ్య తరగతి వర్గాలు ఏర్పడ్డాయి. 19వ శతాబ్దం ద్వితీయార్ధంలో, ఈ వర్గాలు ఆవిర్భవించాయి. ఈ తరగతుల నుండి మేధావి వర్గం తలెత్తింది. వారు పాశ్చాత్య విద్యా విధానం, సంస్కృతులను జీర్ణించుకొని, అనేక సాంఘిక, మత, రాజకీయ ఉద్యమాలను నిర్వహించారు. జాతీయత, స్వేచ్ఛ అనే భావాలను విస్తృతంగా ప్రజలలో ప్రచారం చేశారు. ఇటీవలి కాలంలో ప్రత్యేక అధ్యయనాలపై శ్రద్ధ పెరిగింది. నైపుణ్యం, పరిజ్ఞానం పెరిగిన ఫలితంగా, వృత్తిఉద్యోగాలు అభివృద్ధి చెందాయి. తద్వారా, సమాజంలో ఆ ఉద్యోగాలు చేసేవారి హోదా పెరిగింది. అందుకు కుల, మత భేదాలు అవరోధాలు కాలేదు. వృత్తి ఉద్యోగ సంఘాల శక్తి, వారికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను ప్రసాదించింది.

### 5.11.1 న్యాయవాదులు

కొత్త వృత్తి వర్గాలలో ప్రథమంగా పేర్కొనదగిన వారు, లాయర్లు లేక ప్లీడర్లు. పాశ్చాత్య పద్ధతిలో ఏర్పాటు చేయబడిన న్యాయస్థానాలు, శాసన సభల చట్టాల ఫలితంగా, ఆధునిక భారతదేశంలో ఈ వర్గం ఆవిర్భవించింది. వారన్ హేస్టింగ్స్ జిల్లా పాలనను పునర్వ్యవస్థీకరించాడు. ఐరోపా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రతి జిల్లాలో ఒక సివిల్ కోర్టూ, ఒక క్రిమినల్ కోర్టూ నెలకొల్పబడ్డాయి. సదర్ దివానీ అదాలత్, సదర్ నిజామత్ ఆదాలత్, 1773 లో సుప్రీంకోర్టు కలకత్తాలో స్థాపించబడ్డాయి. ఈ కోర్టుల స్థాపన, ఆధునిక పద్ధతులలో న్యాయవాద వృత్తి అభివృద్ధి చెందడానికి దోహదం చేసింది. మనిషి ప్రాణానికీ, ఆస్తులకూ భద్రత కల్పించడం, వ్యక్తి స్వేచ్ఛను పరిరక్షించడం ఈ న్యాయస్థానాల విధులు. హిందూ, ముస్లిం న్యాయశాస్త్రాలలో ప్రవేశం వుండి, మంచి నడవడి, విద్యార్హతలు కల్గిన హిందూ, ముస్లింలు ప్లీడర్లుగా నియమింపబడేవారు.

కారన్ వాలీస్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, న్యాయవాద వృత్తి, అభివృద్ధికి దోహదం చేశాయి. అతడు వ్యక్తిగత ఆస్తికి తగిన భద్రత కల్పించే ఉద్దేశ్యంతో, రెవిన్యూ అధికారులకు న్యాయ వ్యవహారాలకు సంబంధించిన అధికారాలు ఇచ్చాడు. చట్టాన్ని అతిక్రమించిన నేరానికి ప్రభుత్వంపైన, ప్రభుత్వాధి కారులపైన, కోర్టులలో దావా వేసే హక్కు, ప్రైవేట్ వ్యక్తులకు కల్పించాడు. అధికార విభజన, వ్యాజ్యాల సంఖ్య పెరగటానికి దారితీసింది. తద్వారా, చాలమంది న్యాయవాద వృత్తి చేపట్టే వీలుకల్గింది. ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడడానికి, ప్రభుత్వ ప్లీడర్ల నియామకం జరిగింది. కారన్ వాలీస్ కోడ్ వల్ల, న్యాయవాద వృత్తిని ఎక్కువ మంది స్వీకరించారు. 1826 లో ప్లీడర్లకు, బ్రిటీష్ ప్రభుత్వ చట్టాల అవగాహన వుండాలన్న నియమం విధించబడింది.

1833 తర్వాత, న్యాయశాస్త్రం ఒక ప్రత్యేక అధ్యయనాంశం అయింది. 1833 చార్టర్ చట్టం గవర్నర్ జనరల్‌కు సలహా ఇచ్చే సభ్యులలో, లా మెంబరును కూడా చేర్చింది. భారతీయ న్యాయస్మృతులను పరిశోధించి, క్రోడీకరించడానికి లాకమీషను ఏర్పాటైంది. న్యాయసూత్రాలను, మతసూత్రాలనుండి వేరుచేయడం లా కమీషను విధి. ఈ కొత్త న్యాయ శాస్త్రం కుల, మత విభేదాలకు అతీతంగా పనిచేసి, న్యాయ రంగంలో పూజారి వర్గానికి గల గుత్తాధిపత్యాన్ని నాశనం చేసింది. పాత ముఫ్తీల, పండితుల శకం అంతరించింది. న్యాయవాదుల, న్యాయాధీశుల మధ్య, ప్రత్యక్ష సంబంధాలు నెలకొన్నాయి. న్యాయరంగంలో దేశమంతా ఏకత్వం సాధించబడింది. జాతీయ స్థాయిలో, ఒక ప్రత్యేక న్యాయవాదుల వర్గం ఏర్పడింది.

BRAOU

రాజకీయాలకు అంకితమై, పాత్రికేయులు భారతదేశంలో జర్నలిజంకు ఎదురైన అడ్డంకులు కారణంగా, మొదట ఒక చిన్న బృందంగా పనిచేశారు. కాని, సకాలంలో ప్రఖ్యాతి చెందిన పత్రికలు స్థాపించబడ్డాయి. మద్రాస్‌లో 'ది హిందూ', అలహాబాద్‌లో 'ది లీడర్', కలకత్తాలో అమృత బజార్ పత్రిక' 'దిమోడరన్ రివ్యూ', 'ది బెంగాలీ' మొదలైనవి, భారతీయుల సంపాదకత్వంలో ప్రచురింప బడ్డాయి. పాత్రికేయులు సర్వస్వతంత్రులు. వారు మంచి పలుకుబడి సంపాదించుకొన్నారు.

పత్రికలు స్వాతంత్ర్య పోరాటం లోను, భారత సమాజాన్ని అధునికీకరణ చేసే ప్రక్రియలోను కీలకపాత్ర వహించాయి. ఈ ప్రచార సాధనాన్ని ప్రోత్సహించి అభివృద్ధి చేయడంలో ఉన్నత తరగతి (Elite) వారు, తమ సహాయ సహకారాలందించారు. వారి ఈ కృషి, జాతీయతాభావం వ్యాపించడానికీ, జాతి పునరుజ్జీవనానికీ ఉపయోగపడింది.

## 5.11.3 ఉపాధ్యాయులు

పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు మరొక సామాజిక వర్గంగా గుర్తింపు పొందారు. వారు విజ్ఞానవంతులు గనుక, సమాజం వారిని గౌరవించింది. కాని, వారి పరిజ్ఞానం లౌకికం, భారతీయేతరం అయింది. వారిలో కొంతమంది, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసేవారు. 1850 తర్వాత, వారిలో అత్యధికులు ప్రభుత్వేతర స్వతంత్ర సంస్థలలో చేరారు.

అన్ని వర్గాల వారికీ విద్యావకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నాటినుండి, బోధన ఒక వృత్తి అయింది. 1835 తర్వాత బోధన, ఆంగ్ల భాష ద్వారా కొనసాగింది. పాశ్చాత్య సాహిత్యాన్నీ, విజ్ఞానశాస్త్రాలనూ ఉన్నత, మధ్య తరగతి వర్గాల ద్వారా, ప్రవేశపెట్టడం జరిగింది. 1859 నాటికి, ప్రభుత్వం, 25 శిక్షణా పాఠశాలలు స్థాపించింది. 1860 లో, క్రైస్తవ మిషనరీల నిర్వహణలో, 30 ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు పనిచేస్తూ వుండేవి.

1854 తర్వాత, ఉన్నత విద్య క్రమాభివృద్ధి చెందింది. విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. కళాశాలల సంఖ్య, వాటిలో విద్య నభ్యసించేవారి సంఖ్య పెరిగింది. 1945-46 నాటికి, 593 కళాశాలల్లో ఉన్నత విద్యాబోధనకు సౌకర్యాలు వున్నాయి. కాని, ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలు అంతగా పెరగలేదు. చాలకాలం వరకూ, కొన్ని ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో పాఠ్యాంశాలు బోధించేవారు, యువకులు, అనుభవం, అర్హతలు లేనివారు. వారి జీతాలు కూడ తక్కువే.

విద్యా వ్యాప్తి వల్ల ఉపాధ్యాయ వృత్తి స్వీకరించిన వారి సంఖ్య కూడా పెరిగింది. విశ్వవిద్యాలయాలు పెరిగి, ఉపాధ్యాయ వృత్తికి తగినంత గౌరవం లభించేట్లు చేశాయి. సంఘంలో, న్యాయవాద వృత్తి తరువాత ఉపాధ్యాయునికి గౌరవం, గుర్తింపు లభించింది. బ్రిటీష్ పార్లమెంట్ సభ్యుడైన దాదాభాయి నౌరోజి, మితవాద నాయకుడు గోపాలకృష్ణ గోఖలే, అతివాద నాయకుడు తిలక్ మొదలైనవారు ఉపాధ్యాయులుగానే జీవితాన్ని ప్రారంభించారు.

## 5.11.4 వైద్యులు

పాశ్చాత్య వైద్య వృత్తి కొనసాగించిన డాక్టర్లు, చిన్న సామాజిక వర్గంగా ఎదిగారు. కలకత్తా, మద్రాస్, బొంబాయి రాష్ట్రాలలో వైద్య కళాశాలలు, వైద్య పాఠశాలలు స్థాపించబడ్డాయి. 20 వ శతాబ్దంలో, వైద్య పాఠశాలల్లో కొన్ని వైద్య కళాశాలలుగా మార్పు చెందాయి. 1930 కు పూర్వం వైద్య వృత్తిలో ఉన్న వారిలో ఎక్కువ మంది, వైద్య పాఠశాలల్లోనే చదువుకొన్నారు. ప్రభుత్వం, మిషనరీలు ఆ పాఠశాలలను పోషించాయి. 1931 లో, భారతీయ వైద్య మండలి ఏర్పడింది. ఈ



BRAOU

1892 లో రాజకీయాలు ప్రభువుల (aristocracy) అధీనంలో వున్నాయి. 1851 లో ఏర్పడిన బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్, ఆ వర్గ ప్రయోజనాలు ఏమిటో విశదం చేసింది. అది, ప్రధానంగా భూస్వాముల సంస్థ. అయినప్పటికీ, ఆ సంఘం, ఇతర ప్రధాన వర్గాల వారి ప్రయోజనాల రక్షణకు పనిచేసింది. 1862-1892 మధ్య కాలంలో, ఆ సంఘ సభ్యులలో 35 మంది, బెంగాల్ శాసనమండలి సభ్యులయ్యారు. వారు, వ్యవసాయం, వాణిజ్య వృత్తి వర్గాలవారి ప్రయోజనాల పట్ల శ్రద్ధ చూపారు. 1861 శాసనమండలి చట్టం అమలు చేయబడిన దశాబ్ద కాలంలో, బెంగాల్ కు చెందిన టాగూర్ కుటుంబీకులు పలుకుబడి సంపాదించారు. 1866 లో, మహారాజ రామనాధ టాగూర్ (ద్వారకానాధుని సోదరుడు) బెంగాల్ శాసనమండలి సభ్యుడయ్యాడు. అతడే, 1873లో కేంద్ర శాసనమండలికి ఎన్నికయ్యాడు. ప్రభుత్వ ప్లీడరైన ప్రసన్నకుమార్ టాగూర్ బెంగాల్ శాసనమండలికి 1863 లో ఎన్నుకోబడ్డాడు. జోతీంద్రమోహన్ టాగూర్ భూస్వామి హోదాలో 1870 లో బెంగాల్ శాసనమండలికి, 1877 లో కేంద్ర శాసనమండలికి ఎన్నికయ్యాడు. బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్ 35 మంది సభ్యులలో మూడవ వంతు, న్యాయవాద వృత్తికి చెందినవారు. వీరి ప్రధాన ఆస్తి భూమి. అందువల్ల, వారు జమీందారీ హక్కుల పరిరక్షణకు పోరాడారు. 1882 లో బెంగాల్ కౌలుబిల్లు కేంద్ర శాసనమండలిలో ప్రవేశపెట్టినప్పుడు జమీందార్ల వర్గానికి చెందిన దర్భంగా మహారాజు, బాబు ప్యారీమోహన ముఖర్జీ, రావు సాహెబ్ విశ్వనాధ నారాయణ మాండలిక్, సయ్యద్ ఆలీ ఆ బిల్లును వ్యతిరేకించారు. అయితే, బిల్లు అధికార మెజారిటీ సభ్యుల ఓట్లతో ఆమోదించబడింది.

1880 నాటికి, మధ్య తరగతి విద్యావంతులు, రాజకీయాలలో తమ ఉనికిని గుర్తించేటట్లు చేసుకున్నారు. వారు బలమైన రాజకీయ శక్తిగా రూపొంది, ప్రాతినిధ్య సంస్థల కొరకు డిమాండు చేశారు. శాసన మండలికి, సివిల్ సర్వీస్ ఉద్యోగాలకూ ఆస్తిపరులు, సమాజంలో హోదా గలవారు నియమితులయ్యారు. భూ యజమానుల సంఘాలు కూడా, పార్లమెంటరీ సంస్థల ఆవశ్యకతను గుర్తించాయి. జమీందార్లలో చాలమంది, బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్, నుండి విడిపోయి 1876లో 'ఇండియన్ అసోసియేషన్' ను స్థాపించారు. ఈ సంఘమే, 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపనకు మార్గం సుగమం చేసింది. 1905 కు పూర్వం, విద్యావంతులలో అత్యధికులు ఉన్నత కులాలకూ, భూస్వామ్య వర్గానికి చెందినవారు. కౌలుదార్ల హక్కులను విస్తరించే ప్రయత్నాలను వారు అడ్డుకున్నారు. విద్యావంతుల రాజకీయ సంస్థ అయిన, జాతీయ కాంగ్రెస్ 1886లో ఒక తీర్మానంలో పెరుగుతున్న భారతీయుల దారిద్ర్య నిర్మూలనకు ప్రాతి నిధ్య సంస్థలను ప్రవేశపెట్టమని ప్రభుత్వానికి సూచించింది. పీడించే స్వభావం గల జమీందార్ల, వడ్డీ వ్యాపారస్తుల విషయంలో, కఠిన వైఖరిని అవలంబించవద్దని ప్రభుత్వాన్ని కోరింది.

మధ్య తరగతి విద్యావంతులు, జాతీయ కాంగ్రెస్‌లో ప్రాబల్యం సంపాదించారు. కాంగ్రెస్ వాదులుగా వారు, శాసనమండలులలో ప్రవేశించారు. వారిలో కొంతమంది, జడ్జీలుగా నియమించబడ్డారు. 1901 లో బొంబాయి హైకోర్టు జడ్జీగా నియమితుడైన యన్. జి. చంద్రవార్కర్ 1900 లాహోర్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించాడు. కాంగ్రెస్ చందాదార్లలో న్యాయవాదులు, వారి క్లయింట్లు, భూస్వాములు, వ్యాపారులు అధిక సంఖ్యలో వున్నారు. తొలి దశలో, కాంగ్రెస్‌ను సమర్థించిన ప్రముఖులలో దర్భంగా మహారాజు, విజయనగరం రాజు, బరోడా గైక్వాడ్, రామనాథపురం రాజా, బొంబాయికి చెందిన టాటాలు ఉన్నారు.

BRAOU

మధ్య తరగతి వర్గాలు దేశమంతటా వ్యాపించిఉన్నాయి. ఆంగ్ల భాష, విద్యా సంస్థలు, పత్రికలు, రైల్వేలు ఆవర్గాల మధ్య ఐక్యమత్యం పెంపొందడానికి సహాయ పడ్డాయి. జాతీయ చైతన్యం అన్ని వర్గాల్లో ఒకే సమయంలో జనించలేదు. జాతీయవాదం, ప్రజాస్వామ్యం, హేతువాదం మొదలైన సిద్ధాంతాలపట్ల సరియైన అవగాహన వున్న మేధావి వర్గం, మొదట చైతన్యం పొందింది. మధ్య తరగతి విద్యావంతులు, బూర్జువాలు, శ్రామికులు, రైతులు క్రమంగా, జాతీయ దృక్పథం అలవరచుకొన్నారు. 1918 తర్వాత, విశాల ప్రాతిపదికపై జాతీయోద్యమం పరిపక్వత సాధించింది. సమైక్య జాతీయ ఉద్యమంగా రూపుదిద్దుకొంది. వివిధ సామాజిక వర్గాల వారు, తమ తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పని చేశారు. విదేశీపాలనకు వ్యతిరేకంగా సాగిన ఆ ఉద్యమంలో, కొన్ని వర్గాల వారు పూర్తిగా పాల్గొన్నారు, మరికొన్ని వర్గాల వారు, పాక్షికంగా పాల్గొన్నారు. ఆ ఉద్యమం, స్వయం పాలననూ, సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించేవరకు కొనసాగింది. విదేశీ పాలన నుండి దేశం విముక్తి పొందింది. అటువంటి ఐక్య జాతీయోద్యమం, బ్రిటీష్ పాలనకు పూర్వం లేదనే చెప్పవచ్చు.

## 5.12 సంగ్రహంగా

1. ఆధునిక భారత దేశంలో, బ్రిటీష్ వారు పరిపాలనా రంగంలో ప్రవేశ పెట్టిన మార్పుల ఫలితంగా, కొత్త సామాజిక వర్గాలు అవతరించాయి.
2. పట్టణ ప్రాంతాలలో దళారులుగా పనిచేసి, ధనార్జన చేసిన వర్గాలు వాణిజ్యాన్ని, బ్యాంకింగ్ వ్యవస్థను చేపట్టారు. వారు, వాణిజ్య బూర్జువాలుగా గుర్తింపు పొందారు.
3. ధనం పుష్కలంగా వున్న వారు పరిశ్రమలు స్థాపించుటలో శ్రద్ధ చూపి, పెట్టుబడిదార్లుగా ఎదిగారు.
4. పరిశ్రమలలో పనిచేసే కార్మికులు వేరే వర్గంగా ఏర్పడ్డారు.
5. వర్గ ప్రయోజనాలు కాపాడు కోడానికి, ప్రత్యేక సంఘాలు ఏర్పడ్డాయి.
6. పల్లె ప్రాంతాలలో జమీందార్లు, రైతుస్వాములు, కౌలుదార్లు, వడ్డీ వ్యాపారులు మొదలైన వర్గాలు ఏర్పడడానికి బ్రిటీష్ వారి విధానాలే ప్రధానంగా కారణం.
7. మధ్య తరగతి విద్యావంతులు వివిధ రకాల వృత్తులు చేపట్టి, దేశం ఎదుర్కొంటున్న సమస్యల యందు శ్రద్ధ చూపారు. వారు, ముఖ్యంగా జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

## 5.13 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. పట్టణాలలో వర్తక వర్గాలు వృద్ధి చెందుటకు గల కారణాలను తెలుపండి.
2. కిసానుల స్థితిగతులు, వారి కార్యకలాపాలను వివరించండి.
3. ప్రధాన వృత్తి వర్గాల ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను తెలుపండి.
4. స్వాతంత్ర్య సమరంలో మధ్యతరగతి వర్గాల పాత్ర పరిశీలించండి.

# భాగం-6 : సాంఘిక, మత సంస్కరణోద్యమాలు

విషయక్రమం

6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 బెంగాల్‌లో బ్రహ్మసమాజం

6.2.1 రాజా రామ్‌మోహన్‌రాయ్

6.2.2 దేవేంద్రనాథ్ టాగూర్

6.2.3 ఈశ్వరచంద్ర విద్యాసాగర్

6.2.4 కేశవచంద్ర సేన్

6.2.5 సాధారణ బ్రహ్మసమాజం

6.2.6 శశిపాద బెనర్జీ

6.3 బొంబాయి ప్రార్థనా సమాజం

6.3.1 మహాదేవ గోవింద రానడే

6.3.2 పండిత రమాబాయి

6.3.3 డి.కె. కార్వే

6.3.4 జ్యోతిరావ్ పూలె

6.3.5 బెహరాంజి మలబారీ

6.4 దక్షిణ భారతదేశంలో సంస్కరణోద్యమం

6.4.1 కందుకూరి వీరేశలింగం

6.4.2 రఘుపతి వెంకటరత్నం నాయుడు

6.4.3 దేశిరాజు పెద బాపయ్య

6.4.4 పిఠాపురం రాజారావ్ సూర్యరావ్ బహద్దర్

6.4.5 శ్రీనారాయణ గురు

6.4.6 రామస్వామి నాయకర్ 'ఆత్మగౌరవ' ఉద్యమం

6.5 ఆర్య సమాజం

6.6 దివ్యజ్ఞాన సమాజం

BRAOU

సంస్కరణ వాదులు రెండు రకాలు. రామ్‌మోహన్‌రాయ్, దేవేంద్రనాథ్ టాగూర్, కేశవ చంద్రసేన్, రానడే, విద్యాసాగర్, సయ్యద్ అహ్మద్ ఖాన్ అభ్యుదయకాముకులు. వారు, ఉదార వాదులు, హేతువాదులు. రెండవ రకానికి చెందినవారు, ప్రాచీన సాంప్రదాయాన్ని నమ్మి, దానికి విధేయత ప్రకటించుకొన్నారు. అట్టివారిలో, దయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు మొదలైనవారున్నారు. పాత సంప్రదాయాల పునరుద్ధరణ ద్వారా, మత సంస్కరణకు వారు పూనుకున్నారు. సంస్కరణవాదులందరిపై పాశ్చాత్య ప్రభావం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పడింది. వారి నాయకత్వంలో మత, సాంఘిక సంస్కరణ కార్యకలాపాలు ఏకకాలంలో జరిగాయి.

19వ శతాబ్దంలో ప్రారంభమైన అభ్యుదయోద్యమాలలో, హిందు సంస్కరణోద్యమం ప్రథమ స్థానం ఆక్రమించింది. ఈ ఉద్యమ ఫలితాలు, ఆధునిక చరిత్రలో సాంఘికంగా, రాజకీయంగా కలుగుతున్న పరిణామాలలో ఎంతో ప్రాధాన్యం వహిస్తున్నాయి. సుమారు ఆరు శతాబ్దాల ముస్లిం పరిపాలన ఫలితంగా, హిందూమతం రూపురేఖలు మారి క్షీణించాయి. మత విశ్వాసంపై ఆధారపడే ధోరణి, కరడు గట్టిన వర్ణ విభేదాలు, మూఢ నమ్మకాలు, తీవ్రమైన కర్మకాండ, ఆచార విధానాలు కొనసాగుతూ వచ్చాయి. విగ్రహారాధన ఎక్కువైంది. సతీ సహగమనం ఆచారమైంది. మద్యపానం, భోగం మేళాలు, అతి బాల్యవివాహాలు, నిరక్షరాస్యత, శిశు హత్యలు, కులీన బ్రాహ్మణులలో బహు భార్యాత్వాచారం వ్యాపించాయి. ఈ దురాచారాలు స్వైర విహారం చేస్తూ, సమాజాన్ని కలుషితం చేశాయి.

18వ శతాబ్దంలో, బ్రిటీష్ వారు పరిపాలనా బాధ్యతలు చేపట్టిన తర్వాత, సాంఘిక, మత పరిస్థితులలో గణనీయమైన మార్పులు వచ్చాయి. క్రైస్తవ మత ప్రచారకులు, భారతదేశంలో మత ప్రచారాన్ని, మత మార్పిడి కార్యక్రమాన్ని చేపట్టారు. మత ప్రచారం, వారి ప్రధాన ఆయుధం. హిందూ మతాన్ని, ఆ మత విశ్వాసాలను తీవ్రంగా దుయ్యబట్టారు. 19వ శతాబ్దం తొలి దినాల్లో, బెంగాల్‌లో అగ్రవర్ణాల హిందువులను క్రైస్తవ మతం ఆకర్షించింది. ఆ కారణంగా, క్రైస్తవ మత వ్యాప్తికి, అనుకూల వాతావరణం ఏర్పడింది. దీన్ని నిరోధించడానికీ, సమాజంలోని లోపాలను తొలగించడానికి సాంఘిక, మత సంస్కరణమే ధ్యేయంగా మతోద్యమాలు బయలుదేరాయి. మేధావులు, సంస్కర్తలు అనేకమంది, వారివారి సంస్థల ద్వారా కృషి చేసి, హిందువులని చైతన్యవంతులుగా చేశారు.

## 6.2 బెంగాల్‌లో బ్రహ్మసమాజం

19వ శతాబ్దంలో ప్రారంభమైన మత సంస్కరణోద్యమాలలో, బ్రహ్మసమాజం మొదటిది. ఇది పరిపూర్ణమైన ఆస్తిక మతం. మత సంస్కరణ, సంఘ సంస్కరణ రెండింటినీ సాధించడం దాని ఆశయం. అప్పటినుండే, సంస్కరణ కృషి ప్రారంభమైంది.

### 6.2.1 రాజారామ్‌మోహన్‌రాయ్ (1774-1833)

బ్రహ్మసమాజాన్ని రాజా రామ్‌మోహన్‌రాయ్ బెంగాల్‌లో స్థాపించాడు. ఆ సమాజం ద్వారా అతడు హిందూ మత సంస్కరణకు, సామాజిక పునరుజ్జీవనానికి కృషిచేసి, ఉద్యమ పితామహుడుగా ప్రసిద్ధి చెందాడు. నాటి మత, సాంఘిక, సాంస్కృతిక, జాతీయ రంగాలపై రామ్‌మోహన్ బోధనల ప్రభావం అధికంగా పడింది. అతని మానవ ప్రేమ, ఉదార స్వభావం, స్వతంత్రేచ్ఛ, వ్యక్తిత్వం, అతడు చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన కార్యాలు, తర్వాతి సంవత్సరాలలో అనేకమందికి స్ఫూర్తిని కల్గించాయి. అందుకే, రామమోహన్‌కి ఆధునిక యుగకర్తగా, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రథమ నాయకుడుగా, చరిత్రలో ప్రత్యేక స్థానం లభించింది.

నిర్మించాడు. భగవంతుడు ఒకడేనని, అతడు సర్వాంతర్యామి, నిరాకారుడు, శాసనకర్త, సత్యస్వరూపుడని, మానవుడు జీవాత్మ స్వరూపుడని, ఈ బ్రహ్మసమాజం విశ్వసించింది. అవతార వాదాన్ని అది ఆమోదించ లేదు. మానవుడికీ, దేవునికీ మధ్య పురోహితుల మధ్యవర్తిత్వాన్ని ఆ మతం అంగీకరించలేదు. బ్రహ్మోపాసన వలన, సామూహిక ప్రార్థనల వలన ఐకమత్యం, సహనం, సోదర భావం పెంపొందుతాయి అని ఆ మతస్థులు నమ్మేవారు. గ్రంథ ప్రమాణాలను, విగ్రహారాధనని గర్హించారు. త్యాగుడును వ్యతిరేకించారు. ఇతర మతాలను విచక్షణా రహితంగా విమర్శించడాన్ని వారు గర్హించారు. మత, కుల విచక్షతను వారు పాటింపలేదు. మానవులందరూ ఒకే కుటుంబానికి చెందినవారని విశ్వసించేవారు. వర్ణాంతర, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. బాల్య వివాహాలను విమర్శించారు. బ్రహ్మసమాజం తొలి సమావేశానికి హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు హాజరయ్యారు.

దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలని రామ్‌మోహన్‌రాయ్ కాంక్షించాడు. దానిలో భాగంగా, సాంఘిక, విద్యా రంగాలలో కృషిచేశాడు. ఆ ప్రయత్నాల ఫలితంగా, దేశ పునరుజ్జీవనానికి మార్గం సుగమమైంది. సంఘాన్ని భ్రష్టు పట్టించే దురాచారాలను రాయ్ వ్యతిరేకించాడు. సతీ సహగమన దురాచారాన్ని రూపుమాపడానికి అతడు చేసిన కృషి, జగద్విదితం. 1815-28 మధ్య కాలంలో, ఒక్క కలకత్తా నగరంలోనే 5 వేల వితంతువులు సహగమనం ఆచరించినట్లు, నివేదికలు తెలుపుతున్నాయి. సతీ సహగమనాన్ని నిషేధిస్తూ, బెంటింక్ ప్రభుత్వం చేసిన శాసనాన్ని సమర్థించి, ప్రగతి నిరోధక శక్తులు శాసనాన్ని నిరోధించే ప్రయత్నాలను, ధైర్యంతో రామ్‌మోహన్‌రాయ్ ఎదుర్కొన్నాడు. ఆ ఆచారం మానవత్వం, ప్రకృతి సిద్ధమైన వ్యక్తి హక్కులని కాలరాస్తుందని చెప్పాడు. హిందూ శాస్త్రాల ఆధారంగా, సతీ సహగమన సాంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ, రెండు ప్రామాణిక గ్రంథాలను ప్రచురించాడు.

భారతదేశంలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టడంలో, రామ్‌మోహన్‌రాయ్ సహకరించాడు. వితంతు వివాహాలను సమర్థించాడు. బహు భార్యత్వం, బాల్య వివాహాలు, కన్యాశుల్కం, కుల వ్యవస్థలను రూపు మాపమన్నాడు. పత్రికా స్వాతంత్ర్యాన్ని సమర్థించాడు. శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టిన ప్రాంతాలలో, రైతుల పరిస్థితి అధ్వాన్నంగా వుందని గుర్తించి, శిస్తును పెంచవద్దని హెచ్చరించాడు. బ్రిటిష్ ప్రభుత్వం, భారతదేశ ధనాన్ని కొల్లగొట్టుతున్నదని పత్రికాముఖంగా వివరాలు సేకరించి రుజువుచేశాడు. న్యాయస్థానాలలో జాతి విచక్షతను నిర్మూలించాలనీ, శాసనాలు చేసే ముందు భారతీయులను సంప్రదించాలనీ, ప్రభుత్వోద్యోగాలకు భారతీయులను నియమించాలని రామ్‌మోహన్‌రాయ్ పట్టు పట్టాడు. అతడు, ఏ రాజకీయ సంఘాన్ని స్థాపించలేదు. కాని, వ్యక్తిగత హక్కుల కొరకు మాత్రమే అతని ఉద్యమం ప్రారంభమైంది, అనే సత్యాన్ని అతని కోరికలు సూచిస్తున్నాయి.

రామ్‌మోహన్‌రాయ్, బెంగాల్ పునరుజ్జీవనానికి పితామహుడుగా గుర్తింపు పొందాడు. విద్యా వ్యాప్తి విషయంలో మిషనరీలతో కలిసి పనిచేసినప్పటికీ, క్రైస్తవ మతాన్ని స్వీకరించలేదు. తుది వరకు హిందువుగానే జీవించాడు. హిందూ సమాజాన్ని సంస్కరించి, మతం పేరిట జరుగుతున్న అన్యాయాలను రూపు మాపి, హిందూ సమాజాన్ని సంఘటితం పరచి, దాన్ని ఉన్నత స్థాయిలో నిలిపే పనికి చిత్త శుద్ధితో ఎంతగానో కృషిచేశాడు. వేదాలలోని, ఉపనిషత్తులలోని మూల సత్యాలను బయటపెట్టి, నూతన భావాలకు నాంది పలికాడు. ఇస్లాం, క్రైస్తవ మతాలలోని సత్యాలను కూడా గౌరవించాడు. భారతీయ సాంస్కృతిక జాగృతికి మూల పురుషుడయ్యాడు. అతని మరణానంతరం, దేవేంద్రనాథ టాగూర్, కేశవచంద్ర సేన్‌లు క్షీణిస్తున్న బ్రహ్మ సమాజాన్ని పునరుద్ధరించి, సాంఘిక, మత సంస్కరణ కృషిని కొనసాగించారు.

దేవేంద్రనాధ్ నాయకత్వంలో, బ్రహ్మసమాజం వృద్ధి చెందింది. 1843 లో సమాజ సభ్యుల సంఖ్య 83. ఆ సంఖ్య 1847 నాటికి, 573 కి పెరిగింది. కలకత్తా, దాని పరిసర ప్రాంతాల్లో బ్రహ్మసమాజాలు స్థాపించబడ్డాయి. బ్రహ్మమత సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి ప్రచారకుల నియామకం జరిగింది. వితంతు వివాహాలపై ఉన్న నిషేధాన్ని, కుల నియమాలను సడలించాలని దేవేంద్రనాధ్ వాదించాడు. అతని ప్రతిభ, ప్రచారం కేశవచంద్ర సేన్‌ను ఆకర్షించింది. సేన్ కూడా బ్రహ్మ సమాజంలో చేరి, దాని వ్యాప్తికి కృషి చేశాడు. ఫలితంగా, వందలాది యువకులు సమాజంలో చేరారు. అనుష్ఠాన పద్ధతి కూడ దేవేంద్రనాధ్ నాయకత్వంలోనే ప్రవేశపెట్టబడింది.

1865 నాటికి దేవేంద్రనాధ్, కేశవచంద్ర సేన్‌ల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. ఏసుక్రీస్తు దైవాంశ సంభూతుడని సేన్ నమ్మగా, ఈ అభిప్రాయంతో, దేవేంద్రనాధ్ ఏకీభవించలేదు. స్వచ్ఛమైన మత బోధనలు హిందూ సమాజ సంస్కరణకు అవసరమని దేవేంద్రనాధ్ భావించగా, సాంఘిక దురాచారాల విషయంలో విప్లవాత్మకమైన చర్యల ద్వారా, మార్పులు వేగంగా తేవాలని సేన్, ఆయన అనుచరులు సూచించారు. విభేదాలు తీవ్రస్థాయికి చేరడం వల్ల, సేన్ మాతృసంస్థ నుండి వైదొలగి, 1866లో 'బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా' అనే వేరే సమాజాన్ని స్థాపించాడు. దేవేంద్రనాధ్ నాయకత్వంలో గల పాత సమాజం, 'ఆది బ్రహ్మ సమాజం'గా కొనసాగింది. అప్పటినుండి, దేవేంద్రనాధ్ ఈశ్వరసేవ యందే కాలం వెళ్లబుచ్చుతూ మరణించాడు.

BRAOU

### 6.2.3 ఈశ్వరచంద్ర విద్యాసాగర్ (1820-1891)

బ్రహ్మసమాజ వ్యాప్తికి కృషిచేసిన ప్రముఖ బెంగాలీ నాయకులలో ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ఒకడు. అయన, గొప్ప పండితుడు, సంస్కర్త, నాస్తికుడు, హేతువాది. పాశ్చాత్య సంస్కృతి, సాంప్రదాయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొన్నాడు. మానవతావాదిగా, సంఘ సంస్కర్తగా, విద్యాభిలాషిగా చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం కలదు. ఆయన, స్త్రీల అభ్యున్నతికి చేసిన సేవ, అతి ప్రధానమైంది. వితంతు వివాహోద్యమాన్ని బెంగాల్‌లో తిరిగి ప్రారంభించి, హిందూ సనాతనుల వ్యతిరేకతను ఖాతరు చేయకుండా, గొప్ప ఉద్యమాన్ని నడిపించాడు. వితంతు వివాహాలు శాస్త్ర సమ్మతమేనని, ఒక సిద్ధాంత గ్రంథాన్ని 1856 లో ప్రచురించి, సనాతన వర్గాల్లో తీవ్ర సంచలనాన్ని సృష్టించాడు. ఆ పుస్తకం, అశేష జనాదరణ పొందింది. అతి తక్కువ సమయంలోనే వేలకొలది ప్రతులు అమ్ముడయ్యాయి. వితంతు వివాహాలను శాసనం ద్వారా, నిషేధించవలసిందని, ప్రభుత్వాన్ని విద్యాసాగర్ అర్థించాడు. శాసనం చేయాలని, 5191 మంది బెంగాలీలు సంతకాలు చేసిన వినతి పత్రం, ఆయన నాయకత్వంలో ప్రభుత్వానికి సమర్పింపబడింది. శాసనాన్ని వ్యతిరేకిస్తూ, 55,746 మంది సంతకాలు చేసి, వేరొక వినతి పత్రాన్ని ప్రభుత్వానికి అందజేశారు. కాని, మానవతాదృష్టితో సమస్యను నిశితంగా పరిశీలించి, సంస్కరణ వాదులకు అనుకూలంగా దానిని ప్రభుత్వం పరిష్కరించింది. ఫలితమే, 1856 నాటి 'హిందూ వితంతు పునర్వివాహ చట్టం (Hindu Widows Remarriage Act XV). ఈ చట్టం, వితంతు వివాహాలను చట్ట బద్ధం చేసింది. విద్యాసాగర్ తన కలకత్తా గృహంలో, అనేక స్త్రీ పునర్వివాహాలను జరిపించాడు. కులస్థులు బహిష్కరించినా, మిత్రులు పరిత్యజించినా, అప్పులపాలైనా, విద్యాసాగర్ చలించ లేదు. బెంగాలులోని కులీన బ్రహ్మణులలో, అతిగా వ్యాపించిన బహుభార్యత్వానికి వ్యతిరేకంగా కూడా, ప్రచారం చేశాడు. బాలబాలికలకు విద్యా సంస్థలు స్థాపించి, విశేష సేవ చేశాడు.

విద్య నేర్పడం, మద్యపానాన్ని, మూఢాచారాలను అరికట్టడం, ఆ సంఘ కార్యక్రమాలు. వీటిని అమలుచేయుడానికి ఉపసంఘాలు ఏర్పడ్డాయి. సంస్కరణ భావాల వ్యాప్తికి "సులభ్ సమాచార్" నడపబడింది. త్రాగుడుకు వ్యతిరేకంగా ఉద్యమించి, ప్రభుత్వ సారా విధానం వల్ల, కలిగే నష్టాలను బైటపెట్టాడు సేన్. అతడు స్థాపించిన కార్మిక పాఠశాల (Industrial School) లో అనేక మంది, సాంకేతిక విద్యలో శిక్షణ పొందారు. వయోజన స్త్రీల పాఠశాలను, రాత్రి పాఠశాలనూ నడిపాడు. సేన్ కృషి ఫలితంగా, వివాహ వయః పరిమితులను నిర్ణయిస్తూ, 1872 లో 'నేటివ్ మారేజ్ ఆక్ట్' చేయబడింది. 14 సంవత్సరాలు నిండిన బాలికలు, 18 సంవత్సరాలు నిండిన బాలురు మాత్రమే వివాహానికి అర్హులని ఆ చట్టం నిర్ణయించింది. కాని, 1878 లో ఆ చట్ట విరుద్ధంగా సేన్, తన కుమార్తె వివాహాన్ని యుక్తవయస్సు లేని కూచ్ బీహార్ యువ మహారాజుతో హిందూ మత పద్ధతుల ప్రకారం జరిపించాడు. ఈ వివాహం, బ్రహ్మ సమాజంలో తుఫాను రేపింది. అధిక సంఖ్యలో, బ్రహ్మసమాజ సభ్యులు, బ్రహ్మ సమాజ శాఖలు, సేన్ చర్యను ఆమోదించలేదు. అతని చర్య పర్యవసానంగా, రెండవ సారి బ్రహ్మ సమాజంలో చీలిక ఏర్పడింది. సేన్‌ను వ్యతిరేకించే యువకులు, 'సాధారణ బ్రహ్మసమాజం' అనే కొత్త సంస్థను, 1878లో స్థాపించారు.

### 6.2.5 సాధారణ బ్రహ్మ సమాజం

1878 లో 29 రాష్ట్ర శాఖలతో 'సాధారణ బ్రహ్మసమాజం' ఏర్పడింది. 1883 లో దేశంలో గల 173 సమాజాలలో 50 సమాజాలు మాత్రమే సేన్ ఏర్పరచిన 'నవవిధానం'నకు కట్టుబడి వున్నాయి. సేన్ మరణంతో, 'బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా' పతనమైంది.

పండిత శివనాథ శాస్త్రి, శశిభూషణ బోస్‌లు సాధారణ సమాజ ప్రచారకులుగా పనిచేశారు. 'తత్వకౌముది' అనే బెంగాలీ పక్షపత్రిక, 'ఇండియన్ మిర్రర్' అనే మరో పత్రిక ఆంగ్లంలో సమాజం తరపున ప్రచురించ బడ్డాయి. కొత్త సమాజంలో, 1891 నాటికి 1677 మంది సభ్యులుగా చేరారు. వీరిలో, ఎక్కువ మంది బెంగాలీయులు. బ్రహ్మ బాలికా శిక్షాలయం, బాలికల వసతి గృహం, వంగ మహిళా సమాజం, 'సండే మోరల్ ట్రైనింగ్ స్కూల్' మొదలైన సంస్థల ద్వారా, సాధారణ సమాజం విద్యా వ్యాప్తికి కృషి చేసింది. తొలి దినాల్లో , సాధారణ బ్రహ్మ సమాజానికి ఆనందమోహన్ బోస్ సారధ్యం వహించాడు. ఆయన గృహం, ఆ సమాజ సభ్యులకు యాత్రాస్థలంగా మారింది. సాంఘిక సంస్కరణ, ప్రజాసేవ ప్రయత్నాలలో చురుకుగా పాల్గొన్నప్పటికి, బోస్ జాతీయోద్యమ నాయకుడుగానే గుర్తింపు పొందాడు. 1885లో పండిత శివనాథ శాస్త్రి, కొత్త సమాజానికి అధ్యక్షుడయ్యాడు. అప్పటి నుండి, బ్రహ్మసమాజ సిద్ధాంతాల వ్యాప్తికి అవిరళకృషి జరిగింది. క్రమంగా, సమాజ కార్యక్రమాలు విస్తరించాయి. ద్వారకనాధ గంగూలీ, దుర్గామోహన్ దాస్, శివనాథ శాస్త్రి బాలబాలికలకు కొత్తగా పాఠశాలలు స్థాపించి, స్త్రీ విద్యావ్యాప్తికి పాటు బడ్డారు. నిమ్న జాతులకు పాఠశాలలు, రోగచికిత్సాలయాలు, అనాధల వసతి గృహాలు, గ్రంథాలయాలు, పఠనాలయాలు నెలకొల్ప బడ్డాయి. 1878-79 మధ్య బీహార్, బెంగాల్, వాయవ్య రాష్ట్రం, పంజాబ్, సింధ్, బొంబాయి, గుజరాత్ మొదలైన ప్రాంతాలలో శివనాథ శాస్త్రి పర్యటించి, బ్రహ్మ సమాజ సిద్ధాంతాలను ప్రచారం చేశాడు. అతని ఉపన్యాసాలు పండితులను, విద్యాధికులను, జనసామాన్యాన్ని అమితంగా ఆకర్షించాయి. బెంగాల్, అస్సాం ప్రాంతాల కొండజాతి ప్రజల సంక్షేమానికి, శాస్త్రి నాయకత్వంలో సాధారణ సమాజం కృషిచేసింది. భూకంపాలు సంభవించినపుడు, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు బాధితులకు బ్రహ్మ సమాజం సహాయం అందించింది.

BRAOU

ఈ సమయంలో, ఆర్. జి. భండార్కర్, యం. జి. రానడే సభ్యత్వం స్వీకరించిడం వల్ల, సమాజం మరింతగా బలపడింది. 1874 లో సమాజానికి స్వంతభవనం ఏర్పడింది. యస్. పి. కేల్కార్ సమాజ మత ప్రచారకుడుగా పనిచేశాడు. జి. యల్. చందవార్కర్, యన్. జి. వెల్లింకర్, కె.షి. భండార్కర్‌లు గూడ బ్రహ్మధర్మ వ్యాప్తికి కృషి సల్పారు.

ఈ ప్రార్థనా సమాజ సిద్ధాంతాలు కింది విధంగా వున్నాయి.

1. ఈ ప్రపంచానికి భగవంతుడే సృష్టికర్త. అతడు ఒక్కడే.

2. భగవంతుని పూజించుట వల్ల, ప్రజలకు సుఖాలు కలుగుతాయి.

3. భగవంతునిపై విశ్వాసం, భక్తిశ్రద్ధలు వుండాలని అతనిని స్తుతిస్తూ భజనలు, ప్రార్థనలు జరపాలి.

4. విగ్రహారాధన, మానవ నిర్మితమైన వస్తువులతో పూజించడం, నిజమైన పూజకాదు.

5. భగవంతుడు ఏగ్రంథాన్ని రచించలేదు. అందువల్ల, ఏ గ్రంథం ప్రామాణికంగాదు.

6. మానవులందరూ దేవుని బిడ్డలే. అందువల్ల, వారందరూ సోదరులవలె నడచుకోవాలి. అదియే, భగవంతునికి ప్రీతికరమైంది.

ప్రార్థనా సమాజ సభ్యులు హేతుబద్ధమైన ఆరాధనను ప్రోత్సహించారు. వీరు, కర్మ సిద్ధాంతాన్ని, పునర్జన్మ సిద్ధాంతాన్ని నమ్మలేదు. వర్ణాధిక్యతను, పూజారుల అధికారాన్ని, అతిబాల్య వివాహాలని, పరదా పద్ధతిని, విగ్రహారాధనను వ్యతిరేకించారు. వితంతు వివాహాలను, స్త్రీవిద్యను ప్రోత్సహించారు. అయితే, భారతదేశ బ్రహ్మసమాజం వలె ప్రార్థనా సమాజ సభ్యులు, విగ్రహారాధన నిషేధాన్ని కఠినంగా అమలుచేయ లేదు. వారు, వేదాల ప్రేరేపణను అంగీకరించలేదు. కాని, ఉపనిషత్తులని మాత్రం గౌరవించారు. భగవంతునికీ, మానవునికీ మధ్య విడదీయలేని సంబంధం గలదని, ప్రార్థనా సమాజం బోధించింది. నామ్‌దేవ్, తుకారామ్, రామదాసు మొదలైన మతాచార్యుల బోధనలు, భక్తి పారస్పతం బొంబాయి సమాజానికి స్ఫూర్తినిచ్చాయి.

బొంబాయి ప్రార్థనా సమాజ ప్రణాళికలోని రెండవ అంశం సాంఘిక సంస్కరణ. హిందూ మత స్వాభావికమైన సహజ లక్షణాలను విడనాడకుండా, సాంఘిక వ్యవస్థలో మార్పు తేవచ్చునని, బొంబాయి సమాజం సభ్యులలో ఎక్కువమంది నమ్మారు. హిందూ మతాన్ని సమూలంగా మార్చడానికి వారు, ప్రయత్నించ లేదు. చాలమంది సభ్యులు, తమ కుల చిహ్నాలను విసర్జించలేదు. ప్రభుత్వ లెక్కల కొరకు తమ కులాన్ని చెప్పుకున్నారు.

ప్రార్థనా సమాజం విశేషంగా వ్యాప్తి చెందలేదు. పూనా, కిర్కీ, కొల్హాపూర్, సతారాలలో మాత్రమే అనుబంధ సమాజాలు ఏర్పడ్డాయి. ప్రార్థనా సమాజాలలో కొన్ని, తరువాతి కాలంలో బ్రహ్మసమాజాలని పిలువబడ్డాయి. 1914 లో బొంబాయి ప్రార్థనా సమాజ నిర్వహణలో, 8 రాత్రి పాఠశాలలు, ఒక పఠనాలయం, వితంతువులకు శరణాలయాలు వున్నాయి. స్త్రీలకు విద్య, సంస్కృతి నేర్పడానికి ఒక స్త్రీ సమాజం వుండేది. పండరీపురంలో లాల్ శంకర ఉమియ శంకర్ 1875 లో స్థాపించిన అనాథ శరణాలయం, ప్రార్థనా సమాజం సహాయంతో కొన్ని సంవత్సరాలు ఎనలేని కృషి చేసింది. దాని శాఖ ఒకటి, 1932 లో బొంబాయిలో నెలకొల్పబడింది. సమాజ సభ్యుడైన విఠల్ రాంజీ షిండే 'ఇండియా బడుగు జాతుల సమితి' (Depressed Classes Mission of India)

పర్యటించి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకుంది. కలకత్తాలో ఉన్నపుడు శూద్రుడైన బిపిన్ బిహారి దాస్ మెడ్‌హాలిని వివాహమాడింది. కాని, దురదృష్టవశాత్తు భర్తను 1882 లోనే కోల్పోయింది ఆమె, సమాజంలో పురుషాధిక్యాన్ని నిరసించింది. సాంప్రదాయ హిందూ మతాన్ని విమర్శించింది. ఆమె ప్రతిభ, పాండిత్యాలని గుర్తించిన సమాజం, ఆమెకు 'పండిత', 'సరస్వతి' అనే బిరుదులిచ్చి గౌరవించింది.

మహిళాభ్యుదయానికి పూనా పట్టణంలో 'ఆర్య మహిళా సమాజం'ను రమాబాయి ప్రారంభించింది. భండార్కర్, రానడేల సానుభూతి, సహకారాలతో అహ్మద్‌నగర్, షోలాపూర్, థానా, బొంబాయిలలో విజయవంతంగా ఆర్య మహిళా సమాజాలను స్థాపించింది. అవి, స్త్రీ విద్యను ప్రోత్సహించాయి, బాల్య వివాహాలను వ్యతిరేకించాయి.

ఆంగ్ల భాషను అభ్యసించిన నాటి నుండి, ఆమె అభిప్రాయాలు పాశ్చాత్య సాంప్రదాయ ప్రభావానికి లోనయ్యాయి. క్రమంగా, రమాబాయికి హిందూ మతంపై విశ్వాసం సడలి, క్రైస్తవ మతం స్వీకరించింది. ఇంగ్లండ్, అమెరికాలలో మూడు సంవత్సరాలు పర్యటించి, మహిళల దయనీయ స్థితిని గురించి ఉపన్యాసాలిచ్చి, స్త్రీ విద్యా వ్యాప్తి కార్యక్రమాలకు, ఆర్థిక సహాయం పొందింది. హిందూ సమాజంలోని కులతత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ, "High Caste Hindu Woman" అనే గ్రంథాన్ని రచించింది. నిర్భాగ్యులైన వితంతువులకు 1889 లో 'శారదా సదన్' అనే వితంతు వసతిగృహాన్ని బొంబాయిలో స్థాపించింది. ఒక్కో సమయంలో, అందులో, 2000 వితంతువులు ఉండేవారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించమని వారిని ప్రోత్సహించింది. క్రైస్తవులనుండి ఆర్థిక సహాయం పొందే విషయంలో ఆమెతో ఏకీభవించక, రానడే, భండార్కర్‌లు ఆమెకు దూరమయ్యారు.

స్త్రీలకు రాజకీయ చైతన్యం అవసరమని రమాబాయి భావించారు. 1889 లో జరిగిన ఐదవ జాతీయ మహాసభకు హాజరైన ఎనిమిది మంది మహిళా ప్రతినిధులకు, ఆమె నాయకత్వం వహించింది. మహిళల విమోచనకై ఆమె జరిపిన కృషి శ్లాఘనీయం.

### 6.3.3 డి. కె. కార్వే (1858 - 1961)

19వ శతాబ్దాంతంలో, సాంఘిక సంస్కర్తలు తమ కార్యకలాపాలను ఉధృతం చేశారు. ఫలితంగా, కొత్త సంస్థలు ఉద్భవించాయి. ఈ పరిణామం, పాత సమాజాలకూ, సంస్థలకూ ఉపకరించింది. సంస్థాపకులు అంకిత భావంతో, సంస్కరణ కార్యకలాపాలను చేపట్టారు. అట్టివారిలో, కార్వే పండితుడు ఒకరు. పట్టుదల, కార్యదీక్షగల వ్యక్తి కార్వే. ఆయన ప్రారంభించిన సంస్థలకు పూనా కేంద్రం.

కార్వే మహాశయుడు గొప్ప విద్యావేత్త. పూనే ఫెర్గూసన్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేశాడు. మొదటి భార్య ఆకస్మిక మరణానంతరం, యస్. బి. జోషిగారి వితంతు సోదరిని 1893లో వివాహమాడడం, వివాహమాడిన వారికి ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేయడం, వితంతువులను వివాహమాడిన వారితో కలిసి, బహిరంగంగా భోజనం చేయడం కార్వే ధైర్య సాహసాలకు నిదర్శనాలు. పునర్వివాహం చేసుకొన్న వితంతువులకు కలిగే సంతానం కోసం, తన ఇంటిలో భోజన వసతి కూడా కల్పించాడు. ఇంటింటికీ వెళ్ళి, విరాళాలను సేకరించి, 1896 లో హిందూ వితంతు శరణాలయం (Hindu Widow Home)ని ప్రారంభించాడు. దానికి, 1902 నాటికి స్వంత భవనం ఏర్పడింది. 1904 నాటికే, వితంతు శరణాలయం ఒక గొప్ప సంస్థగా వృద్ధిచెంది దేశంలో మిగిలిన వారికి మార్గదర్శకమైంది. మహిళా విద్యాలయం, సాంఘిక సేవా కేంద్రాలు కూడా, కార్వే ఆధ్వర్యంలో నడిచాయి.

BRAOU

ఆశయం. తన ఆశయ సాధనకు అవిశ్రాంతంగా పనిచేశాడు. సత్యశోధక్ సమాజ్ 20 వ శతాబ్దంలో మహారాష్ట్రలోని బ్రాహ్మణేతరులను చైతన్యవంతులుగా చేయడంలో, ప్రముఖపాత్ర వహించింది. ఫూలే మరణానంతరం బలహీనపడిన బ్రాహ్మణేతర ఉద్యమానికి, కొల్హాపూర్ మహారాజు నాయకత్వం వహించి, ప్రభుత్వోద్యోగాలలో 50 శాతం ఉద్యోగాలను బ్రాహ్మణేతరులకు కేటాయించాడు. 1922 లో ఆయన చనిపోయిన తర్వాత, అంబేద్కర్ ఆ ఉద్యమాన్ని నడిపించాడు.

### 6.3.5 బెహరాంజి మలబారీ (1853 - 1912)

పార్శీ కులంలో జన్మించిన మలబారీ గొప్ప మానవతావాది. పాఠశాల స్థాయి వరకే విద్యను అభ్యసించాడు. బొంబాయి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు (Vice - Chancellor) స్కాటిష్ మత ప్రచారకుడు అయిన విల్సన్ ఆయన్ని ఎంతగానో ప్రభావితుణ్ణి చేశాడు. అప్పటి నుండి, మలబారీ సాంఘిక సంస్కరణలందు శ్రద్ధ చూపాడు. భండార్కర్, కేశవచంద్ర సేన్ లకు గల అనుచరులు, వ్యవస్థాపరమైన సహకారం, మలబారీకి లేవు. అయినా, ఒంటరిగా బాలికల వివాహ అర్హతకు వయః పరిమితి పెంచాలని ఒక ఉద్యమాన్ని నడిపాడు. ప్రత్యేకించి, వితంతువుల దుస్థితి ఆయనను కదలించి వేసింది. నిర్బంధ వైధవ్యం, అతిబాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాలను రచనలు, ప్రసంగాల ద్వారా ప్రజలకు తెలియజేశాడు. 'ఇండియన్ స్పెక్టేటర్', 'ఈస్ట్ అండ్ వెస్ట్' పత్రికలను నడిపి, తన అభిప్రాయాలను ప్రజలలో వ్యాపించేట్లు చేయడానికి, వాటిని సాధనాలుగా వాడుకొన్నాడు. 1884 లో "నోట్స్ ఆన్ ఇన్‌ఫాంట్ మారేజ్ ఇన్ ఇండియా అండ్ ఎన్‌ఫోర్స్‌డ్ విడోహుడ్" ("Notes on Infant Marriage in India and Enforced Widowhood") ను ప్రచురించి, దాని ప్రతులను ప్రభుత్వోద్యోగులకు, ప్రైవేట్ వ్యక్తులకు పంపించి, వారి అభిప్రాయాలను సేకరించాడు. ప్రజాభిప్రాయాన్ని తనకు అనుగుణంగా మలచడం కోసమై, దేశంలోని పలు ప్రాంతాలలో పర్యటించి సంస్కరణావశ్యకత గురించి ప్రసంగాలిచ్చాడు. తన కరపత్రానికి జవాబులు ఇచ్చిన భారతీయులలో ఎక్కువ మంది, ఆడపిల్లల వివాహ వయఃపరిమితి నిర్ణయిస్తూ శాసనం చేయాలని సూచించారు. అప్పటి ఇండియా ప్రభుత్వ విధానం శాసనానికి అనుకూలంగా లేక పోవడం వల్ల, మలబారీ ఇంగ్లండ్ వెళ్ళి అక్కడ ప్రసంగాలిచ్చి, పత్రికలకు వ్యాసాలు రాసి బ్రిటీష్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాడు. 1890 లో "అప్పీల్ ఆన్ బిహాఫ్ ఆఫ్ ది డాటర్స్ ఆఫ్ ఇండియా" ('Appeal on Behalf of the Daughters of India') అనే కరపత్రాన్ని, ఆ దేశంలో పంచి పెట్టినాడు. ఆయన కృషి ఫలితంగా, 1891 లో భారత ప్రభుత్వం "ఏజ్ ఆఫ్ కన్సెంట్ బిల్" ("Age of Consent Bill")ను ఆమోదించి శాసనంగా చేసింది. ఆ చట్టం, 12 సంవత్సరాల లోపు బాలికలకు, 18 సంవత్సరాలలోపు బాలురకి వివాహాలు జరపరాదని నిర్దేశించింది.

## 6.4 దక్షిణ భారతదేశంలో సంస్కరణోద్యమం

దక్షిణ భారతదేశంలో బ్రహ్మ సమాజం, 1864 తర్వాత వ్యాపించింది. ఆ సంవత్సరంలో కేశవ చంద్రసేన్ ప్రచార పర్యటన సందర్భంగా, మద్రాస్‌లో చేసిన ప్రసంగాలు మేధావులను ఆకర్షించాయి. వారిలో వి. రాజగోపాలచార్యులు, పి. సుబ్బరాయశెట్టి మున్నగు న్యాయమూర్తులు వున్నారు. వారు మద్రాస్‌లో 'వేద సమాజం'ను స్థాపించారు. సమాజం పేర, 'తత్వబోధిని' పత్రికను నడిపి, బ్రహ్మ మత ఆశయాలను, సిద్ధాంతాలను ప్రచారం చేశారు. సమాజ సిద్ధాంతాలు కడలూరు నివాసి సి. హెచ్. శ్రీధరలు నాయుడుని ఆకర్షించాయి. నాయుడు కలకత్తాలో శిక్షణ పొంది తిరిగివచ్చి, 1871 లో



BRAOU

వీరేశలింగం రాజమండ్రిలో ఒక పేద నియోగి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. వీధి బడిలో, విద్యను ప్రారంభించాడు. కాలేజ్ ఎంట్రెన్స్ పరీక్ష ప్రైవేట్‌గా చదివి ప్యాసయ్యాడు. ప్రవేశ పరీక్ష కాగానే, ఒక సంవత్సరం రాజమండ్రి ప్రభుత్వ జిల్లా పాఠశాలలో ఉపాధ్యాయుడుగాను, కోరంగి ఇంగ్లీష్ పాఠశాలలో సుమారు రెండేళ్ళు (1872-74) ప్రధానోపాధ్యాయుడుగాను, ధవళేశ్వరంలో ప్రధానోపాధ్యాయుడిగాను, రాజమండ్రి ప్రభుత్వ కళాశాల, మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలల్లో తెలుగు ఉపన్యాసకుడుగాను పనిచేశాడు. ఉపాధ్యాయుడుగా, విద్యార్థులలో ప్రజాసేవానురక్తిని పెంచి, ధర్మోపదేశాన్ని చేశాడు.

బెంగాల్ రాష్ట్ర మందలి బ్రహ్మసమాజం, బొంబాయిలోని ప్రార్థనా సమాజాల ప్రభావం, వీరేశలింగంపై గాఢంగా ప్రసరించింది. కేశవచంద్ర సేన్ ఉపన్యాసాల పుస్తకం చదివి, ఉత్తేజితుడయ్యాడు. అప్పటినుండే, సంఘంలో పాతుకుపోయిన కొన్ని ఆచారాలపట్ల ఆయనకు విశ్వాసం సడలిపోయింది. సాంప్రదాయాలను, నిర్హేతుకమైన మత వైఖరిని, కులాచారాలను గుడ్డిగా నమ్మక, వాటి సత్యాసత్యాలను తేల్చుకొనేవాడు. బ్రహ్మసమాజవాది అయిన ఆత్మూరి లక్ష్మీ నరసింహం బోధనల వల్ల, వీరేశలింగంలో సంస్కరణాభిలాష బలపడింది. ఆయన ఉపన్యాసాల ప్రభావంతో వీరేశలింగం, మరి కొందరు యువకులు, వీరేశలింగం ఇంటివద్ద సమావేశాలు జరిపి, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలను చర్చించేవారు.

పూర్వాచార పరాయణులను, స్వార్థపరులను ఎదిరించడానికీ, తన సంస్కరణ సందేశాన్ని జన సామాన్యానికి తెలియజేయటానికి వీరేశలింగం తన భాషను సులభం చేశాడు. తెలుగు సాహిత్యంలో, ఇది ఒక మలుపు. తన కాలంలో ఉండే వచన రచనల వల్ల, ఎక్కువ ప్రయోజనం లేదని భావించి, వీరేశలింగం స్పష్టం, సరళం అయిన, సామాన్య జనానికి కూడా సులభంగా అర్థమయ్యే వచనాన్ని సృష్టించాడు. పత్రికల ద్వారా ఆయన దురాచారాలపై దాడులు ప్రారంభించాడు 1874లో, 'వివేక వర్ధని' అనే తెలుగు పక్ష పత్రికను, తర్వాతి కాలంలో, 'హాస్య సంజీవని', 'సతీహితబోధిని,' 'సత్య సంవర్ధిని', 'తెలుగుజనానా', 'సత్యవాదిని', పత్రికలను ప్రచురించాడు. ఈ పత్రికలు స్థాపించడంలో ప్రధాన ఉద్దేశ్యాలు, దేశాభివృద్ధి, భాషాభివృద్ధి. వాటిలో, సంఘంలోని లోపాలు, స్త్రీల సమస్యలు, అధికారులలో విపరీతంగా పెరిగిపోయిన లంచగొండితనం, ఘోరమైన వేశ్యా వృత్తి, విగ్రహారాధన, నిర్బంధ వైధవ్యం, అతి బాల్య వివాహాలు, పీఠాధిపతుల అవినీతి, మంత్ర తంత్ర వేత్తల బూటకం మొదలైన వాటిని ఆక్షేపిస్తూ, వ్యాసాలు, వార్తలు, వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఫలితంగా, సమస్యలపట్ల ప్రజలలో ఆసక్తి పుట్టింది.

మతం ముసుగులో పాతుకు పోయిన శకునాలు, ముహూర్తాలలో తనకు నమ్మకం లేదని, వీరేశలింగం నిరూపించాడు. అవి మూఢ విశ్వాసాలని చెప్పి, వాటిపై తిరుగుబాటు చేశాడు. అశుభదినంగా పరిగణించే అమావాస్యనాడు, కోరంగి వెళ్ళి ఉద్యోగంలో చేరాడు. కూడని చోట్ల సుడులున్న గుర్రాన్ని కొని, అది తన ప్రాణాన్ని రక్షించిందన్నాడు. వితంతువు, సన్యాసి, పాము, ఒంటరి బ్రాహ్మణుడు మొదలైన వారు ఎదురైతే, అరిష్ట సూచకమని, దయ్యాలుంటాయనీ, గర్భిణీ స్త్రీ గ్రహణం చూడరాదనీ మొదలైన మూఢ విశ్వాసాలను తిరస్కరించాడు. సాంఘిక ఆచారాలు, సంప్రదాయాలు హేతుబద్ధంగా ఉండాలని వీరేశలింగం సూచించాడు.

వీరేశలింగం ముఖ్యంగా, రెండు రంగాలలో గొప్ప కృషి చేశాడు. ఒకటి, స్త్రీ విద్యావ్యాప్తి. రెండవది, వితంతు వివాహాలు. ఉపన్యాసాలలోను, రచనలలోను స్త్రీలకు విద్య అవసరమని వీరేశలింగం వాదించాడు. ధవళేశ్వరంలో బాలికల పాఠశాలను, రాజమండ్రిలో ఉన్నత పాఠశాలనొకదానిని

BRAOU

తాను ప్రారంభించిన ఉద్యమాన్ని కొనసాగించడానికి, "హితకారిణి సమాజం" ను 1908లో వీరేశలింగం స్థాపించాడు. సంఘ సంస్కరణ పోరాటంలో సహాయపడిన బసవరాజు గవర్రాజు, దేశిరాజు పెదబాపయ్య, భార్య రాజ్యలక్ష్మమ్మల నిర్యాణం తర్వాత, వీరేశలింగం సంస్కరణ కార్యకలాపాలలో కొంత స్తబ్దత ఏర్పడింది.

సాంఘిక, సాహిత్య రంగాలలో విప్లవానికి పునాదులు వేసి, జీవితాన్ని ప్రజా సేవకు, సారస్వత సేవకు అంకితం చేసి, 1919 లో కన్ను మూసిన త్యాగశీలి, మానవతావాది. నవయుగ వైతాళికుడు వీరేశలింగం.

## 6.4.2 రఘుపతి వెంకటరత్నం నాయుడు (1861-1939)

కందుకూరి వీరేశలింగం ప్రారంభించిన సంస్కరణోద్యమం, రఘుపతి వెంకటరత్నం నాయుడు నడిపిన 'సాంఘిక స్వచ్ఛత' (Social Purity) ఉద్యమం వల్ల, మరింత బలపడింది. వారిద్దరూ, సమకాలీనులు. పిఠాపురం రాజారావు సూర్యారావు బహద్దర్ ఆర్థిక సహాయంతో ప్రార్థనా సమాజం, బ్రహ్మసమాజాలకు గట్టి పునాదులు వేశారు.

మద్రాస్ రాష్ట్రమందలి బ్రహ్మమతస్థులలో రెండవ తరానికి చెందినవాడు, వెంకటరత్నం నాయుడు. అతడు ఆంధ్రదేశంలో బ్రహ్మసమాజోద్యమానికి మూల స్తంభం. ఆయన, 'సాంఘిక స్వచ్ఛత' ఉద్యమానికి నాయకత్వం వహించాడు. మద్యపాన నిషేధం, హరిజనోద్ధరణ మొదలైన సంస్కరణలను, గాంధీ కంటే ముందుగా ప్రారంభించాడు.

మచిలీపట్నంలో జన్మించిన వెంకటరత్నం, బహుభాషా కోవిదుడు, మహావక్త. పర్షియన్, ఉర్దూ, హిందూస్థాని భాషలు నేర్చుకొన్నాడు. ఏకేశ్వరోపాసనను ప్రబోధించే పర్షియన్ పద్యాలు, ఆయనను ఎంతగానో ఆకర్షించాయి. అప్పటినుండి, భగవంతుడు ఒక్కడేనని నమ్మాడు. మద్రాస్ క్రైస్తవ కళాశాలలో చదువుతున్నప్పుడు, కార్లైల్, టెన్నీసన్, వర్డ్స్‌వర్త్, షేక్స్‌పియర్‌లు రాసిన గ్రంథాలు చదివి, పాశ్చాత్య భావప్రభావానికి లోనైయ్యాడు.

ఉపాధ్యాయుడుగా వెంకటరత్నం ఏలూరు సి. యమ్. ఎస్. ఉన్నత పాఠశాల, మద్రాస్ పచ్చయ్యప్ప కళాశాల, మచిలీపట్నం నోబుల్ కళాశాల, సికింద్రాబాద్ మహబూబ్ కళాశాల, కాకినాడ పి. ఆర్. కళాశాలల్లో పనిచేశాడు. మచిలీపట్నంలో నాయుడు గారి వ్యక్తిత్వ ప్రభావం, విద్యార్థులపై ఎంతో బలంగా వుండేది. వారి బోధనా సామర్థ్యం, వాక్చాతుర్యం విద్యార్థులను అమితంగా ఆకట్టుకొన్నాయి. తరువాతి తరానికి చెందిన ప్రముఖ నాయకులలో అధిక శాతం, ఒకప్పుడు ఆయన విద్యార్థులే. 'కృష్ణాపత్రిక' సంపాదకుడు ముట్నూరి కృష్ణారావు, బందరు ఆంధ్ర జాతీయ కళాశాల స్థాపకుడు కోపల్లె హనుమంతరావు, కాంగ్రెస్ ప్రచారకుడు చెరుకువాడ వెంకటనరసింహం, పత్రికా సంపాదకుడు కొత్త శ్రీరామశాస్త్రి ఆయన శిష్యులే. అతని నిష్కళంకమైన శీలం, స్వచ్ఛమైన మనస్సు, కాకినాడ కళాశాల విద్యార్థులను ఉత్తేజపరిచాయి అనటంలో సందేహం లేదు. విద్యార్థులు పతనం పొందకుండా ఆయన కాపాడారు. విద్యార్థులలో మానవతా దృక్పథాన్ని, స్వతంత్ర ఆలోచనను పెంపొందింపచేయడానికి విద్యార్థి సంఘాన్ని కాకినాడలో స్థాపించారు. ఆయన హయాంలో తొలిసారిగా, ఆడపిల్లలకు, హరిజనులకు కాకినాడ పి. ఆర్ కళాశాలలో ప్రవేశం లభించింది. బాలబాలికలకు, హరిజనులకు కళాశాలలో విద్యా బోధన ఉచితం. పేద విద్యార్థులకు, అనాథలకు ధన సహాయం చేశాడు. మద్రాస్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్‌గా, 1925 నుండి మూడు సంవత్సరాలు పనిచేశారు. ఈ కాలం లోనే, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆవిర్భవించింది.

మజుందార్ల మతం, వేదాంతం, నైతిక విలువలు, సామాజిక విషయ్యాల గురించి రాసిన గ్రంథాలు చదివాడు. మద్రాస్‌లో వీరేశలింగంతో, 1900 లో బాపయ్యకు పరిచయం ఏర్పడింది. ఆయన సంఘ సంస్కరణ రంగంలో చూపిస్తున్న ఉత్సాహం, చొరవ, ధైర్యం పెద బాపయ్యని ప్రభావితం చేశాయి. అప్పటినుండి, బాపయ్యకు సంస్కరణలో అభిరుచి అధికమైంది. బ్రహ్మమత సారస్వతం చదివి, దక్షిణ భారత బ్రహ్మసమాజం కార్యక్రమాలలో పాల్గొన్నాడు. జార్జిటౌన్‌లో ప్రార్థనా మందిరం (Prayer Union), యువజన హిందూ సంఘం (Young Men's Hindu Association) లు ఉద్భవించడానికి ఆయనే కారణం.

రాజమండ్రి ప్రార్థనా సమాజం, సాంఘిక సంస్కరణ సంఘాలకు కార్యదర్శిగా బాపయ్య కొన్నాళ్ళు పనిచేశాడు. ఆయనకు గల సంస్కరణాభిలాష, రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగానికి రాజీనామా చేయించింది. అప్పటినుండి, పూర్తి సమయాన్ని సాంఘిక, మత సంస్కరణలకు వినియోగించాడు. 'వాయిస్ ఆఫ్ ట్రూత్' (Voice of Truth) పత్రికా ముఖంగా తన అభిప్రాయాల వ్యాప్తికి కృషి చేశాడు. క్రైస్తవ మతమందుగాని, ఇస్లాం మతమందుగాని, సనాతన హిందూ మతమందుగాని ఆయనకు నమ్మకం కుదరలేదు. ఒక్క బ్రహ్మమతంలోనే, వ్యక్తి స్వేచ్ఛ, సహేతుకమైన ధోరణులు ఆయనకు కన్పించాయి.

బాపయ్య బ్రహ్మమత బోధనలు, నిత్యజీవితంలో త్రికరణశుద్ధిగా అమలు పరిచాడు. రాజమండ్రి ఆయన నూతన మత వ్యాప్తి కార్యక్రమాలకు కేంద్రస్థానం. అక్కడ, ఒక 'యంగ్ మెన్స్ ప్రేయర్ యూనియన్' (Young Men's Prayer Union) ను స్థాపించాడు. అది, స్థానిక ప్రార్థనా సమాజం అవరణలోనే వుంది. అక్కడ, ఉపన్యాసాలు, చర్చలు తరచుగా జరిగేవి. బ్రహ్మమత పూజలకు, భగవంతుని సేవల (Divine Services) కు బాపయ్య నాయకత్వం వహించాడు. వీరేశలింగం, వెంకటరత్నం నాయుడు మొదలైన ప్రముఖులు అందులో పాల్గొన్నారు. బ్రహ్మమత వ్యాప్తికై బాపయ్య గుంటూరు, బాపట్ల, నరసారావుపేటలను 1906 లో దర్శించి, అక్కడ బ్రహ్మమత ఆశయాల గురించి ప్రసంగాలిచ్చాడు ప్రార్థనలలో పాల్గొన్నాడు. వీరేశలింగం తన నివాసాన్ని మద్రాస్‌కు మార్చిన తరువాత, నిర్జీవమైన బ్రహ్మమతానికి బాపయ్య ప్రాణం పోశాడు.

సనాతన సంస్కృతి ఛాయలకు భాపయ్య వ్యతిరేకి. విశ్వజనీనమైన విలువలు ఆయనను ఆకర్షించాయి. భగవంతుడొకడేనని, విగ్రహారాధన పనికిరాదని బోధించాడు. వర్ణ భేదాలను, మత కర్మకాండలను వ్యతిరేకించాడు. ఈ విషయాలలో, బాపయ్య భావాలు తన సమకాలీన నాయకులకంటె విప్లవాత్మకమని చెప్పవచ్చు. సాహసోపేతమైన నిర్ణయాలను అమలు పరచడంలో, తన సమకాలీన నాయకుల కంటే మరీ ముందుకు వెళ్ళిపోయాడన్నది నిస్సందేహం. చీరాలలో బ్రాహ్మణేతరుడు తెచ్చిన నీళ్ళను త్రాగి, సనాతన వర్గాల్లో సంచలనం రేకెత్తడానికి కారకుడయ్యాడు. 1905 ఆగస్టు నెలలో, బ్రహ్మసమాజ సిద్ధాంతాన్ని అనుష్ఠించినవాడై, జందెం విసర్జించి, వీరేశలింగం తదితర సంస్కరణ వాదులకు మార్గదర్శకుడయ్యాడు. ఈ సంఘటన, బాపయ్య నమ్మిన విధానానికి పరాకాష్ఠగా చెప్పవచ్చు. అంతవరకు ఆంధ్రదేశంలో ఏ సంస్కరణోద్యమ నాయకుడూ బహిరంగంగా చేయని పని, ఆయన చేశాడు. అందువల్ల, ఆ చర్య, ఆంధ్రదేశ బ్రహ్మసమాజ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. బాపయ్య చూపిన మార్గాన్ని నాళం కృష్ణారావు, కారుమూరి కామరాజు, పిళ్ళారిసెట్టి సీతారామయ్య, డి. నారాయణరావు, కె. పున్నయ్య, వి. వెంకట కృష్ణయ్య, కొత్తూరి నమశ్శివాయ (టెక్కలి) అనుసరించి, అనుష్ఠానిక బ్రహ్మమత నియమాల ప్రకారం, కుల చిహ్నమైన జందెం తీసివేశారు.

BRAOU

జాతుల నైతిక, సాంఘికాభివృద్ధికి, వారిలో ఆత్మ విశ్వాసం ప్రదీప్తికి, ఆత్మ గౌరవ ప్రేరణకు పాటు బడ్డాడు. తన సందేశాన్ని భక్తి గీతాల ద్వారా తెలియజేశాడు. ఆయన నాయకత్వంలో సాగిన ఉద్యమం వల్ల, ఆ వర్గాల సాంఘిక, రాజకీయ, ఆర్థిక, మత జీవన స్వరూపం పూర్తిగా మారింది.

19వ శతాబ్దంలో, కేరళ ప్రజల సాంఘిక, మత జీవనం నిరాశాజనకంగా తయారైంది. సంఘంలో వ్యక్తికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లేవు. కాలం చెల్లిన ఛాందసపు అలవాట్లు పాతుకుపోయి, సమాజాన్ని అతి దారుణంగా పట్టి పీడిస్తూండేవి. ముఖ్యంగా, తిరువాన్కూర్, కొచ్చిన్ ప్రాంతాలలో ప్రభుత్వాధికార్ల అండదండలతో సనాతనులు ఎటువంటి సామాజిక మార్పులను ఆమోదించలేదు. నాటి ఆచారాలలో శాస్త్రసమ్మతమైనవి కొన్ని, నంబూద్రీలు స్వార్థంతో సృష్టించినవి కొన్ని వున్నాయి. అస్పృశ్యులు రహదార్లు, పార్కులు, నూతులు, చెరువులు మొదలైన ప్రజా సౌకర్యాలు ఉపయోగించరాదు. చెప్పులు, గొడుగులు, ఖరీదైన బట్టలు, నగలు ధరించి బహిరంగంగా తిరగరాదు.

ఇటువంటి వ్యవస్థను మార్చడానికి, శ్రీ నారాయణ గురు కృషిచేశాడు. ముందుగా, తమ దృక్పథాన్ని మార్చుకోవాలని అంటరాని వారిని కోరాడు. సహేతుకం, నిష్పక్షపాతం అయిన వైఖరిని అవలంభించమని అగ్రవర్ణాలవారిని అర్థించాడు. ఎర్రువ కుల ప్రగతికి 'శ్రీనారాయణ ధర్మ పరిపాలన యోగం' (S.N.D.P. Yogam) ను, 1903లో నారాయణ గురు నెలకొల్పాడు. దీని కేంద్రాలయం, త్రివేంద్రంలో వుంది. ఈ యస్. యన్. డి. పి. ఇచ్చిన స్ఫూర్తితో అగ్ర వర్ణాల వారు, 'నంబూద్రి యోగ క్షేమ సభ', నాయర్ సేవా సంఘాలను, మిగిలిన వెనుకబడిన తరగతులవారు 'సాధుజన పరిపాలన సభ'ను స్థాపించుకొన్నారు.

శ్రీ నారాయణ గురు నడిపిన సంస్కరణోద్యమం, అతి తక్కువ సమయంలో ఊహించరాని ప్రగతిని సాధించి, కాలం చెల్లిన సామాజిక కట్టుబాట్లను రూపుమాపింది. బలహీన వర్గాల జీవితాల్లో సమానత్వం, న్యాయం ప్రాతిపదికలపై నూతన శకారంభానికి గట్టి పునాదులు వేసింది. దక్షిణ భారతంలో శ్రీ నారాయణ గురుకు 20 లక్షల భక్తులు వున్నారు. ఆయన మాట వారికి శాసనం. పశ్చిమ తీర ప్రాంతాలలో వందకు పైగా ప్రార్థనా కేంద్రాలను ఆయన స్థాపించారు. వాటిలో ముఖ్యమైనవి, పారూర్, కాలికట్, తెల్లిచెర్రిలలో వున్నాయి. విద్య, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో వెనుకబడిన తరగతుల ప్రగతికీ, నారాయణ గురు భావాలను వ్యాపింప చేయటానికి అవి కృషి చేసాయి.

సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక విలువలు, విద్య, పరిశ్రమలు, నవ సమాజ స్థాపనకు అవసరమని శ్రీనారాయణ గురు తన రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా సూచించాడు. సామాజిక రుగ్మతలకు కులవ్యవస్థే కారణమన్నాడు. దాన్ని రూపుమాపితే సాంఘిక, రాజకీయ స్వేచ్ఛ సాధించుట సులభసాధ్యమని అన్నాడు. అగ్రవర్ణాల స్థాయికి ఎదగమని, ఆర్యదేవుళ్ళను పూజించమని, పిల్లలను పాఠశాలలకు పంపమని, ధనార్జనకై పరిశ్రమలు స్థాపించమని, తనకులం వారిని కోరాడు. అంటరాని వారికై ప్రత్యేకంగా దేవాలయాలను కట్టించి, అందు ఆర్యదేవుళ్ళు అయిన శివుడు, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించాడు. వర్గరహిత, వర్ణరహిత నూతన సమాజ నిర్మాణానికి కులాంతర వివాహాలను సమర్థించాడు.

నారాయణ గురు కృషి క్రమంగా ఫలించింది. 1910 లో తిరువాన్కూర్, కొచ్చిన్‌లలో పాఠశాలల్లో ప్రవేశించే హక్కు, అంటరాని జాతుల పిల్లలకు లభించింది. ప్రభుత్వోద్యోగాలలో వారు చేరటానికి అవకాశాలు కల్పింపబడ్డాయి. 1936 లో తిరువాన్కూర్ మహారాజా వారు దేవాలయ ప్రవేశ ప్రకటన గావించి, హిందువులందరికీ ఆలయ ప్రవేశార్హత కల్పించారు.

1927 లో గాంధీజీ తమిళనాడు సందర్శించి, వర్ణాశ్రమ ధర్మాన్ని సమర్థిస్తూ చేసిన బహిరంగ ప్రకటనలు, నాయకర్ వైఖరిని పూర్తిగా మార్చివేశాయి. 1927 ఆగస్టు 'కుడిఅరశు' సంచికలో కాంగ్రెస్‌ను, హిందూమతాన్ని, బ్రాహ్మణాన్ని నాశనం చేయమని ప్రజలను ఆదేశించాడు. ఈ నేపథ్యంలో ఆత్మగౌరవ ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. వర్ణాశ్రమ ధర్మాన్ని సృష్టించిందన్న ఆగ్రహంతో, నాయకర్ అనుయాయులు మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. రామ-రావణ వివాదం తిరిగి తోడబడింది. రావణుడు గొప్ప వీరుడుగాను, రాముడు దుర్మార్గుడు గాను చిత్రీకరించబడ్డారు.

తొలి 'ఆత్మగౌరవ' సమావేశం, 1929 ఫిబ్రవరిలో చెంగల్పట్టులో జరిగింది. సమావేశం తీర్మానాలు వర్ణాశ్రమ ధర్మాన్ని విమర్శించాయి, స్త్రీలకు, పురుషులకు సమానంగా వారసత్వ హక్కులు ఉండాలని కోరాయి. స్త్రీ, పురుషులలో ఎవరైనా విడాకులు కోరవచ్చని చెప్పాయి. 1931 తర్వాత, రామస్వామి నాయకర్ తమిళ వెల్లాల కులస్థుడైన సి. యన్ అన్నాదురైకు తన ఉద్యమంలో కీలక పాత్ర వహించేట్లు, అవకాశాలు కల్పించాడు. మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజగోపాలాచారి శాసనసభలో, హిందీని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పని సరిగా బోధించాలని బిల్లును ప్రవేశపెట్టగా, ఆ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజా ప్రదర్శనలు మద్రాస్‌లో జరిగాయి. ఆ సందర్భంగా అరెస్ట్ చేయబడిన వెయ్యిమంది ప్రదర్శనకార్లలో నాయకర్ ఉన్నాడు. చెరసాలలో ఉన్నప్పుడే, 1938 లో జస్టిస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. ఆత్మగౌరవోద్యమం, జస్టిస్ పార్టీలు పరస్పరం ప్రజా పోరాటాలలో సహకరించుకొన్నాయి. అప్పటి నుండి, తమిళులకు తమిళనాడు కావాలని, రామస్వామి నాయకర్ డిమాండ్ చేశారు. 1944 సేలం సమావేశంలో, జస్టిస్ పార్టీ ద్రవిడ కజగం (D.K.) గా మారింది. ఐదు సంవత్సరాల తర్వాత, అన్నాదురై డి. కె. పార్టీని వదిలివేసి 'ద్రవిడ మున్నేట్ర కజగం'ను 1949 లో స్థాపించాడు. ఇది, ప్రత్యేక తమిళరాష్ట్ర సాధనకై ఏర్పడిన మొదటి రాజకీయ పార్టీ.

## 6.5 ఆర్యసమాజం

భారత జాతీయ జీవనంలో ఆర్యసమాజం నేటికీ ఒక శక్తివంతమైన మత ఉద్యమంగా కొనసాగుతున్నది. దేశంలో సాంఘిక, మత, రాజకీయ ఐక్యత సాధించడానికి, దేశ సమగ్రతను కాపాడడానికి ఆర్యసమాజికులు కృషిచేశారు. బ్రహ్మసమాజం, దివ్యజ్ఞాన సమాజం, కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమయ్యాయి. కాని, ఆర్యసమాజం ఆంగ్ల విద్యాధికులనేగాక, జనాభా బాహుళ్యాన్ని కూడా ఆకర్షించింది. గొప్ప ప్రపంచ మతాలలో హిందూమతం ఒకటని ప్రకటించి, ప్రాచీన హిందువుల మత, సాంఘిక విభవాన్ని పునరుద్ధరించేందుకు పూనుకొన్నది. వేదాలలో చెప్పబడిన మతం, సామాజిక వ్యవస్థ స్వచ్ఛమైందని గుర్తించి, వేదాల ప్రాతిపదికపై సమాజోద్ధరణకు ప్రయత్నించింది.

దయానంద సరస్వతి (1824-1883) ఆర్యసమాజాన్ని స్థాపించాడు. అతని మొదటి పేరు, మూల శంకరుడు. కథియవార్ లోని మొర్వి ప్రాంతంలో, శైవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. సత్యాన్వేషణకై, 15 సంవత్సరాలు దేశపర్యటన చేశాడు. శృంగేరి మఠానికి చెందిన పరమానంద సరస్వతి వద్ద దీక్షను స్వీకరించి, సన్యాసిగా మారి, దయానంద సరస్వతిగా పేరు మార్చుకొన్నాడు. మధురలో స్వామి విరజానంద వద్ద, వేదాలలో గల సత్యాలను తెలుసుకొన్నాడు. ఆయన కోరిక మేరకు, జీవితాంతం సన్యాసిగా మిగిలిపోయి, వేదాలను ప్రచారం చేయడానికి, హిందూమత సంస్కరణకు దయానందుడు నిర్విరామ కృషి జరిపాడు.

వారికి వివాహం చేయాలన్నాడు. 1882 లో దయానందుడు "గోరక్షణ" సభను ప్రారంభించి, గోవధను వ్యతిరేకిస్తూ ప్రచారం గావించాడు. గోరక్షణకై ప్రత్యేక నిధిని ఏర్పరచి, పూర్తికాలపు ప్రచారకులని నియమించడం జరిగింది. మాంసానికై ఆవులను, ఎద్దులను వధించటాన్ని, గోరక్షణ సభ ఖండించింది. దురదృష్టవశాత్తు, గోవధ వ్యతిరేకోద్యమ లక్ష్యాలను ఇస్లాం మతస్థులు అపార్థం చేసుకొన్నారు. తమను అవమానించడానికే, ఆ ఉద్యమాన్ని హిందువులు నిర్వహించారని వారు భావించారు. ఫలితంగా, హిందూముస్లింల మధ్య సంఘర్షణలు జరిగాయి.

దేశ సమైక్యత సాధించాలనే ఆశయంతో, దయానందుని నాయకత్వంలో 'శుద్ధి' ఉద్యమం ప్రారంభమైంది. ఆ ఉద్యమ లక్ష్యాలు మూడు. అవి. 1. హిందువులను ఇస్లాం, క్రైస్తవ మతాలలో చేరకుండునట్లు చేయడం, 2. ఇతర మతాలను, స్వీకరించిన హిందువులను, తిరిగి హిందూమతస్థులుగా చేయడం, 3. హైందవేతరులను హిందూమతాన్ని స్వీకరించమని ప్రోత్సహించడం. ఈ ఉద్యమ ఫలితంగా, మలబార్ ప్రాంతంలో సుమారు 2500 మంది ముస్లింలు హిందూ మతంలో చేరారు. లాలా హన్సరాజ్, స్వామి శ్రద్ధానంద, మలకనే రాజపుత్రులను ఇతర మతం నుండి హిందూ మతం లోకి మార్పిడి చేశారు.

దయానందుడు భారతీయుల శ్రేయస్సును అభిలషించాడు. వారికి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజా స్వామ్యం అవసరమన్నాడు. వారు విదేశీయులతో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకొని, ఆ దేశాలలో సామ్రాజ్యాలు స్థాపించు కొంటే, భారతీయుల పేదరికం, ఆర్థిక బాధలు తొలగిపోతాయని భావించాడు. ఆర్యసమాజానికి ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని ప్రసాదించాడు. బ్రిటీష్ వారి మంచి ప్రభుత్వం కంటే, భారతీయుల స్వపరిపాలన మంచిదని అన్నాడు. ప్రాచీన వైభవం ప్రాతిపదికగా, నేటి భారతదేశ పునర్నిర్మాణం జరగాలని సూచించాడు. జాతీయ నాయకులైన లాలా లజపతిరాయ్, బాలగంగాధర తిలక్, అరవింద ఘోష్‌లు దయానందుని బోధనల వల్ల, ఉత్తేజితులయ్యారు.

భారతీయ యువకులను విద్యాధికులుగా చేయవలసిన ఆవశ్యకతను దయానందుడు గుర్తించాడు. యువకుల నైతిక, మత శ్రేయస్సు కోరేది మంచి విద్య అనీ, కుల, మత, వర్గ, భేదాలు లేకుండా అందరూ ఒకే నీడన విద్యాభ్యాసం చేయాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఆయన మరణానంతరం 'దయానంద్ - ఆంగ్లో వేదిక్ ధర్మ కర్తృత్వ సంస్థ' పాశ్చాత్య విద్యను ప్రచారం చేయడానికి ఏర్పడింది. ఆ సంస్థ దయానంద ఆంగ్లో-వేదిక్ కళాశాలను లాహోర్‌లో ప్రారంభించింది. హిందీ సాహిత్యం, హిందూ సంస్కృతి, తత్వ శాస్త్రాలు, సంస్కృతం, వేదాలు, ఆంగ్లం విద్యార్థులకు బోధింపబడ్డాయి. సాంకేతిక విద్య కూడా ప్రోత్సాహం లభించింది. పాశ్చాత్య విద్యను వ్యతిరేకించిన వారు, గురుకులాలను స్థాపించారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో, డెహ్రాడూన్‌లో ఆంగ్లో-వేదిక్ పాఠశాల, జలందర్‌లో బాలికా పాఠశాల స్థాపించబడ్డాయి. హరిద్వార్, గుజ్రాన్ వేల్, ఫరూఖాబాద్‌లలో గల విద్యాలయాలుకూడా ప్రజలలో విద్యావ్యాప్తికి కృషి చేశాయి.

దయానందుని మరణం, ఆర్యసమాజానికి తీరని లోటును కల్గించింది. 1892 లో సభ్యుల మధ్య విద్య, ఆహారపు అలవాట్ల విషయంలో విభేదాలు తలెత్తి, ఆర్యసమాజం రెండుగా చీలింది. సాంస్కృతిక పక్షానికి అభ్యుదయ భావాలు వున్నాయి. ఆధునిక విద్య, ఆహారపు అలవాట్లలో పూర్తి స్వేచ్ఛ వుండాలని ఆ పక్షం పట్టుబట్టింది. శాకాహారుల పక్షం ఛాందస భావాలు గల వర్గంగా మిగిలిపోయింది. ప్రాచీన హిందూ విద్యను, శాకాహారాన్ని సమర్థించింది.

భారతీయ సంస్కృతి, వైభవాలను ప్రజలలో చాటింది. ఆమె టుటికోరిన్, బెంగుళూర్, బెజవాడలలో చేసిన ఉపన్యాసాలు, ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. కాశీ, ఆగ్రా, బొంబాయి, లాహోర్‌లలో కూడా దివ్యజ్ఞాన సమాజ సందేశాన్ని ప్రజలకు వివరించింది. ఈ ప్రచార ఫలితంగా, దేశంలో 100 దివ్యజ్ఞాన సమాజ శాఖలు ప్రారంభింపబడ్డాయి. సమాజ సభ్యులు హిందూమత రక్షణ బాధ్యతను స్వీకరించి, క్రైస్తవ మిషనరీలను తీవ్రంగా విమర్శించారు. విద్య, దివ్యజ్ఞానం, రాజకీయాలపై అనీబిసెంట్ ఇచ్చిన ఉపన్యాసాలు "భారతదేశమా మేలుకో" (Wake up India) అనే గ్రంథ రూపంలో ప్రచురితమయ్యాయి. ప్రజలను మేల్కొల్పడానికి "కామన్ వీల్" (Common Wheel), "న్యూ ఇండియా" (New India) అనే పత్రికలను అనీబిసెంట్ ఉపయోగించుకుంది.

అనీబిసెంట్ గొప్ప విద్యావేత్త. విద్యా వ్యాప్తికి కృషిచేసి, ప్రజల ప్రశంసలను అందుకొంది. పాశ్చాత్యశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, మతం, దేశభక్తి, విద్యలో భాగంగా ఉండాలని ఆమె అభిప్రాయపడింది. ఈ లక్ష్య సాధనకు, 1898 లో బెనారస్ హిందూ కళాశాలను స్థాపించి, హిందూ మత గ్రంథాలను బోధించటానికి ఏర్పాట్లు చేసింది. ఆ కళాశాల, 1916 లో హిందూ విశ్వవిద్యాలయంగా రూపొందింది. కుల, మత, వర్గ విచక్షణ లేకుండా, అందులో విద్యార్థులకు ప్రవేశం లభించింది. హిందూ తత్వ శాస్త్రం, హిందూ సాహిత్యం, పాశ్చాత్య శాస్త్రం, సాంకేతిక, వ్యవసాయ విషయాలు అందులో బోధించారు. వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేకించి, ఆల్‌కాట్ పంచమ పాఠశాలను అనీబిసెంట్ స్థాపించారు. ఆమె ప్రోద్బలం వల్లనే, మదనపల్లి దివ్యజ్ఞాన కళాశాల ప్రారంభమైంది. విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవను గుర్తించి, 1921 లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది.

స్త్రీలకు రాజకీయ సమానత్వం ఉండాలని, అనీబిసెంట్ వాదించింది. 'ఉమన్స్ ఇండియన్ అసోసియేషన్' కు మద్దతు నిచ్చి, దాని ప్రథమ అధ్యక్షురాలుగా పనిచేసింది. సరోజినీ నాయుడుతో కలిసి, పురుషులతో సమానంగా స్త్రీలకు ఓటు హక్కు ఉండాలని కోరుతూ, వినతి పత్రాన్ని మాంటేగ్‌కు సమర్పించింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, ప్రమాణాలు చేయించింది. వితంతు వివాహాలని, విదేశీయానాన్ని, సమర్థించిరిది. కుల వ్యవస్థని, మూఢ నమ్మకాలని వ్యతిరేకించింది.

ప్రముఖ జాతీయవాదిగా అనీబిసెంట్‌కు భారతదేశంలో గుర్తింపు లభించింది. ప్రజల్లో దేశభక్తి పురిగొల్పి, వారిని జాతీయవాదులుగా మార్చింది. అయితే, ఆమె తీవ్ర జాతీయవాదానికి వ్యతిరేకి. ఐర్లండ్ హోమ్‌రూల్ ఉద్యమంతో ప్రభావితమైన ఆమె, భారతదేశంలో హోమ్‌రూల్ ఉద్యమాన్ని ప్రారంభించింది. స్వయం పాలన సాధించడానికి, జాతీయ కాంగ్రెస్‌తో సహకరించింది. తిలక్ సహాయాన్ని అర్థించింది. 'కామన్‌వీల్', 'న్యూఇండియా' పత్రికలు హోమ్‌రూల్‌ను ప్రచారం చేశాయి. విశ్వాసపాత్రులైన అరుండేల్, బి.పి. వాడియాలు, ఆమెకు సహకరించారు. ఉద్యమం తీవ్రరూపం దాల్చడం వల్ల, మద్రాస్ ప్రభుత్వం ఆమెను ఊటీలో గృహ నిర్బంధంలో వుంచింది. నిర్బంధాన్ని నిరసిస్తూ, దేశమంతటా సమావేశాలు, ఊరేగింపులు జరిగాయి. భయపడిన బ్రిటీష్ ప్రభుత్వం, ఆమెను నిర్బంధం నుండి విడుదలచేసింది. 1917 లో అనీబిసెంట్ జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షు రాలైంది. 1918 తర్వాత గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమాన్ని వ్యతిరేకించడం వల్ల, సన్నిహితులలో కొందరు ఆమెను వదలి పోవడం వల్ల, అనీబిసెంట్ తన రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయింది. 1933 లో మరణించింది.

BRAOU

ఖండించి, రామకృష్ణుడు తన ఆంతరంగిక వర్గంలో ఆంగ్ల విద్యాధికులైన యువకులను కుల ప్రమేయం లేకుండా శిష్యులనుగా చేసుకొన్నాడు. ఆ యువకులు తమ గురుదేవుని వ్యక్తిత్వం నుండి స్ఫూర్తిని పొంది, తమ జీవితాలను సమాజసేవకు, ఆధ్యాత్మిక ప్రచారానికి అంకితం చేశారు. అట్టి శిష్యులలో, వివేకానందుడుగా జగత్ప్రసిద్ధిగాంచిన నరేంద్రనాథ దత్తుడు ప్రముఖుడు.

## 6.8 వివేకానందుడు (1863 - 1902)

వివేకానందుడు ఆంగ్ల విద్యాభ్యాసం చేసిన బెంగాలీ యువకుడు. చిన్నతనంలోనే అతనిపై బ్రహ్మ సమాజ మత ప్రభావం గాఢంగా పడింది. బ్రహ్మసమాజీకునిగా అతడు, హైందవ మతంలోని కుల వ్యవస్థను, విగ్రహారాధనను, బహుదేవతారాధనను తీవ్రంగా వ్యతిరేకించాడు. జాన్ స్టూవర్ట్‌మిల్, హ్యూమ్, కెంట్, హెర్బర్ట్ స్పెన్సర్ మున్నగు పాశ్చాత్య ధార్మికుల భావాలకు ఆకర్షితుడై, వాటి ప్రభావం వల్ల, సమూల సంస్కరణ భావాలను, హేతువాదాన్ని పెంపొందించుకొన్నాడు. 1881 చివరిలో రామకృష్ణుని ప్రధాన శిష్యుడయ్యాడు. తన గురుదేవుని మానవతావాద దృక్పథాన్ని, ఆధ్యాత్మిక ప్రబోధాలను వివేకానందుడు భారతదేశంలోను, అమెరికాలోను ప్రచారం చేశాడు.

భారతదేశం నలుమూలల విస్తృతమైన పర్యటన గావించాడు. ఈ పర్యటనలో, వివేకానందుడు దేశంలో తాండవిస్తున్న దారిద్ర్యం, భావ దాస్యం వంటి బలహీనతలను, హిందూ సమాజాన్ని చిన్నాభిన్నంగావిస్తున్న విచ్ఛిన్నకర పరిస్థితులను ప్రత్యక్షంగా అవగాహన చేసుకొన్నాడు.

BRAOU

1893 లో చికాగో నగరంలో జరిగిన ప్రపంచ సర్వమత మహాసభలో పాల్గొని అనర్గళంగా వివేకానందుడు చేసిన గంభీరోపన్యాసం, పాశ్చాత్యులలో గొప్ప సంచలనాన్ని రేకెత్తించింది. మహాసభకు విచ్చేసిన మహనీయులందరిలో వివేకానందుడు మహోన్నతుడని, అత్యంత మహనీయుడని న్యూయార్క్ హెరాల్డ్ పత్రిక కొనియాడింది. అతని ఉపన్యాసం విన్న తర్వాత, భారతదేశం వంటి మహోన్నతమైన ఆధ్యాత్మిక సంపదగల దేశానికి, క్రైస్తవ మత ప్రచారకులను పంపడం ఎంతో తెలివిమాలిన పని అని కూడా, ఆ పత్రిక రాసింది. అమెరికాలో అనేక ప్రాంతాలలో రామకృష్ణ మఠం శాఖలను స్థాపించి, వివేకానందుడు అనేకమంది పాశ్చాత్య శిష్యులతో, 1897 లో భారతదేశానికి తిరిగివచ్చాడు. వెంటనే భారతీయులలో పేరుకొని ఉన్న దారిద్ర్యం, అజ్ఞానాలను పారద్రోలి, వారిలో స్వేచ్ఛా, సమానత్వాలను, కష్టించి పనిచేసే తత్వాన్ని ప్రోత్సహించి, వారిని కార్యోన్ముఖులను కావించాలని సంకల్పించాడు. ఈ మహత్కార్యాన్ని ప్రణాళికాబద్ధంగా జరిపించడానికి, అదే సంవత్సరంలో "రామకృష్ణ మిషన్"ను స్థాపించాడు. ఈ సంస్థ, నేటికీ సామాజిక, విద్యా, వైద్య రంగాలలో అనుపమానమైన సేవ చేస్తూ ఉంది.

వివేకానందుని రాతలలో, ఉపన్యాసాలలో సామాన్య మానవుడు అనుభవిస్తున్న ఆర్థిక, సామాజిక దుర్భర స్థితి స్పష్టంగా తెలుస్తుంది. లక్షలాది పీడిత ప్రజానీకం అనుభవిస్తున్న దారిద్ర్యం, అనారోగ్యం అతని మనస్సును కలచివేశాయి. ప్రజలందరిలోను పరమాత్మ స్వరూపుడు ఉన్నాడని, ప్రతి వ్యక్తిలోను మహోన్నత స్థానం పొందే శక్తి సామర్థ్యాలు నిబిడీకృతమై ఉన్నాయని వివేకానందుడు ఉద్బోధించాడు. దేశంలో వెర్రితలలు వేసి, వికృత రూపం దాల్చి ఉన్న కుల వ్యవస్థను రూపుమాపుటకు నిమ్నకులాల వారిని విద్య, సాంస్కృతిక రంగాలలో అగ్రవర్ణాల వారి స్థాయికి పెంచడం అవసరమని వివేకానందుని అభిప్రాయం. నిస్సందేహంగా అతడు, నిరుపేదల పక్షపాతి. అందువల్లనే, తను ప్రారంభించిన సేవా కార్యక్రమాలలో దిక్కుమాలినవారు, దరిద్రులు, నిరక్షరాస్యులు అయిన రైతాంగం, కార్మిక వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడింది.

## 6.10 అలీగర్ ఉద్యమం

ముస్లింల సాంస్కృతిక పునరుజ్జీవనం కొరకు, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ప్రారంభించిన ఉద్యమమే, అలీగర్ ఉద్యమం. ఆ ఉద్యమానికి అలీగర్ కేంద్ర స్థానమైనందున, దానిని అలీగర్ ఉద్యమమని అన్నారు. దేశంలోని మత, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ముస్లింలు ప్రముఖ పాత్ర నిర్వహించేట్లు చేయడమే ఈ ఉద్యమ ముఖ్యోద్దేశం. ఆ లక్ష్య సాధనకు ముస్లింలకు పాశ్చాత్య విద్య, పాశ్చాత్య నాగరికత పరిచయం చేయబడ్డాయి. మహమ్మదీయ ధర్మశాస్త్రం, చరిత్ర, సంస్కృతి బోధింపబడ్డాయి. మహమ్మదీయ ధర్మశాస్త్రం, చరిత్ర, సంస్కృతి బోధింపబడ్డాయి. పాశ్చాత్యులతో ముస్లింల స్నేహ సంబంధాలు ప్రోత్సహించబడ్డాయి.

19వ శతాబ్దంలో, మొగల్ సామ్రాజ్య పతనానంతరం, ముస్లింలు రాజకీయాధికారాన్ని కోల్పోయారు. వారి స్థానాన్ని ఆంగ్లేయులు ఆక్రమించారు. ఈ పరిణామాల వల్ల, ముస్లింలే ఎక్కువగా నష్టపోయారు. నిరాశ, నిస్పృహలకు లోనై, వారు జాతీయ స్రవంతిలో చేరలేదు. ఉన్నత వర్గానికి చెందిన ముస్లిం ప్రభువులు వ్యాపారంలోను, ఉద్యోగాలలోను హిందువులతో పోటీ పడలేదు. నూతన యుగాన్ని వారు ఉదాసీనతతో నిర్లక్ష్యం చేశారు. విధి బలీయమని వారు నమ్మారు. పర్యవసానంగా, వారు మరింత పేదవారయ్యారు. కాని, తోటి భారతీయులైన హిందువులు అధికారం, పలుకుబడి సంపాదించి, మహ్మదీయుల కంటె అన్ని రంగాలలో ముందడుగు వేయసాగారు. జ్ఞాన సముపార్జనలోను, ధనార్జనలోను హిందువులు పూర్తి ఆధిపత్యాన్ని సంపాదించారు. ఫలితంగా, హిందువులు విద్యావంతులై, నైతిక, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని సాధింపగా, మహ్మదీయులు ఆర్థిక ఇబ్బందులకు లోనై, నైతిక పతనానికి గురైనారు.

1857 తిరుగుబాటు, ముస్లింల కష్టాల్ని ద్విగుణీకృతం చేసింది. ఆ తిరుగుబాటుకు ప్రధానంగా, ముస్లింలే కారణమని బ్రిటీష్ పాలకులు భావించి, ముస్లిం వ్యతిరేక విధానాన్ని అనుసరించారు. అందువల్ల, ముస్లింలలో బ్రిటీష్ వ్యతిరేక భావాలు రగుల్కొన్నాయి. సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ (1817-1898) ఆంగ్లేయులకు ముస్లింలపట్ల గల ఈ అనుమానం, వారి భవిష్యత్తును దారుణంగా దెబ్బతీయగలదని భావించి, అనుమాన నివృత్తికి తీవ్రంగా కృషిచేశాడు. ఆయన, 1860-61 లో "విధేయులైన భారతీయ మహమ్మదీయులు" (The Loyal Mohammedans of India), 1863 లో "తిరుగుబాటుకు కారణాలు" (The Causes of the Indian Mutiny) అను రెండు వ్యాసాలు ప్రచురించాడు. మొదటి వ్యాసంలో, ముస్లింలు ఆంగ్ల ప్రభుత్వంపట్ల విధేయులనియు, విశ్వాసపాత్రులనియు, ఆంగ్లేయులు తప్పక మహమ్మదీయులని విశ్వసించవలసిన అవసరం ఉన్నదని తెలియజేశాడు. రెండవ వ్యాసంలో, 1857 తిరుగుబాటుకు ముస్లింలు ప్రధాన కారణం అన్న అభియోగాన్ని ఖండించి, వేరే కారణాలను చూపించాడు. 1858-69 మధ్య అహ్మద్‌ఖాన్ మహమ్మదీయులు, ఆంగ్లేయుల మధ్య స్నేహ సంబంధాలను పునరుద్ధరించడానికి కృషి చేశాడు. మహమ్మదీయులలో పాశ్చాత్య భావాలు పెంపొందించడానికి అనేక విధాల శ్రమించాడు. బైబిల్‌ను ముస్లింలు పఠించాలని, ఖురాన్, బైబిల్ మధ్య, వ్యత్యాసం లేదనే సత్యాన్ని ముస్లింలు గ్రహించాలని, అహ్మద్‌ఖాన్ అన్నాడు. క్రైస్తవులు, ముస్లింల మధ్య విందులు, వినోదాలను ప్రోత్సహించాడు. ఆంగ్ల పాఠశాలలను స్థాపించి, ముస్లింలు ఆంగ్ల విద్యను అభ్యసించేటట్లు చేశాడు. ప్రజలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుటకు, ఉర్దూ సాహిత్యాన్ని అభివృద్ధి చేయుటకు, వ్యవసాయ పద్ధతులను మెరుగు పరచడానికి, ఘాజీపూర్‌లో "శాస్త్రీయ సంస్థ"

నీతిబద్ధమైన జీవిత విధానాన్ని అహ్మద్‌ఖాన్ బోధించాడు. పాత పద్ధతులని, సాంప్రదాయాలని గుడ్డిగా అనుసరించడం మంచిది కాదన్నాడు. అవి, ఇస్లాంకు వ్యతిరేకమని, అందువల్ల, వాటిని సంస్కరించాలన్నాడు. పాత సంప్రదాయాలను నమ్మిన ఫలితంగా, ముస్లింలు పతనమయ్యారని చెప్పి, పాత ఆచారాలని సంస్కరించండి అనీ, ఆధునిక జీవన పద్ధతులని అనుసరించండి అనీ ముస్లింలను కోరాడు. మహమ్మదీయుల్లో, పాశ్చాత్య నాగరికతా వ్యతిరేకభావాన్ని తీవ్రంగా నిరసించాడు. మత యుద్ధంలో చిక్కిన సైనికులని బానిసలుగా చేసే పద్ధతిని ఇస్లాం మతం, అనుమతించదని ప్రకటించాడు. కాని, బహు భార్యాత్వాన్ని, విడాకులను, పరదా పద్ధతిని సమర్ధించాడు.

అహ్మద్ ఖాన్ భారతదేశంలోగల ముస్లింల రాజకీయ ప్రయోజనాలని పరిరక్షించడానికి కృషి చేశాడు. స్వతంత్రం వచ్చిన తర్వాత, అధిక సంఖ్యాకులైన హిందువులు, అల్ప సంఖ్యాకులైన ముస్లింలను నిర్లక్ష్యం చేస్తారనే భయాన్ని వ్యక్తం చేశాడు. మత, కుల వైషమ్యాలు ఉన్నంత కాలం ఎన్నికల విధానం, అర్థరహితమని, ప్రజా ప్రభుత్వం నిర్దుష్టమైన ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించదని భావించాడు. అందువల్ల, అహ్మద్ ఖాన్, అతని అనుచరులు ప్రజాస్వామ్య, పార్లమెంటరీ వ్యవస్థను అభిలషించే జాతీయ కాంగ్రెస్‌ను ప్రతిఘటించారు. పోటీ పరీక్షల పద్ధతిని వ్యతిరేకించారు.

కాలక్రమంగా, ఆంగ్లేయుల పట్ల ముస్లింల వైఖరి మారింది. ఇల్బర్ట్ బిల్లు ఉద్యమం తర్వాత, ముస్లింలు బ్రిటీష్ ప్రభుత్వానికి మరింత సన్నిహితులయ్యారు. లిట్టన్ ప్రాంతీయ భాషా పత్రికల చట్టాన్ని, ఇల్బర్ట్ బిల్లును, బెంగాల్ విభజనను సమర్ధించారు. వారి రాజకీయ ప్రయోజనాలను రక్షించుకోడానికి, 1883 లో 'మహమ్మదీయ రాజకీయ సంఘం' (Muhammadan Political Association) ఏర్పడింది. 1893 లో ఆలీగర్ కళాశాల ప్రథమ ప్రధానోపాధ్యాయుడు (Principal) థియోడార్ బెక్ ప్రోత్సాహంతో, అలీగర్ నాయకులు "మహమ్మదీయ రక్షణ సమితి" (Muhammodan Anglo-Oriental Defense Association) ని ఆలీగర్ కేంద్రంగా స్థాపించారు. వారే, 1906 లో జాతీయ కాంగ్రెస్‌కు పోటీగా 'ముస్లిం లీగ్' ను స్థాపించారు. ఈ లీగ్, బ్రిటీష్ ప్రభుత్వం పట్ల విధేయత ప్రకటించి, ప్రభుత్వ విధానాలను సమర్ధిస్తూ, ముస్లింల రాజకీయ ప్రయోజనాలను కాపాడే బాధ్యత స్వీకరించింది.

ఆలీగర్ ఉద్యమం, సయ్యద్ అహ్మద్‌ఖాన్ నేతృత్వంలో పటిష్టమైన శక్తిగా రూపొంది, ఇస్లాంను ఒక సజీవ మతంగా చేసింది. ముస్లిం సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ రథ సారథిగా అహ్మద్ ఖాన్‌ను పేర్కొనవచ్చు. అతని ఉద్యమం వల్ల, మధ్య తరగతి భారతీయ ముస్లింలలో చైతన్యం కలిగింది. వారిలో, సమైక్యత పెంపొందింది. 1888 పూర్వం, అహ్మద్‌ఖాన్ ప్రసంగాలలో మత తత్వ ధోరణి కన్పించదు. అయితే, ఆ సంవత్సరం మార్చ్ నెలలో, మీరట్‌లో చేసిన ఉపన్యాసంలో హిందువులు, ముస్లింలు రెండు విభిన్న జాతులవారని అన్నాడు. ఈ సిద్ధాంతం, ముస్లిం వేర్పాటు వాద శక్తులను రెచ్చగొట్టి, దేశ విభజనకు దారితీసింది.

## 6.11 దేవబంద్ పాఠశాల

సాంప్రదాయ విద్యాభిమానులైన ముస్లిం మత బోధకులు (Ulema), జాతీయతా భావాలుగల ముస్లిం దేశభక్తులు, సయ్యద్ అహ్మద్‌ఖాన్ అభిప్రాయాలతో ఏకీభవించలేదు. ముస్లిం ప్రజలలో, ఉలేమాకు గణనీయమైన పలుకుబడి వుంది. 1857 తిరుగుబాటుకి పూర్వంనుండే వారు, ముస్లిం రాజకీయాలలో ఆసక్తిని ప్రదర్శించారు. మొగల్ సామ్రాజ్య పతనం, బ్రిటీష్ వారి అధికార విస్తరణ

హిందూ కుటుంబాల మధ్య నివసించడం వల్ల హిందూ ఆచారాల ప్రభావం, పార్సీల జీవిత విధానంపై పడింది. ఫలితంగా, బాల్య వివాహాలు, బహు భార్యాత్వం, పరదా పద్ధతి వారిలో కూడా వ్యాపించాయి. హిందూ పండుగలను, దైవారాధనను అనుసరించడానికి వారు సిద్ధమయ్యారు. వారిలో, పౌరోహిత్యం వారసత్వంగా ఒకే కుటుంబంలో వుండేది. మత, సాంఘిక సమస్యలను హిందూ పద్ధతుల ప్రకారం, పంచాయతీ పరిష్కరించేది. 19వ శతాబ్దారంభంలో, పార్సీలలో అజ్ఞానం, అవిద్య అధికం. కాని, వర్తక, వాణిజ్యాలందు వారు శ్రద్ధ వహించి, ఐశ్వర్యవంతులై హిందూ, ముస్లింల ఆదరాభిమానాలకు పాత్రులయ్యారు.

బెంగాల్‌లో ప్రారంభమైన పునరుజ్జీవనోద్యమం, పశ్చిమ భారతంలో, మొదట పార్సీలను ప్రభావితం చేసింది. క్రమంగా, బొంబాయిలోని ఎలిఫిన్‌స్టన్ కళాశాలలో విద్య నభ్యసించిన పార్సీల సంఖ్య పెరిగింది. విద్యా రంగంలో వారు, పాఠశాలలను స్థాపించారు. పార్సీ బాలబాలికల నిమిత్తం 1849 లో ఒక పాఠశాల ప్రారంభించబడింది. 1858 లో, పార్సీ బాలికా పాఠశాల సంఘం ఒకటి ఏర్పడింది. పార్సీలపై కుల పంచాయతీ అధికారం, క్రమంగా కోల్పోయింది. అందువల్ల, పార్సీల సాంఘిక ఆచారాల ఆధునీకరణ ఆవశ్యకమైంది. మతాన్ని, సమాజాన్ని సంస్కరించేటందుకు ఎలిఫిన్‌స్టన్ కళాశాలలో విద్యార్జన చేసిన కొంతమంది యువకులు, ధనం, పలుకుబడి గల పార్సీలతో కలిసి, 1851 లో "రెహ్నుమాయి మజ్ దయస్‌నన్ సభ" (Rahnumai Mazdayasnan Sabha) అనే మత సంస్కరణ సంఘాన్ని స్థాపించారు. నౌరోజీ ఫర్‌దొంజి వారికి నాయకత్వం వహించాడు. పార్సీల సామాజిక స్థాయి పెంచడానికి జొరాస్ట్రియన్ మత ప్రాచీన పవిత్రత పునరుద్ధరించడానికి, ఆ సంఘం ఏర్పడింది. ఆ లక్ష్యసాధనకు దాదాభాయ్ నౌరోజీ, జె. బి. వాచా, యస్. యస్. బంగాలీ, నౌరోజీ ఫర్‌దొంజి కృషిచేశారు. సర్ దిన్‌షా మనొక్‌జి పెటిట్ ధర్మ సంస్థలను, ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాడు. సంస్కరణలను ప్రోత్సహించడానికి, 1851 లో 'స్త్రీబోధ్', 'రస్ట్‌గఫ్తర్' పత్రికలు ప్రారంభించబడ్డాయి. అవి, ప్రజాభిప్రాయాన్ని మలచగల ప్రచార సాధనాలుగా పార్సీ నాయకులకు తోడ్పడ్డాయి. ప్రసంగాలు, బహిరంగ సభలు, సారస్వతం ద్వారా, తమ సంస్కరణ ప్రతిపాదనలను ప్రజల ముందుంచి, వారిని జాగృతం చేశారు. ఆరంభంలో, సనాతనులు వారి కార్యక్రమాలను వ్యతిరేకించారు. అయినప్పటికీ, వారు ధైర్యాన్ని, పట్టుదలను విడవక, అద్భుత విజయాలు సాధించారు. దాదాభాయ్ నౌరోజీ, సొరాబ్‌జి షపూర్‌జి బంగాలీలు 'వితంతు వివాహ సంఘం' (Widow Marriage Association) స్థాపనకు తోడ్పడ్డారు. 1865 లో ప్రభుత్వం చేసిన 'ప్రత్యేక పార్సీ వివాహ, విడాకుల చట్టం (Special Parsi Marriage and Divorce Act) పార్సీలు సాధించిన విజయాలలో అత్యున్నతమైంది. ఆ శాసనం, పార్సీలలో ఇద్దరు భార్యలను పెండ్లాడే పద్ధతిని నిషేధించి, చట్టపరమైన రక్షణ కల్పించింది. పార్సీ స్త్రీల విమోచనోద్యమానికి, ఆ చట్టం బలాన్నిచ్చింది.

ఖర్‌షెడ్‌జి రుస్తుంజీ కామా సంపన్నుడు. ఆయన ఐరోపా దేశాలలో పర్యటించి, పార్సీమత మూల గ్రంథాలను పరిశీలించాడు. తిరిగివచ్చి, తన మత గ్రంథాలను పాశ్చాత్య పద్ధతుల ద్వారా బోధించాడు. కొత్తగా పురోహితులకు మత గ్రంథాలలో శిక్షణ ఇప్పించాడు. వారు విద్యావంతులై, పార్సీ సమాజానికి నాయకత్వం, వహించి మూఢ నమ్మకాలు శాస్త్ర సమ్మతం కావని తెలియజేశారు.

కాలక్రమేణా, పార్సీ సమాజం గణనీయమైన పరివర్తన పొందింది. పార్సీ స్త్రీలు పూర్తి స్వేచ్ఛను పొందారు. ఇంగ్లీష్ వేష భాషలను, సభ్యతను అలవరచుకొన్నారు. స్త్రీలు, పురుషులు కలసి; భోజనాలు చేయడానికి అనుమతి లభించింది. ఐరోపా దేశస్థులతో వైవాహిక సంబంధాలు ఏర్పర్చుకొన్నారు. సంపన్న వంశానికి చెందిన ఒక పార్సీ, ఫ్రెంచ్ స్త్రీని భార్యగా స్వీకరించాడు. మలబారీ స్థాపించిన 'సేవాసదన్' స్త్రీలకు, పిల్లలకు సమాజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించింది.

దిగజారుతున్న సిక్కుల దయనీయ స్థితి, పెషావర్ నివాసి భాయి దయాళ్‌ను కలచివేసింది. అతడు, సిక్కు సమాజంలో వేళ్ళూనిన సిక్కు మత వ్యతిరేక ఆచారాలను ప్రక్షాళన చేయడానికి సంకల్పించాడు. రావల్పిండికి మకాం మార్చి, హిందూ మతం నిషేధించిన చైత్ర మాసంలో వివాహాలు జరిపించే ఆచారాన్ని, 1808 లో భేరావద్ద బహిరంగంగా అధిక్షేపించి, తన వివాహాన్ని చైత్ర మాసంలోనే సిక్కుల ఆనంద వివాహ పద్ధతి ప్రకారం జరిగేట్లు చేశాడు. అతని చర్యను వ్యతిరేకిస్తూ, తుఫాను బయలు దేరింది. ఈ పరిణామానికి భయపడక, విగ్రహారాధనను, కర్మకాండను విడిచిపెట్టమనీ, నిరాకారుడైన భగవంతుని మాత్రమే సేవించండని, భాయి దయాళ్ సిక్కులకు విజ్ఞప్తి చేశాడు. ఛాందస వర్గాలు ఆయనను, సంఘ బహిష్కరణకు గురిచేశాయి. అతని పక్షం వారు 'ధన్ నిరంకార్' (Dhann Nirankar) అనే మాటలను ఉచ్చరించే వారు. అందుకే, వారిని నిరంకారులన్నారు. వారి ఉద్యమం, నిరంకారీ ఉద్యమంగా గుర్తించబడింది.

భాయి దయాళ్ మరణానంతరం, అతని కుమారుడు బాబా దర్బారాసింగ్ 1855 లో నిరంకారీ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. శిక్కు గురువులు కోరినట్లుగా, సిక్కు సమాజాన్ని బ్రాహ్మణుల ప్రాబల్యంనుండి రక్షించడానికి ప్రయత్నించాడు. ఆనంద వివాహ పద్ధతి, ప్రజలు ఆదరించేట్లు చేయ సంకల్పించాడు. ఈ సందర్భంగా, పంజాబ్‌లో విస్తృతంగా పర్యటించి, వేలాది సిక్కుల ఆదరాభిమానాలకు పాత్రుడయ్యాడు. 1861 లో ఆనంద పద్ధతి ప్రకారం, వివాహం జరిపించాడు. ఆ కార్య క్రమాన్ని కొనసాగించడానికి, సలహాదార్లను నియమించాడు. నిరంకారుల ఒత్తిడి వల్ల, కేంద్ర శాసనసభ నాభా మహారాజు కుమారుడు తిక్కారి ప్రుధమన్ సింగ్ ప్రవేశ పెట్టిన బిల్లును ఆమోదించి, 1909 లో 'ఆనంద్ వివాహ శాసనం' చేసింది.

నిరంకారీ శిక్కులు గురునానక్, గురుగోవింద సింగ్ బోధనలను తు.చ. తప్పకుండా అమలు చేశారు. వారు, ఉదార దృక్పథాన్ని అవలంబించారు. ఆడంబరాలు లేని వివాహాలు ప్రోత్సహించారు. వారి కార్యకలాపాలు, పంజాబ్‌లో నామ్‌ధారి, అకాలీ ఉద్యమాల ఆవిర్భావానికి దారితీశాయి.

లూధియానా జిల్లా నివాసి భాయి రామ్‌సింగ్ ప్రదర్శించిన శ్రద్ధాసక్తుల ఫలితంగా, 'నామధారి' ఉద్యమం ఆవిర్భవించింది. దర్బరాసింగ్ నిరంకారి బోధనలు, ఆయనను ప్రభావితుణ్ని చేశాయి. శిక్కు గురువుల బోధనలందు ఆయనకు గుడ్డి నమ్మకం. అందువల్ల, శిక్కులు అధిక సంఖ్యలో ఆయన మార్గాన్ని అనుసరించారు. భాయి రామ్‌సింగ్, ఆయన శిష్యగణం, దేవుని పవిత్ర నామాన్ని వల్లించేవారు. అందుకే, వారు నామధారులుగా ప్రసిద్ధి గాంచారు.

భాయి రామ్‌సింగ్ శిక్కు సమాజం లోని వర్ణ బేధాలను వ్యతిరేకించాడు. కులాంతర వివాహాలను, వితంత వివాహాలను సమర్ధించాడు. వరశుల్కం, శిశు హత్యలు, విగ్రహారాధన మొదలైన దురాచారాలకు వ్యతిరేకి. మత్తు పదార్థాల వాడకాన్ని, మధుపానాన్ని విసర్జించండి అని తన అనుచరులను శాసించాడు. ఎల్లప్పుడూ సత్యాన్నే పలుకుతూ, పరిశుభ్రంగా ఉండమని కూడా వారిని కోరాడు. వివాహ సమయాలలో విలువైన బట్టలను, నగలను ధరించ వద్దని, ఆనంద వివాహ పద్ధతి ప్రకారం వివాహాలు జరిపించండని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

1849 లో బ్రిటీష్ వారు పంజాబ్‌ను ఆక్రమించారు. అప్పటినుండి, నామధారులలో బ్రిటీష్ వ్యతిరేక భావం క్రమంగా బలపడింది. 1862 నాటికి, నామధారి ఉద్యమానికి సిక్కు ప్రజల ఆదరణ లభించింది. కాని, రామ్ సింగ్, అతని అనుచరుల ఆశయాలను బ్రిటీష్ ప్రభుత్వం అనుమానించి

BRAOU

బారినుండి గురుద్వారాలను రక్షించడం; 3. సిక్కు సమాజాభివృద్ధికి కృషిచేయడం. 1920 లో సిరోమణి గురుద్వార ప్రభంధక్ కమిటీ (S.G.P.C.), గురుద్వారాల నిర్వహణకై ఏర్పడింది. గురుద్వారాల నిర్వహణను మహంతుల నుండి తప్పించడానికి అకాలీ దళ్ ఉద్యమాలను నడిపింది. స్వర్ణ దేవాలయ తాళాలపై, మొదట ఉద్యమం ఆరంభమై విజయవంతమైంది. అయితే, స్వప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే పాత పురోహితులు కొంతమంది కోపోద్రిక్తులై, ప్రభుత్వ యంత్రాంగం అండదండలతో, 130 అకాలీ కార్యకర్తలు అమానుషంగా హత్య చేశారు. ఈ సంఘటన వల్ల, సిక్కు మత సంస్కరణోద్యమం తీవ్రరూపం దాల్చింది. చివరకు, 1925లో పంజాబ్ శాసనసభ గురుద్వార శాసనం (Gurdwara Act) చేసి యస్. జి. పి. సి. కి గురుద్వారాల మేనేజ్‌మెంట్‌ను అప్పగించింది. కాని, ప్రభుత్వం అకాలీదళ్‌ను చట్టవ్యతిరేక సంస్థగా ప్రకటించింది.

మత ఉద్యమంగా ప్రారంభమైన గురుద్వారా ఉద్యమం, బ్రిటీష్ ప్రభుత్వ విధానాల వల్ల రాజకీయ ఉద్యమంగా మారింది. ప్రధానంగా, మధ్యతరగతి వర్గాలు, ఆ ఉద్యమానికి అండగా నిలబడ్డారు. 1920 నాటికే, కాంగ్రెస్ - అకాలీదళ్‌లకు బ్రిటీష్ ప్రభుత్వం శత్రువుగా తయారైంది. సిరోమణి అకాలీదళ్, సిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ, గాంధీజీ సహాయనిరాకరణోద్యమం, 1930 శాసనోల్లంఘనోద్యమాలలో పాల్గొన్నాయి. జాతీయ కాంగ్రెస్, అకాలీదళ్ నాయకుల మధ్య, మైత్రి సంబంధాలు 1935 వరకూ కొనసాగాయి. ఆ తర్వాత, అకాలీదళ్ వైఖరి మారింది.

సాంఘిక, మత సంస్కరణోద్యమాలు ప్రజలలో పెరుగుతున్న చైతన్యానికి నిదర్శనాలు సంస్కరణవాదులను సాంఘిక న్యాయం, సమానత్వం, మానవత్వం, నైతిక విలువలు మొదలైనవి ఉత్తేజపరచాయి. సనాతనుల అండదండలతో సమాజంలో మతం ముసుగులో పాతుకుపోయిన ఆచారాలను, విశ్వాసాలను వ్యతిరేకిస్తూ, వాటి నిర్మూలనకై సంస్కరణవాదులు ఉద్యమాలను నడిపారు. వారి సంఖ్య స్వల్పం. అయితే, వారు చేపట్టిన అభ్యుదయ, నిర్మాణాత్మక కార్యక్రమాలను అధిక సంఖ్యాకులైన ఛాందసులు నిరోధించ లేకపోయాయి. పరాయి ప్రభుత్వం సంస్కరణ ఉద్యమాల పట్ల తగినంత శ్రద్ధ కనబరచలేదు. అభ్యుదయకాముకుల వత్తిడివల్లనే, ప్రభుత్వం, కొన్ని సాంఘిక దురాచారాలను నిషేధిస్తూ, తాపీగా శాసనాలు చేసింది. 19వ శతాబ్దంలో ప్రభుత్వ శాసనాలు ఉన్నత కులాల్లో ప్రబలంగా వున్న దురాచారాలను మాత్రమే నిర్మూలించాయి. నిమ్నకులాల ఉద్ధరణకై చేపట్టిన ఉద్యమాలు, 20 వ శతాబ్దంలో ప్రగతి సాధించాయి. ఈ శతాబ్దం లోనే సాంఘిక, మత సంస్కరణ జాతీయోద్యమంలో అంతర్భాగమైంది. నాటినుండి, సంస్కరణ ఉద్యమం ఊపందుకున్నది. అస్పృశ్యత, మద్యపానం అనే సాంఘిక సమస్యలు, జాతీయ కాంగ్రెస్ ఉద్యమంలో ప్రధాన అంశాలయ్యాయి. వాటిని నిషేధిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకొన్నాయి.

బెంగాల్, బొంబాయి, మద్రాస్ రాష్ట్రాలలో బ్రహ్మసమాజం, ప్రార్థనాసమాజాలకు, పంజాబ్, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలో ఆర్యసమాజానికి ప్రజల ఆదరణ లభించింది. బ్రహ్మసమాజం, ప్రార్థనా సమాజాలు పట్టణాలలో నివసిస్తున్న విద్యాధికులను, అధికంగా ఆకర్షించాయి. అయితే, ఆర్య సమాజం, రామకృష్ణ మిషన్‌లు అక్షరాస్యులను, నిరక్షరాస్యులను ఆకర్షించి, పల్లె ప్రాంతాలకు కూడా వ్యాపించాయి. హేతువాద ఉద్యమాల కంటె అధికంగా, మత పునరుద్ధరణ ఉద్యమాలకు ఉత్తర భారతంలో సామాన్య ప్రజల నుండి సానుభూతి, సహకారాలు లభించాయని చెప్పవచ్చు.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. బ్రహ్మసమాజం సూత్రాలను రాయండి.

2. ప్రార్థనా సమాజ్ నాయకులెవరు? దాని ఆశయాలేమిటి?

3. పండిత రమాబాయ్ మహిళాభ్యుదయానికై చేసిన కృషిని వివరించండి.

4. సంఘ సంస్కరణ రంగంలో జ్యోతిబా ఫూలే కృషిని గురించి తెలియజేయండి.

5. వివేకానందుని బోధనల సారాంశం ఏమిటి?

6. రామకృష్ణ మఠం లక్ష్యాలు, దాని కార్యక్రమాలను చర్చించండి.

7. రామస్వామి నాయకర్ 'ఆత్మగౌరవ' ఉద్యమం గురించి క్లుప్తంగా రాయండి.

8. సంఘ సంస్కర్తగా అనీబిసెంట్ చేసిన సేవ ఎట్టిది?

9. దేవబంద్ పాఠశాల గురించి వివరంగా తెలపండి.

## 6.16 ఉపయుక్త గ్రంథాలు


Chopra, P.N, Ravindran T.K, Subrahmanian N. : **History of South India. Vol.III.**

Datta, K. K. : **A Social History of Modern India.**

Desai, A.R. : **Social Background of Indian Nationalism**

Farquhar J.N. : **Modern Religious Movements in India.**

Heimsath , Charles H. : **Indian Nationalism and Hindu Social Reform**

Irschick, Engene F. : **Politics and Social Conflict in South India. The Non-Brahman Movement and Tamil Separatism, 1916 -1929.**

Majumdar , R.C. (Ed) : **The History and Culture of the Indian People, Vol. X. British Paramountcy and Indian Renaissance, Part. II.**

Natarajan S. : **A Century of Social Reform in India.**

O' Malley, L.S.S (Ed) : **Modern India and The West.**


BRAOU

# భాగం-7 : వార్తాపత్రికలు : ప్రగతి

విషయక్రమం


7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 వార్తాపత్రికల స్థాపన : ప్రగతి

7.2.1 బెంగాల్ ప్రెసిడెన్సీ

7.2.2 బొంబాయి ప్రెసిడెన్సీ

7.2.3 మద్రాస్ ప్రెసిడెన్సీ

7.2.4 ఉత్తర భారతదేశం

7.3 ఆంగ్లో ఇండియన్ పత్రికలు

7.3.1 స్వదేశీ పత్రికలు

7.3.2 తెలుగు పత్రికలు

7.3.3 పారశీక - ఉర్దూ పత్రికలు

7.3.4 విప్లవ పత్రికలు

7.4 వార్తాపత్రికల ప్రభావం

7.5 ప్రభుత్వ నిర్బంధాలు

7.6 నూతన వాఙ్మయం

7.7 జాతీయతా వ్యాప్తి

7.8 సంగ్రహంగా

7.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

7.10 ఉపయుక్త గ్రంథాలు


## 7.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడంవల్ల, ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి

1. భారతదేశంలో వార్తాపత్రికలు స్థాపించడానికి దారితీసిన పరిస్థితులను వివరించగలగాలి.

B R A O U

## 7.2 వార్తాపత్రికల స్థాపన : ప్రగతి

భారతదేశంలో 18వ శతాబ్దంలో, పత్రికా రచన ఆరంభమైంది. ప్రజలను చైతన్యవంతులుగా జేసి, వారిలో జాతీయాభిమానాన్ని కలిగించడంలో పత్రికలు, అద్వితీయమైన పాత్ర నిర్వహించాయి. విభిన్న జాతులతో కూడిన భారతదేశపు ప్రజలలో సమైక్య భావాన్ని పెంపొందించి, యావద్భారతీయ సమైక్యతకు పత్రికలు తోడ్పడ్డాయి. మధ్యయుగంలో ముస్లింల పాలనా కాలంలో "అక్బరాత్" అను పేరుతో వెలువడే వార్తాపత్రికలను, "వాఖ్యెనవీస్" అనే ఉద్యోగులు నిర్వహించేవారు. వీరు, వివిధ ప్రాంతాలనుండి వార్తలు సేకరించి, రాజుకు పంపేవారు. క్రొన్నిఫ్వార్లు, రాజాజ్ఞలను కూడా వీటి ద్వారా జారీ చేయడం జరిగేది. 18వ శతాబ్దంలో, ఆధునిక పత్రికా రచన కృషికి తొలి రూపకల్పన చేయడం జరిగింది. భారతదేశంలో, మొదట్లో వీటిని అధికారేతర బ్రిటిష్‌వారు ప్రారంభించారు. ఇవి, ప్రభుత్వానికనుకూలమైన అంశాలను ప్రచురించేవి. 1780 లో కలకత్తా, మద్రాస్, బొంబాయిల నుండి కొన్ని పత్రికలు వెలువడ్డాయి. ఇవి ప్రభుత్వ విధానాలను, ప్రభుత్వాధికారులను విమర్శించేవిగా ఉండటంవల్ల, వీటిపై అనేక నిర్బంధాలు విధించారు. కాని, పత్రికా రచయితలు ఏ మాత్రం భయపడక, పత్రికా స్వేచ్ఛ ప్రాథమిక హక్కులలో అతి ముఖ్యమైందని వాదించారు. తమకు పత్రికా స్వేచ్ఛ కలిగించాలని పోరాడారు. ఈ విధంగా జరిగిన ఘర్షణలమధ్య భారతదేశంలోని వార్తాపత్రికలు, తమ తొలి రూపు రేఖలను దిద్దుకొన్నాయి. భారతదేశంలో పత్రికారచన, మొదట్లో బెంగాల్ రాష్ట్రంలో ఆరంభమైంది. ఆ తర్వాత బొంబాయి, మద్రాస్, ఉత్తర భారత దేశమందలి వివిధ ప్రాంతాల్లో పత్రికలు వెలువడ్డాయి.

స్వదేశీ భాషలలో వెలువడ్డ పత్రికలు, ఉదార రాజకీయ భావాలను మానవ హక్కులను, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను చర్చిస్తూ వాటిపై గల వాదోపవాదాలను ప్రచురిస్తూ, ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగించాయి. ఈ పత్రికలు, ప్రపంచమందలి వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఆర్థిక, సామాజిక ప్రగతిని తెలియజేశాయి. అట్టి ప్రగతిని సాధించడంలో ఆయా దేశాల ప్రజలు చేసిన కృషిని విడమరచి చెప్పాయి. ఆ కాలంలో, వివిధ దేశాల్లో ఏర్పడిన సామాజిక వికాసం, దాని ప్రగతిని వర్ణించాయి. అది ఎట్లు సాధించబడిందో పత్రికల్లో వివరించారు. ఆ మార్పులనే, ఇతర పరిస్థితులకన్వయించి, జరుగబొయ్యే ప్రగతి, పరిణామాలను వారు సుదీర్ఘంగా పత్రికల్లో చర్చించారు. దానివల్ల, సమైక్యత, జాతీయత, మానవత వంటి ఉన్నత భావాలు విస్తరించాయి. సాంఘిక ప్రగతి, సామాజికాభివృద్ధికి అవసరమైన మార్గాలను గురించి చర్చించడంవల్ల ప్రజలు, ఈ రంగాల్లో ముందంజ వేశారు. సాంఘిక ప్రగతి, ఆర్థికాభివృద్ధితోబాటు, వైజ్ఞానిక, శాస్త్రీయ ప్రగతిని కూడా పత్రికలు ప్రచురించాయి. ఈ విధంగా, సాంఘిక, సామాజిక, ఆర్థికాభివృద్ధితోబాటు, శాస్త్రీయ పరిజ్ఞానం మానవతా వికాసం, జాతీయత, దేశభక్తి, సామాజిక స్ఫూర్తి, త్యాగదీక్ష వంటి మహదాశయాలు సృష్టికి, వార్తాపత్రికలు మూలమయ్యాయి.

### 7.2.1 బెంగాల్ ప్రెసిడెన్సి

బెంగాల్‌లో వార్తాపత్రికలు, 1818 లో ఆరంభమయ్యాయి. కలకత్తా సమీపానగల సిరాంపూర్‌లో క్రైస్తవ మిషనరీలు "దిగ్దర్శన" మనే మాసపత్రికను, "సమాచార దర్పన" మనే బెంగాలీ పత్రికలను స్థాపించారు. ఈ పత్రికలు బెంగాలీ భాషలో వెలువడ్డాయి. ఈ పత్రికల్లో మత, సాంఘిక సంస్కరణల ఆవశ్యకతను తెలియజేస్తూ, పాశ్చాత్య విజ్ఞాన వ్యాప్తికి కృషి చేశారు. వీరి ప్రధాన ఉద్దేశం, క్రైస్తవ

ఆర్థిక వ్యవహారాలు పరిపాలనా సంబంధిత విషయాలను గూర్చి వ్యాఖ్యానాలు రాసి, ప్రజల్లో నూతన చైతన్యం జిజ్ఞాసను కలిగించాయి. పత్రికా సంపాదకీయాలు, రచనలు ఆనాటి ప్రజాభిప్రాయాన్ని తెలిపే సాధనాలుగా ఉపయోగపడ్డాయి. బెంగాల్ రాష్ట్రం ఈ దిశలో అగ్రగామిగా నిలిచింది.

## 7.2.2 బొంబాయి ప్రెసిడెన్సీ

మొదట్లో, బొంబాయి రాష్ట్రంలో పత్రికా ప్రచురణ అంత చురుకుగా సాగలేదు. అయినప్పటికీ, 1822 నుంచి, ఈ రంగాలలో కొంత పురోగతి కలిగింది. 1822 సంవత్సరంలో బొంబాయి రాష్ట్రంలో అనేక పత్రికలు వెలువడ్డాయి. పారశీక ప్రముఖులు కూడా ముందుకువచ్చి, గుజరాతి భాషలో 5 పత్రికలు ప్రారంభించారు. దాదాభాయి నౌరోజి నాయకత్వంలో, "రస్తగఫ్తర్" అనే గుజరాతి పత్రిక వెలువడింది. 1832 లో, బాలశాస్త్రీ జంభేకర్ "బొంబాయి దర్పణం" అనే పత్రికను, మరాఠి భాషలో ఆరంభించాడు. శాస్త్రిగారు తన పత్రికలో ఆంగ్ల సారస్వత విశిష్టతను గూర్చి రాయడంతోబాటు, ప్రజల సంక్షేమానికి, సౌభాగ్యానికి సంబంధించిన విషయాలను చర్చించి, వాటి ప్రాధాన్యతను చర్చించాడు 1840 సంవత్సరం వరకు కొనసాగిన ఈ పత్రికా ప్రచురణ, ఆ సంవత్సరం ఆగిపోయింది. కార్య దీక్ష, పట్టుదల గల బాలశాస్త్రి అదే సంవత్సరంలో "దిగ్దర్శని" అనే మాసపత్రికను ఆరంభించి, కొంత కాలం నడిపించాడు. అతని సహచరుడైన భాల్ మహాజన్ "ప్రభాకర్" అను పత్రికను స్థాపించాడు. 1842 లో క్రైస్తవ మిషనరీలు 'జ్ఞానోదయం' అనే పత్రికను ప్రారంభించారు. 1848లో పూనా నగరం నుండి "జ్ఞానప్రకాశిక" అనే తొలి మరాఠి పత్రిక వెలువడింది. తిలక్ పూనా నుండి "మరాఠీ" "కేసరి" అనే పత్రికలు ప్రారంభించి, స్వపరిపాలనా ఉద్యమాన్ని, దాని కార్యక్రమాలను వెలువరించాడు. ఈ విధంగా, ప్రాంతీయ భాషల్లో వెలువడ్డ వార్తాపత్రికలు ప్రజల విజ్ఞానాభివృద్ధికి తోడ్పడ్డాయి. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే విశేషాలను తెలుపడమేగాక, ప్రాపంచిక, ఆధ్యాత్మిక విషయాలను కూడా పత్రికల్లో ప్రచురించారు. సాంఘిక దురాచారాలను, మూఢ సాంప్రదాయాలను విమర్శిస్తూ, పత్రికలు ప్రజల్లో విజ్ఞానాభివృద్ధికి తోడ్పడ్డాయి. వివిధ ప్రాంతాల్లో జరిగే విశేషాలను తెలుసుకోవడమేగాక, జాతీయతా భావాల అభివృద్ధి తార్కిక దృష్టి, హేతువాదాన్ని ప్రోత్సహించాయి. విమర్శనాత్మకంగా విషయాలను పరిశీలించడానికై, అవసరమైన ఆలోచనా సరళిని పెంపొందించాయి. స్వదేశీ ఉద్యమాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడమేగాక, కులబేధాలు, అంటరానితనం వంటి దురాచారాలను తీవ్రంగా విమర్శించాయి. ఖద్దరు ధారణ, మద్యపాన నిషేధం, సాత్త్విక నిరోధతత్వం, జాతీయ సమైక్యతా భావాలను ప్రోత్సహిస్తూ, తమ రచనాశైలిలో క్రొత్త విధానాన్ని అవలంభించి, ప్రాంతీయ భాషల ప్రగతికి తోడ్పడ్డాయి. దీనివల్ల, జాతీయతా భావం విస్తృతంగా వ్యాప్తి చెందింది.

## 7.2.3 మద్రాస్ ప్రెసిడెన్సీ

మద్రాస్ రాష్ట్రంలో మొదట పత్రికా ప్రచురణ, అంత చురుకుగా సాగలేదు. ఈ రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాలలోవలె, అధికారేతర బ్రిటీష్ వారు కొన్ని పత్రికలను స్థాపించారు. వీరు, తమ రచనలలో ప్రభుత్వాన్ని విమర్శించడం వల్ల, అధికారులతో ఘర్షణ పడ్డారు. మద్రాస్ రాష్ట్రంలో వారానికి **3** సార్లు ప్రచురితమయ్యే (Tri-Weekly) పత్రికలు, మూడు వెలువడ్డాయి. వారానికి రెండుసార్లు ప్రచురితమయ్యే (Bi-Weekly) పత్రికలు, రెండు వెలువడ్డాయి. ఈ పత్రికల్లో 'క్రిసెంట్' (Crescent) ముఖ్యమైంది. దీనిని, 1844 లో గాజుల లక్ష్మీనరుసు చెట్టి మద్రాస్ నగరం

పత్రికలలో చాలా ముఖ్యమైనవిగా పేర్కొనదగిన వాటిలో "ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా" (Friends of India), "హర్కారు" (Harkaru), "ఇంగ్లీష్ మ్యాన్" (English Man), "బాంబే టైమ్స్" (Bombay Times), "మద్రాస్ యునైటెడ్ సర్వీసెస్ గజెట్" (Madras United Services Gazette), "లాహోర్ క్రానికల్" (Lahore Chronicle), "సిటిజన్" (Citizen), "మద్రాస్ స్పెక్టేటర్" (Madras Spectator) పేర్కొనదగినవి. ఇవి, బ్రిటీష్ అధికారులను అధికారేతరులను బాగా ప్రభావితం చేశాయి. ఈ పత్రికలు, బ్రిటీష్ వారి నిరంకుశ విధానాలు, పరిపాలనా దృష్ట్యా ఎంతో ముఖ్యమైన చర్యలనీ, శాంతిభద్రతల స్థాపన వీటివల్లే, సాధ్యపడుతుందనీ, వాటిని సమర్థిస్తూ రాసేవి. ఈ పత్రికలు భారతీయులు ఉన్నతోద్యోగాలకు అనర్హులని, అసమర్థులని రాస్తూ, వారికి ఉద్యోగావకాశాలు కల్పించే చర్యలను అధిక్షేపించేవి. ఈ పత్రికల ధోరణులను, స్వయంగా మెకాలే వంటి ఇంగ్లీష్ మేధావులు నిరసించారు. 1858 సిపాయిల తిరుగుబాటు తర్వాత, పత్రికలు, పూర్తిగా భారతీయులను ద్వేషించే వైఖరిని పాటించాయి. సిపాయిల్లో కొందరు మాత్రమే తిరుగుబాటులో పాల్గొన్నప్పటికీ, ఈ పత్రికలు, భారతీయులందరు కూడా దేశభక్తి లేనివారనీ, తిరుగుబాటు స్వభావం కలవారనీ, వారిని పూర్తిగా అణచివేయడమే పాలకుల కర్తవ్యమనీ, ప్రబోధించాయి. ఇంతేగాక, తిరుగుబాటు అణచే సందర్భంలో బ్రిటీష్ సైన్యాధికారుల రాక్షస చర్యలను శాంతిభద్రతలకు అవసరమైన చర్యలనీ సమర్థించాయి. ఆనాటి గవర్నర్ జనరల్ 'క్యానింగ్' భారతీయ ప్రభువర్గాన్ని, భూస్వాములను శాంతింపజేయటానికై తీసుకొన్న సామరస్యపు చర్యలను అది పూర్తిగా ఖండించాయి. ఆనాటి ఆంగ్లో ఇండియన్ పత్రికా రచయితలలో 1858 తిరుగుబాటును సైనికశక్తితో అణచివేసిన బ్రిటీష్ వారిని ఎవ్వరు ఎదురులేరనే భావం పెరిగింది. దీనితోబాటు జాత్యహంకారం కూడా పెరిగింది. ఈ మనోభావాన్ని 1861 లో బొంబాయి నుండి వెలువడే "టైమ్స్ అఫ్ ఇండియా" 1865 నుండి అలహాబాద్‌లో వెలువడే "పైనీర్" 1868 లో మద్రాస్ నుండి వెలువడిన "మద్రాస్ మెయిల్" 1876 లో లాహోర్ నుండి వెలువడిన "సివిల్ మిలటరీ గజెట్" అనే పత్రికలు వ్యక్తంజేస్తూ, బ్రిటీష్ వారి నిరంకుశ సామ్రాజ్యతత్వాన్ని ప్రశంసించాయి. ఈ పత్రికలు బ్రిటీష్ ప్రభుత్వోద్యోగుల ప్రత్యేక ప్రయోజనాలను పరిరక్షిస్తూ, ఆంగ్లేయుల నిరంకుశ పాలననూ, సామ్రాజ్యతత్వాన్ని సమర్థించాయి. ఈ పత్రికలు బ్రిటీష్ ప్రభుత్వోద్యోగుల ప్రత్యేక ప్రయోజనాలను పరిరక్షిస్తూ, ఆంగ్లేయుల వలన పాలన భారతీయులకు వరప్రసాదం వంటిదని శ్లాఘించాయి. ఈ విధంగా, ఆంగ్లో ఇండియన్ పత్రికలు బ్రిటీష్ విధానాలకు, వలస పాలనకు అండదండలుగా నిలిచాయి.

### 7.3.1 స్వదేశీ పత్రికలు

భారతదేశంలోని స్వదేశీ పత్రికలు బ్రిటీష్ పాలకుల దమన కాండను, ఆర్థిక దోపిడి విధానాన్ని, జాత్యహంకారాన్ని, పక్షపాత ధోరణులను తీవ్రంగా విమర్శించాయి. అందువల్ల, బ్రిటీష్ పాలకులు వీటిపై కఠిన నిర్బంధాలు విధించారు. 1878 లో లిట్టన్ ప్రవేశపెట్టిన "ప్రెస్ చట్టం" అతి కఠోరమైంది. ఇదిగాక, బ్రిటీష్ పాలకులు 1870 భారత శిక్షాస్మృతి 124A నిబంధనలను అనేక సార్లు ఉపయోగించి, పత్రికల రచనలు రాజద్రోహానికి తోడ్పడుతున్నాయనే ఆరోపణలపై పత్రికా స్వాతంత్ర్యం, గొంతు నులుముతూ వచ్చారు. ఆంగ్లో - ఇండియన్ పత్రికలు బ్రిటీష్ పాలకుల దమన చర్యలను, భారతీయులవల్ల జాత్యవలంబించే విరోధ భావాన్ని ప్రోత్సహిస్తే, స్వదేశీ పత్రికలు వాటిని త్రిప్పికొట్టటమేగాక, ప్రజల్లో జాతీయతా భావాన్ని, జాత్యాభిమానాన్ని పెంపొందింపజేశాయి. ఇది, అతివాదానికి నాంది పలికింది. స్వదేశీ పత్రికల్లో అతివాద భావాలను సమర్థించిన పత్రికల్లో, ఘోష్ సోదరులు కలకత్తాలో స్థాపించిన "హిందూ పేట్రియట్" అతిముఖ్యమైంది. ఆనాటి

ఆనాటి తెలుగు భాషా పత్రికలలో కందుకూరి వీరేశలింగం గారి పత్రికలైన "వివేకవర్ధిని" "హాస్య సంజీవిని", "సతీహిత" బోధిని సుప్రసిద్ధమైనవి. గద్య తిక్కనగా పేరు పొందిన వీరేశలింగం పంతులు గారు, ఆనాటి సాంఘిక సమస్యలైన వితంతు పునర్వివాహాలు, స్త్రీవిద్య, మూఢాచారాలను నిశితంగా, నిర్భయంగా విమర్శిస్తూ, ప్రజల్లో నూతన చైతన్యాన్ని కల్పించాడు. వెంకటరత్నం నాయుడుగారు "బ్రహ్మప్రకాశిక" పత్రిక ద్వారా సాంఘిక సమస్యలను చర్చించారు. ముట్నూరి కృష్ణారావుగారి "కృష్ణాపత్రిక" గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి "స్వరాజ్యపత్రిక" సికింద్రాబాద్ నుండి వెలువడిన "దివ్యవాణి" పత్రిక ప్రసిద్ధములైనవి. ఈ పత్రికలలో బ్రిటీష్ ప్రభుత్వం వారి పరిపాలనా లోపాలను విమర్శిస్తూ, ప్రజల బాధలను తెలియబరిచారు. వీరు వ్యవసాయదార్లు అనుభవించే కష్టాలను, కరువు కాటకాలు సంభవించినపుడు, లక్షలాది ప్రజలు మరణించినా పట్టించుకోని ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిశితంగా విమర్శించారు. ఉద్యోగుల లంచగొండితనం, అవినీతిని పక్షపాత వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టి, ప్రజల హక్కుల కొరకై పాటుబడ్డారు.

ఈ విమర్శలతోబాటు, సాంఘిక దురాచారాలను మూఢ నమ్మకాలను, మతం పేరిట జరిగే అక్రమాలను, మోసాలను ప్రజలకు తెలియబరిచాయి. ఈ విధంగా, వార్తా పత్రికల వల్ల ఉత్తేజితులైన ప్రజలు, జాతీయతా భావాలచే ప్రభావితులై, స్వాతంత్ర్యం, స్వపరిపాలనకై ఉద్యమించారు. వార్తా పత్రికల్లో సాంఘిక సంస్కరణలు, ప్రజల హక్కులు, రాజకీయ భావాలు ప్రకటితం కావడంవల్ల, సామాన్య ప్రజల్లో కూడా, జాతీయతా, రాజకీయ హక్కులు, స్వపరిపాలన కావాలనే కోరిక, పరాయి పాలన పట్ల విద్వేషం ఉద్భూతమయ్యాయి. ఆనాటి తెలుగు భాషా పత్రికలైన, వివేక వర్ధిని, కృష్ణా పత్రిక, స్వరాజ్య పత్రికలు, ఆంధ్రప్రజలను జాతీయోద్యమం వైపు ఉత్తేజపరిచి, వారిలో నవచైతన్యం, జాగరణను పెంపొందించాయి. ఈ పత్రికల ద్వారా రాజకీయ ఐక్యత, జాతీయతా నిర్మాణానికి అవసరమైన, కార్యక్రమాలు, స్వదేశీ వంటి నిర్మాణాత్మక చర్యలను చేపట్టడం ద్వారా స్వరాజ్య, స్వపరిపాలనా, గమ్యంవైపు పురోగమించడం జరిగింది.

BRAOU

### 7.3.3 పారశీక - ఉర్దూ పత్రికలు

ఆ కాలంలో ఉర్దూ, పారశీక భాషల్లో అనేక పత్రికలు వెలువడ్డాయి. ఈ పత్రికలు కూడా రాజ్య పరిపాలనా విధానాలను విమర్శించడంతో బాటు, ఆర్థిక, సాంఘిక సంస్కరణలను ప్రోత్సహించాయి. ముస్లిం ప్రజలలో జాతీయతాభావాన్ని కల్పించుటకై, ఇతర మతస్థుల భావాలను గౌరవించుటకు ఈ పత్రికలు తోడ్పడ్డాయి.

కొన్ని ఉర్దూ పారశీక భాషా పత్రికలను హిందూ సంస్కర్తలు నిర్వహించారు. ఇది హిందూ ముస్లింల మధ్య, సదవగాహనకు తోడ్పడింది. రాజా రాంమోహన్‌రాయ్ "మిరాతుల్-అక్బర్ "జయ జహనామా" పత్రికలు, సంఘ సంస్కరణల నిర్మాణాత్మక కార్యక్రమాలను తెలియబరిచాయి. వహబద్దీన్ సంపాదకత్వంలో వెలువడిన "మాహేఆలం" "ఆఫ్రోజ్" పత్రికలు ఆనాటి సాంఘిక, ఆర్థిక, మత సంస్కరణలను గూర్చి చర్చించాయి. ఆనాటి ఉర్దూపత్రికల్లో, "షంసుల్-అక్బార్" "జుంబార్-ఉల్-అక్బార్" "సిరాజ్-ఉల్ అక్బార్" "ఢిల్లీ అక్బార్", "సయ్యద్ - అక్బార్" "పైసా అక్బార్" "మహీ మనర్" దారుల్ సల్తనత్ పేరుపొందాయి. ఈ పత్రికలన్నీ ఉత్తేజపూరిత రచనలు వ్యాసాల ద్వారా భారతీయుల్లో నూతన చైతన్యం, స్ఫూర్తి, జాతీయతా భావాలను బలపరిచాయి.

పత్రికల ప్రభావం, కేవలం పట్టణాల్లో విద్యావంతుల వరకే పరిమితం కాలేదు. గ్రామ గ్రామాల్లో పత్రిక చదివే వారి చుట్టు జనం మూగి, అందులోని అంశాలను విని, వాటిని గూర్చి చర్చించేవారు. పత్రికల చందాదార్లు చాలా తక్కువ. చదివి వినేవారు చర్చించేవారు, చాలా ఎక్కువ. ఈ విధంగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇవి పఠనాలయాల వలె పనిచేశాయి. ఇవి గ్రామాల, పట్టణాల రాజకీయ భావాలుకల ఆనాటి పత్రికా రచయితలకు పత్రికా రచన, లాభాన్ని ఇచ్చే వృత్తివంటిది కాదు. పత్రికా నిర్వహణ ఉదార, ఉదాత్త భావాలకు ప్రతీకగా ఉండేది.

పట్టణ ప్రాంతాల నుండి వెలువడిన పత్రికను విద్యావంతుడు చదువుతుండగా, చుట్టు మూగిన ప్రజలు వార్తలు విషయాలు తెలుసుకోవడమేగాక వాటిపై చర్చలు జరిపేవారు. ఇవి, పఠనాలయాలుగా చర్చావేదికలుగా ఉపయోగపడేవి. ఆనాటి పత్రికా రచయితలు తమ సంపాదకీయాల్లో ప్రభుత్వ విధానాలను, పక్షపాత వైఖరిని, జాత్యహంకారాన్ని ఉద్యోగుల అక్రమాలను తీవ్రంగా విమర్శిస్తూ, భారతీయుల మనోవైఖరిని ప్రతిబింబించే విధంగా రాసేవారు.

ఆంగ్లంలోనే గాక దేశభాషల్లో కూడా వెలువడే పత్రికలు, సాంఘిక దురాచారాలను, మూఢ మతాచారాలను ఖండిస్తూ, ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ ప్రభుత్వ ప్రతిపక్షంవలె వ్యవహరించేవి. పత్రికా రచయితలు తమ రచనలేగాక, అనేక మంది మేధావులనుండి సేకరించిన వ్యాఖ్యలను, వ్యాసాలను ప్రచురించేవారు. భారతీయుల కష్టాలను, ఆకాంక్షలను వారికి కావలసిన సంస్కరణలను బాహాటంగా తెలియజేసేవారు. వీరు ప్రధానంగా వ్రాసే అంశాల్లో, భారతీయులందరు ఐక్యతతో జాతీయ సంక్షేమానికి కృషి చేయాలని ఉద్బోధిస్తూ, ప్రజాస్వామ్య భావాలను పారిశ్రామీకరణ అవసరాలను ప్రచురించేవారు. ఈ పత్రికల ద్వారా జాతీయోద్యమానికి ముఖ్యసాధనాలైన "స్వదేశీ", "బహిష్కరణ" విధానాలను, "సాత్విక నిరోధక" కార్యక్రమాలను ప్రచారం చేసేవారు. నిర్మాణ కార్యక్రమాలైన, "అస్పృశ్యతా నివారణ", "హరిజనోద్ధరణ", "స్త్రీజనోద్ధరణ", "ఖద్దరు వాడకం", "జాతీయ విద్యా వ్యాప్తి" కార్యక్రమాలను పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయటం జరిగింది. వార్తాపత్రికలు జాతీయోద్యమ ప్రగతికి, దేశ సామాజిక, ఆర్థిక ప్రగతికి విశేషంగా దోహదం చేయడం జరిగింది. ఆనాటి పత్రికలు రాజకీయాంశాలను బోధించడమే గాక, చర్యలు జరుపుటకు, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు చేశాయి. రాజకీయ చైతన్యం, జాతీయత, విదేశీ వలస పాలన పట్ల విరోధ వైఖరి ప్రోత్సహించాయి. ఈ సందర్భంలో స్వదేశీ పత్రికా రచయతలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ బ్రిటీష్ వారి నిర్బంధ చట్టాల వలయం నుండి అతి మెలుకువుతో బయటపడుతూ, తమ పత్రికా రచనలు కొనసాగించేవారు. వారు తమ సంపాదకీయాలను, సమయస్ఫూర్తితో, జాగరూకతతో రాసేవారు. రాజద్రోహాన్ని ప్రోత్సహించేటట్లు రాయడం అంత సులభమైంది కాదు. భారత శిక్షాస్మృతి 1870 అనుచ్ఛేదం 124 A. చాలా కఠిన శిక్షలను జతబరిచింది. అందువల్ల, స్వదేశీ రచయితలు రాజభక్తి శీర్షికలతోగాని, లేక, విదేశీ పత్రికల ప్రస్తావనను ఉల్లేఖిస్తూగాని, విదేశీ పత్రికల విమర్శలను ఉదహరిస్తూ గాని, తమ రచనలు కొనసాగించారు. ఇవి రెండు అర్థాలు ఇచ్చునట్లుగా ఉండేవి. ఉదాహరణంగా రష్యన్ విప్లవాన్ని గూర్చి రాస్తూ, బెంగాల్ ఉగ్రవాదుల చర్యలను దాంతో పోల్చేవారు. కొన్ని సందర్భాల్లో తిలక్, ఘోష్ వంటి పాత్రికేయులు ప్రభుత్వానికి, సలహాలు, హెచ్చరికల రూపంలో తమ విమర్శలను కొనసాగించారు. ఈ విధంగా, పందొమ్మిదో శతాబ్దం చివరి దశకాల్లో, ఇరవయ్యో శతాబ్దం తొలి దశకాల్లోనూ, భారతదేశ ప్రజల్లో రాజకీయ జాగృతి జాతీయోద్యమ స్ఫూర్తి కలిగించడంలో దేశ భాషల్లోనూ, ఆంగ్లంలోనూ వెలువడిన పత్రికలు ప్రధాన పాత్ర వహించాయి. ఈ పత్రికల్లో కొన్ని సాంఘిక దురాచారాలను ఖండిస్తూ, ప్రజల్లో జిజ్ఞాసను రగుల్కొల్పాయి. రాజకీయ విప్లవానికి ముందు

జరపడం, హిందూ ముస్లింల ఘర్షణలను ప్రభుత్వం ప్రోత్సహించడం. ప్లేగ్ నివారణ చట్టాన్ని అమలు జరిపేటప్పుడు ప్రభుత్వం అవలంభించిన దమన చర్యలు, కర్జన్ నిరంకుశ పాలనాచర్యల వల్ల, దేశీయ పత్రికలు మితవాద ధోరణి వదలి, అతివాద వైఖరి నవలంబించాయి. ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడం ప్రారంభించాయి. అందువల్ల, ప్రభుత్వం, పత్రికా స్వేచ్ఛను అనేక నిర్బంధాలకు గురి చేసింది. స్వదేశ పత్రికలైన అమృత బజార్ పత్రిక, హిందూ, స్వదేశి మిత్రన్, సుధాకర్, మరాఠా, కేసరి, హరిజన్ వంటి పత్రికలపై పరోక్షంగా అనేక ఆంక్షలు విధించింది. ప్రభుత్వం భారత శిక్షాస్మృతి చట్టం 1870, అనుచ్ఛేదం 124 A. క్రింద, వార్తాపత్రికలు రాజ ద్రోహం, తిరుగుబాటులను ప్రోత్సహిస్తున్నాయనే సాకుతో, కఠినాతికఠినమైన చర్యలను తీసుకొన్నది. కొన్ని పత్రికలపై అధిక ధారావత్తులు కోరడం, కొన్నిటిపై అధిక జుర్మానాలు విధించడం వల్ల, పత్రికల మూసివేయడం జరిగింది. బాలగంగాధర్ తిలక్‌పై కూడా ఇలాంటి నేరమే మోపి, 6 సంవత్సరాలు ద్వీపాంతర శిక్ష విధించారు. తన పత్రికలో రాజద్రోహాన్ని ప్రోత్సహిస్తున్నాడనే తప్పుడు నేరారోపణ చేశారు. గాంధీగారు హరిజన్ పత్రికలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొనాలని ప్రజలను సంబోధించినప్పుడు కూడా, శిక్షాస్మృతికిందే అతనికి కారాగార శిక్ష విధించారు. ఈ విధంగా, పత్రికలపై ప్రభుత్వ నిర్బంధాల వలయం అతి బలంగా ఉండేది. ఐనప్పటికి, భారతీయ పత్రికా సంపాదకులు అతి మెళుకువతో చాకచక్యంగా వ్యవహరించి, తమ విమర్శలను, రచనాత్మక కార్య క్రమాలను పత్రికల ద్వారా కొనసాగించారు. విదేశీ పత్రికల విమర్శనలను ప్రస్తావిస్తూ, రాజభక్తి తెలిపే శీర్షికల నుపయోగిస్తూ, సలహాలరూపంగా రాస్తూ, వారు తమ విమర్శనలను ప్రచురించేవారు. ఈ విధంగా, ఎన్ని నిబంధనలున్నప్పటికి, దేశీయ పత్రికా రచయితలు తమ కర్తవ్యాలను పాటిస్తూ జాతీయత, మానవత, దేశాభిమానం, వంటి మహోన్నతాశయాలను ప్రజల కందించారు.

## 7.6 నూతన వాఙ్మయం

జాతీయతాభివృద్ధి కలిగించడంలో, పత్రికా రచనల ప్రభావానికి లోనైన ఒక నూతన వాఙ్మయం ఆవిర్భవించింది. దీని ప్రభావం, పత్రికల కన్నా అధికంగా వ్యాప్తిచెందింది. దేశమందుగల వివిధ భాషల నుండి బయలుదేరిన ఈ నూతన వాఙ్మయం జాతీయత, సమైక్యత, భావాలకు పునాది వేసింది. ఇది గ్రాంధిక భాషలో గాక, శిష్ట వ్యవహార భాషలో సాగింది. పండిత పామరులందరు దీన్ని చదివి, అర్థం చేసుకోగలిగారు. పాశ్చాత్య సంస్కృతి సంపర్కం వల్ల బయల్వెడలిన జాతీయత, దేశాభిమానం, ప్రజాస్వామ్యం వంటి భావాలు, సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేటట్లు ఈ వాఙ్మయం కృషి చేసింది. ఇది వచన రచనగా రూపొందింది. తొలిదశలో, బ్రిటీష్ ఉద్యోగులు, క్రైస్తవ మిషనరీలు, వచన వాఙ్మయాన్ని ఆరంభించారు. క్రైస్తవ మిషనరీలు మత బోధనకై, పాఠశాలలో పాఠ్యాంశాలను బోధించడానికి వచన వాఙ్మయాన్ని విరివిగా వాడుకున్నారు. వారు గ్రంథాలను కూడా రచించారు. ఈ విధంగా వచన వాఙ్మయానికి శ్రీకారం చుట్టడం జరిగింది. క్రొత్తగా వచ్చిన బ్రిటీష్ ఉద్యోగులకు ఆయా ప్రాంతాల పాలనా విశేషాలు తెలిపేటట్లుగా కలకత్తా, మద్రాస్ బొంబాయి కళాశాలల్లో వచన వాఙ్మయంలో బోధించే ఏర్పాట్లు చేశారు. తెలుగు, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, తమిళ భాషలను సులభంగా బోధించటానికి, వ్యాకరణాలు నిఘంటువులు తయారుచేశారు. ఈ విధంగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన వారిలో, P.C. బ్రౌన్ ముఖ్యుడు. చాలా మంది భారతీయ పండితులు ఆంగ్లభాషతో పరిచయమేర్పర్చుకొని, ఆ భాషలోని నవలలు, నాటకాలు, కథలు, మొదలగు వానితో పోలినటువంటి వాటిని దేశీయ భాషల్లో రాయడానికి పూనుకొన్నారు. బెంగాలీ రచయితలు

## 7.7 జాతీయతా వ్యాప్తి

భారతదేశంలో జాతీయత, స్వేచ్ఛ, స్వాతంత్ర్య భావాలను వ్యాపింపజేసిన సాధనాల్లో, వార్తా పత్రికలు ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తాయి. 1800 తర్వాత, వెలువడ్డ దేశీయ పత్రికలు అనేక పాలనా విషయాలను చర్చించాయి. ప్రభుత్వం విధించే దుర్భరమైన పన్నులు, అవి చెల్లించ లేక, ప్రజలనుభవించే బాధలను వర్ణించాయి. ప్రభుత్వాదాయంలో ఎక్కువభాగం సైన్యానికి, ఉన్నతోద్యోగుల జీతభత్యాలకై ఖర్చు అయ్యేది. శ్వేత జాతీయులకు మాత్రమే ఉన్నతోద్యోగాలు ఇచ్చేవారు. భారతీయుల పట్ల వారు అవలంభించిన వివక్షణ, కోట్లాది విలువగల సంపదను, ఇంగ్లండ్‌కు తరలించడం వంటి సమస్యలు, పత్రికల్లో ప్రచురించేవారు. ప్రభుత్వం న్యాయపాలనలో కూడా వివక్షత చూపుతూ, చిన్న చిన్న నేరాలకు సైతం, కఠిన శిక్షలు విధించేది. బ్రిటీష్ వారు ముస్లింలపట్ల చూపే వివక్షత, విభజించి పాలించే విధానం వంటి చర్యలను పత్రికలు తీవ్రంగా విమర్శించాయి. బ్రిటీష్ వారు తమ స్వలాభం కొరకు అవలంభించిన సామ్రాజ్యతత్వవిధానం, రెండవ ఆఫ్ఘన్ యుద్ధం మూడవ బర్మాయుద్ధం, కర్జన్ కాలంలో టిబెట్‌పై దాడి జరుపుటకు కోట్లాది ధనాన్ని రెచ్చించడం, కారువు కాటకాల కాలంలో క్షామ పీడిత ప్రజలకు సహాయమందించక పోవడం, పరిశ్రమలను నిర్లక్ష్యం చేయడం, బ్రిటన్ నుండి దిగుమతులను ప్రోత్సహించడం, ఆనాటి ముఖ్య సమస్యలు. వీటిని, స్వదేశీ పత్రికలు విమర్శనాత్మకంగా చర్చించాయి. ఇతర దేశాల్లో జరిగిన విప్లవాలను, స్వదేశీ పత్రికల్లో ప్రచురించారు. దీనివల్ల, విద్యావంతులే గాక సామాన్య ప్రజలు కూడా ప్రభావితులయ్యారు. వారికి రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగింది. దేశీయ ప్రజలంతా కలిసికట్టుగా పనిచేస్తే తప్ప, పాలకుల వైఖరిలో మార్పు రాదని వారు గ్రహించారు. పత్రికలు ఈ అంశాలను ప్రబోధిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని కల్పించాయి. జాతీయతా భావాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేయడంలో పత్రికలు ప్రధాన పాత్ర నిర్వహించాయి. ఆంగ్లో ఇండియన్ పత్రికలు కూడా తమ ప్రచురణలలో భారతీయులను తూలనాడుతూ, వారికి స్వతంత్రంగా బాధ్యత పాలించే శక్తి లేదని ప్రచారం చేశాయి. ఈ పత్రికలు, బ్రిటీష్ వారి నిరంకుశ చర్యలను, ప్రజా వ్యతిరేక ధోరణులను గుడ్డిగా సమర్థించుట వలన ప్రజలలో బ్రిటీష్ ప్రభుత్వం పట్ల, వారి పరిపాలన పట్ల ద్వేష భావాన్ని పెంపొందించాయి. వీటి ఫలితంగా, భారతీయుల్లో "జాతీయత", "సమైక్యత" భావాలు అభివృద్ధి చెందాయి. బ్రిటీష్ వారి నిరంకుశ పాలనా విధానాలు దేశమంతా ఒకే రీతిలో కొనసాగింది. అందువల్ల, సమాన కష్టాలు అనుభవించే ప్రజలంతా ఏకమై, పరాయి పరిపాలనను ఎదుర్కొనడానికి ఉమ్మడిగా ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయించుకొన్నారు. వార్తాపత్రికలు ఈ భావాలను విస్తృతంగా వ్యాపింప చేశాయి. యావద్భారత జాతి, "జాతీయత" భావంచే ప్రభావితమైంది.

స్వదేశీ పత్రికలన్ని అనేక వ్యాసాలు, విమర్శలు వివరణలను తమ తమ పత్రికల్లో ప్రచురించి, "జాతీయతా స్ఫూర్తిని" ఉత్తేజితపర్చాయి. హరిదయాళ్, ఘదర్ పత్రిక భారతదేశ దాస్యవిముక్తికై ప్రాణాలైనా అర్పించాలనీ, సాధారణ పత్రిక, సమాచార దర్పణం, బ్రిటీష్ విధానాన్ని ఎదిరించాలని ఎలుగెత్తి చాటాయి. హిందూ పేట్రియాట్ బ్రిటీష్ నీలిమందు తోటల యజమానుల దౌర్జన్యాలను, మిర్రర్, బ్రిటీష్ వారి జాత్యహంకారాన్ని అమృత బజార్ పత్రిక, స్వాతంత్ర్య సాధనకై ఎంతటి త్యాగాలన్నా చేయాలని ఉద్బోధించాయి. మాహెఆలం ఆఫ్రాజ్, జ్ఞానాన్వేషిణి, బెంగాల్, వంగదర్శనం, మొదలైన అనేక పత్రికలు, బ్రిటీష్ వారి దౌర్జన్య విధానాలు వివరిస్తూ, స్వేచ్ఛా, సమానత్వం, ఉన్నతోద్యోగ అవకాశాల వంటి సమస్యలను చర్చిస్తూ ప్రజల్లో జాతీయతా స్ఫూర్తి, చైతన్యం గురించి వివరంగా ప్రచురించి, అశేష జనానీకాన్ని ప్రభావితం చేశాయి. భారత సింహం అనదగిన తిలక్, "మరాఠా",

6. Subramanyam K. : The Press and the National Movement in South India-Andhra, 1905 - 1932

7. Sumit Sarkar : Moderm India.

8. Tara Chand : History of Freedom Movement in India.

9. Venkata Rangaiah M. : The History of Freedom Movement in India, Vol. II.

BRAOU

# ఖండం-III : జాతీయోద్యమం, 1905 - 1918

ఈ ఖండంలో 8, 9, 10, 11, 12 భాగాలున్నాయి. 8వ భాగంలో, 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించినప్పటికి, అది మితవాద రాజకీయాలకే పరిమితమై ఉన్నందు వల్లా, బ్రిటీష్ ప్రభుత్వానికి విధేయత ప్రకటిస్తూ వచ్చినందు వల్ల, దేశంలో అతివాద యుగావిర్భావం గురించి తెలుపబడింది. 9వ భాగంలో, స్వదేశీ ఉద్యమం గురించి చర్చించడమైంది. 10వ భాగంలో, తొలి తీవ్రవాద విప్లవకారులను గురించి విశ్లేషించడం జరిగింది. 11వ భాగంలో, మతతత్వ విజృంభణ గురించి వివరించడమైంది. 12 వ భాగంలో, హోంరూల్ ఉద్యమ ఆవిర్భావం, ఆ ఉద్యమంలో తిలక్, అనిబిసెంట్ పాత్రల గురించి, స్వరాజ్యోద్యమంలో హోంరూల్ ఉద్యమ పాత్ర వివరించడం జరిగింది.

BRAOU

# భాగం-8 : అతివాద యుగావిర్భావం

విషయక్రమం

8.0 లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 పూర్వరంగం

8.3 అతివాద ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు

8.3.1 చాలీచాలని సంస్కరణలు

8.3.2 సైద్ధాంతిక నేపథ్యం

8.3.3 అరవింద ఘోష్

8.3.4 లాల్, బాల్, పాల్; జాతీయోద్యమంలో కొత్త మలుపు

8.3.5 లార్డ్ కర్జన్ (1899 - 1905)

8.3.6 కొత్త జాతీయతా వాదానికి దోహదం చేసిన ఇతర సంఘటనలు

8.4 అతివాదులు: భారత జాతీయ కాంగ్రెస్

8.5 సంగ్రహంగా

8.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

8.7 ఉపయుక్త గ్రంథాలు

## 8.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడం వల్ల మీరు,

1. కాంగ్రెస్ ప్రాథమిక దశలో జాతీయవాదులపై మితవాద రాజకీయ ప్రభావాన్ని వివరించగలగాలి.

2. మితవాదుల కార్యక్రమాల పట్ల, కాంగ్రెస్‌లో ప్రబలిన అసంతృప్తి, అతివాదుల నాయకత్వానికి ఏ విధంగా దోహదం చేసిందో వివరించగలగాలి.

3. అరవింద ఘోష్, లాలాలజపతిరాయ్, బాల్ గంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ మొదలైన అతివాద నాయకుల పాత్రను విశ్లేషించగలగాలి.

4. కాంగ్రెస్‌ను ప్రజల దగ్గరకు తీసుకు వెళ్ళడంలో అతివాదుల పాత్రను, వారి ఆకుంఠిత దేశభక్తిని విశ్లేషించగలగాలి.

BRAOU

జ్‌షా మెహతా, గోపాల్ కృష్ణ గోఖలే, బద్రుద్దీన్ త్యాబ్జీ రాజ్యాంగబద్ధమైన, న్యాయ సమ్మతమైన కార్యక్రమాలకే కట్టుబడిన వారు. వారి దృష్టిలో ప్రజానీకం రాజకీయ శక్తికాదు. అందువల్ల, వారి నుంచి నాయకత్వం ఉద్భవించదు. వారి దృష్టిలో, భారతదేశానికి వెనుకబడ్డతనమే శత్రువుగానీ, బ్రిటీష్ పాలన శత్రువుకాదు.

అప్పుడప్పుడే తలెత్తుతున్న శ్రామిక వర్గ ప్రతినిధులకూ, కార్మిక వర్గానికే రాజకీయ జాగృతి ఏర్పడలేదు. కార్మిక వర్గానికి సరైన నిర్మాణం లేదు. ఇక, రైతాంగం కూడా అధ్వాన్నస్థితిలోనే ఉంది. బ్రిటీష్ వారిపై చేతికి దొరికిన ఆయుధాలతో పోరాడి, ఓడిపోయి, రైతులు అలసి సొలసి ఉన్నారు. విద్యాధికులకు రాజకీయ పరిజ్ఞానం ఉన్నది కాని, వారికి బ్రిటీష్ వారితో పోరాడే శక్తి లేదు. పోరాడే ఉద్దేశం కూడా లేదు. పైపెచ్చు, వారికి పాశ్చాత్య దేశాలు శిరోధార్యాలు. సాంఘిక, రాజకీయ పరిపూర్ణతకు పాశ్చాత్య దేశాలు ప్రతీకలని వారు భావించారు. అందువల్ల, ఎంత త్వరగా పాశ్చాత్యీకరణ సాధించుకొంటే, అంత త్వరగా అభివృద్ధి జరుగుతుందని, వారు విశ్వసించారు. వారిలో కొందరు హిందూ మతం, హిందూ తత్వం, హిందూ ఆచార వ్యవహారాలు భారతదేశ పతనానికి కారణాలని కూడా భావించారు. అందుకనే, "ప్రారంభంలో విద్యాధికులకొక కాలక్షేపంగానూ, తమాషాగానూ" కాంగ్రెస్ నడిచిందని, కాంగ్రెస్ చరిత్రకారుడు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య రాశారు. కాంగ్రెస్ నిర్మాణానికి హ్యూమ్ ప్రోత్సహించిన లార్డ్ డఫ్రిన్, భారత జనాభాలో కాంగ్రెస్ "అత్యంత స్వల్పమయిన మైనారిటీకి ప్రాతినిధ్యం వహించిన సంస్థ" అన్నాడు.

కాంగ్రెస్ ప్రాధమిక దశలో జాతీయవాదులపై మితవాద రాజకీయాల ప్రభావం ఉండేదని, పై వివరాలను బట్టి తెలుస్తుంది. తమ దేశ వ్యవహారాలను తామే చక్కదిద్దుకోగలమని, పాశ్చాత్య ఆదర్శాలను ఆధారం చేసుకొని, స్వపరిపాలన లక్ష్యానికి చేరుకోగలమని, దీనికి గానూ, బ్రిటీష్ ప్రభుత్వ దాతృత్వంపై ఆధారపడి ఉండాలని, బ్రిటీష్ ప్రభుత్వం, భగవంతుడు భారతదేశానికి ప్రసాదించిన వరమనీ, నమ్మినందు వల్ల, తొలి జాతీయవాదులకు మితవాదులని పేరు వచ్చింది. ప్రతి సంవత్సరం కాంగ్రెస్ మహాసభలలో వీరు, దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలను, ప్రభుత్వాన్ని ఏ విధంగానూ నొప్పించ నటువంటి విధంగా చర్చించేవారు. శాసనసభలను విస్తృత పరిచి, సంస్కరించాలని, న్యాయ వ్యవస్థ కార్య నిర్వాహక శాఖ నుంచి వేరు పరచాలని; ప్రభుత్వోద్యోగాలకు ఎక్కువగా భారతీయులకు ఇవ్వాలని, పోలీస్ శాఖను సంస్కరించాలని, భూమి పన్నురేటు తగ్గించాలని, సివిల్ సర్వీస్ పరీక్షలకు ఒకే పర్యాయం లండన్, భారతదేశంలో నిర్వహించాలని, తరచు కాంగ్రెస్ మహాసభలు తీర్మానాలు చేసేవి. దక్షిణ ఆఫ్రికా, మారిషస్, ఫిజీ, వెస్ట్ ఇండీస్, బ్రిటీష్ గయానాలలోని భారతీయుల పరిస్థితులను గురించి చర్చించి, వారిపట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, తీర్మానాలు కూడా చేశేవారు.

కాంగ్రెస్ సభలను లండన్‌లో జరిపితే బాగుంటుందని కొందరు నాయకులు చెప్పడం బట్టి, ఆనాటి కాంగ్రెస్ సభలలో ఎంత వైరాగ్యం అలముకొందో అర్థమౌతుంది. 1892 కాంగ్రెస్ మహాసభ లండన్‌లో నిర్వహించాలని నరేంద్రనాధ్ సేన్ ప్రతిపాదించాడు. ఇంతవరకూ జరిగిన ఐదు కాంగ్రెస్ మహాసభలు సాధించలేనిది, లండన్‌లో ఆరవ కాంగ్రెస్ మహాసభ జరిపితే, అది సాధించగలదని అతడు అన్నాడు. 1891 లో నాగపూర్‌లో జరిగిన ఏడవ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించిన దక్షిణ దేశ నాయకుడు, ఆనందాచార్యులు అదే భావం వ్యక్తం చేశాడు. హ్యూమ్ అంతటి గొప్ప మితవాది కూడా, కాంగ్రెస్ మహాసభలలో అలముకొన్న నైరాశ్యం పట్ల, దిగ్భ్రమ వ్యక్తం చేసి, వీటిని కొంతకాలం బాటు, లండన్‌లో జరిపితే బాగుంటుందని చెప్పాడు. హ్యూమ్ భారతదేశాన్ని వదలి వెళ్ళే ముందు, 1892 ఫిబ్రవరి 16న ఒక రహస్య పత్రాన్ని కాంగ్రెస్ నాయకులుకు అందించాడు.

సత్ఫలితాలు సత్వరమే కావాలంటే, విప్లవం ఒక్కటే శరణ్యమని వారు విశ్వసించసాగారు. దాదాభాయి నౌరోజీ 1895 లో, ఒక ఆంగ్ల మిత్రునితో ఈ విధంగా అన్నాడు. "ప్రభుత్వంలో భాగస్వాములను చేయకపోతే, రష్యాలో ఏమి జరుగుతున్నదో, అదే భారతదేశంలో కూడా జరగబోతున్నది. త్వరలోనే, ఇక్కడ కూడా రహస్య సంస్థలు వెలుస్తాయి".

## 8.3.2 సైద్ధాంతిక నేపథ్యం

భారత ప్రాచీన నాగరికత, దాని ఔన్నత్యం, బ్రహ్మాండమైన ప్రాచీన భారత తత్వ చింతనలకు తిరిగి వాటి స్థానాన్ని సమకూర్చేందుకు దేశంలోనూ, బయటా గట్టి ప్రయత్నాలు జరిగాయి. ఈ సందర్భంలో, రామకృష్ణ పరమహంస, విశ్వవిఖ్యాతి నార్జించిన ఆయన శిష్యుడు, వివేకానంద బోధ నలను, బెంగాల్ జాతీయవాదులు బంకిం చంద్ర ఛటర్జీ, రాజ్‌నారాయణ్ బోస్, తదితర దేశభక్తుల భోధనలను; దేశంలోని వాయువ్య ప్రాంతాలలో స్వామి దయానంద సరస్వతి, దక్షిణాదిన అనిబిసెంట్ చేసిన కృషిని మనం ప్రస్తావించుకోవడం సముచితం. భారత సాంస్కృతిక పునరుజ్జీవనానికి వారు చేసిన కృషి, వారి పాత్ర, యూనిట్ 6 లో అధ్యయనం చేశాం. కాని, భారతదేశంలో నూతన జాతీయ పవనాలు వీచడానికి వివేకానందస్వామి, శ్రీ అరబిందో, లోకమాన్య బాల్ గంగాధర్ తిలక్ చేసిన కృషి, తత్సంబంధిత కార్యకలాపాల గురించి ప్రస్తావించుకోవడం అవసరం.

భారతదేశంలో, జాతీయవాదుల దేశభక్తి పరవళ్ళు తొక్కడం, 1893లో ప్రారంభమైంది. అందువల్ల, ఆ సంవత్సరం భారత జాతీయోద్యమ చరిత్రలో ముఖ్య స్థానం సంతరించుకొంది. ఆ సంవత్సరంలోనే అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన, 'పార్లమెంట్ ఆఫ్ రెలిజియన్స్' (Parliament of Religions) లో హిందూ తత్వచింతన గురించి వివేకానందుడు గంభీరోపన్యాసం ఇచ్చాడు. ఈ ఉపన్యాసం, ప్రపంచ మేధావులను ఊపివేసింది. హిందూమతం మూఢ నమ్మకాల, అమానుష ఆచారాల అలవాలమని, క్రైస్తవ మిషనరీల ప్రచారాలు, అమెరికాలో వివేకానందుడిచ్చిన ప్రసంగం పట్ల, పటాపంచలైనాయి. హిందూమతానికి వివేకానందుడు, ప్రపంచంలో సముచిత స్థానం కల్పించాడు. దీనివల్ల, భారతీయులకు ఆత్మ స్థైర్యం పెరిగింది. "లేవండి! మేల్కొనండి! మీ శక్తిని మీరు గుర్తించండి!" అని ఆయన ఇచ్చిన పిలుపు, భారతీయులను ఉర్రూతలూగించింది. హిందూమతం, విజ్ఞానశాస్త్రానికి అనుగుణంగా ఉండడమేగాకుండా, మారుతున్న కాలానికి, అవసరాలకు తగినట్లుగా మలుచుకోగల శక్తి దానికుందని ఆయన బోధించాడు. ఆయన బోధలు, ఒక బెంగాల్ యువతలోనే గాక, యావద్భారత యువతలోనే విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. భారతీయుల ఆలోచనలలోనూ, రాజకీయ చింతనలోనూ వివేకా నందుడు తెచ్చిన మార్పును చరిత్రకారులు హరిదాస్, ఉమా ముఖర్జీ, ఈ విధంగా తెలియ జేశారు. "ప్రాచీన భారత ఔన్నత్యం, ప్రస్తుత దుస్థితి, భవిష్యత్తు గురించిన ఉద్వేగం వివేకానందునిలో ప్రస్ఫుటించాయి. మానవత్వం లోపించిన, మార్పులేని అంతర్జాతీయ సంబంధాలపైన, ఆయన గళం సవాలు విసిరింది. తత్ఫలితంగా, తూర్పు, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలలో సమానత్వం కోసం పోరాటం ప్రారంభమైంది." 1905 సంవత్సరం భావ పరంపరకు మార్గం సుగమం చేసిన ఘనత, స్వామి వివేకానందునిదని, అందువల్ల, ఆయన బెంగాల్ విప్లవానికి రూసో (Rousseau) లాంటి వాడని ఆచార్య బినయ కుమార్ సర్కార్ రాశాడు.

రాజకీయాల్లో అతివాద విజృంభణకు బంకిం చంద్ర చటర్జీ పాత్ర తక్కువదేమీకాదు. 'ఆనంద్ మఠ్' అనే నవల రాశాడు. దాని ముఖబంధంలో, 'వందేమాతరం' గేయాన్ని బంకించంద్ర చటర్జీ కూర్చాడు. 'వందేమాతరం' 1947 వరకూ జాతీయ గీతంగా ఉన్నది. దానిని, ఆనాడు కలకత్తా నుంచి

BRAOU

ఇష్టం ఉన్నా లేకపోయినా, దేశభవిష్యత్తు కార్మిక వర్గం మీద ఆధారపడి ఉన్నదని అరబిందో తన వ్యాసాలలో రాశాడు. 'ఇందూ ప్రకాశ్' లో ఆనాటి కాంగ్రెస్ పైనా, కాంగ్రెస్ నాయకత్వం పైనా, అరబిందో వాడియైన విమర్శనాస్త్రాలను సంధించాడు. కాంగ్రెస్ లక్ష్యాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, ఆపార్టీ నాయకులకు నిజాయితీ పూర్తిగా లోపించిందని, వారికసలు నాయకత్వ లక్షణాలు లేనే లేవని, ఆనాటి పరిస్థితి గుడ్డివాడు, గుడ్డివాడిని తోడు తీసుకొని పోతున్నట్లుగా ఉందని, అరవింద ఘోష్ తెగవేసి చెప్పాడు. ఇటువంటి వ్యాసాలు, కాంగ్రెస్ నాయకులలో కలవరం, గందరగోళం సృష్టించడంలో ఆశ్చర్యం లేదు. ఆనాటి కాంగ్రెస్‌లో అగ్రగామిగా చెలామణి అవుతున్న మహాదేవ గోవింద రానడే, 'ఇందూప్రకాష్' సంపాదకుడిపై వత్తిడి తెచ్చి, అరవింద ఘోష్ వ్యాసాల ప్రచురణను ఆపించగలిగాడు.

భారతీయులకు ఆదర్శప్రాయమైంది, ఇంగ్లండ్ కాదని, పదమూడు శతాబ్దాలుగా విలయ తాండవం చేస్తున్న నియంతృత్వాన్ని, కేవలం ఐదేళ్ళలో రక్తతర్పణ ద్వారా తుదముట్టించిన, ఫ్రాన్స్, ఆదర్శప్రాయం కావాలని అరబిందో ప్రచారం చేసి, తన ప్రయత్నంలో చాలావరకు కృతకృత్యులయ్యాడు.

ఆనాటి కాంగ్రెస్ నాయకత్వంపైనా, వారవలంబిస్తున్న విధానాలపైనా, సహేతుకంగా అరబిందో ఎత్తిన గళంతో, ఇతరులు కూడా స్వరం కలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు లేకపోవడం పైనా, రాజకీయ నిర్లిప్తత ప్రదర్శించడం పైనా, పత్రికా రచయితలు ఒక బెంగాల్‌లోనే కాకుండా, ఇతర ప్రాంతాల్లో కూడా, విమర్శనాస్త్రాలు కాంగ్రెస్ పైన సంధించారు. 1897 లో జరిగిన కాంగ్రెస్ మహాసభను, "మూడునాళ్ళ తమాషా" అని అశ్వనీకుమార్ దత్తా అన్నాడు.

### 8.3.4 లాల్, బాల్, పాల్; జాతీయోద్యమంలో కొత్త మలుపు

లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్‌చంద్ర పాల్ అతివాదంగా చెలామణి అయిన కొత్త జాతీయోద్యమానికి సంధానకర్తలు. వీరిని లాల్, బాల్, పాల్ అని ప్రజలు ప్రేమగా పిలుచుకొన్నారు. వీరు, భారతీయులకు త్రిమూర్తులై, జాతీయోద్యమ చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసుకొన్నారు.

వీరిలో బాలగంగాధర్ తిలక్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. అతివాదులలో అగ్రగామి తిలక్. 1866లో పూనాకు చెందిన చిత్పవన్ బ్రాహ్మణ కుటుంబంలో, తిలక్ జన్మించాడు. బొంబాయి విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడయ్యాడు. యావజ్జీవితాన్ని దేశానికి అంకితం చేసుకొన్న మహామనీషి తిలక్.

గోవధ వ్యతిరేక సంఘాలు, 'అఖాడాలు' అని పిలువబడే వ్యాయామ శాలలు, లాఠీ క్లబ్బులు ఆయన నెలకొల్పారు. ఆయన స్థాపించిన 'కేసరి' అనే మరాఠీ పత్రిక, 'మరాఠా' అనే ఆంగ్ల పత్రిక జాతీయోద్యమ ప్రచారానికి ప్రతీకలుగా నిలిచాయి. 1889 లో తిలక్ కాంగ్రెస్ సభ్యుడై, పిరికితనం వద్దని; నిస్వార్థం, త్యాగం అలవర్చుకోవాలని; స్వాభిమానం, ఆత్మ విశ్వాసం కలిసి ఉండాలని ప్రబోధించాడు. బెంగాల్ విభజన తరవాత, తిలక్ విదేశ వస్తు బహిష్కరణ, స్వదేశీ ఉద్యమం, జాతీయ విద్యల గురించి ముమ్మరంగా ప్రచారం చేశాడు. భారతీయులకు కావాల్సింది స్వరాజ్యమేగానీ, పాలనా సంస్కరణలు కావని, ఆయన విస్పష్టంగా ప్రకటించాడు.

బిపిన్ చంద్ర పాల్ కలకత్తాలో లైబ్రేరియన్‌గా పనిచేశాడు. ఆయన ఆ కాలంలో, ఆంగ్ల గ్రంథాలను మథించి, ఆంగ్లంపై విపరీతమైన పట్టు సంపాదించాడు. ఆయన నిప్పులు కురిపించే వక్త. ఆనాటి యువకుల్లో 'స్వదేశం' పట్ల ప్రగాఢ విశ్వాసం, స్వాతంత్ర్య సముపార్జనకై తీవ్రమైన ఆకాంక్ష పెంపొందేటట్లు చేశాడు. అయస్కాంతంలా, ఆయన విద్యార్థులను, యువకులను తన ధ్యేయం వైపు లాక్కొన్నాడు. దనవల్ల, యువకుల్లో వీరావేశం పెల్లుబికింది.

ఈ విధంగా, పంధొమ్మిదో శతాబ్దపు చివరి దశాబ్దాలలో, కాంగ్రెస్‌లో కొత్త శక్తి ఆవిర్భవించింది. ఈ శక్తి, రాజ్యాంగపరమైన ఆందోళనలతోనూ, విజ్ఞాపన పత్రాలు సమర్పించడంలోనూ నమ్మకం లేదు. దీనికి నాయకత్వం వహించినవారు, బాల్ గంగాధర్ తిలక్, లాలా లజపత్‌రాయి, బిపిన్ చంద్ర పాల్, కాంగ్రెస్ లోని వీరి పార్టీకి, అతివాద పార్టీ అనిపేరు వచ్చింది. ఈ పార్టీనే కొందరు, 'నేషనలిస్ట్ పార్టీ' (Nationalist Party) అని కూడా అంటారు.

## 8.3.5 లార్డ్ కర్జన్ (1899-1905)

దుష్పరిపాలకులు జాతీయోద్యమాలను వేగిరపరుస్తారనే సూత్రాన్ని, రాజ ప్రతినిధి లార్డ్ కర్జన్ (Lord Curzon) అక్షరాలా రుజువు చేశాడు. కర్జన్ ముమ్మూర్తులా సామ్రాజ్యవాది. రాచరిక అధికారుల్లో ఉండే దర్పం, నిరంకుశత్వం, అహంకారం అన్నీ అతడిలో మూర్తీభవించాయి. కాంగ్రెస్ పట్ల కర్జన్ వైఖరి, 1900 లోనే వెల్లడైంది. "కాంగ్రెస్ కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. నేను ఇండియాలో ఉండగా, అది అనాయాసంగా చనిపోయేందుకు సాయపడడమే నా పెద్ద కోరిక," అని అన్నాడు.

ఈ సామ్రాజ్యవాద ప్రతినిధి భారతీయుల ఆశలను, ఆశయాలను కాలరాయడానికి, అవసరమైన అన్ని ప్రయత్నాలు చేశాడు. కర్జన్ సరిహద్దు విధానం, లాసా రాయబారం (Lhasa Mission) అందరి విమర్శకు గురయ్యాయి. కర్జన్‌కు ప్రజాస్వామ్యమన్నా, ప్రాతినిధ్య సభలన్నా ఏవగింపు. కర్జన్ తన పదవీ కాలంలో ప్రవేశపెట్టిన అధికార రహస్యాల చట్టం (Official Secrets Act), కలకత్తా కార్పొరేషన్ చట్టం (Calcutta Corporation Act), భారత విశ్వవిద్యాలయాల చట్టం (Indian Universities Act) అతని నియంతృత్వానికి దర్పణం పట్టాయి. అన్ని ప్రాతినిధ్య సభలలో అనధికారుల సంఖ్యా బలం పెంచడమే, ఆయన ధ్యేయం. కొత్త జాతీయవాదంతో ఉత్తేజితులైన భారతీయులు, కర్జన్ అప్రజాస్వామిక చర్యలను అమోదించడానికి సిద్ధంగా లేరు. భారత విశ్వవిద్యాలయాల చట్టానికి వ్యతిరేకంగా, దేశంలో ఆందోళన ప్రారంభమైంది. 'ది డాన్ సొసైటీ' (The Dawn Society) ప్రజల్లో దేశభక్తిని రగుల్కొల్పింది. 'డాన్' (Dawn) న్యూ ఇండియా" (New India) లాంటి పత్రికలు ప్రజల్లో పరాయి ప్రభుత్వం పట్ల ద్వేషం రేకెత్తించాయి.

1905లో కలకత్తా విశ్వవిద్యాలయంలో కర్జన్, పాశ్చాత్యులు, ప్రాచ్యవాసులకు సత్యసంధత నేర్పించారనే ధోరణిలో మాట్లాడాడు. సత్యసంధత ఆంగ్లేయుల నుంచే భారతీయులు నేర్చుకొన్నారన్న కర్జన్ మాటలు, అతడి జాత్యాహంకారానికి మచ్చుతునకలు. ఈ ప్రసంగ పాఠం, దేశం మొత్తంలో నిరసన లేవనెత్తింది.

కర్జన్ చేపట్టిన ప్రజావ్యతిరేక చర్యలలో, వంగ విభజన అతి తీవ్రమైంది. పరిపాలనా సౌలభ్యం కొరకు బెంగాల్ విభజన చేపట్టవలసి వస్తున్నదనే కర్జన్ ప్రకటన, ఎవర్నీ నమ్మించలేక పోయింది. రోజు రోజుకు ఉధృతమవుతున్న జాతీయోద్యమాన్ని బెంగాల్‌లో అణచి వేయడానికే, కర్జన్ బెంగాల్

తిలక్ నాయకత్వాన ప్రదర్శకులు, గంగానది స్నానం చేసి వచ్చారు. మత ప్రభావం ఉన్నప్పటికి, ఈ ఉద్యమంలో సమరశీల సామ్రాజ్యవాద వ్యతిరేకత, కొట్టవచ్చినట్లు కనపడింది. యువజనుల కొరకు, 'వీరాష్టమి' అనే ఉత్సవాలను సరళాదేవి అనే మహిళ ప్రారంభించింది.

బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం 1912 వరకూ, ముమ్మరంగా జరిగింది. దీన్ని అణచివేయడానికి, ప్రభుత్వం అన్ని కఠిన చర్యలు తీసుకొంది. 1906-09 మధ్య, 55 మంది మీద కేసులు నడిచాయి. పత్రికల నోళ్ళు నొక్కి వేయడం జరిగింది. 1907 లో 'రాజద్రోహ సభల నిరోధక చట్టం' అమలుకు వచ్చింది. 'ప్రేలుడు పదార్థాల చట్టం' 1908 లోనూ, 'క్రిమినల్ లా అమెండ్‌మెంట్ చట్టం' 1913 లోనూ అమలుకు వచ్చాయి. పంజాబ్‌లో లాలా లజ్‌పతిరాయి, అజిత్ సింగ్‌లపై ప్రవాస శిక్ష విధించడం జరిగింది. ఈ శిక్షను ఖండిస్తూ, 'వందేమాతరం' పత్రిక ఈ విధంగా రాసింది. "పంజాబీయులారా! సింహాల్లాంటి జాతీయులారా! మిమ్ములను మట్టిలో అణగద్రొక్క చూస్తున్న బ్రిటీష్ వాళ్ళకు ఒక విషయం స్పష్టపరచండి. ఒక లజపత్‌రాయ్‌ని మీనుండి విడదీస్తే, ఆయన స్థానంలో వందమంది ఉద్భవిస్తారని తెలియచేయండి. మన యుద్ధ నినాదం 'జై హిందూస్తాన్'ను వందరెట్లు బిగ్గరగా చెవుల్లో మార్మోగనీయండి!"

1907 లో జాతి త్రిమూర్తులలో ఒకరైన బిపిన్‌చంద్ర పాల్ ఆంధ్ర జిల్లాలలో పర్యటించాడు. దానితో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని ఆంధ్ర జిల్లాలు జాతీయ భావోద్వేగంతో ఉర్రూతలూగాయి. రాజమండ్రీ, కాకానాడ, కోటప్పకొండ (గుంటూరు జిల్లా) లో బ్రిటీష్‌వారి పైన, బ్రిటీష్ అధి కారులపైన దాడులు జరిగాయి. స్వరాజ్యోద్యమ కారణంగా జైలుకెళ్ళిన తొలి ఆంధ్రుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు.

### 8.3.6 కొత్త జాతీయవాదానికి దోహదం చేసిన ఇతర సంఘటనలు

భారతదేశంలో అతివాద విజృంభణకు, దేశం బయట జరిగిన కొన్ని సంఘటనలు కూడా దోహదం చేశాయి. ఇతర బ్రిటీష్ వలసలలో, ముఖ్యంగా దక్షిణ ఆఫ్రికాలో, భారతీయులు అనుభవిస్తున్న అవమానాలు, బ్రిటీష్ వారి పట్ల, ద్వేషాన్ని రేకెత్తించాయి. యువతరంలో ముఖ్యంగా, ఈ ద్వేషాగ్ని ద్విగుణీకృతమైంది. 1896 లో ఇటాలియన్‌లపై అబిసీనియన్‌లు సాధించిన విజయం, భారతీయులకు ఆనందం కలిగించింది. ఈజిప్టు, పర్షియా, ఇతర ప్రాంతాల్లో సాగుతున్న జాతీయ పోరాటాలు, కొత్త జాతీయవాదులకు ఉత్సాహం కలిగించాయి. అన్నిటికన్నా మించి, 1904 లో జరిగిన రష్యా - జపాన్ యుద్ధంలో జపాన్, రష్యాపై సాధించిన ఘన విజయం, భారతీయుల ఆత్మ స్థైర్యాన్ని పెంచింది. ఐరోపా అజేయమనే భావం, దీనితో తొలగిపోయింది. జపాన్ విజయం ఆసియావాసుల విజయమని ఆసియాలో సర్వత్ర భావించడం జరిగింది. 'జపాన్ సాధించింది మనం ఎందుకు సాధించలేం?' అనే ప్రశ్న, భారత యువతరంలో కలిగింది.

## 8.4 అతివాదులు - భారత జాతీయ కాంగ్రెస్

1905 డిసెంబర్‌లో వారణాసిలో జరిగిన సాంవత్సరిక కాంగ్రెస్ మహాసభలో అతివాదులు, మితవాదుల మధ్య చీలిక, మొదటిసారిగా స్పష్టంగా కనపడింది. బెంగాల్‌లో ప్రారంభమైన, స్వదేశీ ఉద్యమంలో అంతర్భాగంగా సాగుతూ వచ్చిన బహిష్కరణోద్యమం దీనికి కారణం.

డానికి లేచేటప్పటికి, ప్రతినిధులు చప్పట్లు చరిచి, తమ హర్షం ప్రకటించారు. ఈ అభిప్రాయాన్ని అతివాదులకు, మితవాదులకు చెందని వారణాసి కాంగ్రెస్‌లో పాల్గొన్న ఒక ప్రతినిధి వ్యక్తం చేశాడు.

వారణాసి కాంగ్రెస్ చర్చల వల్ల, మరో పరిణామం సంభవించింది. బహిష్కరణోద్యమం పట్ల స్పష్టమైన తీర్మానం, కాంగ్రెస్ చేయకపోవడం కొత్త జాతీయవాదులకు నిస్పృహ, నిరాశ కలిగించాయి. అప్పుడున్న కాంగ్రెస్ చట్రంలో, తమ భావాలకు తావులేదని, కొందరు అతివాదులు నిర్ధారించుకొన్నారు. అందువల్ల, కొత్త జాతీయవాదులలో కొందరు వారణాసి కాంగ్రెస్ జరుగుతున్నప్పుడే, వేరే సమావేశం ఏర్పాటు చేసుకొని, నేషనల్ పార్టీ (National Party) ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పార్టీ, కాంగ్రెస్‌లోనే ఉంటుందని, కానీ, అనుసరించే విధానాలు, భిన్నంగా ఉంటాయని వారు ప్రకటించారు. ఈ తిరుగుబాటు, పెద్దగా ఎవర్నీ ఆకర్షించలేదు. ఇది, కాంగ్రెస్‌లో రానున్న పరిణామాలకు సంకేతం మాత్రమే!

1906 కలకత్తా కాంగ్రెస్‌లో మితవాదులకు, అతివాదులకు మధ్య ఏర్పడిన విభేదాలు కొట్టొచ్చినట్లు కనపడ్డాయి. రష్యా, జపాన్ యుద్ధంలో జపాన్ సంపాదించిన విజయం, అతివాదుల ఆవేశాన్ని ఇనుమడింపచేసింది. స్వయం సమృద్ధి, స్వయం శక్తి ఉంటే ఇంగ్లీష్ వారిని తరిమివేసి, స్వరాజ్యం సంపాదించుకోవచ్చని వారు విశ్వసించారు. భారతదేశ పత్రికలు కూడా, ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశాయి.

మిత వాదులను ఇంగ్లండ్‌లో జరిగిన సంఘటనలు కూడా, ఉత్తేజ పరిచాయి. ఇంగ్లండ్‌లో ఎన్నికలు జరిగి, 'లిబరల్ పార్టీ' అధికారానికి వచ్చింది. లిబరల్ పార్టీ వారు సామ్రాజ్యవాద వ్యతిరేకులు, కొత్త ప్రధాన మంత్రి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యత ఇచ్చేవాడు. ఎడ్మండ్ బర్క్, జాన్ స్టూవర్ట్ మిల్‌ల శిష్యుడూ, గ్లాడ్‌స్టన్ జీవిత చరిత్ర రచయిత జాన్ మార్లే (John Morley), ఇండియా రాజ్య కార్యదర్శి అయినందు వల్ల, భారతీయుల ఆశలు ఫలించే రోజు వచ్చిందని, మితవాద నాయకత్వం ఆశించింది.

కానీ, కొద్దికాలం లోనే మిదవాదుల ఆశలు, అడియాశలయ్యాయి. బెంగాల్ విభజన గురించి పునరాలోచించే ప్రసక్తి లేదని, స్వపరిపాలన కావాలని ఆశించడం, చంద్రుని తెచ్చిపెట్టమని చిన్నపిల్లవాడు మొరాయించడం వంటిదని మార్లే, గోఖలేతో స్పష్టంగా చెప్పాడు. కెనడా, ఇండియాల మధ్య, చాలా అంతరం ఉందని, కెనడాలో ఉన్న రాజ్యాంగ బద్ధమైన పాలన, సాంస్కృతికంగానూ, రాజకీయంగానూ, చారిత్రికంగానూ, మరే విధంగానూ చూసినా, ఇండియాకు సరిపోదని మార్లే, కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడు. అందువల్ల, బ్రిటన్‌లో లిబరల్ పార్టీ విజయం తరవాతి కాలంలో, అతివాదులకు అనుకూలంగా పరిణమించింది. కాని, ప్రస్తుతానికి, అతివాదులు రష్యాపై జపాన్ విజయం, ఏ విధంగా తమ విజయంగా భావించారో, ఇంగ్లండ్‌లో లిబరల్ పార్టీ ఎన్నికల విజయాన్ని భారతదేశ మితవాదులు, తమ విజయంగా భావించారు. ఇటువంటి వాతావరణంలో, అతివాదులకు కంచుకోటగా ఉన్న కలకత్తాలో, 1907 డిసెంబర్‌లో కాంగ్రెస్ సమావేశమయింది.

ఈ సమావేశం నాటికే, బెంగాల్ రాష్ట్రంలో అతివాదుల సంఖ్యా బలం పెరిగింది. కాని మితవాదుల పేరు ప్రతిష్టలు బాగా దెబ్బతిన్నాయి. అతివాదులు, తామింతవరకూ ప్రచారం చేస్తూ వచ్చిన బహిష్కారోద్యమం, జాతీయ విద్య దేశం మొత్తంలో అమలు జరిగేటట్లు కాంగ్రెస్ చూడాలని పట్టుబట్టారు. మితవాదుల నియంత్రణ క్రింద, ఇంతవరకు ఉన్న కాంగ్రెస్‌ను కైవసం చేసుకోవాలని

స్వదేశీ ఉద్యమానికి, కాంగ్రెస్ పూర్తి మద్దత్తు ప్రకటిస్తున్నదని, ప్రజలందరు దీని విజయానికి కృషిచేయాలని, స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించాలని, విదేశ వస్తువులకు బదులు, ప్రజలు స్వదేశ వస్తువులనే కొనుగోలు చేయాలని, కలకత్తా కాంగ్రెస్ స్వదేశీ ఉద్యమంపై తీర్మానం చేసింది. జాతీయ విద్యా విధానాన్ని గురించి తీవ్రంగా విచారించవలసిన సమయం వచ్చిందని, భారతదేశ పరిస్థితులకనుగుణంగా, సాహిత్య, సాంకేతిక, వైజ్ఞానిక విద్యావిధానాన్ని రూపొందించాలని, ఈ విధానం బాలురకు, బాలికలకు జాతీయ పద్ధతులపైన, జాతీయ నియంత్రణకు లోబడి ఉండాలని, కాంగ్రెస్ మరో తీర్మానం ఆమోదించింది.

స్వపరిపాలన గురించి చేసిన తీర్మానం, కలకత్తా కాంగ్రెస్ చేసిన తీర్మానాలన్నింటిలోనూ ప్రధానమైంది. స్వయం పాలిత బ్రిటీష్ వలసలలో ఉన్నటువంటి ప్రభుత్వ విధానాన్ని, భారతదేశానికి విస్తరింప చేయాలనీ; దానికి గానూ (1) ఇంగ్లండ్‌లో నిర్వహిస్తున్న పోటీ పరీక్షలు భారతదేశంలో నిర్వహించాలనీ, (2) రాజ ప్రతినిధి కార్య నిర్వాహక కౌన్సిల్ లోనూ, మద్రాస్, బొంబాయి రాష్ట్రాల గవర్నర్‌ల కార్య నిర్వాహక కౌన్సిల్‌లోనూ భారతీయులకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని, (3) కేంద్ర, రాష్ట్ర శాసనసభలను విస్తరింపచేయాలని, వాటిలో నిజమైన ప్రజా ప్రాతినిధ్యాన్ని కల్పించాలని, దేశ ఆర్థిక, కార్య నిర్వాహకాధికారాలపై, శాసన సభలకు అధికారం ఉండాలని, (4) మునిసిపల్, స్థానిక సంస్థల అధికారాలను విస్తరింపచేయాలని, వాటిపై అధికార సభ్యుల సంఖ్య, ఇంగ్లండ్‌లోని స్థానిక సంస్థల మాదిరే, తగ్గించి వేయాలని కలకత్తా కాంగ్రెస్ తీర్మానించింది.

కలకత్తా కాంగ్రెస్ చేసిన పై తీర్మానాలు, అతివాదుల, మితవాదుల అంగీకారంపైనే జరిగాయని గుర్తుంచుకోవాలి. మితవాదులు కలకత్తా కాంగ్రెస్‌లో దిగి వచ్చి, అతివాదులు ప్రవేశపెట్టిన తీర్మానాలను, సవరణలను ఆమోదించారు. అందువల్ల, కలకత్తా కాంగ్రెస్‌లో అతివాదులే విజయం సాధించారు. గోపాల్‌కృష్ణ గోఖలే, ఫిరోజ్‌షా మెహతా, దాదా భాయి నౌరోజీ లాంటి ఉద్దండ మితవాద నాయకులు సహితం, ఇదివరకు లాగా తామనుకున్నది, అనుకున్నట్లుగా, కాంగ్రెస్ చేత ఆమోదింప చేయలేక పోవడం బట్టి, వారికి ఇంతవరకూ కాంగ్రెస్‌లో ఉన్న పట్టు సడలిపోయిందని రుజువైంది.

మొత్తంమీద, 1906 లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్, మితవాదులు, అతివాదుల మధ్య, ఒక రాజీగా సాగిపోయింది. ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన వృద్ధ నాయకుడు, 82 సంవత్సరాలు నిండిన దాదాభాయి నౌరోజీ, తనకున్న పేరు ప్రఖ్యాతులతో, అతివాదుల, మితవాదుల మధ్య ఏర్పడి ఉన్న భేదాభిప్రాయాలు బహిరంగ ఘర్షణగా మారకుండా, నివారించగలిగాడు. కానీ, ఇరు వర్గాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలూ జరుగుతూనే వచ్చాయి. 1907 లో ఇవి తీవ్ర రూపం దాల్చాయి. తాము పోగొట్టుకొన్న స్థానాన్ని తిరిగి సంపాదించుకోడానికి, మితవాదులు అన్ని ప్రయత్నాలు చేస్తారన్న భయం, అతివాదులకు పట్టుకొంది. 1906 లో కలకత్తాలో స్వపరిపాలన, స్వదేశీ, బహిష్కరణోద్యమాలపై చేసిన తీర్మానాలను, రాబోయే కాంగ్రెస్ సమావేశంలో మితవాదులు సవరించడమో, తిరగతోడడమో చేస్తారని, అతివాదులు అనుమానించారు. మితవాద నాయకులు పత్రికల్లో రాస్తున్న వ్యాసాల వల్ల, బహిరంగ సభల్లో చేస్తున్న ప్రసంగాల వల్ల, అతివాదులకు ఇటువంటి అనుమానాలు, భయాలు కలగడం సహజం.

కలకత్తా సమావేశంలో, తరవాత సమావేశం నాగ్‌పూర్‌లో జరగాలని నిర్ణయం జరిగింది. దానికి గానూ, ప్రాథమిక ఏర్పాట్లన్నీ జరిగాయి. కాని, ఆహ్వాన సంఘాధ్యక్షుని ఎన్నిక విషయంలో, అతివాదులు, మితవాదుల మధ్య తీవ్ర భేదాభిప్రాయాలు తలెత్తాయి. అధ్యక్షుని ఎన్నిక విషయంపై

చేసుకొనే పరిస్థితి ఏర్పడింది. ఉద్రిక్తత ఇంకా ఎక్కువ కావడం గమనించి, కాంగ్రెస్ అధ్యక్షుడు సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, సభావేదిక వదలి వెళ్లిపోయాడు.

డిసెంబర్ 28న ఇరు పక్షాల మధ్య రాజీ కుదర్చడానికి ప్రయత్నాలు జరిగాయి. కలకత్తా కాంగ్రెస్ నిర్ణయాలకు కట్టుబడి ఉండి, తన అధ్యక్షోపన్యాసంలో, అతివాదులను హేళన చేస్తున్న అంశాలను తొలగిస్తే, రస్ బిహారీ ఘోష్ అధ్యక్షుడుగా ఉండడానికి తమకు అభ్యంతరం లేదని, కాంగ్రెస్ సమావేశం అప్పుడు యధావిధిగా కొనసాగవచ్చని, తిలక్ ఒక లేఖకుడా రాశాడు. ఈ లేఖ సారాంశం మితవాదులకు ఆమోదయోగ్యంగా లేదు. అందువల్ల, రాజీ ప్రయత్నాలు విఫలమయ్యాయి.

మరురోజు అంటే, డిసెంబర్ 29న కాంగ్రెస్ పందిరి లోనే, మితవాదులు సమావేశమైనారు. దానికి, అతివాదులను ఎవర్నీ రానీయలేదు. భవిష్యత్తులో అతివాదులతో ఎటువంటి సంబంధాలు పెట్టుకోకూడదని, మితవాదులు తీర్మానించుకొన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని తయారు చేయడానికి వంద మందితో ఒక సంఘాన్ని మితవాద సమావేశం నియమించింది. ఈ సంఘం, 1908 ఏప్రిల్ 18,19 తేదీలలో అహ్మదాబాద్‌లో సమావేశమై, కాంగ్రెస్ రాజ్యాంగాన్ని రూపొందించింది. కాంగ్రెస్ సభ్యత్వం నుండి అతివాదులను, పూర్తిగా తొలగించడం జరిగింది.

ప్రభుత్వం కూడా పరోక్షంగా మితవాదులకు సహకరించింది. కొత్త జాతీయవాదులకు అణచివేసేందుకు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. విచారణ లేకుండానే లాలా లజపత్‌రాయ్ ప్రవాస శిక్షకు గురయ్యాడు. అరబింద ఘోష్‌ను అధికార్లు అలిపూర్ జైలులో నిర్బంధించారు. తిలక్‌కు ఆరు సంవత్సరాల శిక్ష పడింది. ఆయనను మాండలేకు తరలించారు. నాయకులు లేకపోయినప్పటికి, అతివాదులు చెల్లాచెదురై పోయారు. కాంగ్రెస్ మితవాదుల సంస్థ అయి, దానికి జాతీయ పార్టీ హోదా పోయింది. కాంగ్రెస్ సభ్యత్వం కూడా బాగా పడిపోయింది. 1908 నుంచి 1915 వరకూ జరిగిన కాంగ్రెస్ సమావేశాలలో పాల్గొన్న ప్రతినిధుల సంఖ్య, బాగా తక్కువ. కాంగ్రెస్ తీర్మానాలను పట్టించుకొనే వారే దేశంలో లేకుండా పోయారు.

ఆరేండ్ల శిక్షానంతరం, తిలక్ జైలు నుంచి 1914 జూలైలో విడుదలయ్యాడు. దేశ రాజకీయాల్లో నిర్లిప్తత, నిరాశ వ్యాపించినట్లు, జైలు నుంచి వచ్చిన తిలక్ గ్రహించాడు. కాంగ్రెస్‌లో నూతనోత్తేజాన్ని కలిగించే శక్తి, తిలక్‌కు మాత్రమే ఉన్నదని చాలామంది అభిప్రాయపడ్డారు. భారత జాతీయ కాంగ్రెస్ తిరిగి జాతీయ పార్టీ కావాలంటే, అతివాదులకు దానిలో పునః ప్రవేశం కల్పించాలని చాలామంది భావించారు. కానీ, దీనికి ఫిరోజ్‌షా మెహతా తీవ్ర అభ్యంతరం తెలియచేశాడు. ఒక వర్గానికి చెందిన పార్టీ, జాతీయ పార్టీ కాలేదు; అటువంటి పాక్షిక సంస్థకు జాతీయ సమస్యలు చర్చించే హక్కు లేదు; అని సురేంద్రనాధ్ బెనర్జీ అన్నాడు. కొత్త జాతీయవాదులను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోడానికి, సంప్రతింపులు ప్రారంభమయ్యాయి. గోఖలే 1915 ఫిబ్రవరిలోను, అదే సంవత్సరం నవంబర్‌లో ఫిరోజ్ షా మెహతా మరణించడంతో, అతివాదులకు కాంగ్రెస్‌లో పునః ప్రవేశం కల్పించడానికి వీలు కలిగింది. తిలక్, ఇతర అతివాదులను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోడానికి, కాంగ్రెస్ నిబంధనలను సవరించవలసి వచ్చింది. దానికి గానూ, అనిబిసెంట్ చాలా కృషి చేసింది. 1916 లక్నో కాంగ్రెస్ సమావేశంలో తిరిగి అతివాదులు కాంగ్రెస్‌లో ప్రవేశించారు. అందువల్ల, లక్నో కాంగ్రెస్‌కు జాతీయోద్యమ చరిత్రలో ప్రాముఖ్యం ఉన్నది.

4. బిపిన్‌చంద్ర పాల్

5. 1905 వారణాసి కాంగ్రెస్ సమావేశం

6. 1906 కలకత్తా కాంగ్రెస్ సమావేశం

7. 1907 సూరత్ కాంగ్రెస్ సమావేశం

8. 1916 లక్నో కాంగ్రెస్ సమావేశం

## 8.7 ఉపయుక్త గ్రంథాలు


1. Andrews, C. Mookerjee, Girija : **The Rise and the Growth of the Congress**
2. Besant, Annie : **How India Wrought for Freedom**
3. Ghosh, Pansy Chaya : **The Development of the Indian National Congress**
4. Gopal, Ram : **Lokamanya Tilak**
5. Gopal, S : **British Policy in India,1885 - 1905**
6. Majumdar, Biman -Behari : **Congress and Congressmen in Pre- Gandhi Era,1885-1917**
7. Majumdar, Subodh Chandra : **Congress Leftism**
8. Msani, R. P : **Dadabhai Naoroji, The Grand Old Man of India.**
9. Nariman : **Whither Congress**
10. Pal, Bipin Chandra : **Memoirs of My life and Times**
11. Sitaramayya, Pattabhi Dr. B. : **History of the Indian National Congress (2 Vols.)**
12. Somerwell, Hayland John : **Gopal Krishna Gokhale, His life and Speeches**
13. Weddern burn, William Sir : **Allan Octavian Hume**
14. Wolpert Stanley : **Tilak and Gokhale**


BRAOU

## 9.1 పరిచయం

1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ఒక నూతన శకానికి నాంది పలికింది. జాతీయోద్యమానికి ఒక ఊపును, కొత్త ఒరవడిని, ఇంతకు ముందెన్నడూ లేని స్ఫూర్తిని కలిగించడం, ఈ ఉద్యమం ప్రత్యేకత. స్వదేశీ ఉద్యమంగా ప్రారంభమై, స్వరాజ్య ఉద్యమంగా రూపొందిన ఈ ఉద్యమంలో, దాదాపు అన్ని వర్గాలు పాల్గొనడం గమనార్హం. ఇందులో, మహిళలు, విద్యార్థులు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజానీకంలో అధికులు, ప్రథమంగా రాజకీయాలలో పాల్గొనడం జరిగింది. మూడు సంవత్సరాలపాటు ఈ ఉద్యమం, ప్రజా ఉద్యమంగా కొనసాగింది. కాగా ఐదు సంవత్సరాల ఈ ఉద్యమ గమనంలో, భారత జాతీయోద్యమం లోని ప్రధాన రాజకీయ పోకడలు, ధోరణులు పొడచూపాయి. సంప్రదాయ మితవాదం (Conservative moderation) నుండి రాజకీయ అతివాదం (Political extremism) వరకు, ఉగ్రవాదం (Terrorism) నుండి సోషలిజపు తొలి భావాల వరకు, అన్ని ఆలోచనా ప్రవృత్తులు ఈ స్వదేశీ ఉద్యమంలో చోటుచేసుకున్నాయి. ఈ ఉద్యమ ప్రభావం, రాజకీయాలకే పరిమితం కాలేదు. సంగీత, సాహిత్య, విజ్ఞాన శాస్త్ర, కళ, పారిశ్రామిక రంగాలకు విస్తరించి, వాటిని సుసంపన్నం గావించింది.

ఇంత గొప్ప ఉద్యమానికి నాయకత్వం వహించిన వారు, అతివాదులు లేక తీవ్రవాదులు (Extremists). వీరు అవలంభించిన విధానం వలన వీరిని, జాతీయవాదులు (Nationalists) అని కూడా పేర్కొనడం జరిగింది. వీరు మితవాదుల (Moderates) వలే ప్రభుభక్తిని గాక, ప్రజాశక్తిని నమ్మినవారు. జాతీయతా వాదులైన వీరు, ఒక ప్రత్యేక జాతీయతత్వాన్ని, దానిని ఆచరణ సాధ్యం చేయడానికి, ఒక విశిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించారు.

BRAOU

## 9.2 స్వదేశీ ఉద్యమం పుట్టుక

స్వదేశీ ఉద్యమం బెంగాల్‌లో ఉద్భవించడానికి ప్రధాన కారణం, బెంగాల్ విభజన. ప్రజాభిప్రాయాన్ని ఏమాత్రం లక్ష్యపెట్టక, ఈ నిరంకుశ చర్యకు ఉపక్రమించిన వాడు, రాజప్రతినిధి కర్జన్ (1899-1905). విభజనను రద్దు గావించడానికి ప్రజలు సాగించిన విభజన వ్యతిరేక ఉద్యమం కొమ్మ నుండి చిగిర్చిన రెమ్మ, 'స్వదేశీ ఉద్యమం'. ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని సవాల్‌గా తీసుకొని, బెంగాల్ ప్రజలు సాగించిన మహోన్నత ప్రతిఘటనోద్యమంలో ప్రథమ ఘట్టం, విభజన వ్యతిరేక ఉద్యమం. రెండవ ఘట్టం, స్వదేశీ ఉద్యమం.

పరిపాలనా సామర్థ్యం మెరుగుపర్చడం కోసమే, బెంగాల్ విభజన నిర్ణయం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, దీనిని ప్రతిపాదించడంలో కర్జన్ ఉద్దేశాలు వేరుగా ఉన్నాయి. ఈ చర్య ద్వారా అతడు, భారతీయ ప్రయోజనాలకు అత్యంత హానికరమైన కొన్ని రాజకీయ లక్ష్యాలు సాధించ దలచాడు. బెంగాల్‌లో బెంగాలీల ప్రాధాన్యాన్ని పూర్తిగా నిర్మూలించి, వారిలో అనైక్యతను ప్రోత్సహించ రాజకీయాలకు, చైతన్యానికి కేంద్ర బిందువుగా ఉన్న కలకత్తా నగర ప్రాముఖ్యతను తగ్గించి, జాతీయతా భావాన్ని మొగ్గలో తుంచి, బ్రిటిష్ పాలనను దృఢంగా పాతుకొనేటట్లు చేయడమే అతని ధ్యేయం. సామ్రాజ్య ప్రయోజనాల కోసం, దేశాన్ని కత్తి బలంతో నిలబెట్టుకోవాలన్న అతని రాజనీతికి బెంగాల్ విభజన పరాకాష్ట.

దురుద్దేశాలను, ప్రభుత్వ దుర్నీతిని స్పష్టంగా గ్రహించి, దానిని ఏకగ్రీవంగా ఖండించారు. విభజన వ్యతిరేక ఉద్యమానికి, స్వదేశీ ఉద్యమానికి నాంది పలికారు.

## 9.3 విభజన ప్రతిపాదనకు ప్రతిఘటన, 1903 - 1905

డిసెంబర్ 1903లో విభజన ప్రతిపాదనలు వెల్లడయ్యాయి. వెనువెంటనే, ఐచ్ఛికమైన నిరసన బెంగాల్ అంతటా ప్రారంభమైంది. ఈ పథకం వివరాలు వెల్లడైన మొదటి రెండు నెలల లోనే తూర్పు బెంగాల్‌లో 500 సమావేశాలు జరిగాయి. ఇందులో ఢాకా, మైమెన్ సింగ్, చిట్టాకాంగ్‌లలో జరిగిన సమావేశాలు ముఖ్యంగా పేర్కొనదగినవి. విభజన ప్రతిపాదనను విమర్శనాత్మకంగా వివరిస్తూ, విశ్లేషిస్తూ ముద్రించిన దాదాపు 50 వేల కరపత్రాలు, బెంగాల్ అంతటా పంచబడ్డాయి. సురేంద్రనాథ్ బెనర్జీ, కృష్ణకుమార్ మిత్రా, ప్రదీప్ చంద్ర రే మొదలైన నాయకులు బెంగాలీ, హితవాధి, సంజీవని మొదలైన వార్తాపత్రికల ద్వారా, విభజనను గర్హిస్తూ, వార్తా ప్రచారాన్ని (Press Campaign) తీవ్రతరం చేసారు. ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు. 1904 మార్చిలో, 1905 జనవరిలో కలకత్తా టౌన్‌హాల్లో బ్రహ్మాండమైన సభలు నిర్వహింపబడ్డాయి. రాష్ట్ర విభజనను అమలుచేయవద్దని కోరుతూ అనేక వినతి పత్రాలు కొన్ని సుమారు 70,000 మంది ప్రజలు సంతకం చేసినవి భారత ప్రభుత్వానికి, భారత రాజ్య కార్యదర్శికి (Secretary of State) కి పంపించారు. ఇంతవరకు ప్రభుత్వాన్ని సమర్ధిస్తూ వచ్చిన జమీందారులు కూడా, ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులకు మద్దతు పలికారు.

1903 నుండి 1905 వరకు సాగిన కార్యక్రమంలో, విజ్ఞాపనలు, వినతులు, ప్రసంగాలు, బహిరంగ సమావేశాలు, పత్రికా ప్రచారం మొదలైన మితవాద సాధనాలు ప్రముఖ పాత్రను వహించాయి. భారత దేశం లోను, ఇంగ్లండ్ లోను, విభజన ప్రతిపాదనకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించుటకు ప్రయత్నం చేయబడింది.

## 9.4 స్వదేశీ ఉద్యమ ప్రారంభం

ప్రజల తీవ్ర అసంతృప్తిని ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని మన్నించక, చట్టబద్ధమైన ఆందోళనా విధానానికి సమాధి కట్టింది. బెంగాల్ విభజన గురించిన ప్రకటన, 1905 జులై 19న వెలువడింది. జాతీయవాదులకు, కాంగ్రెస్ అనుసరిస్తున్న రాజకీయ యాచకత్వ విధానాలు నిష్ప్రయోజనాలని, లక్ష్య గమనానికి మరొక విధమైన వ్యూహ రచన అవసరమని స్పష్టమైంది. ప్రభుత్వ నిర్ణయ ప్రకటన జరిగిన కొద్ది రోజుల లోనే, దినాజ్‌పూర్, పబ్నా, ఫరీద్‌పూర్, జెస్సోర్, ఢాకా, బీర్‌భమ్, బారిసాల్ మొదలైన నగరాలలో అనేక ఐచ్ఛిక నిరసన సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో ప్రప్రథమంగా విదేశీ వస్తు బహిష్కరణ ప్రజ్ఞ చేశారు. కలకత్తాలో విద్యార్థులు విభజనకు వ్యతిరేకంగా, స్వదేశీకి అనుకూలంగా అనేక సభలు నిర్వహించారు.

ఆగస్టు 7న కలకత్తా టౌన్ హాల్‌లోను, చుట్టు పక్కలా జనంతో కిక్కిరిసిన బ్రహ్మాండమైన సభ, ప్రదర్శన జరిగాయి. ఈ సభలో బ్రిటీష్ వస్తు బహిష్కార తీర్మానం ఆమోదించబడింది. బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం ముందెన్నడూ లేనంత స్థాయికి పెరిగింది. స్వదేశీ ఉద్యమానికి ఇప్పుడు ఒక కేంద్రం, ఒక నాయకత్వం లభించింది. సురేంద్రనాథ్ బెనర్జీ వంటి మితవాదనాయకులు కూడా మాంచెస్టర్ వస్త్రాలను, లివర్‌పూల్ ఉప్పును బహిష్కరించవలసిందిగా ప్రచారం చేసారు. 1905 అక్టోబర్ 16న విభజన అమలులోకి వస్తుందని, ప్రభుత్వం సెప్టెంబర్ 1న ప్రకటించింది. ఆనాటి

BRAOU

## 9.5 స్వదేశీ ఉద్యమం-స్వభావం

రాజ్యాంగబద్ధ ఆందోళన విఫలమవడంతో, బెంగాలీలు తమ లక్ష్యసాధనకై బహిష్కరణ ఉద్యమాన్ని చేపట్టారు. స్వతహాగా, బహిష్కరణ భావన (concept) ఆర్థికపరమైంది. బ్రిటీష్ వస్తువులను ముఖ్యంగా, మాంచెస్టర్ నుండి దిగుమతి అయ్యే వస్త్రాలను బహిష్కరించి, బ్రిటీష్ వారిపై ఆర్థిక ఒత్తిడిని తీసుకొని రావడం మొదటి లక్ష్యం. స్వదేశీ పరిశ్రమలు బతికి బట్టకట్టడానికి ధర ఎక్కువైనా, నాణ్యత తక్కువైనా సరే, స్వదేశీ వస్తువులను కొనడానికి అంకితం కావడం రెండవది. బహిష్కరణ ఉద్యమంలో స్వదేశీ ఉద్యమం ఒక ప్రధాన భాగం. ఈ రెండు పరస్పరాశ్రయాలు. అందుకనే, ఆనాటి నాయకులు ఈ రెండు నినాదాలను ఇచ్చారు.

భారత పరిశ్రమల అభివృద్ధికి ఆర్థికపరమైన నినాదంగా 'స్వదేశీ'ని ఇదివరలో కొందరు మహారాష్ట్ర, బెంగాల్ ప్రముఖులు ప్రచారం చేశారు. 1870 లో భోలానాధ్ చంద్ర బ్రిటీష్ వారిపై ఒత్తిడి తెచ్చేందుకు, 'బహిష్కరణ' నినాదం ఇచ్చాడు. 1896 లో తిలక్ 'బహిష్కార' ఉద్యమాన్ని నడిపాడు. కాగా, అనుకూల వాతావరణం లేక, ప్రజలలో జాతీయ దృక్పథం లేక, అవి అందరి దృష్టిని అంతగా ఆకర్షించలేదు, విజయవంతం కాలేదు. దురహంకార ప్రభుత్వ నిరంకుశ చర్య, ప్రజలలో చైతన్యాన్ని కలిగించి, వారిని ఏకీకృతం చేయడంతో, విసిగివేసారిన ప్రజానీకం బహిష్కరణ, స్వదేశీలను రెండు వజ్రాయుధాలుగా ఉపయోగించుకొన్నారు. 1905లో అవి నినాదాలై, కొత్త అర్థాన్ని, క్రొత్త ఉత్తేజాన్ని సంతరించుకొన్నాయి. ఆధునిక, ఆర్థిక స్వరూపాన్ని దాల్చాయి. జాతీయవాద నాయకుల నాయకత్వం కింద, 50 మిలియన్ల బెంగాలీలు తమ లక్ష్య సాధనకు ప్రతిఘటనోద్యమాన్ని కొనసాగించారు.

దినదినాభివృద్ధి చెందుతున్న జాతీయతా భావ ప్రభావం వల్ల బహిష్కరణ, స్వదేశీ భావాలకు ప్రజలు కల్పించిన అర్థం, వారు నిర్దేశించుకున్న పరిధి విపులతరం అయింది. ఆర్థిక బహిష్కరణ ద్వారా బెంగాల్ విభజన రద్దును సాధించాలనే లక్ష్యం, క్రమక్రమంగా, వెనుకబడి పోయింది. ఉధృతమౌతున్న కొద్ది ఈ ఉద్యమం, వివిధ దశలు అధిగమించింది. "మంచి ప్రభుత్వం స్వపరిపాలనకు ప్రత్యామ్నాయం కాదు" ("Good government is no substitute for self-government")అనే దృక్పథం ఉదయించింది. స్వరాజ్య సముపార్జనకు ప్రతి రంగంలోను బ్రిటీష్ వారికి సహాయ నిరాకరణ చెయ్యాలనే భావం, క్రమంగా బలపడింది. స్వదేశీ భావం స్వదేశీ పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే పరిమిత లక్ష్యాన్ని అధిగమించి, అన్ని రంగాలలో భారతీయతకు అంకితమవ్వాలనే భావంగా స్థిరపడింది. ప్రజలలో నూతనంగా వృద్ధి చెందుతున్న దేశభక్తి, జాతీయత ఈ పరిణామానికి సహకరించాయి. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారిపై సాగిన నిర్బంధకాండ కూడా, మరో రకంగా స్వదేశీ ఉద్యమాన్ని పెంపొందించింది.

## 9.6 స్వదేశీ ఉద్యమం-కార్యక్రమం

బెంగాల్‌లో స్వదేశీ ఉద్యమం జాతీయవాదుల సారథ్యంలో జరిగింది. వీరి ప్రభావం, ఆ ఉద్యమ గమనం, పోకడపై అధికంగా ఉంది. ఈ ఉద్యమ ప్రచారానికి, విజయానికి వీరు నూతన పంథాను, ప్రక్రియలను అనుసరించారు. ఈ ఉద్యమమే, అనతి కాలంలో స్వరాజ్యోద్యమంగా రూపొందింది. దీనికి జాతీయవాదులు ప్రతిపాదించిన తత్వం, కార్యక్రమ విధానం, ఆధారమయ్యాయి. వీరు, మితవాదుల 'మెతక విధానాన్ని' వదిలి, ఒత్తిడి విధానాన్ని అనుసరించారు. వీరి లక్ష్యం, స్వరాజ్య సంపాదన. దీని కొరకు ఆత్మ విశ్వాసం, త్యాగం, సామాన్య ప్రజల సహకారం, సాత్విక నిరోధం, ప్రధాన సాధనాలుగా



BRAOU

## 9.7 స్వదేశీ ఉద్యమం-వ్యాప్తి

పోరాటానికి ఉద్యమం నిర్దేశించిన అనేక అంశాలలో అందరినీ ఆకర్షించింది, అధికంగా అమలు జరుపబడింది, విదేశీ వస్తుబహిష్కరణ. ఇది, పూర్తిగా విజయవంతమైంది. మొదటి దశలో విదేశీ వస్త్రాలకు మాత్రమే పరిమితమైన బహిష్కరణ ఉద్యమం, క్రమక్రమంగా ఇతర విదేశీ వస్తువులకు వ్యాపించింది. వీటిలో ఉప్పు, నూలు, పంచదార, పాదరక్షలు, సిగరెట్లు ఎక్కువ ప్రాధాన్యత పొందాయి.

విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ ఉద్యమాలను బలపరుస్తూ, బెంగాల్‌లో వేలాది సభలు జరిగాయి. భారతదేశంలోని తదితర ప్రాంతాల్లో కూడా ముఖ్యపట్టణాలలో సభలు జరిగాయి. 'వందేమాతరం', దేశమంతటా జాతీయ నినాదమైంది. ప్రభుత్వం లాఠీలు, తుపాకులు, కొరడాలు ఉపయోగించి, ఎన్నో విధాలా శిక్షించినా ఉద్యమం ఆగలేదు. పట్టణాలతో జిల్లాకేంద్రాలు పోటీ పడ్డాయి. అందులో, అగ్రగామి బారిసాల్ జిల్లా. బారిసాల్‌లో అశ్వనీకుమార్ దత్తా, అతని అనుచరులది నాయకత్వం. ప్రజాకవి ముకుంద దాస్ గేయాలతో ఉత్తేజితులైన గ్రామీణ, ప్రజలు ఆ జిల్లా ఉద్యమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రముఖ ముస్లిం నాయకులు కూడ, విభజన వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. బారిస్టర్ అబ్దుల్ రసూల్, వర్తక ప్రముఖుడు గజ్నవి, ప్రముఖ ప్రచారకుడు లియాకత్ హుస్సేన్ లాంటి వారు, స్వదేశీ ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారు. 1906 ఏప్రిల్‌లో బారిసాల్ లో జరిగిన బెంగాల్ రాష్ట్ర వార్షిక మహా సభకు, అబ్దుల్ రసూల్ అధ్యక్షత వహించాడు. కాని, ఆర్థిక, రాజకీయ, మత సంబంధమైన అంశాల మూలంగా, ముస్లింలలో సామాన్య ప్రజానీకం ఈ ఉద్యమాన్ని అంతగా పట్టించుకోలేదు. తూర్పు బెంగాల్‌లో కొంతమంది ముస్లింలు, ఢాకాకు చెందిన నవాబ్ సలీముల్లా నాయకత్వంలో విభజనను ఆహ్వానించారు.

B R A O U

బ్రిటీష్ వస్త్రాలను బహిరంగ ప్రదేశాలలో తగల బెట్టారు. 1906 ఫిబ్రవరి 27 న, కలకత్తాలో కాలేజి స్క్వేర్‌లో, విదేశీ వస్త్ర దహనం జరిగింది. విదేశీ వస్త్ర, వస్తు దుకాణాలను పికెటింగ్ చేశారు. విదేశీ వస్తువులతో పూజలు చేయడానికి అర్చకులు నిరాకరించారు. విదేశీ గాజులను, గాజుసామాగ్రిని స్త్రీలు బహిష్కరించారు. విద్యార్థులు, విదేశీ కాగితం వాడడానికి నిరాకరించారు. బ్రిటీష్ పరిశ్రమలతో సంబంధం వున్న వ్యక్తులను అభిమానించడం డాక్టర్లు, లాయర్లు మానివేశారు. బారిసాల్ లాంటి పట్టణాలలో వర్తకులే, ఐచ్ఛికంగా విదేశీ ఉప్పును బజారులో పారేశారు.

ఈ ఉద్యమ కాలంలో, పారిశ్రామిక రంగంలో సమ్మెలు కూడా జరిగాయి. వీటిలో, బర్న్ ఐరన్ వర్క్స్ (Burn Iron Works), గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెస్, బెంగాల్ గవర్నమెంట్ ప్రెస్, ఫోర్ట్ గ్లోస్టర్ జ్యూట్ మిల్స్ (Fort Gloster Jute Mills), ఈస్ట్ ఇండియా రైల్వే, కలకత్తా టెలిగ్రాఫ్‌లకు చెందిన ఉద్యోగులు నిర్వహించిన సమ్మెలు ముఖ్యమైనవి. ఇవి, ఆర్థిక సమస్యల పరిష్కారంకై చేసినప్పటికి, రాజకీయ ధోరణిని కూడా కలిగి ఉన్నాయి. విదేశీ యాజమాన్యాలకు వ్యతిరేకంగా జరుపబడిన ఈ సమ్మెలకు, జాతీయవాదుల మద్దతు లభించింది. 'వందేమాతరం' ఒక సంపాదకీయంలో సమ్మెలను సమర్థించింది.

బ్రిటీష్ వస్తువుల ఆర్థిక బహిష్కరణ వల్ల, స్వదేశీ వస్తువులకు గిరాకి పెరిగింది. దేశీయ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహం కలిగింది. అనేక బట్టల మిల్లులు, అగ్గిపెట్టెలను,

చేసింది. పాఠశాలల, కళాశాలలనుండ బహిష్కరించింది. కొందరు విద్యార్థులను ప్రభుత్వాధికారులు నిర్బంధించారు. కొందరిని పోలీసులు లాఠీలతో కొట్టి బాధించారు. ఇటువంటి పరిస్థితులలో, ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా, జాతీయ భావాన్ని ప్రోత్సహించడానికి జాతీయ విద్యాలయాలు స్థాపించబడ్డాయి.

జాతీయ పాఠశాలలను, కళాశాలలను స్థాపించడానికి విరాళాలు సేకరించబడ్డాయి. 1905 నవంబర్ లో సుబోధ్ చంద్రమల్లిక్ జాతీయ విద్యాభివృద్ధికి లక్షరూపాయల విరాళ మిచ్చాడు. మైమెన్ సింగ్ జమీందార్లు కూడా విరాళాలిచ్చారు. 1906 ఆగస్ట్ 15న కలకత్తా టౌన్ హాల్ లో జరిగిన సభలో 'జాతీయ విద్యాసమితి' ఏర్పర్చ బడింది. డిసెంబర్ లో కలకత్తాలో సమావేశమైన కాంగ్రెస్, జాతీయ విద్యను సమర్థిస్తూ ఒక తీర్మానం చేసింది. ప్రతిరంగంలో ప్రజలు స్వదేశీ ఉద్యమాన్ని ఆత్మ విశ్వాసంతో, జాతి గౌరవాన్ని ఇనుమడింపచేసే విధంగా అనుసరించవలసి ఉందని, భారతదేశ శ్రేయస్సు వృద్ధి చెందడానికి పారిశ్రామిక, రాజకీయ, విద్యారంగాలలో పూర్తిగా స్వదేశీయతను అనుసరించవలసి ఉందని, కాంగ్రెస్ లో జాతీయ విద్యకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదించిన హిరేంద్రనాథ దత్త పేర్కొన్నాడు.

1906లో అరవింద ఘోష్ కళాశాల అధ్యక్షుడుగా 'బెంగాల్ నేషనల్ కాలేజి' స్థాపించబడింది. కొద్ది కాలంలోనే, దేశమంతటా అనేక జాతీయ పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. వీటిలో, మాతృ బాషలో బోధన జరగడం వల్ల, ఇవి అందరికి అందుబాటులోకి వచ్చాయి. సాంకేతిక విద్యావ్యాప్తికి, బెంగాల్ టెక్నికల్ సంస్థ స్థాపించబడింది. జపాన్ లో స్వదేశీ పరిశ్రమలలో శిక్షణ పొందడానికి, నిధులు సేకరించ బడ్డాయి.

స్వదేశీ ఉద్యమం సాంస్కృతిక రంగంపై కూడా గొప్ప ప్రభావాన్ని చూపింది. రవీంద్రనాద్ టాగూర్, రజనీకాంత్ సెన్, ద్విజేంద్రలాల్ రే, ముకుంద దాస్, సయ్యద్ అబుమహమ్మద్ లు రాసిన దేశభక్తి గేయాలను, బెంగాల్ ప్రజలు ఈ నాటికీ మరవలేదు. ఇందులో, రవీంద్రుడు రచించిన 'అమర్ సోనార్ బంగ్లా' (Amar Sonar Bangla) ప్రత్యేకంగా పేర్కొనదగింది. విజ్ఞానశాస్త్ర రంగాన్ని, కళారంగాన్ని, జానపద సంగీత రంగాన్ని, ఈ ఉద్యమం సుసంపన్నం గావించింది.

## 9.8 ఆంధ్రలో వందేమాతరోద్యమం

ఆంధ్రలో కూడా వందేమాతర (స్వదేశీ) ఉద్యమం, చాలా తీవ్రస్థాయిలో జరిగింది. దీని సందేశానికి అత్యధిక ప్రచారం ఇవ్వడానికీ, తగిన రీతిలో నిర్వహించడానికి, అన్ని ప్రయత్నాలు చేయబడ్డాయి. స్వదేశీ వస్తువులు అమ్మడానికి, ప్రచారం కొనసాగించడానికి ఒక జాతీయ నిధిని, పారిశ్రామిక సంఘాన్ని స్థాపించారు. స్వదేశీ వస్తువులు తయారు చేయటంలో శిక్షణ పొందడానికి, కొందరు విద్యార్థులను జపాన్ పంపించడానికి నిర్ణయించారు.

1906 ఫిబ్రవరిలో మద్రాస్ లో స్వదేశీ ఉద్యమం ప్రచారం చేయడానికి జరిగిన బహిరంగ సభలో, అనాడు విద్యార్థులుగా ఉన్న గాడిచెర్ల హరి సర్వోత్తమరావు, అదిపూడి సోమనాధరావులు పాల్గొన్నారు. తర్వాత, ఒక స్వదేశీ లీగ్ ప్రారంభమైంది. విదేశీ వస్తువులు సాధ్యమైనంత వరకు దిగుమతి చేసుకోరాదని తీర్మానించారు. స్వదేశీ లీగ్ న్యాపతి సుబ్బారావు, వెంకటరమణ రావులు ఉత్తర ఆంధ్ర జిల్లాలలో పర్యటించి, స్వదేశీ సందేశాన్ని ప్రచారం చేశారు. తర్వాత, సి.వై. చింతామణి కూడ నెల్లూర్, గుంటూర్, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరాలలో జరిగిన సభలలో మాట్లాడి, స్వదేశీ ఉద్యమానికి అధిక ప్రచారం తెచ్చారు. జిల్లాలలో పారిశ్రామిక సంస్థలు స్థాపించవలసిందిగా తీర్మానాలు

ప్రవేశపెట్టారు. అందులో, కెంప్ చర్య వల్లనే ఈ గొడవ ప్రారంభమైందని, మామూలు పరిస్థితులు నెలకొనేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అయినా, ప్రభుత్వం 50 మందిని అరెస్టు చేసింది. అందులో, కొందరు కార్మికులున్నారు. వారికి, సానుభూతిగా కార్మికులు సమ్మెచేశారు. రేవు పని స్తంభించింది. ప్రభుత్వాధికార్లు మరెవరిని అరెస్ట్ చేయబోమని, హామీ ఇచ్చిన తర్వాత, సమ్మె విరమణ జరిగింది. అదనపు పోలీసులను ప్రభుత్వం నియమించింది. 7 వారాలు కాకినాడ ఉద్రిక్త, భయానక వాతావరణంలో వుంది. నవంబర్ నాటికిగాని, ప్రభుత్వం పోలీసులను తొలగించలేదు. అరెస్ట్ చేయబడిన 50 మందిలో, చివరికి 13 మందికి శిక్షలు విధించారు. పోలీసు జులుంలో సాక్ష్య సేకరణ జరిగిందని, కెప్టెన్ కెంప్ చర్య వల్లనే గొడవంతా ప్రారంభమైందని తేలింది. కెంప్ చేతిలో దెబ్బలు తిన్న కృష్ణారావుకు నష్టపరిహారంగా, రు 100. ఇచ్చారు. బిపిన్‌చంద్ర పాల్ ఇదివరలో ఇచ్చిన ఉపన్యాసాలే దీనికి కారణమని ప్రభుత్వం ఆరోపించింది.

బిపిన్‌చంద్ర పాల్ ఆంధ్ర పర్యటన తరువాత, లాలాలజపతిరాయ్‌ని ప్రవాసం పంపిన కారణంగా, ఆంధ్ర అంతటా అధిక్షేపణ సమావేశాలు జరిగాయి. స్వదేశీ ఉద్యమానికి అనుకూలంగా విద్యార్థులను జపాన్ పంపించే నిమిత్తం, విరాళాలు సేకరించబడ్డాయి. ఆంధ్రలో తొలి జాతీయ పాఠశాల, రాజమండ్రిలో న్యాపతి సుబ్బారావు పంతులు ఆధ్వర్యాన స్థాపించబడింది. స్వరాజ్య స్వదేశీ నినాదాలు బాగా ప్రచారంలోకి వచ్చాయి. అత్తిలి సూర్యనారాయణ రాసిన 'హిందూదేశ దారిద్ర్యం', ముట్నూరి సుబ్బారాయుడు, మంగిపూడి వెంకటశర్మ రచించిన 'మాతృ శతకం', ఇంకా, అనేక కరపత్రాలు, విరివిగా ప్రచారంలోకి వచ్చాయి. స్వదేశీ వస్తువులకు అనుకూలంగా, తీర్మానాలు చేయబడ్డాయి. బందరులో జాతీయ కళాశాల స్థాపనకై ఒక సంఘాన్ని స్థాపించి, కోపల్లె హనుమంతరావు, పట్టాభి సీతారామయ్య, నిధులు వసూలు చేశారు. ప్రతి చోట, స్వదేశీ వస్తు విక్రయశాలలు నెలకొల్పబడినాయి. కళాశాలనుండి తొలగించబడిన తరవాత బెజవాడలో స్థిరపడిన సర్వోత్తమరావు, బందరు జాతీయ కళాశాలకై కృషి చేశాడు.

ఇతర రాష్ట్రాలలో లాగా ఆంధ్రలో కూడా, ప్రభుత్వ నిర్బంధకాండ కొనసాగింది. గాడిచర్ల హరిసర్వోత్తమ రావు సంపాదకులుగా, బోడినారాయణ రావు ముద్రాపకులుగా, పింగళి లక్ష్మీనారాయణ అధిపతిగా 'స్వరాజ్యపత్రిక' నెలకొల్పబడింది. ఈ పత్రిక, ప్రభుత్వ చర్యలను విమర్శించుతూ వచ్చింది. ప్రభుత్వం, హరి సర్వోత్తమ రావు, నారాయణ రావులను అరెస్టు చేసింది. మచిలీపట్నంలో విచారణ జరిపి ఆరేసి నెలలు కఠిన శిక్ష విధించారు. శిక్ష చాలదని ప్రభుత్వం అప్పీలు చేయగా, హరి సర్వోత్తమ రావుకు మూడేళ్ళకు శిక్ష పెంచారు. పింగళి లక్ష్మీనారాయణకు అరెస్ట్ వారంటురాగా ఆయన పుదుచ్చేరికి తప్పించుకు పోయాడు. స్వరాజ్య పత్రిక ఆ కారణంగా 16 సంచికలు మాత్రమే వచ్చిన తర్వాత, ఆగిపోయింది. ముట్నూరు కృష్ణారావుపై అరెస్టు వారెంటు రాగా, ఆయన కృష్ణా పత్రిక సంపాదకత్వానికి రాజీనామా ఇచ్చాడు. చిల్లరిగి శ్రీనివాసరావుపై అరెస్ట్ వారంటు రాగా, ఆయన నడిపే 'నవయుగ' పత్రిక నిలిచిపోయింది. మద్రాస్‌లో, తెలుగులో జాతీయోద్యమం గురించి ఉపన్యసించిన యతిరాజ్ సురేంద్రనాథ్‌కు జైలు శిక్షపడింది. ఈ విధంగా, 1908 లో ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేసింది.

వందేమాతర ఉద్యమ ఫలితంగా, ఆంధ్రలో రాజకీయ అవగాహన చైతన్యం వృద్ధి చెందాయి. స్వదేశీ పట్ల అభిమానం పెరిగింది. జాతీయ విద్య ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఆందోళనా సాధన ప్రాముఖ్యత గుర్తించబడింది. ఆంధ్రలో ప్రత్యేక రాష్ట్ర వాంఛకు, ఈ ఉద్యమం దోహదం చేసింది.

B R A O U

ఈ ఉద్యమం, తదేక దీక్షతో కొనసాగడానికి ముఖ్య కారణం, విద్యార్థులు ఇందులో పాల్గొనడమే. వేలకు వేల విద్యార్థులు ఉద్యమంలో స్వచ్ఛంద సేవకులుగా పాల్గొనడం చేతనే, నాయకులు మొదలైన వారు తలపెట్టిన కార్యక్రమాలు ఫలప్రదమయ్యాయి. వీరు, దేశభక్తిని తమలో నింపుకొని, దృఢ నిశ్చయంతో, అంతులేని ఉత్సాహంతో, వెనుకంజ వేయక, ఉద్యమమే తాము, తామే ఉద్యమం అనే అంకిత భావంతో, ప్రభుత్వ తీవ్ర చర్యలను కూడా లక్ష్యపెట్టక, స్వదేశీ సందేశ వ్యాప్తికి, ఉద్యమ విజయానికి, సాంఘిక సేవకు ఎనలేని కృషిసల్పారు. విదేశీ వస్తువులను అమ్మే దుకాణాల వద్ద, పికెటింగ్ జరిపేవారు. ప్రచారంలోను, పికెటింగ్‌లోను ముఖ్యపాత్ర వహించేవారు. అందుచేతనే, విద్యార్థులను జాతీయోద్యమం నుండి దూరం చేయడానికి ప్రభుత్వం, నిషేధాజ్ఞలను జారీచేసింది. యువత ఉద్యమానికి ఊపిరి అని తెలియచేసిన ఘనత, ఈ ఉద్యమానికి చెందుతుంది.

## 9.10 ఉద్యమ క్షీణత

1908 మధ్యవరకు ఉద్యమం, ముమ్మరంగా సాగింది. బహుముఖ కార్యక్రమాలు, కార్యా చరణ శీలత వల్ల, ఈ ఉద్యమం అధిక వర్గాలను ప్రథమంగా, ఆధునిక జాతీయ రాజకీయాలలో భాగస్వాములను చేసింది. మరికొన్ని వర్గాలను, ఆధునిక రాజకీయ భావాల పరిధిలోకి తీసుకువచ్చింది.

కాగా, ఈ ఉద్యమం 1908 తర్వాత నుండి తన ప్రజా ఉద్యమ స్వభావాన్ని, తీవ్రతను క్రమంగా కోల్పోసాగింది. దీనికి అనేక కారణాలున్నాయి. ఈ ఉద్యమాన్ని, ప్రభుత్వం విప్లవ భావాలుగల ఉద్యమంగా పరిగణించి, ఉద్యమాన్ని అణచడానికి, అన్ని విధాలైన నిరంకుశ చర్యలు తీసుకొంది. 1906 నుండి ప్రభుత్వ దమన కాండ బాగా పెరిగింది.

ఉద్యమాన్ని అణచడానికి ప్రభుత్వం ప్రజలపైన అనేక నిర్బంధాలు విధించింది. బహిరంగ సభ లను, సమావేశాలను, ఊరేగింపులను నిషేధించింది. వీటిలో పాల్గొన్న ప్రజలను, పోలీస్ అధికార్లు లాఠీలతో బాది, భయానక వాతావరణాన్ని సృష్టించారు. ద్వీపాంతర వాస శిక్షలు, జరిమానాలు విధించింది. వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యంపై ఆంక్షలు విధించింది. న్యాయస్థానాలలో విచారణ నిమిత్తం లేకుండా శిక్షించడం, మొదలైన దండనాధికారాన్ని నిరంకుశంగా వినియోగించింది. బెంగాల్‌లో 1906-09 మధ్య, 550 కేసులు ప్రభుత్వం పెట్టింది. విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొంది. వారిని, లాఠీలతో కొట్టి క్రూరంగా శిక్షించారు. ఆందోళనలో చేరిన విద్యార్థులు చదివే విద్యాలయాలకు, గ్రాంట్‌లను ఇయ్యరాదనే ఆజ్ఞలను జారీచేసింది. జరిమానాలను విధించడం, విద్యాలయాలనుండి తొలగించడం, పరీక్షలకు హాజరు కాకుండ నిషేధిస్తూ, సర్క్యులర్లు జారీ చేసింది.

నూతన తూర్పు బెంగాల్-అస్సాం రాష్ట్రానికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితుడైన ఫుల్లర్ (Fuller) నిరంకుశ విధానాన్ని, అమిత క్రౌర్యంతో అమలు పరిచాడు. ప్రధానంగా, బారిసాల్ నగరం అతని నిరంకుశత్వానికి బలైంది.

బెంగాల్‌లో యుగాంతర్ (Yugantar), సంధ్య, అరవిందుని 'వందేమాతరం' పత్రికల రాత లకు ప్రభుత్వం హడలి పోయింది. పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించే కఠినమైన చట్టాలు, 1908, 1910లో వచ్చాయి. 'వందేమాతరం' సంపాదకుడు అరవింద గోష్, 'సంధ్య' సంపాదకుడు, ఉపా ధ్యాయ, 'యుగాంతర్' సంపాదకుడు భూపేంద్రనాధ్ దత్‌లను విచారించి శిక్షించారు. ఈ పత్రికలు నిషేధింపబడ్డాయి.

వేసి, ఊపిరి పీల్చుకొని, శక్తులన్నింటినీ కూడగట్టుకొని, ద్విగుణీకృత శక్తితో మరొక పోరాటానికి సంసిద్ధులవడం తప్పదు. ఇదే న్యాయం, ఈ ఉద్యమానికి కూడా వర్తిస్తుంది.

స్వదేశీ ఉద్యమం క్షీణిస్తూ, మరొక పోకడకు దారిచూపింది. అదే, విప్లవ ఉగ్రవాదం. ప్రజా ఉద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన దేశ యువత, ఉద్యమం నీరసించడం వల్ల అసంతుష్టు లయ్యారు. పిరికితనంతో తెరమరుగవలేని విప్లవోద్యమం, ఉగ్రవాదాలలో నమ్మకం ఉన్న కొందరు యువకులు, వ్యక్తిగత హింసావాదాన్ని, విప్లవోద్యమాన్ని ఆశ్రయించారు.

## 9.11 ఉద్యమ ప్రాముఖ్యత-ఫలితాలు

ప్రజా ఉద్యమం తగ్గిపోవడంతో, భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక శకం ముగిసింది.

1912 మార్చి 22 వ తేదీ ప్రకటన ద్వారా, ప్రభుత్వం బెంగాలీలకు జరిగిన అన్యాయాన్ని కొంతవరకు తొలగించింది. బెంగాల్ విభజనను రద్దు చేసి, సమైక్య బెంగాల్ రాష్ట్రాన్ని తిరిగి పునరుద్ధరించారు. కేంద్ర ప్రభుత్వ రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చారు.

స్వాతంత్ర్యం కోసం సాగిన భారత జాతీయ పోరాటంలో, స్వదేశీ ఉద్యమానికి ఒక విశిష్టస్థానం వుంది. జాతీయోద్యమ సంగ్రామంలో తరవాత దశలలో, గాంధీజీ అనుసరించిన అనేక మార్గాలను, ఈ ఉద్యమం ప్రజలముందుంచింది. సాత్విక నిరోధం, శాంతియుత సహాయ నిరాకరణ, జైళ్ళు నింపే కార్యక్రమం, సాంఘిక సంస్కరణ, నిర్మాణాత్మక కృషి మొదలైన మార్గాలను ఈ ఉద్యమం తన వారసత్వంగా అందించింది. మితవాద విధానాలు నిష్ప్రయోజనాలని నిరూపించింది. స్వాతంత్ర్య పోరాటానికి, జాతి మొత్తం ఉద్యమించాలని తెలిపింది. ప్రజలను రాజకీయాలలో భాగస్వాములను చేయవలసిన ఆవశ్యకతను, గుర్తింపచేసింది. ఈ లక్ష్యాలను, ఈ ఉద్యమం పూర్తిగా సాధించని విషయం వాస్తవమే అయినప్పటికీ, ఆ లక్ష్యాలను తొలిసారి ప్రకటించి, వాటి కొరకు తీవ్ర కృషిని సల్పడమే ఈ ఉద్యమ ప్రత్యేకత.

వలసత్వానికి (Colonialism) వ్యతిరేకంగా సాగించబడిన జాతీయ ప్రజా పోరాటంలో తొలిరెండు ఈ స్వదేశీ ఉద్యమం. అతివాదం ఛాయలకు కూడ దరిదాపుతాని భూపేంద్రనాథ్ బసు లాంటి ప్రముఖ రాజకీయ వేత్త, "బ్రిటీష్ పరిపాలన అంతానికి ఇది ఆరంభం" అని అన్నాడు.

ఈ ఉద్యమం, జాతీయ పోరాట స్వరూపాన్నే మార్చివేసింది. ఉద్యమంలో వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు. పత్రికలు నిర్భయంగా రాయడం ప్రారంభించాయి. ఆందోళనా పధానికి ప్రాముఖ్యత కలిగింది. విద్యార్థులు తిరగబడ్డారు. రాజకీయ ఆర్థిక పరిస్థితుల గురించి, ప్రజలు ఆలోచించ మొదలు పెట్టారు. ప్రభుత్వాన్ని ధిక్కరించడానికి, లాఠీ దెబ్బలు తినడానికి, జైళ్ళకు వెళ్ళడానికి, అవసరమైతే, దేశసేవలో ప్రాణత్యాగానికి సంసిద్ధులయ్యారు. ఈ విధమైన సంచలనాత్మక వైఖరిని, ప్రజలలో కనీసం కొందరిలోనైనా కలిగించడమే ఈ ఉద్యమ ఘనత.

బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం, కొత్త మలుపును తెచ్చిపెట్టిందని గాంధీజీ అభిప్రాయపడ్డాడు. "విజ్ఞాపన పత్రాలకు తోడుగా బలం ప్రదర్శించాలని, బాధలు పడడానికి సిద్ధపడాలనే నూతనభావం, ప్రజలలో ఈ ఉద్యమ ఫలితంగానే వచ్చిందని" గాంధీజీ అన్నారు.

3. ఏ కారణాల వల్ల స్వదేశీ ఉద్యమం క్షీణించిందో తెలుపండి.

4. స్వదేశీ ఉద్యమం బెంగాల్ లో ఉధృతంగా నిర్వహింపబడుటకు సహకరించిన అంశాలను విశ్లేషించండి.

5. ఆంధ్ర ప్రాంతంలో వందేమాతరోద్యమాన్ని గురించి రాయండి.

II. క్రింది ప్రశ్నలకు లఘువ్యాఖ్యలను రాయండి.

1. స్వదేశీ ఉద్యమ స్వభావాన్ని వర్ణించండి.

2. జాతీయవాదులు అనుసరించిన పద్ధతులను సమీక్షించండి.

3. బెంగాల్ లో సాగిన స్వదేశీ ఉద్యమంలో యువత నిర్వహించిన పాత్రను వివరించండి.

4. స్వదేశీ ఉద్యమ ప్రాముఖ్యతను పరిశీలించండి.

## 9.14 ఉపయుక్త గ్రంధాలు


1. Bipan Chandra & others : **India's Struggle for Independence**
2. Bipan Chandra : **Modern India**
3. Bose, N.S. : **The Indian National Movement - An Outline**
4. Majumdar, R.C. : **Struggle For Freedom Vol. II**
5. Majumdar, R.C. : **History of the Freedom Movement in India.**
6. Mukherjee, Haridas and Mukherjee, Uma : **The Origins of the National Movement 1905-1910**
7. Sankaran Nair, V. : **Swadeshi Movement**
8. Sumit Sarkar : **Modern India 1885 - 1947**
9. Sumit Sarkar : **The Swadeshi Movement in Bengal**
10. Tarachand : **History of the Freedom Movement in India, Vol. III**
11. Venkatarangaiah, M : **The Freedom Struggle in Andhra Pradesh (Andhra) Vol. II**
12. అల్లాడి వైదేహి : భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర
13. వెంకటరంగయ్య, మామిడిపూడి : భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, రెండవ భాగం
14. వెంకట రంగయ్య, ఇన్నయ్య : ఆంధ్రలో స్వాతంత్ర్య సమరం


BRAOU

## 10.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తర్వాత, ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి.

1. విప్లవ ఉద్యమానికి దారితీసిన పరిస్థితులు.

2. 1900 నుండి 1919 వరకు బెంగాల్ మొదలైన చోట్ల విప్లవ వాదుల కార్యక్రమాలు.

3. విదేశాలలో విప్లవవాదుల కార్యకలాపాలు.

4. విప్లవ ఉద్యమ ఫలితాలు.

## 10.1 పరిచయం

1857 స్వాతంత్ర్య సమరం విఫలమైనా, అది భారతీయులపై చెరగని ముద్ర వేసింది. బ్రిటీష్ ప్రభుత్వ అమానుష హత్యా కాండ, ప్రతీకార జ్వాలల్ని భారతీయులలో రగుల్కొల్పింది. విదేశీ దుష్పరిపాలనను అంతమొందించడానికి, అవసరమైతే, బలప్రయోగమైనా చేయాలనే ధోరణి, యువకుల్లో కల్గింది. పైగా, మితవాదుల ధోరణి విసుగు పుట్టించింది. ఆధునిక యుగంలో ప్రఖ్యాతి గాంచిన విప్లవాలు వారిని ఉత్సాహపరిచాయి. 16వ శతాబ్దంలో హాలెండ్ దేశంలోను, 18 వ శతాబ్దంలో అమెరికాలోను జరిగిన విప్లవాలు, పరాయి పాలనను తొలగించి, స్వరాజ్యాన్ని సంపాదించుటకు ఉద్దేశింపబడ్డాయి. 17వ శతాబ్దంలో, బ్రిటన్‌లో జరిగిన విప్లవం, 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో జరిగిన విప్లవం, 20వ శతాబ్దంలో చైనాలోను, రష్యాలోను జరిగిన విప్లవాలు, నిరంకుశ పరిపాలన నిర్మూలించి, ప్రజా స్వామ్యాన్ని స్థాపించుటకు ఉద్దేశింపబడ్డాయి.

విప్లవాలన్నింటికి సాయుధ పోరాటం ప్రధాన సాధనం. బలప్రయోగం, రక్తపాతం లేక, ఏ విప్లవం సాగలేదు. ప్రజలలో విపరీతమైన అలజడి వ్యాపించినపుడు విప్లవం సాధ్యం. దీనికి తోడు, విప్లవాన్ని సాగించగల ప్రముఖ వర్గం వారు కూడ ఉండడం అవసరం.

వంగ విభజన కాలంలో, బ్రిటీష్ పాలకుల నిర్బంధ విధానం కూడ వ్యక్తివాద విప్లవోద్యమానికి దారితీసింది. యువకులు బాంబులు, పిస్తోళ్ళ ద్వారా శత్రువును హతమార్చాలనే నిశ్చయానికి వచ్చారు. అనేక చోట్ల రహస్య సంఘాలేర్పడ్డాయి. కొన్ని బహిరంగ సంస్థలు, వీరి రహస్య కార్యకలాపాలకు ముసుగుగా ఏర్పడ్డాయి. 1900 నాటికి బెంగాల్ లోను, మహారాష్ట్రలోను, పంజాబ్‌లోను ఇలాంటి సంఘాలేర్పడ్డాయి. తమ ఉద్యమానికి మొదటి మెట్టుగా బెంగాల్‌లోని వారు "సమితులను" పేరట కొన్ని సంఘాలను స్థాపించారు. ఈ సమితులలో, కలకత్తాలో స్థాపించిన "అనుశీలన" సమితి గొప్ప ప్రాధాన్యత వహించింది. భారతదేశపు తూర్పు ప్రాంతంలో 'అనుశీలన్', 'జుగంతర్' సంస్థలు స్థాపించడంలో, భారత పశ్చిమ ప్రాంతంలో 'అభినవ భారత్' సంస్థను స్థాపించడంలో, విప్లవోద్యమ కార్యక్రమాలు దేశం నలుమూలలా కొనసాగాయి.

తిలక్ రాజకీయ తీవ్రభావాలకు ఉగ్రవాదం భిన్నమైంది. సైనిక శక్తిపై పూర్తిగా ఆధారపడ్డ బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని, హింసాయుత విధానాల ద్వారా తప్ప అంతమొందించడం సాధ్యం కాదని, ఉగ్రవాదులు నమ్మారు. 19వ శతాబ్ది అంతంలో, 20వ శతాబ్ది ప్రారంభంలో ఉగ్రవాదుల

రామాయణ, భారతాది గ్రంథాలు, వివేకానందుని ఉపన్యాసాలు పాఠ్య గ్రంథాలుగా ఏర్పరిచారు. దేశ సేవలో ప్రాణత్యాగం చేయడానికి కూడ, సిద్ధపడవల్సిందని, స్వార్థాన్ని కోరక, తమ విద్యుక్త ధర్మాన్ని నిష్కామ కర్మ సూత్రానికి అనుగుణంగా నిర్వహించ వలసిందని, యువకులకు నీతిబోధ చేశారు. దేశ సేవ చేయదల్చిన వారు ధనార్జన చేయరాదని, బ్రహ్మచర్య వ్రతాన్ని అనుష్టించవల్సిందనీ, జీవితాన్ని నిరాడంబరంగా, సాగించవల్సిందనీ బోధించారు. సమితులలో చేరిన వారందరు, ఇలాంటి ఆదర్శాలు, కలవారుగా శిక్షితులయ్యారు.

బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన విద్యా విధానం, పరాయి పరిపాలనను సమర్థించే యువకులను తయారుచేసిందని, జాతీయ అవసరాలను తీర్చేదిగాదని, దాని స్థానే, జాతీయ విద్యా విధానం ప్రవేశ పెట్టడం అవసరమనీ, బెంగాల్‌లోని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. సమితులు, అలాంటి విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని వీరు భావించి, వాటి కార్యక్రమాలలో పాల్గొని, యువకుల నుద్దేశించి, ఉపన్యాసాలు చేసేవారు. రామకృష్ణ ఆశ్రమంలోని స్వాములు కూడా సమితులతో ఇలాంటి సంబంధం కల్పించుకున్నారు. వివేకానందుని శిష్యురాలైన, పాశ్చాత్య వనిత సిస్టర్ నివేదిత, ఇలాంటి వారిలో ఒకరు. ఈ విధంగా, విప్లవోద్యమంలో పాల్గొనుటకు సమర్థవంతులైన ఒక యువక బృందాన్ని, ఈ సమితులు సిద్ధం చేయగలిగాయి. వందేమాతరం ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలను భరించి, అధికార్లను ఎదిరించి, అన్ని బాధలను సహించి, బహిష్కరణ, స్వదేశీ ఉద్యమాలలో విద్యార్థులు, యువకులు ప్రధాన పాత్ర వహించుటకు, ఈ సమితుల శిక్షణే ప్రధాన కారణమని చెప్పవచ్చు. 'అనుశీలన' సమితి శాఖలు, బెంగాల్ రాష్ట్రమంతటా ఏర్పడటం చేత, దాని ప్రభావం రాష్ట్రవ్యాప్తమైంది.

ఎందరో సన్యాసులు కూడ సమితుల కార్యక్రమాలలోను, విప్లవోద్యమంలోను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పాల్గొన్నారు. వారిలో, కొందరు యువకులు 1857 - 58 తిరుగుబాటులో పాల్గొని, సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, పరాయి పరిపాలనను తొలగించుటకు ప్రచారం సాగించారని ప్రతీతి. వారు, 1905 తర్వాత బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో నివసించి, ఆశ్రమాలను స్థాపించి, విప్లవ తత్వాన్ని ప్రచారం చేసి, అదృశ్యమయ్యేవారు. ఢాకాలో కూడా కొంతకాలం నివసించి, విప్లవ తత్వాన్ని ప్రచారం చేశారు. దైహానందస్వామి, అగమ్య పరమహంస, భాగీరథి బ్రహ్మచారి ఇలాంటి వారిలో ప్రఖ్యాతి గాంచిన వారు. వీరందరూ, వివేకానందుని వల్ల, ప్రభావితులయ్యారు. విప్లవోద్యమంలో కృషిచేసిన వారిలో అనేకులు తర్వాతి, కాలంలో సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు.

## 10.3 బెంగాల్‌లో విప్లవ కార్యక్రమాలు

హింసావాదానికి బెంగాల్ ప్రధాన కేంద్రమైంది. బెంగాల్‌నందు విప్లవోద్యమాన్ని నిర్వహించిన వారు, శ్రీ అరవిందుని సోదరుడైన బరీంద్రకుమార్ ఘోష్, స్వామి వివేకానందుని సోదరుడైన భూపేంద్రనాథ్ దత్, ఎలాంటి భవబంధాలను పెంచుకోకుండా, నిష్కామ కర్మ చెయ్యాలనే భగవద్గీత సందేశాన్ని, వీరు విస్తృతంగా ప్రచారం చేశారు. స్వామి వివేకానందుని ఉపన్యాసాలు, రచనల వల్ల కూడా వీరు ఉత్తేజం పొందారు. 1906లో బరీంద్రకుమార్ ఘోష్, భూపేంద్రనాథ్ దత్‌ల 'యుగంతర్' పత్రికే గాక, 'వందేమాతరం', 'సంధ్య', 'నవశక్తి' వంటి పత్రికలు కూడా, విప్లవోద్యమాన్ని ప్రచారం చేశాయి.

బెంగాలీ యువతను ధైర్యసాహసాలతో బ్రిటీష్ ప్రభుత్వ దమన కాండను ఎదిరించవల్సిందని, తమ రక్తాన్ని, స్వాతంత్ర్యం కోసం ధారపొయ్యవల్సిందని, బరీంద్రుడు ఉద్బోధించాడు. రష్యన్,

ఆయుధ సేకరణకు, బాంబులు తయారు చేయుటకు ధనం అవసరం. ధనికుల నుంచి విరాళాల ద్వారా, వారు కొంత ధనాన్ని సంపాదించకలిగినా, అది చాలలేదు. విరాళాలు కూడ, సకాలంలో అందేవి కావు. అనేక మంది విప్లవ కార్యక్రమాల పట్ల సుముఖులైనా, వాటికి సహాయం చేయడం ప్రమాదమని భయపడ్డారు. అందుచేత, వీరు ధనికుల ఇండ్లలో దోపిడీలు సాగించి, తమకు కావలసిన ధనాన్ని సంపాదించడానికి నిర్ణయించారు. తాము తీసుకొన్న ధనం ఋణమనీ, స్వరాజ్యం వచ్చిన తర్వాత, దానిని తిరిగి చెల్లించడం జరుగుతుందని వారు చెప్పేవారు. దోపిడీలు చేసిన వారు, స్త్రీలు ధరించిన నగలను ముట్టుకునే వారు కాదు. పరస్త్రీలను ముట్టుకొనడం వీరి బ్రహ్మచర్య వ్రతానికి విరుద్ధం.

దోపిడీలకు, రాజకీయ హత్యలకు సమకాలిక చరిత్ర విప్లవవాదులకు దారిచూపింది. ఆస్ట్రియా పరిపాలనకు లోబడిన ఇటలీ దేశంలో స్వాతంత్ర్యోద్యమం మ్యాజినీ నాయకత్వాన సాగింది. అతడు, రహస్య సంఘాలను స్థాపించి, యువకులను ఆ సంఘాలలో చేర్చుకున్నాడు. హత్యలు తన కార్య క్రమంలో భాగంగా చేర్చాడు. మ్యాజినీ జీవితానికి సంబంధించిన గ్రంథాన్ని, సురేంద్రనాథుడు 1870 లో బెంగాలీ బాషలో రచించాడు. బెంగాల్‌లోని యువకులు, దానిచే ప్రభావితులైనారు. ఇటలీలో జరిగినట్లే భారతదేశంలో కూడ అధికారుల హత్యలు ఒక పటిష్ట సాధనం కాగలదని వారు విశ్వసించారు. ఐర్లాండ్ స్వాతంత్ర్యోద్యమంలో కూడా, బ్రిటీష్ అధికారులను, భూస్వాములను హత్యచేయడం జరిగింది. దాని తర్వాతనే, బ్రిటీష్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, ఐర్లాండ్‌లో భూ సంస్కరణలను ప్రవేశపెట్టడం, హోంరూల్ ప్రసాదించుటకు సిద్ధపడడం జరిగింది. ఇదిగాక, ఆనాడు నిరంకుశ పాలనకు గురైన రష్యాలో నిరంకుశత్వాన్ని నిర్మూలించడానికి అధికార్లను హత్యచేసే వర్గం ఒకటి ఏర్పడి, అనేక హత్యలను గావించింది. సమకాలిక చరిత్రలోని ఈ కార్యక్రమం, బెంగాల్‌లోని విప్లవకారులను ప్రోత్సహించింది.

కలకత్తా సమీపంలో, ఫ్రెంచ్ స్థావరంగా ఉన్న చంద్రనగోర్ నుండి విప్లవకారులు రహస్యంగా ఆయుధాలను సంపాదించే వారు. అంతేగాక, కలకత్తా నౌకాశ్రయానికి వచ్చిన విదేశీ నౌకలలోని నావికులతో బేరసారాలు చేసి, వీరు కొన్ని ఆయుధాలను సంపాదించే వారు. విదేశాలతో దొంగవ్యాపారం చేసేవారి సాయంతో, వీరు కొన్ని ఆయుధాలను సంపాదించారు.

1906లో బాంబులు తయారు చేయడంతో పాటు, అరవిందుడు అతని సహచరులు విప్లవ ప్రచారాన్ని తీవ్రంగా సాగించారు. బరీంద్రకుమార్ ఘోష్ 1902 లో బెంగాల్ ప్రాంతమంతటా పర్యటించి, స్వాతంత్ర్య ఆవశ్యకతను ప్రజలలో ఉద్బోధించారు. ఆయన, తనచుట్టూ ఉత్సాహం కల కొంతమంది యువకులను ప్రోగుచేశారు. వారిలో, అభినాష్ భట్టాచార్య, భూపేంద్రనాథ్ దత్తా అనేవారు ముఖ్యులు. యువకులను రాజకీయాల్లో సుశిక్షితులుగా చేయడమే, వారి ఉద్దేశం. అంతేగాక, రహస్య సంఘాలను ఏర్పర్చి వాటి ద్వారా, విప్లవ భావాలను ప్రజలలో వ్యాప్తిచేసి, ఆయుధాలను సేకరించి, అవకాశం వచ్చినప్పుడు బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని వారు నిర్ణయించారు. విప్లవ భావాలను ప్రజలలో వ్యాప్తి చేయడానికి, బరీంద్రకుమార్ ఘోష్. అతని అనుచరులను బీహార్, ఒరిస్సా, మద్రాస్ మొదలైన ప్రాంతాలకు పంపారు. అంతేగాక, విప్లవభావాలను ప్రచారం చేయడానికి వారు, కొన్ని పుస్తకాలు కూడా ప్రచురించారు. వాటిలో, మొదటి పుస్తకం బంకించంద్రుని 'ఆనంద మఠాన్ని' ఆధారం చేసుకొని, అరవిందుడు 1905లో ప్రచురించినది 'భవానీ మందిరం'. భవాని విశ్వమాత, భారతమాత ఆమె అవతారం. భారతీయులు ఆమె సంతానం. వారు, శారీరక, ఆధ్యాత్మిక, నైతిక రాజకీయ బలాన్ని సంపాదించి, ఆమె విముక్తికై పాటు పడడం వారి కర్తవ్యం.

BRAOU

## 10.4 అలీపూర్ కుట్రకేస్

1908 మే లో, కలకత్తా సమీపంలోని మానిక్‌టోలా తోటలో బాంబులు తయారుచేస్తున్నట్లు పోలీసులు కనిపెట్టారు. అంతేగాక, పోలీసులు కొన్ని ప్రేలుడు పదార్థాలను, ముఖ్యమైన ఉత్తరాలను స్వాధీనం చేసుకొన్నారు. దీనినే, 'అలీపూర్' కుట్రకేస్ అంటారు. ఈ కేస్‌లో అరవింద ఘోష్‌తో సహా, 34 మందిని ప్రభుత్వం అరెస్టు చేసింది. బిరేంద్రుడు మొదలైన వారి విచారణ సందర్భంలో అరెస్టైన వారిలో ఒకడైన నరేంద్ర గోసాయన్ పోలీస్ పక్షం వహించి, బాంబులు తయారుచేసే ఫ్యాక్టరీని గురించి, ఇతర రహస్యాల గురించి, వారికి తెలియ పరిచాడు. ఇది, అతని సహచరులనేకులకు కోపకారణమైనది. వారిలో ముఖ్యులు ఇద్దరు, కన్హయ లాల్ దత్తా, సత్యన్ బోసు అనేవారు. అతడు సాక్ష్యం చెప్పే అవకాశం లేకుండా చేయుటకు, అతనిని హత్యచేయ నిర్ణయించుకున్నారు. వారు, ఎలాగో జైల్ లోకి ఒక పిస్తోల్‌ను తెప్పించి, అతనిని కాల్చిచంపారు. ఈ రకంగా, జైల్‌లో బహిరంగంగా సాహసానికి వారు పూనుకోవడం గుర్తించ తగ్గ విషయం. ఈ హత్య విషయం తెలియగానే, దేశద్రోహియైన గోసాయన్‌కు సరైన శాస్తి జరిగిందని ప్రజలు భావించారు. జైల్‌లోకి ఏవిధంగా పిస్తోల్‌ను పంపగలిగారో ఇప్పటికి కూడా అజ్ఞాతంగానే ఉన్నది. హత్య చేసిన నేరానికి దత్తాకు, బోస్‌కు ఉరిశిక్ష విధించారు. వారిని, 1908, నవంబరు 10న ఉరితీశారు. కన్హయలాల్ ధైర్య సాహసాలను మోతీలాల్ రాయ్ అనే విప్లవ రచయిత ఎంతగానో వర్ణించారు. వికసించిన వదనంతో, చిరునవ్వులు చిందిస్తూ కన్హయలాల్ దత్తా ఉరికంబమెక్కాడు. వీరి మరణానికి, విచారం తెలుపని ప్రజలెవ్వరూ లేరని చెప్పవచ్చు. జాతీయ వీరులుగా వీరిని అందరు ప్రశంసించారు. దత్తా మృతదేహానికి జోహారులర్పిస్తూ, లక్షలాది జనం, ఊరేగింపులో పాల్గొని, దహన క్రియలు జరిపారు. ప్రతి తల్లి తన కుమారుడు మరణించినట్లు భావించింది.

కుట్ర కేసు ముద్దాయిల తరపున సెషన్స్ కోర్టులో చిత్తరంజన్ దాస్ వాదించారు. విచారణలో తగిన సాక్ష్యం దొరకనందున అరవింద ఘోష్‌తోపాటు చాలమంది విడుదలయ్యారు. క్రింది కోర్టులో బిరేంద్రునికి మరి ముగ్గురికి మరణశిక్ష విధించబడినా, హైకోర్టులో దానిని యావజ్జీవ ద్వీపాంతర వాస శిక్షగా మార్చారు. మరి పది మందికి, జైలు శిక్ష విధింప బడింది. తక్కిన వారు విడుదలయ్యారు. ఈ కేస్‌లో చిత్తరంజన్ దాస్, నిందితుల తరపున ఉచితంగా వాదించారు. వాదించడమే గాక, ఖర్చులకోసం తన గుర్రపు బండిని కూడా అమ్మివేశారు. ఆయన ప్రతిభ, ఈ కేస్‌లో రాణించింది. ఈ కేస్ విచారణ సమయంలో, ప్రభుత్వ పక్షాన వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌ను హైకోర్టు ఆవరణలో బహిరంగంగా కాల్చి చంపారు.

రాజకీయ రంగంలో ఉండి, విప్లవోద్యమానికి నాయకుడైన బిరేంద్రుడు తొలగిపోయినా, ఉద్యమం మాత్రం చల్లారలేదు. బాంబులు తయారుచేసి, వాటిని ప్రయోగించిన యువకుల ధైర్యసాహసాలను అందరు ప్రశంసించారు. రాజకీయాల పట్ల విరక్తిని పొంది, యోగసాధన ద్వారా, జీవిత పరమార్థాన్ని సాధించే ఉద్దేశ్యంతో అరవిందుడు ఫ్రెంచ్ స్థావరమైన పుదిచ్చేరిలో స్థిరనివాసియై, ఒక ఆశ్రమాన్ని స్థాపించాడు. రంగం నుండి వెళ్ళిపోయిన నాయకుల స్థానంలోకి, జతిన్ ముఖర్జీ ప్రవేశించాడు. ఇతని శక్తిసామర్థ్యాల మూలంగా విప్లవ ఉద్యమం సాగుతూనే వచ్చింది.

అనుశీలన సమితిలో సాయుధ విప్లవాన్ని తలపెట్టిన వారు, 1907 నాటికి 'యుగాంతర' బృందంగా ఏర్పడ్డారు. ఈ బృందానికి 1910 నుండి జతిన్ ముఖర్జీ నాయకుడై దాని కార్యక్రమాలను సాగిం

BRAOU

వినాయక సావర్కార్ అతనికి సన్నిహితుడై, అతను లండన్ వదలి తన కార్యక్రమాలకు పారిస్ నగరాన్ని కేంద్రంగా చేసుకొన్న తర్వాత, అతడు లండన్‌లో స్థాపించిన 'ఇండియా హౌస్' కార్యక్రమాలను సాగిస్తూ, వాటి ద్వారా, బ్రిటన్ లోని భారతీయ విద్యార్థుల్లో, విప్లవ భావాలు నాటుటకై గొప్ప కృషి గావించాడు. శ్యాంజీ కృష్ణవర్మ 'ఇండియన్ సోషియాలజిస్ట్' అనే మాసపత్రికను స్థాపించాడు.

'అభినవ భారత్' సభ్యులు, నాసిక్ జిల్లా మేజిస్ట్రేట్‌యైన జాక్సన్‌ను హత్యజేయ నిర్ణయించుకున్నారు. రాజద్రోహ నేరానికి, గణేశ్ సావర్కార్‌కు 1909 జూన్‌లో యావజ్జీవ ద్వీపాంతర వాస శిక్షను విధించారు. 1909 డిశంబర్ 21న, నాసిక్‌లో ఒక సభలో పాల్గొనుటకై, జాక్సన్ రాగానే అతనిపై కాల్పులు జరిపి హత్యచేశారు. ఇందుకుగాను, ప్రభుత్వం ఏడుగురిని అరెస్టు చేసి విచారణ గావించి, ముగ్గురికి మరణ శిక్షను, ముగ్గురికి యావజ్జీవ ద్వీపాంతర వాస శిక్షను, ఒకరికి రెండు సంవత్సరాల శిక్షను విధించారు. పోలీసులు ఈ హత్యను, 'నాసిక్ కుట్ర' కేసుగా వర్ణించారు.

లండన్‌లో భారత విద్యార్థులపై నిఘా వుంచి, గణేశ్ సావర్కార్‌ను అరెస్ట్ చేయవల్సిందిగా జాక్సన్‌ను ప్రోత్సహించిన సర్ కర్జన్ వైలీని మదన్‌లాల్ ఢింగ్రా కాల్చి చంపాడు. సర్ కర్జన్ వైలీ, లండన్‌లో భారతీయ కార్యాలయంలో ఉద్యోగి. భారతీయ యువకులను ఉరితీయడానికి, యావజ్జీవ శిక్షలకు గురి చేయడానికి నిరసనగా తాను హత్య చేసినట్లు, మదన్‌లాల్ ఢింగ్రా తెలిపాడు. బ్రిటన్‌లోని ప్రజల్లో, ఇది గొప్ప ఆందోళనను కల్గించింది. పరిపాలనా విధానంలో ఏదో గొప్ప లోపం ఉండడం చేతనే, భారతీయులు ఇలాంటి దారుణ కృత్యాలకు సిద్ధపడుతున్నారని, అనేకులు భావించారు. ఢింగ్రా ప్రవర్తన నిందార్హమైనా, అతని దేశభక్తి ప్రశంసనీయమైందని, ప్రముఖ వర్గానికి చెందిన లాయడ్ జార్జి, విన్‌స్టన్ చర్చిల్ ప్రశంసించారు. ఐరిష్ ప్రజలు అతనిని, ఒక మహావీరునిగా ప్రస్తుతించారు. బ్రిటీష్ కోర్ట్ అతనిని విచారణ చేసి ఉరిశిక్షను విధించింది.

BRAOU

వైలీ హత్య జరిగిన వెంటనే, ఇండియా హౌస్‌ను పోలీసులు సోదాచేసి, నాసిక్ హత్యలో వినాయక సావర్కార్‌కు ప్రమేయం ఉన్నట్లు భావించి, అతనిని అరెస్ట్‌చేసి, నౌకలో భారతదేశానికి విచారణ నిమిత్తం పంపారు. మార్గమధ్యంలో, నౌక ఫ్రాన్స్‌లోని మార్సెల్ నౌకాశ్రయానికి రాగా, సావర్కార్ అతి సాహసంతో నౌకనుండి తప్పించుకొని, సముద్రంలో ఈది రేవు చేరుకున్నాడు. కాని, పోలీసులు అతనిని వెంటాడి పట్టుకొని, తిరిగి నౌకలోకి చేర్చారు. ఆ నౌక భారతదేశం చేరిన వెంటనే, వినాయక సావర్కార్‌తో పాటు మరి 37 మందిని నాసిక్ కుట్రకేసులో విచారణ జరిపి, అతనికి యావజ్జీవ ద్వీపాంతర శిక్షను విధించి, అండమాన్ దీవులకు పంపారు. ఈ విధంగా, సావర్కార్ సోదరులకు జైలులో పునస్సమాగమం జరిగింది.

'అభినవ భారత సమాజ' శాఖల్లో ఒకటి, గ్వాలియర్ సంస్థానంలోను, ఇంకొకటి, సతారా సంస్థానంలోను పనిచేశాయి. ఈ సంస్థలలో పనిచేసిన కొందరు, విప్లవ కార్యక్రమాల్లో పాల్గొన్న కారణంగా వారు, శిక్షకు గురైనారు. కొల్హాపూర్‌లో 1893 నుండి 'శివాజీ క్లబ్' అనే పేరుతో ఒక విప్లవ సంఘం పని చేస్తుండేది. 1908లో ఈ సంఘ సభ్యులు కొందరు, బ్రిటీష్ రెసిడెంట్ కర్నల్ ఫేరీని హత్యచేయ ప్రయత్నించి, విఫలులయ్యారు. ప్రభుత్వం వెంటనే దానిని, అక్రమ సంఘంగా ప్రకటించింది. ఈ విధంగా, 1910 వరకు మహారాష్ట్రంలో విప్లవ ఉద్యమం తీవ్రరూపం ధరించి, విప్లవ భావాలను వ్యాపింప చేసింది. ఆ తర్వాత, రాష్ట్రంలో ఉద్యమం క్షీణించింది.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రాజామహేంద్ర ప్రతాపుడు హాత్రాస్ సంస్థానాదీశుని కుమారుడు. ఆసంస్థానాన్ని, బ్రిటీష్ వారు వశంచేసుకొన్న కారణంగా, వారిపై ద్వేషాన్ని వహించాడు. బెంగాల్‌లోని స్వదేశీ ఉద్యమం, ఇతనిపై ప్రభావం చూపింది. 20 సంవత్సరాల ప్రాయంలో ఇతను, 1906లో జరిగిన కాంగ్రెస్‌కు వెళ్ళాడు. అది మొదలు, స్వదేశీ ప్రచారానికి జాతీయ విద్యకు కృషి గావించాడు. బృందావనంలో ప్రసిద్ధి గాంచిన, ప్రేమ మహావిద్యాలయాన్ని స్థాపించి, విద్యార్థులలో దేశ సేవయందు ఆసక్తి కల్పించే విద్యను బోధించాడు. కాని, దేశంలోని విప్లవోద్యమాలలో పాల్గొనలేదు. ప్రథమ ప్రపంచ సంగ్రామ కాలంలో ఐరోపా వెళ్ళి, జర్మన్‌ల సాయంతో భారతదేశంలో భారీయెత్తున సాయుధ పోరాటాన్ని జరువుటకు విదేశాల్లోని భారతీయులు చేసిన ప్రయత్నంలో పాల్గొన్నాడు. కాని, ఆప్రయత్నం విఫలమైంది.

## 10.5.4 మద్రాస్

మద్రాస్ మొదటి నుండి మితవాద రాజకీయాలకు ప్రసిద్ధిగాంచిన రాష్ట్రం. విద్యాధికులలో ప్రప్రథమంగా విప్లవాత్మకమైన జాతీయ భావాలను నాటినవాడు, వివేకానందుడు. అతడు అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత, మద్రాస్ రాష్ట్రంలో తన ఉద్రేక పూరితమైన ఉపన్యాసాలు చేశాడు. హరిజనోద్ధరణ, స్త్రీజనోద్ధరణ గురించి ప్రబోధం చేశాడు. విద్యావేత్తగా భవిష్యత్తులో ప్రఖ్యాతి గాంచిన తారకనాథ దాస్ 1906లో తాత్కాలికంగా తారకనాథ బ్రహ్మచారి అనే పేరుతో సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, మద్రాస్‌లో విప్లవోద్యమం ప్రచారం చేయుటకై, దక్షిణ ప్రాంతంలో ఒక రహస్య సంఘాన్ని స్థాపించారు. ఆసంఘంలో, చిదంబరం పిళ్ళై అనే న్యాయవాది, సుబ్రహ్మణ్య శివం, నీలకంఠ బ్రహ్మచారి, వి.వి.యస్. అయ్యర్ మొదలైనవారు సభ్యులయ్యారు. చిదంబర పిళ్ళై తన న్యాయవాద వృత్తిని వదిలి, స్వదేశీ ఉద్యమాన్ని ప్రచారం చేస్తూ ఒక స్వదేశీ నౌకా కంపెనీని పదిలక్షల మూలధనంతో స్థాపించారు.

బిపిన్ చంద్ర పాల్, 1907లో మద్రాస్‌లోని కోస్తా ఆంధ్రాజిల్లాల్లో పర్యటన సాగించి, విశాఖపట్నం, బందరు, కాకినాడ రాజమండ్రి, విజయవాడ మొదలైన నగరాలలో స్వరాజ్య సంపాదన ఆవశ్యకతను గురించి, బహిష్కరణ, స్వదేశీ ఉద్యమాల గురించి, జాతీయ విద్య గురించి, ఉద్రేక పూరితాలైన ఉపన్యాసాలు చేసి, ప్రజలను జాతీయ ఉద్యమాభిముఖులుగా చేశారు. ఇతని పర్యటన మూలంగా, వందేమాతర నినాదం సర్వత్రా మారుమ్రోగింది.

తిరునల్వేలి జిల్లాలో సాయుధ పోరాటాన్ని చిదంబరం పిళ్ళై బృందం తలపెట్టింది. అందుకొరకు, అతను 'వివేకవాణి' అనే తమిళ పత్రికను, నీలకంఠ బ్రహ్మచారి 'సూర్యోదయ' మనే పత్రికను, 'ఇండియా' అనే వేరొక పత్రికను ప్రకటించారు. ఇండియా పత్రికలో రాజద్రోహాన్ని పురికొల్పే రచనలు ఉన్నట్లు ప్రభుత్వం భావించింది. దానిని అచ్చువేయించిన శ్రీనివాస అయ్యంగారికి, ఐదు సంవత్సరాల ద్వీపాంతరవాస శిక్షను విధించింది. తర్వాత, ఈ పత్రిక పుదుచ్చేరి నుండి అచ్చువేయ బడింది. ఆ రోజుల్లో ఫ్రెంచ్ స్థావరమైన పుదుచ్చేరి, విప్లవభావాలు కలవారికి కేంద్రంగా ఉండేది. ప్రసిద్ధిగాంచిన తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి ఇలాంటి వారిలో ఒకరు. అతను, అనేక పత్రికలు స్థాపించి, ప్రజల్లో విప్లవ భావాలను రేకెత్తించారు.

1908లో రాజద్రోహ నేరాన్ని ఆరోపిస్తూ, చిదంబరపిళ్ళైను, సుబ్రహ్మణ్య శివ మొదలైన నాయకులను బ్రిటీష్ ప్రభుత్వం అరెస్ట్ చేయగా తిరునల్వేలి, ట్యూటికోరిన్‌లోని ప్రజలు తిరుగుబాటు

అక్కడి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులనేకులు, అందులో సభ్యులయ్యారు. భవిష్యత్తులో విప్లవ నాయకుడుగా ప్రసిద్ధిగాంచిన లాలా హరదయాళ్ ఇందులో సభ్యుడై, సంఘ నాయకత్వం వహించాడు. అజిత్ సింగ్ సూఫీ, అంబాప్రసాద్ అతనితో సహకరించారు. 1909లో హరదయాళ్ అమెరికాకు వెళ్ళిన తర్వాత, దీనదాద్, రాస్ బిహారీ బోస్‌లు సంఘ కార్యక్రమాలు సాగించారు. ఆయుధాల సేకరణ, బాంబులను తయారుచేయడం, దీని కార్యక్రమాలలో ప్రధాన పాత్ర వహించాయి. 1913 లో హార్డింజ్ ప్రభువుపై బాంబు ప్రయోగం, రాస్ బిహారీ బోస్ ఆధ్వర్యంలో జరిగింది. 1913 లో లాహోర్‌లో ఉన్నతాధికారిగా ఉన్న గార్డన్‌పై, బాంబు ప్రయోగ సన్నాహం చేసినవాడు కూడ ఇతడే. మొదటి నుండి విప్లవోద్యమంలో బిరేంద్రుడు, జతిన్ బెనర్జీ, జతిన్ ముఖర్జీ మొదలైన వారిలో ఇతడు సమాన పాత్రను నిర్వహించి, ఉత్తర ప్రదేశ్, వారణాసి, ఢిల్లీ, పంజాబ్ ప్రాంతాలలో గొప్ప కృషి గావించినా, పోలీస్‌వారి చేతులలోపడక, తప్పించుకొని ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. తర్వాత అతని ప్రవర్తనను, పోలీసులు తెలుసుకొని, వారణాసి, ఢిల్లీ, లాహోర్ కుట్రకేసులో అతనిని చేర్చినా, ఎలాగో వారి కళ్ళలో దుమ్ము కొట్టి, అదృశ్యమై జపాన్ చేరాడు.

## 10.5.6 ఢిల్లీ

వైస్రాయి లార్డ్ హార్డింజ్ 1912, డిసెంబర్ 22న ఏనుగుపై ఊరేగుతుండగా, ఢిల్లీలో చాందినీ చౌక్‌లో అతనిపై విప్లవకారులు బాంబువిసిరారు. వైస్రాయి గాయపడ్డాడు. అతని అంగరక్షకుడు చనిపోయాడు. రస్‌బిహారీ ఘోష్ ఈ బాంబు విసిరాడు. ఈ బాంబు విసిరిన సందర్భంగా ఏర్పడిన గందరగోళంలో, అతను తప్పించుకుని పారిపోయాడు. అతన్ని పట్టించిన వారికి, ప్రభుత్వం 7,500 రూపాయలు బహుమతి ప్రకటించింది. కాని, అతను పట్టుబడకుండా జపాన్‌కు పారిపోయాడు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో, భారత జాతీయ సైన్యాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించాడు. 1945లో రాస్ బిహారీ ఘోష్ మరణించాడు. ప్రభుత్వం, ఈ సంఘటనను పురస్కరించుకొని 'ఢిల్లీ కుట్ర కేసు'ను పెట్టింది. ఇందులో, 13 మందిని ప్రభుత్వం అరెస్టుచేసింది. వారిలో నలుగురికి అమీర్‌చంద్, అవధ్ బిహారీ, బాలముకుంద్, వసంతకుమార్ బిస్వాస్‌లకు మరణశిక్ష విధించారు. ఇద్దరికి ఏడేళ్ళ శిక్ష విధించబడింది. అవధ్ బిహారీని ఉరితీసే ముందు, ఆంగ్ల ఉద్యోగి అతని ఆఖరి కోరిక ఏమిటని అడుగగా, 'బ్రిటీష్ పరిపాలనను తుదముట్టించడమే' అని అతను జవాబు చెప్పాడు.

## 10.6 విదేశాలలో విప్లవకారులు

దేశస్వాతంత్ర్యానికి పాటుపడిన వారు, విదేశాలలో ఆశ్రయం సంపాదించి, తమ కార్యక్రమాలను సాగించడం చరిత్ర ప్రసిద్ధి గాంచింది. ఇటలీ స్వాతంత్ర్యానికి పాటుపడిన మ్యాజినీ, బ్రిటన్ నుండి తన కార్యక్రమాలను సాగించాడు. రష్యాలోని విప్లవకారులు కూడా అలాగే ప్రవర్తించారు. కమ్యూనిస్ట్ తత్వాన్ని ప్రచారం చేసిన మార్క్స్, ఎంగిల్స్ బ్రిటన్ నుండే తమ ప్రచారాన్ని సాగించారు. ఇటువంటి వారికి, బ్రిటన్ ఆశ్రయమిచ్చి, అంతర్జాతీయ రంగంలో గొప్ప ప్రఖ్యాతిని సంపాదించింది. విదేశాలలోని భారతీయులు కూడా ఈ మార్గాన్నే అనుసరించారు. భారతదేశంలో విప్లవ ఉద్యమాన్ని తలపెట్టినవారు. అనేక చట్టాలకు పోలీసు బాధలకు గురయ్యారు. అధిక సంఖ్యలో జైళ్ళలో నిర్బంధితులై, నరక బాధలనుభవించారు. విదేశాలలో అలాంటి బాధలకు లోనుగాక, స్వేచ్ఛగా తమ కార్యక్రమాలను సాగించడం సాధ్యమైంది. అంతేగాక, బ్రిటీష్ పరిపాలనలోని నిరంకుశత్వాన్ని, స్వార్థాన్ని విదేశాలవారికి తెలియజేయుటకు, స్వాతంత్ర్యోద్యమంపట్ల వారి సానుభూతిని సంపాదించుటకు

బ్రిటీష్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, లండన్‌లో తీవ్ర ధోరణిలో ఉపన్యాసాలిచ్చేది. భారత సంపదను తరలించుటకు వెళ్ళే బ్రిటీష్ నౌకలను అడ్డగించవలసిందిగా బాహాటంగా ప్రభోదించింది. సావర్కార్ రచించిన "భారత స్వాతంత్ర్య యుద్ధాన్ని" హాలెండ్‌లో ముద్రించడానికి ఏర్పాటు చేసింది. 1910లో కోపెన్‌హాగన్‌లో జరిగిన సోషలిస్ట్ కాంగ్రెస్ మహాసభలో సావర్కార్ విడుదలకై, ఒక తీర్మానాన్ని ఆమోదింపచేసింది.

యుద్ధసమయంలో కామాను తమకు అప్పగించవల్సిందిగా బ్రిటీష్ ప్రభుత్వం కోరిన కోర్కెను, ఫ్రాన్స్ అంగీకరించక ఆమెను బందీ చేసింది.

ఆమె భారత స్వాతంత్ర్య పతాకానికి రూపకల్పన చేసి, మొట్టమొదటిసారిగా దానిని, 1907 లో జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగిన ప్రపంచ సోషలిస్ట్ మహాసభలో ఎగురవేసింది. 1917 ఆగస్ట్ 18 నుండి 24 వరకు జరిగిన ఈ మహాసభకు, మొట్టమొదటిసారిగా ఒక భారత ప్రతినిధి వర్గం హాజరైంది. అందులో మాడమ్ కామా, సర్దార్ రైన్‌భాయ్ రాణా వున్నారు. ఈ మహాసభలోనే, వలస పాలకుల పట్ల మెత్తదనం ప్రదర్శించే మితవాద ధోరణిని, అధిక సంఖ్యాకులు లెనిన్ నాయకత్వాన ఓడించారు. ఈ సభలో, మాడమ్ కామా అద్భుతమైన ఉపన్యాసమిచ్చింది. అందులో, భారత ప్రజల అగచాట్లను వర్ణించి, భారతీయుల న్యాయమైన కోర్కెను ఆమోదించవలసిందిగా కోరింది. తర్వాత, ఆమె ఒక సిల్క్ త్రివర్ణ పతాకం ఎగురవేసింది. ఈ విధంగా, భారత జాతీయ పతాకం మొట్టమొదటి సారిగా ఐరోపా గడ్డపై రెపరెపలాడింది. కామా ఎగురవేసిన ఆ త్రివర్ణ పతాకాన్ని, కొద్ది మార్పులతో జాతీయ కాంగ్రెస్ ఆమోదించింది. మాడమ్ కామా జబ్బుపడి, జీవిత చరమ దశలో 1934 లో భారతదేశానికి వచ్చింది. దీర్ఘకాలం మృత్యువుతో పోరాడి, జన్మభూమిలో 1936లో ఆగస్ట్ 18 న మరణించింది.

## 10.7 విదేశాలలో విప్లవకారుల కార్యక్రమాలు : గదర్ పార్టీ

ఐరోపాలోనే గాక, ఉత్తర అమెరికా, కెనడాలకు కూడ విప్లవ సంఘాలు వ్యాపించాయి. తారకనాథదాస్ అనే బెంగాలీ 1906లో కెనడా వెళ్ళాడు. బ్రిటీష్ వలస పరిపాలనకు వ్యతిరేకంగా అతడు నిర్వహించిన పాత్ర ప్రముఖమైంది. 1908 లో అతడు అమెరికా వెళ్ళి, అక్కడినుండి 'ఫ్రీ హిందూస్థాన్' అనే పత్రికను నడిపాడు. అమెరికాక్కు వలస పోయిన భారతీయుల్లో, ఈ పత్రిక ఎక్కువ ప్రచారం పొందింది. తారకానాథదాస్ పునాది వేసిన విప్లవ కార్యక్రమాలు, లాలా హరదయాళ్ రాకతో విస్తృత రూపం దాల్చాయి. అమెరికా, కెనడాలలో ఫ్యాక్టరీలలోను, ఆఫీస్‌లలోను పనిచేస్తున్న తమ సహచరులకు లాగానే తమకు సమాన హక్కులివ్వాలని, దేశాంతరవాసులైన భారతీయులు ఒక సంఘాన్ని స్థాపించారు. దాని పేరు, 'యునైటెడ్ ఇండియన్ లీగ్', రానురాను, భారత విప్లవకారుల ప్రభావంతో, ఇలాంటి సంఘాలు రాజకీయ స్వభావాన్ని సంతరించుకొన్నాయి.

లాలా హరదయాళ్ అమెరికాలోని కాలిఫోర్నియాను కేంద్రంగా చేసుకొని, విదేశాలలో నివసించే భారతీయులను విప్లవ వీరులుగా మార్చుటకు 'గదర్ పార్టీ'ని స్థాపించాడు. 'గదర్' అంటే తిరుగుబాటు అని అర్థం. భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటీష్ వారిపై తిరుగుబాటు కార్యక్రమాన్ని సాధించడమే, దీని లక్ష్యం. అది సాయుధ పోరాటం వల్ల మాత్రమే సాధ్యం కాగలదని, గదర్‌పార్టీ నిర్ణయించింది. అందుకుగాను, హరదయాళ్ 'గదర్' అనే పత్రికను కూడ స్థాపించాడు. భారతదేశ పరిపాలనలో బ్రిటీష్ వారు అనుసరించిన నిరంకుశత్వాన్ని, స్వార్థాన్ని, దాని మూలంగా ప్రజలకు సంభవించిన కష్టనష్టాలను, స్వాతంత్ర్య సంపాదనావశ్యకతను గురించి, ఈ పత్రిక అమెరికాలో

BRAOU

వారిపై మత యుద్ధాన్ని చేయడం కర్తవ్యమని వారు రాసి ఇచ్చిన లేఖను, భారతదేశంలోని ఒక వ్యక్తికి పంపారు. కాని, ఆలేఖను అతడు అధికారులకు అందచేయడంలో వారి ఉద్యమ స్వభావం ప్రభుత్వానికి తెలిసింది. దానిని ప్రతిఘటించుటకు వారు, సకాలంలో చర్యలు తీసుకొన్నారు. మద్రాస్‌కు చెందిన తిరుమలాచారి, బెంగాల్‌కు చెందిన బిరేన్‌దాస్ గుప్త సూయజ్ కాలువను ఈది, ఈజిప్ట్‌లో ఉన్న సిపాయి దళాలను కలుసుకొనుటకు ప్రయత్నించారు. వీరి ప్రయత్నం కొనసాగలేదు. కాని, ఆనాటి విప్లవకారుల సాహసం ఎలాంటిదో తెలుస్తుంది.

మహేంద్రప్రతాప్ తన అనుచరులతో కాబూల్‌లో, స్వతంత్ర భారతానికి తాత్కాలిక ప్రభుత్వాన్ని 1915 ఆఖరున ఏర్పాటుచేశాడు. అందులో, మహేంద్ర ప్రతాప్ అధ్యక్షుడుగాను, బర్కతుల్లా ప్రధాన మంత్రిగాను. బబైదుల్లా విదేశ వ్యవహారాల మంత్రిగాను కృషిచేశారు. భారతదేశంనుండి పారిపోయి, కాబూల్ చేరిన పంజాబీ యువకులను, విప్లవ సైన్యంలో అధికారులుగా నియమించారు. వారు టర్కీ, రష్యాదేశాల ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. భారతదేశంలోని సంస్థానాధీశులకు, నేపాల్ మహారాజుకు జర్మన్ చక్రవర్తి ఇచ్చిన ఉత్తరాలను పంపారు. కాని, ఎలాంటి లాభం లేకపోగా కాబూల్‌లో ఉండడం అర్థరహితమనే భావంతో, మహేంద్ర ప్రతాప్ తిరిగి బెర్లిన్ చేరాడు. ఇంతటితో ఆఫ్ఘనిస్థాన్ లోను, పశ్చిమ ఆసియాలోను భారత విప్లవ ఉద్యమం ఆగిపోయింది.

1914 లో హరదయాళ్ అమెరికా వదిలి ఐరోపా వెళ్ళిన తర్వాత, గదర్ కార్యక్రమాలను రామచంద్ర భరద్వాజ్ సమర్థవంతంగా జరిపాడు. బెర్లిన్ కమిటి ఆదేశానుసారం, అమెరికాలోని జర్మన్ రాయబార వర్గంతో భారతదేశానికి ఆయుధాలను పంపే విషయంలో, సంప్రదింపులు సాగించాడు. అటుపిమ్మట, బెర్లిన్ కమిటి మొదట హిరాంబులాల్ గుప్తాను, తర్వాత, చంద్రచక్రవర్తిని నియమించింది. వీరందరి మధ్య పూర్తి సహకారం లేని కారణంగా, గదర్ కార్యక్రమాలు కుంటుపడ్డాయి. అంతేగాక, పసిఫిక్ తీరంలోని శిక్కులకు లంచాలు ఇచ్చి, బ్రిటీష్ అధికార్లు భారతీయుల మధ్య చీలికలు కల్పించారు. ఇదికూడ, గదర్ పార్టీ క్షీణతకు కారణమైంది. భారత విప్లవ యత్నం విఫలంగావడానికి, శిక్కులు కూడ కొంత పాత్రను వహించారు.

1914 - 17 వరకు అమెరికా ప్రపంచ సంగ్రామంలో తటస్థంగా ఉన్నందున, భారతీయుల విప్లవ కార్యక్రమాలకు ఆటంకం కల్గలేదు. కాని, రానురాను బ్రిటీష్ ప్రభుత్వం అమెరికాపై ఈ విషయంలో ఎక్కువ ఒత్తిడిని కలిగించింది. అందుచే, అమెరికన్ అధికార్లు, భారతీయ విప్లవవాదులు అంతర్జాతీయ స్మృతికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనే నేరం మోపి, చంద్ర చక్రవర్తి, రామచంద్ర భరద్వాజ్ మొదలైన 106 మందిపై కేసు పెట్టారు. చంద్ర చక్రవర్తి స్వల్ప శిక్షతో తప్పించుకున్నాడు. మిగిలిన వారిలో అధిక సంఖ్యాకులు, కఠిన శిక్షలనుభవించారు. 1917 ఏప్రిల్ 7న అమెరికా బ్రిటీష్ పక్షాన్ని వహించి, ప్రపంచ యుద్ధంలో చేరింది. కావున, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా అమెరికాలో ఎటువంటి చర్యలు తీసుకోవడం భారతీయులకు వీలుకాలేదు. దానితో, అమెరికాలోని విప్లవ కార్యక్రమాలు ఆగిపోయాయి.

ఈ సంఘటనలు జరుగుతున్న కాలంలోనే, అమెరికాలో గదర్ పార్టీకి చెందిన శిక్కులు, తదితరులు, భారతదేశానికి వచ్చి, ప్రపంచ సంగ్రామ కాలంలో అక్కడ సాయుధ పోరాటాన్ని సాగించడం, దేశవిముక్తికి ఒకటే ఉపాయమని, జర్మన్‌ల సహాయం కూడ తమకు లభిస్తుందని అధిక సంఖ్యలో అమెరికాను వదిలి, భారతదేశం వచ్చారు. వారిలో కొందరిని ప్రభుత్వం నిర్బందించినా, సుమారు ఐదారు వేలు భారతీయులు పంజాబ్ చేరారు. 1915లో వీరు, సాయుధ పోరాటానికై ప్రయత్నం చేశారు. అదే సమయంలో, సయాంలోను, చైనాలోను ఉన్న జర్మన్‌లు,

[illegible] తీరంలోని రాయ్‌మంగల్ ద్వీపంలోకి, మరొక భాగాన్ని ఒరిస్సా తీరంలోని బాలసోర్ రేవులోకి చేర్చవలసిందిగా ఏర్పాటు చేసి, స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఈ రకంగా చేరవేసిన ఆయుధాలతో తూర్పు బెంగాల్‌లోను, పశ్చిమ బెంగాల్‌లోను ఒరిస్సా ప్రాంతంలోను సాయుధ పోరాటానికి వీరు ప్రయత్నించారు. సాయుధ పోరాటం ఆరంభం కాగానే ప్రభుత్వం అదనపు సైనిక దళాలను ఇతర ప్రాంతాల నుండి బెంగాల్‌కు తరలించగలదని ఆకార్యక్రమం భంగపరచేందుకు రైలు మార్గాలలోని ప్రధాన వంతెనలను నాశనం చేయడానికి కొందరిని నియమించారు. రాయమంగల్ ద్వీపంలో దిగే ఆయుధాలన్నింటినీ రాష్ట్రంలోకి చేర్చే కార్యభారాన్ని జిద్దుగోపాల్ ముఖర్జీ వహించాడు. ఆయుధాలను తెచ్చుటకు నియోగింపబడిన ఆనీ లార్సెన్, మావరెక్ నౌకలను బ్రిటీష్ వారు వశపరచుకొన్నారు. ఇంకను బెంగాల్‌లోని స్వాతంత్ర్య యోధులు సమావేశమయ్యే రహస్య కేంద్రాలను సోదా చేసి, అనేక రహస్యాలను కనుగొన్నారు. చాలమందిని నిర్బంధించారు.

జతిన్ ముఖర్జీ కొందరు సహచరులతో బాలసోర్‌కు వెళ్ళి, ఒక సైకిల్ కంపెనీని స్థాపించి, దానిని తన విప్లవ కార్యక్రమాలకు వినియోగిస్తూ వచ్చాడు. పోలీసు వారికి దూరంగా ఉండాలని, మయూర్ భంజ్ సంస్థానంలోని కప్తపాద గ్రామంలో మకాం పెట్టాడు. సైకిల్ కంపెనీని సోదా చేసినప్పుడు, పోలీసులకు అతని స్థావరం గురించి తెలిసింది. వెంటనే, అతనిని పట్టుకొనుటకై, పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళారు. వారి రాక ముందుగనే పసిగట్టిన జతిన్‌ముఖర్జీ సమీపంలోని అడవులలోనికి పారిపోయాడు. వారిని చూచి, దోపిడీ దారులని భావించి, అక్కడి గ్రామస్థులు పోలీసులకు తెలియపర్చారు. పోలీసులు జతిన్ ముఖర్జీ అతని సహచరులతో, ఒక అరగంటసేపు పోరాడారు.. ఆ పోరాటంలో, జతిన్ ముఖర్జీకి బలమైన గాయాలు తగిలాయి. ఒక విప్లవకారుడు అక్కడికక్కడే మరణించాడు. గాయాలు తగిలిన జతిన్, రెండు రోజులకు బాలసోర్ ఆసుపత్రిలో మరణించాడు. అతను ప్రదర్శించిన ధైర్యానికి పోలీస్ అధికార్లు కూడా ఎంతో ముగ్ధులయ్యారు.

## 10.9 కొమగటమారు సంఘటన

విదేశాలలో జరిగిన విప్లవ సంఘటనల ప్రభావం వలన జరిగిన ఒక ముఖ్య సంఘటన, 'కొమగటమారు' సంఘటన. గదర్ పార్టీ కార్యక్రమాలకు ఇది ఎంతగానో తోడ్పడింది. పంజాబ్, నుండి అనేకమంది శిక్కులు, కెనడాలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. రంగు (Coloured races) జాతివారు అత్యధిక సంఖ్యలో తమ దేశానికి రావడం ఇష్టంలేక, కెనడా ప్రభుత్వం వారిపై వలస చట్టాన్ని కఠిన తరం చేసింది.

1914 ఏప్రిల్ 14న హాంకాంగ్‌లో నివసిస్తున్న 165 మంది భారతీయులు, బాబాగురుదత్ సింగ్ నాయకత్వాన కెనడాలోని వాంకూవర్ నగరానికి 'కొమగటమారు' అనే ఒక జపాన్ నౌకలో ప్రయాణమయ్యారు. మధ్య మార్గంలో, మరికొన్ని రేవు పట్టణాలలో నివసించే భారతీయులుకూడ వారితో కలిశారు. 376 ప్రయాణీకులతో, మే 23న నౌక వాంకూవర్ రేవును చేరింది. కెనడా అధికార్లు నౌకలోని భారతీయులకు కెనడాలోనికి ప్రవేశించడానికి అనుమతిని నిరాకరించారు. అందుచే, నౌక తిరిగి భారతదేశానికి బయలు దేరింది. తిరుగు ప్రయాణంలో అనేక బాధలకు ఓర్చి, 1914 సెప్టెంబర్ 28న ఈ నౌక కలకత్తాకు 17 మైళ్ళ దూరంలో ఉన్న బడ్జి బడ్జి విమానాశ్రయానికి చేరింది. 'కొమగటమారు' నౌకలోని ప్రయాణీకులను గదర్ పార్టీకి చెందిన విప్లవకారులని అనుమానించి, బ్రిటీష్ అధికార్లు గట్టి బందోబస్తుతో, ఒక ప్రత్యేక రైలును సిద్ధం చేశారు. కాని, వీరు కలకత్తాకు వెళ్ళదలచారు. ప్రభుత్వం దానిని అంగీకరించక, బలవంతంగా వారిని రైలుబండిలో ఎక్కించుటకు

ప్రభుత్వం చేసిన శాసనాల మూలంగా, సుమారు మూడు వేల మంది నిర్బంధితులయ్యారు. జైళ్ళలో వీరనుభవించిన బాధలు, వర్ణనాతీతం. అండమాన్ దీవులలో ద్వీపాంతరవాస శిక్షకు పంప బడిన బిరేంద్రుడు, సావర్కార్ మొదలైన వారు నరక బాధలకంటే ఎక్కువ బాధలనుభవించారు. ఈ బాధల మూలంగా, అనేకులు యావజ్జీవం రోగపీడితులయ్యారు. చాలమంది, ఆత్మహత్య చేసుకొన్నారు. కొంతమంది ఉన్మాదులయ్యారు. కాని, వారి మొర ఆలకించే వారు లేకపోయినారు. మహాకవి రవీంద్రుడు, రామానంద చటర్జీ మొదలైన పత్రికా సంపాదకులు, అనీబిసెంట్ మొదలైన వారు, వీరి బాధలను ప్రభుత్వ దృష్టిలోనికి తెచ్చారు. కాని, ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదు.

1919 మాంటేగ్ చెమ్స్‌ఫర్డు సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంలో, డిశంబర్ 25న చక్రవర్తి వీరిని విడుదల చేయవల్సిందిగా భారత ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, ఒక ప్రకటన చేశాడు. 1920 ఆఖరుకు, అనేక మంది విడుదలైనా, కొందరు జైళ్ళలోను, అండమాన్ ద్వీపాలలోను అనేక సంవత్సరాల వరకు నిర్బంధంలో ఉన్నారు. ఈ రకంగా వారు, దేశ స్వాతంత్ర్యానికై తమ ప్రాణాలను అర్పించారు.

## 10.10 విప్లవ వాదుల ప్రభావం

స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఉగ్రవాదుల సాహస కృత్యాలు మహోజ్జ్వల ఘట్టం. ఉగ్రవాదులు తమ ప్రాణాలను తెగించి, నిర్వహించిన కార్యక్రమాలు, ధైర్యంతో కూర్చిన వ్యూహాలు, తొట్రుపాటు లేని చర్యలు, మృత్యువునే ధిక్కరించే ధైర్యం, దేశచరిత్రలో వీరికి ఒక విశిష్ట స్థానాన్ని సమకూర్చాయి. ఈ విప్లవోద్యమం, ఒక వర్గానికే పరిమితమైంది. ప్రజలలో, వీరికి చేయూత లేకపోవడం వల్ల, వీరి ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ అపజయాలకు ప్రధాన కారణం, ఈ ఉద్యమ నాయకులు మధ్య తరగతివారు కావడం. వీరికి, ప్రజానీకంతో సంబంధం లేదు. వీరు, ప్రధానంగా విద్యార్థుల, పట్టణ మధ్య తరగతి ప్రజల, మధ్య తరగతి మేధావుల పైన ఆధారపడ్డారు. వీరికి, తగిన ఆర్థిక, తదితర స్థోమత లేదు. పోలీసుల క్రూర నిర్బంధ విధానం తీవ్రమైంది. దేశవ్యాప్తంగా, ఒకే కేంద్ర నాయకత్వాన విప్లవ సంఘాలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు జరిగినా, అది, కార్య రూపం ధరించలేదు. ఆనాటి పరిస్థితుల్లో ఇలాంటి లోపాలెన్ని వున్నప్పటికీ, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, ఈ విప్లవకారుల సేవ ప్రశంసనీయమైంది. వారి సాహసచర్యలు, పథకాలు, గుండెనిబ్బరం, సడలని వీరోచిత కృత్యాలు మృత్యువును లెక్కచేయక పోవడం స్వాతంత్ర్య ప్రియులలో దేశభక్తిని రగుల్కొల్పింది. వారి ఆదర్శం ఎంత మహోన్నతమైనా, వారి త్యాగాలు ఎంత అమోఘమైనవి అయినా, వారి పద్ధతులు ఎంత వీరోచితమైనా, అవి, సామాన్య ప్రజానీకాన్ని సమీకరించలేక పోయాయి.

అందుచేతనే, సామ్రాజ్యవాద ప్రభుత్వం వారిని నిర్బంధ విధానం ద్వారా, అణచి వేయగలిగింది. కుట్ర కేసులు, తీవ్ర శిక్షలు, వివిధ నిర్బంధ చట్టాలు, పత్రికలపై నిర్బంధాలు వారిని దెబ్బకొట్టాయి. రహస్య సంఘాలు కావడంతో వీరు, అందరినీ నమ్మడం సాధ్యమయ్యేది కాదు. వీరికి, సామాన్య ప్రజలతో సంబంధాలుండేవికావు. కార్మిక కర్షకులతో అసలే సంబంధాలు తక్కువ. మితవాద నాయకులు, బహిరంగంగా వారితో తమ కెలాంటి సంబంధం లేదనే వారు. కాంగ్రెస్‌లోని అతివాదులు సైతం, వారిని తమ వారుగా అంగీకరించడానికి సిద్ధపడలేదు. ఈ విప్లవోద్యమ నాయకులు, తమ యావత్తు కాలాన్నీ, జీవితాన్నీ, మాతృదేశ సేవకు వినియోగించారు. తమను గురించి పదిమంది పొగుడుతారని గానీ, తమను ఇతరులు హర్షించుతారని గానీ వీరు ఆశించలేదు. బ్రిటీష్ ప్రభుత్వాన్ని కూలద్రోయడమే వీరి ఏకైక ధ్యేయం. అందుకోసం, స్వసౌఖ్యాలను వదులుకొన్నారు. త్యాగాలు చేశారు. చిత్రహింసలకు, చివరకు, మృత్యువుకు గురయ్యారు. అందుకే, భారతీయులు వీరి శౌర్యాన్ని, ఉన్నతాశయాల్ని, ఉదాత్త

6. లాలా హరదయాళ్ అమెరికాలోని కాలిఫోర్నియాలో గదర్ ఉద్యమాన్ని సాగించాడు.

7. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో భారతదేశంలో విప్లవోద్యమం పుంజుకొనింది. జెనీవా తదితర ప్రాంతాలలోని విప్లవకారులు బెర్లిన్‌ను ఆధారంగా చేసుకొని, జర్మన్ ప్రభుత్వ సాయంతో భారతదేశంలో సాయుధ పోరాటాన్ని సంకల్పించారు.

8. బెంగాల్‌లో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చెయ్యడానికి ప్రయత్నించిన వారిలో జతిన్ ముఖర్జీ ప్రముఖుడు.

9. 1914లో జరిగిన 'కొమగటమారు సంఘటన' ముఖ్యమైంది. గదర్ పార్టీ కార్యక్రమాలకు ఇది తోడ్పడింది.

10. 1914 లో రస్ బిహారీబోస్, సచీంద్రసన్యాల్ మొదలైన వారితో కలసి, దేశవ్యాప్తమైన సాయుధ పోరాటాన్ని సాగించారు.

11. 1917 నాటికి బెంగాల్ పంజాబ్‌లలో విప్లవ ఉద్యమం అంతరించింది. ప్రభుత్వ శాసనాల మూలంగా మూడువేలమంది నిర్బంధితులయ్యారు. 1919 మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలవల్ల వీరు విడుదలయ్యారు.

12. విప్లవవాదుల కార్యక్రమాలన్నీ సఫలంకాలేక పోయినా, వాటి ప్రభావం, జాతీయోద్యమంపైన ఎంతైనా ఉంది.

## 10.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. వ్యక్తిగత ఉగ్రవాదం విజృంభించుటకు కారణాలను తెలిపి, దాని స్వభావం పరిణామాన్ని వివరించండి.
2. బెంగాల్, తదితర ప్రాంతాలలోని విప్లవ కార్యకలాపాలనుగూర్చి చర్చించి, విప్లవ ఉద్యమ ఫలితాలను రాయండి.
3. విదేశాలలో భారత విప్లవ కారుల కార్యకలాపాలను గూర్చి వివరించండి.

**II. క్రింది ప్రశ్నలకు లఘువ్యాఖ్యలను రాయండి.**

1. అలీపూర్ కుట్ర కేస్
2. మాడమ్ కామా
3. గదర్ ఉద్యమం
4. కొమగటమారు సంఘటన

## 10.13 ఉపయుక్త గ్రంథాలు


1. Bipin Chandra, Amalesh Tripati & Barun De : **Freedom Struggle**

# భాగం-11 : మతతత్వ ఆవిర్భావం

విషయక్రమం


11.0 లక్ష్యాలు

11.1 పరిచయం

11.2 మతతత్వం ఆవిర్భవించడానికి దారితీసిన పరిస్థితులు

11.3 ప్రభుత్వ ముస్లిం వ్యతిరేక వైఖరి

11.3.1 వహాబి ఉద్యమం

11.3.2 1857 తిరుగుబాటు

11.4 మారిన ప్రభుత్వ విధానం, ముస్లిం మతతత్వ పుట్టుక

11.4.1 విలియం హంటర్ పాత్ర

11.4.2 సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ కృషి

11.5 బెంగాల్ విభజన

11.6 సిమ్లా ముస్లిం ప్రతినిధి వర్గం

11.7 అఖిల భారత ముస్లిం లీగ్ అవతరణ

11.8 మింటో-మార్లే సంస్కరణలు : మత నియోజక వర్గాలు

11.9 హిందూ మతతత్వ విజృంభణకు కారణాలు

11.9.1 పంజాబ్ హిందూ సభ

11.9.2 అఖిల భారత హిందూ మహా సభ

11.10 హిందూ-ముస్లిం సఖ్యతకు దారితీసిన పరిస్థితులు

11.10.1 లక్నో ఒప్పందం

11.10.2 ఖిలాఫత్ ఉద్యమం

11.10.3 గాంధీ శకారంభం

11.11 సంగ్రహంగా

11.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

11.13 ఉపయుక్త గ్రంధాలు


BRAOU

## 11.2 మతతత్వం ఆవిర్భవించడానికి దారితీసిన పరిస్థితులు

19వ శతాబ్దం పూర్వార్ధంలో రాజకీయ చైతన్యం హిందూ సమాజంలోని మధ్య తరగతికి వ్యాపించగా, ముస్లిం సమాజంలో ఉన్నత వర్గాలైన భూస్వాములు, వృత్తి తరగతుల వారికి మాత్రమే పరిమితమైంది. ఈ దశలో, హిందూ-ముస్లిం ప్రయోజనాల మధ్య జరిగిన పోరాటం, కేవలం వర్గ పోరాట రూపం దాల్చింది. ముస్లిం మధ్య తరగతి రాజకీయ ప్రవేశం చేసేనాటికి ముస్లిం రాజకీయాల లక్ష్యం, స్వరూప స్వభావాలు ముస్లిం ఉన్నత వర్గమే నిర్ణయించింది. వారి లక్ష్యం సనాతనమైంది. మతతత్వపరమైంది. ఆంగ్ల ప్రభుత్వానికి విధేయమైంది. అయితే, మతతత్వ ధోరణి నచ్చని ఉదారవాదులూ, జాతీయవాదులూ అయిన ముస్లింలు భారత జాతీయ కాంగ్రెస్‌తోగాని, విప్లవవాదులతోగాని చేతులు కలిపారు. దేశ స్వాతంత్రోద్యమంలో హిందూ సోదరులతో కలిసి పనిచేశారు.

బ్రిటీష్ పాలన ప్రారంభం నాటికి, ముస్లింలలో అధిక భాగం ఆర్థికంగా వెనుకబడి వున్నారు. మహమ్మదీయ ప్రభుత్వ వ్యవస్థలో ముస్లిం ఉన్నత వర్గాలు, పట్టణవాసులు సైనిక, కార్య నిర్వాహక, న్యాయశాఖలలో గుత్తాధిపత్యం సంపాదించి శిస్తు రాయితీలను, ఈనాంల పేరిట భూములను పొందారు. వ్యాపారం, వాణిజ్యం, పరిశ్రమలు, వ్యవసాయం హిందూ బూర్జువావర్గం సొత్తయింది. బ్రిటీష్ పాలన ప్రారంభమైన తర్వాత, ప్రభుత్వ యంత్రాంగంలో అన్ని స్థాయిలకు చెందిన కీలక పదవులను ఆంగ్ల భాషను అభ్యసించిన హిందువులు, క్రమంగా ఆక్రమించి స్థిరపడ్డారు. రాజకీయాధిపత్యం పోవడం వల్లా, గ్రామీణ ప్రాంతంపై పట్టు సడలడం వల్లా, ముస్లిం ఉన్నత వర్గం మరింత బలహీనపడింది. ముఖ్యంగా, బెంగాల్ రాష్ట్రంలోని నగరాలలో నివసిస్తున్న ముస్లిం కుటుంబాల పరిస్థితి ఆ విధంగా వుంది. వారు ఉర్దూ భాషను మాట్లాడే వారు. అయితే, బెంగాలీ భాషను మాట్లాడుతూ పల్లె ప్రాంతాలలో నివసించే ముస్లింలు, పూర్తిగా భిన్న దృక్పథాన్ని అవలంబించారు.

మత సంప్రదాయాలను గుడ్డిగా అనుసరించడం వల్ల, సాంస్కృతికంగా వెనుకబడి వుండడం వల్ల, బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన పాశ్చాత్య విద్యావిధానం ద్వారా పాశ్చాత్య సంస్కృతి, జీవన విధానాలను అనుసరించడంలో హిందువులకన్నా ముస్లింలు ఆలస్యం చేశారు. బ్రిటీష్ ప్రభావానికి గురైన మొదటి రాష్ట్రం, బెంగాల్. అందు నివసించే ముస్లింలలో అధిక సంఖ్యాకులు పేదరైతులు, నేత కార్మికులు. అందువల్ల, వారు ఆంగ్ల విద్యకు దూరంగా ఉండిపోయారు. నూతన విద్య వల్ల లభించిన ప్రయోజనాలను, హిందువులు మాత్రమే పొందారు. మేధావులూ, నూతనంగా ఆవిర్భవించిన పారిశ్రామిక, వాణిజ్య వర్గాల వారూ భూస్వాములను నాయకత్వం నుండి తొలగించి, ఆ పాత్రను తామే నిర్వహించనారంభించారు. బెంగాల్ జనాభాలో మూడవవంతు ఉన్న ముస్లింలు, ప్రభుత్వ యంత్రాంగంలో దిగువ స్థాయి పదవులను, కొన్నింటిని మాత్రమే నిర్వహించేవారు. నూతన వృత్తులు అతికొద్ది మందిని మాత్రమే ఆకర్షించాయి. ప్రభుత్వానికి విశ్వాసపాత్రులైన భూస్వాములు, పదవీ విరమణ చేసిన ప్రభుత్వోద్యోగులు ముస్లిం ప్రజానీకానికి నాయకత్వం వహించారు.

ఉత్తర భారతదేశంలోని ముస్లిం ఉన్నత వర్గాల జీవన ప్రమాణాలు, జీవన సరళి ఉన్నతంగా ఉండేవి. మొగల్ సామ్రాజ్య పతనానంతరం వారు, పెద్ద పెద్ద జాగీరులను సంపాదించుకొని, వాయువ్య సరిహద్దు రాష్ట్రాలు, పంజాబ్, హైదరాబాద్‌లలో ముస్లిం ధనిక వర్గాలుగా స్థిరపడ్డారు. ఈ ప్రాంతాలలో బ్రిటీష్ వ్యవస్థ వల్ల మార్పులు, మిగిలిన ప్రాంతాలకంటే ఆలస్యంగా వచ్చాయి. ఈ వర్గాలు, తమ

BRAOU

బ్రిటీష్ వారు తమ పరిపాలన భారతదేశంలో కొనసాగినంత కాలం, రాజకీయ సమతుల్య వ్యూహాన్ని పాటించారు. 'విభజించి, పాలించు' అను సూత్రాన్ని దేశంలో తమ సార్వభౌమాధికారాన్ని రక్షించు కోడానికి ఎంచుకున్నారు. మొదట హిందువులను సమర్థించిన బ్రిటీష్ ప్రభుత్వం, వారు జాతీయ కాంగ్రెస్ సంస్థ ద్వారా సంఘటితమై, ప్రజాసమస్యలు చేపట్టి, ఆందోళన మార్గం అనుసరించగానే ముస్లింలను సమర్థించడం ఆరంభించింది. ముస్లిం జమీందార్లను, భూస్వాములను, పాశ్చాత్య విద్య అభ్యసించిన వారిని ఆకర్షించడానికి ప్రయత్నించింది. ప్రజలను మతం ఆధారంగా విభజించింది. భారత రాజకీయాల్లో, వేర్పాటు ధోరణిని ప్రోత్సహించింది.

## 11.4 మారిన ప్రభుత్వ విధానం

ముస్లింల పట్ల బ్రిటీష్ వ్యతిరేక వైఖరి, 1870 నుండి మారసాగింది. ఇట్టి పరిణామానికి కొంతమంది అధికార్లు, సంస్కరణవాదులు, బ్రిటీష్ ప్రభుత్వ రాజకీయ ప్రయోజనాలు దోహదమైయ్యాయి.

### 11.4.1 విలియం హంటర్ పాత్ర

బ్రిటీష్ ప్రభుత్వ ముస్లిం వ్యతిరేక విధానం, 1870 లో మారింది. ఈ మార్పుకు బ్రిటీష్ ఉద్యోగి సర్ విలియం హంటర్, సయ్యద్ అహ్మద్‌ఖాన్ (1817-1898) లు ప్రధానంగా కారకులు. 1871 లో హంటర్ "భారతీయ ముస్లింలు" (Indian Mussalmans) అనే గ్రంథాన్ని ప్రచురించాడు. వహాబి ఉద్యమం కిందితరగతుల ముస్లింలలో బ్రిటీష్ వ్యతిరేక భావం పెంచిందని, బ్రిటీష్ పాలకుల ముస్లిం వ్యతిరేక విధానం, ముస్లిం ఉన్నత వర్గాలవారికి దూరం చేసిందని, తన గ్రంథంలో విశదం చేశాడు. ముస్లింల పట్ల ఉదార వైఖరిని, స్నేహపూరిత ధోరణిని ప్రభుత్వం ప్రదర్శించాలని కోరాడు. విద్యా సంస్థలు స్థాపించి, ముస్లింలకు విద్యావకాశాలు కల్పించడం ద్వారా, ముస్లింలలో అత్యధికులను ప్రభుత్వ మద్దతుదార్లుగా ఆకర్షించవచ్చని హంటర్ సూచించాడు.

BRAOU

### 11.4.2 సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ కృషి

ముస్లింలను బ్రిటీష్ పాలకులకు అనుకూలురుగా మార్చడంలో సయ్యద్ అహ్మద్‌ఖాన్ కూడా కృషిచేశాడు. అంతవరకూ ముస్లింలలో ప్రబలంగావున్న బ్రిటీష్ వ్యతిరేకభావం పోగొట్టి, వారు, పరాయి ప్రభుత్వానికి అన్ని విధాల మద్దతు ప్రకటించునట్లు చేయడంలో కూడా ఖాన్ సఫలీకృతుడయ్యాడు. ఆంగ్లేయుల పట్ల సంపూర్ణ విశ్వాసం కల్గించడానికి ముస్లింలను రాజకీయ ఆందోళనను నిర్వహిస్తున్న హిందూ మధ్య తరగతి వర్గాలతో చేతులు కలపకుండా చేయడానికి, ఖాన్ ప్రయత్నించాడు. ఆయన కృషి ఫలితంగా, ప్రభుత్వ సానుభూతి, ఆదరణ సంపన్న ముస్లింలకు లభించాయి. ముస్లింల పునరుద్ధరణ, ముస్లిం మతతత్వ వేర్పాటు ఉద్యమాన్ని ఖాన్ ఆరంభించాడు.

ముస్లింలలో ఐక్యమత్యం సాధించి, వారికి పాశ్చాత్య విద్య, సంస్కృతి పట్ల అభిలాష కల్గించిన మొదటి ముస్లిం నాయకుడు, అహ్మద్‌ఖాన్. 1857 తిరుగుబాటు తరవాత ఒక దశాబ్ది కాలం ముస్లింలూ, ప్రభుత్వం మధ్య సయోధ్య సాధించడానికి వినియోగించాడు. 1860 లో ప్రచురించిన 'The Loyal Mohammedans of India' అనే గ్రంథంలో ముస్లింలు బ్రిటీష్ ప్రభుత్వం పట్ల విశ్వాసపాత్రులని, వారు పాశ్చాత్య అభ్యుదయ సంస్కృతిని జీర్ణంచేసుకోవాలని రాశాడు. 1868

...సంరక్షణ ఉద్యమం చురుకుగా వ్యాపించే అవకాశాలు ఏర్పడ్డాయి. బ్రిటీష్ ప్రభుత్వం కూడా దేశంలో తమ పరిపాలన ఒడుదుడుకులు లేకుండా కొనసాగాలన్న స్వార్థంతో, మతతత్వాన్ని బుద్ధి పూర్వకం గానే పరోక్షంగా ప్రోత్సహించింది. హిందువులు ఒక జాతివారు, ముస్లింలు వేరొక జాతివారనే ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రచారం చేసింది.

మధ్య తరగతి ముస్లింలను ఆలీగర్ ఉద్యమం ఆకర్షించింది. వారిలో, చైతన్యం కల్గించడంలో ప్రముఖ పాత్ర వహించింది. ఆలీగర్ కళాశాలలో విద్యార్జన చేసిన మేధావి వర్గం, బ్రిటీష్ పాలనపట్ల విశ్వాసం ప్రకటించింది. చిరాగ్ ఆలీ, సయ్యద్ మెహ్ది ఆలీ, ముస్తాఫా ఖాన్, ఖుదాబక్ష్, నజీర్ అహ్మద్ మొదలైన ప్రముఖులు, ఆలీగర్ ఉద్యమానికి సయ్యద్ అహ్మద్‌ఖాన్ మరణానంతరం నాయకత్వం వహించారు. ఈ తరగతి నాయకులు, 19వ శతాబ్దం ఆఖరుకు అన్ని రంగాలలో ఉత్సాహంతో కృషిచేసి గుర్తింపు పొందారు.

బెంగాల్ రాష్ట్రంలోని ముస్లింలు, ఉత్తర భారతదేశ ముస్లింల వలె తీవ్ర మతతత్వవాదులు కారు. హిందువులతో ముస్లింలకు ఏర్పడ్డ సాన్నిహిత్యం వల్లా, అమీర్ ఆలీ (1849-1928) వంటి సంపన్న ముస్లింలు, కాంగ్రెస్‌ను బహిరంగంగా విమర్శించనందు వల్లా, ఆర్యసమాజ ప్రచారానికి ప్రజాదరణ అధికంగా లభించనందు వల్లా, బెంగాలీ ముస్లింలు తీవ్ర మతతత్వవాదులుగా మారలేదు. కాని, 1905 లో రాష్ట్ర విభజన కారణంగా, బెంగాల్‌లో మత సామరస్యం తునాతునకలైంది.

## 11.5 బెంగాల్ విభజన

రాజప్రతినిధి (Viceroy) లార్డ్ కర్జన్ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా 1905 లో విభజించాడు. ముస్లింలు అధిక సంఖ్యలో గల తూర్పు బెంగాల్, అస్సాంలను కలిపి, ప్రత్యేకంగా ఒక రాష్ట్రంగాను, హిందువులు అధికంగాగల ప్రాంతాలు పశ్చిమ బెంగాల్‌గాను ఏర్పడ్డాయి. ఈ విభజన, మత ప్రాతిపదికపై జరిగింది. కొత్త రాష్ట్రం వల్ల, ఉపాధి అవకాశాలు అధికమౌతాయని ముస్లింలకు ప్రభుత్వం ఆశకల్పించింది. అందువల్ల, ఆర్థికంగా వెనుకబడిన ముస్లింల మద్దతు ప్రభుత్వానికి లభించే అవకాశాలు అధికమయ్యాయి.

బెంగాల్ విభజన, పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయమని కర్జన్ సమర్థించాడు. కాని, జాతీయోద్యమ నాయకులు భారతజాతీయోద్యమాన్ని బలహీన పర్చడానికి పన్నిన కుతంత్రమని విమర్శించారు.

విభజన తరవాత బెంగాల్‌లో హిందూ-ముస్లిం సంబంధాలు కనీవినీ ఎరుగని రీతిలో దెబ్బతిన్నాయి. అందుకు ప్రధానంగా, రెండు పరిస్థితులు దోహదపడ్డాయి. మొదటిది, విభజనను వ్యతిరేకిస్తున్న హిందువులు తమ ప్రచార సాధనాలుగా హిందూమత చిహ్నాలను, నినాదాలను వాడడం. ఈ విధమైన ప్రచార ధోరణి వల్ల, ఉద్యమానికి కొంతవరకు హిందూమత దృక్పథం కల్గింది. పర్యవసానంగా, ముస్లింలు ఉద్యమంపట్ల వ్యతిరేకులయ్యారు. రెండవ కారణం, ముస్లింలపట్ల ప్రభుత్వం అనుసరించిన సానుకూల విధానం. మారిన ప్రభుత్వ వైఖరి, కాంగ్రెస్ నాయకులు నడుపుతున్న బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమాన్ని, ముస్లింలు వ్యతిరేకించేలా చేసింది. తూర్పు బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా 1905 అక్టోబర్‌లో నియమితుడైన సర్ బాంఫిల్డ్ ఫుల్లర్ వేర్పాటు ఉద్యమానికి అనుకూలంగా, ప్రభుత్వ విధానాన్ని రూపొందించడంలో తోడ్పడ్డాడు. 1905 నవంబర్ నాటికి, కొత్త రాష్ట్రంలోని

ప్రయత్నించింది. ఢాకా నవాబు సలీముల్లా, వైస్రాయి కర్జన్ ప్రోద్బలం వల్లనే విభజనకు అనుకూలంగా 1904 లోనే ప్రకటన చేశాడు. నాటి నుండి తూర్పు బెంగాల్, అస్సాంలలో హిందువులు నడుపుతున్న బహిష్కరణ ప్రతికూల ఉద్యమానికి, సలీముల్లా నాయకత్వం వహించాడు. ముస్లింలను, జాతీయ జన జీవనం నుంచి వేరు చేయాలనే ప్రయత్నాలు నిర్విరామంగా జరిగాయి. ఉద్యమాన్ని సమర్థించే ముస్లింలు దేశద్రోహులుగా, కాంగ్రెస్ తొత్తులుగా చిత్రీకరింపబడ్డారు. ఈ కారణాల వల్ల, రోజురోజుకీ బలపడుతున్న స్వదేశీ ఉద్యమంపట్ల, హిందువులపట్ల, శతృభావం ముస్లింలలో పెరిగింది. కలుషితమైన వాతావరణంలో, మత సంఘర్షణలు సంభవించాయి. ఈశ్వర్‌గంజ్, కొమిల్లా, జమాల్‌పూర్, బక్షిగంజ్ మొదలైన చోట్ల జరిగిన మత కొట్లాటలలో, కొంతమంది హిందువులు మరణించారని, వారి దుకాణాలు సామూహిక దోపిడీకి గురయ్యాయని, విధ్వంసక కృత్యాలు జరిగాయని, ప్రతిజిల్లాలోను భీభత్సం రాజ్యమేలిందని, ముస్లింలలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టడంలో ప్రభుత్వం పాత్ర నిర్వివాదాంశమని 'మాంచెస్టర్ గార్డియన్' పత్రికా విలేఖరి H. W. నెవిన్‌సన్ రాశాడు. క్రమంగా, మత సంఘర్షణలు ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. పెషావర్, అయోధ్య, ఫైజాబాద్, ఆగ్రాలలో మతతత్వం విశ్వరూపం దాల్చింది.

దేశంలో అదుపుతప్పుతున్న రాజకీయ పరిస్థితిని, తన అధీనంలో ఉంచుకోడానికి, ముస్లిం మతతత్వ రాజకీయాల ఆవిర్భావం, లార్డ్ మింటోకు ఉపయోగపడింది. ఈ సమయానికే, సమాజంలో ముస్లింలు, హిందువులు అను రెండు వర్గాలు స్పష్టంగా ఏర్పడ్డాయి. నాటి డిమాండ్లు, ఆశయాలు పరస్పర విరుద్ధమైనవి. భారతదేశంలో సంస్కరణలు ప్రవేశపెట్టే అవకాశం, ముస్లిం లీగ్ అవతరణ, మతతత్వ వర్గాల ప్రయోజనాలను గుర్తించిన ప్రభుత్వ విధానం, విజృంభించిన తీవ్రవాద, జాతీయోద్యమ నాయకుల కార్యకలాపాలు మొదలైన కారణాల వల్ల, కొంతమంది హిందూ రాజులు నిస్సంకోచంగా, బ్రిటీష్ ప్రభుత్వం పట్ల విశ్వాసం ప్రకటించారు. వారు, హిందూమత ప్రతినిధులుగాకూడ గుర్తింపు పొందారు. అట్టి వారిలో, బెనారస్, దర్భాంగా మహారాజులు ప్రముఖులు. కాని, వారి నాయకత్వంలో హిందువులను సంఘటిత పరచడానికి ప్రయత్నాలు జరగలేదు.

BRAOU

## 11.6 సిమ్లా ముస్లిం ప్రతినిధి వర్గం

ముస్లింలలో అభివృద్ధి చెందుతున్న రాజకీయ చైతన్యం, అతి త్వరలో రాజకీయ కార్య రూపం దాల్చింది. భారతదేశంలో, శాసన సభల విషయంలో కొన్ని రాజ్యాంగ సంస్కరణలు త్వరలో ప్రవేశ పెట్టదలచినట్లు మార్లే, 1906 ఆగస్టు నెలలో బ్రిటీష్ పార్లమెంట్‌లో ప్రకటించాడు. వెంటనే, సంస్కరణల ఆవశ్యకతను పరిశీలించడానికి, లార్డ్ మింటో ఒక కమిటీని నియమించాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉన్నత వర్గ ముస్లిం నాయకులు ప్రతిస్పందించి, నవాబ్ మోసిన్ ఉల్-ముల్క్ నాయకత్వంలో వైస్రాయ్ మింటోను కలుసుకొని, తమ కోర్కెలను విన్నవించుకోవడానికి నిర్ణయించారు. 36 సభ్యులు గల ముస్లిం ప్రముఖుల ప్రతినిధి వర్గానికి, ఢాకా నవాబు ఆగాఖాన్ నాయకత్వం వహించాడు. ఆ ప్రతినిధి వర్గం, వైస్రాయ్‌కి 1906 అక్టోబర్ 1న, సిమ్లాలో వినతిపత్రం సమర్పించింది. తమ న్యాయ సమ్మతమైన ప్రయోజనాలు కాపాడుకోవడం కోసం, ముస్లింలకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండాలని, ఆ ప్రాతినిధ్యం వారి సంఖ్యాబలానికి, వారి రాజకీయ ప్రాధాన్యతకు, వారు బ్రిటీష్ సామ్రాజ్య సంరక్షణకై చేసిన సేవకు తగినట్లు ఉండాలని, ముస్లిం సభ్యులను ప్రత్యేక ముస్లిం

అది, ముస్లిం జమీందార్లు, ఇతర పై తరగతుల వారి ప్రయోజనాలకు మాత్రమే ప్రాతినిధ్యం వహించిందనే సత్యం అర్థంకాగలదు. పేద కార్మిక, కర్షకులపట్ల, లీగ్ నాయకులు శ్రద్ధచూపలేదు. వీరి ప్రయోజనాలను విస్మరించి, అల్పసంఖ్యాకులైన భూస్వాములకు, సివిల్ సర్వీస్ ఉద్యోగాలను, శాసనమండలులలో ప్రాతినిధ్యం ఆశించే ఉన్నత, మధ్యతరగతి ముస్లింలకు అండగా నిలిచింది. ఉన్నత వర్గాల నాయకత్వం కొనసాగినంత కాలం, మిగిలిన వర్గాల వారి శ్రేయస్సును లీగ్ పట్టించుకోలేదు.

ముస్లిం మతాభిమానులకు నాయకత్వం వహించి, దేశంలో మతతత్వం వ్యాపించడంలో లీగ్ కీలక పాత్ర వహించింది. దాని రాజకీయ కార్యక్రమాలు హిందువులకు, జాతీయ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సాగాయి. ప్రజలలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న సానుభూతిని నిరోధించడానికి లీగ్ ప్రయత్నించింది. లౌకిక విధానాన్ని, జాతీయ డిమాండ్లను వ్యతిరేకించింది. కాంగ్రెస్ వల్ల, తమ ప్రయోజనాలకు ముప్పువాటిల్లిందని మతతత్వ ముస్లింలు భావించారు. వారి మతతత్వ విధానం, విదేశీ ప్రభుత్వ విధేయత, లౌకికభావాలు గల నవాబ్ సయ్యద్ మొహమ్మద్, షిబ్లీ నౌమాని, మౌలానా మహమ్మద్ అలీ, మౌలానా అబుల్ కలాం అజాద్‌లకు నచ్చలేదు. అందువల్ల, వారు లీగ్‌కు దూరంగా ఉన్నారు.

జాతీయోద్యమాన్ని అడ్డుకోవడానికి, లీగ్‌ను ఒక సాధనంగా ప్రభుత్వం వాడుకుంది. కాని, లీగ్ ముస్లిం ప్రజానీకాన్ని ఆకర్షించలేక పోయింది. 1907 డిసెంబర్ లో దాని సభ్యత్వం, 400 మాత్రమే. మొదటి మూడు సంవత్సరాలలోనే, దాని కోరికలలో కొన్నింటిని ప్రభుత్వం అంగీకరించింది. కాని, లీగ్ నిరసనను ఖాతరు చేయకుండా బెంగాల్ విభజనను 1911 లో రద్దుచేసినపుడు, అది ఒక బలహీన రాజకీయ సంస్థ అనే సత్యం తేటతెల్లమైంది.

## 11.8 మింటో-మార్లే సంస్కరణలు : మత నియోజక వర్గాలు

మితవాదులను తృప్తి పరచి, వారిని ప్రభుత్వానికి అనుకూలంగా కూడగట్టడానికి బ్రిటీష్ ప్రభుత్వం, 1909 సంస్కరణలను ప్రవేశ పెట్టింది. అతివాదులను వేరుచేసి, వారిని నిర్వీర్యులుగా చేయవచ్చని తలంచింది.

సంస్కరణలు రూపొందించడంలో, బ్రిటీష్ ప్రభుత్వం బాహాటంగా ప్రదర్శించిన ముస్లిం పక్షపాత వైఖరి వల్ల, హిందూ-ముస్లింల మధ్య తీవ్ర మత వైషమ్యాలు తలెత్తాయి. వైషమ్యాల వల్లనే, ఉత్తర భారతంలో హిందూ లీగ్ అవతరించింది. ఈ విషయంలో, పంజాబ్ చొరవ తీసుకుంది. ముస్లింలీగ్ హిందువులకు బద్ధవ్యతిరేకి కాగా, పంజాబ్‌లో ప్రారంభమైన ఉద్యమం ముస్లింలకు వ్యతిరేకం. ఈ రెండు ఉద్యమాలూ రాజకీయ సంస్థ అయిన కాంగ్రెస్ నాయకత్వం వహిస్తున్న జాతీయోద్యమాన్ని సమర్థించలేదు.

మత సంస్థలు బలపడటానికి, 1909 సంస్కరణలు తోడ్పడ్డాయి. మింటో-మార్లేల సమిష్టి కృషి ఫలితమే, ఈ సంస్కరణలు. సనాతనవాది వైస్రాయ్ మింటో, కాంగ్రెస్ నడుపుతున్న జాతీయోద్యమం ప్రమాదకరమైందని, రాజద్రోహకరమైందని భావించి, ఆ ఉద్యమాన్ని బలహీన పర్చడానికి, మత విద్రోహ శక్తుల్ని రెచ్చగొట్టాడు. శాంతి మార్గాన్నిగాక, అణచివేత మార్గాన్ని ఎన్నుకున్నాడు. ఆదర్శవాది, ఉదారవాది లిబరల్ పార్టీకి చెందిన భారత రాజ్యకార్యదర్శి లార్డ్ మార్లే మతప్రాతిపదికపై నియోజక వర్గాలను వ్యతిరేకించాడు. అయితే, చివరికి వైస్రాయ్ అభిప్రాయమే అమలుచేయబడింది.

ముస్లింల ప్రత్యేక నియోజక వర్గాలను, ప్రత్యేక ప్రాతినిధ్యంను గుర్తించిన 1909 చట్టం, హిందూ మత తత్వం తలెత్తడానికికూడా కారణమైంది. ఒకవర్గానికి చెందిన హిందువులకు కాంగ్రెస్ లౌకిక విధానం, దేశ సమైక్యతా వాదం నిరుపయోగంగా కన్పించాయి. దేశ సమైక్యతను కాపాడవలసిన గురుతర బాధ్యత హిందువులదేనన్న కాంగ్రెస్ విధానాన్ని వారు నిరసించారు. ప్రధాన జాతీయ స్రవంతిలో చేరడానికి, అంగీకరించని అల్ప సంఖ్యాకులైన ముస్లింలను తృప్తిపరచడానికి, సంసిద్ధులైన కాంగ్రెస్ నాయకుల వైఖరిని, వారు నిశితంగా విమర్శించారు. హిందువుల ఉనికిని, న్యాయసమ్మతమైన హక్కులను రక్షించుకోడానికి, ప్రత్యేక సంస్థను స్థాపించవలసిన అవసరాన్ని హిందువులు గ్రహించారు. దేశం రాజకీయ స్వాతంత్ర్యం సంపాదించాలంటే, దేశసమగ్రత అవసరమని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయగా, ఉన్నతవర్గానికి చెందిన ముస్లింలు మాత్రం, మతతత్వం దేశసమగ్రతకు, జాతీయ భావానికి సరైన ప్రత్యామ్నాయమని ప్రకటించారు. సునాయాసంగా ముస్లింలకు లభించిన గుర్తింపు, హక్కులు మతతత్వ రాజకీయాలు గౌరవ ప్రదమైన, లాభసాటి వృత్తిగా మారాయి. ఈ విధంగా, కాంగ్రెస్ జాతీయవాదం కంటె ముస్లింలీగ్ మతతత్వం లాభసాటిదని స్పష్టపడింది. ఈ నేపథ్యంలో, హిందువులలో ఒకవర్గం మతతత్వవాదుల మార్గాన్ని ఆదర్శంగా ఎన్నుకుంది.

శ్రీమంతులు, విద్యాధికులకు మాత్రమే, ఓటుహక్కు వున్న రోజుల్లో, ముస్లింలకు లభించిన ప్రత్యేక నియోజక వర్గాల వల్ల, ముస్లింలదే పైచేయిగా మారింది. ప్రతి ప్రాంతంలోను ముస్లింలకు జనాభా ప్రాతిపదికగా లభించవలసిన ప్రాతినిధ్యం కంటె, ప్రభుత్వ విధానం వల్ల, అధిక ప్రాతినిధ్యం లభించింది. ప్రత్యేక ముస్లిం నియోజకవర్గాలలో ముస్లిం ఓటర్లు, తమ అభ్యర్థులకు మాత్రమే ఓటు చేశారు. సాధారణ నియోజకవర్గాలలో వారు, హిందువులతోపాటు ఓటు చేశారు. అధిక సంఖ్యాకులైన హిందువుల ఆధిక్యత, ప్రభుత్వ విధానం పర్యవసానంగా దెబ్బతింది. జాతీయ స్థాయిలో, అన్ని రాష్ట్రాలలోను ముస్లింలకు కేటాయించిన ప్రత్యేక నియోజక వర్గాలలో, అల్పసంఖ్యాకులైన హిందువులు రాజకీయ వత్తిడికి గురయ్యారు. సాధారణంగా, అధిక సంఖ్యాక వర్గానికి లభించే రక్షణ, ఆధిక్యత వారికి లభించలేదు. ముస్లింలు అధిక సంఖ్యలో వున్న ప్రాంతాలలో నివసిస్తున్న హిందువులు, ముస్లింలు అల్పసంఖ్యలో వున్నప్పటికీ, ప్రత్యేక హక్కులు అనుభవించుచున్న ప్రాంతాలలోని హిందువులతో చేతులు కలిపి, హిందువులలో మతతత్వ భావ విషబీజాలను నాటారు.

బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల హిందువులకు నాయకత్వం వహిస్తున్న వారు, దేశ స్వాతంత్ర్యానికి హిందూ-ముస్లిం ఐక్యత అవసరమన్న కాంగ్రెస్ వాదాన్ని ఆమోదించలేదు. తమ రాజకీయ హక్కులను సాధించటానికి, ఒక ప్రత్యేక సంస్థ అవసరమన్న సత్యాన్ని కూడ వారు గుర్తించలేదు. బెంగాల్ హిందువులు, అస్సాం, బీహార్, ఒరిస్సాలలో వున్నవారికంటె విద్యా రంగంలో ముందడుగు వేసి, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఉద్యోగాలు సంపాదించారు. ఉత్తరప్రదేశ్, బెంగాల్‌లలో ప్రత్యేక హక్కులు డిమాండు చేసే మూడవ వర్గం లేదు. పంజాబ్ లోని హిందూ వడ్డీ వ్యాపారులకు, ఉత్తరప్రదేశ్‌లోని తాలూక్‌దార్లకు, బెంగాల్ హిందూ జమీందార్లకు గ్రామీణప్రజలపై ఆధిపత్యం బలంగా వుంది. జమీందార్లు, తాలూక్‌దార్లు బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు తొత్తులుగా వుండేవారు. ఇతర రాష్ట్రాల హిందువులు, బ్రిటీష్ ప్రభుత్వ పక్షపాత వైఖరికి కలత చెందటం వల్ల, ఏ విధమైన అభద్రతా భావనకు గురికాలేదు. సంస్కరణలపట్ల అసంతృప్తి వ్యక్తపరచినప్పటికీ, 1909 చట్టంలో హిందువులకు అనుకూలమైన అంశాలు లేవు.

సమావేశమయ్యారు. రాయ్ సాహిబ్ రామశరన్ సభకు అధ్యక్షత వహించాడు. బడా వ్యాపారస్తులు, సంపన్నులు, విద్యావేత్తలు పాల్గొన్న ఈ సమావేశం, ప్రధానమైన రెండు తీర్మానాలు చేసింది. మొదటి తీర్మానం, సంఖ్యా బలాన్ని మించి, అధికంగా ప్రాతినిధ్యం ముస్లింలకు కల్పించే ప్రభుత్వ విధానాన్ని ఖండించింది. రెండవది, శాసనమండలుల సంస్కరణ ప్రణాళిక తయారు చేయునప్పుడు పంజాబ్ లోని హిందువుల సంఖ్యా బలం, పలుకుబడి ఆధారంగా, ముస్లింలతో సమానంగా పరిగణించాలని కోరింది.

1909 జూలై 6వ తేదీన, వైస్రాయ్ మింటో పంజాబ్‌ను సందర్శించినప్పుడు, ప్రముఖ హిందూ నాయకులు ఆయనను కలిసి; విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. దాని సారాంశం యిది; పంజాబ్‌లోని హిందువులు, బ్రిటీష్ ప్రభుత్వానికి సాంప్రదాయ సిద్ధంగా విధేయులు. రాష్ట్రంలో సంభవిస్తున్న అరాచకం, చట్టరాహిత్యాలను అణచివేయడానికి, తాముకూడా సహాయపడతామని హామీ యిచ్చారు. భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే రాజకీయ సంస్కరణలలో ముస్లింలకు కల్పించాలని నిర్ణయించిన ప్రత్యేక సదుపాయాలు, హిందువులను దిగ్భ్రాంతిలో ముంచివేశాయి. అందువల్ల, అంతిమ నిర్ణయం తీసుకునే ముందు, హిందువుల స్థితిగతులను కూడ గమనించాలి. చారిత్రక ప్రాధాన్యత వుందన్న మిషతో, దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లింలకు కలగజేసిన అధిక ప్రాతినిధ్యం, న్యాయసూత్రాలకి విరుద్ధమైందిగావున హిందువులకు న్యాయం జరుగవలసివుంది.

హిందువులకు అనుకూలమైన సమాధానం, మింటో ప్రభువు నుండి రాలేదు. ప్రభుత్వ విధానాన్ని మార్చలేమన్న సత్యాన్ని గుర్తించడానికి, హిందువులకు ఎంతోకాలం పట్టలేదు. ఈ పరిస్థితుల్లో, పంజాబ్ లోని హిందువులనందరిని సంఘటిత పరచి, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, నిర్ణయించి, హిందువుల సమావేశం, 1909లో ఏర్పాటుచేశారు. సమావేశంలో కూలంకషంగా చర్చించిన విషయాలు ఇవి. (1) హిందువులు, భూ అన్యాక్రాంత చట్టం 2. హిందువులు - సంస్కరణోద్యమం 3. హిందువులు - ప్రభుత్వ సేవ 4. హిందువులలో జాతీయభావం, ఐక్యతను పెంపొందించడం 5. సంస్కృతం, హిందీ, పంజాబీ భాషల అన్యయన్ని ప్రోత్సహించడం 6. పట్టణాలలో, పల్లెలలో హిందూమత గ్రంధాల్లోని కథలను ప్రచారం చేయుడం. 7. హిందూ జాతీయ పండుగలను జరిపించడం 8. హిందువుల చరిత్ర రచనకై పూనుకొనడం 9. హిందూ వితంతువులకు, అనాధలకు రక్షణ కల్పించడం 10. తక్కువ హిందూ కులస్థుల అభ్యున్నతికి పాటుబడటం 11. ఉప కులాలన్నింటినీ సంఘటిత పరచడం. సమావేశమైన వారు చర్చించిన సమస్యలు, ఒక విషయాన్ని విశదం చేస్తాయి. హిందూ-ముస్లింలకు చెందిన రెండు సంపన్న వర్గాల మధ్య, ఆర్థిక ప్రయోజనాలకై జరిగిన పోటీ, రాజకీయ పోటీగా మారి, ఇతర రంగాలకు వ్యాపించింది. ఈ విధంగా, పంజాబ్ హిందువుల సాంఘిక, సాంస్కృతిక రంగాలలో హిందూ మతతత్వాన్ని చొప్పించే ప్రయత్నాలు ఆరంభమయ్యాయి. ఈ ప్రయత్నాలకు "పంజాబీ", "ట్రిబ్యూన్" పత్రికల మద్దతు లభించింది. హిందువులందరూ తాము మొదట హిందువులమనీ, తర్వాతనే భారతీయులమని భావించాలనీ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో వారికి రావలసిన వాటాకై పట్టుపట్టాలనీ, అరబ్బీ, పారశీకం, ఉర్దూలు విదేశీ భాషలు గనుక, వాటిని పూర్తిగా విసర్జించాలనీ, హిందువులకు మతం తర్వాత భాషయే, తమ ఉనికిని తెలియ జేస్తుందనీ ఆపత్రికలు ప్రచారం చేశాయి.

1909 చట్టం అమలులోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో, పంజాబ్ రాజకీయాలు నాటకీయంగా మారాయి. ప్రతి విషయం, మతతత్వ రంగు పొంది, రెండు మతస్థుల మధ్య మత వైషమ్యం తలెత్తడానికి దారితీసింది. రెండు మతాల వారూ, మత ప్రాతిపదికపై రాష్ట్ర శాసనమండలులలో, పురపాలక సంస్థలలో, ప్రభుత్వోద్యోగాలలో తమకు లభించవలసిన వాటా విషయంలో, పట్టుదలతో



BRAOU

వల్ల, బ్రిటీష్ ప్రభుత్వం తమను సమర్థించదనే అనుమానం, క్రమంగా ముస్లింలలో వృద్ధిచెందింది. పర్యవసానంగా, ముస్లిం లీగ్ వైఖరిలో మార్పు వచ్చింది. 1910 లో లీగ్ తన కేంద్ర కార్యాలయాన్ని (Headquarters), అలీగర్ నుండి లక్నోకు మార్చింది. లక్నో బ్రిటీష్ పాలకులకు విశ్వాస పాత్రులైన ముస్లిం నాయకులకు, దూరంగా ఉన్నందున, వారి ప్రభావం, లీగ్ కార్యక్రమాలపై అధికంగా పడలేదు. వాస్తవంగా, 1910 చివరి రోజులకు పూర్వమే ముస్లింల వైఖరిలో మార్పు ఆరంభమైంది. 1911 అక్టోబర్-నవంబర్‌ల మధ్య, ట్రిపోలీలో టర్కీపై ఇటలీ దాడిచేసింది. బ్రిటన్ టర్కీకి సహాయాన్ని నిరాకరించింది. 1912, 1913 లలో బాల్కన్ దేశాలతో టర్కీ యుద్ధానికి దిగింది. భారత దేశంలోని ముస్లింలు, టర్కీకి మద్దతుగా స్పందించారు. కాని, బాల్కన్ యుద్ధ సమయంలో కూడ, బ్రిటన్ విధానం టర్కీకి అనుకూలంగా లేదు. ఈ ధోరణి, ముస్లింలకు నిరాశ కల్గించింది. అప్పటినుండి వారిలో, బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేక భావాలు బలపడ ప్రారంభించాయి. 1912 ఆగస్టులో అలిగర్‌లో ప్రత్యేక ముస్లిం విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలన్న ప్రతిపాదనను, లార్డ్ హార్డింజ్ తిరస్కరించాడు. ఈ పరిణామాలు, హిందూ-ముస్లింల మధ్య సఖ్యత ఏర్పడటానికి దారితీశాయి.

1911 డిసెంబర్‌లో, బెంగాల్ విభజనను బ్రిటీష్ ప్రభుత్వం రద్దుచేసింది. ఇంగ్లాండ్ రాజు ఐదవ జార్జి ప్రథమ భారతదేశ పర్యటన సందర్భంగా బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తున్న బెంగాల్ హిందువుల భయాందోళనలను పోగొట్టడానికి, విభజనను రద్దుచేసినట్లు, ఢిల్లీ దర్బారులో ప్రకటించాడు. ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పు హిందువులకు కొత్త ఆశలను కల్పించింది. ముస్లింలు మాత్రం, బ్రిటీష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను రద్దుచేసి, తమను వెన్నుపోటు పొడిచిందని భావించారు. బెంగాల్ విభజన రద్దు వల్ల, ముస్లిం రాష్ట్రం చేజారి పోయిందనీ, బెంగాల్, అస్సాంలలో హిందువుల రాజకీయ, ఆర్థిక ఆధిపత్యం, తమపై పునఃప్రారంభం కాగలదనీ ముస్లింలు భయపడ్డారు. ఈ ప్రభుత్వ నిర్ణయాలు, మధ్య తరగతి ముస్లింలలో, బ్రిటీష్ వ్యతిరేక భావం బలపడటానికి దోహదపడ్డాయి.

1912 లో ముస్లిం లీగ్ నాయకత్వం, యువకుల చేతుల్లోకి మారింది. వారు, కాంగ్రెస్‌తో రాజీ పడాలనే మార్గాన్ని అనుసరించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన వజీర్ హస్సన్, టి. ఎ.కె. షెర్వానీ, మహ్మద్ ఆలీ, షౌకత్ ఆలీ, హస్రత్ మొహాని, పంజాబ్‌కు చెందిన అతివాది జఫర్ అలీఖాన్, బెంగాల్‌కు చెందిన న్యాయవాది ఫజులుల్‌హక్ వారిలో వున్నారు. మహ్మద్ ఆలీ "కామ్రేడ్" అనే ఆంగ్ల పత్రికను, "హందర్ద్" అనే ఉర్దూ పత్రికను, అజాద్ "అల్‌హిలాల్", జఫర్ అలీఖాన్ "జమీందార్" అనే పత్రికలను నడిపేవారు. ఈ పత్రికలలో వారు, బ్రిటన్‌కు వ్యతిరేకంగా రాశారు. వారి వ్యాసాలు యుద్ధం కొనసాగింపుకు భంగంగా వున్నాయని, వారిని ప్రభుత్వం అరెస్టు చేసింది, వారి పత్రికలను నిషేధించింది. 1913 మార్చిలో కొత్త కార్యదర్శి వజీర్ హస్సన్ పట్టుదల వల్ల, ముస్లిం లీగ్ బ్రిటిష్ సార్వభౌమత్వ రక్షణలో, దేశంలో స్వపరిపాలన సాధించాలన్నదే దాని లక్ష్యమని తీర్మానించింది. కాంగ్రెస్-లీగ్‌ల మధ్య సదవగాహన ఏర్పడటానికి, ఈ తీర్మానం మార్గాన్ని సుగమం చేసింది.

1914 జూన్‌లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. బ్రిటన్‌కు వ్యతిరేక కూటమిలో టర్కీ చేరింది. ఆలీ సోదరులు, వారి అనుచరులు, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకులని ప్రకటించారు. బ్రిటీష్ వ్యతిరేక భావం, పతాక స్థాయికి చేరుకుంది. అయితే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా, భారతదేశంలో ఉద్యమాన్ని పటిష్టంగా నడపించగల సమర్థవంతమైన రాజకీయ సంస్థ ముస్లింలకు లేదు. పరాయి పాలకులకు మద్దతును ముస్లిం లీగ్ పూర్తిగా ఉపసంహరించ లేదు. టర్కీని సమర్థించే ముస్లిం నాయకులను, ప్రభుత్వం చెరసాలలో వేసింది. ఈ పరిణామాల అనంతరం, ప్రభుత్వం పట్ల ముస్లింలకు విశ్వాసం క్షీణించింది. మధ్య తరగతి ముస్లిం నాయకులు, కాంగ్రెస్‌తో కలిసి పనిచేయటానికి సిద్ధమయ్యారు.

BRAOU

శాంతి సమావేశం కఠిన షరతులను టర్కీపై విధించి, దాని సమగ్రతను దెబ్బతీయవచ్చుననే భయం భారత ముస్లింలలో కల్గింది. పర్యవసానంగా వారు, ఖలీఫా ప్రతిష్టను, గౌరవాన్ని రక్షించుకోడానికి ఉద్యమించారు. వారి ఉద్యమాన్ని ఖిలాఫత్ ఉద్యమం అంటారు. ఆ ఉద్యమ నాయకులు, ఇస్లాం మత రక్షణకై, ముస్లిలందరూ ఏకం కావాలని, ముస్లిం జాతి ఐక్యతను ప్రచారం చేశారు. టర్కీ సుల్తాన్ అధీనంలోనే ముస్లింల పవిత్ర స్థలాలు వుండాలని, అరేబియా, సిరియా, ఇరాక్, పాలస్తీనాలపై ముస్లిం సార్వభౌమాధికారం వుండాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమ ప్రభావం కారణంగా, ముస్లిం లీగ్ నాయకత్వం, మితవాదుల నుండి అతివాద రాజకీయ నాయకులైన డాక్టర్ అన్సారీ, అబ్దుల్ బారీల చేతుల్లోకి, ఢిల్లీ సమావేశం (1918 డిసెంబర్)లో మారింది. ఆ సమావేశంలోనే, స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని భారత్‌కు వర్తింపజేయాలని లీగ్ తీర్మానించింది. గాంధీజీని సంప్రదించిన తర్వాత, బారీ రౌలత్ చట్టం (Rowlett Act) వ్యతిరేకంగా సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించాలని అన్నాడు. అదే నెలలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశం, లీగ్ పథకాన్ని పునరుద్ఘాటిస్తూ తీర్మానించింది.

## 11.10.3 గాంధీ శకారంభం

1919 లో గాంధీ శకం ఆరంభమైంది. రౌలత్ చట్టం, జలియన్‌వాలా బాగ్ మారణకాండ, సెవర్స్ ఒప్పందం షరతులు కారణంగా, హిందువులు, ముస్లింలలో ఆగ్రహావేశాలు పెరిగాయి. ప్రభుత్వ నిరంకుశ విధానంను ప్రజలందరూ నిరశించారు. కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతో ఏర్పడిన ఖిలాఫత్ మహాసభ (Khilafat Conference) కేంద్ర కమిటీ సమావేశం (1920 జూన్), భారత జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక కలకత్తా సమావేశం (1920 సెప్టెంబర్), విడివిడిగా సహాయ నిరాకరణ కార్యక్రమానికి అనుకూలంగా తీర్మానించాయి. ఉద్యమం, గాంధీ నాయకత్వంలో నిర్వహించ బడింది. యువతరానికి చెందిన ముస్లిం జాతీయవాదులు, మహ్మద్ అలీ, షౌకత్ ఆలీలు గాంధీజీ నాయకత్వాన్ని సమర్థించారు. ఈ జాతీయోద్యమంలో విబేధాలను విస్మరించి ముస్లింలు, హిందువులు ఏకమై, భారతదేశానికి స్వయంపాలన సాధించడానికి పోరాటం సాగించారు. వారి మధ్య, కనీవినీ ఎరుగని సుహృద్భావం ఏర్పడింది. కాని, ఈ పరిణామం తాత్కాలికమని, సహాయ నిరాకరణోద్యమం ఉపసంహరణ తర్వాత జరిగిన సంఘటనలు రుజువుచేస్తాయి.

ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమ కాలంలో విన్పించిన 'హిందూ-ముస్లిం భాయి భాయి' నినాదం, వారి మధ్య సామరస్యం ఏర్పడటానికి శాశ్వత పునాదులు వేయలేదు. హిందువులు వేరే జాతివారనే భావం, ముస్లింల హృదయాల నుండి పూర్తిగా పోలేదు. ఖిలాఫత్ ఉద్యమానికి కాంగ్రెస్ నాయకులు అందించిన మద్దతు వల్ల, జాతీయ భావం, ముస్లిం మతతత్వం మధ్యగల బేధాలు సమసి పోలేదు. ఖిలాఫత్ ఉద్యమాన్ని బలపరచిన ముస్లింలు, వారిమత వైఖరిలో ఏవిధమైన మార్పు లేకుండా, కాంగ్రెస్‌తో సంబంధాలు పెట్టుకున్నారు. అటువంటి సఖ్యత, భారత రాజకీయాలలో ముస్లిం వేర్పాటు ధోరణిని అరికట్టలేక పోయింది. ఖిలాఫత్ ప్రచారం, కొత్తగా ముస్లింలలో ఏవిధమైన జాతీయాభిమానం వృద్ధి పొందటానికి దోహదపడలేదు. అందుకు భిన్నంగా, ముస్లింలలో సజాతిత్వం నాటుకుపోయేట్లు సహకరించింది. వేర్పాటువాద ప్రచారం బలపడింది. మతకలహాలకు ప్రధాన కారణం, అధికార వ్యామోహమని, మత దురభిమానం ఎంతమాత్రం కాదని చెప్పవచ్చు.

హిందూ-ముస్లిం ఐక్యత పరాకాష్టకు చేరిన వెంటనే, మత సంఘర్షణలు తీవ్రస్థాయిలో తలెత్తాయి. అవి సంభవించినప్పటికీ హిందువులు, ముస్లింలు నిర్భయంగా తమ జీవితాలను గడిపే అవకాశాలు లేక

ముస్లిం అనుకూల వైఖరికి ఆందోళన చెందిన హిందువులు, తమ హక్కులను సంరక్షించుకోడానికి సంఘటితమయ్యారు. 1907 లో, పంజాబ్ హిందూ సభ, తర్వాత, అఖిల భారత హిందూ సభ ఏర్పడ్డాయి.

కొన్ని ప్రభుత్వ నిర్ణయాల ఫలితంగా, ముస్లింలు, హిందువులు దగ్గరయ్యారు. 1916లో ముస్లిం లీగ్, కాంగ్రెస్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఫలితంగా, వారి మధ్య సామరస్యం ఏర్పడింది.

1918 నాటికి, హిందూ-ముస్లింల మధ్య సమైక్యతా వాతావరణం నెలకొంది. రౌలత్ చట్టం, ఖిలాఫత్ సమస్య వల్ల, హిందువులు, ముస్లింలు ఏకమై, గాంధీ నాయకత్వంలో ఉమ్మడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో హిందువులు, ముస్లింలు కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 11.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. ముస్లింలలో వేర్పాటుధోరణి వ్యాప్తిచెందటానికి సయ్యద్ అహ్మద్‌ఖాన్ చేసిన కృషిని తెల్పండి.
2. 1905-1911 మధ్య హిందూ-ముస్లింల సంబంధాలను వివరించండి.
3. కాంగ్రెస్-లీగ్ ఒడంబడికకు దారితీసిన పరిస్థితులను, అందులోని షరతులను రాయండి.
4. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో హిందూ-ముస్లింల మధ్య సామరస్యం ఏర్పడటానికిగల కారణములను తెల్పండి.
5. ముస్లిం లీగ్ పుట్టుకను, 1918 పూర్వం దాని కార్యక్రమాలను పరిశీలించండి.

**II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. బ్రిటీష్ ప్రభుత్వం అనుసరించిన 'విభజించి పాలించు' విధానం గురించి రాయండి.
2. పంజాబ్ హిందూసభ పుట్టుక, దాని కార్యకలాపాలను క్లుప్తంగా రాయండి.
3. 1909 చట్టం ముస్లింలలో వేర్పాటుభావం బలపడటానికి ఏవిధంగా దోహదపడిందో తెల్పండి.
4. లక్నో ఒప్పందంలో ముస్లింలకు సంబంధించిన అంశాలను వివరించండి.
5. ఖిలాఫత్ ఉద్యమ పుట్టుక, దాని లక్ష్యాలను పరిశీలించండి.

## 11.13 ఉపయుక్త గ్రంథాలు


Bipan Chandra : **Communalism in Modern India**

Desai, A. R. : **Social Background of Indian Nationalism**


BRAOU

# భాగం-12 : హోంరూల్ ఉద్యమం

విషయక్రమం

12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.2 హోంరూల్ ఉద్యమం

12.2.1 పూర్వ పరిస్థితులు

12.2.2 జాతీయ కాంగ్రెస్ చీలిక

12.2.3 లక్నో కాంగ్రెస్ 1916

12.2.4 ముస్లింల వైఖరి

12.2.5 కాంగ్రెస్ లీగ్ ఒప్పందం

12.3 ఉద్యమ నిర్వహణ

12.3.1 బాలగంగాధర తిలక్

12.3.2 అనీబిసెంట్

12.3.3 కార్యక్రమాలు

12.3.4 మొదటి ప్రపంచ యుద్ధం : ప్రభావం

12.3.5 ప్రాముఖ్యత

12.4 విదేశాల్లో ఉద్యమవ్యాప్తి

12.4.1 అణచివేత

12.5 ఉద్యమ ఫలితాలు

12.6 సంగ్రహంగా

12.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

12.8 ఉపయుక్త గ్రంథాలు

BRAOU

## 12.0 లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం వల్ల మీరు,

1. భారతదేశపు స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో హోంరూల్ ఉద్యమ ప్రాముఖ్యతను గుర్తించగలరు.

ప్రకటించాడు. ఇవి, హోంరూల్ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించాయి. ఈ ఉద్యమం, మొదటిసారిగా యావద్భారత జాతిని కదిలించి, వారిలో జాతీయతా భావాన్ని వెలిగించింది.

## 12.2.1 పూర్వ పరిస్థితులు

1905 లో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమం, 1911 లో బెంగాల్ రాష్ట్ర విభజన రద్దు కావడంతో అంతమైంది. దాని ప్రభావం, ప్రజలపై చెరుగని ముద్రవేసింది. ప్రజల్లో, స్వాతంత్ర్య పిపాస పెరిగింది. పరాయివారి పరిపాలనను తొలగించి, స్వాతంత్ర్యం సంపాదించటానికి, ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడ్డారు.

జాతీయవాదులు తమ విప్లవ కార్యకలాపాలను సాగిస్తూ, స్వాతంత్ర్య జ్యోతి ఆరిపోకుండా కాపాడుతూ వచ్చారు. 1914 లో తిలక్ జైలు నుండి విడుదల కాగానే, తిరిగి రాజకీయ రంగంలోకి దూకాడు. దివ్యజ్ఞాన సమాజం ద్వారా సాంఘిక సేవా సంస్కరణలకు అంకితమై, వాటివల్ల, ప్రజలకు సుపరిచితురాలైన అనీబిసెంట్, తిలక్‌తో కలసి హోంరూల్ ఉద్యమాన్ని కొనసాగించింది. 1907లో సూరత్ కాంగ్రెస్ సమావేశం భగ్నమైన తర్వాత, కాంగ్రెస్‌లో మితవాదులు, జాతీయవాదులనే రెండువర్గాలు ఏర్పాడ్డాయి. జాతీయవాదులు 'సంపూర్ణ స్వరాజ్యం' తమ లక్ష్యంగా పెట్టుకొని, బహిష్కరణ, సాత్విక నిరోధక చర్యల ద్వారా దాన్ని సాధించాలని కోరారు. అందుకు, మితవాదులు అంగీకరించక పోవటం వల్ల, వారు కాంగ్రెస్ నుండి విడిపోయారు. మితవాద కాంగ్రెస్‌వాదులు పూర్వంవలెనే ప్రతి సంవత్సరం సమావేశాలు నిర్వహిస్తూ, పాత కాలపు తీర్మానాలను పునరుద్ఘాటిస్తూ, ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పిస్తూ, బ్రిటీష్ వారి ధర్మబుద్ధిని పొగడుతూవచ్చారు. జాతీయవాదులు విడిచి పోయిన కాంగ్రెస్ సంస్థ ప్రాధాన్యత, చాలావరకు తగ్గిపోయింది. ప్రతి సంవత్సరం సమావేశంలో పాల్గొనే వారి సంఖ్య చాలా వరకు క్షీణించింది. కేంద్ర రాష్ట్ర శాసనసభల్లో అనధికార సభ్యుల సంఖ్య పెరగడం వల్ల మితవాద కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ఆ సభలలో సభ్యత్వం పొందారు. వారు కాంగ్రెస్ సమావేశ వేదికల నుండి కాకుండా, శాసనసభలలో తీర్మానాల ద్వారా, ప్రజల సమస్యలను, వారి కోర్కెలను ప్రభుత్వానికి నివేదించారు. అందువల్ల, కాంగ్రెస్ సమావేశాలకు పూర్వం ఉండే ప్రాధాన్యత తగ్గిపోయింది. 1908 తర్వాత, జాతీయవాదుల దృక్పథంలో కూడా కొంత మార్పు వచ్చింది. రెండువర్గాల వారు కూడా ఆంతరంగిక స్వపరిపాలన ఏర్పడితేనే తప్ప అభివృద్ధి సాధ్యపడదని గుర్తించ గలిగారు. తిలక్ కూడా సమయస్ఫూర్తి, సంయమనంతో వ్యవహరించాడు. సుదీర్ఘమైన జైలు జీవితం, అతనిలో కొంత మార్పు తెచ్చింది. 1915 ఫిబ్రవరి నెలలో గోఖలే, నవంబర్ 1915లో ఫిరోజ్‌షా మెహతా ప్రముఖ మితవాద నాయకులు మరణించారు. అందువల్ల జాతీయవాదులకు, అనుకూలమైన రీతిలో కాంగ్రెస్ నియమావళి మార్పు చేయడం సులభమైంది. ఈ విధంగా, 1916 లక్నో సమావేశంలో ఐక్యకాంగ్రెస్ సమావేశం జరిగింది. ముస్లింలు కూడా బ్రిటీష్ వారి విధానాలతో అసంతృప్తులయ్యారు. అందుచేత, వారు కూడా స్వపరిపాలన కావాలని కోరారు. 1916 లో కాంగ్రెస్ లీగ్ ఒప్పందం కుదిరింది. ఐక్య లక్ష్య సాధనకై ముస్లిం లీగ్ కాంగ్రెస్‌తో కలసి పనిచేయడానికి అంగీకరించింది. ఈ విధంగా, దేశంలోని విభిన్న వర్గాల వారు స్వపరిపాలన సాధించుటకై కలసి పనిచేయాలని నిశ్చయించుకున్నారు. అందుచేత, 1916 సంవత్సరం, స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ స్థానాన్ని పొందగలిగింది.

BRAOU

బ్రిటీష్ వారి పరిపాలన సమర్థించాలని, నిర్ణయించుకొన్నారు. ఆరు సంవత్సరాల కారాగార శిక్ష అనుభవించిన తర్వాత విడుదలైన తిలక్, భారతదేశంలో బ్రిటీష్ వారి పరిపాలనను ఇతర విదేశీయుల పరిపాలన కన్న మెరుగైందని చెబుతూ, మొదటి ప్రపంచ యుద్ధంలో గనక జర్మనీ విజయాన్ని సాధిస్తే, వారు భారతదేశాన్ని బలవంతంగా తమ అధీనంలోకి ఈడ్చుకొని పోయే ప్రమాదం ఉందని, జర్మనీ సాయంతో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా విప్లవం చేయదలచిన ప్రవాస భారతీయులను హెచ్చరించాడు. 1914 లో ఒక బహిరంగ సభనుద్దేశించి ప్రసంగిస్తూ, విప్లవవాదుల హింసాయుత చర్యలను వ్యతిరేకిస్తూ, జాతీయవాదులు బ్రిటీష్ వారి విజయాన్నే కోరుకుంటున్నారనీ, బ్రిటీష్ వారి పాలనలోనే భారతదేశానికి స్వరాజ్యం సంపాదించే అవకాశం ఎక్కువ గలదని ప్రకటించాడు. ఆరు సంవత్సరాల జైలు జీవితం, తిలక్ స్వభావంలో "సమయస్ఫూర్తి", జాగరూకతలను కల్పించింది. అతడు మితవాదుల, జాతీయవాదుల మధ్య గల సామ్య అంశాలపై, తన భావాలను కేంద్రీకరించాడు. మితవాదులతో కలిసి పనిచేస్తే, స్వరాజ్య సంపాదన సులభ తరం కాగలదని భావించాడు. అప్పటికే, దివ్యజ్ఞాన సమాజంలో సభ్యురాలిగా, బ్రిటన్‌లో అనేక కార్మిక ఉద్యమాల్లో పాల్గొని, విద్యా సాంఘిక సంస్కరణల్లో ప్రధాన పాత్ర నిర్వహించిన అనీబిసెంట్, 1893 లో భారతదేశానికి వచ్చింది. అప్పటినుండి ఆమె అనేక విద్యా, సాంఘిక సంస్కరణ కార్యక్రమాల్లో పాల్గొని, దేశమంతటా దివ్యజ్ఞాన సమాజ శాఖలను ఏర్పాటుచేసింది. భారతదేశంలో రాజకీయంగా ఆంతరంగిక స్వపరిపాలన లభిస్తేనే గాని, తక్కిన రంగాల్లో పురోభివృద్ధి సాధించడం కష్టసాధ్యమని దృఢంగా విశ్వసించింది. ఆంతరంగిక స్వపరిపాలన సాధించడానికి, అన్ని వర్గాల ఐక్యత అవసరమని భావించింది. అందువల్ల, కాంగ్రెస్‌లోని రెండు వర్గాలైన, జాతీయవాదులు, మితవాదులు కలిస్తేగాని ఐక్య ఉద్యమం సాధ్యపడదని దలచి, వాటి ఐక్యతకై, తీవ్రమైన కృషిచేసింది.

1915 నాటికి, జాతీయవాదుల్లో తిలక్ ప్రముఖ నాయకుడిగా ఎదిగాడు. అతడే, వారి ఏకైక నాయకుడి స్థానాన్ని పొందాడు. కాంగ్రెస్‌లోని రెండు పక్షాలు కలవడానికి, అతని సహకారం అవసరమని అనీబిసెంట్ భావించింది. అప్పటి పరిస్థితుల్లో, తిలక్ కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖుడే, అయినా, కాంగ్రెస్ నియమావళిలో మార్పు జరగనిదే కాంగ్రెస్‌లో చేరడానికి ఇష్టపడలేదు. మితవాద నాయకులైన ఫిరోజ్‌షా మెహతా, గోఖలేలు అట్టి మార్పులకు అంగీకరించ లేదు. ఇదిగాక, తిలక్ కాంగ్రెస్‌లో చేరిన తర్వాత, ఏదో విధంగా ఆ సంస్థను తన అధీనంలోకి తెచ్చుకొని, దాని కార్యక్రమాలను మార్చే ప్రయత్నంచేస్తాడనే భయాన్ని, వారు వెలిబుచ్చారు. ఈలోగా, 1915 ఫిబ్రవరి నెలలో గోఖలే, నవంబర్ 1915 లో మెహతా మరణించడం వల్ల, జాతీయవాదులు కాంగ్రెస్‌లో చేరడానికిగల అవరోధాలు తొలగిపోయాయి. కాంగ్రెస్ ప్రణాళికలలో జాతీయవాదులకు అనుకూలమైన విధంగా సవరణలు చేయబడ్డాయి. అందువల్ల, 1916 లో జాతీయవాదులు మితవాదుల కలయిక పూర్తియై, ఐక్య కాంగ్రెస్ అవతరించింది. ఆ తర్వాత, క్రమక్రమంగా తన పలుకుబడిని, ప్రాబల్యాన్ని పెంచుకోగలిగింది. ఈ విధంగా, శక్తివంతమైన ఐక్య కాంగ్రెస్, 1916 లక్నో సమావేశంలో భారతదేశంలో స్వయం పాలన ప్రవేశపెట్టాలని కోరింది.

### 12.2.4 ముస్లింల వైఖరి

భారతదేశపు ముస్లింలు, బ్రిటీష్ ప్రభుత్వం 1911 లో తమను సంప్రదించకుండా, బెంగాల్ విభజనను రద్దు చేయడం, నమ్మక ద్రోహమైన చర్యగా భావించారు. 1905 లో బెంగాల్ విభజన

నిర్వహించారు. అదే సమయంలో, బొంబాయి లోనే కాంగ్రెస్ కూడా సమావేశమైంది. గాంధీజీ, మాలవ్యా, సరోజినీ నాయుడు మొదలైన చాలామంది కాంగ్రెస్ నాయకులు లీగ్, సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు సిన్హా, లీగ్ అధ్యక్షుడు మజరుల్ హక్ సమావేశమై, పరస్పరం అభిప్రాయాలను తెల్పుకొన్నారు. 1916 లో కాంగ్రెస్, ముస్లిం లీగ్ ఒకే సమయంలో, లక్నోలో సమావేశమయ్యాయి. వీటి మధ్య సన్నిహితత్వం పెరిగింది. 1916లో, లక్నోలో కాంగ్రెస్ లీగ్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం, ప్రకారం రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ, అజమాయిషి నుండి ఆర్థిక పరిపాలనా వ్యవహారాల్లో సాధ్యమైనంతవరకు స్వేచ్ఛ ఉండాలనీ, పంజాబ్, బెంగాల్‌తో సహా, అన్ని రాష్ట్రాలలో మత ప్రాతిపదికపై ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పడాలనే లీగ్ కోరికను, కాంగ్రెస్ ఆమోదించింది. ముస్లింల అధిక జనాభా గల రాష్ట్రాల్లో వారి ప్రాతినిధ్యం, హిందూ ముస్లిం జనాభా నిష్పత్తికి రెట్టింపు ఉండాలనే ముస్లింల కోరికను అంగీకరించారు. తాము వ్యతిరేకించిన ఏశాసనాన్నైనా, లేక తమ ప్రయోజనాలకు భంగం కలిగించే, ఏ శాసనాన్నైనా తిరస్కరించే హక్కు, మైనారిటీలకు కల్పించారు. ఈ ఒప్పందం, కాంగ్రెస్, లీగ్‌లు సాధించిన ఘనవిజయమని చెప్పబడింది. కాంగ్రెస్, లీగ్ ఉభయ పార్టీల నాయకులు, జిన్నా, మహమ్మద్ ఆలీ, అన్సారీ, మొదలైన లీగ్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులైన మజుందార్, సురేంద్రనాద్ బెనర్జి, మోతీలాల్ నెహ్రూ, తిలక్‌లు ఒకే పద్ధతిలో మాట్లాడారు. వీరు, స్వపరిపాలన, హోంరూల్, భాధ్యతాయుత పరిపాలన వంటి చర్చనీయాంశాలను సమన్వయ దృష్టితో పరిశీలించారు. హిందూ ముస్లింల సమైక్యతకు, ఈ ఒప్పందం చాలావరకు తోడ్పడింది. ఈ ఒప్పందంలో గల మతపరమైన షరతులను అంగీకరించడం వల్ల, భారత జాతీయ మతతత్వాన్ని ఆమోదించినట్లైంది. లక్నో ఒప్పందం షరతులను కాంగ్రెస్, కాంగ్రెస్ ముస్లింల సహకారం పొందడానికి, గత్యంతరం లేక అంగీకరించింది. స్వాతంత్ర్య ఉద్యమాన్ని కొనసాగించటానికి పరస్పర సహకారం ఎంతో అవసరమని భావించారు. కాని, ఈ ఒప్పందం తర్వాత ముస్లిం లీగ్, కాంగ్రెస్‌తో సహకరిస్తుందనే విశ్వాసం, అతి త్వరలోనే అంతరించింది. హిందూ-ముస్లింల మధ్య ఏర్పడిన సమైక్యత, మిధ్యగా పరిణమించింది. ఒకసారి మత పరమైన (డిమాండ్ల) ఆమోదం వల్ల, 1919, 1935 రాజ్యాంగ సంస్కరణల అమలుజరిపేటప్పుడు కూడా, ఈ డిమాండ్లు మళ్ళీ తలెత్తాయి. అటు తర్వాత, కాంగ్రెస్ మత పరమైన ఈ కోరికలను, తిరస్కరించలేక పోయింది. చిట్టచివరకు, ఇది భారతదేశ విభజనకు దారితీసింది.

## 12.3 ఉద్యమ నిర్వహణ

1905 వందేమాతరోద్యమం తర్వాత, ప్రచండ వేగంతో స్వాతంత్ర కాంక్ష వెల్లువికి, ఉద్యమ రూపంలో ఉవ్వెత్తు కెరటాలుగా పైకెగసింది. దేశవ్యాప్తంగా స్వపరిపాలనా కాంక్ష, స్వదేశీ, జాతీయ విద్య, స్వపరిపాలన అనే వాహినులు హోంరూల్ ఉద్యమ రూపంలో, త్రివేణి స్రవంతిగా ప్రవహించి ప్రజలనుత్తేజపరిచాయి. అనీబిసెంట్ తిలక్‌ల ప్రచార ఫలితంగా, యావద్భారతావని స్పందించింది. వివిధ ప్రాంతాల్లో, సభలు, సమావేశాలు నిర్వహించబడ్డాయి. తిలక్ సింహగర్జన, నిద్రాణులైన భారతీయులను కార్యోన్ముఖులుగా చేసింది. ప్రజలు అకుంఠిత త్యాగ దీక్షతో, ఎన్నికష్టాలైన అను భవించడానికి సిద్ధపడ్డారు. స్వరాజ్య, స్వపరిపాలనా భావాలు వ్యాప్తి చెంది, స్త్రీలు, పిల్లలు,

BRAOU

చాడు. వారి అభిప్రాయాల ఆధారంగా, ఒక నివేదిక రూపొందించబడింది. 1916లో బెల్గాంలో జరిగిన జాతీయ మహాసభ ఈ నివేదికను చర్చించి, హోంరూల్ లీగ్‌ను స్థాపించాలని తీర్మానించింది. 1916 ఏప్రిల్ 28న, బొంబాయి నగరంలో జోసెఫ్ బాప్టిస్టా అధ్యక్షుడిగా, N.C. కెల్కార్ కార్యదర్శిగా, G.S. కపర్ది, B.S. మున్షీలు సభ్యులుగా, హోంరూల్ లీగ్ సంఘం అవతరించింది. దీని స్థాపన, బీసెంట్ లీగ్ కన్న 5 నెలల పూర్వమే జరిగింది. తిలక్ తన ప్రచారాన్ని, బొంబాయి, మధ్య పరగణాలు, బీరార్ కర్ణాటకల్లో సాగించాడు. ఆనాటి జాతీయ కాంగ్రెస్‌లో బ్రిటన్‌కు విధేయత గల మితవాదులు ఉండటం చేత అది హోంరూల్ ఉద్యమాన్ని కొనసాగించ లేకపోయింది. పైగా, దీని ప్రచారాన్ని నిర్వహించే యంత్రాంగం కూడా, కాంగ్రెస్‌కు లేదు. ఇదిగాక, లక్నో ఒప్పందం తర్వాత కాంగ్రెస్ ముస్లిం లీగ్, ఉభయుల లక్ష్యం స్వపరిపాలన సంపాదించడం కావడం వల్ల, పరిస్థితులు అనుకూలించాయి. అందువల్ల, ఉద్యమ నిర్వహణకై తిలక్ హోంరూల్ లీగ్‌ను స్థాపించాడు. దాని ద్వారా, హోంరూల్ ప్రచారాన్ని సాగించాడు. తన ఉద్యమ ప్రచారానికై, కేసరి, మరాఠా, అనే పత్రికలను మరాఠి భాషలో ప్రకటించాడు. హోంరూల్ లీగ్ స్థాపించిన 6 వారాల లోగా, "బిల్ ఫర్ బెటర్ అడ్మినిస్ట్రేషన్" (Bill for Better Administration)ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశాడు. తిలక్ తన ప్రచారాన్ని, స్థానిక భాషల ద్వారా కొనసాగించడం, అతని ఉపన్యాసాలు ఉద్వేగ పూరితమై ఉండటం, అతడు దేశ స్వాతంత్రానికై జైలునుభవించడం, అతనిలో గల ధైర్యసాహసాలు, ప్రజల్లో అతని గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేశాయి. 'స్వాతంత్ర్యం నాజన్మ హక్కు - దాన్ని నేను సాధిస్తాను' అను సింహగర్జన, బ్రిటీష్ సామ్రాజ్య పునాదులను భయకంపితం చేసింది. సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు మొదటి దశ, "స్వపరిపాలన" అని తిలక్ ఉద్ఘాటించాడు. "మేము కోరేది స్వాతంత్ర్యం కాదు స్వపరిపాలన" "భారతీయులు స్వపరిపాలనకు అన్ని విధాల అర్హులు" అని నొక్కి వక్కాణించాడు. వారిలో అనుభవజ్ఞులైన భారతీయాధికార్లు, బ్రిటీష్ యువ ఉద్యోగులకన్న అన్ని విధాల మెరుగైన పరిపాలన నిర్వహించగలరని బాహాటంగా ప్రకటించాడు. తిలక్ చేసిన, ఉత్తేజిత ఉపన్యాసాలు, అతని సేవా నిరతి, త్యాగదీక్ష, దేశస్వాతంత్ర్యానికై అతడు అనుభవించిన కష్టాలు, అతనికి ప్రత్యేక స్థానాన్ని కల్పించాయి. ప్రజలు ఆయన్ని శివాజీతో పోలుస్తూ, అతని నాయకత్వం లోనే భారతదేశానికి పరాయి పాలననుండి విముక్తి కలుగుతుందని, దేశానికి స్వపరిపాలన ఆయన వల్ల సాధ్యమౌతుందని విశ్వసించారు. ఆయన దేశానికి మకుటం లేని మహారాజు అయ్యాడు. ఈ ఉద్యమ నిర్వహణ సందర్భంలో, ప్రజలు తిలక్‌ను "లోకమాన్య" అనే బిరుదుతో సత్కరించారు. తిలక్, బీసెంట్‌లు ఏర్పాటు చేసిన లీగ్‌లు ఒకే లక్ష్యం కలిగినవి కావడం చేత, నాటిమధ్య ఏలాంటి స్పర్ధ ఏర్పడలేదు. ఈ విధంగా సాగిన ఐక్య ఉద్యమం, దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందింది. ఉద్యమ నిర్వహణ కాలంలో "స్వపరిపాలన" కావాలనే కోరికతో బాటు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు జరగాలనే కోరిక కూడా వెల్లడైంది. ఈ విధంగా, స్వపరిపాలనోద్యమం దేశవ్యాప్తంగా విజయవంతమై, బ్రిటీష్ పాలకులను భయకంపితులను చేసింది.

## 12.3.3 కార్యక్రమాలు

ఈ ఉద్యమాన్ని, రెండు దశలుగా నిర్వహించారు. మొదటి దశలో సాగిన ఉద్యమ కార్యక్రమం, బోధనాత్మకం. ప్రేరణాత్మకమైందిగా వర్ణించారు. ఈ దశలో చేపట్టే కార్యక్రమంలో, మిత్రులు సహచరులతో చర్చలు జరిపి, వారు ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడం, ఆనాటి రాజకీయ పరిస్థితులు గమనించి, వాటి వివరాలు సేకరించి, వాటిని గూర్చి చర్చించడం, రాజకీయ విషయాలను గూర్చి ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం, గ్రంథాలయాలు, పఠనాలయాలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడం, జాతీయ భావాలను వికసింప జేసే పత్రికలను చదవడం, షెల్లి, బిసెంట్, మిల్ వంటి స్వతంత్ర రాజకీయ భావాలు గల వారి రచనలను సమకూర్చి, వాటిని చదివే అవకాశాలను కల్పించడం, జాతీయతా భావాలను స్ఫూర్తి నందించే కరపత్రాలను ప్రకటించడం. రెండవ దశలో, స్థానికంగా, సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్మాణాత్మకమైన పనులు చేపట్టడం, అందుకై, విరాళాలను సేకరించడం స్త్రీజనోద్ధరణ, అస్పృశ్యత నివారణ వంటి పనులను నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల్లో సభలు, సమావేశాలు జరిపి, ఉద్యమ భావాలను విస్తృతంగా వ్యాపింపజేయాలని సూచించారు. హోంరూల్ శాఖలు, అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలను చేపట్టాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో గ్రంథాలయాలు, పఠనాలయాలు స్థాపించారు. కరాచి, బొంబాయి, మద్రాస్ మధుర వంటి పెద్ద పెద్ద నగరాల్లో, సభలు, సమావేశాలు చర్చా వేదికలను ఏర్పాటు చేశారు. వీటి సమావేశాల్లో స్థానిక ప్రభుత్వపు పని తీరు, ప్రభుత్వ ఆర్థిక విధానాలతో బాటు, టాగూర్ వంటి రచయితల కవితా సందేశాలను చర్చించే వారు. ఈ చర్చలన్నీ, హోంరూల్, లేక స్వపరిపాలనా అంశాలపై కేంద్రీకృతమై ఉండేవి. సెప్టెంబర్ 1916 వరకు, బిసెంట్ ప్రకటించిన ప్రచార నిధి పేరు గల ఇంగ్లీష్ కరపత్రాలు 3 లక్షలకు పైగా అమ్ముడు పోయాయి. కరపత్రాల్లో ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరించే తీరును విమర్శిస్తూ, స్వపరిపాలనావశ్యకతను చర్చించడం జరిగింది. హోంరూల్ లీగ్ శాఖలు కూడా, ఈ కరపత్రాలను పునర్ముద్రించి, దేశీయ భాషల్లో ప్రకటించారు. హోంరూల్ ఉద్యమాన్ని పటిష్ఠంగా, శక్తివంతంగా నిర్వహించడానికి, జాతీయ భావ ప్రేరణ, స్ఫూర్తి, స్పందనల ఆవశ్యకతను గ్రహించిన అనీబిసెంట్, వాటిని ఉత్తేజపర్చటానికెంతో కృషి చేసింది. విద్యావంతులైన మేధావి వర్గం, సామాన్య ప్రజలు బ్రిటీష్ ప్రభుత్వంపై ఆధారపడ రాదని, స్వదేశాభిమానం, జాతి గర్వాన్ని పెంచుకొనుటకై కృషి చేయాలని, తన పత్రికలైన "కామన్ వీల్" "న్యూ ఇండియా" ద్వారా, విస్తృతంగా ప్రబోధించింది. ఆమె ప్రచార. సరళిలో ఈ భావం, మరింత ఉధృతమై, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన 1916 ఐరిష్ ఈస్టర్ విప్లవాన్ని కూడా ఆమె సమర్థించింది. బ్రిటీష్ ప్రభుత్వం దీన్ని తీవ్రమైన చర్యగా భావించి, పత్రికా. చట్టాన్ని ప్రవేశ పెట్టి, ఆమె ప్రచురించిన పత్రికలను అనేక నిర్బంధాలకు గురిచేసింది. ఆమె పుదుచ్చేరి నుంచి కదిలి రాకూడదని నిషేదాజ్ఞలను జారి చేసింది. ఇదే విధంగా, 1917లో తిలక్ పంజాబ్ ఢిల్లీ రాష్ట్రాలకు రాకూడదని నిషేధించారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ, దేశమంతటగల అనేక హోంరూల్ లీగ్ శాఖలు, నిరసన సమావేశాలు, సభలు, తీర్మానాలు చేశాయి. తిలక్ సాగించిన ఉద్యమం, మహారాష్ట్ర, కర్ణాటక, బొంబాయి, మధ్య రాష్ట్రాల్లో ఏర్పడిన అనేక లీగ్ శాఖల ద్వారా, ఉద్ధృతంగా కొనసాగింది.

BRAOU

ఖండాల్లో కూడా యుద్ధ జ్వాలలు ప్రవేశించాయి. బ్రిటన్, ప్రజాభిప్రాయాన్ని సంప్రదించకుండా, తన అధీన రాజ్యమైన భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి లాగింది. ఈ యుద్ధంలో, భారత సైన్యాలు, అధిక సంఖ్యలో పాల్గొన్నాయి. యుద్ధ కాలంలో, 11,61,189 మంది భారతీయులు కొత్తగా సైన్యంలో చేరారు. మొత్తం 12,15,382 మంది భారతీయ సైనికులు, విదేశాలలోని యుద్ధరంగాలకు పంపబడ్డారు. వారు అత్యంత ధైర్యసాహసాలను ప్రదర్శించి, యుద్ధంలో పోరాడారు. వీరిలో, 10,14,39 మంది సైనికులు యుద్ధంలో మరణించారు. బ్రిటీష్, ఫ్రెంచ్ సైన్యాలు జర్మనీతో చేస్తున్న యుద్ధాలలో అపరిమితమైన నష్టాలకు గురైన కాలంలో, భారత సైన్యాలు వారి సహాయానికి వెళ్ళి, అకుంఠిత ధైర్యసాహసాలతో పోరాడి, జర్మన్ల వెల్లువను అడ్డగించగలిగాయి.

ఆర్థికంగా కూడా, భారతదేశం బ్రిటన్‌కు ఎంతో సహాయాన్ని అందించింది. 127800,000 వేల పౌన్ల (1917000,000) రూపాయల వ్యయంతో సైన్యానికి శిక్షణ ఇచ్చింది. ఇదిగాక, 100 కోట్ల రూపాయిల ధనాన్ని, ధన రూపంలో, భారతదేశ ప్రభుత్వం, బ్రిటన్‌కు అందజేసింది. సంస్థానాధీశులు, అక్కడి ప్రజలు కూడా, 21 లక్షల పౌన్ల ధనాన్ని విరాళంగా ఇచ్చారు. ప్రజలు ఎన్నో రకాలైన పన్నుల భారాన్ని వహించారు. రాజకీయ చైతన్యం గల నాయకులు, ప్రజలు వహించే ఈ భారాన్ని నిరసించారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా, ప్రభుత్వం నియంతగా వ్యవహరించడం వారికి నచ్చలేదు. అయినప్పటికీ, యుద్ధ లక్ష్యాలను వివరిస్తూ, బ్రిటన్, అమెరికాలు ప్రపంచంలో నిరంకుశ పాలనను అంతం చేసి, ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడానికే యుద్ధం చేస్తున్నామని బాహాటంగా ప్రకటించడం వల్ల భారతీయులలో కూడా స్వపరిపాలన లభిస్తుందనే ఆశ చిగురించింది. మితవాద నాయకులు కూడా, బ్రిటీష్ పాలనను సమర్థించారు. ఏనాటికైనా, బ్రిటీష్ వారే భారతీయులను స్వయం పరిపాలనావకాశాలను కల్గిస్తారనే విశ్వాసం, వారిలో ఉండేది. మహాత్మా గాంధీ, గోఖలే వంటి నాయకులు బ్రిటీష్ వారు విజయాన్ని సాధించాలని మనసార కోరుకొని, అందుకనుకూలంగా, తమ శాయశక్తులా సహాయపడ్డారు. ఇదిగాక, వలస రాజ్యాలైన ఆస్ట్రేలియా, కెనడా, దక్షిణాఫ్రికా మొదలైన రాజ్యాలకు బ్రిటన్ స్వేచ్ఛా స్వాతంత్రావకాశాలను అధికం చేస్తూ, సామ్రాజ్య పరిపాలనలో కూడా వారిని భాగస్వాములుగా చేయడానికి అంగీకరించింది. అందువల్ల, బ్రిటీష్‌వారే గాక, రంగు జాతులను ద్వేషించే దక్షిణాఫ్రికా వంటి రాజ్యాలకు కూడా లోబడే ప్రమాదం సంభవించ గలదనే భయం వల్ల, భారతీయులు ఆందోళన చెందారు. దీన్ని ఎదుర్కోవడానికి స్వపరిపాలన తప్ప వేరే మార్గం లేదని, వారు భావించారు. స్వాతంత్ర్య సముపార్జన తృష్ణ తీవ్ర రూపం దాల్చడానికి ఇది కూడా దోహదం చేసింది. యుద్ధకాలంలో శాంతి భద్రతలను నెలకొల్పుటకు తీవ్రమైన దమన చర్యలు అవసరమని నచ్చచెప్పటానికి బ్రిటీష్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ప్రజలలో అసంతృప్తి, ప్రభుత్వ దమన కాండకు వ్యతిరేకత, నిరసనలు విస్తృతంగా వ్యాప్తిచెందాయి.

యుద్ధం భీకరంగా సాగుతున్న కాలంలో, భారతీయ పరిశ్రమలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఆయుధ సామాగ్రి, యుద్ధ పరికరాలు తయారు చేసే కర్మాగారాలు వెలసి, బ్రిటీష్ పెట్టుబడిదార్లకు అమితమైన లాభాలు కలిగించాయి. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రజలు

[illegible] ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది. హోంరూల్ ఉద్యమం ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం [illegible] దేశమంతటా వ్యాపించి, భావద్భారత ప్రాతిపదికను సంతరించుకొంది. తిలక్ పూనా లో, ఏప్రిల్ 28, 1916 తేదిన హోంరూల్ లీగ్‌ను స్థాపించాడు. హోంరూల్ ఉద్యమ కార్యక్రమాలను తన పత్రికలైన "మరాఠా" "కేసరి" ల ద్వారా, విస్తృతంగా ప్రచారం చేశాడు. అదేవిధంగా, అనీబిసెంట్ 1916 సంవత్సరం, సెప్టెంబర్ నెలలో మద్రాస్ హోంరూల్ లీగ్‌ను స్థాపించింది. తన పత్రికలైన "కామన్ వీల్" "న్యూ ఇండియా" అనే పత్రికల ద్వారా, ప్రచారాన్ని కొనసాగించింది. ఈ రెండు లీగలు కలసి, తిలక్, బిసెంట్‌ల వ్యూహానికనుగుణంగా ఉద్యమాన్ని నిర్వహించాయి. వారు, "స్వదేశీ" "జాతీయ విద్యా" "హోంరూల్" అనే కార్యక్రమాలతో తమ ప్రచార దుందుభులను దేశమంతటా మ్రోగించారు. తిలక్, ఉద్వేగ పూరిత ఉపన్యాసాలు, కరపత్రాలు, ఇతర ప్రచురణల ద్వారా ఉద్యమాన్ని నిర్వహిస్తూ, "స్వాతంత్ర్యం నాజన్మ హక్కు, దాన్ని నేను పొందుతాను" అని గర్జించాడు. తిలక్ సామాన్య ప్రజలకర్థమయ్యే భాషలో, తన ఉపన్యాసాలు కొనసాగించడం వల్ల, ఇది సార్వజనీనోద్యమంగా రూపొందింది. రాజకీయాల్లో యాచకత్వ విధానం కుప్పకూలిపోగా, దాని శిథిలాలపై, జాతీయ భావ ప్రేరిత, సమరశీల జాతీయ నాయకత్వపు మహోన్నత కెరటాలు [illegible] కెగిశాయి. జాతీయతా [illegible] ప్రేరిత నాయకుల కలలు ఫలించాయి. స్వరాజ్య సాధనకు, హోంరూల్ మొదటి మెట్టని [illegible] నిర్దేశించాడు. అతని ఉద్వేగ పూరిత ఉపన్యాసాలు, స్వాతంత్ర్య సాధనకై అతడు నడుతున్న [illegible] త్యాగదీక్ష, సామాన్య ప్రజలలో అతనికిగల గౌరవాన్ని ఇనుమడింప జేశాయి. అనీబిసెంట్ కూడా దేశమంతటా వివిధ ప్రాంతాల్లో పర్యటించి, తన కార్యక్రమాల ద్వారా [illegible] భారతీయులను [illegible]. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో, హోంరూల్ ఉద్యమం, ఒక వినూత్న మార్గాన్ననుసరించింది. ఈ ఉద్యమంలో, స్త్రీలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మతపరంగా కూడా, ఈ ఉద్యమానికి ప్రేరణ లభించింది. స్వపరిపాలన లభించాలని దేవాలయాల్లో పూజలు ప్రార్థనలు నిర్వహించారు. ఈ విధంగా, మతం రాజకీయాలు కలసి పోవడం, "వందేమాతరం" ఉద్యమాన్ని స్మరణకు తెచ్చింది. హోంరూల్ ప్రచారం కొరకు, గ్రంథాలయాలను, పఠనాలయాలను స్థాపించారు. అనేక కరపత్రాలు, [illegible] చిన్న పుస్తకాలు ప్రకటించబడ్డాయి. సామాన్య జనానీకం అధిక సంఖ్యలో మహోత్సాహంతో పాల్గొని, దీని సార్వజనీనతను సార్ధకం చేశారు. ఇంతవరకు లీగ్‌లో చేరకుండా [illegible] జిన్నా వంటి ముస్లిం ప్రముఖులు కూడా, ఈ ఉద్యమంలో చేరడం చాలా ముఖ్యమైన విషయంగా [illegible]చారు. ఈ ఉద్యమ నిర్వహణ సందర్భం లోనే, "భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం" [illegible]లనే కోరిక వెల్లడైంది. ఇది ఉద్యమ ప్రతిష్టను తారా స్థాయికి చేర్చింది. 1916లో కేంద్ర శాసన సభలోని, ఎన్నుకోబడిన సభ్యులలో 19 గురు సభ్యులు 'స్వపరిపాలన' కోరుతూ ఒక ప్రణాళికను వైస్రాయికి సమర్పించారు. స్వపరిపాలన ఉద్యమంచే ప్రభావితులైన, మోతీలాల్ నెహ్రూ మొదలగు వారు, 1920 లో శాసనోల్లంఘన తీర్మానాన్ని బలపరచే వ స్వరాజ్యం కోరాలని ప్రోత్సహించడం, దీని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 1914 నుండి 1917 వరకు ఏకధాటిగా కొనసాగిన ఈ ఉద్యమం, భవిష్యద్భారత స్వాతంత్ర్య సమరానికి బలమైన పునాది వేసిందని చెప్పవచ్చు.

[illegible] పరిపాలన గనుక కల్పిస్తే, బ్రిటీష్ వర్తకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఉద్యోగులు కార్మికులు అపార నష్టాలకు గురౌతారని, దుష్ప్రచారం ప్రారంభించారు. ఈ దుష్ప్రచారాన్ని ఖండించడానికై బ్రిటన్‌కు పంపించదలచిన ప్రతినిధి వర్గాన్ని లండన్‌కు చేరకుండా వారి పాస్‌పోర్టులను రద్దుచేశాడు. ఆ తర్వాత కపర్ది, పాల్‌లతో కూడిన బృందాన్ని లండన్‌కు వెళ్ళనీయకుండా చేశారు. ఆతర్వాత యుద్ధానంతరం తిలక్ తన సొంతకేసులో వాదించటానికై లండన్ వెళ్ళినపుడు, అక్కడికి చేరిన ప్రతినిధి బృందంతో కలసి, హోంరూల్ ప్రచారాన్ని దిగ్విజయంగా కొనసాగించాడు. ప్రభుత్వం అతనిపై ఏలాంటి ఆంక్షలు విధించలేదు. ఈ విధంగా హోంరూల్ ఉద్యమ భావాలు విదేశాలలో కూడా విస్తరించి, భారతీయులకు హోంరూల్ ఆవశ్యకత పట్ల సానుభూతి, సద్భావనలు కల్పించాయి.

### 12.4.1 అణచివేత

తిలక్, బిసెంట్‌లు కలిసికట్టుగా ఉద్యమాన్ని నిర్వహించడం, హోంరూల్‌కు అనుకూలంగా ప్రజాభిప్రాయం బలపడటాన్ని గమనించిన బ్రిటీష్ ప్రభుత్వం, తీవ్రంగా ఆందోళన చెందింది. అత్యంత వేగంతో దావాగ్నిలా వ్యాపించే ఉద్యమ జ్వాలలు దేశమంతటా విస్తరించడం వారిని భయకంపితులుగా జేసింది. ఉద్యమ నిర్వహణలో ప్రధాన పాత్ర వహించిన అనీబిసెంట్, తిలక్, అరండేల్, వాడియాలను, నిర్బంధాలకు గురిచేసింది. ఉద్యమ ప్రచారానికి ప్రధాన సాధనాలైన వారి పత్రికలపై, అనేక ఆంక్షలు విధించారు. బ్రిటీష్ ప్రభుత్వం మొదట్లో తిలక్ పై చర్య తీసుకొన్నారు. పంజాబ్ ప్రభుత్వం, ఆయన పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాలలో ప్రవేశించరాదని నిషేధాజ్ఞలను జారీ చేసింది. తమ ప్రచారం ద్వారా, రాజద్రోహ భావాలను వ్యాప్తి చేస్తున్నారనే నేరం మోపి, తిలక్ 29 వేల రూపాయలను అతని అనుచరులలో ఇద్దరికి తలో పదివేల రూపాయలు, సత్ప్రవర్తనకై పూచీకత్తుగా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తరువులను తిలక్, బొంబాయి హైకోర్టులలో సవాలుచేయగా, కోర్టు వారు అట్టి ఆదేశాలను రద్దు చేశారు. ఇది తిలక్ ఉద్యమ నిర్వహణలో ఎంతో ప్రోత్సాహాన్ని, నైతిక బలాన్ని చేకూర్చింది. తిలక్ పశ్చిమ భారతదేశంలో, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిరార్‌లలో తన ఉద్యమాన్ని శక్తివంతంగా నిర్వహించగా, బీసెంట్ మద్రాస్ రాష్ట్రంలో దక్షిణ భారతదేశంలో ఉద్యమాన్ని కొనసాగించింది.

ఉద్యమ ప్రచారానికి వారు ప్రకటించే పత్రికలు, ముఖ్య సాధనాలని భావించిన ప్రభుత్వం, వాటిని అదుపులో పెట్టడానికై ప్రెస్ చట్టం (Press Act) అనే చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టాన్ని అమలు పరచడం వల్ల బీసెంట్‌ను తన పత్రికలు నడుపుకోవడానికై దఫాలవారిగా 20వేల రూపాయలు ధరావత్తుగా చెల్లించింది. ఆ తర్వాత, ఆమె తన పత్రికల ద్వారా, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నదనే వ్యాజ్యంపై ఆ ధరావత్తు సొమ్మును ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. హైకోర్టు, ప్రివీకౌన్సిల్ కూడా ఆమెకు వ్యతిరేకంగా తీర్పుచెప్పడం వల్ల, ఆ ధరావత్తు సొమ్మును కోల్పోయింది. కొన్నాళ్ళ వరకు న్యూ ఇండియా (New India) పత్రికా ప్రచురణను ఆపి, ఆ తర్వాత, మరొకరి సంపాదకత్వంలో ఆ పత్రికా ప్రచురణను కొనసాగించింది. 1917 జూన్ 15వ తేదిన, ప్రభుత్వం

BRAOU

చేయబడింది. బిసెంట్ ఆమె అనుచరులు నిర్బంధం నుండి విడుదలయ్యారు. ఈ ప్రకటన దృష్ట్యా, ఉద్యమం అనవసరమని బిసెంట్ దానిని ఆపివేసింది. తిలక్ మాత్రం ఉద్యమాన్ని ప్రచారం చేస్తూనే వచ్చాడు.

## 12.5 ఉద్యమ ఫలితాలు

హోంరూల్ ఉద్యమ ఫలితాలను సమీక్షా పూర్వకంగా పరిశీలిస్తే, అది సాధించిన తక్షణ ఫలితమేదీ కనబడదు. అయినప్పటికీ, బ్రిటీష్ వారు స్వపరిపాలన ఇవ్వగలమనే వాగ్దానం, ముఖ్యంగా, ఈ ఉద్యమంవల్లనే జరిగింది. 1916 లో చెమ్స్‌ఫోర్డ్ ప్రభువు వైస్రాయిగా నియుక్తుడైన వెంటనే మితవాదులను సంతృప్తి పరచడానికై, వారి సంస్కరణాభిలాషను మన్నించి, భారతదేశంలో శాసన సభల్లో సభ్యత్వాన్ని పెంచటానికై, బ్రిటీష్ ప్రభుత్వానికి సిఫార్సులు పంపించాడు. ఈ పరిణామాలను పరిశీలించిన ఆస్టిన్ చాంబెర్లిన్, భారతీయులు హోంరూల్ ఉద్యమం నాటికే, ఉద్యమాలు నిర్వహించడంలో అనుభవాన్ని గడించారని, శాసనసభల్లో ప్రాతినిధ్యాన్ని ఎక్కువగా కల్పించడంతో బాటు, పరిపాలనా బాధ్యతల్లో కూడా కొంత భాగస్వాముల చేయాలనే నిర్ణయానికి వచ్చాడు. ఈ విధంగా హోంరూల్ ఉద్యమం భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడింది. 1916 లో ఆరంభమై, 1919 వరకు ఏకధాటిగా సాగిన ఉద్యమం, గతంలో ప్రజ్వరిల్లిన "స్వదేశీ" వలె గాకుండా, దేశంలో అన్ని ప్రాంతాలకు విస్తరించి, యావద్భారత ప్రాతిపదికను సంతరించుకొన్నది.

1. దీని ప్రభావం వల్ల, ప్రజల్లో రాజకీయ చైతన్యం, జాతీయ స్ఫూర్తి ఏర్పడ్డాయి. సామాన్య ప్రజానీకం కూడా, ఉద్యమంలో పాల్గొనడం వల్ల, భారతరాజకీయాల్లో గొప్ప మార్పు కలిగింది. మితవాదులు అవలంభించిన యాచకత్వ విధానం కుప్పగా కూలిపోగా, దాని శిథిలాలపై, జాతీయతా భావాలతో ప్రభావితమైన భారతదేశం వినూత్న తేజంతో ప్రకాశించింది.

2. "స్వరాజ్యం నాజన్మ హక్కు" అన్న తిలక్ సింహగర్జన, నిద్రాణులైన భారతీయుల్లో చైతన్యాన్ని ప్రజ్వలింపజేసింది. వీరు, విదేశీ పాలనను నిరసించి, స్వపరిపాలనను కాంక్షించారు. స్వపరిపాలన తమ సహజహక్కు అనే భావన, ప్రజల్లో సమరశీల పటుత్వాన్ని పెంచింది. గాంధీమహాత్ముని నాయకత్వంలో స్వాతంత్రం సంపాదించుటకు జరిపిన తదుపరి పోరాటాల్లో వీరు శిక్షితులైన సైనికులవలె పాల్గొని, ఎంతటి త్యాగాలకైన సిద్ధపడ్డారు. ఇందుకు తిలక్ సాగించిన ఉద్యమం ప్రధాన కారణమైంది.

3. తిలక్ ప్రాంతీయ భాషల్లో సాగించిన ప్రచారం, ఉద్యమాన్ని నిర్వహించిన తీరు, దానికి లభించిన జనాదరణ, దానికి సార్వజనీక ప్రాతిపదికను కలిగించింది. ఈ ఉద్యమం చేత ప్రభావితులైన ప్రజలు, గాంధీజీ సాగించిన ఉద్యమాల్లో, అత్యంత ధైర్యోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ విధంగా, హోంరూల్ ఉద్యమం, గాంధీ మహాత్ముని స్వాతంత్ర పోరాటానికి పునాదివేసింది.

4. హోంరూల్ ఉద్యమ కాలంలో, జాతీయవాదులు, మితవాదులు ఏకమయ్యారు. వీరి ఉద్యమాన్ని

BRAOU

## 12.6 సంగ్రహంగా

1. 1907 లో చీలిపోయిన కాంగ్రెస్, 1916లో ఏకమై, ముస్లిం లీగ్‌తో కలసి హోంరూల్ ఉద్యమం ప్రారంభించింది.

2. తిలక్, అనీబిసెంట్‌లు, స్వపరిపాలనకై "హోంరూల్ లీగ్" సంఘాలను స్థాపించి, ఉపన్యాసాలు, ప్రచురణలు నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా, దేశమంతటా తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని నిర్వహించారు.

3. బ్రిటీష్ ప్రభుత్వం ఉద్యమాన్ని అణచటంలో విఫలమైంది.

4. భారతీయులను తృప్తిపరచుటకై మాంటేగ్ ప్రకటన ద్వారా, బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన తమ లక్ష్యమని ప్రకటించింది.

5. ఫలితంగా, భారత ప్రభుత్వచట్టం 1919ని ప్రవేశపెట్టారు.

## 12.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలు రాయండి.**

1. భారత జాతీయోద్యమంపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావాన్ని విమర్శనాత్మకంగా వివరించండి.

2. హోంరూల్ ఉద్యమ లక్ష్యాలను పేర్కొని, దాని కార్యకలాపాలను, అది సాధించిన ఫలితాలను విశ్లేషణాత్మకంగా సమీక్షించండి.

3. అనీబిసెంట్, తిలక్‌లు స్వపరిపాలనోద్యమంలో నిర్వహించిన పాత్రను అంచనావేయండి.

**II. క్రింది వాటిపై లఘువ్యాఖ్యలను రాయండి.**

1. సూరత్ కాంగ్రెస్ సమావేశం

2. లక్నో ఒప్పందం

3. మాంటేగ్ ప్రకటన

4. హోంరూల్ ఉద్యమ ప్రాముఖ్యత

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం

మొదటి సంవత్సరం

**పాఠ్యప్రణాళిక**

**కోర్స్ - IV : భారత స్వాతంత్రోద్యమం, 1857-1947**

**ఖండం - I : 1857 తిరుగుబాటు**

భాగం - 1 : బ్రిటీష్ పాలనకు ప్రతిఘటన - 1857 పూర్వపు తిరుగుబాట్లు

భాగం - 2 : 1857 తిరుగుబాటు; కారణాలు, స్వభావం, ఫలితాలు

**ఖండం - II : జాతీయతావాద ఆవిర్భావం**

భాగం - 3 : బ్రిటీష్ ఆర్థిక విధానాలు, వ్యవసాయం,
పారిశ్రామిక రంగాలపై ప్రభావం

భాగం - 4 : పాశ్చాత్యవిద్య, భావాల ప్రభావం

భాగం - 5 : నూతన సామాజిక వర్గాల ఆవిర్భావం

భాగం - 6 : సాంఘిక, మత సంస్కరణోద్యమాలు

భాగం - 7 : వార్తాపత్రికలు - వ్యాప్తి

**ఖండం - III : జాతీయోద్యమం, 1905 - 1918**

భాగం - 8 : అతివాద యుగావిర్భావం

భాగం - 9 : స్వదేశీ ఉద్యమం

భాగం - 10 : విప్లవోద్యమంలో ఉగ్రవాదుల పాత్ర-పూర్వరంగం

భాగం - 11 : మతతత్వ ఆవిర్భావం

భాగం - 12 : హోంరూల్ ఉద్యమం

**ఖండం - IV : జాతీయోద్యమం 1919-1932**

భాగం - 13 : గాంధీజీ రంగప్రవేశం, రౌలట్ సత్యాగ్రహం, జలియన్‌వాలాబాగ్
హత్యాకాండ, ఖిలాఫత్ ఉద్యమం

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

## మాదిరి పరీక్షా పత్రం

## కోర్స్ - IV : భారత స్వాతంత్రోద్యమం, 1857 - 1947

సమయం : 3 గంటలు | మార్కులు : 100

భాగం - A

**4 x 15= 60**

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. 1817 నుండి 1857 వరకు భారతదేశంలో జరిగిన గిరిజనుల తిరుగుబాట్లను గురించి వివరించండి.

   లేదా

   1857 తిరుగుబాటు ప్రాధాన్యతను, భారత స్వాతంత్రోద్యమానికి దాని తోడ్పాటును సమీక్షించండి.

2. భారతదేశంలో పాశ్చాత్యవిద్య ప్రగతిని, భారతీయులపై దాని ప్రభావాన్ని పరిగణించండి.

   లేదా

   19వ శతాబ్దిలో జరిగిన సాంఘిక, మత సంస్కరణోద్యమాల ప్రాముఖ్యతను వర్ణించండి.

3. హోంరూల్ ఉద్యమ లక్ష్యాలను పేర్కొని, దాని కార్యకలాపాలను, సాధించిన ఫలితాలను సమీక్షించండి.

   లేదా

   క్విట్ ఇండియా ఉద్యమ స్వభావాన్ని తెలిపి, దానిని అణచివేయడంలో బ్రిటీష్ ప్రభుత్వం చేపట్టిన చర్యలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

4. భారత స్వాతంత్రోద్యమంలో మహాత్మాగాంధీ పాత్రను విశ్లేషించండి.

   లేదా

   స్వదేశీ సంస్థానాల విలీనీకరణలో సర్దార్ పటేల్ నిర్వహించిన పాత్ర ఎట్టిది?

భాగం - B

**5 x 8=40**

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

5. వ్యవసాయ వాణిజ్యీకరణ అంటే ఏమిటి? రైతులపై దాని ప్రభావాన్ని అంచనా వేయుము.

   లేదా

   భారత కుటీర పరిశ్రమలు విచ్ఛిత్తి చెందడానికి దారితీసిన పరిస్థితులను తెలపండి.

BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్స్ - IV : భారత స్వాతంత్రోద్యమం, 1857-1947

## అభ్యాసం - 1

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

### భాగం - A

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. 1857 తిరుగుబాటు స్వభావాన్ని తెలిపి, దాని వైఫల్యానికి కారణాలను విపులంగా చర్చించండి.
2. 19వ శతాబ్దిలో జరిగిన సాంఘిక, మత సంస్కరణోద్యమాల ప్రాధాన్యతను విశ్లేషించండి.

### భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. భారతదేశంలో జాతీయతావాద వ్యాప్తికై వార్తాపత్రికల కృషిని అంచనా వేయండి.
2. చార్లెస్ ఉడ్ కమిటీ సిఫార్సులను పేర్కొనండి.

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్స్ - IV : భారత స్వాతంత్ర్యోద్యమం, 1857-1947

## అభ్యాసం - 2

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయాలి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

### భాగం - A

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. తీవ్రవాదుల రహస్య విప్లవ కార్యక్రమాలను వివరించి, స్వాతంత్ర్యోద్యమానికి వారి తోడ్పాటును అంచనావేయండి.
2. సహాయ నిరాకరణోద్యమం నుండి స్వాతంత్ర్య సముపార్జన వరకు స్వాతంత్ర్య సమరంలో గాంధీ పాత్రను విశ్లేషించండి.

### భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మోప్లా తిరుగుబాటుకు దారితీసిన కారణాలేవి?
2. ముస్లిం మత సంస్కరణోద్యమాలలో సర్‌సయ్యద్ అహ్మద్‌ఖాన్ పాత్రను విశ్లేషించండి.

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

## కోర్స్ - IV : భారత స్వాతంత్ర్యోద్యమం, 1857-1947

# అభ్యాసం - 3

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయాలి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

### భాగం - A

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయుండి.

1. 1935 భారత ప్రభుత్వ చట్టమందలి ముఖ్యాంశాలను క్లుప్తంగా పేర్కొని, అవి ఆ రాజ్యాంగ సుస్థిరతకు ఎంతవరకు తోడ్పడ్డాయో పరిశీలించండి.
2. భారతదేశంలో మతతత్వ ఆవిర్భావాన్ని తెలిపి, అది ఎటువంటి పరిణామాలకు దారితీసిందో విశ్లేషించండి.

### భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయుండి.

1. కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ సిద్ధాంతాలను గూర్చి క్లుప్తంగా రాయుండి.
2. భారత జాతీయ సైన్యానికి (INA) భారత స్వాతంత్ర్య సాధనలో ఉన్న విశిష్ట స్థానాన్ని పేర్కొనండి.

BRAOU

.H.(P)-4

# భారత స్వాతంత్ర్యోద్యమం






Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY
EDUCATION AT YOUR DOORSTEP

# చరిత్ర

## భారత స్వాతంత్ర్యోద్యమం, 1857 - 1947

ఖండాలు : IV - V

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2004

# పరిచయం

అనాదినుండి ప్రఖ్యాతి గాంచిన భారతదేశ సంస్కృతీ చరిత్రలో, అనేక ముఖ్యఘట్టాలు కనిపిస్తాయి. అన్నింటికన్నా ఎక్కువ ప్రాముఖ్యం వహించిన ఘట్టం, ఆధునిక కాలంలో, భారత స్వాతంత్ర్యోద్యమం. అహింస, సత్యాగ్రహం ముఖ్య సాధనాలుగా సాగిన భారత స్వాతంత్ర్యోద్యమం, ప్రపంచ చరిత్రలో ఆధునిక శకంలోని అన్ని అభ్యుదయ లక్షణాలకు ప్రతీకగా నిల్చి, ప్రపంచ ఉద్యమాలన్నింటిలోనూ, ఒక ప్రత్యేక విశిష్టతను సంతరించుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ తన భారత దర్శిని (Discovery of India) లో "ప్రపంచంలోని ఏ ఇతర జాతీయోద్యమాలు దీనికి సాటిరావు" అన్నమాటలు, అక్షరాలా నిజం.

వ్యాపార నిమిత్తమై భారతదేశానికి వచ్చి, క్రమక్రమంగా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకున్న బ్రిటీష్ వారి పాలన 1757 లోనే ప్రారంభమైనా, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన పోరాటం, 1857 తిరుగుబాటు రూపంలో ఆరంభమైంది. బ్రిటీష్ వారి పాలనా పద్ధతులు, భారతీయుల్లో జాతీయతా భావాల ఆవిర్భావానికి దారితీసి, మౌలిక, నైతిక, మేధోపరమైన, ఆర్థిక, రాజకీయ మార్పులను కలుగచేసి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా, భారతీయులను సుసంఘటితం చేశాయి. భారత స్వాతంత్ర్యోద్యమం ఒక్క స్వపరిపాలనాధికారం కోసమే కాక, నవ భారత నిర్మాణానికి కూడా పునాదులను వేసింది.

చరిత్రలో ప్రథమ సంవత్సర స్నాతకోత్తర పాఠ్యాంశాలను అధ్యయనం చేసే డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు, 'భారత స్వాతంత్ర్యోద్యమం, 1857-1947' ఒక కోర్సుగా రూపొందించబడింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో సంభవించిన మార్పులకు ప్రాధాన్యతనిస్తూ, భారత స్వాతంత్ర్యోద్యమంలోని వివిధ ఘట్టాలను, దశలను విశ్లేషించడం జరిగింది.

ఈ కోర్సులో మొత్తం ఐదు ఖండాలు, ఇరవైనాలుగు భాగాలున్నాయి. పఠనా సౌలభ్యం కోసం, దీన్ని రెండు పుస్తకాలుగా ముద్రించడమైంది. మొదటి పుస్తకంలో, మొదటి మూడు ఖండాలకు సంబంధించిన పన్నెండు భాగాల వివరణ ఉంది. వీటిలో, భారత స్వాతంత్ర్యోద్యమానికి భూమికగా నిల్చిన 1857 తిరుగుబాటు, జాతీయతావాద ఆవిర్భావం, సాంఘిక, మత సంస్కరణోద్యమాలు, 1905 నుండి 1918 వరకు జరిగిన స్వదేశీ, హోంరూల్ ఉద్యమాలను గురించి, విపులంగా చర్చించడం జరిగింది. రెండో పుస్తకంలో, చివరి రెండు ఖండాలకు చెందిన పన్నెండు భాగాలను పొందుపర్చడమైంది. వీటిలో, 1919 నుండి మహాత్మాగాంధీ సారధ్యంలో సాగిన, వివిధ స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలు, విప్లవ వీరుల వీరోచిత పోరాటాలు, రాజ్యాంగ సంస్కరణలు, క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటీష్ వారి రాయబార వైఫల్యాలు, చివరగా, స్వదేశీ సంస్థానాల్లో ప్రజాఉద్యమాలను గురించిన విశ్లేషణ ఉంది. వీటి అధ్యయనం ద్వారా, ఉత్సాహాన్నీ, స్ఫూర్తినీ కలిగించే భారత స్వాతంత్ర్యోద్యమ స్వరూపాలు, వివిధ ఘట్టాలను గురించి, విద్యార్థులకు సరైన అవగాహన ఏర్పడుతుందని ఆశిస్తున్నాం.

ప్రఖ్యాతిగాంచిన భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రతోపాటు, ఆనాటి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల గురించి, విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకునేందుకు, ఈ పాఠ్యభాగాలు తోడ్పడగలవని, విశ్వవిద్యాలయం ఆశిస్తోంది.

BRAOU

# విషయక్రమం


పుట నెం.

ఖండం - IV : జాతీయోద్యమం, 1919 - 1932

భాగం - 13 : గాంధీజీ రంగ ప్రవేశం, రౌలట్ సత్యాగ్రహం, జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ, ఖిలాఫత్ ఉద్యమం ... 3

భాగం - 14 : సహాయనిరాకరణోద్యమం, 1920 - 22 ... 26

భాగం - 15 : గాంధీజీ నిర్మాణ కార్యక్రమాలు ... 50

భాగం - 16 : విప్లవోద్యమం ... 74

భాగం - 17 : శాసనోల్లంఘనోద్యమం ... 94

ఖండం - V : జాతీయోద్యమం, 1932 - 1947

భాగం - 18 : వామ పక్షం, కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీల ఆవిర్భావం ... 117

భాగం - 19 : రైతు ఉద్యమాలు: కార్మిక స్త్రీల, యువజనుల పాత్ర ... 137

భాగం - 20 : రాజ్యాంగ సంస్కరణలు, 1858 - 1935 ... 154

భాగం - 21 : మత రాజకీయాలు,1933 - 1947 ... 183

భాగం - 22 : క్విట్ ఇండియా ఉద్యమం ... 196

భాగం - 23 : స్వాతంత్ర్య పథంలో భారతదేశం : 1943-47 పోరాటం ... 213

భాగం - 24 : స్వదేశీ సంస్థానాల్లో ప్రజా ఉద్యమాలు ... 239


BRAOU

# ఖండం-IV : జాతీయోద్యమం, 1919 - 1932

ఈ ఖండంలో, 13, 14, 15, 16, 17 భాగాలున్నాయి. 13వ భాగంలో, మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ తొలి జీవిత చరిత్ర, దక్షిణాఫ్రికాలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా ఆయన జరిపిన పోరాటాల గురించి, భారతదేశానికి తిరిగివచ్చిన తర్వాత ఆయన నడిపిన రౌలట్ సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమాల గురించి చర్చించడమైంది. 14వ భాగంలో, గాంధీజీ నాయకత్వం క్రింద, 1920-22 మధ్య, స్వాతంత్ర్యానికై దేశంలో ముమ్మరంగా సాగిన సహాయనిరాకరణోద్యమాన్ని విశ్లేషించడం జరిగింది. 15వ భాగంలో, భారతదేశాభ్యున్నతికి గాంధీజీ చేపట్టిన నిర్మాణ కార్యక్రమం విశదీకరించబడింది. 16వ భాగంలో, విప్లవోద్యమం గురించి చర్చించడమైంది. 17వ భాగంలో, 1930లో జరిగిన శాసనోల్లంఘనం గురించి, ముఖ్యంగా, ఉప్పు సత్యాగ్రహం గురించి, చర్చించడం జరిగింది.

BRAOU

# భాగం-13 : గాంధీజీ రంగ ప్రవేశం, రౌలట్ సత్యాగ్రహం, జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ, ఖిలాఫత్ ఉద్యమం

విషయక్రమం


13.0 లక్ష్యాలు

13.1 పరిచయం

13.2 భారత జాతీయోద్యమ చరిత్రలో 1919 సంవత్సర ప్రాధాన్యత

13.3 గాంధీ తొలి జీవితం

13.4 సత్యం, అహింసలలో గాంధీజీ విశ్వాసం

13.5 దక్షిణ ఆఫ్రికాలో గాంధీజీ

13.6 చంపారాన్ సత్యాగ్రహం

13.7 అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె

13.8 కైరా రైతు సత్యాగ్రహం

13.9 రౌలట్ సత్యాగ్రహం

13.10 పంజాబ్‌లో సైనిక శాసనం : జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ

13.11 ఖిలాఫత్ ఉద్యమం

13.12 సంగ్రహంగా

13.13 పరీక్ష నమూనా ప్రశ్నలు

13.14 ఉపయుక్త గ్రంథాలు


## 13.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడంవల్ల మీరు,

- జాతీయోద్యమంలో 1919 సంవత్సరానికి గల అత్యంత ప్రాముఖ్యతను వివరించగలగాలి.
- గాంధీజీ చిన్నప్పుడే సత్యం, అహింసలను ఏవిధంగా అలవర్చుకున్నాడో వివరించగలగాలి.
- గాంధీజీ దక్షిణాఫ్రికాలో నిర్వహించిన సత్యాగ్రహమనే ఆయుధ ప్రయోగాన్ని పేర్కొనగలగాలి.

కోసం ఆయన అవలంబించిన ప్రక్రియలు, వినూత్నమైనందువల్ల; దేశం కోసం, దేశ సమైక్యత కోసం ప్రజల్లో ఆయన కలిగించిన ఉత్సాహం, దేశం మొత్తాన్ని ఆవహించినందువల్ల, ఆయన తొలి జీవితం గురించి, ఆయన తొలి రాజకీయ ప్రయోగాల గురించి తెలుసు కోవడం అవసరం.

మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ, 1869 అక్టోబర్ 2న అరేబియా సముద్ర తీరాన ఉన్న కథియవాడ్‌లోని పోర్‌బందర్‌లో, ఒక వైశ్య కుటుంబంలో జన్మించాడు. ఆయన తండ్రి కరంచంద్ గాంధీ, పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్న వ్యక్తి. పోర్‌బందర్, రాజ్‌కోట్, వాంకనేర్ సంస్థానాల్లో కరంచంద్ ముఖ్య పదవులు నిర్వహించినా, బాగా డబ్బు గడించలేదు. కానీ, నిజాయితీపరుడైన పెద్దగా, ఆయన అక్కడివారి గుర్తింపు పొందాడు. తల్లి పుతలీబాయికి దైవభక్తి అధికం. ఆమె దిన చర్యలో, వైష్ణవాలయాలను దర్శించు కోవడం, పుణ్యదినాల్లో కఠిన ఉపవాసాలుండడం, ప్రధానంగా చోటుచేసుకొన్నాయి. తల్లితండ్రుల గుణాలు, చిన్ననాటి నుండి గాంధీజీలో ప్రస్ఫుటించాయి. ముఖ్యంగా, సత్యనిరతి ఆయనకు చాలా చిన్న తనంలోనే ఏర్పడ్డ విశిష్టత. ఎన్ని కష్టాలైనా ఓర్చి, సత్యాన్ని అంటిపెట్టుకొని ఉండడం, ఆయనకు చిన్నప్పటి నుంచి అలవడింది. దీనికి గాను, ఒక ఉదాహరణ ప్రస్తావించుకొందాం. భారత స్వాతంత్ర్యానికై పోరాడేందుకు శారీరక దారుఢ్యం అవసరం. దానికి మాంసం భక్షించాలని ఒక స్నేహితుడు సలహా ఇచ్చాడు. ఈ సలహా గాంధీకి నచ్చింది. కుటుంబ సాంప్రదాయాన్ని వెనక్కునెట్టి, ఆయన మాంసం తిన్నాడు. ఇది మహా రహస్యంగా జరిగింది. కుటుంబ సభ్యుల కెవరికి తెలియదు. ఈ రహస్య కార్యకలాపం, గాంధీజీని ఎంతో కలవర పెట్టింది. చివరకు, జరిగిందంతా తండ్రికి చెప్పి, క్షమాపణ వేడుకొన్నాడు. ఇటువంటి ప్రయోగాలు, ఆయన జీవితంలో ఎన్నో ఉన్నాయి. అందువల్లనే, తన జీవిత చరిత్రకు 'ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్' (The Story of My Experiments with Truth) అని పేరు పెట్టుకున్నాడు.

## 13.4 సత్యం, అహింసలలో గాంధీజీ విశ్వాసం

మత విషయంలో కూడా, ఆయనకు తొలి దశలో కొత్త ఆలోచనలు కలిగాయి. జైన, పార్సీ, ముస్లిం పండితులు తన తండ్రివద్ద సాగించిన ధార్మిక చర్చలు, ఆయనని ప్రభావితం చేశాయి. దీని ఫలితమే, ఆయనకు చిన్నతనంలోనే ఏర్పడ్డ మత సహనం, ధార్మిక గ్రంథాల పఠనం, వివిధ మతాధికారులతో చర్చలు, ఆయనలోని మత సహనాన్ని పటిష్టం చేశాయి. టాల్‌స్టాయి గ్రంథాలను తెప్పించుకొని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. తాను అన్ని విధాలా, టాల్‌స్టాయి అనుచరుడనని చెప్పుకొన్నాడు. ఒక ఆధ్యాత్మిక చింతనలోనే కాకుండా, సమాజం, వ్యక్తిగత నడవడిక, ప్రభుత్వం, ప్రజలు మొదలైన విషయాల్లో కూడా గాంధీ, టాల్‌స్టాయిల మధ్య చాలా సామీప్యం ఉన్నది. 'ఎసోటరిక్ క్రిస్టియన్ యూనియన్' (Esoteric Christian Union) కు చెందిన మెయిట్‌లాండ్ (Maitland) తో జరిపిన చర్చల ఫలితంగా, క్రైస్తవ మతం పట్ల ఆయనకున్న అపోహలు తొలగిపోయాయి. క్రైస్తవ మతం బోధించే సత్యసంధత ఆయనని బాగా ఆకట్టుకొంది. ఉపనిషత్తులు, మాక్స్ ముల్లర్ రచన 'వాట్‌ఇండియా కెన్ టీచ్ అజ్' (What India can Teach Us), షడ్దర్శనాలు, యోగవాశిష్టం, భగవద్గీత ఆయనని ప్రభావితం చేసిన హిందూ ధార్మిక గ్రంథాలు. ముఖ్యంగా, ఆయనకు భగవద్గీత ప్రామాణికమైంది. హిందూ మత సారాంశమే, భగవద్గీత అని ఆయన భావించాడు. జైన మతానికి చెందిన రాజచంద్రతో జరిపిన చర్చలవల్ల, ఆ మతం బోధించే సత్యం, అహింసలు ఆయనని ఆకర్షించాయి. సేల్ (Sale) అనువదించిన ఖురాన్, ఇర్వింగ్ (Irving) రచన 'లైఫ్ ఆఫ్ ది ప్రాఫెట్ మొహమ్మద్' (Life of the Prophet Mohammad) చదివి, గాంధీజీ ఇస్లాం

కల్గించుకోవాలనే తపనతో వారు, కాంట్రాక్ట్ పత్రాలపై వేలిముద్రలు వేసి, దక్షిణ ఆఫ్రికాకు తరలి వెళ్ళారు. కాంట్రాక్ట్ కూలీలు వెళ్ళిన కొద్ది కాలానికే, వ్యాపారస్తులుకూడా దక్షిణ ఆఫ్రికాకు చేరుకొని దుకాణాలు తెరిచారు. కూలీలు కాంట్రాక్ట్ కాలం ముగిసిన తర్వాత, వారు స్వతంత్ర్యులై, స్వంతంగా వ్యాపారం సాగించదలచారు. ఈ కొత్త పరిణామం, శ్వేతజాతీయులకు రుచించలేదు. దక్షిణ ఆఫ్రికా ఆసియావాసులతో నిండి పోతుందేమోనన్న భయం వారికి పట్టుకొంది. ఇది, దక్షిణ ఆఫ్రికాలో జాతి విచక్షణా విధానానికి మూల కారణం. దక్షిణ ఆఫ్రికాలో స్థిరపడ్డ ఆసియా వారి పౌరహక్కులను, ప్రభుత్వం హరించి వేయడం మొదలుపెట్టింది. దాని ఫలితంగా, భారతీయులు చాలా నిర్బంధాలకు గురయ్యారు.

ప్రత్యేకంగా నిర్దేశించిన వాడల్లోనే, వారు నివాసాలేర్పర్చుకోవాల్సొచ్చింది. వారు, తమ దుకాణాలను కూడా అక్కడే తెరుచుకోవాలి. వారి వర్తక వ్యాపారాలు కూడా, వారివారి ప్రాంతాలకే పరిమితం కావాలి. ఆసియా వారు నివసించే ప్రాంతాలు మురికి వాడలుగా మారాయి. పౌర అధికారులు పారిశుధ్యం విషయంలో, ఎటువంటి శ్రద్ధ చూపించకపోవడమే దీనికి కారణం. భారతీయులు ఎంత హోదా కలవారైనా, రైళ్ళలో మొదటి, రెండవ తరగతుల్లో ప్రయాణం చేయకూడదు. 1893లో, గాంధీ మొదటి తరగతిలో ప్రయాణం చేస్తుంటే, తెల్ల అధికారులు ఆయనని ఆ పెట్టెలో నుండి తోసివేశారు. తెల్లవారి సరసన కోచ్‌లలో, భారతీయులు కూర్చోకూడదు. తెల్లవారికి ప్రత్యేకించిన హోటళ్ళలోకి భారతీయులు ప్రవేశించకూడదు. దక్షిణ ఆఫ్రికాలో భారతీయులు అస్పృశ్యులుగా చూడబడ్డారంటే, అతిశయోక్తికాదు. వారికి, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్ళడానికి కూడా స్వతంత్ర్యం లేదు. వేలి ముద్రలు వేసిన అనుమతి పత్రాలను, వారు తమవద్ద ఎల్లప్పుడూ ఉంచుకోవాలి. అధికారులు అడిగిన వెంటనే, వారు అనుమతి పత్రాలను చూపించాలి. సాయంత్రం ఐదు దాటిన తర్వాత, వారు వీధుల్లో ఎక్కడా కనుపించకూడదు. ఇటువంటి హేయమైన జీవితం, భారతీయులు దక్షిణ ఆఫ్రికాలో గడపవలసి వచ్చింది.

దక్షిణ ఆఫ్రికాలో భారతీయులపై జరుగుతున్న అత్యాచారాలను తొలగించడానికి, గాంధీజీ మార్గాలను అన్వేషించసాగాడు. నేటాల్ శాసనసభకు జరిగే ఎన్నికల్లో, భారతీయులకు ఓటు హక్కు ఉండబోదని ప్రకటించగానే, గాంధీజీ దానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి, 1894 లో నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ (Natal Indian Congress)ను ప్రారంభించాడు. భారతీయులు తమ అభిప్రాయాలను ప్రకటించుకొనేందుకు, ఆయన 'ఇండియన్ ఒపీనియన్' (Indian Opinion) అనే పత్రిక ప్రారంభించాడు. గాంధీ ఇన్ని ప్రయత్నాలు చేసినా, ప్రభుత్వం భారతీయుల ఓటు హక్కు హరింప చేసింది. తమ కాంట్రాక్ట్‌లను పునరుద్ధరించుకోడానికి భారతీయులు, మూడు పౌండ్ల రుసుం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇటువంటి నిషేధాలకు వ్యతిరేకంగా, గాంధీజీ ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అడ్డుతగలడం చూచిన శ్వేతజాతీయులు, ఆయనని అంతమొందించడానికి హత్యా ప్రయత్నం కూడా చేశారు.

ఎన్ని వత్తిళ్ళు వచ్చినా, గాంధీజీ బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేకిగా ఇంకా మారలేదు. బోయర్ యుద్ధ సమయంలో, బ్రిటీష్ వారికి మద్దత్తుగా ఆయన 'అంబులెన్స్ కోర్ప్స్' (Ambulance Corps) ను ఏర్పాటు చేశాడు. 1906లో నేటాల్‌లో చెలరేగిన జూలూ తిరుగుబాటు (Zulu Revolt) ను అణచడానికి, ఆయన బ్రిటీష్ సైన్యంలో చేరాడు. "ప్రపంచ శ్రేయస్సుకే బ్రిటీష్ సామ్రాజ్యం నెలకొని ఉన్నది", (The British Empire existed for the Welfare of the World) అని గాంధీజీ విశ్వసించాడు. 1906 లో స్వదేశీ ఉద్యమం, భారతదేశంలో ముమ్మరంగా సాగుతున్నది. 1907లో అరవింద ఘోష్ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రబోధిస్తున్న, నిష్క్రియ ప్రతిఘటన (Passive Resistance) గురించి ఆయన తెలుసుకోడానికి నిరాకరించాడు. అరవింద ఘోష్, బాలగంగాధర్ తిలక్ ప్రభృతుల బ్రిటీష్ వ్యతిరేక విధానాలు, ఆయనకు ఏమాత్రం రుచించలేదు.

చివరకు స్మట్స్ (Smuts), గాంధీజీని సంప్రదింపులకు ఆహ్వానించాడు. ఇరువురి మధ్య ఒప్పందం కుదిరింది. దీనివల్ల, మూడు పౌండ్ల ప్రత్యేక పన్ను రద్దు అయింది, హిందూ; ముస్లిం, పార్సీ వివాహాలు చట్టసమ్మతమయ్యాయి; దక్షిణ ఆఫ్రికాలో జన్మించిన భారతీయులకు కేప్ కాలని (Cape Colony) లో ప్రవేశించడానికి అనుమతి లభించింది; 1920 నుండి కాంట్రాక్ట్ కూలీల విధానానికి స్వస్తి చెప్పడం జరుగుతుంది. 1906లో ప్రారంభమైన సత్యాగ్రహం 'ఇండియన్ రిలీఫ్ అక్ట్' (Indian Relief Act) 1914లో అమలుకు రావడంతో, విజయవంతంగా ముగిసింది.

ఇది గాంధీజీ విజయం 'సామాన్య కూలీ జనాన్ని మహా వ్యక్తులుగా మార్చిన ఘనత, గాంధీజీకి చెందుతుందని" గోపాలకృష్ణ గోఖలే ప్రశంసించాడు. "తన చుట్టూ ఉన్న సామాన్య వ్యక్తులను అమరవీరులుగాను, మహా వ్యక్తులుగాను తీర్చి దిద్దే ఆధ్యాత్మిక శక్తి, గాంధీజీకి ఉన్నది," అని గోఖలే వ్యాఖ్యానించాడు. స్మట్స్ కూడా, గాంధీజీని ప్రశంసించకుండా ఉండలేక పోయాడు. "మీ వాళ్ళంటే (భారతీయులు) నాకు ఏమాత్రం ఇష్టంలేదు. "వాళ్ళకు సహాయం చేయాలని కూడా నాకు లేదు, అవసరకాలంలో మీరు మాకు సహాయం చేశారు. అందువల్ల, మీమీద మేము ఎలా చేయి చేసుకోగలం? ఇంగ్లీష్ సమ్మెకారుల లాగా మీరు కూడా, హింసాయుత చర్యలలో పాల్గొనాలని నాకోరిక. అప్పుడు మీపట్ల ఏవిధంగా వ్యవహరించాలో, మాకు బాగా తెలుసు కాని, మీరు శత్రువులకు కూడా హాని తలపెట్టరు. ఆత్మక్షోభ ద్వారా, విజయం సాధించాలని కోరుకొంటారు....... అదే మమ్మల్ని నిస్సహాయులుగా చేస్తున్నది," అని స్మట్స్ వ్యాఖ్యానించాడు. ("I don't like your people (Indians); and don't care to assist them. But, what can I do? You helped us in days of need - How can we lay our hands upon you? I often wish, you take to violence like the English strikers, and then we would know how to dispose of you. But you will not injure even the enemy; and you desire victory through self- suffering alone .... And that is what reduces us to sheer helplessness."

దక్షిణ ఆఫ్రికాలో గాంధీజీ సత్యాగ్రహం గురించిన వార్తలు, భారతదేశానికి చేరుకొన్నాయి. జాతి దురహంకారానికి వ్యతిరేకంగా, గాంధీజీ లేవనెత్తిన సాత్విక పోరాటం గోఖలేను ముగ్ధుణ్ణి చేసింది. ఇటు గాంధీజీకి కూడా గోఖలే పట్ల భక్తిశ్రద్ధలున్నాయి. గోఖలే గుణగణాలు, సత్యశీలత, గాంధీజీని బాగా ఆకట్టుకొన్నాయి. గోఖలేను గాంధీజీ, తన రాజకీయ గురువుగా ఎంచుకొన్నాడు.

ప్రజా ఉద్యమాలు సఫలం కావడానికి సామాన్య ప్రజానీకం ఎంతైనా అవసరం. వారిని సరైన పద్ధతుల్లో నడపడానికి, మంచి నాయకత్వం కూడా అంత అవసరమే. మంచి నాయకులు సుశిక్షితులైన సత్యాగ్రహులని గాంధీజీ భావించాడు. పూర్వకాలంలో ఋషులు ఆశ్రమాలు స్థాపించి, అటువంటి శిక్షణ ఇచ్చారు. గాంధీజీ ప్రాచీన ఆశ్రమ విధానం చేత ప్రభావితుడయ్యాడు. తత్ఫలితంగా, ఆయన దక్షిణ ఆఫ్రికాలో ఫోనిక్స్ క్షేత్రం (Phoenix Farm), 'టాల్‌స్టాయ్ క్షేత్రం' (Tolstoy Farm) లను స్థాపించాడు. ఈ క్షేత్రాల్లో అన్ని కులాలవారు, మతాలవారు, స్త్రీలు, పురుషులు సమష్టి జీవితం గడిపారు. భారత జాతీయోద్యమంలో, గాంధీయుగం ప్రారంభమైన తర్వాత ఇటువంటి ఆశ్రమాలు, శిబిరాలు వెలిసి, స్వాతంత్ర్యోద్యమంలో అవి గొప్ప పాత్ర పోషించాయి.

దక్షిణ ఆఫ్రికాలో సత్యాగ్రహం ముగిసిన తర్వాత, లండన్ మీదుగా స్వదేశానికి రావల్సిందిగా గాంధీజీకి గోఖలే సలహా ఇచ్చాడు. 1914 ఆగస్ట్ 6న గాంధీజీ లండన్ చేరుకొన్నాడు. అప్పటికి మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమై సరిగా రెండు రోజులు. గాంధీజీకి ఇంకా ఇంగ్లీష్ వారి పై విశ్వాసం చెరిగిపోలేదు. అందువల్ల, యుద్ధ సమయంలో ఇంగ్లీష్ వారిని ఆదుకోమని లండన్

సత్యాగ్రహమనే ఆయుధాన్ని ప్రయోగించడానికి, గాంధీజీకి వెంటవెంటనే అవకాశాలు వచ్చాయి. వలస విధానంలోని కొల్లగొట్టే నీతి బాహ్యమైన పద్ధతులే దీనికి కారణం. రౌలట్ చట్ట వ్యతిరేకంగా, దేశం మొత్తాన్ని సత్యాగ్రహ సమరంలో దింపబోయే ముందు, కొన్ని స్థానీయ సమస్యల పరిష్కారానికి ఆయన సత్యాగ్రహాన్ని ప్రయోగించాడు. వాటిని ఇక్కడ పరిశీలిద్దాం.

## 13.6 చంపారాన్ సత్యాగ్రహం

19వ శతాబ్దంలో ఉత్తర బీహార్‌లో, ముఖ్యంగా అక్కడి చంపారాన్ జిల్లాలో, నీలిమందు పండించడం చాలా లాభసాటిగా ఉన్నది. బ్రిటీష్ వారక్కడ చాలా నీలిమందు ఫ్యాక్టరీలు స్థాపించారు. ఈ ఫ్యాక్టరీల యజమానులే, ఫ్యాక్టరీల చుట్టూ ఉన్న భూముల్లో నీలిమందు పండిస్తూ వచ్చారు. దానికిగానూ నియోగించుకొన్న కూలీ పనివారికి, చాలా తక్కువ కూలీ ఇస్తూవచ్చారు. ఈ కూలీల్లో, చాలామంది అమాయకులు, నిరక్షరాస్యులు. అందువల్ల, వారు ఫ్యాక్టరీ యజమానుల దోపిడీలకు, ద్వేషాలకు గురయ్యారు. వారిని ఆదుకోడానికి, ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. కొన్ని సందర్భాల్లో ముందుగానే డబ్బు ఇచ్చి, అప్పుడే అనుకొన్న రేట్లకు పంట దిగుబడైన తరవాత తోటల, ఫ్యాక్టరీల యజమానులకు పంట అమ్మాలనే ఒప్పందాలపై, రైతులచేత వేలి ముద్రలు వేయించుకోవడం జరిగింది. పదిహేనేండ్లకు, ఇరవై ఏండ్లకు, కొన్ని సందర్భాల్లో ముప్పై ఏండ్లకు కూడా సరిపడే ఒప్పందాలపై, రైతుల చేత వేలిముద్రలు వేయించుకొన్నారు. ఏ రైతైనా ముందుగా అనుకొన్నట్లు పంట అందించలేకపోతే, అతడు తోటల యజమానులు విధించిన కర్కశ శిక్షలకు గురయ్యేవాడు. రైతులను కొరడాలతో కొట్టడం కూడా జరిగేది. న్యాయస్థానాలకు వెళ్ళే పరిస్థితికూడా, రైతులకు లేదు.

ఐరోపా తోటల యజమానులు విపరీతమైన లాభాలను గడించారు. రైతులకు మిగిలింది శ్రమ, కొరడా దెబ్బలు, కటిక దారిద్ర్యం, కంటతడి మాత్రమే. కొన్ని సందర్భాల్లో రైతులు తిరగబడ్డారు. కానీ, ప్రభుత్వ భుజబలంతో, తోటల యజమానులు నిర్దాక్షిణ్యంగా తిరుగుబాట్లను అణచివేశారు. తోటల యజమానులు అన్ని విధాలా బలవంతులేగాకుండా, వారి మధ్య మంచి అవగాహన కూడా ఉన్నది. వీటన్నిటికి తోడు, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచింది.

రైతుల ఇక్కట్లకు బీహార్ నాయకులు కొందరు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు, కాని, ఫలితం మాత్రం శూన్యం. బ్రిజ్ కిషోర్ దాస్ అనే నాయకుడు తోటల యజమానులకు, రైతులకు ఎందువల్ల సంబంధాలు చెడ్డాయో గ్రహించి, వాటిని సరిదిద్దడానికి సిఫారసులు చేసేందుకు అధికార, అనధికార సభ్యులతో, ఒక సంఘాన్ని ఏర్పరచాలని లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపాదించాడు, కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ సుముఖంగా లేనందువల్ల, ఈ ప్రతిపాదన వీగిపోయింది.

ఇటువంటి పరిస్థితుల్లో, ప్రత్యామ్నాయం లేక రాజ్‌కుమార్ శుక్లా అనే బీహార్ రైతు గాంధీజీ వద్దకు వచ్చి, బీహార్ రైతుల విషయం కాంగ్రెస్ వేదికల్లో తీసుకురావల్సిందిగా ఆయనని కోరాడు. ఈ విషయంపై కార్యాచరణకు దిగేముందు, గాంధీజీ పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేయదలచాడు. ఆయన రాజ్‌కుమార్ శుక్లాను వెంటబెట్టుకొని పాట్నా వెళ్ళి, అక్కడ నుంచి ముజఫర్‌పూర్ చేరుకొన్నాడు. ముజఫర్‌పూర్‌లో ఆయన, యదార్థం తెలుసుకొనేందుకు తోటయజమానుల కార్యదర్శిని, తిర్హట్ డివిజనల్ కమీషనర్‌ను కలుసుకోదలచాడు. ఈ విషయంలో, గాంధీజీకి ఎటువంటి ప్రమేయం లేదని, తాను బయటవాడని, అందువల్ల, తన జోక్యం ఏమాత్రం పనికిరాదని గాంధీజీకి సమాధాన

శ్రామిక వర్గం డిమాండ్ చేసింది. యాజమాన్యం, కార్మిక వర్గం మధ్య తీవ్ర సంఘర్షణ ఏర్పడేసరికి, గాంధీజీ జోక్యం చేసుకొని, రాజీ కుదర్చమని బ్రిటీష్ కలెక్టర్ కోరాడు. మిల్ యజమానుల్లో ఒకరైన అంబాలాల్ సారభాయి గాంధీజీకి ముఖ్య శిష్యుడు. సబర్మతీ ఆశ్రమం ఆర్థిక ఇబ్బందుల్లో ఇరుక్కొని, మూతబడే పరిస్థితి ఏర్పడినప్పుడు, సారభాయి, భూరివిరాళమిచ్చి ఆదుకొన్నారు. వివాదాన్ని ఒక ట్రిబ్యునల్ తీర్పుకు వదిలివేయమని అటు యాజమాన్యానికి, ఇటు కార్మికులకు గాంధీజీ సలహా ఇచ్చాడు. దీనికి, ఇరు వర్గాలు సమ్మతించాయి. కానీ, ఎక్కడో సమ్మె జరిగిందనే నెపంతో కుదిరిన ఒప్పందం మీద, యాజమాన్యం వెనక్కు పోయింది. ఇరవై శాతం బోనస్ ఇస్తామని, దానికి అంగీకరించక పోతే, కార్మికులను బర్తరఫ్ చేస్తామని యాజమాన్యం బెదిరించింది.

ఒప్పందాన్ని ఉల్లంఘించిన యాజమాన్యం వైఖరి తీవ్రమైన దానిగా గాంధీజీ భావించాడు. సమ్మెకు దిగవల్సిందిగా ఆయన కార్మికులకు సలహా ఇచ్చాడు. పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, జీవన వ్యయం బాగా పెరిగిందనీ, ఉత్పత్తి వ్యయం అంత ఎక్కువగా లేనందువల్ల, యజమానులకు మంచి లాభాలే వస్తున్నాయని, అందువల్ల, వారు ముప్పై ఐదు శాతం బోనస్ ఇవ్వాలనీ గాంధీజీ సూచించాడు.

గాంధీజీ నాయకత్వాన కార్మికులు సమ్మెను ప్రారంభించారు. శాంతిభద్రతల పర్యవేక్షణకుగాను పోలీసులు నగరంలో కీలకమైన ప్రాంతాల్లో దిగారు. కానీ, గాంధీజీ సూచన మేరకు శాంతిభద్రతల పరిరక్షణకు ఎటువంటి అవరోధాలు కల్పించలేదు. ఉపాధి కోల్పోయినందువల్ల, కార్మికులు పస్తులుండ వలసి వచ్చింది. కొన్ని మిల్లులు లాక్ అవుట్‌లు ప్రకటించాయి. గాంధీజీ ప్రతి సాయంత్రం, సబర్మతీ ఆశ్రమానికి వచ్చిన కార్మికుల నుద్దేశించి ప్రసంగించాడు. రోజువారీ పరిణామాలు తెలియజేస్తూ, ఆయన 'న్యూస్ బులెటిన్' లు వెలువరించాడు. యజమానుల మీద, సమ్మె భగ్నం చేస్తున్న కార్మికుల మీద ఎటువంటి హింసాత్మక చర్యలకు దిగవద్దని, ఆయన సమ్మెకారులకు సలహా ఇచ్చాడు. సమ్మె ప్రారంభమైన కొద్ది కాలానికే, కార్మికులకు ఓర్పు నశించింది. సబర్మతీ ఆశ్రమంలో జరిగే సభలు కూడా పలచబడ్డాయి. ఆకలి బాధను తట్టుకోలేని కార్మికులు, గాంధీజీని పరోక్షంగా విమర్శించడం మొదలు పెట్టారు. తాము పస్తులుంటుంటే, అంబాలాల్ ఇంటికి ఆయన కార్లల్లో వెళ్లుతున్నాడని, తమ బాధలను ఆయన పట్టించుకోవడం లేదని, వారు నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల విమర్శలో సత్యమున్నదని, యజమానులు ముప్పై ఐయిదు శాతం బోనస్ ప్రకటించేంత వరకు, ఉపవాస వ్రతం పూనుతున్నానని గాంధీజీ ప్రకటించాడు.

దీనితో, గాంధీజీ పట్ల కార్మికుల్లో తిరిగి విశ్వాసం పెరిగింది. అహ్మదాబాద్ కార్మికుల సమ్మె విషయంలో అంబాలాల్, గాంధీజీని వ్యతిరేకించినా, అంబాలాల్ సోదరి అనసూయాబెన్ ఆయనని సమర్థించింది. అహ్మదాబాద్ కార్మికులకు మద్దతుగా గాంధీజీ ప్రారంభించిన నిరాహార దీక్ష, ఆయన చేపట్టినటువంటి నిరాహార దీక్షల్లో మొదటిది. యజమానులలో చాలా మంది, జైనమతానికి చెంది నవారు. ఋషిలాంటి గాంధీజీ ఉపవాసం వల్ల, యజమానులలో మార్పు వచ్చింది. తమలో తాము సంప్రదించుకొని, ఈ సమస్య పరిష్కార విషయాన్ని గాంధీజీకే వదలి వేస్తున్నామని యజమానులు ప్రకటించారు. గాంధీజీ నిరాహార దీక్ష విరమించాడు. యాజమాన్యానికి, కార్మికులకు రాజీ కుదర్చ డానికి అహ్మదాబాద్‌కు చెందిన ఒక ప్రొఫెసర్‌ను నియమించడం జరిగింది. ముప్పై ఐయిదు శాతం జీతం పెంచితే, న్యాయంగా ఉంటుందని ఆయన తీర్పు ఇచ్చాడు. దానికి కార్మికులు, యజమానులు అంగీకరించారు. సమ్మెను ఉపసంహరించడం జరిగింది. గాంధీజీ నాయకత్వంలో, అహ్మదాబాద్ మిల్లు కార్మికులు జయాన్ని సాధించారు.

చంపారాన్‌లో గాంధీజీయే సత్యాగ్రహానికి దిగితే, కైరాలో మొత్తం మీద రైతులందరూ, ఉద్యమానికి నడుంకట్టారు. ప్రభుత్వం తమపై విధించబోయే శిక్షలను సైతం వారు లెక్క చేయక, సత్యాగ్రహం ద్వారా తమ ఇబ్బందులను తొలగించుకోవడానికి ప్రయత్నించి, రైతులు చాలా వరకు విజయం సాధించారు. దీనివల్ల, సత్యాగ్రహంపట్ల ప్రజల విశ్వాసం ఇనుమడించింది. గుజరాత్ గ్రామాలన్నింటిలో గాంధీ పేరు మార్మోగింది. మొదట బీహార్‌ను, ఆ తరవాత గుజరాత్‌ను ఆయన అప్రయత్నంగా తన నాయకత్వం క్రిందకు తెచ్చుకొన్నాడు. ఈ రెండు రాష్ట్రాలు, తర్వాతి ఉద్యమాల్లో ముందు నిలిచాయి.

గాంధీజీ సారథ్యంలో కొందరు సత్యాగ్రహ ధర్మాన్ని స్వీకరించి, దేశ నాయకులుగా రాణించారు. అటువంటి వారిలో ప్రముఖుడు, ఆనాడు అహ్మదాబాద్‌లో న్యాయవాదిగా పనిచేస్తున్న వల్లభాయి పటేల్. పటేల్ ధనిక కుటుంబానికి చెందిన పటిదార్. ఆంగ్ల విద్యనభ్యసించి, ఇంగ్లండ్ వెళ్ళి, బారిస్టర్ అయి, అహ్మదాబాద్‌లో న్యాయవాద వృత్తిని చేపట్టాడు. గాంధీజీ పిలుపు మేరకు, ఆయన కైరా రైతులకు నాయకత్వం వహించాడు. పటేల్ తర్వాతి కాలంలో, స్వాతంత్ర్యోద్యమంలో అగ్రగామిగా నిలిచాడు. కైరా రైతు ఉద్యమంలో ఆయన ప్రదర్శించిన నేర్పు అందర్నీ ఆశ్చర్య పరిచింది. ఉద్యమ నిర్మాణంలో ఆయన, అందెవేసిన చేయి అని అందరూ ప్రశంసించారు. గాంధీజీ శిబిరంలో అప్పటి నుంచి ఆయనకు ముఖ్యమైన స్థానం లభించింది.

బీహార్ ఉద్యమంలో రాజేంద్రప్రసాద్, కృపలాని గాంధీజీకి అనుచరులైతే, కైరా ఉద్యమంలో వల్లభాయి పటేల్ ముఖ్య అనుచరుడయ్యాడు. కైరా సత్యాగ్రహం దేశవ్యాప్తంగా, కీర్తి సంతరించుకొంది. అంతేగాక, దీనివల్ల గాంధీజీ, జాతీయ నాయకుడుగా గుర్తింపు సంపాదించుకొన్నాడు.

## 13.9 రౌలట్ సత్యాగ్రహం

1917-18 మధ్య కాలంలో గాంధీజీ నడిపిన సత్యాగ్రహాలు ప్రాంతీయ సమస్యల మూలంగా ఉత్పన్నమైనటువంటివి; అవి కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనటువంటివి. కాని, 1919లో ఆయన చేపట్టిన రౌలట్ సత్యాగ్రహం, దేశం మొత్తంలో విస్తరించినటువంటిది. అంతేగాక, ఈ సత్యాగ్రహం ఏవో కొన్ని రాయితీలకో, ఆర్థిక ఇబ్బందులను తొలగించుకోడానికో, ఉద్దేశించబడినటువంటిది కాదు. రౌలట్ చట్టం జాతి గౌరవానికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంబంధించింది; ప్రధానంగా రాజకీయమైంది.

రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా, ఈ సత్యాగ్రహం జరిగింది. కాబట్టి దీనికి, రౌలట్ సత్యాగ్రహమని పేరు వచ్చింది. దేశ భద్రతా చట్టం (Defence of India Act) కింద మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో, ప్రభుత్వం విస్తృతాధికారాలను చేపట్టింది. యుద్ధం ముగిసిన ఆరునెలల తర్వాత దేశభద్రతా చట్టం అమల్లో ఉండదు. యుద్ధ కాలంలో అనుభవిస్తూ వచ్చిన విస్తృతాధికారాలను, యుద్ధం తరవాత వదులుకొనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. అందువల్ల, దేశభద్రతా చట్టం స్థానే, మరో చట్టం ముసాయిదా తయారు చేయడానికి సంకల్పించి, సర్ సిడ్నీ రౌలట్ (Sir Sidney Rowlatt) అధ్యక్షతన ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వానికి నిరంకుశాధికారాలు కట్టబెడుతూ ఒక చిత్తు (draft) బిల్లును, రౌలట్ సంఘం తయారు చేయవలసి ఉన్నది. రౌలట్ సంఘం "సాక్ష్యాలు సేకరించి", భారతదేశంలో రాజద్రోహ కార్యక్రమాలు పెచ్చుపెరిగి పోతున్నాయనీ, వాటిని అణచివేయడానికి ప్రభుత్వానికి ప్రత్యేకాధికారాలు కావాలని అభిప్రాయపడి, దానికి అనుగుణంగా ఒక

అనుకూలంగా ప్రజలనుంచి ప్రతిస్పందన వచ్చింది. వేల సంఖ్యలో, సత్యాగ్రహ ప్రతిజ్ఞాపత్రంపైన సంతకాలు, చేయడానికి ముందుకు వచ్చారు. 1919 మార్చి 30వ తేదీని ఉపవాస, ప్రార్థనా, అవమాన దినంగా పరిగణించమని గాంధీజీ పిలుపునిచ్చాడు. గాంధీజీ పిలుపు, చిత్తరంజన్ దాస్‌ను ఎంతగానో ముగ్ధుణ్ణి చేసింది. భారత ఆధ్యాత్మిక చింతన మూర్తీభవించిన వ్యక్తి గాంధీ అని దాస్ భావించాడు. కానీ, మితవాదులు మాత్రం, గాంధీజీ ప్రతిపాదన తీవ్రమైందిగా భావించారు. అనిబిసెంట్, గాంధీజీని సత్యాగ్రహాన్ని ఆపివేయమని సలహా ఇచ్చింది. కానీ, ఆయన వెనుకంజ వేసేది లేనే లేదని స్పష్టం చేశారు.

హర్తాళ్ జరగవలసిన రోజును, మార్చి 30 నుంచి ఏప్రిల్ 6కు మార్చడం జరిగింది. ఏప్రిల్ 6న భారతదేశం యావత్తూ, ఒక కొననుంచి మరో కొనవరకు, హర్తాళ్ పాటించింది. గ్రామాల్లో కూడా దీని ప్రభావం పడింది. హర్తాళ్ తేదీ మార్పు గురించిన వార్త, ఢిల్లీకి ఆలస్యంగా చేరినందువల్ల, అక్కడ హర్తాళ్ మార్చి 30నే జరిగింది.

ఢిల్లీలో హిందూ-ముస్లిం ఐక్యత ప్రభవించింది. అక్కడ జరిగిన హర్తాళ్‌కు స్వామీ శ్రద్ధానంద, హకీం అజ్మత్ ఖాన్ నాయకత్వం వహించారు. హిందూ-ముస్లిం సఖ్యతకు ప్రత్యక్ష నిదర్శనంగా హిందూ నాయకులను జామా మస్జిద్‌కు వచ్చి, ఉపన్యాసాలివ్వవల్సిందిగా ముస్లింలు ఆహ్వానించారు. ఢిల్లీలో జరిగిన సంఘటనలలో ప్రధానమైంది, అక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శన. ప్రదర్శనకారులు రైల్వేస్టేషన్ సమీపిస్తుండగా, వారిని చెదిరి పొమ్మని పోలీసులు హెచ్చరించారు. పోలీసు హెచ్చరికను పెడచెవిన పెట్టిన ప్రదర్శనకారులు, పెద్ద సంఖ్యలో స్టేషన్‌లో గుమిగూడారు. సమీపంలో ఉన్న తన కార్యాలయాన్ని మూసివేయమని రైల్వే కాంట్రాక్టర్‌ను కోరారు. అతడు దానికి నిరాకరించాడు. ప్రదర్శకులు అతడిపై చేయి చేసుకొన్నారు. తర్వాత గుంపులు రైల్వేస్టేషన్‌పై బడ్డాయి. పరిస్థితి చేయిదాటి పోయిందని ప్రభుత్వం, సైనికులను పిలిపించింది. ముందు పోలీసులు, తరవాత సైనికులు జరిపిన కాల్పుల్లో, చాలామంది మరణించారు. గాయపడ్డవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది.

బొంబాయిలో కూడా రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన హర్తాళ్, హిందూ-ముస్లిం సఖ్యత ప్రదర్శనతో ప్రారంభమైంది. ఒక మసీదులో జరిగిన సభలో, గాంధీజీ, సరోజిని నాయుడు ఉపన్యసించారు. ప్రజల ప్రయోజనాలకు అడ్డుగా ఉన్న శాసనాలన్నింటిని ఉల్లంఘించాలని గాంధీజీ హెచ్చరించాడు. ముఖ్యంగా, ఉప్పు చట్టాల గురించి ప్రస్తావించాడు. ప్రభుత్వం నిషేధించిన గ్రంథాలను బహిరంగంగా విక్రయించమని, ఆయన పిలుపుఇచ్చాడు. గాంధీ రచించిన 'సర్వోదయ', 'హింద్ స్వరాజ్' పుస్తకాలను ఇదివరకే ప్రభుత్వం నిషేధించింది. వాటిని, రౌలట్ చట్ట వ్యతిరేక ఉద్యమ కాలంలో, బహిరంగంగా కాంగ్రెస్ వారు బొంబాయి నగర వీధుల్లో విక్రయించారు. వీటి విలువ, నాల్గణాలు మాత్రమే అయినా, కొన్ని సందర్భాలలో తమ వద్ద ఉన్న డబ్బునంతా ఇచ్చి, కొందరు వ్యక్తులు ఈ పుస్తకాలను కొన్నారు. కొన్ని పర్యాయాలు ఒక్కొక్క ప్రతి రు. 50/- లకు కూడా అమ్ముడు పోయింది.

ఢిల్లీ, అమృతసర్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. అక్కడి పరిస్థితి స్వయంగా పరిశీలించడానికి, గాంధీజీని స్థానిక నాయకులు ఆహ్వానించారు. కానీ, గాంధీజీ ప్రవేశానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించడానికి గాంధీజీ నిర్ణయించి, ఢిల్లీ, అమృతసర్‌లకు బయలు దేరాడు. ఏప్రిల్ 8న ఆయన ప్రయాణం చేస్తున్న రైలుబండి, మథుర సమీపంలోని పల్వాల్ స్టేషన్‌కు

గురయ్యారు. కేవలం అనుమానం మీదనే, వందలాది మంది జైల్లపాలయ్యారు. ప్రాంతీయ భాషా పత్రికల నోళ్ళు నొక్కివేయడం జరిగింది. యుద్ధకాలంలో, ఇతడి నియంతృత్వం వెర్రితలలు వేసింది. బలప్రయోగం ద్వారా అతడు, యుద్ధం కోసం నిధులు వసూలు చేశాడు. బలవంతంగా అతడు అనేక మందిని సైన్యంలో చేర్పించాడు. ఇతడి చర్యలవల్ల ప్రభుత్వం, ప్రజల మధ్య అఘాతం ఏర్పడింది. లెఫ్టినెంట్ గవర్నర్ పట్ల ప్రతిచోటా నిరసన వ్యక్తమైంది. 1918 లో జరిగిన బొంబాయి కాంగ్రెస్ సమావేశంలో, పంజాబ్ ప్రతినిధులు లెఫ్టినెంట్ గవర్నర్ అకృత్యాలను, దేశంలోని ఇతర ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. తాము అగ్ని పర్వతం మీద కూర్చొని ఉన్నామనీ, అది ఎప్పుడైనా బద్దలు కావచ్చుననీ వారు తెలిపారు. ఇక్కడ పంజాబ్‌లోని కొన్ని పట్టణాలలో జరిగిన సంఘటనలను పరిశీలిద్దాం. లాహోర్‌లో ఏప్రిల్ 6 ఎటువంటి సంఘటనలు లేకుండా గడిచిపోయింది. కానీ, ఏప్రిల్ 10న గాంధీజీ అరెస్ట్ వార్త లాహోర్‌లో వ్యాపించింది. దాదాపు 15000 మంది, శాంతియుతంగా ఊరేగింపు లేవనెత్తారు. పోలీసులు ఊరేగింపుకు అడ్డం తగిలి, ప్రదర్శకులను చెదిరి పొమ్మని హెచ్చరించారు. మరే ఇతర హెచ్చరికలు చేయకుండనే, పోలీసులు ప్రదర్శకులపై కాల్పులు జరిపారు. బాద్‌షాహీ మసీదు వద్ద జరిగిన సభపై కూడా, కాల్పులు జరిగాయి. హర్ కిషన్ లాల్, దునిచంద్, పండిట్ రామ్‌భుజ్ దత్తా అనే స్థానిక నాయకులు పోలీసు కాల్పుల పట్ల నిరసన తెలియచేయడానికి మేజిస్ట్రేట్ దగ్గరకెళ్ళారు. మేజిస్ట్రేట్ వారి ఫిర్యాదులను వినకపోగా, లాహోర్ నుండి వారిని బహిష్కరిస్తూ, ఉత్తర్వు జారీచేశాడు. ఏప్రిల్ 18 దాకా లాహోర్‌లో హర్తాళ్ జరిగింది. గుజ్రన్‌వాలాలో ఎవరో ఒక ఆవును చంపి, దాన్ని అక్కడున్న రైల్వేవంతెనకు వేలాడదీశారు. హిందువులను అవమాన పర్చడానికి, పోలీసులే ఈ చర్యకు పాల్పడ్డారని సర్వత్రా భావించారు. ఏప్రిల్ 14న కోపోద్రిక్తులైన ప్రజలు, ఒక రైలుబండిని ఆపి, దానిపై రాళ్లు రువ్వారు. రెండు రైల్వే వంతెనలకు నిప్పు పెట్టారు. టెలిగ్రాఫ్ ఆఫీసు, పోస్టాఫీసు, డాక్ బంగళా, కలెక్టర్ కార్యాలయం, రైల్వేషెడ్, ఒక బ్యాంక్, ఒక పాఠశాల ప్రదర్శకుల ఆగ్రహానికి ధ్వంసం అయ్యాయి. కాసూర్‌లో ఇంకా తీవ్రమైన సంఘటనలు జరిగాయి. ప్రదర్శకులు ఏప్రిల్ 12న పోస్టాఫీసును, మునిసిపల్ కార్యాలయాన్ని, తంతితీగలను ధ్వంసం చేయడమేగాకుండా, ఇద్దరు ఐరోపా వారిని కాల్చి చంపారు.

B R A O U

రౌలట్ చట్టానికి సంబంధించిన సత్యాగ్రహంలో, అమృతసర్‌లో జరిగిన సంఘటనలు భారత స్వాతంత్ర్యోద్యమ గమనాన్నే మార్చివేశాయంటే అతిశయోక్తికాదు. మార్చ్ 30, ఏప్రిల్ 6 నాటి ఉద్యమాలు, శాంతియుతంగానే గడిచిపోయాయి. ఏప్రిల్ 10 ఉదయాన, డిప్యూటీ కమీషనర్ అమృతసర్ ప్రముఖులైన డా. సత్యపాల్, డా. సైఫుద్దీన్ కిచ్లూలను అదుపులోకి తీసుకొని, వారిని ధర్మశాలకు తరలించారు. ఈవార్త బయటకు పొక్కగానే, జనం వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ దుకాణాలను, కార్యాలయాలను మూసివేయించారు. "మా నాయకులను విడుదల చేయండి", అనే నినాదం, నగరంలో ప్రతిచోటా మార్మోగింది. ప్రదర్శకులు ఎటువంటి మారణా యుధాలను ధరించలేదు. పరిస్థితి అంతా అదుపులోనే ఉన్నది. ప్రదర్శకులు డిప్యూటీ కమీషనర్ అధికార గృహానికి వెళ్ళి, తమ నాయకులను విడుదల చేయండని నివేదించారు. ప్రదర్శనానంతరం వారు తిరిగి వస్తుండగా, పోలీసులు వారిపై కాల్పులు జరిపారు. దీనితో, ప్రదర్శకులు రెచ్చిపోయి, స్త్రీ, పురుషులనే విచక్షణ లేకుండా కనిపించిన ఐరోపా వారి మీద చేయి చేసుకొన్నారు. నేషనల్ బ్యాంక్ (National Bank), ఎలయన్స్ బ్యాంక్ (Alliance Bank) లపై బడి, వాటికి నిప్పంటించారు. ఆ బ్యాంక్‌లకు చెందిన ఇద్దరు ఐరోపా అధికారులను, మరో ఇద్దరు ఐరోపా వారిని చంపివేశారు. టౌన్‌హాల్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు దగ్ధమయ్యాయి. మిస్ షెర్వుడ్ (Miss Sherwood) అనే క్రైస్తవ మిషనరీ హతురాలైంది.

రాన్కిన్, రైస్, మేజర్ జనరల్ సర్ జార్జ్‌బారో, సర్ చిమన్‌లాల్ సెతల్వాడ్, సుల్తాన్ అహ్మద్, పండిత్ జగత్‌నారాయణ్, థామస్ స్మిత్ సభ్యులు. తమ న్యాయవాదులు సాక్షులను విచారించడానికి నిరాకరించినందువల్లా, హంటర్ కమిటీ కేవలం ప్రభుత్వ రికార్డులను పరిశీలించి, నిర్ణయాలను తీసుకొనదల్చినందువల్ల, భారత జాతీయ కాంగ్రెస్ హంటర్ కమిషన్‌ను బహిష్కరించి, గాంధీజీ, సి. ఆర్. దాస్. ఫజ్లుల్ హఖ్, అబ్బాస్ త్యాబ్జీ, యం. ఆర్. జయకర్‌లతో విచారణ సంఘాన్ని నియమించింది.

కాంగ్రెస్ నియమించిన కమిటి 1700 మందిని విచారించి, 600 మంది నుండి వార్తలను సేకరించి, 1920 మార్చ్ 25న నివేదికను సమర్పించింది. పంజాబ్‌లో సైనిక శాసనం విధించనవసరం లేదని; సుమారు 1200 మంది కాల్పుల్లో మరణించారనీ, 600 మంది శాశ్వతంగా అంగవైకల్యం పొందారనీ; బ్రిటీష్ సామ్రాజ్యంలో ఎక్కడా జరగని హత్యాకాండ, జలియన్‌వాలాబాగ్‌లో జరిగిందనీ; ఎటువంటి విచారణ జరపకుండానే, రాజప్రతినిధి పంజాబ్ ప్రభుత్వం చేసిన అత్యాచారాలను సమర్థించారనీ; మైఖెల్ ఓ డయ్యార్, జనరల్ డయర్, జాన్సన్, ఓ' బ్రియాన్, బాస్వర్త్ స్మిత్, శ్రీరామ్ సూద్, మాలిక్ సాహిత్ ఖాన్‌లు పంజాబ్‌లో అకృత్యాలకు పాల్పడినందువల్ల, వారిని విచారించి శిక్షించాలనీ, దానికి ముందే, వారిని పదవుల నుంచి బర్తరఫ్ చేయాలనీ, కాంగ్రెస్ కమిటీ అభిప్రాయపడింది.

హంటర్ విచారణ సంఘం, 1920 మే 28న తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇది అందరు సభ్యులు అంగీకరించి తయారుచేసిన నివేదిక కాదు. ఐరోపా సభ్యులు ఐదుగురు మెజారిటి రిపోర్ట్‌పై సంతకాలు చేయగా, ముగ్గురు భారతీయ సభ్యులు మైనారిటీ రిపోర్ట్‌పై సంతకాలు చేశారు. విచారణ సంఘం అధ్యక్షుడు హంటర్ వ్యవహరించిన తీరు, భారతీయ సభ్యులను ఆశ్చర్యపరిచింది. హంటర్ న్యాయవిచారణ సంఘానికి అధ్యక్ష స్థానంలో ఉండి, నిష్పాక్షికంగా ఉండాల్సింది పోయి, పక్షపాత వైఖరవలంబించాడని, హంటర్ కమిటీలో సభ్యుడుగా ఉన్న చిమన్‌లాల్ సెతల్వాడ్ అభిప్రాయపడ్డాడు. మెజారిటి, మైనారిటి రిపోర్ట్‌లు కొన్ని కీలకాంశాల మీద ఏకాభిప్రాయం ప్రకటించాయి. సత్యాగ్రహ ఉద్యమమే, పంజాబ్ సంఘటనలకు కారణం; పోలీస్‌లు, మిలటరీ కాల్పులు జరపడానికి తగిన కారణాలున్నాయి; కొరడాలు ప్రయోగించడం చాలాసార్లు జరిగింది, అది అనవసరం. పంజాబ్ సంఘటనలలో బ్రిటీష్ ప్రభుత్వం ఎటువంటి అన్యాయాల్లూ జరపలేదని రెండు రిపోర్ట్‌లు అంగీకరించాయి. జలియన్‌వాలాబాగ్ సంఘటనల విషయంలో మాత్రం, రెండు రిపోర్ట్‌లలో తేడా కనపడింది. జనరల్ డయ్యర్ ఎటువంటి హెచ్చరికలు చేయకుండా, కాల్పులు ప్రారంభించాడని; కాల్పులు అనవసరంగా ఎక్కువ కాలం జరిగాయని; అయితే, బుద్ధిపూర్వకంగా కాల్పులు జరపలేదని; కానీ, డయ్యర్ నిర్ణయంలో పెద్ద పొరపాటు ("grave error of Judgement") దొర్లిందని మెజారిటి రిపోర్ట్ భావించింది. మైనారిటి రిపోర్ట్ దీనికి భిన్నంగా ఉన్నది జలియన్‌వాలాబాగ్‌లో డయ్యర్ తీరు అమానుషంగానూ, సామాన్యంగా బ్రిటీష్ వారు వ్యవహరించే విధానానికి వ్యతిరేకంగానూ ("Un-British") ఉన్నదని మైనారిటీ రిపోర్ట్ భావించింది.

హంటర్ కమిటి నివేదిక ఆధారంగా, ప్రభుత్వం తనపై ఎటువంటి చర్యతీసుకొనక ముందే, డయ్యర్ తన పదవికి రాజీనామా ఇచ్చాడు. భారతదేశంలోని ఐరోపా వారు అతడిని బ్రిటీష్ సామ్రాజ్య రక్షకునిగా ఎంచారు. లండన్ నుంచి వెలువడే 'మార్నింగ్ పోస్ట్' (Morning Post) అనే పత్రిక డయ్యర్‌ను ప్రస్తుతిస్తూ, నిధులు వసూలుచేసి, అతడికి సమర్పించింది. దానికి భారతదేశంలోని ఐరోపా వారు, వారిలో ముఖ్యంగా మహిళలు, భూరి విరాళాలు అందించారు. డయ్యర్‌కు £ 20,000/-

నాలుగేండ్ల నిర్బంధం తర్వాత, మహమ్మద్ అలీ, షౌకత్ అలీ (అలీసోదరులు) లను 1917 డిసెంబర్ చివరి నాటికి, ప్రభుత్వం విడుదల చేసింది. అలీసోదరులు ఖిలాఫత్ ఉద్యమానికి మూల స్థంభాల్లాంటివారు. కాంగ్రెస్ నాయకులు, ముస్లిం నాయకులు అమృతసర్‌లో సమావేశమై, "మహాత్మా గాంధీ నాయకత్వం క్రింద ఖిలాఫత్ కార్యక్రమాన్ని చేపట్టాలి" అని నిర్ణయించారు. 1919 డిసెంబర్ చివర్లో జరిగిన అమృతసర్ కాంగ్రెస్ తర్వాత అఖిల భారత ఖిలాఫత్ సమావేశం జరిగింది. రాజప్రతినిధికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించడానికి సమావేశం నిర్ణయించింది. 1920 జనవరి 19న ఆ నిర్ణయానుసారం, రాజప్రతినిధికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సంతకాలు చేసిన వారిలో, గాంధీజీ, స్వామీ శ్రద్ధానంద, పండిట్ మోతీలాల్ నెహ్రూ, పండిట్ మదన్‌మోహన్ మాలవ్యాలు ఉన్నారు.

స్వరాజ్య సాధనకు హిందూ ముస్లిం సమైక్యత ఎంతైనా అవసరమని, దాన్ని పటిష్టం చేయడానికి ఖిలాఫత్ ఉద్యమం దోహదం చేస్తుందని, గాంధీజీ భావించాడు. 'యంగ్ ఇండియా' (Young India) లో ఆయన ఈ విధంగా రాశాడు:

> "ప్రతికూల పరిస్థితుల్లో ఆదుకోవడమే
> నిజమైన స్నేహానికి గీటురాయి. మనం హిందువులం
> కావచ్చు, పార్సీలం కావచ్చు, క్రైస్తవులం కావచ్చు. కానీ,
> మనమందరం ఒక జాతిగా మనగలగాలంటే, ఒకరి
> ప్రయోజనాల కొరకు మరొకరు పాటుపడాలి.
> మనం హిందూ-ముస్లిం సఖ్యత గురించి తరచు
> మాట్లాడతాం కానీ, మహమ్మదీయుల మౌలిక
> ప్రయోజనాలు ప్రమాదంలో పడినప్పుడు, మనం
> పట్టీపట్టనట్లు మిన్నకుంటే, హిందూ-ముస్లిం
> సఖ్యతనేది కేవలం నినాదమే అవుతుంది."

BRAOU

ఖిలాఫత్ ఉద్యమానికి గాంధీజీ మద్దతు ప్రకటించడంలోని ఔచిత్యం పట్ల, ఆనాటి నాయకులలో కొందరు అనుమానం వ్యక్తం చేశారు. భారత ముస్లింలకది జీవన్మరణ సమస్యకాదు గదా, అది వారికి సంబంధించిన సమస్యకాదని వారు భావించారు. వారు దాన్ని అంతటి సమస్యగా భావిస్తే, కొన్ని సంవత్సరాల తర్వాత, ముస్తఫా కెమల్ పాషా ఖిలాఫత్‌ను రద్దు పర్చినప్పుడు, ముస్లింలు దాన్ని ఎందుకు అంగీకరించారని వారు ప్రశ్నించారు. భారత ముస్లింలలో, అఖండ ఇస్లాం (Pan - Islamism) ఉద్యమాన్ని ప్రచారం చేయడానికే, ముస్లిం నాయకులు కొందరు ఖిలాఫత్ సమస్యను లేవనెత్తారని వారి అభిప్రాయం.

కానీ, ఈ అభిప్రాయాలతో గాంధీజీ ఏకీభవించలేదు. ఖిలాఫత్ పట్ల భారతీయుల్లో విపరీతమైన జాగృతి ఏర్పడిందనీ, జాతీయోద్యమానికి దాన్ని ఉపయోగించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డాడు. 1920 మార్చి 10న, గాంధీజీ ఖిలాఫత్ ప్రణాళిక రూపొందించాడు. బ్రిటీష్ ప్రభుత్వం, టర్కీ సమగ్రతకు హామీ ఇవ్వకపోతే, ఒక కార్యక్రమాన్ని ఆయన సూచించాడు. దానిలో, సహాయ నిరాకరణోద్యమం ప్రధానంగా చోటుచేసుకొంది. స్వరాజ్యం సాధించేందుకు గాంధీజీ చేపట్టిన అన్ని ఉద్యమాలకు మూలకందం, సహాయ నిరాకరణోద్యమం కాబట్టి, సహాయ నిరాకరణోద్యమ సిద్ధాంతం మౌలిక సూత్రాలు మొదటి ఖిలాఫత్ సమావేశంలోనే విశదీకరించడం జరిగింది. 1920 ఆగస్ట్ 1 నుండి,

## 13.14 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| (1) Brown, Judith | : | Gandhi's Rise to Power, Indian Politics, 1915-1922 |
| (2) Collins, Larry & Lapierre, Dominique | : | Freedom at Midnight. |
| (3) Fisher, Louis | : | The Life of Mahatma Gandhi |
| (4) Gandhi, M.K. | : | An Autobiography or The Story of my Experiments with Truth |
| (5) Nanda, B.R. | : | Mahatma Gandhi |
| (6) Pattabhi Sitaramayya, B. | : | History of the Indian National Congress |
| (7) Tendulkar, D.G. | : | Mahatma, Life of Mohandas Karamchand Gandhi |


BRAOU

• సహాయనిరాకరణోద్యమం ఏ విధంగా అమలు జరిగిందో వివరించగలగాలి.

• ఉద్యమం స్వరూప, స్వభావాన్ని విశ్లేషించగలగాలి.

## 14.1 పరిచయం

ఇరవై శతాబ్ది రెండో దశాబ్దంలో బ్రిటీష్ ప్రభుత్వం పట్ల భారత దేశంలో తీవ్రమైన నిరాశ, నిస్పృహ, అసంతృప్తి అలముకొన్నాయి. బ్రిటీష్ ప్రభుత్వం యుద్ధ సమయంలో చాలా వాగ్దానాలు చేసింది. యుద్ధ సమయంలో ప్రభుత్వాన్ని ఆదుకొంటే, యుద్ధానంతరం తృప్తికరమైన సంస్కరణలను ప్రభుత్వం ప్రకటిస్తుందని మితవాదనాయకులు ఆశించారు. 1919 చివరి నాటికి మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలను ప్రకటించడం జరిగింది. వాటిలో పొందుపర్చబడ్డ ద్వంద్వ పాలనతో సహా ఇతర సంస్కరణలు అన్నీ మితవాదులను కూడా తృప్తిపర్చలేకపోయాయి. యుద్ధానంతరం టర్కీ పట్ల బ్రిటన్ అనుసరించిన వైఖరి, భారతీయ ముస్లింలలో తీవ్ర కోపావేశాన్ని కలిగించింది. టర్కీ ఖలీఫాను ముస్లింలందరూ మతనాయకునిగా గౌరవిస్తారు. ముస్లిం యాత్రా స్థలాలతో సహా, తన సామ్రాజ్యం మీద ఖలిఫాకు నియంత్రణ పోయిందని తెలుసుకొన్న భారతీయ ముస్లింలు, బ్రిటీష్ వ్యతిరేకులుగా మారిపోయారు. జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ, సభ్య ప్రపంచాన్నంతటిని కలవరపెట్టింది. ఏదో ఒక వ్యక్తి అనాలోచిత చర్యగా దీన్ని పరిగణించడానికి వీలులేదు. హంటర్ కమిటీ రిపోర్ట్ బ్రిటీష్ ప్రభుత్వ న్యాయ విధానానికి మాయని మచ్చ. జనరల్ డయ్యర్ (General Dyer) చర్యను బ్రిటీష్ పార్లమెంట్ ఎగువ సభ - హౌస్ ఆఫ్ లార్డ్స్ (House of Lords) - సమర్థించింది. భారతదేశంలోని ఐరోపా వారు జనరల్ డయ్యర్‌ను బ్రిటీష్ సామ్రాజ్య రక్షకునిగా భావించి, అతడిని పెద్ద విరాళంతోనూ, కత్తితోనూ గౌరవించారు. ఈ అనాలోచిత చర్యలతో, బ్రిటీష్ నైతిక విలువల మీదా, ఆంగ్లో - సాక్సన్ ధర్మశాస్త్రం (Anglo-Saxon jurisprudence) మీదా భారతీయులకు పూర్తిగా విశ్వాసం పోయింది.

భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రకారుడుగా ప్రసిద్ధి చెందిన డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య ఈ విధంగా అన్నారు: "ఖిలాఫత్, పంజాబ్ దురంతాలు, అంతర్వాహినిగా ప్రవహించే చాలీ చాలని సంస్కరణలు - ఈ మూడు ధారలతో ఏర్పడిన త్రివేణి నిండి, ఉధృతమై తొణికిసలాడుతోంది. ఈ మూడింటి సంగమం, జాతీయ అసంతృప్తి అనే ప్రవాహాన్ని పరిమాణంలోనూ, విషయంలోనూ కూడా ఉధృతం చేసింది."

సహాయ నిరాకరణోద్యమం ప్రారంభం అయ్యేటప్పటికి నైతికంగా దెబ్బతిని, వెనుకబడి, కృంగి ఉన్న భారతీయులు అకస్మాత్తుగా నిలబడి, తలలెత్తి జాతీయ స్థాయిలో ఒక సామూహిక కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని, జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు.

## 14.2 ఉద్యమానికి ముందు పరిస్థితి

రాజ్యాంగబద్ధమైన విధానాల ద్వారా కావాలనుకొన్నది సాధించుకోవచ్చనే అభిప్రాయం, భారత జాతీయ కాంగ్రెస్‌కు పూర్తిగా తొలగిపోయింది. బ్రిటీష్ పాలనను అంతమొందించాలనే తహతహ ప్రజలలో విపరీతంగా ప్రబలింది. బ్రిటీష్ పాలకుల చేతుల్లో వారనుభవించిన అవమానాలు కోకొల్లలు. గత నాలుగు దశాబ్దాలకు పైగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం, ప్రజల్లో బ్రిటీష్

BRAOU

ధులను, ప్రజలను రక్షింప నిర్లక్ష్యం చేసినందువల్ల, భయంకర ప్రవర్తనలకు కారణభూతులైన సైనికోద్యోగులను వారు శిక్షించక పోగా, ప్రజల దుఃఖానికి, అధికారుల అపరాధాలకు బాధ్యత వహింపదగిన సర్ మైఖెల్ ఓ డయ్యర్‌ను సమర్థించినందువల్ల, పార్లమెంట్‌లో జరిగిన చర్చలను బట్టి, బ్రిటీష్ వారికి భారత ప్రజలయందు సానుభూతి లేదని స్పష్టంగా తెలియవస్తున్నందువల్ల, పంజాబ్ రాష్ట్రంలో ప్రభుత్వంవారు అవలంబించిన నిరంతర భయంకర పద్ధతులవల్ల, ఇటీవల రాజప్రతినిధి చేసిన ప్రకటనలవల్ల, ఖిలాఫత్, పంజాబ్ సమస్యలలో ప్రభుత్వం వారు ఎంతమాత్రం పశ్చాత్తాపం చూపించనట్లు కనపడుతున్నది కాబట్టి;

పై రెండు సందర్భాల్లోనూ సరైన పరిహారమిస్తేగానీ, భారత ప్రజలకు సంతృప్తి ఉండదని ఈ కాంగ్రెస్ వారు అభిప్రాయపడుతున్నారు. భావికాలంలో అటువంటి అన్యాయాలు తిరిగి జరగ కుండా, జాతీయ గౌరవం ధృడంగా నిలబెట్టుకొనవలెనన్న స్వరాజ్య సంస్థాపన అత్యంత అవసరం. ఆ అన్యాయాలను నివారించేందుకు, స్వరాజ్య స్థాపనకు, గాంధీగారిచే ప్రారంభించబడిన దౌర్జన్య రహిత సహాయనిరాకరణ సిద్ధాంతంను అంగీకరించి, క్రమక్రమంగా ఆచరణలో పెట్టుటకంటే గత్యంతరం లేదు............ కాబట్టి ఈ కాంగ్రెస్

(అ) గౌరవోద్యోగాలనూ, బిరుదులను త్యజించడం, స్థానిక సంస్థల నుండి నియోజిత (Nominated) సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వడం.

(ఆ) ప్రభుత్వాధికారులవల్లగానీ, వారిని గౌరవించుటకుగానీ ఏర్పాటు చేయబడిన దర్బారులకునూ, సన్మానాలకు హాజరుకాక నిరాకరించడం;

(ఇ) ప్రభుత్వం వారి స్వాధీనంలో ఉన్నట్టి లేక వారి సహాయం పొందుతున్నట్టి పాఠశాలలనుండి, పిల్లలను క్రమక్రమంగా మాన్పించడం

(ఈ) లాయర్లూ, వాద ప్రతివాదులూ, బ్రిటీష్ న్యాయస్థానాలను క్రమక్రమంగా బహిష్కరించడం; వాటి స్థానంలో ప్రజల తగాదాలను పరిష్కరించేందుకు గ్రామ పంచాయితీలను స్థాపించడం;

(ఉ) మెసపటోమియాలో పనిచేయడానికి గుమాస్తాలుకానీ, సైనికులుకాని, పంపక పోవడం;

(ఊ) నూతన శాసనసభల ఎన్నికల్లో ఎవరునూ అభ్యర్థులుగా నిలబడకుండటం, నిలబడినవారు ఉప సంహరించుకొనడం; కాంగ్రెస్ తీర్మానంకు వ్యతిరేకంగా ఎవరైనా అభ్యర్థిగా నిలిచినప్పటికీ, ఓటర్లు ఆయనకు ఓట్లు ఇవ్వకుండడం;

(ఋ) విదేశీ వస్తువులను బహిష్కరించడం ---

ఈ కార్యక్రమాలను అములులో పెట్టవలసినదని ప్రజలకు సలహాఇస్తుంది.........

ఈ సహాయనిరాకరణోద్యమం స్వార్థ త్యాగం, స్వయం నిగ్రహంతో కూడుకొన్నది. ఈ రెండునూ లేనియెడల, ఏ జీవీ అభివృద్ధి చెందలేదు. భారతదేశంలోని ప్రతి పురుషునకు, ప్రతి మహిళకు, ప్రతి బాలునకు స్వార్థ త్యాగం, స్వయం నిగ్రహం కొరకు సహాయ నిరాకరణోద్యమ ప్రథమ దశలో శిక్షణ ఈయవలసి ఉన్నది. కాబట్టి, ఈ కాంగ్రెస్ ప్రజలందరకు విరివిగా స్వదేశీ వస్తువులనే ఉపయోగించవలెనని సలహా ఇస్తుంది. భారతదేశంలో భారతీయుల అధికారం క్రింద, భారతీయుల పెట్టుబడివల్ల నేడు నడుపబడుతూ ఉన్న బట్టల యంత్రాలయాలు, భారత జాతికి కావలసినంత బట్టను సరఫరా చేయలేక పోవుటచేతనూ, కొద్దికాలంలోనైననూ అవి సరఫరా చేయగలిగే స్థితికి రాగలవనే విశ్వాసం లేకపోవుట చేతనూ, ఎన్నడో నశించిన నూలు పరిశ్రమను ప్రతి గృహంలో

గాంధీజీ తీర్మానం నెగ్గడంతో, ఏకైక జాతీయ పార్టీగా చెలామణి అవుతున్న భారత జాతీయ కాంగ్రెస్‌పై ఆయనకు ఎదురులేని నాయకత్వం ఏర్పడింది.

## 14.4 నాగపూర్ కాంగ్రెస్

కాంగ్రెస్ నియమావళి ప్రకారం, ప్రత్యేక సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను అమలు జరపడానికి వాటిని సాధారణ సమావేశం ధృవీకరించవల్సి ఉన్నది. "దక్షిణ దేశపు మహా మేధావి" అయిన సేలం సి. విజయ రాఘవాచారి అధ్యక్షతన, ఈ సాధారణ సమావేశం, 1920 డిసెంబర్ 26 నుంచి 31 వరకూ, నాగపూర్‌లో జరిగింది. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమ తీర్మానాన్ని అడ్డగించడానికి కలకత్తా నుండి 250 మంది ప్రతినిధులు చిత్తరంజన్ దాస్ నాయకత్వాన వచ్చారు. ఈ సమావేశానికి ముందే, హిందీ భాషాప్రాంతాల్లో గాంధీజీ విస్తృతంగా పర్యటించాడు. నాగపూర్ సమావేశానికి ఆయన ముఖ్య అనుచరుడు జమునాలాల్ బజాజ్ ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. దీనికితోడు గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఇతర ప్రాంతాల నుండి గాంధీజీకి అనుకూలురయిన వారు, అధిక సంఖ్యలో ప్రతినిధులుగా నాగపూర్ వచ్చారు. గాంధీజీని వ్యతిరేకించడంవల్ల, ప్రయోజనం ఏమాత్రం ఉండదని, చిత్తరంజన్ దాస్‌కు అర్థమైపోయింది. కానీ, జిన్నా, కపర్డి, మాలవ్యాలు గాంధీజీ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, లేఖలు పంపించారు. గాంధీజీ, చిత్తరంజన్ దాస్ మధ్య ఒక అంగీకారం కుదిరింది. దశల వారీగా కాక, దేశం మొత్తంలో కాంగ్రెస్ తీర్మానం అమలు జరగాలనీ, తిలక్ స్వరాజ్య నిధికి కోటి రూపాయలు వసూలు చేయాలనీ, కాంగ్రెస్‌లో ఒక కోటి మంది సభ్యులను చేర్పించాలనీ, ఉద్యమంలో కార్మికులకు ప్రవేశం కలిగించే నిమిత్తం, కాంగ్రెస్ అనుబంధంగా కార్మిక సంస్థ ఒకదాన్ని ఏర్పర్చాలనీ దాస్ సూచించగా, గాంధీజీ వాటన్నింటిని ఆమోదించాడు. ఈ సవరణలతో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమ తీర్మానాన్ని, చిత్తరంజన్ దాస్ స్వయంగా ప్రతిపాదించాడు. పెద్ద మెజారిటీతో తీర్మానం నెగ్గింది. మహాసభ ఎన్నుకొన్న 350 మంది, అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో సభ్యులుగా ఉండాలనీ; వీరే విషయనిర్ణయ సభగా వ్యవహరించాలన్నీ, రోజువారి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు, పదిహేనుమందితో వర్కింగ్ కమిటి ఏర్పడాలనీ, జిల్లా, తాలూకా, గ్రామ స్థాయిలలో కాంగ్రెస్ శాఖలు ఏర్పడాలనీ నాగపూర్ మహాసభ తీర్మానించింది.

నాగపూర్ కాంగ్రెస్ మహాసభ తర్వాత, కాంగ్రెస్‌పై గాంధీజీ నాయకత్వం అప్రతిహతమైంది. అప్పటినుండి, గాంధీజీయే కాంగ్రెస్, కాంగ్రెసే గాంధీజీగా చెలామణి అయ్యింది.

నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలు, బ్రిటీష్ ప్రభుత్వంపై ప్రత్యక్ష చర్యకు దిగడానికి సమాయత్తమవ్వడం, జిన్నా, బిపిన్‌చంద్ర పాల్, అనిబిసెంట్‌లకు రుచించలేదు. అందువల్ల, వారు కాంగ్రెస్‌ను వదలి వెళ్ళారు. కానీ, ఆలీ సోదరులు (మహమ్మదాలీ, షౌకత్ ఆలీలకు అలీసోదరులని పేరు.) ఉలేమాలు వచ్చి, కాంగ్రెస్‌లో చేరడంతో ఆ ఖాళీ భర్తీ అయినట్లయింది. ఉలేమాలు తీవ్ర బ్రిటీష్ వ్యతిరేకతను ప్రదర్శించినా, వారి సహకారం, గాంధీజీకి అంతగా ఉపకరించలేదనే చెప్పాలి. ముస్లింలలో విద్యాధికులు, ఆంగ్ల విద్య నభ్యసించినవారు ఎక్కువ సంఖ్యలో, జిన్నా అనుచరులయ్యారు. 1930 తర్వాత, ముస్లిం లీగ్‌ను పటిష్టం చేయడంలో, వీరు పెద్ద పాత్ర నిర్వహించారు.

గాంధీజీ కొన్ని మార్పులు చేసి, తన కార్యక్రమానికి ప్రముఖ నాయకులైన సుభాస్‌చంద్ర బోస్, పండిట్ మోతిలాల్ నెహ్రూ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, విఠల్‌భాయి పటేల్, వల్లభాయి పటేల్, లాలాలజపత్ రాయ్, చక్రవర్తుల రాజగోపాలాచారి, రంగస్వామి అయ్యంగార్, మౌలానా

గాంధీజీ, మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, చిత్తరంజన్ దాస్, అలీ సోదరులు మొదలైన జాతీయ నాయకులు బెజవాడకు వస్తున్నారని తెలుసుకొన్న ఆంధ్రులు, అన్ని జిల్లాలనుండి తండోపతండాలుగా అక్కడకు చేరుకొన్నారు. కొండా వెంకటప్పయ్య, గొల్లపూడి సీతారామ శాస్త్రి గాంధీజీని బెజవాడకు వెంటపెట్టుకొని వచ్చారు. వేల సంఖ్యలో బెజవాడకు తరలివచ్చిన జనసందోహాన్ని అదుపులో పెట్టడం, పెద్ద సమస్యగా మారింది. కానీ, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య నాయకత్వంలోని రామదండు స్వచ్ఛంద సైనికులు సభకు సంబంధించిన ఏర్పాట్లన్నీ చక్కగా చేసి, అందరి ప్రశంసలనందుకొన్నారు. తిలక్ స్వరాజ్య నిధికి కోటిరూపాయలు వసూలు చేయాలనీ, కోటి మందిని కాంగ్రెస్‌లో సభ్యులుగా చేర్పించాలనీ, ఇరవై లక్షల రాట్నాలు దేశంలో పని చేయడం ప్రారంభించాలనీ బెజవాడ సమావేశం నిర్ణయించింది. ఈ నిర్ణయం, 1920 జూన్ 30 కల్లా అమలు జరిగేటట్లు, అన్ని చర్యలు తీసుకోవాలి.

అనుకొన్నట్లుగానే, కాంగ్రెస్ సభ్యుల సంఖ్య యాభై లక్షలకు మించింది. రాట్నాల సంఖ్య కూడా దాదాపు అనుకున్నట్లుగా పెరిగింది. తిలక్ స్వరాజ్య నిధికి అనుకొన్నదానికన్నా, 15 లక్షల రూపాయలు ఎక్కువ వసూలైంది.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బొంబాయిలో జూలై 28న సమావేశమై, సెప్టెంబర్ 30 కల్లా, విదేశవస్త్రాల బహిష్కరణోద్యమం పూర్తిగా అమలుజరిగేటట్లు చూడాలని నిర్ణయించింది. కల్లు, సారాయి దుకాణాలముందు పికెటింగ్ జరపాలని కూడా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిశ్చయించింది.

ఖద్దర్ ప్రచారం ముమ్మరంగా జరిగింది. కానీ, ఖద్దర్ ఉత్పత్తి మాత్రం ఆశించినంత జరగలేదు. మత్తు పానీయాల వాడకం బాగా పడిపోయింది. సారాయి దుకాణాల ముందు కాంగ్రెస్ వారు నిర్వహించిన పికెటింగ్ ఫలించకపోగా, దుష్ఫలితం కలిగించింది. కాంగ్రెస్ వారి ప్రచారాన్ని ఎదుర్కోడానికి ప్రభుత్వం, త్రాగుడుకు అనుకూల ప్రచారం లేవనెత్తింది. మంచి పానీయం తగు మోతాదులో సేవిస్తే, ఆరోగ్యం బాగుపడుతుందని ప్రభుత్వం ప్రకటించింది. చరిత్ర ప్రసిద్ధులైన అలెగ్జాండర్, జూలియస్ సీజర్, నెపోలియన్, గ్లాడ్‌స్టన్, టెన్నిసన్, బిస్మార్క్‌లాంటివారు తాగి తరించారని బీహార్-ఒరిస్సా ప్రభుత్వం కరపత్రాలు వెలువరించింది.

## 14.6 బహిష్కరణోద్యమం

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బొంబాయిలో సమావేశమైనప్పుడు, విదేశీ వస్త్రాలు బహిష్కరించమనీ, ఇళ్లల్లో ఉన్న విదేశీ వస్త్రాలను వీధుల్లో వేసి, నిప్పుపెట్టమని ప్రజలకు సలహా ఇచ్చింది. ఈ తీర్మానం మీద చర్చ కొంత తీవ్రస్థాయిలోనే జరిగింది. భారతీయుల్లో చాలామంది బీదవారని వారికి చాలినన్ని బట్టలులేవనీ, ఉన్న విదేశీ వస్త్రాల విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందనీ, వాటిని పరుశురామ ప్రీతి చేయడం సహేతుకమైంది, కాదనీ విఠల్‌భాయి పటేల్, కేల్కర్ వాదించారు. కానీ, గాంధీజీ ఈ విషయంలో తన పట్టు విడవలేదు.

కాంగ్రెస్ తీర్మానం తరవాత, బొంబాయిలో ప్రజలు విదేశ వస్త్రాలను వీధుల్లో పెద్ద గుట్టలుగా వేసి, అగ్నికి ఆహుతి చేశారు. కాంగ్రెస్ నాయకులు దేశంలోని ఇతర నగరాల్లోనూ పట్టణాలలోనూ ఇటువంటి కార్యక్రమాన్నే నిర్వహించారు.

BRAOU

పాఠశాలలనూ, కళాశాలలనూ బహిష్కరించమని కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు, గొప్ప ఆసక్తిని రేకెత్తించింది. 1920 డిసెంబర్ 20న, లాలా లజ్‌పత్‌రాయ్ అధ్యక్షతన నాగపూర్‌లో అఖిల భారత కళాశాల విద్యార్థుల సమావేశం, (All India College Students' Conference) జరిగింది. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న పాఠశాలలనూ, కళాశాలలనూ విద్యార్థులు బహిష్కరించే విషయంపై చర్చ, తీవ్ర స్థాయిలో జరిగింది. ప్రభుత్వమే నేరుగా నడుపుతున్నటువంటి, ప్రభుత్వ నిధులతో నడుస్తున్నటువంటి కళాశాలల విద్యార్థులు, "తక్షణమే బేషరతుగా" బహిష్కరించమని ఈ సమావేశం పిలుపునిచ్చింది. సాధారణ విద్యా ప్రణాళికతోబాటు, సాంకేతిక విద్యకుకూడా చోటు ఇస్తూ, విద్యా ప్రణాళికను రూపొందించమని, అటువంటి ప్రణాళిక ప్రాతిపదికగా జాతీయ కళాశాలలను స్థాపించమని కోరుతూ, ఈ సమావేశం మరో తీర్మానాన్ని ఆమోదించింది. తమ నిత్య జీవితంలోనూ, ఉత్తర ప్రత్యుత్తరాలలోనూ తమతమ మాతృభాషలనే వాడమని దేశంలోని తమ సహచరులను కోరుతూ, కళాశాలల విద్యార్థి సమావేశం ఇంకో తీర్మానం చేసింది.

ఇటువంటి సమావేశాలు, దేశంలో పలు ప్రాంతాల్లో జరిగాయి. వాటన్నింటిలో, నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలను, విద్యార్థులు హృదయపూర్వకంగా ఆమోదించారు. సహాయనిరాకరణోద్యమం పట్ల, విద్యార్థుల ఉత్సాహం వెల్లువికింది.

విద్యాలయాల బహిష్కరణోద్యమంలో దేశం మొత్తంలో బెంగాల్ రాష్ట్రం ముందు నిలిచింది. నీల్ రతన్ సర్కార్, అసుతోష్ ముఖర్జీలు దీనికి వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం చేసినప్పటికీ, ప్రయోజనం లేకపోయింది. జాతీయ భావాలతో విద్యార్థులు ఉగ్రరూతలూగారు. 1921 జనవరి 12న బ్రహ్మాండమైన ప్రదర్శనను విద్యార్థులు కలకత్తాలో లేవనెత్తారు. ప్రదర్శనానంతరం జరిగిన విద్యార్థి సభనుద్దేశించి, చిత్తరంజన్ దాస్, బిపిన్‌చంద్ర పాల్ ఉద్రేకపూరిత ప్రసంగాలు చేశారు. దీని ఫలితంగా, దాదాపు 30,000 మంది విద్యార్థులు కలకత్తా నగరంలో ప్రదర్శనలతోనూ, ఊరేగింపులతోనూ ఒక వారం రోజులపాటు విద్యాలయాలను స్తంభింపచేశారు. ఇటువంటి పరిస్థితి బెంగాల్‌లోని ఇతర పట్టణాలకు, నగరాలకు వ్యాపించింది.

విద్యాలయాల బహిష్కరణోద్యమంలో, బెంగాల్ తరవాత పంజాబ్‌ను చెప్పుకోవాలి. లాలాలజపత్ రాయ్ నాయకత్వాన, అనేకమంది విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. బొంబాయి, ఉత్తరప్రదేశ్, బీహార్, అస్సాంలలో కూడా విద్యాలయాల బహిష్కరణ ముమ్మరంగా జరిగింది. తరగతులకు ఏ విధంగానైనా వెళ్ళదల్చినవారిని అడ్డుకొనేందుకు, అసహాయ వాదులు (Non-Cooperators) కొత్త పద్ధతుల నవలంబించారు. విద్యాలయాల ద్వారాల వద్ద, తరగతుల ద్వారాల వద్ద, అసహాయవాదులు అడ్డంగా పడుకొనేవారు. వారిని తొక్కుకుంటూ మిగతావారు తరగతుల్లోకి వెళ్ళలేక పోయారు.

కానీ, విద్యార్థులు ప్రదర్శించిన ఈ ఉత్సాహం, ఎక్కువ కాలం మనలేక పోయింది. మొత్తం మీద, కొంతకాలానికే విద్యార్థులు అధిక సంఖ్యలో తరగతులకు హాజరవడం మొదలుపెట్టారు. కానీ, శాశ్వతంగా విద్యాలయాలను వదిలివేసిన విద్యార్థులు, వృత్తి విసర్జించిన లాయర్ల లాగా, మరో వ్యాపకం లేకుండా, స్వరాజ్య సాధనే ధ్యేయంగా పెట్టుకొని జాతీయోద్యమంలోకి దూకారు. దీనివల్ల, స్వాతంత్ర్య సముపార్జనకు విద్యార్థి శక్తి అనే కొత్త శక్తి చేకూరింది. స్వాతంత్ర్య సమరపు తదుపరి దశలలో విద్యార్థులు, ఇనుమడించిన ఉత్సాహంతో పాల్గొని, జాతీయ నాయకుల ప్రశంసలందుకొన్నారు.

BRAOU

సహాయ నిరాకరణోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో, వేల్స్ యువరాజు (Prince of Wales) దేశాన్ని సందర్శించడానికి వచ్చాడు. ఆ సందర్భంగా, యువరాజుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్మాన సభలను, కాంగ్రెస్ బహిష్కరించింది. ఇది, సహాయ నిరాకరణోద్యమంలో ప్రధాన సంఘటన. దాన్నిప్పుడు పరిశీలిద్దాం.

1919 సంస్కరణల ఫలితంగా ఏర్పడ్డ కేంద్ర, స్థానిక శాసన సభలను, జార్జ్ సార్వభౌముని కుమారుడు వేల్స్ యువరాజు ప్రారంభోత్సవం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, ఆయన బ్రిటీష్ సామ్రాజ్యంలోని ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఉన్నందువల్ల, బాగా అలసిపోయాడు. అందువల్ల, శాసనసభల ప్రారంభోత్సవ బాధ్యతను కనాట్ డ్యూక్ (Duke of Connaught) నిర్వహించాడు. లెజిస్లేటివ్ అసెంబ్లీ సెప్టెంబర్ సమావేశంలో, రాజప్రతినిధి ప్రసంగిస్తూ, వేల్స్ యువరాజు భారతదేశ పర్యటన నవంబర్‌లో జరుగుతుందని ప్రకటించాడు. సహాయ నిరాకరణోద్యమాన్ని పరోక్షంగా ఎదుర్కొనడానికి, భారతీయులను తికమక పెట్టడానికి ఈ పర్యటన ఏర్పాటు చేయడం జరిగిందని సర్వత్రా భావించారు. కానీ, రాజప్రతినిధి లార్డ్ రీడింగ్ (Lord Reading), ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాడు. వేల్స్ యువరాజును రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొనే ఉద్దేశం, ప్రభుత్వానికి లేనేలేదని అతడు ప్రకటించాడు.

రాజప్రతినిధి ఇచ్చిన సమాధానం, వివరణలతో కాంగ్రెస్ తృప్తిపడలేదు. 1921 జూలై 28న, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బొంబాయిలో సమావేశమై, వేల్స్ యువరాజు పర్యటనను బహిష్కరించమని ప్రజలకు పిలుపునిచ్చింది.

ముందుగా నిర్ణయించిన ప్రకారం, వేల్స్ యువరాజు నవంబర్ 17న బొంబాయిలో ఓడ దిగాడు. రాజప్రతినిధి, పెద్ద ఉద్యోగస్తులు, పెక్కు సంస్థానాల పాలకులు, పెద్ద పెద్ద వ్యాపారస్థులు, భూస్వాములు యువరాజుకు స్వాగతం పలికారు.

కానీ, బొంబాయి నగరంలో హర్తాళ్ భారీ ఎత్తులో జరిగింది. ప్రజలు గుంపులుగా, నగర వీధుల్లో తిరిగారు. బహిష్కరణోద్యమంలో భాగంగా ఏర్పాటైన సభలో, గాంధీజీ ఉపన్యసించాడు. విదేశీ వస్తువులను ఆనందోత్సాహాల మధ్య, ప్రజలు వీధుల్లో తగలేశారు.

మిల్లు కార్మికులు గుంపులు గుంపులుగా తిరుగుతూ, అనేక అరాచక చర్యలకు పాల్పడ్డారు. ఇతర ఆందోళనకారులతో మిల్లు కార్మికులు కలసిపోయేటప్పటికి గుంపు పెద్దదై, అదుపుతప్పి ప్రవర్తించడం మొదలుపెట్టింది. ట్రాములపై రాళ్ళు పడ్డాయి. ట్రాములలో ప్రయాణం చేస్తున్నవారిపై, ప్రదర్శనకారులు చేయి చేసుకోవడం జరిగింది. వేల్స్ రాకుమారుని గౌరవార్థం ఏర్పాటైన ఉత్సవంనుండి తిరిగివస్తున్నవారు, గుంపుల ఆగ్రహానికి ప్రత్యేకంగా గురయ్యారు. ఐరోపా వారి టోపీలను ప్రదర్శకులు నేలమీద విసిరి కొట్టారు. ట్రాముకార్లకు నిప్పుపెట్టడం జరిగింది. పార్సీ మహిళలపై ప్రదర్శకులు చేయి చేసుకొన్నారు. వారి చీరలను నడివీధుల్లో చించివేసిన సంఘటనలు కూడా ఉన్నాయి.

ఈ సంఘటనలతో ఆగ్రహించిన పార్సీలు, ఆంగ్లో-ఇండియన్‌లు ఖద్దర్ ధరించిన వారినందరిని కనిపించగానే తన్నడం మొదలు పెట్టారు. తుపాకులు, కత్తులు, కర్రలు చేతబూని, కనిపించిన కాంగ్రెస్ వాలంటీర్‌లందర్నీ చావబాదారు. పెద్దలుగా చెలామణి అవుతున్నవారు, ఈ దురాగతాలను ఆపడానికి ప్రయత్నించారు. కాని, వారి ప్రయత్నాలు ఫలించలేదు.

పోలీసు చర్యలన్నింటిని ఉపసంహరింపచేస్తామని, అందువల్ల, వేల్స్ రాకుమారుని రాక సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన బహిష్కరణ పిలుపును ఉపసంహరించుకోమని, గవర్నర్ రోనాల్డ్‌షే, చిత్తరంజన్ దాసుకు వర్తమానం పంపించాడు. బహిష్కరణ నిర్ణయం తీసుకొన్నది కాంగ్రెస్ సంస్థ, సంస్థతో చర్చించకుండా తానేమీ చేయలేనని దాస్ సమాధానం పంపించాడు. డిసెంబర్ 10న దాస్ స్వయంగా వాలంటీర్లకు నాయకత్వం వహించి, అరెస్ట్ అయ్యాడు. ప్రజల్లో భయాందోళనలు కలిగించడానికి, నగరంలోని చాలా ప్రాంతాల్లో, ప్రభుత్వం సైనిక పటాలాలను దింపింది.

ప్రభుత్వ అణచివేత విధానం, కేవలం బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాలేదు. గందరగోళం జరుగుతుందని అనుమానం వేసిన ప్రాంతాల్లో, ప్రభుత్వం ప్రతిచర్యలు తీసుకొంది. మోతీలాల్ నెహ్రూ, లాలాలజపతి రాయ్‌లను అరెస్టుచేసి, జైళ్ళకు పంపించింది. ప్రభుత్వ నిషేధపుటుత్తర్వులు ఉల్లంఘించిన వారందరు, జైళ్ళపాలయ్యారు. ఇదివరకెన్నడూ కనుపించని రాజకీయ ఉత్సాహం, ప్రతిచోటా కనుపించింది. రాజకీయ జాగృతితో, దేశం తొణకిసలాడింది. ఒక నెలలో, 25,000 మంది జైళ్ళ కెళ్ళారు. అరెస్ట్ అయిన వారిని ఉంచడానికి జైళ్ళలో ఖాళీలేనందువల్ల, ముప్ఫై మైళ్ళ దూరానికి తీసుకొని వెళ్ళి, అక్కడ వారిని పోలీసు వారు వదలి వచ్చారు. ప్రభుత్వం అరెస్ట్ చేసినవారి సంఖ్య, క్రింది విధంగా ఉన్నది:

| | |
|---|---|
| మద్రాస్ | 617 |
| బొంబాయి | 1041 |
| బెంగాల్ | 9163 |
| ఉత్తర్‌ప్రదేశ్ | 2772 |
| పంజాబ్ | 1374 |
| బీహార్-ఒరిస్సా | 414 |
| మధ్యప్రదేశ్ | 344 |
| అస్సాం | 721 |
| వాయవ్య సరిహద్దు రాష్ట్రం | 68 |
| కూర్గ్ | 12 |
| ఢిల్లీ | 18 |

పై వివరాలను బట్టి, బెంగాల్‌లో అరెస్ట్ అయిన వారి సంఖ్య, ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువగా ఉన్నదని తెలుస్తుంది. ఇటువంటి వాతావరణంలో, 1921 డిసెంబర్ చివరిలో అహ్మదాబాద్‌లో, కాంగ్రెస్ సాంవత్సరిక సమావేశం జరిగింది. గాంధీజీ తప్ప, మిగతా నాయకులందరూ, జైళ్ళలో ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన చిత్తరంజన్ దాస్, ఈ సమావేశానికి అధ్యక్షత వహించవల్సి ఉన్నది. కానీ, ఆయన ఆరునెలల శిక్ష అనుభవిస్తున్నందువల్ల, హకీం అజ్మల్‌ఖాన్, దాస్ స్థానంలో, అధ్యక్షత వహించాడు. సమధికోత్సాహంతో పోరాటం సాగించాలనీ, స్వరాజ్యమే తమ ధ్యేయమనీ,

చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ, లాలాలజపత్ రాయ్‌లు కూడా, ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గాంధీజీ నాయకుడుగా విఫలం చెందాడని, ఆయన నాయకత్వానికి రోజులు నిండాయని, మరి కొందరు భావించారు.

కానీ, వారందరికి అర్థంకాని విషయం ఒకటున్నది. ఏదేని ఉద్యమంలో, ప్రజల ఉత్సాహం ఎక్కువ కాలం మనజాలదు. పాలక పక్షం వారి దాడులను తట్టుకునే శక్తి, క్రమేణా తగ్గుతూ వస్తుంది. అటువంటప్పుడు, సరైన నాయకుడైనవాడు ప్రజలకు ఊపిరి పీల్చుకోడానికి అవకాశం ఇవ్వాలి. లేకపోయినట్లయితే, ఇటు ప్రజలలోనూ, అటు పాలకవర్గంలోనూ ఓర్పు నశించి, దేశం అనవసరంగా రక్తపాతంలో పడిపోతుంది. అరాచకవాదుల చేతుల్లో జాతీయోద్యమం పడనున్నట్లు గ్రహించిన అహింసావాది గాంధీజీ, సహాయ నిరాకరణోద్యమాన్ని ఆపివేశాడు.

సహాయ నిరాకరణోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో, ప్రభుత్వం గాంధీజీని అరెస్టు చేయలేక పోయింది. అరెస్టు చేసినందువల్ల కలిగే పరిణామాలు, ప్రభుత్వానికి బాగా తెలుసు. సహాయ నిరాకరణోద్యమం నిలిపివేసినందువల్ల, గాంధీజీ పట్ల వ్యక్తమైన నిరశనను ఆసరాగా తీసుకొని, ప్రభుత్వం ఆయనని అరెస్టు చేసింది. 1922 మార్చి 18న ఆయన్ని విచారించి, రాజద్రోహం నేరంపై ప్రభుత్వం ఆరు సంవత్సరాల శిక్ష విధించింది. ఈ విధంగా, సహాయ నిరాకరణోద్యమ మొదటి దశ అంతమైంది.

## 14.9 ఉద్యమ స్వరూపం

జుడిత్ యం. బ్రౌన్ (Judith M. Brown) అన్నట్లు, "భారత సమాజంలో అన్ని వర్గాలు పాల్గొనేటట్లుగా, గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని రూపొందించాడు. గాంధీజీ లక్ష్యం, సహాయ నిరాకరణోద్యమంలో, రౌలట్ చట్ట వ్యతిరేకోద్యమంలో కన్నా ఎక్కువగా, ప్రస్ఫుటించింది. తమ ప్రాంతీయ అవసరాలను రక్షించుకోడానికి లేదా మెరుగుపర్చుకోడానికి సత్యాగ్రహమనే ఆయుధాన్ని, ప్రజలకు ఆయన అందించాడు". సహాయ నిరాకరణోద్యమ స్థానిక రూపాల గురించి, డా. భోగరాజు పట్టాభి సీతారామయ్యకూడా ప్రస్తావించాడు. "1921 సంవత్సరంలో, అధికార వర్గం పట్ల ప్రతిఘటనా భావం సాంఘిక జీవనంలో గట్టిగా నాటుకొంది. దేశంలో వివిధ ప్రాంతాల ప్రజలు, తమ జీవన పరిస్థితులకు అనుగుణంగా, తాము ఎదుర్కొంటున్న స్థానిక జీవన సమస్యలకు అనుగుణంగా, సహాయ నిరాకరణోద్యమాన్ని ఆచరణలో పెట్టారు".

స్థానిక రూపాలు ధరించిన సహాయ నిరాకరణోద్యమం, అవిభక్త మద్రాస్ రాష్ట్రంలోని ఆనాటి గుంటూరు జిల్లాలో, శాసనోల్లంఘన రూపం సంతరించుకొంది. గుంటూరు జిల్లా శాసనోల్లంఘనం మూడు మహోద్యమాలుగా మారి, జిల్లాలో బ్రిటీష్ పాలనాయంత్రాంగపు పునాదులనే కదలించి వేసింది. అవి, (1) చీరాల - పేరాల మునిసిపాలిటి వ్యతిరేకోద్యమం, (2) పల్నాటి పుల్లరి సత్యాగ్రహం, (3) పన్నుల నిరాకరణోద్యమం. ఈ మూడు ఉద్యమాలు, భారత జాతీయోద్యమంలో ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. కాబట్టి, వాటిని క్లుప్తంగా చర్చించడం అవసరం.

### 14.9.1 చీరాల - పేరాల మునిసిపాలిటీ వ్యతిరేకోద్యమం

1919 నవంబర్‌లో మద్రాస్ ప్రభుత్వం చీరాల - పేరాలను మునిసిపాలిటీగానూ; జాండ్రపేట, పాత చీరాలను పంచాయితీగానూ ప్రకటిస్తూ, అధికార పత్రాన్ని జారీ చేసింది. 1914 నుంచి చీరాలను

గాంధీజీ సలహానుసరించి, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వాన ఉత్సాహభరితులైన ప్రజలు, తమ తాతలనాటి ఇళ్ళు, వాకిళ్లను వదిలి, రాంనగర్ అనే గ్రామాన్ని సమీపంలో నిర్మించుకొని అక్కడ పర్ణశాలలో నివసించడానికి ముందుకొచ్చారు. ఏప్రిల్ 25వ తేదీ రాత్రి డప్పుల చప్పుళ్ళతో, "మహాత్మా గాంధీకి జై" అనే నినాదంతో, పురుషులు, స్త్రీలు, ముదుసలులు, పిల్లలు చీరాలను ఖాళీ చేసి, రాంనగర్ తాటాకు పాకలకు తరలి వెళ్ళారు. సుశిక్షితులైన రామదండు స్వచ్ఛంద సేవకులు, ప్రజలకు అండగా నిలిచారు.

తాటాకు పాకల్లో, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. పంచాయితీ ఏర్పడి, న్యాయపాలన చక్కగా జరిగింది. ప్రభుత్వోద్యోగులపట్ల, సాంఘిక బహిష్కరణ పూర్తిగా అమలు జరిగింది.

రాంనగర్ ప్రత్యామ్నాయ ప్రభుత్వం గురించిన వార్తలు, దేశం మొత్తంలో వ్యాపించాయి. ఏ విధంగానైనా, ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి, ప్రభుత్వం నిర్ణయించింది. పోరంబోకులలో గుడిసెలు వేశారనే నెపం మీద, ప్రభుత్వం ప్రజలపై కేసులు బనాయించింది. అసహాయోద్యమానికి కంకణం కట్టు కొన్న చీరాల వాసుల ఆస్తులను, ప్రభుత్వం వేలానికి పెట్టింది. ప్రభుత్వం కలిగించిన కష్టాలేగాకుండా, వారికి ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదురయ్యాయి. చందాలు వసూలు చేసేందుకు గోపాలకృష్ణయ్య అనేక ప్రదేశాలు తిరిగాడు. ఉద్యమం విఫలం చేయటానికి గోపాలకృష్ణయ్య ఎక్కడికి వెళ్ళరాదని, ప్రభుత్వం శాసించింది. బరంపురంలో ఆంధ్ర మహాసభలు జరుగుతుండగా, గోపాలకృష్ణయ్య ప్రభుత్వ ఆజ్ఞలు దిక్కరించి, బరంపురం వెళ్ళి ఆంధ్ర మహాసభలో ప్రసంగించాడు. ఆజ్ఞలు ఉల్లంఘించినందుకు, ప్రభుత్వం ఆయనకు సంవత్సరం జైలు శిక్ష విధించింది.

అసలే ఆర్థిక ఇబ్బందులకు గురైన చీరాల వారికి, గోపాలకృష్ణయ్యను నిర్బంధించడం మరీ కృంగదీసింది. దానికితోడు, చౌరీచౌరా సంఘటన తర్వాత సహాయనిరాకరణోద్యమాన్ని గాంధీజీ ఆపి వేయడంతో చీరాలవారి ధైర్యం మరీ సన్నగిల్లింది. తాము 11 నెలల క్రితం వదలివచ్చిన ఇండ్లకు తిరిగివెళ్ళి, వారు మునిసిపాలిటీని ఆమోదించారు.

తామనుకొన్నది సాధించకపోయినా, ది హిందూ (The Hindu) ప్రత్యేక విలేఖరి డి.యస్ రావు అన్నట్లు, చీరాల వారు తమ అభీష్టానికి వ్యతిరేకంగా, పరాయి ప్రభుత్వం విధించిన మునిసిపాలిటీని పదకొండు నెలలపాటు, కొనసాగనీయకుండా చేశారు. డి. యస్. రావు ఇంకా ఈవిధంగా రాశాడు. "భారత జాతి తన దైన్యస్థితిని గుర్తించి, రాజకీయ నిద్రనుండి మేల్కొంటే, ఏమి చేయగలదో ఈ ఉద్యమం ద్వారా బ్రిటీష్ వారికి బాగా తెలియవచ్చింది. స్వరాజ్య సిద్ధి లక్ష్యంగా పెట్టుకొన్న భారతజాతికి, చీరాలవారి సాహసం, త్యాగనిరతి మార్గదర్శకాలయ్యాయి".

## 14.9.2 పల్నాటి అటవీ సత్యాగ్రహం

గుంటూరు జిల్లాలోని పలనాడు తాలుకాలో, అటవీ నిబంధనల నుల్లంఘించడం ద్వారా, సహాయ నిరాకరణోద్యమం ప్రకటితమైంది. పలనాడు ఆర్థికంగా బాగా వెనుకబడిన ప్రాంతం. నీటి వసరులు లేనందువల్ల, వ్యవసాయం అంతగా అభివృద్ధి చెంది ఉండలేదు. 1876 - 78 నాటి కరువులో, చాలామంది చనిపోయారు. 1920, 1921, 1922 లలో వరుసగా వర్షాభావం ఏర్పడినందువల్ల, ప్రజలు ఆకులు, చెట్ల బెరడు, అడవి దుంపలు తిని, పొట్టపోసుకొన్నారు. శ్రీనాథ మహాకవి అన్నట్లు

పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించాలని నిర్ణయించింది. జిల్లా కాంగ్రెస్ సమావేశానికి ముందే, జాతీయ స్థాయి నాయకుడైన కొండా వెంకటప్పయ్య మారుమూల గ్రామాల్లో సైతం పర్యటించి, పన్నుల నిరాకరణోద్యమం గురించి ప్రచారం చేశాడు. పన్నుల నిరాకరణోద్యమానికి, పెదనందిపాడు ఫిర్కా గ్రామోద్యోగుల రాజీనామాలు బాగా సహకరించాయి. గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటి నిర్ణయం, గ్రామోద్యోగుల రాజీనామాలు పన్నుల నిరాకరణోద్యమానికి ప్రధాన కారణాలని మద్రాస్ రెవెన్యూ బోర్డ్ సభ్యుడు (Member, Board of Revenue) యల్. టి. హారిస్ (L.T. Haris) అభిప్రాయపడ్డాడు.

1921 డిసెంబర్ 9న 'శాంతిసేన' అనే స్వచ్ఛంద సేవకుల దళం ఏర్పడింది. పన్నులు చెల్లించవద్దని, శాంతిసేన వాలంటీర్లు గ్రామస్థులను ప్రోత్సహించారు. వీటన్నింటిలో, గుంటూరు జిల్లా పన్నుల నిరాకరణోద్యమానికి రంగం సిద్ధమైంది.

పన్నులు కట్టడానికి నిరాకరించాలని గ్రామస్థులు నిర్ణయించేటప్పటికే, ప్రభుత్వం గ్రామాలలో సైన్యాన్ని దించింది. రైతుల చరచిరాస్తులను వేలం వేయించడానికి కూడా, ప్రభుత్వం సిద్ధపడింది. ధాన్యాన్ని, చివరకు ఇళ్లలో ఉపయోగించే పాత్రలను సైతం ప్రభుత్వం జప్తుచేసింది. అయినా, శాంతిసేన వాలంటీర్లు గ్రామస్థులు పన్నులు కట్టకుండా, అన్ని జాగ్రత్తలు తీసుకొన్నారు. ప్రభుత్వోద్యోగులమీద, సాంఘిక బహిష్కరణ పూర్తిగా అమలుజరిగింది.

అరెస్టులు, వారంట్‌లు, జప్తులు గ్రామస్థుల ధైర్యాన్ని చెదరగొట్టలేదు. కానీ, ఇటువంటి పరిస్థితుల్లో ఎంతవరకు శాంతియుతంగా ఉద్యమం కొనసాగించగలమా అనే అనుమానం, జిల్లా నాయకులకు కలిగింది. అందువల్ల, జనవరి 26న గుంటూరు పట్టణంలోని కొండా వెంకటప్పయ్య స్వగృహంలో జిల్లా కమిటీ సమావేశమై, పరిస్థితిని పరిశీలించి, తగిన సిఫారసులు చేయడానికి టంగుటూరి ప్రకాశం, కాశీనాధుని నాగేశ్వరరావు, దండు నారాయణరాజులతో ఒక ఉప సంఘాన్ని నియమించింది.

ఈ ఉప సంఘం, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు జిల్లాలో పర్యటించి, ఒక నివేదిక తయారు చేసింది. జిల్లాలో పరిస్థితి శాంతియుతంగా ఉన్నది. కానీ, గాంధీజీ బార్డోలీలో తలపెట్టిన సత్యాగ్రహం వరకు పన్నుల నిరాకరణోద్యమాన్ని ఆపేస్తే బాగుంటుందని, ఉప సంఘం అభిప్రాయపడింది. ఉప సంఘం సిఫారసులను పరిశీలించే నిమిత్తం, ఫిబ్రవరి 11న తిరిగి జిల్లా కాంగ్రెస్ కమిటి కొండా వెంకటప్పయ్య గృహంలో, సమావేశమైంది. చర్చ జరుగుతుండగా, ఎవరో వెంకటప్పయ్య చేతిలో ఒక చీటీని పెట్టారు. "శాసనోల్లంఘనాన్ని ఆంధ్రులు ఆపేస్తే సంతోషిస్తాను. ఆపివేయకపోతే ఏమీ అనుకోను కానీ, హింసాత్మక శక్తులను అదుపులో పెట్టాలి. ఇతర నిబంధనలను కూడా అమల్లో పెట్టాలి. -- యం. కె. గాంధి", అని ఆచీటీలో ఉన్నది. ఉపసంఘం సిఫారసులు, గాంధీజీ అభిప్రాయం దృష్ట్యా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ పన్నుల నిరాకరణోద్యమాన్ని ఆపివేయడానికి నిర్ణయించింది. 1922 జూలైకల్లా, జిల్లా అంతటా రైతులు పన్నులు కడుతున్నారని జిల్లా కలెక్టర్ మద్రాస్ ప్రభుత్వానికి తెలియపరచాడు.

ఏది ఏమైనా, 1921-22 ల మధ్య గుంటూరు జిల్లాలో జరిగిన సంఘటనలు, మరే ఇతర ప్రాంతాల్లో జరగలేదు. చీరాల - పేరాల మునిసిపాలటీ వ్యతిరేకోద్యమం; పల్నాటి పుల్లరి సత్యాగ్రహం, పెదనందిపాడు, దుద్దుకూరు, సంతనూతలపాడు పన్నుల నిరాకరణోద్యమం, దేశం మొత్తంలో పేరు తెచ్చుకొని, చరిత్ర కెక్కాయి. అందువల్లనే, గుంటూరు జిల్లాకు గాంధేయ సత్యాగ్రహానికి ప్రయోగ శాలగా వర్ణిస్తారు.

## 14.10 ఉద్యమం ఎంతవరకు సఫలం చెందింది?

1920-21 మధ్యకాలంలో జరిగిన సహాయ నిరాకరణోద్యమం ఎంతవరకు విజయవంతమైంది? అనే ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి సమాధానం ఎటూ చెప్పలేమని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. ఖిలాఫత్ విషయంలోగానీ, పంజాబ్ దురాగతాల విషయంలోగానీ, ప్రభుత్వం ఏమాత్రం దిగిరాలేదు. తాను ప్రతిజ్ఞ చేసినట్లు, "ఒక సంవత్సరంలో స్వరాజ్యం" గాంధీజీ సాధించలేకపోయాడు. శాసన సభల, న్యాయ స్థానాల, విద్యాలయాల బహిష్కరణ, అనుకొన్నంతగా జరగలేదు. విదేశీ వస్తువుల బహిష్కరణ, తాత్కాలికంగా అమలు జరిగింది. కొద్ది కాలానికే లాయర్లు న్యాయస్థానాలకు, విద్యార్థులు తమ విద్యాలయాలకు వెళ్లడం మొదలుపెట్టారు.

కాని, సహాయనిరాకరణోద్యమం పూర్తిగా వైఫల్యం చెందిందనడానికి వీలులేదు. ఉద్యమం ఆపివేసిన తర్వాత, మోతీలాల్ నెహ్రూ, చక్రవర్తుల రాజగోపాలచారి, యం. ఏ. అన్సారి, వి.జె. పటేల్, కస్తూరి రంగ అయ్యంగార్‌లతో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ శాసనోల్లంఘన విచారణ సంఘాన్ని, హకీం అజ్మల్‌ఖాన్ అధ్యక్షతన నియమించింది. వీరు, దేశంలో విస్తృతంగా పర్యటన చేసి, సాక్ష్యాలు స్వీకరించి, నివేదికను తయారు చేశారు. ఈ నివేదికలో, సహాయనిరాకరణోద్యమం సాధించిన విజయాలను ప్రస్తావించడం జరిగింది. ఈ ఉద్యమం వల్ల, (1) సామాన్య ప్రజానీకంలో రాజకీయ జాగృతి ఏర్పడి, తమ హక్కులేమిటో వారు గ్రహించారు. (2) బ్రిటీష్ పాలనా యంత్రాంగం పట్ల ప్రజల విశ్వాసం పూర్తిగా నశించింది, (3) తమ శక్తి సామర్థ్యాలతోనే, స్వరాజ్యం సాధించుకోగలమనే మనో భావం ప్రజలకు కల్గింది, (4) స్వాతంత్ర్యం కోసం పోరాడగలిగే ఏకైక సంస్థ, కాంగ్రెస్ అని అందరూ భావించారు, (5) ప్రభుత్వ అణచివేత విధానం ప్రజల స్వాతంత్ర్యాభిలాషను నీరు కార్చలేక పోయింది.

పై కారణాలవల్ల, సహాయనిరాకరణోద్యమం వైఫల్యం చెందిందనడానికి వీల్లేదు. 1920 నాటికి ముందు, ఉద్యమం కేవలం విద్యాధికులకు మాత్రమే పరిమితమై ఉన్నది. కానీ, 1920-'21 మధ్య కాలంలో ఆ తర్వాత అది, ప్రజా ఉద్యమంగా మారింది. దీన్ని, సహాయనిరాకరణోద్యమ ప్రథమ విజయంగా చెప్పవచ్చు. 1888 లో అప్పటి రాజప్రతినిధి లార్డ్ డఫ్రిన్ కాంగ్రెస్‌ను "సూక్ష్మదర్శినిలో చూస్తేగానీ కనపడని మైనారిటీ" అని వర్ణించాడు. కానీ, 1920 తర్వాత, కాంగ్రెస్ వ్యతిరేకులుకూడా అటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేక పోయారు. "బీద, మూగ జీవులుగా చెలామణి అవుతున్న లక్షలాది భారతీయులు" ఒక పద్ధతితో జాతీయోద్యమాన్ని నడిపించగలరని, ప్రదర్శితమైంది.

అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం విజయవంతం కావడానికి, ఏడు సంవత్సరాలు పట్టింది. ఆస్ట్రియా పాలన నుండి విముక్తి సంపాదించి, దేశ ఏకీకరణ సాధించడానికి (1820 నుండి 1870) ఇటలీకి యాభై సంవత్సరాలు పట్టింది. వీటిని బట్టి చూస్తే "సూర్యుడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం"పై భారత జాతీయవాదులు ఈ కొద్ది కాలంలో సాధించింది, అధికంగానే ఉన్నదని చెప్పాలి.

మోప్లాల తిరుగుబాటువల్ల ఏర్పడ్డ మనస్పర్థ మినహాయిస్తే, మొత్తంమీద, ఈ ఉద్యమంలో హిందూ-ముస్లిం సఖ్యత ప్రతి చోటా వెల్లి విరిసింది. ఈ ఉద్యమంలో, అధిక సంఖ్యలో జైలు పాలైనవారు ముస్లింలు. ఉద్యమం ముమ్మరంగా జరుగుతున్న కాలంలో, గాంధీజీ, ఇతర కాంగ్రెస్ నాయకులు మసీదులకెళ్ళి, ముస్లింల నుద్దేశించి ప్రసంగించారు. తర్వాతి కాలంలో, రాజకీయాలలో మతం చోటుచేసుకొని, అది దేశవిభజనకు దారితీసింది. 1922 ఫిబ్రవరి 12న ఉద్యమం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. పోరాటం ఆగిందే కానీ, యుద్ధం ఆగలేదు.

BRAOU

## 14.13 ఉపయుక్త గ్రంథాలు


1. Andrews and Mookerjee : The Rise and Growth of Congress
2. Barakatullah Mohammad : The Khilafat
3. Bose, Nirmal Kumar & Patwardhan, P.H. : Gandhi in Indian Politics
4. Bose, Subhas Chandra : The Indian Struggle, 1920-42
5. Brown, Judith M. : Gandhi's Rise to Power, Indian Politics, 1915-1922
6. Chandra, Bipin, Tripathi, Amales & De, Barun : Freedom Struggle
7. Gallaghar, John; Johnson, Gordon; Seal, Anil : Locality, Province and Nation
8. Nehru, Jawaharlal : An Autobiography
9. Pattabhi Sitaramayya, B : History of the Indian National Congress
10. Seshagirirao, B : History of Freedom Movement in Guntur District, 1921-47
11. శేషగిరిరావు, భద్రిరాజు : ఆంధ్రలో సహాయనిరాకరణోద్యమం


BRAOU

15.10 సంగ్రహంగా

15.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

15.12 ఉపయుక్త గ్రంథాలు

## 15.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడంవల్ల మీరు,

- గాంధీజీ సామాజిక దర్శనం (Social Philosophy) లో అహింస, సత్యానికి ఉన్న విశిష్ట స్థానాన్ని పేర్కొనగలగాలి.
- గాంధీజీ నిర్మాణ కార్యక్రమానికి ఇచ్చిన ప్రాధాన్యతను చర్చించగలగాలి.
- వర్గపోరాటం కన్నా, వర్గ సహకారం మంచి ఫలితాలను ఇస్తుందనే గాంధీజీ విశ్వాసాన్ని విశదీకరించ గలగాలి.
- గాంధీజీ ఆశించిన సమాజంలో అన్ని వర్గాలవారు, తాడితులు, పీడితులు ఏవిధంగా సుఖసంతోషాలతో జీవించవచ్చో వివరించగలగాలి.

## 15.1 పరిచయం

BRAOU

స్వరాజ్య సాధనకు గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం చేపట్టాడు. అది బహిష్కరణోద్యమం, నిర్మాణ కార్యక్రమం అనే రెండు పాయలుగా ప్రవహించిందని వెనుకటి అధ్యాయంలో తెలుసుకొన్నాం. ఆయన నిర్మాణ కార్యక్రమం గురించి, ఇప్పుడు విపులంగా విశ్లేషించుకొందాం. చౌరీచౌరా సంఘటనా నంతరం సహాయ నిరాకరణోద్యమాన్ని ఆపివేసిన తర్వాత, స్వాతంత్ర్యం కోసం ఆయన జరిపిన ఇతర పోరాటాల కాలంలోనూ, గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని గురించి విస్మరించలేదు సరిగదా, స్వరాజ్య సాధనకన్నా, తాను నిర్మాణ కార్యక్రమానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నానని ప్రకటించిన సంఘటనలు కూడా ఉన్నాయి. నిర్మాణ కార్యక్రమంలో, సంఘ సంస్కరణ అంతర్భాగం. సామాజిక విప్లవం సంభవించందే, రాజకీయ విప్లవం సంభవించదనేది చరిత్ర చాటే సత్యం. అందువల్లనే, భారతదేశంలో రాజకీయ జాగృతికి కారణాలు పరిశీలించే ముందు, సంఘసంస్కర్తల గురించి ప్రస్తావించుకోవడం జరుగుతుంది. కాబట్టి, భారత స్వాతంత్ర్య పోరాటంలో, గాంధీజీ నిర్మాణ కార్యక్రమం, అత్యంత ప్రాముఖ్యత సంతరించుకొంది.

## 15.2 గాంధీజీ సామాజిక దర్శనం

గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని తెలుసుకొనే ముందు, ఆయన అనుసరించిన సామాజిక దర్శనం గురించి తెలుసుకోవడం అవసరం.

ఏ వ్యక్తికి కూడా తాను శక్తిహీనుడననే భావం ఏర్పడకూడదు. కొందరు వ్యక్తులు, వారెవరైనా; లేదా, వారు సమాజంలో శక్తి హీనులమని భావిస్తూ, సమాజ కార్యక్రమాలనుండి, సమాజపు అనుభవాల నుండి దూరంగా ఉంటే, అటువంటి సమాజం ఆరోగ్యవంతమైంది కాదని గాంధీజీ భావన.

విశ్లేషించి, గాంధీజీ సత్యసాధన శత్రువునైనా, బాధకు గురిచేయకూడదనే నిర్ణయానికి వచ్చాడు. అందువల్ల, తాలిమి అవసరమని ఆయన నిర్దేశించాడు. తనను తాను బాధకు గురిచేసుకోవడమే, ఆయన తాలిమికిచ్చిన నిర్వచనం. తనను తాను బాధ పెట్టుకోవడం ద్వారా, అంటే ప్రేమ ద్వారా, సత్యాన్ని నిలబెట్టుకోవాలి. ఈ తాత్విక చింతనను ఒక రాజకీయాలకే గాక, ఆర్థిక పునర్నిర్మాణానికి సైతం గాంధీజీ వర్తింపచేశాడు. అందువల్ల, భూస్వాములు-రైతులు, పారిశ్రామిక వేత్తలు - కార్మికులు, తమ తమ ఆలోచనా విధానాల్లోనూ, పరస్పర సంబంధాల్లోనూ, విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ఒకరు మరొకరి శ్రేయస్సుకు, కృషిచేయమని ఆయన సూచించాడు.

సత్యం, అహింసలు గాంధీజీకి చేరుకోలేని గమ్యాలు కావు; ఎండమావులూ కావు; ఎవరో ఋషులు ఆశ్రమాల్లో అనుసరించే సూత్రాలూ కావు. అవి, నిత్య జీవితంలో అందరూ అనుసరించాల్సిన ధర్మాలు. ఒకటి బోధించి, ఆచరణలో మరొకటి అనుసరిస్తే, అది అసత్యమే అవుతుంది. తాను బోధించిన ఆదర్శాలను నిత్య జీవితంలో పూర్తిగా ఆచరణలో పెట్టడానికి, తీవ్రంగా గాంధీజీ కృషి చేశాడు. అందువల్లనే, ఆయన "ఆచరణశీలి అయిన ఆదర్శవాదిగా" పేరు తెచ్చుకొన్నాడు.

మంచి నీతి సూత్రాలు ఏ విధంగా మంచి ఆర్థిక సూత్రాలు కూడా అయిఉంటాయో, అదే విధంగా, మంచి ఆర్థిక సూత్రాలు మంచి నీతి సూత్రాలై ఉంటాయని గాంధీజీ భావన. నిత్య సత్యాన్వేషణ మానవ నైజాన్ని పూర్తిగా అర్థం చేసుకోడానికి ఆయనకు బాగా తోడ్పడింది. మానవ సహజ సామర్థ్యాలు, చివరికి వారివారి బలహీనతలనుకూడా, తన సత్యాన్వేషణలో తెలుసుకోవడం వల్ల, గాంధీజీ మామూలు మనుషులను సైతం మహనీయులుగా మల్చగలిగాడు. అన్ని రకాల ప్రతిభా వంతులనూ, మేధావులనూ తనవైపుకు తిప్పుకొని, వారి సహకారంతో స్వరాజ్య సంపాదనకు, సమాజ పునర్నిర్మాణానికి పూనుకోవడం, ఆయనకే చెల్లుపడింది.

గాంధీజీ సన్నిహితుల్లో జవహర్‌లాల్ వంటి మేధా సంపన్నులు; మోతీలాల్ నెహ్రూ వంటి రాజనీతిజ్ఞులు, రాజకీయ దురంధరులు; డా. రాజేంద్రప్రసాద్ వంటి జీవకారుణ్యవాదులు; సేఠ్ జమన్‌లాల్ బజాజ్ వంటి పెట్టుబడిదారులు; రాజగోపాలాచారి వంటి సూక్ష్మబుద్ధిగల న్యాయవాదులు; మౌలానా ఆజాద్ వంటి పండితులు; వల్లభాయి పటేల్ వంటి ఉక్కు మనుషులు ఉన్నారు. ఒకానొక సందర్భంలో గాంధీజీ తనను తాను, "ఆచరణశీలి అయిన ఆదర్శవాది" గా వర్ణించుకొన్నాడు. ఈ ఆచరణశీలైన ఆదర్శవాదిపై వారందరి ప్రతిభా సామర్థ్యాలతో, "నిర్మాణ కార్యక్రమం" గా పేరొందిన కృషి ద్వారా, భారత సమాజాన్ని పునర్నించడానికి అనేక ప్రయత్నాలు చేశాడు.

ఇటువంటి సామాజిక దర్శనం, నైతిక విలువలతో పరిణతి చెందిన గాంధీజీ నిర్మాణ కార్యక్రమం అనేక రంగాల్లో ప్రస్ఫుటించింది. వాటన్నింటిని ఇక్కడ విశ్లేషించడం అసాధ్యమైంది కనక, వాటిలో ముఖ్యమైన వాటినే, ఇక్కడ ప్రస్తావించుకొందాం.

## 15.3 అస్పృశ్యతా నివారణ

రాజకీయ స్వాతంత్ర్యంకంటే ముందుగా, ఆర్థిక స్వాతంత్ర్యం భారతదేశం సాధించాల్సి ఉందని గాంధీజీ భావించాడు. ఆయన ఉద్దేశించిన పూర్ణ స్వరాజ్యంలో రాజకీయ సార్వభౌమాధికారం కన్నా, ఆర్థిక సార్వభౌమాధికారానికి పెద్ద పీట వేయడం జరిగింది. ఒక సందర్భంలో, గాంధీజీ ఈ విధంగా అన్నాడు. "భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించడంతో తృప్తిపడి ఊరుకొంటే, నాకు

చడానికి సహకరించమని, అఖిల భారత హిందూ మహాసభను 1923 మే లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అభ్యర్థించింది. ఈ తీర్మాన ప్రభావం హిందూ మహాసభ మీద పడింది. అస్పృశ్యతను తొలగించవల్సిందిగా హిందూ మహాసభ వేదిక నుండి, 1923 ఆగస్టులో మదన్‌మోహన్ మాలవ్యా ఉత్తేజకరమైన ఉపన్యాసమిచ్చాడు.

## 15.3.1 వైకోం సత్యాగ్రహం

హరిజనుల పరిస్థితి కేరళలో మరీ దిగజారిపోయి ఉన్నదని తెలుసుకొన్నాం. పందొమ్మిదో శతాబ్దం చివరి నుండి హరిజనులపై అగ్రకులాలవారు సాగిస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, శ్రీ నారాయణ గురు, యన్. కుమారన్ ఆసన్, టి.కె. మాధవన్ పోరాటం సాగించారు. కాకినాడ మహాసభ అనంతరం, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఈ విషయాన్ని అత్యవసరమైందిగా భావించి, దాన్ని తొలగించడానికి ప్రత్యక్ష చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించాలని, హరిజనుల విద్యావ్యాసాంగాలకు, సామాజిక న్యాయానికి పాటుపడాలని కేరళ కాంగ్రెస్ నిర్ణయించింది. హిందూ దేవాలయాలనూ, బహిరంగ స్థలాలనూ, రహదారులనూ హరిజనులకు తెరిచేటందుకు అన్ని చర్యలు తీసుకోవాలనికూడా కేరళ కాంగ్రెస్ నిర్ణయించింది.

దీనికి మొదట తిరువాన్కూర్‌లోని వైకోం (Vaikom) అనే గ్రామంలో అంకురార్పణ జరిగింది. వైకోంలో పెద్ద దేవాలయం ఉన్నది. ఆలయం చుట్టూ ప్రాకారాలు, ప్రాకారాల ప్రక్క వీధులు ఉన్నాయి. ఈ వీధులను తక్కువ కులాలకు చెందిన ఎజవలుగానీ, పులయలుగానీ ఉపయోగించడానికి వీలులేదు. గాంధీజీ అందించిన సత్యాగ్రహమనే ఆయుధాన్ని ప్రయోగించి, అస్పృశ్యతను తొలగించాలని కేరళ కాంగ్రెస్ నిర్ణయించింది. 1924 మార్చి 30న హరిజనుల, అగ్రకులాల వారితో కూడిన ఊరేగింపు జరిపి, ఆలయం చుట్టూ ఉన్న వీధులు అందరికి ఉపయోగపడేటట్లు చూడాలని కేరళ కాంగ్రెస్ నిశ్చయించింది. ఈ సత్యాగ్రహం గురించిన వార్త, సర్వత్రా వ్యాపించింది. సత్యాగ్రహానికి అందరి సహాయ సహకారాలు సంపాదించడానికి, తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. నాయర్ సేవా సంఘం, నాయర్ సమాజం, కేరళ హిందూ మహాసభ సత్యాగ్రహాన్ని సమర్థించాయి. కేరళలో నంబూద్రి బ్రాహ్మణులను అగ్రవర్ణంవారిగా భావించడం కద్దు. వారుకూడా ఆలయాన్ని హరిజనులకు తెరవాలని ప్రకటించారు. కానీ, ఈ సత్యాగ్రహానికి ప్రభుత్వం నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురైంది. దేవాలయం వీధుల్లో అడ్డంకులు పెట్టి, సత్యాగ్రహాన్ని అడ్డుకోవాలని అటు ప్రభుత్వం, ఇటు దేవాలయాధికారులు నిర్ణయించారు. సత్యాగ్రహ నాయకుల మీద నిషేధాజ్ఞలను విధించడం జరిగింది. 1924 మార్చి 30న ముందుగా అనుకొన్నట్లుగా, సత్యాగ్రహ శిబిరం నుంచి కె.పి. కేశవ మీనన్ నాయకత్వాన, ఒక సత్యాగ్రహ దళం బయలుదేరింది. దానిలో, హరిజనులతోబాటు అగ్రవర్ణాలవారుకూడా ఉన్నారు. కేశవ మీనన్ నాయకత్వంలోని దళాన్ని, ఆ తర్వాత సత్యాగ్రహం చేసిన దళాలను ప్రభుత్వం నిషేధించి, సత్యాగ్రహుల మీద శిక్షలు విధించడం జరిగింది. వైకోం సత్యాగ్రహం, దేశం మొత్తంలో ఉత్కంఠ, రేకెత్తించింది. దేశంలోని ఇతర ప్రాంతాలనుండి వాలంటీర్లు వైకోం చేరుకోవడం మొదలు పెట్టారు. పంజాబ్ నుండి అకాలీలు, వచ్చారు. తర్వాతి కాలంలో 'పెరియార్' గా పేరుతెచ్చుకొన్న ఇ.వి. రామస్వామి నాయకర్, ఒక సత్యాగ్రహ దళానికి నాయకత్వం వహించి, అరెస్టయ్యాడు.

వైకోం సత్యాగ్రహులు సనాతనుల ఆగ్రహానికి గురయ్యారు. సనాతనులు వైకోంలో సమావేశమై సత్యాగ్రహులను, కాంగ్రెస్ వారిని, వారి అనుచరులను, సాంఘిక బహిష్కరణకు గురి చేయాలని నిర్ణయించారు. సత్యాగ్రహాన్ని ప్రోత్సహించినవారిని లాయర్‌లుగానూ, ఉపాధ్యాయులుగానూ నియోగించుకోకూడదని, వారికి ఓటు కూడా వేయకూడదని నిశ్చయించుకొన్నారు.

BRAOU

1932 సెప్టెంబర్ 21న కేలప్పన్ దేవాలయంలో హరిజనులకు ప్రవేశం కలిగించేంతవరకూ ఆహారం ముట్టనని నిరాహార దీక్ష ప్రారంభించాడు దీనితో, సత్యాగ్రహానికి కొత్త శక్తి వచ్చినట్లయింది. దేశంలో, మళ్లీ గురవాయూర్ సత్యాగ్రహం గురించి సంచలనం ప్రారంభమైంది. సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరిపి, వేలాది మంది సత్యాగ్రహంపట్ల సానుభూతి ప్రకటించారు. దేవాలయంలోకి హరిజనుల ప్రవేశానికి అనుమతిచ్చి, కేలప్పన్ ప్రాణం కాపాడమని ఆలయ ధర్మకర్త కాలికట్ జామరిన్‌కు దేశం నలుమూలలనుంచి విజ్ఞప్తులందాయి. తానే స్వయంగా వచ్చి, నిరాహార దీక్ష చేస్తామని, అప్పటి వరకూ నిరాహార దీక్ష మానమని కేలప్పన్‌ను గాంధీజీ కోరాడు. దానితో, 1932 అక్టోబర్ 2న కేలప్పన్ నిరాహార దీక్ష విరమించాడు కానీ, సత్యాగ్రహం కొనసాగింది. ఎ.కె. గోపాలన్ కాలినడకన కేరళలో పర్యటించి, గురవాయూర్ దేవాలయ విషయం చురుగ్గా ప్రచారం చేశాడు. ఆయన మొత్తం 1000 మైళ్లు నడిచి, 500 సభల్లో ఉపన్యసించాడు. ఈ సంఘటనలన్నింటివల్లా, దేవాలయంలోకి హరిజనులకు ప్రవేశానుమతి లభించకపోయినా, అస్పృశ్యతకు వ్యతిరేకంగా ప్రజల్లో సాంఘిక జాగృతి ఇనుమడించింది.

చివరకు, గత్యంతరం లేక తిరువాన్కూర్ మహారాజు, కులప్రసక్తి లేకుండా ప్రభుత్వాధీనంలో ఉన్న దేవాలయాల్లోకి ఎవరైనా ప్రవేశించవచ్చని, 1936 నవంబర్‌లో ఒక అధికార ప్రకటన చేశాడు.

### 15.3.3 కమ్యూనల్ అవార్డ్ : గాంధీజీ

అల్ప సంఖ్యాకుల ప్రయోజనాలను కాపాడే నిమిత్తం, రాజ్యాంగ శాసనం చేస్తామని బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించింది. దాని మేరకు, బ్రిటీష్ ప్రధాన మంత్రి రామ్సే మాక్డోనాల్డ్ 1932 ఆగస్ట్ 10న, 'కమ్యూనల్ అవార్డ్' (Communal Award) ను ప్రకటించాడు. దీనివల్ల, హరిజనులుగూడా ప్రత్యేకంగా గుర్తించబడి, వారికి రాష్ట్ర శాసనసభల్లోనూ, కొన్ని స్థానాలు కేటాయించబడ్డాయి. ఆ స్థానాలకు ఎన్నుకోవలసిన ప్రతినిధులను, ప్రత్యేక నియోజకవర్గాల ద్వారా, అస్పృశ్యులుగా ఎంచబడేవారు ఎన్నుకోవలసి ఉన్నది. అస్పృశ్యులు హిందువులనీ, తతిమ్మా హిందువుల నుండి వారిని వేరుచేసి, హిందూ సమాజంలో రాజకీయ చీలిక కలిగించి, దాన్ని బలహీనపర్చడం, వాంఛనీయం కాదని, గాంధీజీ భావించాడు. "మా రిజిస్టర్‌లలోనూ, మా జనాభాలెక్కల్లోనూ అస్పృశ్యులను ప్రత్యేక వర్గంగా చూపించడం మాకు ఎంతమాత్రం ఇష్టంగా లేదు. .......... అస్పృశ్యులు శాశ్వతంగా ఇటువంటి వైఖరివల్ల అస్పృశ్యులుగానే మిగిలిపోతారు. ఇది కొనసాగవలసిందేనా?" అని గాంధీజీ ప్రశ్నించాడు. హరిజనులకు సంబంధించిన కమ్యూనల్ అవార్డ్ భాగాన్ని మార్చని పక్షంలో, ఉపవాస దీక్ష ప్రారంభిస్తానని ఆయన హెచ్చరించాడు. 1932 సెప్టెంబర్ 20 నుండి, పూనాలోని యరవాడ జైలులో, గాంధీజీ నిరాహార దీక్ష ప్రారంభించాడు. ఇది, ఆయన మరణానికి దారితీయవచ్చనే భయంతో, మదన్ మోహన్ మాలవ్యా పూనాలో ఒక సమావేశం ఏర్పాటు చేశాడు. దానిలో, డా. అంబేద్కర్‌తోసహా ఇతర నాయకులు పాల్గొన్నారు. చర్చల ఫలితంగా, రాజీ కుదిరింది. దానికి, పూనా ఒడంబడిక (Poona Pact) అని పేరు వచ్చింది.

పూనా ఒడంబడికలో, రెండు ప్రధానాంశాలు ఉన్నాయి. అవి: (1) రాష్ట్ర శాసనసభల్లో, హరిజనులకు కేటాయించిన స్థానాల సంఖ్య, 71 నుండి 148 కి పెంచడం జరిగింది; (2) హరిజనులను రెండు స్థాయిలలో ఎన్నుకోవాలి; మొదటి స్థాయిలో, హరిజనులను మాత్రమే వారికి కేటాయించబడిన స్థానానికి, నల్గురిని ఎన్నుకోవాలి; రెండో స్థాయిలో, ఈ నలుగురిలో ఒకరిని హరిజనులను తక్కిన హిందువులు కలసి, సంయుక్త నియోజక వర్గాలనుండి ఎన్నుకోవాలి. ఈ ఒడంబడికతో తృప్తిపడ్డ గాంధీజీ, సెప్టెంబర్ 20న ఉపవాస దీక్షను విరమించాడు.

BRAOU

కానీ ఆచరణలో కులతత్వం, కొన్ని రూపాల్లో అస్పృశ్యత, స్వతంత్ర్య భారతంలో ఇంకా కొనసాగడం హిందూమతానికే మచ్చ.

## 15.4 మహిళాభ్యుదయం

గాంధీజీ మహిళాభ్యుదయం కోసం కృషి చేశాడు. సాంప్రదాయం పేరుతో, మతం పేరుతో, స్త్రీలకు జరుగుతూ వచ్చిన అన్యాయాలను, గాంధీజీ తీవ్రంగా ఖండించాడు. స్త్రీలో ప్రేమమూర్తిని, ఆత్మశక్తిని ఆయన చూశాడు. స్త్రీలకు పురుషులతో సమానమైన గౌరవం, సమాజంలో ఉండాలని ఆయన నొక్కి చెప్తూ, ఈ విధంగా అన్నాడు. "ఇరువురిలో గల ఆత్మలకు వ్యత్యాసం లేదు. ఇరువురి జీవనంలో కూడా తేడా లేదు. వారి భావాల తీరులో వేర్పాటు లేదు. ఇరువురు అవినాభావ సంబంధితులు. ఒకరు మరొకరి సహకారం లేనిదే జీవించలేరు. స్త్రీ, పురుషునికి సహచారి. అతడిలో గల మానసిక శక్తులు ఆమెకూ ఉన్నాయి; పురుషుని కార్యక్రమాల్లో ప్రతి సూక్ష్మాంశంలోనూ, ప్రతి నిముషం, పాల్గొనే హక్కు స్త్రీకి ఉంది. అతనితో సమానమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకై పోరాడే హక్కు అమెకూ ఉంది".

స్వాతంత్రోద్యమంలో మహిళలు పాల్గొనేటట్లుగా, గాంధీజీ ప్రోత్సహిస్తూ వచ్చాడు. స్వరాజ్య నిధికి విరాళాలు వసూలు చేయడంలోనూ; రాట్నం వడకడం, నూలు తీయడం లాంటి స్వదేశీ ఉద్యమంలోనూ; మత్తు పానీయాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలోనూ; త్రివిధ బహిష్కారోద్యమంలోనూ ఆయన స్త్రీలకు పెద్ద బాధ్యతనే అప్పగించాడు. 1925 లో కాన్పూర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభకు సరోజిని నాయుడు ఎన్నికకావడం వల్ల, గాంధీజీ నాయకత్వంలోని కాంగ్రెస్ మహిళలకు ఎంత ప్రాముఖ్యం ఇచ్చిందో తెలుస్తుంది. సహాయనిరాకరణోద్యమ కాలంలో, "గృహాల ఇరుకు గోడల" నుండి మహిళలు బయటపడి, స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉన్నవ లక్ష్మీబాయమ్మ, పొణకా కనకమ్మ, ఒరుగంటి మహాలక్ష్మమ్మ, వేదాంతం కమలాదేవి, గుమ్మెడిదల దుర్గాబాయి స్వాతంత్రోద్యమంలో ఆంధ్రజిల్లాలలో ప్రముఖంగా పాల్గొన్న మహిళలు.

స్త్రీ ప్రాతివ్రత్యానికి రక్షక కవచంగా చెలామణి అవుతూవచ్చిన పర్దా పద్ధతిని, గాంధీజీ ఖండించాడు. "పాతివ్రత్యమనేది ఉష్ణ గృహంలో పెంచే పూలమొక్క గాదు. పర్దా అనే జైలు గోడ పాతివ్రత్యాన్ని కాపాడలేదు. ...... పురుషులు పురుషులుగా బ్రతకాలంటే, తమ స్త్రీలు తమను విశ్వసించాలని కోరినట్లే, తాము వారినీ విశ్వసించాలి. ఒక కాలో చెయ్యో లేక పూర్తిగా ఏక పాక్షికంగానో, పక్షపాత వ్యాధిగ్రస్తులైనట్లు జీవించాలా మనం? ....... నీతికి మూలం మన హృదయ నైర్మల్యంలో ఉంది........"

స్త్రీలందరూ తమ న్యూనతా భావాన్ని పూర్తిగా తొలగించుకొని, సాంఘిక శృంఖలాలనుండి విముక్తులు కావాలని, జాతీయ స్వాతంత్ర్య సమరంలో వారు నిర్వహించాల్సిన పాత్ర, ప్రముఖమైందని గాంధీజీ బోధించారు. నైతిక బలంలో పురుషుల కంటే స్త్రీలు మెరుగని గాంధీజీ నిశ్చితాభిప్రాయం. అహింసా సమరంలో కావల్సింది, పాశవిక బలం కాదు. కనుక, ఆ రంగంలో స్త్రీలే, నిశ్చయంగా నాయకత్వానికి అర్హులని గాంధీజీ అభిప్రాయం. అహింసను మనం జీవన ధర్మంగా భావిస్తే, మన భవిష్యత్తు స్త్రీలపైనే ఆధారపడి ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు.

సారాయి దుకాణాలను మూయిస్తాను," అని ఆయన అనడం బట్టి, మద్యపాన నిషేధంపై ఆయనకు ఎంతటి గట్టి నమ్మకం ఉందో అర్థమవుతుంది.

పాశ్చాత్యులతో సంబంధాలవల్ల, సంభవించిన దుష్పరిమాణాల్లో ఒకటి, మద్యపానం. పందొమ్మిదో శతాబ్దంలో, ఈ అలవాటు బాగా పెరిగిపోయింది. ముఖ్యంగా, బెంగాల్‌లో ఆంగ్ల విద్యార్థికులు ఈ అలవాటుకు, బానిసలై పోయారు. ఇరవయ్యో శతాబ్దంలో ఇది, మధ్య, బడుగు వర్గాల వారికి వ్యాపించింది. కార్మికుల్లో ఈ అలవాటు, మరీ పెరిగిపోయింది. జీతాల్లో సగభాగాన్ని, నెల మొదటి వారంలోనే మద్యపానానికి కార్మికులు ఖర్చుపెట్టేవారు. ఈ అలవాటు ఆర్థికంగా, శారీరకంగానే కాకుండా, నైతికంగా కూడా, అన్ని తరగతుల వారిని కృంగదీసింది. సంఘ సంస్కరణాభిలాషులు ఈ పరిస్థితిని సమావేశాలలో చర్చించి, మద్యపానం వల్ల కలిగే దుష్ఫలితాల గురించి ప్రచారం చేశారు. 1924 లో, మద్యపాన నిషేధ సంఘం ఏర్పడింది. కానీ, ఈ ప్రభుత్వాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు.

గాంధీజీ సహాయ నిరాకరణోద్యమ కాలంలో, మద్యపాన నిషేధాన్ని నిర్మాణ కార్యక్రమంలో చేర్చాడు. ఉద్యమం ముమ్మరంగా సాగుతున్న కాలంలో, కాంగ్రెస్ వాలంటీర్లు కల్లు, సారాయి దుకాణాల ముందు పికెటింగ్ జరిపారు. కల్లు, సారాయి పాటలు పాడవద్దని ప్రచారం చేశారు. జాతీయ భావాలతో ప్రేరితులైన కవులు మద్యపాన నిషేధం గురించి ప్రచారం చేస్తూ, గేయాలు రాశారు. ఇటువంటి కార్యక్రమం వల్ల, ఈ సాంఘిక దురాచారానికి తాత్కాలికంగా నివారణ ఏర్పడింది.

గట్టి ప్రభుత్వ చర్యలు లేకుంటేనే తప్ప ఈ అలవాటు మాన్పించడం జరగదని, సర్వత్రా భావించారు. 1890లో గోపాలకృష్ణ గోఖలే ఈ విషయం పై గళం విప్పాడు. కల్లు, సారాయి పాటలు మానివేయాలనీ, ఈ మత్తు పానీయాలు అమ్మే దుకాణాలకు, ఇదివరకు మంజూరు చేసిన పర్మిట్‌లను రద్దు చేయాలని, ఆయన కోరాడు. కానీ, దానివల్ల, ప్రభుత్వ ఆదాయం కుంటుపడుతుంది కనుక, పాలనా యంత్రాంగం గోఖలే సూచనను ఆలోచించడానికి కూడా నిరాకరించింది. 1919 చట్టం అమలుకు వచ్చిన తరవాత, ఈ విషయం పట్ల శాసనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. కేంద్ర శాసనసభ 1925 లో, మద్యపానాన్ని నిషేధించాలని తీర్మానించింది, కానీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తీర్మానాన్ని అమల్లో పెట్టడానికి నిరాకరించాయి. దానికి రెండు కారణాలున్నాయి. (1) ప్రభుత్వాదాయం బాగా పడిపోయింది. (2) దొంగ సారాయి బాగా ఉత్పత్తి అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు మద్యపాన నిషేదం, తమ ధ్యేయమని మాత్రం ప్రకటించాయి. అది ఎప్పుడు జరుగుతుందనేది, ఇదమిద్ధంగా చెప్పడం జరగలేదు. దానికి, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చొరవ ప్రదర్శించనూ లేదు. మద్రాస్ శాసనసభ మాత్రం, మద్యపాన నిషేధాన్ని ఇరవై సంవత్సరాల్లో అమలు పరుస్తామని ప్రకటించింది.

## 15.6.1 మద్యపాన నిషేధం : కాంగ్రెస్ మంత్రివర్గాలు

1935 చట్టం అనుసరించి జరిగిన ఎన్నికల అనంతరం, 1937 లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాలు మద్యపాన నిషేధం గురించి చర్యలు తీసుకొన్నాయి. తామింత వరకూ ప్రచారం చేస్తూ వచ్చిన నీతి సూత్రాన్ని, ఆచరణలో పెట్టడానికి కాంగ్రెస్ వారికి ఇప్పుడు అవకాశం వచ్చింది. ఈ విషయంలో, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను అమలు చేయవల్సిందిగా, గాంధీజీ పట్టుపట్టాడు. కానీ, కాంగ్రెస్ మంత్రివర్గాలు సైతం, ఈ విషయంలో, నత్తనడకనే నడిచాయి. కాంగ్రెస్ మంత్రివర్గాలు తీసుకొన్న

BRAOU

3. దీన్ని అమల్లో పెట్టడం, అంత సులువైనదికాదు. ప్రజల ఆలోచనా విధానాల్లోనూ, అభిరుచుల్లోనూ మౌలిక మార్పులు రావాలి.

4. ప్రతి ఒక్కరికి ఖాదీ మనస్తత్వం ఏర్పడాలి. ఖాదీవల్ల, ఉత్పత్తుల వికేంద్రీకరణ, నిత్యావసరాల పంపిణీ జరుగుతాయి. ప్రతి గ్రామం తన నిత్యావసర వస్తువులను ఉత్పత్తి చేసుకొని, వాటిని విని యోగించుకొనే పరిస్థితి ఏర్పడాలి. అవసరాలకు మించిన ఉత్పత్తులు జరిగితే, మిగులు ఉత్పత్తులను గ్రామాలు నగరాలకు సరఫరా చేయవచ్చు,

5. భారీ పరిశ్రమలను కేంద్రీకరణ, జాతీయం చేయడం చాలా అవసరం. గ్రామాలకుగానూ చేయవల్సిన జాతీయ కృషిలో, భారీ పరిశ్రమలకు అత్యల్ప స్థానం ఉన్నది.

## 15.7.2 ఖద్దర్ ప్రచారం

రైతులకు ఉత్పత్తులు లేకపోతే, సంవత్సరం పొడుగునా పొట్టనింపు కోవడం, కష్టమవుతుందనే నిర్ధారణకు గాంధీజీ వచ్చాడు. అందువల్ల, వ్యవసాయంతో బాటు ఉపవృత్తులను సూచించాడు. వ్యవ సాయం లేని మాసాల్లో వారికి, ఉపవృత్తులు తోడ్పడతాయి. దీనికిగాను, గాంధీజీ రాట్నం వడకడం చూపించాడు. వ్యవసాయదార్లు, వారి కుటుంబీకులు రాట్నం తిప్పడం ద్వారా, సంవత్సరమంతా ఉపాధి పొందే అవకాశం ఉన్నది. రాట్నం వడకడం, నూలు నేయడం రెండు ఉత్పత్తులు అవుతాయి. గ్రామాలలో తయారయ్యే వస్త్రాలకు, ఒక గ్రామాలలోనే కాకుండా, నగరాలలో కూడా మార్కెట్లు లభ్యమవుతాయి. దీనివల్ల, రైతుల కొనుగోలు శక్తి పెరిగి, దారిద్ర్యం నుంచి బయటపడతారు. ఖద్దర్ ఉత్పత్తికి అంత సాంకేతిక నైపుణ్యం కూడా అవసరం లేదు. దీనికి అనుగుణంగా, ఇతర గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి వీలుకలుగుతుంది. ఈ ఉద్దేశం తోనే ఆయన, 1919లో 'యంగ్ ఇండియా' (Young India) లో ఈ విధంగా రాశాడు. "భారతదేశానికి కావలసిన అసలు సంస్కరణ, స్వదేశీ. మనం ఎదుర్కొంటున్న అసలు సమస్య, ఏవిధంగా స్వరాజ్యం సంపాదిస్తామా అనేది కాదు; తినడానికి తిండి, కట్టడానికి బట్ట ఏ విధంగా సంపాదించగలమా అనేది, మన తక్షణ కర్తవ్యం. 1918లో వస్త్రాల కొనుగోలుకు మనం అరవై కోట్ల రూపాయలు వెచ్చించాం. ఆ విధంగా మనం, విదేశాలనుండి వస్త్రాలు కొనుగోలు చేసుకొంటూ పోతే, ప్రతి సంవత్సరం నేతపని చేసే మన సాలెవారికి, ఆమొత్తం లేకుండా చేసినట్లేగదా? దానికి ప్రత్యామ్నాయంగా వారికి, ఎటువంటి ఉపాధి చూపించడం లేదు. అందువల్ల, మన జనాభాలో పది శాతం పస్తులుంటున్నారు. ....... అధిక సంఖ్యాకులకు తగినంత ఆహారం సమకూరడం లేదు....... ఖద్దర్ పరిశ్రమ లేనిదే రైతుకు భవిత లేదు. పొలంమీద వస్తున్న ఆదాయంతోటే, అతడికి పొట్టగడవదు. అందువల్ల, అతడికి ఉపవృత్తి చాలా అవసరం. నేత అతిచౌక; అన్నిటికన్నా మించి, అది అతి తేలికైనది. ఖద్దర్ పరిశ్రమ విజయవంతం కావాలంటే, మన ఆలోచనలలో గొప్ప మార్పు రావాలని నాకు బాగా తెలుసు........ స్వదేశీ ద్వారానే స్వరాజ్యం లభ్యమవుతుంది." నూలు వడకమని, నేతనేయమని ప్రబోధించడం, భగవంతుడు తనకు అప్పచెప్పిన విధులుగా గాంధీజీ భావించాడు.

దీనివల్ల, ఆయన విమర్శలకుకూడా గురయ్యాడు. కానీ, తన నిర్ణయాన్ని గాంధీజీ ఏమాత్రం మార్చుకోలేదు. తనపై వచ్చిపడిన విమర్శలకు, గాంధీజీ 1920 లో ఈ విధంగా జవాబు చెప్పాడు. "మిల్లులు, కుట్టు మిషన్‌లు, టైప్‌రైటర్‌లు వచ్చిపడుతున్న ఈ రోజుల్లో, బూజు పట్టిన రాట్నాన్ని వెలికితీయమని చెప్పడం, పిచ్చివాని పని అని కొందరు విమర్శిస్తున్నారు. కానీ, వారిని ఈ **విధంగా** ప్రశ్నిస్తున్నాను. కుట్టు మిషన్‌లు వచ్చినా, వాటికి సూది పనిలేకపోతే కదా? టైప్‌రైటర్‌లు వచ్చినా,

అవకాశం కలగదని, జనాభా పెరుగుదలవల్ల, కుటీర పరిశ్రమలే ఉపాధి సమస్యను పరిష్కరిస్తాయని మిర్డల్ అభిప్రాయపడ్డాడు.

## 15.7.3 భూస్వాములు, రైతులు

భూస్వాముల, రైతుల సంబంధాలేవిధంగా ఉండాలో, గాంధీజీ సూచించాడు. చంపారాన్, కైరాల అనుభవంవల్ల, ఆయనకు భూస్వాముల స్వభావం బాగా అర్థమైంది. ఏ విధంగా రైతులు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురి అవుతున్నారో, బాగా ఆయన తెలుసుకొన్నాడు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిపిన పర్యటనలవల్ల, కూడా ఈ విషయంపై ఆయనకు మంచి అవగాహన ఏర్పడింది. ఒకవైపు, భూస్వాముల అణచివేత విధానం, మరో వైపు రైతుల అమాయకత్వం, అసమర్థత, సరైన, అవగాహన లేకపోవడం, గాంధీజీకి కొట్టవచ్చినట్లు కనపడ్డాయి. కానీ, దీనికి పరిష్కారం అంత సులువైంది కాదని, ఆయనకు బాగా తెలుసు.

గాంధీజీ మానవత్వంలో పూర్తిగా విశ్వాసం ఉన్న వ్యక్తి గాబట్టి, భూస్వాములు చివరకు, తమ కున్న సంకుచితత్వాన్ని వదలుకొని, రైతులకు మంచిచేస్తారనే అభిప్రాయం, ఆయన వ్యక్తం చేశాడు. గాంధీజీ భూస్వామిని, పెట్టుబడిదారుని ఒకే విధంగా పరిశీలించాడు. మార్క్స్ దృక్పథంకూడా ఈ విధంగానే ఉన్నది, కానీ, భూస్వాములు, రైతుల మధ్య; పెట్టుబడిదారులు, కార్మికుల మధ్య నెలకొనే అసమానతలను, వైరుధ్యాలను తొలగించే పద్ధతుల్లో, ఇరువురికి భిన్న అభిప్రాయాలున్నాయి. భూస్వామి, పెట్టుబడిదారుడు ఉత్పత్తి సాధనాలు కలిగి ఉన్నందువల్ల, "మిగులు విలువ" (Surplus Value) అనుభవిస్తారు; వర్గ పోరాటం (Class Struggle) ద్వారా భూస్వాములను, పెట్టుబడిదారులను ధ్వంసం చేస్తే, ఈ సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతుందని మార్క్స్ సూచించగా; పెట్టుబడిదార్లు, భూస్వాములు తామంతట తామే ముందుకు వచ్చి, కార్మికుల, రైతుల ప్రయోజనాలను గుర్తిస్తే, ఇరు పక్షాలు సమాజ శ్రేయస్సుకు అనుకూల వాతావరణంలో కృషి చేయవచ్చని, గాంధీజీ బోధించాడు. గాంధీజీ అసమానతల తొలగింపు పరిష్కారాన్ని ఇంకా విపులీకరించాడు. రైతుల శ్రమను ఆదాయ రూపంగా మార్చుకొని, సోమరులుగా భూస్వాములు ఎందుకు బ్రతకాలి? వారటువంటి జీవిత విధానాన్ని ఎందుకు మార్చుకోకూడదు? భూస్వాములు, రైతులు పరస్పర హితులుగా మారిపోతే, ఇరువురూ కలసి, సమాజ కళ్యాణానికి తోడ్పడవచ్చు. ఇరువురు మనస్సులు మార్చుకొంటే, ఒక తరంలోనే గొప్ప మార్పు వస్తుంది.

అందరిలో లాగానే, తమలో కూడా ఉన్న మానవత్వాన్ని వెలికితీయమని, భూస్వాములకు గాంధీజీ విజ్ఞప్తి చేశాడు. ఇది, ఆయన అహింసావాదంతో పరిపక్వం చెందిన ఆర్థిక విధానానికి అనుగుణంగా ఉన్నది. సమకాలీన భారత సామాజిక, రాజకీయ పరిస్థితికి కూడా, ఇది అనుగుణంగానే ఉన్నదని చెప్పాలి. గాంధీజీ సామాజిక దర్శనం, వర్గపోరాటానికి పూర్తిగా విరుద్ధం. అదీగాక, కార్యాచరణ దృష్ట్యా పరిశీలించినా, వర్గ పోరాటం, ఆనాడు జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటానికి అనుకూలించదు. స్వాతంత్ర్యానికై కంకణం కట్టుకొన్న వారిలో, భూస్వాములు కూడా ఉన్నారు. అటువంటి వారి మీద రైతులను, రైతుకూలీలను రెచ్చ కొట్టితే, స్వాతంత్ర్య సమరం కుంటుపడుతుంది. ఏది సాధ్యం, ఏది అసాధ్యమనే దృష్టితో చూచినా, వర్గవైషమ్యాలు సమాజ వృద్ధికి, స్వాతంత్ర్య సమరానికి అనుకూలించవని గాంధీజీ భావించాడు.

BRAOU

కాంగ్రెస్ నుండి లభించలేదు. నేటి రాజకీయాలు కలుషితమయ్యాయి. రాజకీయవేత్తలందరూ వ్యాధిగ్రస్తులయ్యారు. రాజకీయాల నుండి, మనందరం దూరంగా ఉండాలి. దానివల్ల, మన ప్రభావం పెరుగుతుందేగానీ తరగదు," అని నిర్మాణ కార్యకర్తలతో గాంధీజీ అన్నాడు. నిర్మాణ కార్యక్రమానికి కాంగ్రెస్ మాధ్యమంగా పనిచేయడం లేదని గ్రహించి, దాన్ని ఆయన 'లోక్ సేవక్ సంఘం'గా మార్చడానికి ప్రణాళిక తయారు చేశాడు కానీ, దాన్ని అమలుచేయడానికి ముందే, గాంధీజీ హంతకుని తూటాలకు బలైనాడు.

అధికార బదిలీ తర్వాత, నూతన శక్తులుద్భవించడంవల్ల, భూస్వాముల, రైతుల సంబంధాల్లో పెద్ద మార్పులు వచ్చాయి. భూస్వామ్య వ్యవస్థ చాలా వరకూ, రద్దయిపోయింది. గాంధీజీ ఆశించిన "ఆదర్శప్రాయులైన భూస్వాముల" మనసులు మారడంవల్ల కాకుండా, శాసనాల ద్వారా, జమీందారీ విధానం రద్దయింది. అదేవిధంగా, భూకమతాలమీద గరిష్ట పరిమితులు విధించడంద్వారా, దేశంలోని వ్యవసాయిక సంబంధాల్లో, అసమానతలను తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. గాంధీజీ ఆశించిన "ఆరోగ్యవంతమైన వర్గ సహకారం" ఆచరణసాధ్యమైందికాదని, కాంగ్రెస్‌వాదులే కొందరు బహిరంగంగా ప్రచారం చేశారు. పెద్ద భూస్వాములకు, రైతు కూలీలకు వర్గ వైషమ్యాలేర్పడి, అవి చివరకు, సాయుధ పోరాటాల స్థాయికి వచ్చాయి. కానీ, గాంధీజీ హత్యానంతరం, ఆయన ఆధ్యాత్మిక శిష్యుడు వినోబాభావే భూదానోద్యమం ద్వారా, గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని, వ్యవసాయ రంగంలో కొనసాగించాడు. ప్రబలాత్మక రాజకీయాలు (Power Politics) సమాజంలో చోటుచేసుకొన్న కారణంగా, భూదానోద్యమం కూడా నీరుకారిపోయింది.

### 15.7.4 పారిశ్రామికవేత్తలు, కార్మికులు

పారిశ్రామికవేత్తలు, కార్మికుల సంబంధాల విషయంలో, భూస్వాముల, రైతుల సంబంధాల విషయంలో లాగానే వర్గపోరాటానికి బదులు, వర్గ సహకారాన్ని గాంధీజీ సూచించాడు. పారిశ్రామిక వేత్తలు, కార్మికులు తమ సంబంధాల విషయంలో, "మనసు మార్చుకొని" వ్యవహరించకపోతే, హింస, ప్రతిహింసల వలయంలో, దేశం కూరుకొని పోతుందని, ఆయన హెచ్చరించాడు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను స్వంత ప్రయోజనాలకు, ఆడంబరాలకు ఉపయోగించుకొంటే, కార్మికులను బానిసలుగా దిగజారిస్తే, విప్లవమనే సుడిగుండంలో వారందరూ చిక్కుకొని మునిగిపోతారని, గాంధీజీ స్పష్టంగా చెప్పాడు.

సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి ముందే, అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె కాలంలో, పెట్టుబడిదార్ల, కార్మికుల సంబంధాలు దేశంలో ఏ విధంగా ఉన్నాయో, గాంధీజీకి బాగా అర్థమైంది. జాన్ రస్కిన్ రచన 'అన్టూ ది లాస్ట్' (Unto the Last), ఆయనని ఈ విషయంలో, బాగా ప్రభావితం చేసింది.

పెట్టుబడిదారులు సామర్థ్యం, ప్రతిభలద్వారా, తమ పెట్టుబడులను వృద్ధి చేసుకొంటూపోతారు. కార్మికులు తమ శ్రమ ద్వారా, ప్రతిభ ద్వారా, ఉత్పత్తులను పెంచుతారు. ఇది, ఉమ్మడి సహకారంతో సంభవించే పరిణామమేగానీ, ఏకపక్షమైనటువంటిదిగాదు. అందువల్ల, పెట్టుబడిదార్లు అంతా తమ ప్రయోజకత్వమేనని భావించడం తగదు. ఇదే విధంగా, కార్మికులు పెట్టుబడిదార్లను ధ్వంసంచేయడానికి ఎటువంటి ప్రయత్నం చేయకూడదు. ఇటువంటి సత్సంబంధం ఏర్పడాలంటే, ఇరువురి సహకారం

ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని సమీక్షిస్తూ, బి. యన్. గంగూలి తన గ్రంథం Gandhi's Social Philosophy - Perspectives and Relevance లో ఈ విధంగా రాశాడు: "ధర్మకర్తృత్వం గురించి గాంధీ అన్న మాటలు, స్వంత ఆస్తులను గురించి మధ్యయుగాల్లో, క్రైస్తవ మతాచార్యులు చెప్పిన మాటలను గుర్తుకు తెస్తాయి. నిజమైన క్రైస్తవుడు, స్వంత ఆస్తి కలిగి ఉండాలా లేదా అనే సమస్యపై, మధ్య యుగాలలో సైతం, తీవ్ర చర్చ జరిగింది. ఉదాహరణకు, సెంట్ థామస్ ఎక్విన్నాస్ స్వంత ఆస్తికి వ్యతిరేకుడు కాదు, కానీ, స్వంత ఆస్తిని స్వప్రయోజనాలకుగాక సమాజ ప్రయోజనాలకు స్వంత దారుడు ఉపయోగించాలి అన్నాడు. ఇదే భావం, రస్కిన్ (Ruskin) రచనల్లోనూ కనపడు తుంది."

గాంధీజీ సూచించిన ధర్మకర్తృత్వ సిద్ధాంతం, ఆచరణలో సాధ్యంకాదని, సోషలిస్ట్ సమాజ స్థాపన కది ప్రతిబంధకమవుతుందని, కాంగ్రెస్‌లోని నాయకులే కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, తాను తలపెట్టిన స్వాతంత్ర్య సాధనకు, "స్వాతంత్ర్యానంతర రామరాజ్యానికి" ధర్మకర్తృత్వ సిద్ధాంతం అనుగుణంగా ఉన్నదని, గాంధీజీ సమాధానం ఇచ్చాడు.

## 15.8 విద్యా విధానం

భారతదేశంలో విద్యాబోధన గ్రంథ పఠనకు, కొన్ని సాంకేతిక సామర్థ్యాలు సంపాదించుకోడానికి మాత్రమే పరిమితమై ఉన్నదని, నిత్యజీవితానికి విద్యా ప్రణాళికకు ఎటువంటి సంబంధం లేకుండా పోయిందని, గాంధీజీ భావించాడు. చదువుకొన్నవారికి, చదువులేనివారికి విపరీతమైన అంతరం ఏర్ప డిందని, ఆయన గ్రహించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తయారుచేసి, అమలు పరుస్తున్న విద్యా ప్రణాళిక వల్ల, భారతీయులు తమ సంస్కృతిని మరచిపోయి, విద్యావంతులు జాతీయ జీవన స్రవంతినుండి వేరుపడి, పోయారని కూడా ఆయన గ్రహించాడు.

ఈ విద్యావిధానం పట్ల, చాలామంది విద్యావేత్తలు అసంతృప్తి వెల్లడించారు. వారు కొన్ని సవరణలను సూచించారు; మార్పులను ప్రతిపాదించారు. అయినా, విద్యావిధానంలో చెప్పకోదగిన మార్పులు రాలేదు.

స్వరాజ్యోద్యమంతోబాటు, గ్రామ పునర్నిర్మాణం, హరిజనాభ్యున్నతి, మద్యపాన నిషేధం మొద లైన కార్యక్రమాల్లో నిమగ్నమయిఉన్నా, గాంధీజీ విద్యారంగంపై కూడా తన దృష్టి మరల్చాడు.

### 15.8.1 బేసిక్ విద్యా విధానం

విద్యా బోధనకు పూర్తిగా ఒక నూతన స్వరూపం సంతరిస్తేనే తప్ప, తాను కోరుకొన్న సామాజిక వ్యవస్థ నిర్మించడం సాధ్యపడదని గాంధీజీ గుర్తించాడు. దాని పర్యవసానమే, ఆయన రూపొందించిన ప్రాథమిక విద్యా ప్రణాళిక (Basic Education)

గాంధీజీ 1937లో అప్పటి విద్యా విధానాన్ని విశ్లేషిస్తూ, 'హరిజన్' పత్రికలో అనేక వ్యాసాలు రాశాడు. తాను ప్రతిపాదించిన నూతన విద్యాప్రణాళికకు, ఆయన 'నయా తాలీం' అని పేరు పెట్టాడు. పుస్తకాల ద్వారా కాకుండా, సామాన్య ప్రజాజీవితంలో, వారి వృత్తుల్లో, కార్యక్రమాల్లో, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ద్వారా, జీవితావసరాలు సంపాదించి, జ్ఞానాన్ని సంపాదించుకోవడం ఈ విద్యా విధాన ధ్యేయం.

2 విద్యార్థులు ఎటువంటి పరిస్థితుల్లోనూ, రాజకీయ సమ్మెలకు దిగకూడదు.

3. విద్యార్థులు శాస్త్రయుక్తంగా రాట్నం తిప్పడం నేర్చుకోవాలి. తమ పనిముట్లను వారు శుభ్రంగానూ, ఎప్పుడు ఉపయోగించుకోడానికి వీలుపడేటట్లు ఉంచుకోవాలి. వీలైనంత వరకూ వారు స్వయం శక్తి మీదనే ఆధారపడాలి.

4. వారెప్పుడూ ఖద్దర్‌నే ధరించాలి. గ్రామాలలో తయారైన వస్తువులనే వారు, ఉపయోగించాలి. యంత్రాలపైన తయారైన వస్తువులను, విదేశ వస్తువులను పూర్తిగా బహిష్కరించాలి.

5. వారు, వందేమాతర గీతాన్ని పాడుకోవాలి. జాతీయ పతాకాన్ని ఎగరవేయాలి. కానీ, ఇష్టంలేని వారి మీద వీటిని రుద్దకూడదు. వారు, వందేమాతరం బాడ్జీలను ధరించాలి; జాతీయ పతాకంతో ఉన్న గుండీలను ధరించాలి. కానీ, ఇతరులను బలప్రయోగం చేసి, వాటిని ఉపయోగించేటట్లు చేయకూడదు.

6. ఇతర మతస్థులతో వారు, నిజమైన స్నేహితాన్ని పెంచుకోవాలి. హరిజనులను వారు, ఆత్మ బంధువులుగా భావించాలి.

7. అవసరమైన చోట్ల వారు, ప్రథమ చికిత్స చేసేందుకు తర్ఫీదు పొంది ఉండాలి. తీరిక వేళల్లో వారు, సమీప గ్రామాలకు వెళ్ళి, అక్కడ వీధులు చిమ్మి, బావులు చెరువులు శుభ్రం చేసి, గ్రామస్తులకు ఆరోగ్య సూత్రాలు నేర్పించాలి.

8. విద్యార్థులు హిందూస్తానీని తమ జాతీయ భాషగా ఎంచి, దాన్ని బాగా అలవర్చుకోవాలి.

9. తాము నేర్చుకొన్న ప్రతి విషయాన్ని వారు, తమ మాతృభాషల్లోకి అనువదించి, తమ గ్రామాలకు వెళ్ళినప్పుడు, తాము నేర్చుకొన్న వాటిని తమ గ్రామస్తులకు కూడా నేర్పించాలి.

10. ఏదీ రహస్యంగా చేయకూడదు. తమ సంబంధాలలో అనుమానానికే వారు, తావు ఇవ్వకూడదు. పవిత్ర జీవితం అలవర్చుకోవాలి. ఆత్మ నిగ్రహం ఎంతైనా అవసరం. వారు, ఎటువంటి పరిస్థితుల్లోనూ భయపడకూడదు. ఎక్కడైనా అల్లర్లు జరిగితే, అహింసా విధానంతో, చివరకు ప్రాణం పణం పెట్టయినా, వాటిని అదుపుచేయాలి.

పైన వివరించిన సూత్రాలను అమలు పర్చడానికి విద్యార్థులు చాలా కాలం వినియోగించాల్సి ఉంటుంది. కాని, కాలాన్ని సద్వినియోగ పర్చుకొంటే, వారు సాధించాల్సింది సకాలంలో సాధించ గలుగుతారని, గాంధీజీ బోధించాడు.

## 15.9 గాంధీజీ ఇతర నిర్మాణ కార్యక్రమాలు

గాంధీజీ ఈ క్రింది విషయాలకు కూడా, తన నిర్మాణ కార్యక్రమంలో చోటు కల్పించాడు:

1. ప్రజలకు మత సామరస్యం, మత సహనం ఎంతైనా అవసరం. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు పార్శీలు, యూదులు, తదితరులు తమ మధ్య ఏర్పడిన అడ్డుగోడలను తొలగించుకోవాలని, అప్పుడే, స్వరాజ్యం సిద్ధించగలదని ఆయన వివరించి చెప్పాడు. అందువల్లనే, గాంధీజీ తన ఆశ్రమాలలో అన్ని మతాల పవిత్ర గ్రంథాల నుండి ప్రార్థనలను చేయించేవాడు. అన్ని మతాలసారం ఒకటేనని,

BRAOU

6. హిందూ-ముస్లిం సఖ్యత, అస్పృశ్యతా నివారణ, పరమత సహనం, ఆరోగ్యసూత్రాలు, పంచాయి తీరాజ్, అయన నిర్మాణ కార్యక్రమంలో చోటుచేసుకొన్నాయి.

7. సర్వోదయమే గాంధీజీ ధ్యేయం.

## 15.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. గాంధీజీ తన నిర్మాణ కార్యక్రమంలో ఏయే విలువలకు ప్రాధాన్యత నిచ్చాడు?
2. అస్పృశ్యతా నివారణకు గాంధీజీ ఏయే చర్యలను తీసుకొన్నాడు? అవి ఎంతవరకు ఫలించాయి?
3. దేశ ఆర్థిక ప్రగతికి గాంధీజీ ఇచ్చిన సూత్రాలపై విమర్శనాత్మక వ్యాసాన్ని రాయండి.
4. గాంధీజీ బేసిక్ విద్యా విధానాన్ని పరిశీలించండి.

II. క్రింది వాటిపై లఘు వ్యాఖ్యలను రాయండి.

1. గాంధీజీ - మహిళాభ్యుదయం.
2. గాంధీజీ - ఆదివాసులు.
3. గాంధీజీ - కుష్టు నివారణ కార్యక్రమం.
4. గాంధీజీ ధర్మకర్తృత్వ సిద్ధాంతం.
5. గాంధీజీ - మద్యపాన నిషేధం.
6. గాంధీజీ - మతసహనం.
7. గాంధీజీ - ఆరోగ్యసూత్రాలు.

B R A O U

## 15.12 ఉపయుక్త గ్రంథాలు


1. Brown, Judith M : **Gandhi's Rise to Power, Indian Politics, 1915-1922**
2. Digby, William : **Prosperous British India**
3. Gandhi, M.K. : **An Autobiography : The Story of My Experiments with Truth**
4. Gandhi, M.K. ; **Key to Health**
5. Ganguli, B.N. : **Gandhi's Social Philosophy: Perspective and Relevance**
6. Gopalan, A.K. : **In the Cause of the People**
7. Myrdal, Prof. Gunnar : **Asian Drama**
8. Nanda, B.R. : **Mahatma Gandhi**

## 16.1 పరిచయం

జాతీయోద్యమ చరిత్రలో విప్లవవాదులు నిర్వహించిన పాత్ర, ఒక వీరోచిత ఘట్టం. ఇది భారతీయుల వీరోచిత గుణాలకు, ధైర్య సాహసాలకు, త్యాగనిరతికి, విప్లవశక్తికి దర్పణం పట్టిన ప్రముఖ అధ్యాయం. ఇది, విప్లవ ప్రేరితమైన ఉద్యమం.

ఆధునిక యుగంలో ప్రఖ్యాతి గాంచిన విప్లవాలు ప్రధానంగా రాజకీయ రంగానికి సంభవించినవి. ఇవి, పరాయి పరిపాలనను, నిరంకుశ పరిపాలనను నిర్మూలించుటకు ఉద్దేశింపబడినవి. ఇవి ఎక్కువగా పాశ్చాత్య ప్రపంచంలో జరిగినట్టివి. హాలెండ్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లలో జరిగిన విప్లవాలు, 20వ శతాబ్దంలో చైనాలోను, రష్యాలోను జరిగిన విప్లవాలు, నిరంకుశ పరిపాలనను నిర్మూలించి, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి ఉద్దేశింపబడ్డాయి. ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వ అమానుష హత్యాకాండ, ప్రతీకార జ్వాలల్ని ప్రజలలో రగుల్కొల్పింది. విదేశీ దుష్పరిపాలనను అంతమొందించుటకు, అవసరమైతే బలప్రయోగమైనా చేయాలనే ఆలోచనా ధోరణి యువకుల్లో కలిగింది. పైగా, మితవాదుల ధోరణి, వీరికి విసుగు పుట్టించింది. ప్రపంచంలోని వివిధ దేశాలలో జరిగే రాజకీయ హత్యలు కూడా వీరిని ఉత్సాహపరిచాయి. ఈ విధంగా, దేశంలో 1900 నాటికి సామాన్య ప్రజలు ప్రముఖ వర్గాలవారు పరాయి పరిపాలనపట్ల అసంతృప్తి చెంది, దానిని తొలగించి స్వరాజ్యాన్ని సంపాదిస్తేగాని, దేశానికి విముక్తి లేదనే నిర్ణయానికి వచ్చారు. ఈలాంటి వాతావరణంలో విప్లవవాదులు చురుకుగా రాజకీయ రంగంలో ప్రవేశించారు. 1900 నుండే వారే, వారి కృషిని ప్రారంభించారు. 1906 నుండి అది తీవ్రరూపం దాల్చింది.

స్వాతంత్ర్యం ప్రజల జన్మహక్కు అనే భావం 1905 నాటికి, ప్రథమంలో విద్యాధికులలోను, తర్వాత క్రమక్రమంగా సామాన్య ప్రజలలోను ఏర్పడింది. దీనిని సాధించడంలో సాయుధ పోరాటం సాగించడం నీతి విరుద్ధం కాకపోయినా, బ్రిటీష్ పరిపాలన మూలంగా ప్రజలు నిరాయుధులు కావడం చేత అది ఆచరణ సాధ్యం కాదు. ఆ కారణంగా, తిలక్ మొదలైన జాతీయవాదులు సాత్విక నిరోధ విధానం ద్వారా స్వాతంత్ర్యం సాధించ వల్సిందిగా ప్రచారం చేశారు. వందేమాతరం ఉద్యమ కాలంలో కొంతవరకు దీనిని వినియోగించారు. కాని, అది ఫలప్రదం కాజాలదని, సాయుధ పోరాటం ఎంతవరకు సాధ్యమో అంత వరకైనా దానిని వినియోగించి, పరాయి ప్రభుత్వాన్ని ఎదుర్కొనడం అవసరమని, బెంగాల్‌లోను, ఇతర ప్రాంతాల్లోను యువతరానికి చెందినవారు భావించి, అందుకుగాను విప్లవ ఉద్యమాన్ని, 1918 వరకు సాగించారు. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో, జర్మనుల సాయంతో ఆయుధాలను సేకరించి, భారత సైన్యంలోని సిపాయీల సాయాన్ని సంపాదించి, భారీయెత్తున సాయుధ పోరాటాన్ని సాగించాలని వారు సంకల్పించారు. కాని, వారి ప్రయత్నం విఫలమైంది. ప్రభుత్వం కఠినమైన దమన విధానాన్ని అమలు పరిచి విప్లవకారులను వేల సంఖ్యలో నిర్బంధంలో ఉంచడంచేత ఉద్యమం బలాన్ని కోల్పోయింది.

ప్రభుత్వం దీనిని గుర్తించి, మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంలో 1919వ రాజకీయ ఖైదీలను విడుదల చేసింది. ఉద్యమకాలంలో విప్లవసాధనలో వారికి ఏర్పడిన విశ్వాసాన్ని వదులుకోకపోయినా, ఉద్యమాన్ని తిరిగి కొనసాగించడానికి దేశంలో పరిస్థితులు అనుకూలించలేదని వారు గ్రహించారు. 1919 నాటికి గాంధీజీ రాజకీయ రంగంలో ప్రవేశించి, స్వరాజ్యాన్ని సంపాదించడానికి, సత్యాహింసలతో కూడిన సత్యాగ్రహ విధానమే వినియోగించవలసిందన్నాడు. ఎట్టి

BRAOU

అతని సాహసాన్ని, దేశాభిమానాన్ని ప్రశంసిస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ సమావేశంలో చిత్తరంజన్ దాస్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులందరు దానిని ఆమోదించారు. కాంగ్రెస్ నాయకులలో కూడ అనేకులు విప్లవవాదులను సమర్థించడం గుర్తించదగిన విషయం. స్వాతంత్ర్య సముపార్జనకై సాయుధ విప్లవం గూడ ఒక సాధనంగా వీరు గుర్తించారు.

1923 తర్వాత, పటిష్టమైన బాంబులను తయారు చేయుటకు కలకత్తాలోను, పరిసర ప్రాంతాలలోను ఫ్యాక్టరీలను స్థాపించడం గూడ జరిగింది. కలకత్తా సమీపంలోని దక్షిణేశ్వర్‌లో బాంబులు తయారుచేసే ఫ్యాక్టరీపై పోలీసులు నవంబర్ 10, 1925లో దాడి చేశారు. విప్లవ ఉద్యమం బలపడుతున్నదని ప్రభుత్వం గ్రహించి, దానిని అణచడానికి మరింత కఠినమైన ఆర్డినెన్సులను 1924-25లో జారీచేసింది. ఉద్యమంతో ఎలాంటి సంబంధంలేనివారు కూడ, నిర్బంధంలోనికి తీసుకోబడ్డారు. దీని ఫలితంగా, ప్రజలకు ప్రభుత్వంపట్ల ద్వేషం, విప్లవవాదుల అభిమానం వృద్ధిచెందాయి.

1930లో శాసనోల్లంఘన సాగుతున్న కాలంలో, విప్లవకారులు కూడా వారి ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించారు. వ్యక్తులను హత్యచేయడం వీరి కార్యక్రమంలో ఒక భాగమైనా, వీరు ప్రభుత్వంతో ఒక విధమైన గెరిల్లా యుద్ధాన్ని సాగించడం ఎక్కువ ప్రయోజనకరం కాగలదనే నిర్ణయానికి వచ్చారు. 1930 ఏప్రిల్‌లో బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ సమావేశం రంగపూర్‌లో జరుగుతున్నప్పుడు, వీరుకూడా అక్కడే సమావేశమై, వారి నూతన కార్యక్రమాన్ని నిర్ణయించుకున్నారు. చిట్టగాంగ్, మైమన్‌సింగు, బారిసాల్ పట్టణాలలోని ఆయుధాగారాలపై దాడిచేసి, ఆయుధాలను వశపర్చుకొన్నారు. పట్టణాలలో కొన్ని రోజుల పాటైనా తమ పాలనను సాగించాలన్నది వారి ఉద్దేశం. ఈ కార్యక్రమం కొనసాగితే, ప్రజల్లో విప్లవ భావాలు బలపడి, బ్రిటీష్ ప్రభుత్వానికి గొప్ప దెబ్బ తగలగలదని వీరు భావించారు. ఈ నిర్ణయం ప్రకారం, సూర్యసేన్ నాయకత్వాన విప్లవకారులు 'హిందూస్థాన్ రిపబ్లిక్ ప్రజా సైన్యం' పేరిట బ్రిటీష్ వారు దేశంలో సాగించిన ఘోరాలనన్నింటిని వివరించి, వారి అధికారాన్ని నిర్మూలించే ఉద్దేశంతో యుద్ధానికి ఉపక్రమించినట్లు, 1930 ఏప్రిల్ 18న చిట్టగాంగ్‌లో ఒక ప్రకటన చేసి, రాత్రి పదిగంటల సమయంలో పోలీసు ఆయుధాగారంపైన, సహాయ సైనిక ఆయుధాగారంపైన, ఐరోపియన్ క్లబ్బుపైన టెలిగ్రాఫ్, టెలిఫోన్ ఎక్ఛేంజిపైన దాడిచేశారు. అక్కడ ఆయుధాగారాలను కాపలాకాస్తున్న ముగ్గురిని హత్యచేసి, రైఫిల్స్, రివాల్వర్లు తుపాకులను వశపర్చుకొని, వెలుపల ఒక కారులో ఉన్న ఉద్యోగులపైన, వారి నౌకర్లపైన కాల్పులు జరిపి, ఆయుధాగారంపై పెట్రోలు పోసి, నిప్పు అంటించి దగ్ధం చేశారు. కాని, టెలిగ్రాఫ్ ఆఫీస్‌లో వారి ప్రయత్నం విఫలమైంది. ఈ పనులు పూర్తి చేసుకొని, పోలీస్ స్టేషన్‌లో సమావేశమై, సూర్యసేన్ అధ్యక్షతన స్వాతంత్ర్య ప్రభుత్వం తాత్కాలికంగా ఏర్పడినట్లు ఒక ప్రకటన చేశారు. కొన్ని గంటలైన తర్వాత, పోలీస్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒక సాయుధ పోలీస్ దళంతో విప్లవకారులను ఎదుర్కొనగా, వారు నగరంనుండి కొండలవైపు పారిపోయి, రెండు రోజులు అన్నపానాలు లేక తిరిగి, 22న జలాలాబాద్ కొండపైన వారి బలాలను సమీకరించారు. ప్రభుత్వ సైన్యాలు వారిని ఎదుర్కొనగా, మూడు గంటలసేపు యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో, 11 విప్లవకారులు హతులయ్యారు. ప్రభుత్వ పక్షాన 64 గురు మరణించారు. ఈ యుద్ధం, బెంగాల్ రాష్ట్రమంతటా గొప్ప సంచలనాన్ని సృష్టించింది. ప్రభుత్వంతో సాయుధ పోరాటాన్ని సాగించడం సాధ్యమనే భావం, ప్రజలలో వ్యాపించింది. అనేకమంది యువకులు విప్లవ సంఘాలలో చేరారు. స్త్రీలుకూడా ఉద్యమంలో పాల్గొనుటకు ముందుకు వచ్చారు. మే నెలలో అక్కడక్కడ విప్లవకారుల మధ్య ప్రభుత్వ సైనికుల మధ్య, సంఘర్షణలు జరిగాయి. వీటిలో, అనేకమంది మరణించారు. అనేకులు ప్రభుత్వానికి పట్టుబడ్డారు. కాని, సూర్యసేన్ తప్పించుకొని అజ్ఞాతంలో ఉండి, కార్యక్రమాలను సాగిస్తూ వచ్చాడు.

ఆఖరుకు 1639 మంది జైలు శిక్షలకు, ఇతర నిర్బంధాలకు గురి అయ్యారు. ఇదిగాక, 1818 చట్టం క్రింద, 19 మంది నిర్బంధించబడ్డారు. 1932-34 లో మరికొన్ని ఆర్డినెన్సులు జారీచేయబడ్డాయి. 1934లో వీటన్నింటినీ కలిపి, శిక్షాస్మృతి సవరణ చట్టం అనే పేరుతో ఒక చట్టాన్ని చేశారు. దారుణమైన ఈ చట్టాల ఫలితంగా కలెక్టర్ మొదలైన అధికారులకు అనుమానాస్పదులను అరెస్టుచేసి నిర్బంధించుటకు, ఆస్తులను వశపర్చుకొనుటకు, ప్రజలపై సామూహిక జరిమానాలను విధించుటకు, నిర్బంధితులను వెంటనే విచారణచేసి శిక్షించుటకు వీలుగా ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటుచేయుటకు అవసరమని తోచిన ఇతర చర్యలను తీసుకొనుటకు సంపూర్ణాధికారం లభించింది. వీటి ఫలితంగా, విప్లవ చర్యలు కొంతవరకు తగ్గాయి.

1933 ఆఖరున ప్రభుత్వం పరిస్థితులను సమీక్షిస్తూ, "ఇటీవల అరెస్ట్‌లవల్ల హత్యల సంఖ్య కొంత తగ్గినా, మొత్తంమీద దేశమంతటా విప్లవ వాతావరణం వ్యాపించింది. అక్షరాస్య వర్గాలందరిలోను విప్లవ భావాలు చొచ్చుకొని పోయాయి. కొంతవరకు నిరుద్యోగ సమస్య దీనికి కారణమైనా, వార్తాపత్రికల ప్రచారం, సహాయ నిరాకరణోద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం ఎక్కువ ప్రచారాన్ని వహించాయి. గాంధీ అనుచరులకు అహింసయందు విశ్వాసం ఉన్నా, ప్రభుత్వ శాసనాలను ఉల్లంఘించడంలో అధర్మంగాని, నీతికి విరుద్ధంగాని ఏదీలేదనే వారి తత్వం ప్రభుత్వం పట్ల ప్రజలకు భయంగాని గౌరవంగాని లేదని తెలిపింది. విద్యార్థులలో విప్లవ భావాలు పూర్తిగా నాటుకున్నాయి. అన్ని విద్యాలయాలలో విప్లవ బృందాలు ఏర్పడ్డాయి. పోలీసు వారికి వీరి ఆచూకీ తెలుసుకొనడం సాధ్యం కాలేదు. యువకులనేకులు ఉద్యమంలో పాల్గొనడం ఇంకొక విచారకరమైన పరిణామం" అని ఒక నివేదికను ప్రకటించింది. ఒకవైపు శాసనోల్లంఘన ఉద్యమాన్ని, వేరొక వైపు విప్లవ ఉద్యమాన్ని ప్రభుత్వం ఏకకాలంలో ఎదుర్కోవాల్సివచ్చింది. ఈ ఉద్యమాలు వెంటనే వరాయి ప్రభుత్వాన్ని నిర్మూలించలేకపోయినా, అనేక విధాలుగా దానికి కష్టనష్టాలు కల్గించాయి. విప్లవకారులు బెంగాల్‌లో 1930-33లో 23 ఉద్యోగులను, 20 అనధికారులను హత్యచేశారు. 167 దోపిడీలకు పాల్పడ్డారు. 24 సార్లు బాంబులను ప్రయోగించారు. విప్లవకారులలో 30 మంది హతులయ్యారు.

## 16.3 సంయుక్త రాష్ట్రాల్లో విప్లవ కార్యక్రమాలు

బెంగాల్‌లో లాగానే ఉత్తరప్రదేశ్‌లో కూడ విప్లవ కార్యక్రమాలు, 1918 తర్వాత స్తంభించాయి. కాని, 1923 తర్వాత పునరుద్ధరింపబడ్డాయి. సచీంద్ర సన్యాల్‌తో కలసి; జోగాష్ చంద్ర చటర్జీ, రాజేంద్రనాద్ లాహిరి, సతీష్‌చంద్ర సిన్హా అనేవారు విప్లవ కార్యక్రమాలను పునరుద్ధరించి, అనేకచోట్ల ఉద్యమ శాఖలను నెలకొల్పారు. అక్టోబర్ 1924లో భారతదేశంలోని అన్ని ప్రాంతాలనుండి కాన్పూర్‌లో విప్లవకారులు సమావేశమై, "హిందూస్తాన్ రిపబ్లికన్ సంఘం" అనే పేరుతో ఒక కొత్త సంఘాన్ని ఏర్పాటు చేశారు. క్రమక్రమంగా బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పంజాబ్‌లో దాని శాఖలు ఏర్పడ్డాయి. ఈ సంఘమే తర్వాత, హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోషియేషన్‌గా మారింది. ప్రజా విప్లవ చర్య దేశానికి వలస దాస్యం నుండి విముక్తి కల్గిస్తుందని, ఈ అసోషియేషన్ విశ్వసించింది. "ప్రజా విప్లవం ప్రజల కోసమే" అన్న నినాదాన్ని ప్రతిపాదించింది. గ్రామీణులకు రాజకీయాల గురించి వివరించవలసిన అవసరం ఉందని కూడ వీరు విశ్వసించారు. విప్లవ సమరంలో దౌర్జన్యం మొట్టమొదటి తప్పనిసరి ఘట్టమని కూడా వీరు నొక్కి చెప్పారు. దౌర్జన్యం, వీర త్యాగం మొదలైన చర్యల ద్వారా ప్రజానీకాన్ని ప్రేరేపింప చేయడమే వీరి లక్ష్యం. ఈ విశ్వాసాలమీద పనిచేస్తూ, అజ్ఞాతం నుండి బయటకి వచ్చి, భారత ప్రజలకు కనిపించి తమ చర్యలకు పూర్తి బాధ్యత వహించాలని, హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నిర్ణయించింది.

ఏర్పడిన తర్వాత, సోషలిస్ట్ సిద్ధాంతాలకు అనుగుణంగా, భారతరాజ్యం నిర్మాణం కావలెననేది దీని లక్ష్యం. సంఘాన్ని పునర్నిర్మాణంచేసి ఆజాద్, విప్లవ చర్యలను కొనసాగించాడు. 1928 సంవత్సరంలో, దేశంలో ఆర్థిక పరిస్థితులు దిగజారాయి. బొంబాయి, కాన్పూర్, కలకత్తా నగరాలలో కార్మికులు సమ్మెలలోకి దిగారు. ఇదికూడా, విప్లవ భావాన్ని బలపరిచింది.

చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో జరిగిన హత్యలన్నింటిలో లాహోర్ నగరంలోని పోలీస్ అధికారి హత్య ప్రసిద్ధి గాంచినది. సైమన్ కమీషన్ 1928 లో లాహోర్ వెళ్ళిన సందర్భంలో ఏర్పాటైన బహిష్కరణ ఊరేగింపులో, లాలాలజపతి రాయ్ 3 దెబ్బలు తగిలి, తర్వాత కొంత కాలానికి, 1928 నవంబర్ 17న ఆయన మరణించారు. ఈ లాటీ దెబ్బలకు సాండర్స్ కారకుడనే భావం, ప్రజలలో వ్యాపించింది. దీనికి ప్రతీకారంగా భగత్ సింగ్, పట్టపగలు నిర్భయంగా సాండర్స్‌ను కాల్చి, తప్పించుకొని పారిపోయాడు. విప్లవకారులను వెతికే మిషపై ప్రభుత్వాధికార్లు, పోలీసులు లాహోర్ ప్రజలను నానా హింసలు పెట్టారు. విప్లవకారులు హింసాత్మక చర్యలకు పాల్పడి తప్పించుకొని పారిపోవడంవల్ల, తాము బాధపడవలసి వస్తుందని, సామాన్య ప్రజలలో నిరసన భావం ఏర్పడింది. ఇంతేగాక, సహాయ నిరాకరణోద్యమం ఉపసంహరింపబడిన తర్వాత, దేశంలో రాజకీయ చైతన్యం చాల వరకు నశించింది. పరాయి పరిపాలనపై తిరుగుబాటుచేసే ధోరణి, ప్రజలలో తగ్గింది. విప్లవకారులకు ఈ ధోరణి చాల అసంతృప్తిని కల్గించింది. ప్రజల్లో స్వాతంత్ర్య తృష్ణను తిరిగి రేకెత్తించడం తమ ధర్మంగాను, దానికి దేశాన్నంతా ఆకర్షించగల ఒక విప్లవ కృత్యం తగిన సాధనంగాను వారు భావించారు.

దీనిని ఆచరణలో పెట్టడానికి భగత్‌సింగ్, అతని సహచరుడు బతుకేశ్వర దత్తా నియమింపబడ్డారు. 1929 ఏప్రిల్ 8న ఢిల్లీలో కేంద్ర శాసన సభ సమావేశమై, కార్మికులు సమ్మెచేసే హక్కును రద్దుచేయడానికి ఉద్దేశించిన 'వాణిజ్య వివాదాల బిల్లు' (Trade Disputes Bill) నొక దానిని గురించి ఓటు చేయవలసి ఉంది. ఇదేగాక, కమ్యూనిస్టులను అణచివేయదలచి 'ప్రజా రక్షణ బిల్లును' (Public Safety Bill) కూడా ప్రభుత్వం ఆనాడే ప్రవేశ పెట్టదలచింది. వీటిని ప్రవేశ పెట్టడం అనుచితమనే అభిప్రాయాన్ని, సభాధ్యక్షుడైన విఠల్‌బాయి పటేల్ వ్యక్తం చేసినప్పటికి, ఆ బిల్లులను ప్రతిఘటిస్తారనే అభిప్రాయం దేశంలో వ్యాపించి ఉంది. ఈ రెండు కారణాలవలన ఏప్రిల్ 8 సమావేశం దేశంలోని ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. ఆ రోజున శాసనసభలో ప్రవేశించి, బాంబును ప్రయోగించాలని భగత్ సింగ్, బతుకేశ్వర్లు తీర్మానించుకున్నారు. వారి ఉద్దేశం ఎవ్వరినీ హత్యచేయడం కాదు. బాంబులను ప్రయోగించి తాము ప్రాణ త్యాగాన్ని చేయ సంసిద్ధులుగా ఉన్నట్లు ప్రజలకు విశదపరచి, దేశంలో రాజకీయ సంచలనాన్ని కల్గించడం అవసరమని భావించి, వారు ఈ కార్యానికి పూనుకున్నారు. వారు శాసనసభా భవనంలోకి ప్రవేశించి, కార్మిక సమ్మెల చట్టంపై వోటింగ్ జరిగిన వెంటనే, శాసనసభ మధ్య భాగంపై మొట్టమొదట భగత్‌సింగ్ తర్వాత, బతుకేశ్వర్ ఒక్కొక్క బాంబును ప్రేల్చారు. ఎవరికో కొందరికి స్వల్ప గాయాలు తగిలాయి. బాంబులు ప్రేల్చిన వారు వెంటనే తప్పించుకొని పోగల అవకాశం ఉన్నా, వారు అక్కడే నిలబడి "విప్లవం శాశ్వతంగా వర్ధిల్లుగాక", "సామ్రాజ్యతత్వం పతనమైపోవుగాక" అనే నినాదాలతో హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ సంఘపు ఎరుపు కరపత్రాలు రెంటిని సభలో విసిరారు. ఇంతలోనే, పోలీసువారు వారిని అరెస్ట్‌చేసి తీసుకొని వెళ్ళిపోయారు. "విప్లవం శాశ్వతంగా వర్ధిల్లుగాక" అని వారు లేవదీసిన నినాదం 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే మాటలతో దేశంలో విప్లవ నినాదంగా స్థిరపడి పోయింది.

"ఆరోజుల్లో భగత్‌సింగ్ పేరు భారతదేశం నలుమూలల గాంధీజీ పేరువలె విఖ్యాతమైపోయిందనుట అతిశయోక్తిగాదని" పట్టాభి సీతారామయ్యగారు వారి "కాంగ్రెస్ చరిత్ర" లో రాశారు. ఈ వాక్యంలో ఎంతైనా సత్యం ఉన్నది. శాసనోల్లంఘన ఉద్యమం ప్రజల ప్రశంసకు పాత్రమైనట్లే, విప్లవ ఉద్యమం కూడా వారి ప్రశంసకు పాత్రమైనది. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని లాటీ దెబ్బలకు, తుపాకి కాల్పులకు, జైలు బాధలకు గురైన వారిపట్ల, ప్రజలు ఎలాంటి గౌరవాభిమానాలను ప్రదర్శించారో, విప్లవ ఉద్యమంలో పాల్గొని దేశవిముక్తికై అసువులు కోల్పోయిన భగత్‌సింగ్, సూర్యసేన్, చంద్రశేఖర్ ఆజాద్ మొదలైన వారిపట్ల, ప్రజలు అలాంటి గౌరవాభిమానాలనే ప్రదర్శించారు. దేశవిముక్తికి దౌర్జన్య రహితమైన పోరాటం సాధనమైనట్లే, దౌర్జన్య సహితమైన విప్లవ ఉద్యమం కూడా సాధనమని, వారు భావించారు. తాత్కాలికంగా, ఈ రెండు సాధనాలు ఫలప్రదం కాలేదు. కాని, భవిష్యత్తులో బ్రిటీష్ వారు దేశాన్ని విడిచి వెళ్ళిపోయి, స్వరాజ్యం లభించడంతో, ఈ రెండు సాధనాలు ప్రభావం వహించాయి.

## 16.5 చంద్రశేఖర్ ఆజాద్ : రెండవ లాహోర్ కుట్రకేస్

లాహోర్ కుట్రకేస్ ఫలితంగా, ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ సంఘానికి చావు దెబ్బ తగిలింది. దాని నాయకులలో ఐదారుగురు తప్ప, తక్కిన వారంతా ఉరిశిక్షకో, జైలు శిక్షలకో గురయ్యారు. వీరు కూడా, అజ్ఞాతంగా సంచరించవలసి వచ్చింది. సంఘానికి చాలకాలం నాయకుడుగా ఉన్న చంద్రశేఖర్ ఆజాద్, రహస్యంగా ఉద్యమ కార్యకలాపాలను సాగిస్తూనే వచ్చాడు. లాహోర్ కుట్రకేస్‌కు జవాబుగా, 1929 డిశంబర్‌లో వైశ్రాయి ప్రయాణం చేస్తున్న రైలుబండి పట్టాలపై, బాంబు ప్రేలే ఏర్పాటు చేశాడు. అది ప్రేలడం మూలంగా, బండికి కొంత నష్టం కల్గిందిగాని, వైశ్రాయికి ఏ ప్రమాదం సంభవించలేదు.

చంద్రశేఖర్ ఆజాద్ సాయుధ పోరాటాన్ని తలపెట్టి, దానికి అవసరమైన ఆయుధాలను, ధనాన్ని సమకూర్చుకొనుటకై, 1930 జూలైలో ఢిల్లీలోని ఒక వ్యాపార కేంద్రంపై దాడిచేసి, రూ. 14,000 లు దోచుకొన్నారు. ఈ సందర్భంలో, అరెస్టయిన వారు కొందరు ఆజాద్ గురించిన రహస్యాలను బయట పెట్టారు. తర్వాత, కొన్ని రోజులకు బాంబులను సేకరించిన అతని అనుచరుల్లో ఒకడు, పోలీసులకు పట్టు బడ్డాడు. ఢిల్లీలో బాంబులు తయారుచేసే ఫ్యాక్టరీ నొకదాన్ని కూడా, పోలీసులు కనుగొన్నారు. వీటి ఫలితంగా, ఆజాద్‌తో సహా అనేకులపైన రెండవ లాహోర్ కుట్రకేస్, ఢిల్లీకేసు పెట్టబడ్డాయి. ఆజాద్ మాత్రం, పోలీసులకు వశంకాలేదు. అతను రహస్యంగా ఢిల్లీనుండి పంజాబుకు వెళ్ళి, అనేక బాంబుల ప్రయోగానికి ఏర్పాటుచేశాడు. కొందరు ఉద్యోగులు వీటిమూలంగా హతులయ్యారు. కొందరు గాయపడ్డారు. కాని, పోలీసులు వారి గూఢచారులు సర్వదా ఆజాద్‌పై నిఘావేసి ఉండడంచేత, అతడు ఒకచోట ఉండడం సాధ్యంకాక, దేశసంచారి కావలసివచ్చింది. 1931 ఫిబ్రవరి 27న ఆజాద్ అలహాబాద్‌లోని పార్కులో ఒక పాత స్నేహితునితో ఉండగా, పోలీసులు అతనిని చుట్టుముట్టారు. కాని, ఆజాద్ వారికి లొంగక వారిపై కాల్పులు జరిపాడు. ఇద్దరు ఉద్యోగులు హతులయ్యారు. కాని, వారు జరిపిన ఎదురు కాల్పుల్లో, అతడు ప్రాణాలు కోల్పోయాడు. దాని ఫలితంగా, ఉద్యమకారులకు ఉద్యమంపట్ల అవిశ్వాసం సన్నగిల్లింది. వారు, ఉద్యమం విరమించారు. అనేకులు, కాంగ్రెస్‌లోను, కొందరు కమ్యూనిస్ట్ పార్టీలోను చేరారు. కొందరు పోలీసుల తరఫున గూఢచారులుగా పనిచేశారు. 1931-34లో కూడ అక్కడక్కడ బాంబు ప్రేలుళ్ళు, హత్యలు, హత్యాప్రయత్నాలు జరిగినా, మొత్తం మీద, ఆజాద్ మరణంతో ఉత్తరప్రదేశ్‌లోను, పంజాబ్‌లోను ఉద్యమం అంతరించినట్లు చెప్పొచ్చు.

యువకుడు వీరోచితంగా ఏజన్సీ ప్రజలకు నాయకుడై, బ్రిటీష్ పాలన నెదిరించడానికి పితూరీ జరిపాడు. ప్రభుత్వ ఆఫీసులపై దాడిచేయడం, ఆంగ్ల ఉద్యోగులను హత్య గావించడం మొదలైన చర్యలకు పాల్పడ్డాడు. కాని, చివరకు పట్టుబడి ఆంగ్ల తుపాకి గుండుకు బలయ్యాడు. అతని పేరు మరువరానిది. దేశంకోసం మృత్యువును సైతం ఎదుర్కోడానికి, సర్వస్వం త్యజించడానికి సిద్ధం కావాలని అతడు ప్రజలకు తెలియజేశాడు.

1922 ఆగస్ట్ 22న, చింతపల్లి పోలీస్ స్టేషన్‌మీద దాడిచేయడంతో, మన్యం తిరుగుబాటు ప్రారంభమైంది. పోలీస్ స్టేషన్లపై దాడిచేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం, శత్రువుల మీద గెరిల్లా యుద్ధం సాగించడం వల్ల, సీతారామరాజు కొన్ని విజయాలను సాధించగలిగాడు. ముందుగానే హెచ్చరించి, పోలీస్ స్టేషన్లపై దాడిచేయడంవల్ల, తన ఆయుధాలను తెల్లవారి మీదనే ఎక్కుపెట్టడం వల్లను ఆయన కీర్తి ప్రతిష్టలు ఇనుమడించాయి.

సీతారామరాజు అనుచరులైన గంటందొర, మల్లుదొర, అగ్గిరాజు మొదలగు వారి నాయకత్వాన గెరిల్లా దళాలు పోరాడాయి. కాకినాడ నుండి వెళ్ళిన రిజర్వు పోలీస్ దళం, జయపురం రాజావారి ఏనుగుల దళం తిరోగమించాయి. వాటికి నాయకత్వం వహించిన చౌన్, హేర్ పారిపోయారు. వారి స్థానంలో వచ్చిన స్కాట్, హైటర్‌లు యుద్ధంచేస్తూ ప్రాణాలు కోల్పోయారు.

1923 సెప్టెంబర్‌లో మల్లుదొరను అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ఆయనకు ద్వీపాంతర వాస శిక్ష విధించింది. విప్లవాన్ని జయపూర్, పర్లాకిమిడి, అరణ్య ప్రాంతాలకు విస్తరింప చేసేందుకు, సీతారామరాజు పర్లాకిమిడి అడవుల్లోకి వెళ్ళాడు. కాగా, కొద్దికాలం పాటు పోరాటంలో స్తబ్దత ఏర్పడింది. ఆ సమయంలోనే, కాకినాడలో కాంగ్రెస్ మహాసభ జరిగింది.

1924 జనవరి నెలాఖరు లోగా అస్సాం రైఫిల్స్ దళం, గుర్ఖాదళం నర్సీపట్నం చేరాయి. మన్యం ప్రాంతానికి అధికారిగా రూథర్‌ఫర్డును నియమించారు. ఆయన వచ్చీరావడంతోనే, 50 మంది నిరపరాధులను అరెస్ట్‌చేసి, ప్రవాస శిక్షలు విధించాడు. సాముదాయక జరిమానాలు విధించి, 183 మందికి అరెస్ట్ వారెంట్లను జారీ చేశాడు. వీటికి తోడు, సైనికులు కొన్ని గ్రామాలను తగులబెట్టారు. మన్యం ప్రజలలో గుండె నిబ్బరం సడలిపోయింది. విప్లవ వీరులకు ప్రజల తోడ్పాటు తగ్గింది.

1924 మే 6న, మద్దేరు వద్ద జరిగిన పోరాటంలో, అగ్గిరాజు పట్టుబడిపోయాడు. ఆ మరుసటి రోజు జరిగిన పోరాటంలో, సీతారామరాజును జమేదార్ కంచుమీనన్ బంధించగలిగాడు. మే 26న జరిగిన పోరాటంలో, పడాల్ మరణించగా, జూన్ 7న జరిగిన పోరాటంలో, గంటందొర నేలకొరిగాడు. పట్టుబడిన సీతారామరాజును మేజర్ గుడాల్ ఆజ్ఞప్రకారం చెట్టుకు కట్టివేసి, తుపాకులతో కాల్చిచంపారు. ఈ విధంగా, బ్రిటీష్ ఉద్యోగుల, పోలీసుల దుష్కృత్యాలను ప్రతిఘటిస్తూ, రాజు తన ప్రాణాలనే కోల్పోయాడు.

1931లో భగత్‌సింగ్ ఉరి, ఆంధ్ర ప్రాంతంలో విప్లవ కార్యకలాపాలకు ప్రోత్సాహం ఇచ్చింది. గోదావరి జిల్లాలో ప్రతివాది భయంకర వెంకటాచారి నేతృత్వంలో, "ఉజ్జీవన్ భారత్ సమ్మేళన్" అనే సంస్థ స్థాపింప బడింది. మహాత్మాగాంధీ సాగిస్తున్న అహింసాయుత పోరాట పద్ధతులపట్ల అపనమ్మకం కల్గిన యువకులు కొందరు, విప్లవ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉద్యమించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, తీవ్రమైన లాఠీ దెబ్బలు తిన్న ప్రతివాది భయంకరాచారి (వెంకటాచారి), గాంధీ ఇర్విన్ ఒప్పందం కుదిరిన వెంటనే, కాకినాడలో విప్లవకార్యక్రమాన్ని మొదలుపెట్టాడు. బాంబులు ప్రయోగించి,

మెక్సికోలో కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించాడు. 1920 లో యమ్. యన్. రాయ్ రెండో కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి రష్యా వెళ్ళాడు. బ్రిటీష్ వలసలలోని కమ్యూనిస్ట్‌లు అక్కడ మధ్య తరగతి ప్రజలు నిర్వహిస్తున్న స్వాతంత్రోద్యమాల్లో పాల్గొనడం ఉచితమని, లెనిన్ అభిప్రాయపడ్డాడు. కాని, రాయ్ అతని వాదనను అంగీకరించలేదు.

యమ్. యన్. రాయ్ ఎంతో ఉత్సాహంతో అబాని ముఖర్జీ మరి కొందరితో కలిసి, ఆఫ్ఘనిస్థాన్ దాటి, రష్యాలోని తాష్కెంట్ చేరి 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా' ను స్థాపించాడు. రాజకీయ, సైనిక శిక్షణనిచ్చే ఒక పాఠశాలను కూడా ఏర్పర్చాడు. అక్కడినుండి బెర్లిన్ వెళ్ళిన రాయ్, "వేన్‌గార్డ్ ఆఫ్ ఇండియన్ ఇండిపెండెన్స్" (Vanguard of Indian Independence) అనే పక్ష పత్రికను స్థాపించాడు. అప్పటికే, పెక్కు విప్లవ సంఘాలు, మార్క్స్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైనాయి. 1925 నాటికి, 'గదర్' ఉద్యమంలోని కొన్ని వర్గాలుకూడా కమ్యూనిస్టులుగా మారారు. సహాయ నిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమాల నుండి విడిపోయి, కమ్యూనిస్టులుగా ఆవిర్భవించిన కొన్ని వర్గాలతో, 1922 నాటికి యమ్. యన్. రాయ్ రహస్య సంబంధాలు ఏర్పర్చుకున్నాడు. ఈ వర్గాలకు యస్. ఏ. డాంగే, ముజఫర్ అహ్మద్, గులామ్ హుసేన్ నాయకులు. 1922లో డాంగే 'సోషలిస్ట్' అనే ప్రప్రథమ భారత కమ్యూనిస్ట్ పత్రికను స్థాపించాడు. లెనిన్, రష్యాలను పొగడుతూ "ఆత్మశక్తి", "ధూమకేతు" అనే పత్రికలు, కలకత్తానుండి, గుంటూరునుండి 'నవయుగ' ప్రచురింపబడ్డాయి.

1922 డిశంబర్‌లో గయలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో, కమ్యూనిస్టుల తరఫున మాట్లాడిన సింగారవేలు చెట్టియార్, "సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విరమించడంవల్ల గొప్ప విపత్తు దాపురించిందని" ఘాటుగా విమర్శించాడు. సహాయ నిరాకరణ ఉద్యమాన్ని కొనసాగించడంతో పాటు, కార్మిక సమ్మెలను, రైతు పోరాటాలను బలపర్చవల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాడు. కమ్యూనిస్ట్ మానిఫెస్టోతో పాటు మరికొన్ని కరపత్రాలను కూడా కమ్యూనిస్ట్‌లు ఆ సభలో పంచిపెట్టారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, కష్టజీవులకు ఆర్థిక, సాంఘిక సమానత్వం చేకూర్చాలని వివరించారు. భారత జాతీయ కాంగ్రెస్‌కు అనుబంధంగా, "సోషలిస్ట్ లేబర్ పార్టీ" ని స్థాపించడం మంచిదనే అభిప్రాయాన్ని డాంగే వెలిబుచ్చగా, 'లేబర్ కిసాన్ పార్టీ' ని స్థాపించడం అవసరమనే అభిప్రాయాన్ని, సింగారవేలు చెట్టియార్ వెల్లడించాడు. అలా ఒకవైపున వర్గ సంఘాల కొరకు ప్రయత్నిస్తూనే, మరో వైపున కమ్యూనిస్ట్‌లు కాంగ్రెస్‌లో వుంటూ, సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు కృషిచేశారు.

1928 వరకు కమ్యూనిస్ట్ వర్గాలు జాతీయోద్యమ ముఖ్య స్రవంతిలోనే కలిసి పనిచేశాయి. అయితే, వారు కాంగ్రెస్ నాయకత్వాన్ని, సామ్రాజ్యవాదంతో కాంగ్రెస్ రాజీ విధానాలను విమర్శిస్తుండేవారు. కాంగ్రెస్ వార్షిక సమావేశాల్లో రాయ్ తయారు చేసిన కమ్యూనిస్ట్ సిద్ధాంత ప్రకటనలను, కరపత్రాలుగా పంచేవారు. గాంధీతో రాయ్ విభేదించినా, గాంధీని గొప్ప మానవతావాదిగా రాయ్ ప్రస్తుతించేవారు. కాని, 1928 నుండి కమ్యూనిస్ట్‌లు తీవ్రవాద వామపక్షంగా మారారు. నాటినుండి, వారి దృష్టిలో గాంధీజీ బూర్జువాల ప్రతినిధిగా మారాడు.

భారతదేశంలో కమ్యూనిస్ట్ పక్షాలు ఏర్పడడం, ఆంగ్ల ప్రభుత్వాన్ని విశేషంగా కలవరపర్చింది. కార్మికవర్గ ఐక్యతను, కమ్యూనిస్ట్ పలుకుబడిని విచ్ఛిన్నం చేసేందుకు పెట్టుబడిదార్లు, ప్రభుత్వం చేతులు కలిపారు. బొంబే కార్మికుల ఐక్యతను భగ్నం చేసేందుకు, టెక్స్‌టైల్స్ మిల్లుల్లో పఠాన్లను చేర్చుకున్నారు. మతకలహాలను రెచ్చగొట్టారు. అందువలన, 1929 ఫిబ్రవరిలో బొంబేలో మతకలహాలుచెలరేగాయి. అయినా, కమ్యూనిస్ట్‌ల బలం తగ్గలేదు. సరికదా, బొంబేలో 1929 మార్చిలో సార్వత్రిక సమ్మె

BRAOU

## 16.8 విప్లవ కార్యకలాపాల వైఫల్యం

విప్లవవాదులు భారత స్వాతంత్ర్యోద్యమంలో, అత్యంత ఉత్తేజకరమైన పాత్రను నిర్వహించారు. దేశమాత సేవలో, ఎందరో సంతోషంగా ప్రాణాలను కూడా అర్పించారు. అయితే, వారు ఎన్ని త్యాగాలు చేసినా, తమ ఆశయ సాధనలో విఫలంగాక తప్పలేదు. దానికి అనేక కారణాలున్నాయి.

1. వ్యక్తిగతమైన హింసాయుత కార్యక్రమాలు ఎంత వీరోచితంగా ఉన్నప్పటికిని, వాటిని అన్నివిధాల అర్థబలం, అంగబలం ఉన్న సామ్రాజ్యవాదులు, సులభంగానే అణచివేయగలిగారు. 1857 తిరుగుబాటు తర్వాత, బ్రిటీష్ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ప్రజలను నిరాయుధులను చేసింది. దానికి ఒక పెద్ద గూఢచారి యంత్రాంగం ఉండి, నేరస్తులను సులభంగా పట్టి ఇస్తుండేది. పత్రికలు, ప్రేలుడు పదార్థాలు, సభ, సమావేశాలు మొదలైన వానికి సంబంధించి, ప్రభుత్వం అనేక చట్టాలను చేసి, విప్లవ కార్యకలాపాలను అష్టదిగ్బంధం చేసింది. వీటన్నిటికీ తోడు, బ్రిటీష్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన చర్యలుకూడ తీసుకుంది. పర్‌సివల్ స్పియర్ అన్నట్లు, బ్రిటీష్ ప్రభుత్వం మింటో మార్లే సంస్కరణలు ప్రవేశపెట్టి, "భారత ప్రజల దృష్టిని విప్లవ కార్యకలాపాల నుండి ప్రజాస్వామ్యంవైపు మళ్ళించింది."
2. ఈ విప్లవకారులకు సరియైన కేంద్ర సంస్థ లేదు. ఒకరికి తెలియకుండా ఒకరు, కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. దీనివలన కృషి, సమయం రెండూ వృధా అయ్యేవి. ఉమ్మడి ప్రణాళికగాని, కేంద్ర నాయకత్వంగాని వారికి లేవు. 1920 తర్వాత, ఈ విషయంలో కొన్ని ప్రయత్నాలు జరిగినా, అవి ఎక్కువగా వ్యవస్థీకృతం కాలేకపోయాయి. పైపెచ్చు, విప్లవవాదులకుగల సోషలిస్టు భావాలు అంత నిర్దిష్టంగా లేవు. కొందరు వివేకానందుని సాంఘిక ఆదర్శాలతో ప్రభావితులయ్యారు. ఐరోపాలోని అరాజకవాదులు, శూన్యవాదులు మొదలైన వారందరికి, ఒక సక్రమమైన రాజకీయ చింతన లేదు.
3. విప్లవవాదులకు ప్రజల ఆధారం లేకుండాపోయింది, సహజంగానే వారి సంఘాలన్నీ రహస్యంగా ఉండేవి. దానివలన, వారికి ప్రజల నమ్మకం పొందటానికి వీలులేక పోయింది. పైగా, వారు స్థాపించిన అనేక సమితులలో మధ్య తరగతి వారు వున్నారు. వారికి కర్షకులతోగాని, కార్మికులతోగాని పరిచయం ఉండేదిగాదు. ప్రజా పోరాటాలు నిర్వహించవలసిన వారు ప్రజలలో కలసిపోయినపుడే, వారిని తమవెంట నడిపించుకోగల్గుతారు.
4. గాంధీజీ సత్యాగ్రహ సిద్ధాంతాల్లో హింసకు తావులేదు. లక్ష్యంవలె, సాధనకూడా పవిత్రంగా ఉండాలని భావించిన గాంధీజీ, హింసాయుత చర్యలను ఆమోదించలేదు. ఈ విధంగా, వనరులు లేక, అఖిల భారత సంస్థలేక, ప్రజానాయకుల సానుభూతి పొందలేక, తమలోతమకుగల ముఠా సంఘర్షణలను ఆపుకోలేక పోవడంతో, విప్లవవాదులు ప్రపంచంలో అత్యంత వ్యవస్థీకృతమైన సామ్రాజ్యాధికారాన్ని ఎదుర్కొని, జయాన్ని పొందటం అనేది సాధ్యమయ్యే పనిగాదు.

## 16.9 విప్లవోద్యమ ప్రభావం

విప్లవవాదులు చేసిన త్యాగాలన్నీ విఫలమైనాయనుకుంటే, అది కేవలం భ్రమే అవుతుంది. వారి చర్యలను మొత్తం, స్వాతంత్ర్యోద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని చూడాలి. తాత్కాలికంగా వారు విఫలమైనప్పటికి, వారి చర్యలకు దీర్ఘకాలిక ప్రయోజనం ఉన్నది. తాత్కాలికంగా వారు విఫలమైనప్పటికి,

హర్తాళ్ చేయమని గాంధీజీ ఇచ్చిన పిలుపు దీనికంటె భిన్నమైంది గాదు. 1942 క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో కొందరు భారతీయులు అనుసరించిన పద్ధతులు, విప్లవవాదులు అనుసరించిన పద్ధతుల వంటివేనని, కొందరు చరిత్రకారుల అభిప్రాయం. ఈ విధంగా, విప్లవవాదుల ప్రభావం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దేశంపై చివరిదాక ఉన్నది. అరవింద ఘోష్ అన్నట్లు, ప్రభుత్వానికి హింసా జాడ్యం ఉన్నప్పుడు, ప్రజలు హింసాత్మక ప్రతిక్రియ చేయక తప్పదు.

5. నవీన కాలంలో అన్ని దేశాలు సామ్యవాద సిద్ధాంతాలను కొద్దిగానో, గొప్పగానో అనుసరిస్తూనే ఉన్నాయి. పెట్టుబడిదారీ దేశాలు కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టక తప్పడం లేదు. భారత విప్లవకారులు చాలమంది ఆనాడే సామ్రాజ్యవాదాన్ని గురించి బహిరంగంగానే ప్రకటించారు. వారి విధానాలు నచ్చని వారు ఉండవచ్చునుగాని, వారి ధ్యేయాలతో ఏకీభవించనివారు ఉండరు. మొట్టమొదట సామ్యవాద సిద్ధాంతాలను ప్రస్ఫుటంగా ప్రజల దృష్టికి తెచ్చింది, విప్లవ కారులే. భగత్‌సింగ్, బతుకేశ్వర్లు వారి వాఙ్మూలంలో దీనిని స్పష్టం చేశారు. బాంబులు తయారు చేయడంలోను, పోరాటాన్ని సాగించడంలోను, వారు కాలక్రమంగా ఎక్కువ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. చిట్టగాంగ్ ఆయుధగారాలపై దాడి, దీనికొక నిదర్శనం. బ్రిటీష్ వారిపై గెరిల్లా యుద్ధాన్ని సాగించడానికి, వారు సంకల్పించారు. మొగల్ సామ్రాజ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి, శివాజీ ఇలాంటి యుద్ధాన్ని సాగించాడు. వీరికి శివాజీ మార్గదర్శకుడయ్యాడు.

ఈ విధంగా విప్లవోద్యమం భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రధాన స్థానాన్ని సంపాదించింది.

## 16.10 సంగ్రహంగా

1. 1922లో చౌరీచౌరా ఉదంతం, సహాయ నిరాకరణోద్యమ నిలుపుదల, గాంధీజీ నిర్బంధం విప్లవ చర్యలకు దారితీసింది.

2. 1923వ సంవత్సరం చివరకు అనేక విప్లవ సంఘాలు పునరుద్ధరింపబడ్డాయి.

3. 1924లో హిందూస్తాన్ రిపబ్లికన్ సంఘం ఏర్పాటుతో, విప్లవ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఆకాలంలో సూర్యసేన్, భగత్‌సింగ్, రాజ్‌గురు మొదలైనవారు ముఖ్యమైన విప్లవకారులు. దేశం నుండి బ్రిటీష్ వారిని పారద్రోలి, భారతదేశంలో సమసమాజ, గణతంత్ర రాజ్యాన్ని నెలకొల్పడమే వారి ధ్యేయం.

4. 1924లో చిట్టగాంగ్ దోపిడీలో సూర్యసేన్ మొదలైనవారు అరెస్ట్ అయ్యారు.

5. రామ్‌ప్రసాద్ నాయకత్వంలో జరిగిన కకోరి రైలు దోపిడి మిక్కిలి ప్రసిద్ధిగాంచింది.

6. 1928లో సైమన్ కమీషన్ లాహోర్ వచ్చిన సందర్భంగా, లాలాలజపత్ రాయ్‌కి దెబ్బలు తగిలి మరణించటం. ఆతర్వాత సాండర్స్‌ను కాల్చిచంపటం. ఈ సంఘటనలే, లాహోర్ కుట్రకేస్‌గా పేరుగాంచాయి.

7. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో, విప్లవకార్యక్రమాలు కొనసాగాయి. ఈ విప్లవ కార్యక్రమాలు రెండవ లాహోర్ కుట్రకేస్‌కు దారితీశాయి.



BRAOU

6. Vaidehi Alladi : Freedom Movement in India, (1858-1947)

7. నాగభూషణం ముక్కామల : స్వాతంత్ర్య సమర చరిత్ర.

8. వెంకటరంగయ్య, మామిడిపూడి : భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, మూడవ భాగం, 1919-1947

BRAOU

- గాంధీ - ఇర్విన్ ఒడంబడిక ముఖ్యాంశాలను పేర్కొనగలగాలి.
- రౌండ్ టేబుల్ సమావేశాలు విఫలమైన తీరును చర్చించగలగాలి.
- కమ్యూనల్ అవార్డ్, పూనా ఒప్పందానికి ఎలా దారితీసిందో వివరించగలగాలి.
- శాసనోల్లంఘనోద్యమ చివరి దశను విశ్లేషించగలగాలి.

## 17.1 పరిచయం

1930లో ప్రారంభమైన ఉప్పు సత్యాగ్రహం భారత స్వాతంత్ర్య సమరంలో ఒక ప్రముఖ ఘట్టం. 1929లో జరిగిన లాహోర్ సమావేశంలో స్వాతంత్ర్యం సంపాదించడానికి, పన్నుల నిరాకరణతో కూడిన శాసనోల్లంఘన కార్యక్రమం సాగించడానికి, అఖిల భారత కాంగ్రెస్‌కు అధికార మివ్వబడింది. ఈ శాసనోల్లంఘనోద్యమంలో లక్షలాది భారతీయులు పాల్గొన్నారు. ఈ ఉద్యమం మహాత్మా గాంధీ నాయకత్వంలో దేశమంతటా వ్యాపించి, బ్రిటీష్ ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారింది. 1931 గాంధీ - ఇర్విన్ ఒప్పందంతో ఉప్పు సత్యాగ్రహం ఆగిపోయింది. తర్వాత 1932 - 34 లో జరిగిన ఉద్యమంలో కూడా, లక్షలాది ప్రజలు స్త్రీలు, పిల్లలతోసహా పాల్గొన్నారు. ఈ ఉద్యమం క్రమంగా 1942 'క్విట్ ఇండియా' ఉద్యమానికి దారితీసింది.

## 17.2 లాహోర్ కాంగ్రెస్ సమావేశం

1929 డిశంబర్ 29న, రావి నదీతీరాన లాహోర్‌లో జాతీయ కాంగ్రెస్ చారిత్రాత్మక సమావేశాన్ని జరిపింది. 30వేల మంది ప్రతినిధులు, ప్రేక్షకులు హాజరయ్యారు. అధ్యక్ష పదవి మోతీలాల్ నెహ్రూనుండి జవహర్‌లాల్ నెహ్రూకు సంక్రమించింది. ఆయన యువకుడు, చైతన్యవంతుడు. ఆయన అధ్యక్షత సమావేశానికి ప్రత్యేకతనిచ్చింది. తన అధ్యక్ష ఉపన్యాసంలో జవహర్‌లాల్ నెహ్రూ, దేశ స్వాతంత్ర్యం పరమ పవిత్రమైన ఆదర్శంగా ప్రజలందరు భావించాలని, దానిని సాధించడానికి ఎన్నో త్యాగాలు చేయడానికి సిద్ధపడాలని, ఎంతో ఉత్తేజంగా మాట్లాడారు.

గాంధీజీ ఆరు సంవత్సరాలు (1922-1928) రాజకీయాల నుండి దూరంగా ఉండి, 1928 మార్చిలో, నూతన దీక్షతో తిరిగి రాజకీయ రంగంలోకి ప్రవేశించి, స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించారు. ఆయన లాహోర్ కాంగ్రెస్‌లో, దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిన ప్రధాన తీర్మానాలను ప్రతిపాదించారు. అందులో:

(1) కాంగ్రెస్ నిర్మాణ విధానంలోని మొదటి సూత్రం "స్వరాజ్యం" అన్న మాటకు, "సంపూర్ణ స్వాతంత్ర్యం" అని అర్థమని (2) సంపూర్ణ స్వాతంత్ర్యం సంపాదించడానికి కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లోగాని లేక దేశంలోని అన్ని ప్రాంతాల్లోగాని, పన్నుల నిరాకరణతోగూడిన శాసనోల్లంఘన కార్యక్రమం తగిన సమయంలో నడిపించుటకు అఖిల భారత కాంగ్రెస్ కమిటికి అధికారమివ్వడం, (3) ప్రస్తుత పరిస్థితుల్లో, కాంగ్రెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రాతినిధ్యం వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదనడం (4) జాతీయోద్యమంలో పాల్గొను కాంగ్రెస్ వారు ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని, రాబోయే ఎన్నికలలో జోక్యం కల్పించుకొనకుండటం (5) శాసనసభలలోగాని, కమిటీలలోగాని ప్రస్తుతం సభ్యులుగా ఉండే కాంగ్రెస్ వారు, వారి సభ్యత్వాలకు రాజీనామా చేయాలని నిర్ణయించడం ముఖ్యమైనవి.

గాంధీజీ ఇలాంటి లేఖను వైస్రాయ్‌కి రాయడం కాంగ్రెస్ వర్గాలకు దిగ్భ్రాంతిని కల్గించింది. వైస్రాయ్ గాంధీజీ లేఖకు ఎలాంటి సమాధానం చెప్పక పోవడంతో, శాసనోల్లంఘనం తప్ప వేరొక మార్గాంతరం లేదని గాంధీజీకి స్పష్టమైంది.

1930 ఫిబ్రవరి 14,15,16 తేదీల్లో, కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం సబర్మతి ఆశ్రమంలో సమావేశమై, ఉద్యమాన్ని నడపడానికి గాంధీజీని సర్వసేనాధిపతిగా నియమించి, శాసనోల్లంఘనం గురించి తీర్మానం చేసింది. ఉద్యమం పూర్తిగా అహింసా పద్ధతులపై నిర్వహించాలని స్పష్టం చేయబడింది. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహ రూపంలో ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత, అఖిల భారత కాంగ్రెస్ కమిటి అహ్మదాబాద్‌లో సమావేశమై, ఉద్యమంలో ప్రజలందరు పాల్గొనడానికి అనుమతించింది.

కాంగ్రెస్ కార్య నిర్వాహక వర్గం సమావేశమైన తర్వాత కూడా కొన్ని రోజుల వరకు, ఉద్యమం ఏ రూపంలో సాగవల్సిందీ, గాంధీ నిర్ణయించలేదు. దానిని గురించి ఆలోచించి, తుదకు అది ఉప్పు శాసనాన్ని ఉల్లంఘించే రూపంలో ఉండవల్సిందిగా నిర్ణయించారు. ఈ నిర్ణయం, ఆయన ప్రతిభకు, దూరదృష్టికి తార్కాణం. ఉప్పు శాసనం మూలంగా, ప్రజలందరికీ నష్టం కల్గింది. ఉప్పు అందరికీ అవసరం. ఈ శాసనం ప్రకారం, ఉప్పును తయారుచేసే హక్కు, ఒక్క ప్రభుత్వానికి మాత్రమే ఉండేది. ఈ శాసనాన్ని ఉల్లంఘించడమంటే, ప్రజలే స్వయంగా ఉప్పును తయారు చేయడం అన్నమాట. మొదటినుండీ గాంధీజీ, స్వాతంత్ర్య పోరాటంలో సామాన్య ప్రజలు పాల్గొనడం అవసరమని భావించారు. అంతేగాక, ఈ ఉల్లంఘనలో గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా, సముద్ర తీర ప్రాంతాల్లోని వారు పాల్గొనడం సులభ సాధ్యం. దేశంలోని నగర ప్రజలకంటే, గ్రామీణ ప్రజలకే ఎక్కువ ప్రాధాన్యం ఉన్నట్లు గాంధీజీ ఎప్పుడూ భావించేవాడు. దీనికితోడు, ఇందులో పురుషులతోపాటు స్త్రీలుకూడా పాల్గొనడం సాధ్యమౌతుంది. స్వాతంత్ర్య సంపాదనలో స్త్రీలకు గొప్ప పాత్ర ఉండాలనేది, గాంధీ సిద్ధాంతాల్లో ఒకటి. పై విషయాలను దృష్టిలో పెట్టుకొని, శాసనోల్లంఘన ఉద్యమం ఉప్పురూపాన్ని ధరించాలని ఆయన నిర్ణయించడం, సర్వ విధాలా ప్రశంసించదగింది.

గాంధీజీ ఒక వెర్రివాడని చాలామంది అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంతో సహా, అనేకమంది ఆయనని అవహేళన చేశారు. కాని, లక్షలాది భారతీయులు ఉప్పును సాధనంగా తీసుకొని, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. ఈ అస్త్రాన్ని కనిపెట్టిన గాంధీ, ప్రపంచంలో వారందరికీ ప్రశంసా పాత్రుడయ్యాడు.

BRAOU

## 17.3.1 ఉప్పు సత్యాగ్రహం

1930, మార్చి 12వ తేదీన, గాంధీజీ 79 మంది అనుచరులతో, 200 మైళ్ళ దూరం కాలినడకన ప్రయాణం చేసి, సముద్ర తీరమందున్న దండి గ్రామంలో ఉప్పు శాసనోల్లంఘనం చేయుటకై, తన జైత్రయాత్రను ప్రారంభించారు. దారిపొడుగునా, గ్రామీణ ప్రజలు వేలాది సంఖ్యలో ఆయనని దర్శించి, ఉప్పు శాసనాన్ని ఉల్లంఘించి, శాసనోల్లంఘన కార్యక్రమంలో పాల్గొనుటకు సంసిద్ధులయ్యారు. ఈ విధంగా, 24 రోజులు పాదయాత్ర చేసి, ఏప్రిలు 5న ఆయన తన అనుచరులతో దండి గ్రామాన్ని చేరారు.

జలియన్‌వాలాబాగ్ ఘోరాలు జరిగినప్పటినుండి, దేశంలో ఏప్రిల్ 6 నుండి 13 వరకు, ఏడు రోజులను జాతీయ వారంగా ప్రజలు పరిగణిస్తూ వచ్చారు. అందుచేత, ఏప్రిల్ 6 ఒక పవిత్ర దినంగా భావింపబడుతూ వచ్చింది. గాంధీ అలాంటి రోజుననే, భారతదేశ విముక్తికై తాను తలపెట్టిన ఉప్పు శాసనోల్లంఘనాన్ని ప్రారంభించదల్చి, ఉదయమే అనుచరులతో సముద్ర స్నానం చేసి, దైవ ప్రార్థనలు

గాంధీజీ నిర్బంధించబడిన తర్వాత, ఆయన అనుచరులు మరింత పట్టుదలతో ఉప్పు కొటారులపై దాడులు సాగించవల్సిందిగా నిర్ణయించుకొన్నారు. దర్శన గ్రామ కొటారుపై మే 16న, 21న, జూన్ 3వ తేదీన, మూడు దాడులను సాగించారు. వాడాలా గ్రామ కొటారుపై మే 19, 22, 25న, జూన్ 1వ తేదీన దాడులు జరిగాయి. వీటిలో, కాంగ్రెస్ స్వచ్ఛంద సైనికులు వేలసంఖ్యలో పాల్గొన్నారు. దాడిచేసిన వారిపట్ల లాఠీలు ధరించిన పోలీసులు, సైనికులు యమకింకరులవలె ప్రవర్తించి, వారిని ఎన్నో విధాలుగా దెబ్బలకు, బాధలకు గురిచేయడమేగాక, వారిపై తుపాకీ కాల్పులు జరిపి, ప్రాణనష్టాన్ని కల్గించారు. గాంధీ ఆదేశానుసారం, సత్యాగ్రహులు బాధలన్నింటినీ భరించారేగాని, ఎదుటి వారిపై ఎలాంటి ప్రక్రియకు పూనుకొనలేదు.

శాసనోల్లంఘనోద్యమంలో ప్రదర్శింపబడిన త్యాగనిరతి, క్రమశిక్షణను గూర్చి, గాంధీగారు తను ఆదర్శ సిద్ధాంతాలతో అనుచరులను ఏవిధంగా ప్రభావితం చేసింది, అమెరికన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరి వెబ్ మిల్లర్ వివరంగా ప్రస్తుతించారు.

శాసనోల్లంఘన ఉద్యమం మనదేశంలోని మధ్య తరగతి వర్గాల్లో ఒక పెద్ద సంచలనం లేవదీసింది. దానిలో భాగంగా, వేలాదిమంది స్త్రీలు, ఉద్యమంలోకి దూకారు. ఇంతకు ముందు కేవలం కాలేజి విద్యార్థులు, మోతీలాల్ నెహ్రూ కుటుంబంవంటి కులీన కుటుంబాలకు చెందిన స్త్రీలు, ఉద్యమంలో పాల్గొనేవారు. కాని, ఉప్పుసత్యాగ్రహ ఉద్యమంలో అన్ని వర్గాలకు చెందిన స్త్రీలు పాల్గొనడంతో, స్త్రీల పాత్ర అమోఘమైందని ఆంగ్లేయులే ఒప్పుకొన్నారు. స్త్రీ జనోద్ధరణకు ముప్పాతిక శతాబ్దం వరకు, సంస్కరణోద్యమాలు చేయలేని పనిని, గాంధీజీ మూడువారాలలో చేయగలిగిగాడు.

స్త్రీలు ఈ విధంగా ముందుకు వచ్చి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నందువల్ల, స్వతంత్రం రాగానే వారికి, మగవారితో సమానంగా అన్ని హక్కులు లభించాయి. వారు, తమ హక్కులకై, విదేశాల్లోని తమ సోదరీమణులవలె, వేరే పోరాటాలను సాగించవలసిన అవసరం లేకుండా పోయిందని జె. బి. కృపలాని అన్నారు.

శాసనోల్లంఘన ఉద్యమం, స్వరాజ్య సంపాదనార్థం భారతీయులు పరాయి ప్రభుత్వంతో సాగించిన పోరాటం. ఆ పోరాటం అనేక రూపాలను ధరించింది. కల్లు దుకాణాలను పికెటింగు చేయడం, ఆబ్కారీ వేలంపాటలను పాడరాదని కంట్రాక్టర్లను ప్రోత్సహించడం, ప్రభుత్వానికి ఏటేటా లభించే ఆదాయాన్ని తగ్గించడంలో ఒక సాధనమైంది. మధ్యప్రదేశ్, బొంబాయి రాష్ట్రాల్లో సత్యాగ్రహులు అటవీ శాసనాలను ఉల్లంఘించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వారు ఈతచెట్లను, తాటిచెట్లను కొట్టివేసి, మద్యపాన నిషేధంతోపాటు, ప్రభుత్వ ఆదాయాన్ని కూడా తగ్గించారు. గుజరాత్‌లోని బార్డోలీ తాలూకాలోను, ఉత్తరప్రదేశ్‌లోను, బెంగాల్‌లోని మిడ్నపూర్ జిల్లాలోను, పన్నుల నిరాకరణ ఉద్యమం చురుకుగా సాగింది. కర్నాటక రాష్ట్రంలో కూడా, పన్నుల నిరాకరణోద్యమం భారీ ఎత్తున సాగింది. అన్ని రాష్ట్రాల్లో గ్రామోద్యోగులనేకులు రాజీనామాచేసి, శిస్తు వసూళ్ళు సాధ్యంకాకుండా చేశారు. బెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాల్లో బ్రిటీష్ వస్త్రాల బహిష్కరణ అతితీవ్రంగా సాగింది.

గాంధీజీ అరెస్ట్ అయిన తర్వాత, కాంగ్రెస్ కార్యవర్గం వారు అలహాబాద్‌లో సమావేశమై బ్రిటీష్ వస్త్రాలనేగాక, వస్తువులనన్నింటిని పూర్తిగా బహిష్కరించాలని, బ్రిటీష్ బ్యాంకింగు సంస్థలను, నౌకా కంపెనీలను, ఇతర సంస్థలను బహిష్కరించాలని తీర్మానించారు. వస్త్రాల బహిష్కరణ ఫలితంగా, ఖద్దరుకు గిరాకీ పెరిగింది. ఈ విధంగా, శాసనోల్లంఘన ఉద్యమం అన్ని వర్గాలవారి సహకారంతో,

B R A O U

లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభకు విచ్చేసిన గఫార్‌ఖాన్, తన అనుచరులతో సహా కాంగ్రెస్ ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన పెద్ద అన్న డాక్టర్ ఖాన్‌సాహెబ్‌తో కలిసి, అహింసాత్మక గాంధీ ఉద్యమాన్ని బలపరుస్తూ, అనేక మంది పఠాన్‌లను తయారు చేశారు. ఫ్రాంటియర్ గాంధీ అని ప్రఖ్యాతి వహించారు. మొట్టమొదట ఆయన పఠాన్‌జిల్లా లేక కొండతెగల సమితి జాతీయవాదుల శాఖను ఏర్పాటు చేశారు. దీనినే, 'ఖుదై ఖిద్‌మత్ గార్స్', అంటే భగవంతుని సేవకులు అనేవారు. వీరు ధరించే దుస్తుల వల్ల, వీరిని 'రెడ్‌షర్ట్స్' అని ప్రజలు అంటుండేవారు. పఠాన్ ప్రాంతీయ జాతీయవాదుల ఐక్యత కావాలనీ, వలసరాజ్యాధిపత్యానికి వ్యతిరేకంగా సమరం జరపాలనీ, హస్త కళా కార్మికుల పేదరికాన్ని రూపుమాపాలనీ వీరుకోరారు. పామర జనం, పేద కర్షకులు, పట్టణ హస్తకళా కార్మికులు కూడా వీరిని బలపరిచారు. 1930లో 'ఖుదై ఖిద్‌మత్ గార్స్' సంఖ్య, 80 వేలు ఉండేది. గఫార్‌ఖాన్ 1928 లో 'ఫక్తూన్' అనే పత్రికను ప్రారంభించారు.

ఏప్రిల్ 23న శాసనోల్లంఘన చేసేందుకు గఫార్‌ఖాన్ నిర్ణయించాడు. ఏప్రిల్ 22న ఉత్మంజాయ్ గ్రామంలో బహిరంగ సభ జరిపేందుకు ఆయన పూనుకున్నారు. సభ ముగిసిన పిమ్మట, గఫార్‌ఖాన్‌తోపాటు అబ్దుల్ అక్బర్ ఖాన్, షా నవాబ్‌ఖాన్ మొదలైన వారిని అరెస్టు చేశారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చిపోవద్దని గఫార్‌ఖాన్ విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిని ఉత్మంజాయ్ గ్రామ ప్రజలు మన్నించారు. కాని, నాయకులను మార్దాన్ జైలుకు తీసుకుపోతున్న పోలీస్ వ్యానులకు 'చార్‌సదా' గ్రామ ప్రజలు అడ్డగించి, వాటిని కదలనివ్వకుండా రోడ్డుమీద అడ్డంగా పడుకున్నారు. అలా అవరోధం కల్గించకూడదని గఫార్‌ఖాన్ చేసిన విజ్ఞప్తిని మన్నించి, పోలీస్ వ్యాన్‌కు దారిచ్చారు. వ్యానులు వెళ్ళిపోయాయి. మార్దాన్ మేజిస్ట్రేట్ సరిహద్దు గాంధీకి, ఇతర నాయకులకు మూడేళ్ళ కఠిన శిక్ష విధించాడు. అక్కడికి మిలిటరి ఆఫీసర్ల కక్ష తీరక, చార్‌సదా గ్రామ ప్రజలమీద విరుచుకుపడ్డారు. ఆవార్త తెలియగానే, చుట్టుప్రక్కల గ్రామాలనుండి వేలాది ప్రజలు చార్‌సదాకు వచ్చి, జైలును చుట్టుముట్టారు. అప్పుడు జరిగిన కాల్పుల్లో అనేకులు చనిపోయారు.

23వతేది ఉదయానికల్లా, పెషావర్‌లోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులను, అనేకమంది రెడ్‌షర్ట్స్ వలంటీర్లను పోలీస్‌లు అరెస్టు చేశారు. ఆ వార్త తెలియగానే, ప్రజలు తండోపతండాలుగా చేరి, వీడ్కోలు చెప్పారు. నాయకులను తీసుకొని వెళ్తున్న పోలీస్ వ్యాన్ టైర్ పగిలిపోయింది. కాగా, కాంగ్రెస్ నాయకులు తమంతట తామే కాలినడకన కాబూల్‌గేటు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తుండగా, వేలాది ప్రజలు వారివెంట నడిచారు. అంతలో, మూడు సైనిక శకటాలు వెనుక వైపునుండి వచ్చి, ప్రజల మధ్యగా దూసుకు పోయాయి. ఆ శకటాల క్రిందపడి అనేకమంది చనిపోయారు. చాలామందికి గాయాలు తగిలాయి. అలా చొప్పకట్టల్లో తొక్కుకుంటూ పోతున్న సాయుధ శకటాల్లో ఒక దానికి, నిప్పు అంటుకొన్నది. మోటార్ సైకిల్‌పై ఉన్న ఒక ఇంగ్లీష్ అధికారి క్రిందపడి పోగా, మరొక సైనిక శకటం అతని మీదుగా వెళ్ళింది.

గాయపడిన వారిని, చనిపోయినవారి శవాలను తీసుకుపోయేందుకు ప్రజలు ప్రయత్నించినపుడు, పోలీస్ కాల్పులు జరిపారు. అప్పుడు మరికొందరు మరణించారు. అయినా, ప్రజలు వెనుకాడలేదు. మొత్తంమీద, మూడుసార్లు కాల్పులు జరిగాయి. మూడు వందలమంది మరణించారు. చివరకు, గాయపడిన వారిని ప్రజలు తీసుకుపోయి, డాక్టర్ ఖాన్ సాహెబ్ హాస్పిటల్లో చేర్చగల్గారు. అరవై శవాలను ఖిలాఫత్ ఆఫీస్‌కు, తక్కిన శవాలను ఇతర తావులకు చేర్చగలిగారు.

లేకుండానే సమావేశం జరగవల్సి వచ్చింది. బ్రిటీష్ రాజు సమావేశాన్ని ప్రారంభింపగా, లేబర్ పార్టీ ప్రధాన మంత్రి రామ్సే మేక్‌డొనాల్డ్ అధ్యక్షత వహించారు. ఇంగ్లాండ్‌లోని వివిధ పార్టీలకు చెందిన 16 మంది, సంస్థానాల నుండి 16 మంది, ఆంగ్ల పాలనలోని భారతదేశం నుండి 57 మంది, ప్రతినిధులు చర్చలకు ఆహ్వానింపబడ్డారు.

ప్రధాని మేక్‌డొనాల్డ్ ఈ సమావేశంలో చర్చించడానికిగాను, కొన్ని ముఖ్య ప్రతిపాదనలు చేశాడు. అవి, 1) భారతదేశానికి ఒక సమాఖ్య ఉండటం 2) తగిన 'రక్షణల'తో రాష్ట్రాలలో పూర్తి స్వయం పాలన 3) కొన్ని పరిమితులకు లోబడి, కేంద్రంలో పాక్షికంగా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని నెలకొల్పడం.

ఇందులో, సమాఖ్య సూత్రాన్ని అందరు ఆమోదించారు. రాష్ట్రాల స్వయం పాలనను గురించి ఎటువంటి అభ్యంతరం ఉండటానికి వీలులేదు. ఐతే, రక్షణల గురించి, మంత్రులపైగల అదుపులను గురించి, అందరికీ కొన్ని అభిప్రాయ బేధాలు వచ్చాయి. మూడవ ప్రతిపాదన కూడ, అందరికీ ఆమోదయోగ్యమైంది.

ఐతే, మతపరమైన ప్రాతినిధ్యం గురించి అభిప్రాయ బేధాలు పొడసూపి, పెద్దగా చర్చలు జరిగాయి. మామూలుగానే జిన్నా ప్రత్యేక నియోజక వర్గాలను కోరుతూ, తన 14 అంశాలను సమర్థించు కుంటూ మాట్లాడాడు. షెడ్యూల్డ్ కులాల ప్రతినిధి అంబేద్కర్ కూడ, ప్రత్యేక నియోజక వర్గాలు కావాలని పట్టుబడ్డాడు. హిందూ ప్రతినిధులు మాత్రం, అల్పసంఖ్యాక వర్గాల వారికి కొన్ని సీట్లను కేటాయిస్తూ, సంయుక్త నియోజక వర్గాలు ఉండాలని వాదించారు. ఈ విధంగా, మొదటి రౌండ్ టేబుల్ సమావేశం సుదీర్ఘమైన చర్చలు జరిపి, అసలు సమస్యను పరిష్కరించలేక పోయింది. ఈ విభేదాలవల్ల, సమావేశం 1931 జనవరి 1 వరకు వాయిదా వేయబడింది. కొన్ని రాజ్యాంగ సంస్కరణలను ఆమోదించిన బ్రిటీష్ ప్రధాన మంత్రి, 'మత పర విభేదాలను భారతీయులు తమలో తామే పరిష్కరించుకొనవలెనని' స్పష్టం చేశాడు. నూతన రాజ్యాంగ సంస్కరణలను త్వరలో అమలు చేయవలెనని, ప్రభుత్వం ఆకాంక్షిస్తుందని, శాసనోల్లంఘనోద్యమాన్ని నడుపుతున్న నాయకులు, ఈ విషయంలో సహకారం అందించగలరనే ఆశాభావం వెలిబుచ్చారు.

భారతీయులు ఒక జాతికి చెందినవారు కారని, వారిలో ఎన్నో చీలికలు ఉన్నవని ప్రపంచానికి చాటించే ఉద్దేశంతో, బ్రిటీష్ ప్రభుత్వం ఈ సమావేశంలో పాల్గొనుటకు సభ్యులను నియమించింది.

ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు ఉండవలెనని, శాసనసభలలో ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండ వలెనని ముస్లింలు పట్టుబట్టారు. కాని, హిందూ మహాసభ ప్రతినిధులుగా వెళ్ళిన జయకర్ మొదలైన వారు మరికొందరు దీనిని ప్రతిఘటించారు. అందుచేత, ఈ సమస్యకు పరిష్కారం కుదరలేదు. సమావేశం ముగిసిన నాడు ముస్లిం ప్రతినిధులు ఈ సమస్య పరిష్కారం కాని పక్షంలో, ఏలాంటి రాజ్యాంగానికి తాము అంగీకరింపజాలమని ఒక ప్రకటన చేశారు.

మొదటి సమావేశం జరుగుతున్న కాలంలోనే, బ్రిటన్‌లో విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న ముస్లిం యువకుడు రహమత్ అలీ, ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రాలనన్నింటినీ కలిపి, పాకిస్తాన్ అనే ప్రత్యేక రాజ్యంగా ఏర్పడడం ఒక్కటే, హిందూ ముస్లిం సమస్యకు పరిష్కార మార్గమని ప్రప్రథమంగా ఉద్ఘాటించాడు. అదే సమయంలో, అలహాబాద్‌లో సమావేశమైన ముస్లిం లీగ్‌కు అధ్యక్షత వహించిన ప్రఖ్యాత కవి, తత్త్వవేత్త ఇక్బల్ కూడ ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశ కాలంలో దేశ విభజనకు పునాదులు ప్రారంభం కావడం, గుర్తించదగ్గ విషయం.

గాంధీజీ ఒప్పందాన్ని అంగీకరించడానికి కారణాలు ఏమైనా, ఆంగ్ల ప్రభుత్వ పాలనాచరిత్రలో ప్రప్రథమంగా, జాతీయ కాంగ్రెస్‌ను సమ రాజకీయ ప్రత్యర్థిగా గుర్తించడం జరిగింది. పరిష్కారానికి, రాజీకి, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే అర్హత కలిగినట్లుగా అంగీకరింపబడింది. ఆలోచనతోగాని, అనాలోచితంగాగాని, ఆంగ్ల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి ఒక జాతీయ హోదాను, రాజకీయ అధికారాన్ని, గాంధీ - ఇర్విన్ ఒప్పందం ద్వారా సంక్రమింపచేసింది.

కాంగ్రెస్‌లోని అతివాదులు ఒడంబడికను విమర్శించినట్లే, బ్రిటీష్ వారిలో కన్‌సర్వేటివ్ పక్షంవారు, లిబరల్ పక్షం వారు, భారతదేశంలోని ఉన్నత ఉద్యోగ వర్గానికి చెందిన బ్రిటీష్ వారు, అనధికార ఐరోపా వారు ఒడంబడికను నిరసించారు. ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన గాంధీతో చర్చలకు సిద్ధపడడం, ఆయన వాంఛలను తీర్చడం, బ్రిటీష్ వారి పేరు ప్రతిష్టలకు ఒక గొడ్డలి దెబ్బవంటిదని వారు భావించారు. వీలైన పక్షంలో, ఏదో ఒక మిషను ఆధారం చేసుకొని ఒడంబడికను రద్దుగావించడం బ్రిటీష్ వారికి గౌరవకరం అనికూడ వారు భావించారు. ఇర్విన్ ప్రభువు వెళ్ళిపోవడం, ఆయన స్థానంలో విల్లింగ్టన్ ప్రభువు గవర్నర్ జనరల్ కావడం, ఈ భావానికి దోహదం కల్పించింది. ఒడంబడికలోని షరతులకు విరుద్ధంగా గవర్నర్లు, ఉద్యోగులు ప్రవర్తించ సాగారు. గాంధీజీ ఈ విషయాన్ని విల్లింగ్టన్ దృష్టికి తేగా, ఆయన కాంగ్రెస్‌వారే షరతులకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని జవాబు చెప్పాడు. ఇదిగాక, ఉత్తరప్రదేశ్‌లోను, సరిహద్దు రాష్ట్రంలోను. బార్డోలీ తాలూకాలోను అధికారులు, రైతులపైన, ఇతర సామాన్య ప్రజలపైనా, చట్టవిరుద్ధమైన కఠిన చర్యలను తీసుకొనసాగారు. గాంధీజీ విసిగి, కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గంవారి అనుమతితో, లండన్‌లో జరగనున్న రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన నిరాకరించారు.

మార్చి 21 న వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన కాంగ్రెస్ సాంవత్సరిక సమావేశం, కరాచీలో జరిగింది. అది గాంధి - ఇర్విన్ ఒడంబడికను ఆమోదించింది. కాని, యువకులు ఒప్పందం పట్ల సుముఖత వ్యక్తం చేయలేదు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను లాహోర్ కుట్రకేస్ సందర్భంగా ఉరితీయడం, వారి ఆగ్రహానికి కారణమైంది. ఈ వార్త దేశాన్ని యావత్తూ విషాద సాగరంలో ముంచింది. గాంధీజీ ఈ విప్లవవీరుల మరణ శిక్షను, యావజ్జీవ కారాగార శిక్షగా మార్చేందుకై వైస్రాయితో గట్టిగా పట్టుబట్టలేదని భావించిన యువకులు, గాంధీజీకి నల్లజెండాలు చూపారు. మృత వీరుల త్యాగాన్ని, ధైర్యాన్ని ప్రశంసిస్తూ కాంగ్రెస్ ఒక తీర్మానం చేసింది.

మార్చి 23, 24, 25 తేదీలలో కాన్పూర్ నగరంలో అతి ఘోరమైన హిందూ-ముస్లిం కలహాలు సంభవించి, హిందువుల దుకాణాలు, దేవాలయాలు దగ్ధం కావడం, దోపిడీ చేయడం జరిగింది. వారిని రక్షించుటకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు. ఈ కొట్లాటలో, 166 గురు ప్రాణాలు కోల్పోయారు. 480 మంది గాయపడ్డారు. గణేశ్ శంకర్ విద్యార్థి కొట్లాటలను ఆపుటకు ప్రయత్నం చేయగా, అతడుకూడ హత్యచేయబడ్డాడు.

రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతినిధులను పంపడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా అంగీకరించింది. సుదీర్ఘ చర్చల పిదప, కాంగ్రెస్ గాంధీజీని తమ పార్టీ ఏకైక ప్రతినిధిగా లండన్ పంప నిశ్చయించింది. మతకలహాలవల్ల కలవరం చెందిన గాంధీజీ, మత సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళికను సిద్ధం చేశారు.

BRAOU

చడానికి ఒక విచారణ కమిటీని నియమించుటకు అధికారులు అంగీకరించారు. ఆయన లండన్ వెళ్ళిన తర్వాత కమిటీ ఒకటి నియమింపబడినా, కాంగ్రెస్ ప్రతినిధిగా విచారణలో పాల్గొన్న వల్లభ్ భాయి పటేల్‌తో ఆ కమిటీ సహకరించనందున విచారణ ఫలప్రదం కాలేదు. 1931లో ఉత్తర ప్రదేశ్‌లో తీవ్ర ఆర్థిక దుస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పన్నుల నిరాకరణను ఇక్కడ ప్రారంభించి, గాంధీ-ఇర్విన్ ఒప్పందం తరవాత ఉద్యమాన్ని విరమించింది. ప్రభుత్వం వాగ్దానం చేసిన భూమిశిస్తు మాఫీని అమలు పర్చలేదు. పైగా, వెంటనే పన్నుల బకాయిలు చెల్లింపమని నిర్బంధించింది. అంతటా భూమిశిస్తు చెల్లింపవద్దని కాంగ్రెస్ రైతులను కోరింది. ఫలితంగా, కాంగ్రెస్ నాయకులు నెహ్రూ, పురుషోత్తందాస్ టాండన్ అరెస్ట్‌చేయబడ్డారు. ఉత్తర సరిహద్దు రాష్ట్రంలో ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ 'రెడ్‌షర్ట్స్' సంస్థను నిషేధించారు. వేలాది స్వచ్ఛంద సేవకులను నిర్బంధించారు.

బెంగాల్‌లోని వ్యవహారాలు మరింత భీకరరూపం దాల్చాయి. విప్లవకారులు అధికారులను కొందరిని హత్యచేయడం మిషగా తీసుకొని, ప్రభుత్వం అనేక ఆర్డినెన్సులను జారీచేసి, అనుమానాస్పదులందరినీ విచక్షణా రహితంగా నిర్బంధించింది. హిజ్లీ జైలులో నిర్బంధించిన రాజకీయ ఖైదీలపై కాల్పులు జరపగా ఎందరో ప్రాణాలు కోల్పోయారు. చిట్టగాంగ్ నగరాన్ని అనధికార ఐరోపా వారు, వారికి సహాయపడిన రౌడీమూకల స్వాధీనంలో ఉంచి, వారిచేత అనేక దోపిడీలను చేయించింది. శాంతి భద్రతలను కాపాడవలసిన పోలీసులే ప్రజలను రక్షించలేదు. గాంధీ-ఇర్విన్ ఒడంబడికలో ఆర్డినెన్సుల రద్దు చేయవలసిందిగా ఒక షరతు చేర్చబడింది. కాని, వాయవ్య రాష్ట్రంలోను, ఉత్తర ప్రదేశ్‌లోను, బెంగాల్‌లోను ఆర్డినెన్స్‌ల రాజ్యం పునః ప్రతిష్ఠితమైంది. ప్రభుత్వ చర్యలవల్ల ఇంతకు ముందున్న సుహృద్భావ వైఖరి నశించిందని గాంధీ వైస్రాయికి తంతి పంపగా ప్రభుత్వ దమన చర్యలను సమర్థిస్తూ, వైశ్రాయి సమాధాన మిచ్చాడు. దానిని బట్టి, కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి ప్రభుత్వం నూతన పథకాన్ని రూపొందించినట్లుగా స్పష్టమైంది. కొత్తగా అమలుచేసిన శాసనాల పూర్వాపరాలపై, బహిరంగ నిష్పాక్షిక విచారణ జరిపించమని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి ప్రభుత్వాన్ని సవాలు చేసింది. దీనికి సరైన సమాధానం రాకుంటే, శాసనోల్లంఘనను తిరిగి చేపట్టగలమని హెచ్చరించారు. గాంధీని కలుసుకొని ప్రభుత్వ విధానాల గురించి చర్చించుటకు విల్లింగ్టన్ నిరాకరించాడు. నిరాకరించుటకు ఏవో కారణాలు చూపించాడు. కాని, అవి ఎంత మాత్రం సందర్భోచితంగా లేనందున, కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం జనవరి 4న, శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించింది. ప్రజలందరు శాంతియుతంగా దానిలో పాల్గొనవల్సిందిగా కోరింది.

జనవరి 4న, ప్రభుత్వం గాంధీని, ఇతర నాయకులను ఏలాంటి నేరారోపణననుగాని, విచారణనుగాని చేయక, జైళ్ళలో నిర్బంధించింది. నాయకులు లేకపోయినా, ప్రజలు తమంతటతాము శాసనోల్లంఘన ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించారు.

శాసనాలను ఉల్లంఘించి, శిక్షలను అనుభవించుటకు లక్షల సంఖ్యలో ప్రజలు సిద్ధపడ్డారు. వారిని నిర్బంధించుటకు జైళ్ళు చాలలేదు. అందుకుగాను కాంపు జైళ్ళు, తాత్కాలిక జైళ్ళు నిర్మింపబడ్డాయి. ఇవికూడ, జైలు వెళ్ళుటకు సిద్ధపడిన వారందరినీ నిర్బంధించుటకు చాలలేదు. ఈ పరిస్థితుల్లో ఎప్పటికైనా విసుగుచెంది, ఉద్యమం అణచడం సాధ్యంకాదనే భావంతో, రాజీకి వస్తారని కాంగ్రెసు వారు ఊహించారు.

శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నవారికి కాంగ్రెస్ జెండా, గాంధీటోపి, ఖద్దరు దుస్తులు వందేమాతర గీతం గౌరవించదగిన జాతీయ చిహ్నాలైనవి. జెండాను సభలలోను, సమావేశాలలోను,

## 17.10 మూడవ రౌండ్ టేబుల్ సమావేశం

1932 నవంబర్‌లో, మూడవ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఈ సమావేశాన్ని బహిష్కరించింది. లేబర్ పార్టీ వారుకూడా దానితో సహకరించలేదు. 1932 నవంబర్ 17 నుండి 24 వరకు జరిగిన ఈ సమావేశాలలోని సభ్యుల సంఖ్య, మొదటి రెండు సమావేశాలలోని సభ్యులకంటె తక్కువ. దానిలో పాల్గొన్న వారంతా, బ్రిటీష్ ప్రభుత్వానికి విధేయులే. స్వామిభక్తి పరాయణులు, మతవాద శక్తులు, ఇంగ్లాండ్‌లోని మితవాదులు, మరికొందరు లిబరల్స్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో, రెండవ రౌండ్ టేబుల్ సమావేశ కాలంలో నియమించిన ఉప సంఘాలు సమర్పించిన నివేదికల ఆధారంగా చర్చ జరిగింది. అవి (1) రక్షణలు (2) సమాఖ్య నిర్మాణం, 3) అవశిష్ట అధికారాల పంపిణీ. మహిళలకు ఓటింగు హక్కు కల్పించడం, రాష్ట్రాల శాసన సభ్యులు సమాఖ్య ఎగువ సభ ప్రతినిధులను ఎన్నుకొనడం, ఈ సమావేశం నిర్ణయించిన నూతన విషయాలు. భారత ప్రతినిధులు కొత్త రాజ్యాంగంలో "హక్కుల జాబితా"ను చేర్చాలని సూచించారు కాని, బ్రిటీష్ ప్రభుత్వం ఆ సూచనను లెక్కచేయలేదు.

మూడవ రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించిందని చెప్పబడిన అంశాలను పొందుపరుస్తూ, బ్రిటీష్ ప్రభుత్వం 1933 మార్చిలో పార్లమెంట్‌కు ఒక శ్వేత పత్రాన్ని సమర్పించింది. అయితే, బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించిన ఆ శ్వేత పత్రం ఎవరినీ తృప్తి పర్చలేదు. ముస్లింలకు అనుకూలంగా ఉన్నది కాబట్టి దానిని, హిందూ మహాసభవారు తిరస్కరించారు. ముస్లిం లీగ్ కూడా గవర్నర్ జనరల్‌కు, గవర్నర్లకు గల అధికారాలను గురించి అనుమానాలు వ్యక్తం చేసింది. ఇంగ్లండ్‌లోని లేబర్ పార్టీ వారు, తదితరులు కూడా ఆ శ్వేత పత్రాన్ని ఒక సంయుక్త పార్లమెంటరీ సంఘానికి నివేదించింది. చివరకు, మూడు రౌండు టేబుల్ సమావేశాల సిఫారసులు, శ్వేత పత్రం, సంయుక్త సంఘం నివేదిక ఆధారంగా, బ్రిటీష్ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక బిల్లును ప్రవేశపెట్టింది. అదే, 1935 భారత ప్రభుత్వ చట్టంగా రూపొందింది.

B R A O U

## 17.11 శాసనోల్లంఘన ఉద్యమ అంతిమ ఘట్టం

క్రమక్రమంగా, ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం బలహీన పడజొచ్చింది. 1933లో స్వాతంత్ర్య దినోత్సవం అంతకుముందెన్నడూ లేనంత ఘనంగా జరిగింది. మార్చి నెలలో కాంగ్రెస్ సమావేశం, మాలవ్యా అధ్యక్షతన కలకత్తాలో జరగవలసి ఉన్నది. కాని, ఆయన అరెస్టు అవడంలో J. M. సేన్ గుప్త నాయకత్వంలో కాంగ్రెస్ సమావేశం జరిగి, పూర్ణ స్వరాజ్యమే గమ్యంగా ప్రకటింపబడింది. అయితే, ఈసారి గాంధీజీ హరిజన సమస్యపై ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, దానిపై ప్రజల దృష్టిని కేంద్రీకరించడానికి, మే 8 నుండి 21 రోజుల నిరాహార దీక్షను ప్రకటించారు. హరిజనోద్ధరణకై ఈ వ్రతాన్ని ప్రారంభించడం చేత, ఆయనను నిర్బంధంనుండి విడుదల చేయడం, ఉచితమని భావించి, ప్రభుత్వం వెంటనే ఆయనను విడుదల చేసింది.

ఉపవాస వ్రతం ముగిసి, గాంధీజీ కొంత విశ్రాంతి పొందిన తర్వాత, 1933 జూలై 12న, పూనాలో గాంధీ సమక్షాన కాంగ్రెస్ నాయకులు సమావేశమై, భవిష్యత్తున జరుగవలసిన కార్యక్రమాన్ని గురించి ఆలోచించి (1) శాసనోల్లంఘన ఉద్యమాన్ని పూర్తిగా ఉపసంహరించుకొనరాదని (2) సమష్టి

ఉద్యమంలో అన్ని కులాలవారు, సవర్ణులతో సహా అస్పృశ్యులు పాల్గొన్నారు. అందరు కలసి, బాధలను అనుభవించారు. ఇది ప్రజలలో సంఘీభావాన్ని బలపర్చింది.

## 17.12 సంగ్రహంగా

1. భారత జాతీయోద్యమంలో 1929 డిసెంబర్ 29న, జరిగిన లాహోర్ సమావేశం, ఒక చారిత్రాత్మకమైన సంఘటన, ఆ సమావేశంలో 'పూర్ణ స్వరాజ్యం', కాంగ్రెస్ లక్ష్యంగా ప్రకటింపబడింది.

2. 1930 మార్చి 12న, గాంధీజీ 79 మంది అనుచరులతో దండి గ్రామంలో ఉప్పు శాసనోల్లంఘనం చేయుటకై, తన జైత్రయాత్రను ప్రారంభించారు.

3. 1930 నవంబర్‌లో, లండన్ నగరంలో ప్రథమ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

4. 1931 మార్చి 5న జరిగిన గాంధీ - ఇర్విన్ ఒడంబడిక దేశ ప్రఖ్యాతి గాంచింది. ఈ ఒప్పందం ప్రకారం, కాంగ్రెస్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేయడానికి అంగీకరించింది.

5. 1931, సెప్టెంబర్ 7న సమావేశమైన రెండవ రౌండ్ టేబుల్ సమావేశం, భారతదేశానికి సంతృప్తికరమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో విఫలమైంది.

6. 1932 ఆగస్ట్ 10న, బ్రిటీష్ ప్రధాని కమ్యూనల్ అవార్డ్‌ను ప్రకటించారు.

7. 1932, సెప్టెంబర్‌లో, రాజగోపాలాచారి మొదలైనవారు పూనాలో చర్చలు జరిపి, దళిత వర్గాలకు సంబంధించిన ఒక పథకాన్ని రూపొందించారు. అదే, పూనా ఒప్పందంగా ప్రసిద్ధి గాంచింది.

8. 1932 నవంబర్‌లో జరిగిన మూడవ రౌండ్ టేబుల్ సమావేశాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది.

9. 1933, ఆగస్ట్ 1న, గాంధీజీ 34 మంది ఆశ్రమ వాసులతో వ్యక్తి సత్యాగ్రహాన్ని ప్రారంభించ దలచారు.

10. 1934, మే 18, 19 తేదీలలో, పాట్నాలో సమావేశమైన అఖిల భారత కాంగ్రెస్ కమిటి, శాసనోల్లంఘనాన్ని నిలిపివేసినట్లు తీర్మానం చేసింది.

## 17.13 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. శాసనోల్లంఘనోద్యమాన్ని సమీక్షించండి.

2. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం, తత్ఫలితాలను వర్ణించండి.

3. రౌండ్ టేబుల్ సమావేశాల ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులను వివరించి, అవి సాధించిన ఫలితాలను తెలపండి.

BRAOU

# ఖండం-V : జాతీయోద్యమం, 1933 - 1947

ఈ ఖండంలో, 18, 19, 20, 21, 22, 23, 24, భాగాలున్నాయి. 18వ భాగంలో, వామపక్ష ఆవిర్భావం, కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ప్రారంభం తెల్పబడింది. 19వ భాగంలో, కర్షకులు, కార్మికులు, మహిళలు, యువజనుల పాత్ర గురించి చర్చించబడింది. 20వ భాగంలో, 1858 నుండి 1935 వరకు జరిగిన రాజ్యాంగ సంస్కరణలు వివరించబడ్డాయి. 21వ భాగంలో, మతతత్వ రాజకీయాల అభివృద్ధి పరిశీలించబడింది. 22వ భాగంలో, జాతీయోద్యమంలో చివరి ప్రధాన ఘట్టమైన 'క్విట్ ఇండియా ఉద్యమం' గురించి వివరించబడింది. స్వాతంత్ర్యోద్యమంలో, 1943 నుండి 1947 వరకు జరిగిన పోరాటాల గురించి, 23వ భాగంలో చర్చించబడింది. చివరిదైన 24వ భాగంలో, స్వదేశీ సంస్థానాల్లో జరిగిన ప్రజా ఉద్యమాలగురించి వివరించబడింది. పైన ఉదహరించిన పరిణామాలన్నీ, భారత జాతీయోద్యమ ప్రగతికి దోహదమయ్యాయి.

BRAOU

# భాగం-18 : వామ పక్షం, కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీల ఆవిర్భావం

విషయక్రమం


18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 కమ్యూనిజం - నిర్వచనం

18.3 మార్క్సిజం - సూత్రాలు

18.4 భారతీయులు - కమ్యూనిజం

18.5 భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (C.P.I.) స్థాపన

18.5.1 ఎం. ఎన్. రాయ్

18.6 కమ్యూనిజం - రష్యానుండి భారతదేశానికి

18.6.1 భారతదేశంలో కమ్యూనిజం వ్యాప్తి

18.7 బ్రిటీష్ కమ్యూనిస్ట్‌ల సహకారం

18.8 కమ్యూనిస్ట్ పార్టీ - కార్మిక సంఘాలు

18.8.1 ఝరియా సమావేశాలు

18.8.2 కాంగ్రెస్‌తో విభేదాలు

18.8.3 మీరట్ కుట్ర

18.8.4 ప్రభుత్వ నిషేధం

18.9 కమ్యూనిస్ట్‌లు - జాతీయ కాంగ్రెస్

18.10 కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ (CSP) ఆవిర్భావం

18.10.1 కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ - ఆశయాలు

18.11 సి. ఎస్. పి. - కాంగ్రెస్ సంబంధాలు

18.12 సంగ్రహంగా

18.13 పరీక్ష నమూనా ప్రశ్నలు

18.14 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

సన్నిహితులయ్యారు. అందువల్ల, భారతదేశ రాజకీయాలలో అప్పటినుండి, లౌకిక వాదం, కమ్యూనిజం రెండూ ప్రవేశించాయి. మొదటిది, మత సామరస్యాన్ని ప్రతిపాదించగా, రెండవదాని మూలంగా ప్రజానీకంలో సామ్యవాద సంబంధమైన (Socialist) ఆలోచనా బీజాలు వ్యాప్తికావడం జరిగింది. బి. బి. మిశ్రా అన్నట్లు: విప్లవవాదుల ఉద్యమాలు భావపరమైన విధానాలకన్న, రాజకీయ విధానాలపై ఆధారపడి ఉంటాయి. బ్రిటిష్ వారు హిందూ విప్లవ నాయకులు, ఐక్య ఇస్లామిక్ ముస్లింలకే గాక, సోవియట్ ప్రజలకు కూడ విరోధులుగా పరిగణింపబడ్డారు. అందువల్ల, రష్యన్ కమ్యూనిస్ట్ నాయకులు భారతీయ విప్లవ వాదులు, ముస్లిం నాయకులు - అందరూ కలసి, భారతదేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమ వ్యాప్తికి కారకులయ్యారు.

భారతదేశంలో కమ్యూనిజం ఆవిర్భవించి అది వ్యాప్తి చెందిన విధానాన్ని, ఈ పాఠ్య ప్రణాళికలో పరిశీలించడం జరిగింది. కమ్యూనిజం ప్రభావంతో, కాంగ్రెస్‌లో సోషలిస్టు సిద్ధాంతాల ప్రభావం, దీని మూలంగా, కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావం ఎలా జరిగిందో, ఇందులో చర్చించబడింది.

## 18.2 కమ్యూనిజం - నిర్వచనం

కార్ల్ మార్క్స్ ఆర్థిక ఆలోచనలపై ఆధారపడినది "మార్క్సిజం" ఐతే, దీనిని ఆధారంగా చేసుకొని ప్రపంచ వ్యాప్తంగా కార్మిక, కర్షక వర్గాలు సంఘంలో ఉన్నత వర్గీయుల ఆధిక్యాన్ని తొలగించి, సమానత్వ ప్రాతిపదికపై నూతన సంఘాన్ని స్థాపించ సంకల్పించడమే, కమ్యూనిజం ప్రధాన ఆశయం. కమ్యూనిజం సిద్ధాంతాలు మార్క్స్, లెనిన్ వంటివారి రచనలు, బోధనలు, ఆర్థిక ఆలోచనలపై ఆధారపడినందువల్ల, దీనిని "మార్క్సిజం-లెనినిజం" అని అనడం కూడ పరిపాటి. హింసావాదాన్ని ప్రోత్సహిస్తుందని, సంఘం లోని ధనిక వర్గాలకు వ్యతిరేకి అని, కమ్యూనిజాన్ని విమర్శించిన వారనేకులు దాన్ని నిరోధించడానికి పూనుకొని, ప్రచారం సాగించారు. 1917 విప్లవం తర్వాత, కమ్యూనిస్ట్‌లు రష్యాలో అనేక వేలమందిని నిర్దాక్షిణ్యంగా చంపినందున, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజానికి ప్రతిఘటన ఎదురైంది. కమ్యూనిస్ట్ సిద్ధాంతాలను అభిలషించినవారు కూడ రష్యాలో జరిగిన రాజకీయ పరిస్థితుల్ని గమనించి నిశ్చేష్టులయ్యారు. మార్క్స్ సిద్ధాంతాలను అభిలషించి, కమ్యూనిజాన్ని విజయవంతంగా మార్చగలిగారు. దాంతో, కమ్యూనిజం రెండు వర్గాలుగా చీలింది. మొదటిది, సనాతన మార్క్సిస్ట్ సిద్ధాంతాలను అనుసరిస్తూ, కమ్యూనిజంలో ఎట్టి మార్పును అభిలషించని వర్గం, రెండవది, మార్క్స్ సిద్ధాంతాలను కొద్దిగా సవరించి, శాంతియుతంగా ప్రజాస్వామిక పద్ధతుల ననుసరిస్తూ, తన లక్ష్య సాధనకు సామ్యవాదులను, కార్మిక వర్గాల నాయకులను ఆకర్షించింది.

## 18.3 మార్క్సిజం : సూత్రాలు

కమ్యూనిస్ట్ ఉద్యమం, మార్క్సిజం నుండి ఉద్భవించిన కారణంగా, కార్ల్‌మార్క్స్ రాజకీయ సిద్ధాంతాలను ఇక్కడ క్లుప్తంగా వివరించడం అవసరం. జర్మనీ దేశానికి చెందిన రాజకీయ వేదాంతి యైన మార్క్స్, ఒక విప్లవవాది. గొప్ప ఆలోచనాపరుడు. శాస్త్రీయ కమ్యూనిజాన్ని ప్రతిపాదించాడు. ప్రపంచవ్యాప్తంగా వర్గ పోరాటాన్ని అతడు సమర్థించాడు. మార్క్స్‌కు ముందు, కమ్యూనిజం ఏంజిల్స్ అన్నట్లు ఒక పద్ధతిలో లేదు. 1949 నాటికి, సోషలిజం లేదా సామ్యవాదం ఒక "మధ్య తరగతి ఉద్యమం" మాత్రమే. కాని, కమ్యూనిజం ఒక "కార్మిక వర్గ ఉద్యమం" గా పరిగణించబడింది. కార్మిక ఉద్యమానికి ముందు కూడ సామ్యవాద సైద్ధాంతికులు, అనేక దేశాల్లో వర్గపోరాటాలు,

అనుసరించి, ప్రభుత్వాలు ఏర్పర్చుకొని, రష్యాలోని కమ్యూనిస్ట్ నాయకుల అడుగుజాడలలో నడిచారు. ప్రపంచంలోని అతి ఎక్కువ జనాభాగల దేశం చైనా కూడా, కమ్యూనిజాన్ని అనుసరించింది. ఆగ్నేయ ఆసియా దేశాలు, ఆసియా, ఆఫ్రికాలో అనేక దేశాలు కమ్యూనిజాన్ని అనుసరించాయి. కాని, క్రమేణ కమ్యూనిస్ట్ నాయకుల్లోని సంస్కరణాపేక్ష, సంస్థలో మార్పులు కాంక్షించిన కారణంగా, కమ్యూనిజం ఎన్నో ఒడుదుడుకులకు, చీలికలకు లోనైంది. రష్యాలో గోర్బచేవ్ పెరిస్త్రోయికా (Peristroika) గ్లాస్‌నాస్త్ (Glassnost) విధానాల అనంతరం, కమ్యూనిజంలో కలతలు, రష్యా సమాఖ్య అంతరించడం ఈ మధ్యనే జరిగిన పరిణామాలు.

## 18.4 భారతీయులు - కమ్యూనిజం

భారతదేశంలో కమ్యూనిజం, తీవ్రవాద జాతీయోద్యమ దశారంభంతో ప్రారంభమైంది. బ్రిటీష్ సామ్రాజ్య తత్వానికి వ్యతిరేకంగా కొనసాగిన ఉదారవాద కాంగ్రెస్ ఉద్యమం నచ్చని అనేక యువకులు, తీవ్రవాదులు, దేశంలో కమ్యూనిజ ఆవిర్భావానికి అంకురార్పణ గావించారు. ఐరోపాలోని అనేక దేశాలు కమ్యూనిస్ట్ నాయకులతో సంబంధాలు ఏర్పర్చుకొన్నారు. కాని, ఆసియా దేశాలకు, ముఖ్యంగా, భారతదేశంలోని ఎవరికీ కూడ కమ్యూనిస్ట్ నాయకులతో సంబంధాలు లేవు. కాని, బ్రిటీష్ వారి వలస విధానాలకు ఎదిరించి, దేశం విడచి వెళ్ళిన తీవ్రవాద నాయకులు మొట్టమొదటిసారిగా, కమ్యూనిస్టు నాయకులచేత ప్రభావితులయ్యారు. 1914లో, ప్రపంచ యుద్ధం ప్రారంభమైన పిదప, భారతీయ విప్లవ నాయకులనేకులు, ఇంగ్లండ్ విరోధి దేశాలతో చేతులు కలపడానికి అవకాశం ఏర్పడింది. జర్మనీ, అట్టి విప్లవ కారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయడానికి సంసిద్ధమైంది. వీరేంద్రనాథ చట్టోపాధ్యాయ నాయకత్వంలో, బెర్లిన్ నగరంలో ఒక భారతీయ విప్లవ కారుల సమాఖ్య ఏర్పాటైంది. అప్పటివరకు స్విట్జర్లండులో ఉన్న చంపక రామన్ పిళ్ళై, లాలా హర్దయాళ్ బెర్లిన్ చేరుకొన్నారు. అబ్దుల్ రఫిక్ భూపేంద్రనాథ దత్, తారక్‌నాథ దాస్, తిరుమలాచారి, బర్కతుల్లా, హేరంబాల్ గుప్త మొదలైన వారు, బెర్లిన్ చేరి భారతదేశ స్వాతంత్ర్యోద్యమానికి కృషి చేశారు.

భారతదేశ విప్లవ నాయకులు అనేక తూర్పు ఆసియా దేశాలను కూడ చేరుకొన్నారు. జపాన్, చైనా, ఫిలిప్పైన్స్, సయాం, జావా మొదలైన దేశాలు చేరి, జర్మన్ ఆయుధాలను భారతదేశానికి రహస్యంగా చేరవేయడానికి కృషి చేశారు. బర్మాను ముట్టడించడానికి కూడా ప్రయత్నించారు. విదేశాల్లోని ఈ విప్లవ నాయకుల వీరోచిత కృత్యాలు, దేశంలోని యువకులను ఉత్తేజపర్చాయి. అనేకులు తీవ్ర వాదాన్ని సమర్థించి, బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో చేరారు. 1917 లో రష్యాలో విజయవంతంగా కమ్యూనిస్ట్ విప్లవం జరిగిన తర్వాత, 1919 లో మాస్కోలో మూడో అంతర్జాతీయ కోమింటర్న్ స్థాపించబడిన మీదట, విదేశాలలోని భారతీయ తీవ్రవాద యువకులు కమ్యూనిజం ప్రభావానికి లోనయ్యారు. కమ్యూనిస్ట్ నాయకులతో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోసాగారు. దానితో, విదేశాలలోని భారతీయ నాయకుల రాజకీయ భావాల్లో ప్రధానమైన మార్పులు సంభవించాయి. లౌకిక వాదం - కమ్యూనిజం సిద్ధాంతాలు వారి రాజకీయ ప్రవర్తనను ఎక్కువగా ప్రభావితం చేశాయి. హిందూ-ముస్లిం సఖ్యతను ప్రతిపాదించి, మత సహనాన్ని వారిలో నెలకొల్పింది. దీనిచే, వారి రాజకీయ కార్యకలాపాల్లో సామ్యవాద నడవడికనుకూడా ప్రోత్సహించింది. బ్రిటీష్ పాలనను అంతంచేయడానికని కమ్యూనిస్ట్ నాయకుల సహాయ సహకారాలకై, వారితో సంబంధాలేర్పర్చుకొన్న భారతదేశ విప్లవ వాదులు, పై విధంగా ప్రభావితులై, మార్క్సిజం వైపు మొగ్గు చూపారు. వారి మూలంగా, లౌకిక వాదం, సామ్యవాదం, వాటి ఆలోచనా సరళి భారత రాజకీయాలను ప్రభావితం చేయ గలిగాయి. విప్లవ నాయకులావిధంగా పడుగు పేకలాగ కలిసి పనిచేసి, కమ్యూనిజం భారతదేశానికి రావడానికి కారకులయ్యారు.

5. అహమ్మద్ హసన్

6. మహమ్మద్ షాఫి సిద్దిఖీ

7. ఆచార్య ప్రతివాది భయంకర

మహమ్మద్ షాఫిసిద్దిఖీ కార్యనిర్వాహకుడుగా (Secretary) గా ఎన్నికయ్యాడు.

భారత జాతీయ కాంగ్రెస్, గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌లో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించింది. అక్కడ కమ్యూనిస్ట్ సిద్ధాంతాల ప్రణాళికను మొట్టమొదటి సారిగా పంచిపెట్టడం జరిగింది. దీన్ని ఎం. ఎన్. రాయ్ రచించాడు. ఇది మాస్కోలో ముద్రించబడిన కరపత్రం. లెనిన్, స్టాలిన్‌లు దీని ప్రచురణకు సమ్మతిని తెలిపారు. ఇది, కాంగ్రెస్ సభ్యులకు రహస్యంగా పంచిపెట్టబడింది. బ్రిటీష్ అధికారానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ కేవలం నినాదాలు, ఊరేగింపు లేకుండా కార్మిక సంఘాల కోర్కెలను తన కోర్కెలుగా, కిసాన్ సభల కనీస వాంఛలను తన వాంఛలుగా, వెంటనే పరిగణించాలని కోరింది.

భారతీయ కమ్యూనిస్ట్ పార్టీకి ఎం. ఎన్. రాయ్ నాయకత్వం క్రింద, తాష్కెంట్ కేంద్రంగా గుర్తింపు వచ్చింది. కాందిశీకులైన భారతీయ కమ్యూనిస్ట్‌లందరికి రాజకీయ కార్యకలాపాలకు ప్రధాన నగరంగా అది ఏర్పడింది. భారతదేశ కమ్యూనిస్ట్‌లు, ప్రపంచ విప్లవంకై పనిచేస్తున్న రష్యన్లు, తప్పని సరిగా, తమ దేశంలో కొనసాగుతున్న బ్రిటీష్ వ్యతిరేక విప్లవాన్ని తమదిగా భావిస్తారని నమ్మారు. అందువల్ల, వామ పక్షం వారందరు రష్యా కమ్యూనిజాన్ని మనసారా సమర్థించారు. తాష్కెంట్‌లో ఎం. ఎన్. రాయ్ కార్యకలాపాలు కొనసాగించడానికి, లెనిన్ పూర్తి అనుమతిచ్చాడు. ముహజిర్‌లు భారతదేశానికి చేరి, కమ్యూనిస్ట్ భావాలను వ్యాప్తి చేయడానికి కూడ లెనిన్ ప్రోత్సహించాడు. భారతదేశంలో, కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయడానికి, రష్యా ప్రభుత్వం అందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందజేయడానికి, రాయ్‌తో ఒప్పందం కుదుర్చుకొంది.

## 18.6 కమ్యూనిజం : రష్యానుండి భారతదేశానికి

తాష్కెంట్‌లోని భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ, కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్‌కు ఒక శాఖ మాత్రమే. అంతర్జాతీయ కమ్యూనిజం, ప్రపంచంలోని అన్ని ప్రాంతాల సామ్రాజ్యవాదాన్ని వలస పాలనను తీవ్రంగా ఆక్షేపించి, అణగదొక్కాలనే ధ్యేయంతో ఉన్నందువల్లనే, భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా తాష్కెంట్ శాఖకు అన్ని విధాల సహాయం చేస్తూవచ్చింది. వర్గ పోరాటాలు, కర్షక కార్మిక వర్గపు సంఘాలను ఏర్పర్చడం, యువజన సంఘాలు సమాఖ్యలు ఏర్పర్చడం, జాతీయ సంస్థలు ఏర్పాటు, సమ్మెలు మొదలైన ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించడం, రష్యా విప్లవాన్ని సమర్థించే భావాలను ప్రచారం చేయడం వంటివి, వారి ప్రణాళికలలోని ప్రధాన అంశాలు. దీని మూలంగా, సామాన్య ప్రజానీకాన్ని బ్రిటీష్ వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ భాగస్వాములుగా చేయడమే, కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ఉద్దేశం.

దేశంలో సామాన్య ప్రజలు మార్క్సిజం, కమ్యూనిస్ట్ భావాలకు దూరంగా ఉన్న ఆరోజుల్లో ఎం. ఎన్.రాయ్ నిస్వార్థపరులైన యువ కార్యకర్తలనేకులను భారతదేశానికి పంపి, ఈ ఆలోచనలను ప్రజలలో బాగా వ్యాపింపచేశాడు. బ్రిటీష్ వారు టర్కీ దేశ విషయంలో చేపట్టిన విధానాలకు

భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ సొంతంగా ఒక రాజ్యాంగాన్ని రూపొందించింది. ముఖ్యంగా, దాని ధ్యేయం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సంపాదించడం, స్వదేశీయ సంపదపై సంఘంలో సర్వ మానవాళికి సమానమైన హక్కులు కల్పించడం, ఉత్పాదక సాధనాలు, జాతీయతా పంపిణీలో అంద రికీ సమాన అవకాశాలుండాలనడం, అధికారం కైవసం చేసుకోడానికి, సాయుధ పోరాటం కాకుండా, సామాన్య ప్రజలలో కరపత్రాలు, గ్రంథాలు మొదలైన వాటిద్వారా ప్రభావితులను చేయడంద్వారా సాధించాలని ప్రతిపాదించింది. 1925 డిసెంబర్‌లో అఖిల భారత కమ్యూనిస్ట్ సమావేశం, కాన్పూర్‌లో ఏర్పాటైంది. అంతకు ముందు స్థాపించబడిన భారత కమ్యూనిస్ట్ పార్టీ ఈ సమావేశంలో ఆమోదించ బడింది. ఈ సమావేశంలోని ఇంకో ప్రధాన అంశం, అంతర్జాతీయ కోమింటర్న్ నుంచి భారతీయ కమ్యూనిస్ట్ వీడి పోవడం. ఆనాటి సమావేశానికి అధ్యక్షత వహించిన సింగారవేలు "భారతదేశ కమ్యూనిజం బోల్షివిజం గాదు. బోల్షివిజమ్, రష్యన్‌లు వారిదేశంలో అనుసరించిన కమ్యూనిజం. కాని, మనం రష్యన్‌లం కాం" అని ప్రకటించాడు. హస్రత్ మొహాని అను మరొక కమ్యూనిస్ట్ నాయకుడు ఈ సమావేశం లోనే "భారతీయ కమ్యూనిస్ట్‌ల ప్రధాన ఆశయం, స్వరాజ్ - అంటే పూర్తి స్వాతంత్ర్యాన్ని సాధించడం; తర్వాత, సాంఘిక న్యాయానికి పూనుకొనడం" అని ప్రసంగించాడు.మూడో కోమింటర్న్‌తో తెగత్రెంపులు చేసుకొనే విషయంలో, భేదాభిప్రాయాలు నాయకుల్లో ఏర్పడ్డాయి. అందుకే, భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని, కాన్పూర్ నుంచి బొంబాయికి మార్చారు. రష్యాలో నివసిస్తూ వచ్చిన ఎం. ఎన్. రాయ్, అంతర్జాతీయ కమ్యూనిజాన్నుండి భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ వీడిపోవడాన్ని సమర్థించ లేదు. "జాతీయ కమ్యూనిస్ట్ ఎల్లప్పుడూ, శ్రామిక వర్గానికి విరోధి మాత్రమే" అని అతడు భావించాడు.

సామాన్య ప్రజానీకంలో అధిక సంఖ్యాకులు, కమ్యూనిజంపై మొగ్గు చూపకపోయినా, వారు దాని వ్యాప్తిని నిరోధించడానికి ఎట్టి ప్రయత్నాలు చేయలేదు. నగరాలు, పట్టణాల్లోని కార్మిక వర్గం, కమ్యూనిస్ట్ భావాలవైపు ఆకర్షించబడింది. కాని, గ్రామీణ రైతాంగం గాంధీ సిద్ధాంతాలు, కాంగ్రెస్ కార్యకలాపాల పట్ల ఎక్కువ ఆసక్తి చూపింది. కాంగ్రెస్‌లోని వామపక్ష నాయకులు మితవాద నాయకత్వాన్ని విమర్శించి, మార్క్స్ సిద్ధాంతాలపై మొగ్గు చూపారు. వారందరూ, మార్క్సిస్ట్‌లుగా ప్రకటించుకోక పోయినా, ఆ సిద్ధాంతాలకు స్పందించారు. కాంగ్రెస్‌లో వామపక్ష నాయకుడైన లాలాలజపతిరాయ్ "సోషలిస్ట్ యధార్ధ సిద్ధాంతాలు, అందరూ నమ్మదగిన మానవతాభివృద్ధిగల అసలైన ఏకైక మార్గం. ఇది, పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద పద్ధతులకు భిన్నమైనది" అని చెప్పాడు. లజపతిరాయ్, బి.పి.వాడియా, దివాన్ చమన్‌లాల్, ఎన్. ఎం. జోషి, వి.వి. గిరి వంటి జాతీయ నాయకులందరూ కమ్యూనిస్ట్ సిద్ధాంతాల పట్ల, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వారందరు, కార్మిక సంఘాలకు నాయకులు. జవహర్‌లాల్ నెహ్రూ, జయప్రకాష్ నారాయణ్, రామమనోహర్ లోహియా, అశోక మెహతా మొదలైన వారు, కమ్యూనిజంలో చేరకపోయినా, సోషలిస్ట్ సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. అప్పటికే, ఇంగ్లండ్‌లో ప్రబలిన విప్లవాత్మక సోషలిజం (Revolutionary Socialism), వారిని బాగా ప్రభావితం చేసింది. వారెప్పుడూ, భారతదేశంలో అభివృద్ధి చెందుతూ వచ్చిన కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని ఎదిరించలేదు. భారతదేశ కమ్యూనిస్ట్ నాయకుల్లో కలిగిన స్వాతంత్ర పిపాసను, బీద ప్రజానీకానికి సహాయం చేయవలెననే దీక్షను, వారి నిస్వార్ధ త్యాగ బుద్ధిని, గాంధీగారు కూడా ప్రశంసించారు. అతడు వ్యతిరేకించింది, తమ లక్ష్య సాధనకై వారు అనుసరించిన పద్ధతుల్ని మాత్రమే.

నడవడి, శ్రమకోర్చి కృషిచేయగల ఉత్కంఠ, ప్రాణాలపై తీపి లేకుండా పార్టీ ప్రగతికై పనిచేసే ధైర్యం, భారతీయ కమ్యూనిస్టులకు మార్గదర్శకమయ్యాయి.

## 18.8 కమ్యూనిస్ట్ పార్టీ - కార్మిక సంఘాలు

కార్మికోద్యమ రాజకీయాలు, భారతదేశంలో 1920 తర్వాత ప్రారంభమయ్యాయి. బ్రిటిష్ వారి ఆర్థిక విధానాల మూలంగా, విధేయులైన ఏవో కొన్ని వర్గాలకు తప్ప, తక్కిన వ్యవసాయ కూలీల వంటి బడుగు వర్గాలకు, పరిశ్రమలలో శ్రమించే కార్మికులకు అట్టే సౌకర్యాలేవీ కలుగలేదు. అందుచేత, ధనికులకు బీద సాదలకు గల వ్యత్యాసం, మరీ ఎక్కువైంది. కాని, మొదటి ప్రపంచ యుద్ధానంతరం భారతదేశ కార్మిక వర్గాల్లో చైతన్యం వెల్లువికి, కార్మికోద్యమాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగింది. 1920 నాటికి, అఖిల భారత కార్మిక సంఘ కాంగ్రెస్ (All India Trade Union Congress) స్థాపించబడింది. విప్లవ నాయకులు, వామ పక్ష నాయకులు, కార్మికోద్యమానికి మొదటి కారకులు. నిజానికి, వామపక్ష నాయకులు, కార్మికులను కమ్యూనిస్ట్ ప్రాబల్యాన్ని పెంచేందుకు కాకుండా, కాంగ్రెస్ సంస్థలోని ఉదారవాదుల నాయకత్వాన్ని ఛేదించి, ప్రజా ఉద్యమాన్ని నిర్వహించడానికే ప్రయత్నించారు. కాని, 1922 నాటికి నాల్గవ కార్మిక సంఘాలపై ప్రభావం, అత్యవసరమనే వర్తమానం అందింది. రాయ్ కూడా, "కార్మిక ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యం మన ప్రధాన లక్ష్యం" అని ప్రకటించాడు.

ఎ.ఐ.టి.యు.సి. స్థాపననుండి, రెండు ప్రధాన ఘట్టాలను చవిచూచింది. అందులోని ఉదారవాదులు ఇంగ్లండ్‌లోని "ఫెబియన్ సోషలిజం" మార్గదర్శకమని భావించారు. కాని, తీవ్రవాదులనేకులు అంతర్జాతీయ కమ్యూనిజం వలె, భారతీయ కార్మికోద్యమం కొనసాగాలని భావించారు. కమ్యూనిస్టులు తీవ్రవాదులతో చేతులు కలిపారు. అందుచేత, కార్మిక సంఘాల్లో చీలికలు కనిపించాయి. 1926 లో, అల్లిసన్ తర్వాత ఫిలిప్ స్ప్రాట్ రాకతో, కమ్యూనిస్టులు, కార్మికోద్యమాల సంబంధాల్లో, చాల మార్పులు వచ్చాయి.

### 18.8.1 ఝరియా సమావేశాలు

కమ్యూనిస్టుల ప్రధాన సాధనాలైన పత్రికలు, కరపత్రాలు, కార్మిక సంఘాలను ఎక్కువ ప్రభావితం చేశాయి. సమ్మెలు మిక్కిలి విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఎ.ఐ.టి.యు.సి ఇతర అంతర్జాతీయ సంస్థలైన, 'రెడ్ ఇంటర్నేషనల్ లేబర్ యూనియన్' (Red International Labour Union) వంటి వాటితో, అనుబంధం చేయబడింది. 1928 డిసెంబర్‌లో అఖిల భారత కార్మిక సంఘాల కాంగ్రెస్ తొమ్మిదవ వార్షిక సమావేశాన్ని, ఝరియా వద్ద ఏర్పాటు చేశారు. దానికి, వలస విధానాలను ఎదుర్కొన్న విదేశీ ప్రతినిధులు కూడ హాజరయ్యారు. అందులోని కొన్ని తీర్మానాలు, చాల ప్రధానమైనవి. కార్మికుల ప్రాతిపదికపై దేశంలో సామ్యవాద గణతంత్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, దేశంలోని భూములు, పరిశ్రమలన్నిటిని జాతీయం చేయాలని, ప్రతి ఒక్కరికి పనిచేసే హక్కు కల్పించాలని తీర్మానించింది. ఈ ఝరియా సమావేశంలో, ముజఫర్ అహమ్మద్‌ను, ఎస్.ఎ. డాంగేను కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకొన్నారు. క్రమంగా, కమ్యూనిస్టులు కార్మిక సంఘాలపై అదుపు నెరపగలిగారు.

### 18.8.2 కాంగ్రెస్‌లో విభేదాలు

కమ్యూనిస్టులు క్రమంగా, ఎ.ఐ.టి.యు.సి నాయకత్వాన్ని చేపట్టడంతో, కాంగ్రెస్‌లోని వామపక్ష నాయకులైన ఎం. ఎన్. జోషి, వి.వి. గిరి వంటి వారు, దీనిని హర్షించలేక పోయారు. వారు ఎ.ఐ.టి.యు.సి.ని విడిచి వెళ్ళారు. దాంతో, సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం వంటి వాటిపై

వారి సహాయంతో ఎందరో కమ్యూనిస్టు నాయకులు ప్రచ్ఛన్నంగా కాంగ్రెస్ సంస్థలో చేరి తమ తీవ్రవాద కలాపాలను కొనసాగించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొనడానికై ఎం. ఎన్. రాయ్ కాంగ్రెస్ నాయకులైన సి. ఆర్. దాస్, సంపూర్ణానంద్ వంటి మిక్కిలి పలుకుబడిగల నాయకులతో సత్సంబంధాలు సాగించారు.

భారత జాతీయ కాంగ్రెస్‌ను ఎం. ఎన్. రాయ్ పూర్తిగా మార్చడానికి ప్రయత్నించాడు. అది మత శక్తులకు, స్వార్థపరులకు, పెట్టుబడిదారులకు మాత్రమే కృషి చేసే సంస్థ అన్నాడు. 1922 లో సహాయ నిరాకరణోద్యమాన్ని, ఉన్నట్టుండి ఆపివేయడం అతనికి ఆగ్రహం గలిగించింది. "అది గాంధీ సిద్ధాంతాల అపజయానికి నిదర్శనం" అని విమర్శించాడు. మార్క్స్ సిద్ధాంతాల ప్రాతిపదికగా ఒక ప్రజల పార్టీని స్థాపించడం లేదా తన అనుయాయులను క్రమంగా కాంగ్రెస్ లోకి చొప్పించి, నాయకత్వాన్ని వశం చేసుకోవడం అతనికి సమంజసంగా తోచింది.

1927 తర్వాత, విదేశీ నాయకుల అధీనంలో, భారతీయ కమ్యూనిస్ట్‌లు కాంగ్రెస్ లోని వామ పక్షం నాయకులతో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చడమే కాకుండా, కర్షక-కార్మిక వర్గాలను సమీకరించగలిగారు. కాంగ్రెస్ లోని జవహర్లాల్ నెహ్రూ వంటి అనేక యువ నాయకులు కూడా, కమ్యూనిస్ట్‌ల పలుకుబడిని పెంచడానికి సహాయపడ్డారు. నెహ్రూ ముఖ్యంగా, కమ్యూనిస్ట్‌ల రచనలలోని సారాన్ని కాంగ్రెస్ వాదులతో బహుళంగా ప్రచారం చేయడానికి సర్వ విధాల సహకరించాడు.

కమ్యూనిస్ట్‌లు కర్షక - కార్మిక పార్టీ ద్వారా, ఎంతో పలుకుబడి, సంపాదించారు. 1928 డిసెంబర్‌లో, కలకత్తాలో జాతీయ కాంగ్రెస్ సమావేశం జరిగినప్పుడు, దాదాపు ముప్పై వేల మంది కార్మికులు తమ ఎర్ర జెండాలతో వచ్చి, పందిటిలో సుమారు ఒక గంటసేపు సామ్రాజ్యవాదాన్ని ఖండిస్తూ, సంపూర్ణ స్వరాజ్యాన్ని సమర్థిస్తూ నినాదాలు చేశారు. అదే సమావేశంలో, ప్రభుత్వం తలపెట్టిన ప్రజా రక్షణ చట్టాన్ని (Public Safety Bill) కాంగ్రెస్ వ్యతిరేకించడం గమనార్హం. ఇది, విదేశీ కమ్యూనిస్ట్ నాయకుల కార్యకలాపాలను అదుపు చేయడానికి, కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయడానికి, విదేశీ ధనం రాకుండా చేయడానికి సంకల్పించబడింది. కమ్యూనిస్ట్‌లు కాంగ్రెస్‌పై ప్రభావాన్ని చూపుతున్నారనడానికి ఇది నిదర్శనమని, ప్రభుత్వ ప్రతినిధులు కూడా తెలిపారు. కాంగ్రెస్‌లో కొంతమంది కమ్యూనిస్ట్‌లకు ప్రవేశం కల్పించారు. అదేవిధంగా, బొంబాయిలోను, ఇతర ప్రాంతాల్లోను కమ్యూనిస్ట్‌లు మునిసిపాలిటి వంటి స్థానిక సంస్థల్లో అమిత పలుకుబడిని సంపాదించగలిగారు.

BRAOU

## 18.10 కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావం

సోషలిజం అనేది సమాజంలో అన్ని వర్గాలు సమానమని, అందరూ సమాన ప్రాతిపదికపై సహకారంపై కొనసాగాలనే, సందేశాన్ని గలిగి ఉంది. సోషలిజం (Socialism) అనే పదం, 'ఒక స్నేహితుడు' అనే అర్థం స్ఫురించే సోషియస్ (Socius) అనే లాటిన్ పదం నుండి వచ్చింది. సిద్ధాంత పరంగా, సోషలిస్ట్ విధానాన్ని ఇదమిత్థమని స్పష్టంగా నిర్వచించడం జరగలేదని చెప్పాలి. దాని నిర్మాణాకృతిలో గల వైవిధ్యం, దాని సిద్ధాంతాల ఏకత్వానికి భిన్నమైంది. కాని, ఈ వైవిధ్యమే, సోషలిజానికి నిజమైన పునాది అయింది. సామ్యవాదం ఆర్థిక ప్రాతిపదికపై ఆధారపడింది. ఇది, వ్యక్తిగతమైన ఆస్తిని వ్యతిరేకించి, ఆదాయం, దేశీయ సంపద సమానంగా అందరికీ అందాలని వాంఛిస్తుంది. అందుకని, సోషలిజం అమలు జరపడానికి రాజకీయ, సాంకేతిక, సాంఘిక పరిస్థితులపై ఆధార పడింది. సామ్యవాదాన్ని అనుసరించిన ప్రభుత్వం, సామాన్య పౌర జీవనాన్ని సులభతరం

ఒకటి గొప్ప విప్లవ నాయకుడైన లాలా హర్దయాళ్ రాసింది, రెండవది కేరళకు చెందిన, రామకృష్ణపిళ్లై మళయాళంలో రాసింది. ఇవి, దేశంలో సోషలిస్ట్ సిద్ధాంతాల వ్యాప్తికి ఎంతో స్ఫూర్తిని కలిగించాయి.

1904లో ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ కాంగ్రెస్‌కు, మనదేశం నుండి దాదా భాయ్ నౌరోజి హాజరయ్యాడు. అదేవిధంగా, 1907 స్టట్‌గార్ట్‌లో జరిగిన సమావేశానికి, ప్రఖ్యాత విప్లవనాయకురాలు మాడమ్ కామ, ఎస్. ఆర్. రాణా మొదలైన వారు హాజరయ్యారు. భారతదేశంలో బ్రిటీష్ వారి ఆధిక్యత పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించేదిగా ప్రజలు భావించారు. భారీ పరిశ్రమల వ్యాప్తి, అట్టి పెట్టుబడిదారీ వర్గానికి మాత్రమే, మేలు కల్పిస్తుందని వాదించారు.

1917 లో రష్యా విప్లవానంతరం, భారతదేశంలో జాతీయోద్యమం సోషలిజంచేత ఎక్కువ ప్రభావితమైంది. కార్మిక సంఘాలు, శాస్త్రీయ సోషలిస్ట్ భావాలతో నిర్వహించబడ్డాయి. గాంధీ నాయకత్వం క్రింద కొనసాగిన సహాయ నిరాకరణోద్యమం తర్వాత, శాసనోల్లంఘన ఉద్యమం పెద్దగా ఫలితాలివ్వలేదని, అనేకులు కాంగ్రెస్ పట్ల అసంతృప్తి చెందారు. మార్క్స్ సిద్ధాంతాలచే ప్రభావితులైనవారు, దేశ విమోచన కృషిలో, కాంగ్రెస్ బహుశా విజయం సాధించదేమోనని సందేహించారు. 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న నాయకులు ఎందరో, బంధీ కావించబడ్డారు. నాసిక్ కారాగారంలో ఉన్న జయప్రకాశ్ నారాయణ్, అచ్యుత పట్వర్ధన్, అశోక మెహతా, యూసఫ్ మెహరల్లి, ఎం. ఆర్. మసాని, ఎన్. జి. గోరె, ఎస్. ఎం. జోషి, ఎం. ఎల్. దంత్‌వాల మొదలైనవారు, రష్యా పద్ధతిలో సోషలిస్ట్ ఉద్యమానికి తగిన రాజకీయ కార్యక్రమం రూపొందింపజేయడానికి తీర్మానించారు. 1934 నవంబర్‌లో జాతీయ కాంగ్రెస్‌కు అనుబంధంగానే, సోషలిస్ట్ పార్టీ స్థాపించబడింది.

నిజానికి అంతకుముందే, దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సోషలిస్ట్ సంఘాలు వెలిశాయి. 1931 లో బీహార్ సోషలిస్ట్ పార్టీ, పంజాబ్ సోషలిస్ట్ పార్టీ, బెంగాల్ లేబర్ పార్టీ స్థాపించబడినాయి. కాంగ్రెస్ సంస్థలో గూడ నెహ్రూ, సుభాస్‌చంద్ర బోస్ నాయకత్వం క్రింద, వామ పక్షం కొంత ప్రాముఖ్యాన్ని వహించింది. 1934 లో స్వరాజ్య పార్టీ ఆవిర్భవించిన తర్వాత, ప్రతిగా సోషలిస్ట్ ఉద్దేశాలు ఎక్కువ ప్రచారం పొందాయి. కాంగ్రెస్ అనుసరించిన విధానం నచ్చకపోయినా, యువకులైనవారు సంస్థాగత అనుభవంలేని కారణంగా, కాంగ్రెస్‌లోనే కొనసాగారు. కాని, వీలైనప్పుడల్లా కాంగ్రెస్ సంస్థలో తమ భావాల గుర్తింపుకు, తగు కృషి చేస్తూనేవచ్చారు.

BRAOU

## 18.10.1 కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ (సి.ఎస్.పి) ఆశయాలు

కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ప్రధాన ఉద్దేశం, దేశం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సంపాదించి, సోషలిజాన్ని సాధించాలి అన్నదే. 1934 లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పాట్నా నగరంలో సమావేశమై, అంతవరకు కొనసాగిన శాసనోల్లంఘన ఉద్యమాన్ని విరమించాలని తీర్మానించింది. అదే సమయంలో, కాంగ్రెస్ ఉద్యమ వైఖరిపై అసంతృప్తి చెందిన సోషలిస్ట్‌లు అఖిల భారత సోషలిస్ట్ సమావేశాన్ని మొదటిసారిగా, బీహార్ సోషలిస్ట్ పార్టీ తరఫున ఏర్పాటు చేశారు. దీనికి, ప్రధాన కార్యకర్త జయప్రకాశ్ నారాయణ్, అధ్యక్షుడు ఆచార్య నరేంద్ర దేవ్. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం, ప్రభుత్వానికి దగ్గరౌతున్న కాంగ్రెస్ విధానాలు కాకుండా, దేశానికి మిక్కిలి అవసరమైన మరొక ఉద్యమాన్ని నిర్వహించడం.

1934 అక్టోబర్ 21-22 తేదీల్లో, బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ సమావేశం జరిగింది. దీనికి, సంపూర్ణానంద అధ్యక్షత వహించాడు. ఈ సమావేశానికి, ప్రాంతీయ

ఉండాలని విశదం చేసింది. కాని సి. ఎస్. పి. దానికి భిన్నంగా స్వాతంత్ర్య సముపార్జనకు సాయుధ పోరాటానికి వెనుదీయకూడదని భావించింది. మార్క్స్ సిద్ధాంతాలను తు. చ. తప్పకుండా అనుసరించడం, సి. ఎస్. పి కి సమంజసమనిపించింది.

1935 భారత కౌన్సిల్ చట్టాన్ని, సి. ఎస్. పి నిరసించింది. కాని, కాంగ్రెస్ వారు అధిక సంఖ్యలో దీనిని ఆహ్వానించి, దీని ప్రకారం ఎన్నికలలో నిలబడి, మంత్రివర్గాన్నికూడ ఏర్పాటు చేశారు. సి. ఎస్.పి. ఎన్నికలలో కాంగ్రెస్‌తో సహకరించింది. కాని, తర్వాత మంత్రివర్గంలో ఎవరూ చేరలేదు. ఆచార్య నరేంద్ర దేవ్ యు.పి.లో ఎన్నికైనా, మంత్రిగా చేరడానికి నిరాకరించాడు. 1937 లో యు.పి. శాసన సభలో సోషలిస్ట్‌లు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి, వెంటనే దేశంలో, ఒక రాజ్యాంగ శాసన సభను (Constituent Assembly) ఏర్పాటు చేయాలని, భారతదేశానికి తగు రాజ్యాంగాన్ని రూపొందించు అధికారం ఇవ్వాలని కోరారు. ఆ తీర్మానాన్ని, ఆచార్య నరేంద్రదేవ్ తన సుదీర్ఘ ఉపన్యాసంలో సమర్థించాడు.

1937 లో కాంగ్రెస్ మంత్రివర్గాలు ఏర్పడిన తర్వాత, సి. ఎస్. పి. కార్మికుల సమస్యలను, రైతు కూలి సమస్యలను తీర్చవల్సిందని ఒత్తిడి తెచ్చింది. జమీందార్లు, భూస్వాములు కూడ కాంగ్రెస్‌లో ఉన్న కారణంగా, కాంగ్రెస్ ప్రభుత్వాలు వారి ఆగ్రహానికి లోనుగాకుండ ఉండడానికై, రైతు సమస్యలనట్టే పట్టించుకోలేదని విమర్శించి, సి. ఎస్. పి. కాంగ్రెస్ కార్యవర్గం ఢిల్లీలో సమావేశమైన ఎ.ఐ.సి.సి.కి "ఫైజ్‌పూర్ వ్యవసాయక ప్రణాళిక" ను రూపొందించి, సమర్పించింది. సి. ఎస్. పి. కిసాన్ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న కారణంగా, కాంగ్రెస్ సి.ఎస్.పి.కి మధ్య సఖ్యత లోపించింది. ఇరుపక్షాల మధ్య తగాదాలు ఉత్పన్నమైనాయి. కిసాన్ ఉద్యమాల్లో పాల్గొన్న సోషలిస్ట్‌లను, కాంగ్రెస్ నుండి తొలగించాలని కూడ, కొందరు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తీర్మానించారు. కాని, 1938 లో హరిపురం కాంగ్రెస్ సమావేశంలో, కిసాన్ ఉద్యమాలు కాంగ్రెస్ ఉద్యమాలు ఒక భాగమని తీర్మానించబడిన తర్వాత, ఇరువర్గాల మధ్య గల వైషమ్యాలు తొలగిపోయాయి.

1939 లో రెండో ప్రపంచ యుద్ధం ప్రకటించబడినప్పుడు, భారతదేశంలో దాదాపు 11 రాష్ట్రాలు స్థానిక మంత్రుల అధీనంలో కొనసాగాయి. కేంద్ర శాసనసభలో, భారతీయుల సంఖ్య ప్రధానంగా ఉండేది. ఐనా, భారతీయుల ప్రమేయం లేకుండా, ఇంగ్లండ్ యుద్ధంలో ప్రవేశించింది. భారత రక్షణ చట్టాన్ని (Defence of India Bill) ప్రవేశపెట్టింది. బ్రిటీష్ ప్రభుత్వ విధానాన్ని చర్చించడానికి కాంగ్రెస్ కార్యవర్గ కమిటి, 1939 సెప్టెంబర్ 14వ తేది వార్ధా వద్ద సమావేశమైంది. బ్రిటీష్ వైఖరిని ఖండిస్తూ తీర్మానం చేసి, భారతదేశానికి వెంటనే స్వాతంత్ర్యం ప్రకటించాలని కోరారు. నవంబర్‌లో కాంగ్రెస్ మంత్రివర్గాలన్నీ రాజీనామా చేశాయి. 1940 రాంఘర్ కాంగ్రెస్ సమావేశంలో, బ్రిటీష్ వారికి యుద్ధ సమయంలో, ఎట్టి సహకారమూ అందజేయరాదని తీర్మానించింది. సోషలిస్ట్‌లు కూడా అదేవిధంగా, బ్రిటీష్ వారి యుద్ధ విధానాలను విమర్శించారు. నరేంద్రదేవ్, జయప్రకాశ్ నారాయణ్, బ్రిటీష్ వారి ఎత్తుగడలను తీవ్రంగా విమర్శించారు. "స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రకటించి, బానిసత్వపు సంకెళ్ళను తెంచడం తప్ప, మరొక మార్గం సోషలిస్ట్‌లకు లేదు" అన్నాడు నరేంద్ర దేవ్.

కాంగ్రెస్ కార్య వర్గం 1940 జూలైలో పూనాలో సమావేశమై, యుద్ధంపట్ల కొంత రాజీ పడినా, సోషలిస్ట్‌లు మాత్రం, యుద్ధాన్ని అన్ని పరిస్థితుల్లోను ఎదిరించాలనే నిర్ణయించారు. 1941 డిసెంబర్ 3వ తేది ఎ.ఐ.సి.సి. బార్డోలిలో సమావేశమై, వ్యక్తి సత్యాగ్రహాన్ని ఉపసంహరించింది. క్రిప్స్ రాయబారం విఫలమైన తర్వాత, గాంధీ నాయకత్వం క్రింద "క్విట్ ఇండియా" ఉద్యమాన్ని, కాంగ్రెస్ చేపట్టింది.

BRAOU

మిక్కిలి కృషి చేసింది. కాని, ఇది సులభతరంగాలేదు. కాని, కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ, అందులో వామపక్షంగా పరిగణించబడింది. జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్,. అచ్యుత పట్వర్ధన్, అశోక్ మెహతా మొదలైన వారందరూ, గొప్ప విప్లవవాదులే కాదు జాతీయవాదులు కూడ. వారి మార్క్స్ సిద్ధాంతాలు సామాన్య ప్రజానీకాన్ని అధిక సంఖ్యలో, కాంగ్రెస్ సంస్థవలె ఆకర్షించలేక పోయింది. సోషలిస్ట్‌లకు కమ్యూనిస్ట్‌లతో గల పొత్తును కూడ, సామాన్య ప్రజానీకం హర్షించలేక పోయింది. సోషలిస్ట్ సిద్ధాంతాలను విశ్లేషించడంలో కూడ భేదాభిప్రాయాలు లేకపోలేదు. గాంధీ పద్ధతిలోని ప్రజాస్వామ్య సోషలిజం, బ్రిటిష్ వారి సోషలిజం, మార్క్సిజం - వంటి వన్ని, కొద్దో గొప్పో వైవిధ్యం గలిగినవే. ఈ విభేదాలు, సోషలిస్ట్ పార్టీ అనుయాయులతో ఏకీకరణ సాధించలేక పోయాయనే చెప్పాలి. కాని, 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం తర్వాత, దేశంలోని సోషలిస్ట్‌లు ప్రధాన పాత్ర వహించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో, వారి కృషి ఎంతైనా ఉంది.

## 18.12 సంగ్రహంగా

భారతదేశంలో కమ్యూనిజం, సోషలిస్ట్ సిద్ధాంతాలు స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఆవిర్భవించాయి. ఆంతరంగికంగా అంతర్జాతీయంగా జరిగిన చారిత్రాత్మక సంఘటనల వల్ల, కమ్యూనిస్ట్ ఉద్యమం మనదేశంలో ప్రచారానికి వచ్చింది. 1917లో జరిగిన బోల్షివిక్ విప్లవం పిపాస గలిగిన విప్లవ నాయకుల చేత, ఎం. ఎన్. రాయ్ నాయకత్వంలో, తాష్కెంట్‌లో స్థాపించబడిన భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ కొద్ది కాలంలోనే, దేశ భూభాగంపైన వేళ్ళూన గలిగింది. కాని, ప్రభుత్వం దురుసుగా ఉద్యమాన్ని అణచడానికి అన్ని చర్యలు గైకొనింది. పెషావర్ కుట్రకేసు (1921), కాన్పూరు కుట్ర (1924) మీరట్ కుట్రకేసు (1929) మొదలైన వాటినన్నీ, ఎదుర్కొనవలసి వచ్చింది. అనేకులు తమ ప్రాణాలను, పార్టీ సిద్ధాంతాలకై పణంగా పెట్టారు. తమ సిద్ధాంతాలకు ప్రభావితులైన విప్లవ నాయకులనేకులు, దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, కాంగ్రెస్ సంస్థను, కాంగ్రెస్ నాయకులను ప్రభావితం చేశారు.

కమ్యూనిజంతో బాటు, దేశంలో సోషలిజం గూడ వ్యాప్తి చెందింది. కాని, 1917 రష్యా విప్లవం తర్వాత, దేశ స్వాతంత్ర్యం కోసం వలస పాలనను అంతమొందించడానికి, కాంగ్రెస్ సంస్థలో సోషలిస్ట్‌లు కాంగ్రెస్ అనుసరిస్తున్న ఉదారవాదాన్ని త్రోసి రాజని, విప్లవ వాదాన్ని సమర్థించారు. హిందూదేశాలలో ఆవిర్భవించిన సోషలిస్ట్ సిద్ధాంతాలు, కాంగ్రెస్‌లో ఒక విభాగంగా మాత్రం కొనసాగాయి. దీనికి కారణం, బహుశా సామాన్య ప్రజానీకం తీవ్రవాదానికి గాకుండా, గాంధేయ మార్గానికి ఎక్కువ మొగ్గు చూపడమే.

కమ్యూనిస్ట్‌లు, సోషలిస్ట్‌లు, సంఘంలోని అట్టడుగు బడుగు వర్గాలకు సమస్యలకు ఎక్కువ శ్రద్ధ చూపారు. కార్మిక ఉద్యమం కొనసాగడానికి, కిసాన్ ఉద్యమాలు వ్యాప్తి చెందడానికి, వారు ఎక్కువ కృషి చేశారు. గాంధీ నాయకత్వం క్రింద, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వర్గాలు విస్తృతి చెందిన విషయం యథార్థం. కాని, అట్టి సంఘటితమైన ప్రజా ఉద్యమం బహుళంగా విస్తరించడానికి కమ్యూనిజం, సోషలిజం ప్రజలకందజేసిన సందేశం, వారు అనుసరించిన విధానాలు, వారి సిద్ధాంతాలు, అన్నిటిని మించి, వారి సాంఘిక న్యాయ సముపార్జనాకాంక్ష కూడ ప్రధాన కారణాలు.

B R A O U

# భాగం-19 : రైతు ఉద్యమాలు : కార్మిక, స్త్రీల, యువజనుల పాత్ర

విషయక్రమం


19.0 లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 రైతు ఉద్యమాలు

19.2.1 జాతీయ కాంగ్రెస్ - రైతు సమస్యలు

19.2.2 ఉత్తరప్రదేశ్ - బాబా రామచంద్ర

19.3 ఆంధ్ర ప్రాంతంలో ఉద్యమాలు

19.4 అఖిల భారత కిసాన్ సభ

19.4.1 బీహార్‌లో రైతు ఉద్యమాలు

19.4.2 బెంగాల్‌లో రైతు ఉద్యమాలు

19.4.3 తెలంగాణ సాయుధ పోరాటం

19.5 కార్మికోద్యమాలు

19.5.1 సమ్మెలు

19.5.2 కార్మికులు - జాతీయ సంఘాలు

19.5.3 కార్మిక-కర్షక పక్షం

19.5.4 కార్మికులు - జాతీయోద్యమం

19.6 స్త్రీలు - యువజనుల పాత్ర

19.6.1 మహిళా సంఘాలు

19.6.2 స్త్రీలు - జాతీయోద్యమం

19.6.3 యువజన ఉద్యమాలు

19.6.4 జాతీయ విద్యార్థి సంఘాలు

19.7 సంగ్రహంగా

## 19.2 రైతు ఉద్యమాలు, 1885 - 1947

భారత జాతీయోద్యమంలో, రైతు ఉద్యమాలు వహించిన పాత్ర మిక్కిలి విప్లవాత్మకమైనదని, ఇప్పుడిప్పుడు సునిశితంగా పరిశీలిస్తున్న పరిశోధనలు తెల్పుతున్నాయి. పందొమ్మిదవ శతాబ్ద మధ్యలో జరిగిన రైతుల తిరుగుబాట్లు, చెదురుమదురుగా ఉండి అవి జమీందారీ, రైత్వారీ ప్రాంతాల్లోని రైతుల సమస్యలను ప్రతిబింబింప చేశాయి. కాని, స్వాతంత్ర్యోద్యమ సమయంలో కొనసాగిన తిరుగుబాట్లు, ప్రధానంగా జాతీయ భావంతో వలస విధానాన్ని అంతం జేయడానికై ఉద్దేశించబడ్డవి. 1930 లో ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడ్డ ఆర్థిక మాంద్య (Depression) కారణంగా, రైతు ఉద్యమాలు విప్లవాత్మకంగా పరిణమించిన విధానాన్ని పరిశీలిస్తే, సామాన్య రైతువర్గానికి ఆర్థిక విధానాలపై, ఎంత అవగాహన ఉందో తెలుస్తుంది.

### 19.2.1 జాతీయ కాంగ్రెస్ - రైతు సమస్యలు

భారత జాతీయ కాంగ్రెస్ ప్రారంభ దశలో, రైతు సమస్యల పట్ల ఆసక్తి చూపలేదు. 1899 కు ముందు, కాంగ్రెస్ కౌలుదారీ శాసనాలకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించలేదు. 1896-97 లో మహారాష్ట్రలో కరువు సంభవించిన సమయంలో, మొట్టమొదటి సారిగా బాలగంగాధర్ తిలక్ శిస్తు వసూలుకు వ్యతిరేకంగా, ఉద్యమాన్ని నిర్వహించాడు. కాని, కర్షకులను జాతీయోద్యమానికి మళ్ళించిన ఘనత, గాంధీకి దక్కుతుంది. చంపరాన్ ఉద్యమంలోను, అదేవిధంగా, కైరా, బార్డోలి సత్యాగ్రహాల్లోను గాంధీ స్వయంగా పాల్గొని, రైతులను సంఘటిత పరచగలిగాడు. కాంగ్రెస్‌కు, కర్షక వర్గానికి మధ్య మైత్రి, అహింసా సాధనం ద్వారా ఏర్పడింది అని, బారింగ్‌టన్ మూర్ రాశాడు

మధ్య తరగతి వర్గపు నాయకత్వం వహించిన కాంగ్రెస్ సంస్థ, జాతీయోద్యమాన్ని ప్రధానంగా, శిస్తు నిరాకరణ వంటి ఉద్యమాల మీదుగా నడిపించింది. ఎన్. జి. రంగా అన్నట్లు, కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్, మధ్య పరగణాలు, ఒరిస్సా, బీహార్, బెంగాల్, అస్సాం, మద్రాస్ రాష్ట్రాల్లోని జమిందారీ, రైతుల సమస్యలనట్లే పట్టించుకోలేదు. భూస్వాములనేకులు కాంగ్రెస్ సంస్థలో పలుకుబడితో కొనసాగారు. 1928 లో జరిగిన బార్డోలి సత్యాగ్రహం, కేవలం ఆ తాలూకాకు మాత్రమే పరిమితమైంది. అయినా, అది రైతులను, కూలీలను ఒకటిగా చేర్చగలిగింది. అక్కడి పాటిదార్లు (Patidars) ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించ గలిగారు. 1930 లో శాసనోల్లంఘన ఉద్యమ సమయంలో, ఈ పాటిదార్లు శిస్తు చెల్లించడానికి నిరాకరించి, ఎంతో ధైర్యంగా బ్రిటీష్ ప్రభుత్వాన్ని ధిక్కరించారు. శిస్తు చెల్లించనందుకు ప్రభుత్వం ఆ సంవత్సరంలో, దాదాపు 20 వేల ఎకరాలను స్వాధీనం చేసుకొంది. గాంధీ-ఇర్విన్ సంధి కుదిరేంతవరకు ఈ సత్యాగ్రహం కొనసాగింది. అదే విధంగా, ఉత్తర బీహార్‌లో ధనికులైన భూస్వాములు, రైతులుకూడా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.

### 19.2.2 ఉత్తరప్రదేశ్ : బాబా రామచంద్ర

ఉత్తర ప్రదేశ్‌లో ప్రధానంగా, శిస్తు చెల్లించే చిన్న రైతులు జాతీయోద్యమానికి అధిక సంఖ్యలో ఆకర్షించబడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయిలో, దానికై అమితంగా కృషి కొనసాగించారు. అయోధ్య (Oudh) ప్రాంతంలో, ముఖ్యంగా, ప్రతాప్‌ఘర్, రాయ్‌బరేలి, ఫైజాబాద్, అల్హాబాద్ వంటిచోట్ల రైతుల ఉద్యమాలు బాగా కొనసాగాయి. వారికి, బాబా రామచంద్ర నాయకత్వం

ముగిసిన తర్వాత, అల్లూరి సీతారామరాజు కోయ తెగవారికి నాయకత్వం వహించి, దాదాపు రెండేండ్లు గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాడు. ఆసందర్భంలో, రాజును చంపి, ఆ తిరుగుబాటును ప్రభుత్వం అణచివేసింది. దాని తర్వాత, జాతీయ నాయకులు కడప జిల్లాలోని రాయచోటి తాలూకాలో, అటవీ సత్యాగ్రహం కొనసాగించారు. అటవీ శాఖ ఉద్యోగులను ఎదుర్కొని, నిర్బంధించబడిన తమ పశువులను విడుదల చేయడం వంటివి కొనసాగించారు. గాంధీ రాజ్యంలో, అడవులపై పూర్తి అధికారం రైతుల కుంటుందని, వారు ప్రచారం చేశారు. అడవులకు సంబంధించిన ఈ పోరాటం, కేంద్ర పరగణాలలో కూడా కొనసాగింది. స్త్రీలు, పిల్లలు కూడా ఈ ఉద్యమాల్లో పాల్గొన్నారు. బీరార్ ప్రాంతంలో మహారాష్ట్ర నాయకులు ఇటువంటి అటవీ పోరాటాలను చేపట్టి, గడ్డిని కోయడం, కలపను వంట చెరకును ప్రభుత్వం అమ్మే సమయాల్లో హర్తాళ్‌లు జరిపి, అట్టి అమ్మకాలను నిరోధించారు. అడవి పోరాటాలు రైతు ఉద్యమంలో భాగంగా ఏర్పడడం, ముఖ్యంగా గమనించాల్సిన విషయం. తర్వాత జరిగిన తెలంగాణా, తేభాగ ఉద్యమాల్లో, ఈ అటవీ ఉద్యమాలు ఎంతో సన్నిహితంగా ఐక్యమైనాయి. రైతు ఉద్యమాలు కేరళలోని మలబారు ప్రాంతంలో, మోప్లా (Moplah) విప్లవంగా పేరుకెక్కి, జాతీయోద్యమంతో అవినాభావ సంబంధం గలిగి వర్తించాయి.

## 19.4 అఖిల భారత కిసాన్ సభ

1932-33 లో శాసనోల్లంఘన ఉద్యమం ముగిసిన తర్వాత, కాంగ్రెస్‌లో ఒక విధమైన నిరుత్సాహం పొడసూపింది. దీనికి కారణం, తీవ్రవాదులైన కొందరు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీలో చేరసాగారు. 1937 లో కాంగ్రెస్ మంత్రివర్గాలు స్థాపించబడిన తర్వాత, రైతు ఉద్యమాలు కొంత తగ్గుముఖం పట్టాయి. బీహార్‌లోని బక్షాత్ ఉద్యమం (Bakshath), మహారాష్ట్రలోని వార్లె రైతు ఉద్యమం వంటివి, కాంగ్రెస్ సహకారాన్ని పొందలేదు. అదేవిధంగా, బెంగాల్‌లోని తేభాగ ఉద్యమాన్ని కూడా, కాంగ్రెస్ సమర్థించలేదు. 1946 నాటికిగాని, కాంగ్రెస్ జమిందారీల రద్దుకై తీర్మానాన్ని ప్రవేశపెట్టించడానికి అంగీకరించలేదు. కాంగ్రెస్‌లో అట్టి మార్పు రావడానికి, అఖిల భారత కిసాన్ సభ గావించిన తీవ్రతర కృషియే, ప్రధాన కారణం.

BRAOU

1936 లో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి, జమీందారీ విధానాన్ని రద్దు చేయడానికి, చిన్న చిన్న కమతాలపై భూమిశిస్తు రద్దు చేయాలని, రైతు కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించాలని, వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్గించాలని, తన కోర్కెలను ప్రకటించింది. 1939 లో గయలో జరిగిన కిసాన్ సభ సమావేశం, కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధం గల్గి ఉండాలని, రైతు ఉద్యమాలను కాంగ్రెస్ ఉద్యమంతో అనుసంధానం చేయాలని, తీర్మానించింది. 'దున్నే వారిదే భూమి' అనే నినాదాన్ని, కిసాన్ సభ ప్రచారం చేసింది. శాంతియుత సత్యాగ్రహంతో బాటు కుగ్రామాల్లో ఉండే రైతులను గూడా, చైతన్య వంతుల్ని చేయాలని సంకల్పించి, అనేక కరపత్రాలను పంచిపెట్టింది. ఈ సమయంలో ఎందరో స్త్రీలు గ్రామాలలో ఊరేగింపులు జరిపి సమావేశాలకు హాజరయ్యారు. ప్రభుత్వ దృష్టిలో పడకుండా, రహస్య జీవితాలు కొనసాగించిన విప్లవకారులకు, భోజన వసతి సౌకర్యాలను గూడ కల్పించడం గమనార్హం.

### 19.4.1 బీహార్‌లో రైతు ఉద్యమాలు

బీహార్‌లో ప్రధానమైన రైతు ఉద్యమం, మొదట 1919-20 లో ధర్భాంగ రాజుకు వ్యతిరేకంగా జరిగింది. స్వామి సహజానంద బీహార్‌లో, 1929 నుండి రైతులను ఎంతో చాకచక్యంతో సమీకరించ గలిగాడు. కాని, 1936 నుండి అఖిల భారత కిసాన్ సభ జమీందారీ రద్దుకై కృషి చేయసాగింది.

నిరాకరించారు. తంజావూర్ ప్రాంతంలో, మిరాసిదార్లకు వ్యతిరేకంగా కౌలుదార్లు తిరుగుబాటును కొనసాగించారు.

### 19.4.3 తెలంగాణ సాయుధ పోరాటం

కిసాన్ సభ ఆధ్వర్యంలో జరుపబడిన పోరాటాలు, రైతుల్లో చైతన్యానికి కృషి చేసినా, అవి ఏవీ నిర్విఘ్నంగా కొనసాగినాయనడానికి వీలులేదు. దున్నే వారిదే భూమి అన్న నినాదం, అన్ని ఉద్యమాల్లో ఉన్నా, ఆలక్ష్యాన్ని బహుశా ఏ ఉద్యమం కూడా సాధించలేదు. కాని, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతంలో జరిగిన రైతు ఉద్యమం, భూస్వాముల నుండి భూమిని పొందు విషయంలో, విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. ఒక చిన్న తిరుగుబాటుగా ప్రారంభమై, రైతు ఉద్యమంగా మారిన తెలంగాణా సాయుధ పోరాటం, జాతీయ ప్రజా ఉద్యమంగా హైదరాబాద్ సంస్థానాన్ని, పరిపాలకుడైన నిజాం నిరంకుశ విధానాలను నిరసించింది.

1930లో స్థాపించబడిన ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల వశమైన పిదప, ప్రజా ఉద్యమం ప్రారంభమైంది. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ఆంధ్ర సభ నాయకులుగా, తెలంగాణా రైతు ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించారు. వెట్టిచాకిరి, అధికశిస్తులువంటి భూస్వాముల అకృత్యాలను ఎదిరించారు. 1910 నుండి 1940 వరకు, నిజాం పాలనలో గిరిజనుల భూములన్నీ వడ్డీ వ్యాపారులు, వర్తకులు, ఇతర ధనికుల స్వాధీనమైనాయి. ఎందరో గిరిజనులు, తమ జీవనోపాధి పోగొట్టుకొన్నారు. 1946 నాటికి రైతులకు, పోలీసులకు మధ్య నల్గొండ, వరంగల్ జిల్లాలకు చెందిన గ్రామాల్లో అనేక పోరాటాలు జరిగాయి. కాని, నిజాం భారత యూనియన్‌లో చేరనని ప్రకటించడంతో, ఈ రైతు పోరాటాలు ఉధృతమైనాయి. ఆసమయంలో, రాష్ట్ర కాంగ్రెస్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిర్వహించింది. అదే అదనుగా, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల నాయకత్వంలోని కిసాన్ సభ గూడ తిరుగుబాటులో చేతులు కలిపాయి. పెద్ద పెద్ద భూస్వాముల అధీనంలోని కొన్ని వేల ఎకరాల భూముల్ని స్వాధీనం చేసుకొని, పేద రైతులకు వాటిని పంచిపెట్టారు. వ్యాపారుల, ధనికుల అధీనంలో దాచిపెట్టబడిన ధాన్యాలను కూడ, పంపిణీ చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ ఉద్యమం ప్రజాఉద్యమమని తెల్పుతూ, ఇలా అన్నాడు. "జాతీయ వాదులందరూ, ఈ ఉద్యమానికి మద్దతు నిచ్చారు. హిందువులందరూ, నిజాం ఫ్యూడల్ పాలన అంతం కావాలని కోరుకొన్నారు. భూస్వాములు, పెట్టుబడిదారీ వర్గం, ధనవంతులైన రైతులు గూడానిజాం పెత్తనం తొలగాలని అన్నారు. అభ్యుదయ భావాలుగల మహమ్మదీయ వర్గాలు కూడ, ఉద్యమంలో చేరాయి." అని ఆనాటి ఉద్యమ లక్ష్యాన్ని, సంక్షిప్తంగా స్పష్టీకరించారు.

ఉద్యమం పెరిగేకొద్దీ, సామాన్య రైతులు కూలి జనాలు విప్లవంలో చేరారు. దాదాపు 10 వేల మందితో, గ్రామ దళాలు; రెండువేల మందితో గెరిల్లా దళాలు ఏర్పడ్డాయి. రైతు ఉద్యమం నల్గొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు వ్యాపించింది. రాష్ట్ర కాంగ్రెస్ కమ్యూనిస్టుల ఉమ్మడి సహకారం, విమర్శలకు గురైంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో, అంతవరకు ఉద్యమాన్ని కొనసాగించిన కాంగ్రెస్, కమ్యూనిస్టుల ప్రభావంలోగల ఉద్యమంనుండి వైదొలగింది. కాని, కమ్యూనిస్టులు నిజాం మద్దతుదార్లయిన రజాకార్లను ప్రతిఘటిస్తూ పోరాటాన్ని కొనసాగించింది. రైతుకూలీలు అనేక ప్రదర్శనలు జరిపి, సమ్మెలు కొనసాగించి, భూస్వాములు తమకు అధిక కూలి ఇచ్చేటట్లు చేయగలిగారు. 1948 సెప్టెంబర్‌లో భారత సైన్యాలు జనరల్ జె.ఎన్. చౌదరి నాయకత్వంలో, హైదరాబాద్, ప్రవేశించి "పోలీసు చర్య" మూలంగా, నిజాం పాలనను అంతంచేసిన తర్వాత కూడ,

BRAOU

రాష్ట్రాలలో దాదాపు 25 సమ్మెలు జరిగాయి. అహ్మదాబాద్ జౌళి కార్మికులు, 1895 లో సమ్మె చేశారు. కాని, ఇవన్నీ చెదురు మదురుగా కొనసాగాయి కాని, సంఘటితమై ఒక ఉద్యమ రూపాన్ని దాల్చలేదు.

1905 తర్వాత కొనసాగిన స్వదేశీ ఉద్యమంతోబాటు, కార్మికులు కూడ సంఘటితమైన పిదప బొంబాయి మిల్లు కార్మికుల సమ్మె, తూర్పు బెంగాల్ రైలు కార్మికుల సమ్మె మొదలైనవి జరిగాయి. వీటి మూలంగా, జాతీయతా భావాలు కార్మికుల్లో విస్తరించాయి. తొలి జాతీయ నాయకులందరు కార్మికుల పరంగా పనిచేసి, బ్రిటీష్ పెట్టుబడులను నిరసించిన వారే. జాతీయ భావాలకు ప్రభావితులైన కార్మికులు సంఘటితమైనప్పుడు, కాంగ్రెస్ వారనుసరించిన అహింసా పద్ధతిలోనే గాక కొన్నికొన్ని సమయాల్లో, హింసాయుతంగా కూడ, తమ ఉద్యమాలను కొనసాగించడానికి వెనుకాడలేదు.

1908 లో బాలగంగాధర తిలక్‌కు కారాగారవాసం విధించబడింది. అప్పుడు, బొంబాయి కార్మికులు దాదాపు రెండు లక్షల మంది ఆరు రోజులు సమ్మెకొనసాగించారు. ఉన్నత వర్గీయుల నాయకత్వంలో కొనసాగిన జాతీయోద్యమంలోని భాగంగా, కార్మికులు పాల్గొన్న ఈ విజయవంతమైన బొంబాయి సమ్మె, ఒక ప్రధానమైన మలుపుగా గుర్తించవచ్చు. సమ్మెచేస్తున్న కార్మికులెందరినో పోలీసులు చంపారు. కార్మికులకు మద్దతుగా, ఇతర తరగతులవారు కూడా పాల్గొన్నారు. దుకాణాదార్లు, దుకాణాలలో పనిచేసే వారు, కడపటికి, ఇండ్లలో పాకిపని చేసే వారు కూడ, ఈ సమ్మెలో పాల్గొన్నారు. రేవు కార్మికులు, వారితోబాటు ఎద్దులబండ్లవారు గూడ సమ్మెకు తమ సానుభూతి, సహకారాలు అందజేశారు. బొంబాయి కార్మికుల సమ్మె, దేశవ్యాప్తంగా అందరినీ ప్రభావితం చేసింది.

మొదటి ప్రపంచ యుద్ధానంతరం, భారతదేశంలోని పరిశ్రమల్లో పనిచేసేవారి పరిస్థితి, మరీ అధ్వాన్నంగా ఉండేది. దాదాపు అన్ని వస్తువుల ధరలు పెరిగాయి. కాని, వాటితోబాటు కార్మికుల జీత భత్యాలు పెరగలేదు. పరిశ్రమల యజమానులు, స్వదేశీయులు, విదేశీయులు అమితంగా లాభాలు ఆర్జించినారు. కార్మికుల్లో కలిగిన అసంతృప్తి, 1918 తర్వాత సంభవించిన అనేక సమ్మెల మూలంగా విదితం.

BRAOU

## 19.5.2 కార్మికులు - జాతీయ సంఘాలు

రౌలట్ చట్టాలకు (1918) నిరసనగా జరిగిన హర్తాళ్ తర్వాత, జలియన్‌వాలాబాగ్ దమనకాండ (1919) అటుపై దేశ వ్యాప్తంగా కొనసాగిన సమ్మెలు, కార్మికుల విప్లవ భావాలకు నిదర్శనాలు. ఆర్థిక, రాజకీయ పరిస్థితులతోబాటు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు కూడా, కార్మికులలో చైతన్యాన్ని కలిగించాయి. రష్యా విప్లవం ప్రధానంగా, భారత కార్మికవర్గాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. 1920-22 లో ప్రారంభమైన సహాయనిరాకరణోద్యమం, చాలవరకు జాతీయోద్యమాన్ని ప్రజాఉద్యమంగా మార్చగలిగింది. రజని పామే దత్ (R. P. Dutt) తన "ఇండియా టుడే" అన్న గ్రంథంలో, "1914 కు ముందు భారతీయ కార్మికవర్గం తెరవెనుక పాత్ర మాత్రమే వహించింది. కాని, అటుపై జాతీయోద్యమంలో అది ఏవిధంగానూ వెనుకంజ వేయలేదు. పదేండ్ల తర్వాత, సరాసరి వారు స్వతంత్రంగా సిద్ధాంత ప్రాతిపదికపై, ఉద్యమాలలో పాల్గొన్నారు. " అని కార్మికవర్గం వహించిన పాత్రను ప్రస్తావించారు.

1921 లో వేల్స్ రాకుమారుడు బొంబాయి వచ్చిన సందర్భంలో, జరిగిన దేశవ్యాప్త హర్తాళ్‌లో, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమయంలో, కార్మిక సంఘాలు (Trade Unions) ఎన్నో

ఫలితంగా, తీవ్రవాద నాయకులు AITUC ని వశం చేసుకొన్నారు. అందుచేత, ఎన్. ఎం. జోషి, దివాన్ చమన్ లాల్ మొదలైన వారు వైదొలగి, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ (AITUF) స్థాపించారు. వారు, వి.వి. గిరిని అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

### 19.5.4 కార్మికులు - జాతీయోద్యమం

జవహర్‌లాల్ నెహ్రూ 1929 లో కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. కర్షక, కార్మికుల స్థితి దయనీయంగా ఉందని, వారికి, కనీస వేతనాలు నిర్ణయించాలని సూచించాడు. ఈ వర్గాలకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని, అతడు ఇతర కాంగ్రెస్ వారికి పిలుపు నిచ్చాడు. దేశంలో పెట్టుబడిదార్లు, భూస్వాములు, ప్రభుత్వ అధికారులు, నెహ్రూ సోషలిస్ట్ భావాలకు ఆశ్చర్యపడ్డారు. నెహ్రూ, ఎం. ఎన్.రాయ్ కమ్యూనిజం ప్రభావానికి గురైనారని వ్యాఖ్యానించారుకూడ. అతని అధ్యక్షతన, లాహోర్ సమావేశంలో 'పూర్ణ స్వరాజ్య సిద్ధి' తన లక్ష్యమని ప్రకటించడం ఒక విశేషం.

ఉప్పు సత్యాగ్రహ సమయంలో, దేశవ్యాప్తంగా కార్మికులు సమ్మెలను కొనసాగించారు. షోలాపూర్ సమ్మెలో 50 వేల కార్మికులు పాల్గొని, గాంధీగారి అరెస్టును ఖండించారు. బ్రిటీష్ ప్రభుత్వం షోలాపూర్‌లో సైనిక పాలన విధించి, సమ్మెను అదుపులో పెట్టవలసి వచ్చింది. రెండో ప్రపంచ యుద్ధం సమీపించే సమయానికి, కార్మికోద్యమాలలో గల ఆంతరంగిక వైషమ్యాలు తగ్గి, జాతీయోద్యమానికి దోహదం చేశాయి. బ్రిటీష్ ప్రభుత్వ యుద్ధ విధానాలను వ్యతిరేకించి, కార్మికులు సమ్మె చేశారు. బొంబాయిలో 90 వేల కార్మికులు, 1939 అక్టోబర్ 2వ తేదీన జరిగిన సమ్మెలో పాల్గొని, యుద్ధాన్ని వ్యతిరేకించారు.

రాజకీయ కార్యకలాపాలతోబాటు, కార్మికులు తమ జీవనోపాధిని మెరుగు పర్చుకోడానికై, అధిక జీతాలు, యుద్ధంమూలంగా అధిక ధరలను ఎదుర్కోడానికై, కరువుబత్తెం పెంపు కోరారు. ఈ కోర్కెలకై 1940లో కాన్పూర్, బొంబాయి వంటి చోట్ల, కార్మికులు సమ్మె నిర్వహించారు. ప్రపంచ యుద్ధం కొనసాగిన సమయంలో, కార్మిక సంఘాలు మిక్కిలి చురుకుగా పనిచేస్తూ వచ్చాయి. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలోను, తర్వాత క్రిప్స్ రాయబారం సమయంలో కూడ, అనేక సమ్మెలు జరిగాయి. 1946 జూలైలో తపాలా కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేశారు. అదే సమయంలో, దక్షిణ రైల్వే పనివారి సమ్మె గూడ కొనసాగింది. దేశ స్వాతంత్ర్యానికి ముందుగా కొనసాగిన ఈ సమ్మెలు, అప్పటి బ్రిటీష్ ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగానే గాకుండా, దేశ వ్యాప్తంగా కొనసాగిన బ్రిటీష్ వ్యతిరేక భావాలకు, ప్రత్యక్ష నిదర్శనాలుగా అద్దం పట్టాయి.

కార్మికోద్యమం ప్రారంభం నుండి, జాతీయ సమస్యలపట్ల స్పందించింది. రైతు ఉద్యమాలతో పాటు, కార్మికుల ఉద్యమాలుకూడ అధిక సంఖ్యలో కొనసాగాయి. అనేక సందర్భాల్లో ఇది, గొప్ప ఫలితాలను సాధించి, ప్రజలలో చైతన్యాన్ని గలిగించింది. నాయకత్వం వహించి, తన సిద్ధాంతాల మేరకు విప్లవ మార్గంగా జాతీయోద్యమాన్ని నడిపించలేక పోయినా, ఉద్యమం ప్రజా ఉద్యమంగా పరిణమించడానికి కృషి చేసింది. కాంగ్రెస్‌కు అనేక విధాల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, సహాయకారిగా అయింది. భారతదేశ స్వాతంత్ర్య మహాస్రవంతికి కార్మిక సంఘాలు, కార్మికోద్యమాలు ఎంతగానో దోహదం చేశాయి.

Conference) స్థాపించబడింది. ఇది, 1930 నాటికి దేశంలో చాలపెద్ద సంఘంగా రూపొంది, స్త్రీల విద్యావిషయాలతోబాటు పర్దా, వరకట్నం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాలు వంటి ఎన్నో సమస్యలను తీవ్రంగా చర్చించింది. స్వాతంత్ర్య సమర సన్నాహాల్లో పై చర్చనీయాంశాలు కూడ ఎంతో ఉపకరించి, జాతీయోద్యమానికి పటిష్టతను చేకూర్చాయి.

జాతీయోద్యమం లాగా మహిళా ఉద్యమాలు కూడ, ఆంగ్ల విద్యనభ్యసించిన మధ్య తరగతి నాయకత్వంలోనే నడిచాయి. బ్రిటీష్ వారికి అనుయాయులైన సనాతన వర్గాలు, అందులో చేరలేదు. స్వాతంత్రోద్యమాన్ని విస్తృత పరచిన గాంధీ, ప్రధానంగా, అసంతృప్తి పరులైన సామాన్య ప్రజలకు అందులోను, స్త్రీలకు ఎక్కువ ప్రాధాన్యతను కల్పించాడు. మహిళా సంఘాలు చేపట్టిన సమస్యలు చాలవరకు, ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైన కారణంగా, వాటి పని, తీరు తెన్నులు సామాన్య పాఠక జనానికి దూరంగా నిలచిపోయాయి. అందుచే, స్వాతంత్రోద్యమ ప్రభావంతో మహిళా సంఘాలు సామాన్య సాంఘిక విషయాలకు, సంఘంలో అట్టడుగున గల స్త్రీల సమస్యలకు అత్యంత ప్రాముఖ్యత నిచ్చాయి. ఉదాహరణకు కమలాదేవి ఛటోపాధ్యాయ 1930 నాటికి, మహిళా ఉద్యమాలను సాంఘిక ప్రయోజనాల దృష్ట్యా విశ్లేషించింది.

## 19.6.2 స్త్రీలు - జాతీయోద్యమం

స్వదేశీ ఉద్యమంలో, అధిక సంఖ్యలో స్త్రీలు పాల్గొన్నా, అది బెంగాల్‌కు మాత్రమే పరిమితమైంది. కాని, 1919లో జలియన్‌వాలాబాగ్ ఉదంతం తర్వాత, సహాయ నిరాకరణోద్యమం జరిగినప్పుడు, 1927 లో సైమన్ కమీషన్ రాకకు వ్యతిరేకంగా కొనసాగిన ఉద్యమ సందర్భంలోనూ, స్త్రీల పాత్ర ఎంతగానో ఉంది. అదేవిధంగా, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పలువురు నాయకులు అరెస్టయిన తర్వాత, స్త్రీలు ఉద్యమాన్ని నిర్వహించడానికై ముందుకొచ్చారు. స్త్రీలు తమంతటతామే స్వయంగా జాతీయోద్యమంలో పాల్గొన్నారని నెహ్రూ తన భారతదర్శిని (Discovery of India) అనే గ్రంథంలో రాశాడు.

జాతీయ స్వాతంత్ర్య సమరంలో, స్త్రీలు వహించిన పాత్రపై, వారి ప్రధాన కోర్కెలపై, అనేక భిన్న అభిప్రాయాలుండేవి. బాబు రాజేంద్రప్రసాద్ వంటి అనేక కాంగ్రెస్ నాయకులు, మహిళల ఆస్తి హక్కులపై పెద్ద మార్పులను అభిలషించలేదు. కాని, సోషలిస్ట్ భావాలతో ప్రభావితులైన నెహ్రూవంటి నాయకులు, స్త్రీలకుకూడ పురుషులకువలె అన్ని విషయాల్లో సమాన హక్కులుండాలని భావించారు. గాంధీ మహిళలను అధిక సంఖ్యలో జాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేశాడు. ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చి, పటిష్టం చేయడానికి, గాంధీజీ మహిళల సహకారం ఎంతైనా అవసరమని గుర్తించాడు. కల్లు దుకాణాలను పికెటింగ్ చేయడం, విదేశీ వస్త్ర బహిష్కరణవంటి ఉద్యమాలకు, గాంధీ మహిళలను ఎక్కువగా ప్రోత్సహించాడు. కాని, ఉప్పు సత్యాగ్రహానికి స్త్రీలను మొదట దూరంగానే ఉంచాడు. కాని, వారి ఉత్సాహాన్ని గమనించిన గాంధీ తర్వాత బొంబాయిలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో, మహిళలను అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు జేశాడు. గాంధీని పోలీసులు అరెస్టు చేసిన తర్వాత, సరోజిని నాయుడు సత్యాగ్రహానికి నాయకత్వం వహించింది. అటుపై, తాను గూడ అరెస్ట్ అయింది. భారతదేశంలోని మహిళా సంఘాలు, స్త్రీల ఉద్యమాలు, జాతీయోద్యమానికి అండదండగా నిలిచాయి. గోవింద రనడే వంటి తొలి జాతీయ నాయకులతో ఆరంభమై, తర్వాత స్వయంగా రూపొందిన మహిళా ఉద్యమాలు, గాంధీ నాయకత్వంలో ఎంతో ప్రోత్సహించబడ్డాయి. రాజా రామ్‌మోహన్‌రాయ్, దయానంద సరస్వతి, వివేకానంద వంటి సంఘ సంస్కర్తలు గాంధీ,

B R A O U

సమావేశమైనప్పుడు, సంపూర్ణ స్వాతంత్ర్య సిద్ధి కాంగ్రెస్ ప్రధాన లక్ష్యంగా ప్రకటించబడింది. 1930 జనవరి 26వ తేది "స్వాతంత్ర్య దినం" గా ప్రకటించి, స్వాతంత్ర్య శపథాన్ని (Independence Pledge) తీసుకొన్నారు. లాహోర్ కాంగ్రెస్ సభలు ప్రధానంగా, యువకుల ప్రభావంతో కొనసాగినాయని చెప్పవచ్చు.

## 19.6.4 జాతీయ విద్యార్థి సంఘాలు

దేశంలోని విద్యార్థులందరూ సంఘటితంగా, 1936 ఏప్రిల్‌లో లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (All India Student Federation) ను స్థాపించారు. అటువంటి విద్యార్థి సంఘాలు, బెంగాల్ లో స్వదేశీ ఉద్యమ కాలం నుండి కొనసాగాయి. విద్యార్థులు రాజకీయాల్లో చేరరాదని, ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను వ్యతిరేకిస్తూ, ఒక విద్యార్థి సంఘం ఏర్పడింది. దానికి, ఉత్తర్వుల వ్యతిరేక సంఘం (Anti-circular Society) అని పేరు. 1928-32 ప్రాంతంలో, అఖిల బెంగాల్ విద్యార్థి సంఘం (All Bengal Students Association), తర్వాత, బెంగాల్ ప్రాంతీయ విద్యార్థి సంఘం (Bengal Provincial Students Association) వంటివి జాతీయ సమస్యలకు, విద్యార్థుల కోరికలకు చాల కృషి చేశాయి.

అఖిల భారత విద్యార్థి సమాఖ్య స్థాపించబడిన పిదప, దాని ప్రాంతీయ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉప సంఘాలు దేశ వ్యాప్తంగా వెలువడ్డాయి. అనేక రాజకీయ ఉద్యమాల్లో, ఈ విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. రాజకీయ ఖైదీల విడుదలకు, అండమాన్ ఖైదీల బదిలీకి, కలకత్తాలో బ్రిటీష్ సామ్రాజ్య వాది "హాల్‌వెల్" నిలువెత్తు కంచు విగ్రహాన్ని తొలగించడానికి, భారత జాతీయ సైన్యపు బందీల విముక్తికి, అనేక ఉద్యమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

యువకుల ఉద్యమాలు, అఖిల భారత ఉద్యమంగా రూపొంది, రెండో ప్రపంచ యుద్ధానంతరం బహుముఖంగా వ్యాపించింది. భగత్‌సింగ్ తన అనుచరులతో, పంజాబులో స్థాపించిన నౌజవాన్ భారత్ సభ క్రమంగా, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర ప్రాంతాలకు కూడ వ్యాపించింది. యువజన సంఘాలు, విద్యార్థి సమాఖ్యలు ఏకంగా కలిసి, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, లాహోర్ వంటి అనేక నగరాల వీధుల్లో, స్వాతంత్ర్యోద్యమ కాలంలో పోలీసులతో పోరాడాయి. అందులో పాల్గొన్న యువకులు, పోలీసుల లాఠీ దెబ్బలను, తుపాకి గుండ్లను కూడ లెక్కచేయకుండా, తమ సంఘటిత ఐక్యతను తెలియచేశారు. వారి వీరోచిత ఉద్యమాలు, స్వాతంత్ర్యోద్యమాన్ని ఉధృతం చేశాయి.

BRAOU

## 19.7 సంగ్రహంగా

భారత జాతీయ కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్యానికి కృషిచేసి, కడపటికి విజయం సాధించిన విషయం నిర్వివాదమైనా, కాంగ్రెస్‌తోబాటు అనేక ఇతర ఉద్యమాలు, సంఘాలు ఇట్టి జాతీయ విమోచనా ఉద్యమంలో పాలుపంచుకొన్నాయి. అట్టి ఉద్యమాల కృషి ఎటువంటిదో, ఒక పర్యాయం పునఃశ్చరణ చేసుకోవడం, ఈ సందర్భంలో ఎంతైనా అవసరం. నాటి వీరోచిత ఉద్యమ సంరంభ సింహావలోకనం ప్రస్తుతం స్మరించడం, భావి తరాల భవితవ్య దృష్టిలో చాల సమంజసం. కాంగ్రెస్ సంస్థ కేవలం అర్జీలను సమర్పించి, బ్రిటీష్ వారినుండి రాజ్యాంగ సంబంధంగా కోర్కెలు సాధించే ప్రయత్నాలు సాగించింది. తర్వాత, సత్యాగ్రహం మూలంగా సహకార నిరాకరణోద్యమం, శాసనోల్లంఘన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. క్విట్ ఇండియా వంటి ఉద్యమాలు అటుతర్వాత చేపట్టబడ్డాయి.

Annie Besant : **How India Wrought for Freedom**, Adayan, 1915

A.R. Desai : **Social Background of Indian Nationalism**, Bombay, 1959

Jagannath Sarkar (et. el) : **India's Freedom Struggle**, New Delhi, 1986.

Govinda Benerjee : **Dynamics of Revolutionary Movements in India**, Calcutta 1965.

Chandrika Singh : **Communist and Socialist Movements in India**, Delhi, 1987

Kamaladevi Chattopadhyaya : **The Awakening of Indian Women**, Calcutta

Prathima Asthana : **Women's Movement in India**, Delhi, 1974

E. Margarate Cousins, : **Indian Womenhood today**, Allahabad, 1941

Madam Mohan Kaur, : **Role of Women in the Freedom Movement, 1857-1947**

BRAOU

(a) మాంటేగ్ ప్రకటన సారాంశం

(b) 1919 రాష్ట్రాల శాసనసభల స్థానాల పట్టిక

(c) భారత ప్రభుత్వ చట్టాలు
1909, 1919, 1935 తులనాత్మక పరిశీలన

## 20.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడంవల్ల మీరు,

- రాజ్యాంగ సంస్కరణల ఆవశ్యకత, వాటి తొలి స్వరూపాన్ని పేర్కొనగలగాలి.
- 1858 నుండి బ్రిటీష్ ప్రభుత్వం, భారతదేశపు రాజ్యాంగంలో మింటో-మార్లే సంస్కరణల వరకు సాధించిన ప్రగతిని చర్చించగలగాలి.
- 1909 భారత ప్రభుత్వ చట్ట ఆరంభం నుండి మాంట్‌ఫర్డ్ సంస్కరణల వరకు, రాజ్యాంగ చరిత్రలో ఏర్పడిన ప్రగతిని వివరించగలగాలి
- 1919 ద్వంద్వపాలన నుండి, 1935లో రాష్ట్రాల్లో స్వపరిపాలన ఏర్పడినంతవరకు, సాధించిన రాజ్యాంగ పురోగతిని విశ్లేషించగలగాలి

## 20.1 పరిచయం

ఈస్ట్ ఇండియా కంపెనీ బెంగాల్‌లో అధికారం చేపట్టిన తర్వాత, పరిపాలనలో లంచగొండి తనం అవినీతిని తొలగించి, క్రమబద్ధమైన ప్రభుత్వ నిర్వహణకై, 1772 లో రెగ్యులేటింగ్ చట్టాన్ని బ్రిటీష్ పార్లమెంట్ ఆమోదించి, అనేక నియంత్రణ చర్యలను చేపట్టింది. 1858 లో సిపాయిల తిరుగుబాటు అంతం కాగానే, పార్లమెంటరీ పరిపాలన ఆరంభమైంది. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు, భారతీయుల్లో స్వపరిపాలనా కాంక్ష పెరగడంవల్ల, బ్రిటీష్ పార్లమెంట్‌వారు 1858 చట్టం ఆ తర్వాత, 1861 నుండి 1892 వరకు అనేక సంస్కరణల ద్వారా, రాజ్యాంగ సంస్కరణలను కొనసాగించారు. కేంద్ర రాష్ట్ర శాసనసభల్లో ప్రజాప్రాతినిధ్యంతోబాటు, వాటి అధికారాలు కూడా పెంచారు. 1909 శాసనసభల చట్టం మత ప్రాతిపదికపై నియోజకవర్గాలు ఏర్పాటుచేయగా, 1919 భారత ప్రభుత్వ చట్టాన్ని ఆమోదించి, రాష్ట్రాలలో పరిమిత బాధ్యతాయుత పరిపాలనను ప్రవేశపెట్టారు. ఈ చట్టం ద్వారా, సంతృప్తిచెందని ప్రజలు, సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వాన్ని కోరగా, 1935 భారత ప్రభుత్వ చట్టంద్వారా, రాష్ట్రాల్లో స్వపరిపాలనను ప్రవేశపెట్టారు. ఈ చట్టం, భారతదేశ రాజ్యాంగానికి సమాఖ్య రూపాన్ని కల్పించింది. ఇది, స్వతంత్ర భారత గణతంత్ర రాజ్యాంగానికి తొలిరూపాన్ని ఇచ్చింది.

## 20.2 రాజ్యాంగ సంస్కరణలు : తొలి దశ

17వ శతాబ్దారంభంలో, పారిశ్రామిక విప్లవ ప్రభావంవల్ల, ఇంగ్లాండ్‌లో ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులు వాటి ఉత్పత్తులకు అనువైన మార్కెట్లు అవ

2. ఇంగ్లాండ్‌లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్, డైరెక్టర్ల కోర్టులను రద్దు చేసి, వారి అధికార విధులను భారత రాజ్య కార్యదర్శి అతని సలహామండలికి బదిలీచేశారు. ఇతడు బ్రిటీష్ పార్లమెంట్ సభ్యుడై, బ్రిటీష్ కాబినెట్ మంత్రిగా వ్యవహరించేవాడు. 1858-1919 వరకు ఇతని జీత భత్యాలు, భారతదేశపు నిధులనుండి ఇచ్చేవారు.

3. భారత రాజ్య కార్యదర్శి సలహా సంఘంలో, 15 మంది సభ్యులు. వీరిలో 7 గురిని డైరెక్టర్ల కోర్ట్ ఎన్నుకోగా, 8 మందిని బ్రిటీష్ ప్రభుత్వం నియమించేది. ప్రతి సభ్యునికి, సంవత్సరానికి 1200 రాజభృతిని, భారతదేశపు నిధులనుండి చెల్లించేవారు. సలహా సంఘానికి, భారతరాజ్య కార్యదర్శి అధ్యక్షుడిగా ఉండేవాడు. ఈ సభ్యులు కమిటీలుగా ఏర్పడి, ప్రభుత్వ విధానాలను నిర్ణయించేవారు. వీరి నిర్ణయాలను తగిన కారణాలను చూపుతూ, త్రోసిపుచ్చే అధికారం భారతరాజ్య కార్యదర్శికి ఉండేది. పదవులు, బిరుదుల వితరణ, వ్యాపారం మొదలగు విషయాలపై, కౌన్సిల్ సభ్యుల మెజారిటి ఆమోదం తప్పనిసరైంది. ప్రభుత్వ పద్దులు, నిధుల నిర్వహణ వ్యయం, మొదలగు ఆర్థిక అంశాలపై, కౌన్సిల్ సలహాలను అతిక్రమించే అధికారం కార్యదర్శికి లేదు.

4. ప్రభుత్వ ముఖ్యోద్యోగులైన, గవర్నర్లు, గవర్నర్ జనరల్ కౌన్సిల్ సభ్యులు, మిలటరీ, సివిల్ ఉద్యోగులను భారతరాజ్య కార్యదర్శి నియమించేవాడు. ఆతనికి, గవర్నర్లతోగాని గవర్నర్ జనరల్ తోగాని నేరుగా, రహస్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అధికారం ఉండేది.

5. ఇండియా కౌన్సిల్ సభ్యులు పరిపాలనా అనుభవంతో, భారతదేశ వ్యవహారాలపై అవగాహన కలిగి ఉండేవారు. అమూల్యమైన వీరి సలహాలు, పరిపాలనకు ఎంతో లాభకారిగా ఉండేవి. ఈ కౌన్సిల్ సభ్యులు, పరిపాలనానుభవంగల ప్రభుత్వోద్యోగులు కావడంవల్ల, బ్రిటన్‌లో ప్రభుత్వం మారినా, దాని ప్రభావం వీరిపై ఉండేదికాదు.

6. ఈ చట్టం ద్వారా, భారతదేశ పరిపాలన, చట్టరీత్యా బ్రిటీష్ పార్లమెంట్‌కు లభించింది. అందువల్ల, ప్రభుత్వ నిర్వహణాంశాలను చర్చించడం, ప్రశ్నోత్తరాల ద్వారా వివరాలు సేకరించడం, ఆదాయ వ్యయాలను తనిఖీ చేయడం, భారతీయ పౌరుల ఆర్థిక ప్రగతిని తెలుసుకోవడం జరిగేది. అవసరమైన సందర్భాల్లో, భారతదేశానికి సంబంధించిన చట్టాలు "కామన్స్ సభ" ఆమోదం పొందవల్సి ఉండేవి. బ్రిటీష్ పార్లమెంట్‌కు, భారతరాజ్య కార్యదర్శిపై అవిశ్వాస తీర్మానం ఆమోదించి, పదవినుండి తొలగించే అధికారం కూడ ఉండేది.

7. భారతరాజ్య కార్యదర్శికి, పరిపాలనా వ్యవహారాలను, ఆదాయ వ్యయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, రైల్వే నిర్మాణాలను పర్యవేక్షించే అధికారం ఉండేది. ఇతడు తన విధుల నిర్వహణలో, పార్లమెంట్‌లో జవాబుదారీ వహించాడు. భారతరాజ్య కార్యదర్శి, అతని సలహా సంఘ సభ్యులు, భారతదేశమందలి సివిల్ సర్వీస్ ఉద్యోగులు, విజ్ఞులు, పరిపాలనానుభవంగల, సమర్థులైన ఉద్యోగులు కావడంవల్ల, పార్లమెంట్ ఎక్కువగా జోక్యం కలిగించుకోలేదు. సాధారణంగా, భారతరాజ్య కార్యదర్శి గవర్నర్ జనరల్, గవర్నర్లను సమర్థిస్తూ ఉండేవాడు. అయన వైస్రాయ్‌పై నియంత్రణాధికారాన్ని కూడా కలిగియుండేవాడు.

8. ఈ చట్టం ప్రకారం, భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలపై ఉన్నతాధికారాన్ని కలిగిఉండేది. స్వదేశీ సంస్థానాలపై కూడా, కేంద్రానికి ఉన్నతాధికారం ఉండేది. విదేశీ రాజ్యాంగ వ్యవహారాలు, దేశరక్షణ, పన్నులు విధించడం, ఎగుమతి దిగుమతి సుంకాలు, నాణాల

చట్టాన్ని రూపొందించింది. బెంగాల్, మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, ఆదాయపు పన్ను చట్టాన్ని గురించి తలెత్తిన వివాదం, ఈ చట్టాన్ని అమలు జరపడానికి సన్నిహిత కారణమైంది. 1858 చట్టంలో, గవర్నర్ జనరల్‌కు కల్పించిన విస్తృతాధికారాలను, బెంగాల్ రాష్ట్రంలోనే గాక, దేశమందలి అన్ని రాష్ట్రాల్లో అతడు ఉపయోగించేవాడు. గవర్నర్ జనరల్ సలహా మండలి సభ్యులకు, స్థానిక విషయాలపై అవగాహన లేనందున, చట్టంలో వారికి స్పష్టమైన అధికారాలను పేర్కొనందున, వారు అవసరమైన చర్చలు, వాగ్వివాదాలతో, కాలం వృథా చేస్తుఉండేవారు. 1861 లో, చార్లెస్ వుడ్ సంస్కరణలను ప్రవేశపెడుతూ, ఈ సలహా మండలి తన బాధ్యతలను విస్మరించి, 'Petty' పార్లమెంట్ వలె వ్యవహరిస్తున్నదని విమర్శించాడు. ఇదిగాక, 1858 చట్టంలో ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికి, శాసనసభలలో వారికి ప్రాతినిధ్యం లేదు. 1858 తిరుగుబాటు జరగటానికి, ఈలాంటి సాధనం లేకపోవడమే, ముఖ్య కారణమని భావించారు. సర్. బార్ట్ల్, ముమ్ముందు ఈలాంటి సంఘటనలు జరుగకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలియజేసే సాధనాలు ఏర్పాటు చేయాలని సూచించాడు. అందువల్ల, బ్రిటీష్ ప్రభుత్వం 1861 చట్టాన్ని ప్రవేశపెట్టి, కొంతమంది, కులీన, ధనిక భూస్వామ్య వర్గాల వారికి, శాసనసభల్లో సభ్యత్వాన్ని కల్పించింది. మద్రాస్, బొంబాయి రాష్ట్రాల కౌన్సిల్‌కు, శాసనాలు చేసే అధికారం లభించింది. రాష్ట్రాల శాసనసభల్లో, అదనపు సభ్యులను, ఐరోపా వారిని, భారతీయులను నియమించాలని, వారిలో సగం మంది సభ్యులను, అనధికారుల నుంచి నియమించాలని, ఈ శాసనం నిర్దేశించింది.

## 20.4 1861 శాసనసభల చట్టం

1. గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలి సభ్యుల సంఖ్య, 4 నుండి 5 వరకు పెంచారు. అందులో 5వ సభ్యుడు న్యాయశాస్త్రవేత్తగా ఉండాలని నిర్దేశించారు.

2. కార్యనిర్వాహక మండలి సభ్యులకు, వారు నిర్వహించే విధులను కేటాయించడం జరిగింది. ఈ సభ్యులు ముఖ్యమైన వివాదాలను పరిష్కరించడంలో, గవర్నర్ జనరల్‌కు సమష్టిగా తోడ్పడేవారు. పరిపాలన శాఖలను సభ్యులకు కేటాయించడంవల్ల, పరిపాలనా సామర్థ్యం పెరిగింది. సలహా మండలి కార్యక్రమాలను రూపొందించడం, తాను లేనప్పుడు సలహామండలికి తాత్కాలిక అధ్యక్షుడుని నియమించడం, నియమ నిబంధనలు రూపొందించే అధికారాలు, గవర్నర్ జనరల్‌కు లభించాయి.

3. శాసనాలు చేయడానికి 6 నుండి 12 వరకు అదనపు సభ్యులను, గవర్నర్ జనరల్ నియమించేవాడు. వీరి విధులు కేవలం శాసనాలు, చట్టాలు చేయడం వరకే పరిమితమైనాయి. సభ్యుల్లో సగం మంది, అనధికార సభ్యులు. వీరి కాలపరిమితి 2 సంవత్సరాలు. వీరు రూపొందించిన శాసనాలు, బ్రిటీష్ అధికార పరిధిలోగల ప్రాంతాల బ్రిటీష్, భారతీయ పౌరులకు అనువర్తించేవి.

4. వీరు రూపొందించిన చట్టాలు, గవర్నర్ జనరల్ ఆమోదిస్తేనే శాసనాలు అయ్యేవి. కొన్ని ముఖ్య విషయాలు, ప్రభుత్వ ఆదాయం, రుణ సేకరణ, సైనిక క్రమశిక్షణ, మత విషయాలు మొదలగు అంశాలపై గవర్నర్ జనరల్ నుండి ముందు అనుమతి పొందిన తర్వాతనే, శాసనాలు చేయవలసి ఉండేది. బ్రిటీష్ పార్లమెంట్ శాసనాలు, బ్రిటీష్ ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకించే, ఏ చట్టాన్నైనా అనుమతించేది గాదు. గవర్నర్ జనరల్ 'వీటో' అధికారాన్ని ఉపయోగించి, ఏ చట్టాన్నైనా రద్దు పర్చే అధికారం కలిగి ఉండేవారు. అత్యవసర సమయాల్లో, శాసనసభ ప్రమేయం లేకుండా, "ఆర్డినెన్స్" (ప్రత్యేక రాజశాసనాలు) లను జారీ చేసే అధికారం, గవర్నర్ జనరల్‌కు ఉండేది.

అధికారం, సమర్థులైన భారతీయులను, ఏ పదవిలోనైనా నియమించే అధికారం లభించింది. 1871 లో అమలు జరిపిన సంస్కరణ శాసనం ద్వారా, రాష్ట్రాల శాసనసభల అధికారం స్వల్పంగా ఎక్కువ చేశారు. 1873 చట్టం ద్వారా, ఈస్ట్ ఇండియా కంపెని రద్దుచేశారు. 1874 లో ఆమోదించిన చట్టం ద్వారా, గవర్నర్‌జనరల్ సలహా మండలిలో ప్రజా సంక్షేమశాఖ నిర్వహణకై 6వ సభ్యుడిని నియమించారు. 1876 లో రాజ బిరుదుల వితరణ చట్టం ఆమోదించి, ఈస్ట్ ఇండియా కంపెని అధికారాన్ని, ఇంగ్లండ్ దేశపు రాణికి సంక్రమింప చేశారు. 28-4-1876 నాటి రాజప్రకటన ద్వారా, విక్టోరియా రాణి "భారతదేశ చక్రవర్తిని" అనే బిరుదు పొందింది.

## 20.4.3 1892 శాసన సభల చట్టానికి దోహదం చేసిన పరిస్థితులు

1861-92 వరకు జరిగిన రాజ్యాంగపు మార్పులవల్ల, కేంద్ర, రాష్ట్ర శాసనసభల అధికారాలు పెరిగాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల స్థాపనవల్ల, ఆంగ్ల భాష వ్యాప్తిచెందింది. వార్తాపత్రికలు, రవాణా సౌకర్యాలు ఎక్కువ కావడంవల్ల, వివిధ ప్రాంతాల ప్రజలు పరస్పర విషయాలను తెలుసు కోగలిగారు. జాతీయతా, సమైక్యతా భావాలు బలపడ్డాయి. బ్రిటీష్ ప్రభుత్వపు దమననీతి విధానాలు, లిట్టన్ ప్రవేశ పెట్టిన స్వదేశీ పత్రికా చట్టంనందలి జాతి విషక్షతా చర్యలను, భారతీయులు తీవ్రంగా నిరసించారు. పత్రికా స్వాతంత్ర్యాన్ని "గొంతు నులిమే" చర్యగా, ఈ చట్టాన్ని వర్ణించారు. ఇల్బర్ట్ బిల్లు ద్వారా, భారతీయ న్యాయమూర్తులు, ఐరోపా నేరస్థులనుకూడా విచారణ చేయవచ్చునని, నిర్ణయించగా, ఐరోపా వారు దీన్ని తీవ్రంగా నిరసించారు. ఇది, సమన్యాయ నిర్వహణ సిద్ధాంతానికి, వ్యతిరేకమైంది. ఇదిగాక, బ్రిటీష్ ప్రభుత్వపు జాత్యహంకారం, దమననీతి, ఆర్థికదోపిడి భారతీయులను అన్ని రంగాల్లో అవమానించేవిగా ఉండేవి. అందుచేత, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సార్వత్రిక నిరసన వెల్లువికింది. 1885 లో భారత జాతీయ కాంగ్రెస్, ఏ. ఓ. హ్యూమ్, సురేంద్రనాథ్ బెనర్జీల కృషితో అవతరించి, భారతీయుల రాజకీయ కోరికలను తెలియబరిచే సాధనంగా ఏర్పడింది. మొదట్లో బ్రిటీష్ ప్రభుత్వం, జాతీయ కాంగ్రెస్ పట్ల సుముఖత్వం ప్రదర్శించింది. కాంగ్రెస్ సమావేశానికి వచ్చిన ప్రతినిధులను గవర్నర్‌జనరల్, గవర్నర్లు ఉద్యాన విందులకు ఆహ్వానించారు. వారు, కాంగ్రెస్ సంస్థ బ్రిటీష్ ప్రభుత్వ విధానాలను సమర్థించే సాధనంగా భావించారు. కాని, 1888 తర్వాత వీరి అభిప్రాయాల్లో మార్పు వచ్చింది. జనాభాలో అతిస్వల్ప సంఖ్యకు ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్, ప్రభుత్వ నిర్వహణలో పాల్గొనడం హాస్యాస్పదమని డఫ్రిన్ అభిప్రాయపడ్డాడు. అయినప్పటికీ, భారతదేశ మందలి ఆంగ్ల ప్రభుత్వం, భారతీయుల కోరికలను సానుభూతితో పరిశీలించేది. ఇందుకు ముఖ్య కారణం, మాతృదేశ ప్రభుత్వం, లండన్‌లోని అధికారులు, భారతదేశంలోని బ్రిటీష్ ప్రభుత్వాధికారులను, వారు అనుసరించే విధానాలను, చులకనగా చూసేవారు. అందువల్ల, భారతదేశమందలి ప్రభుత్వ నిర్వహణలో ప్రజా ప్రతినిధుల చేర్చుకొని, వారి సహాయ సంపత్తులను పొందాలని వారు కోరారు. ఐరోపా వర్తక సంఘం వారు కూడా, తమ ప్రతినిధులను ప్రభుత్వ నిర్వహణలో చేర్చాలని ఆకాంక్షించారు. ఈ విధంగా, భారతదేశంలోని, విద్యావేత్తలు, ప్రముఖులు, బ్రిటీష్ ఉన్నతోద్యోగ వర్గం వారు, వ్యాపార వర్గం వారు, 1861 చట్టానికి సమూలమైన మార్పులు కావాలని అభిలషించారు. 1881 లో డఫ్రిన్, జార్జ్ చేసే అధ్యక్షతన, సంస్కరణలను సూచించటానికి ఒక కమిటీ నియమించబడింది. ఈ కమిటి తన నివేదికలో, "భారతీయ ప్రముఖులు", "విద్యావేత్తలు", ప్రభుత్వ నిర్వహణలో అధిక భాగస్వామ్యం కలిగియుండాలనే లక్ష్యాన్ని సాధించాలని సూచించింది. దీన్నిబట్టి, డఫ్రిన్ పార్లమెంట్‌రీ వ్యవస్థ వంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అభిలషించినప్పటికీ, ఇంగ్లండ్‌లోని కన్సర్వేటివ్ ప్రభుత్వం, ఈ సూచనలను వెంటనే అంగీకరించలేదు. 1890 లో ప్రభువుల సభలో ప్రవేశపెట్టిన

BRAOU

బొంబాయ్ రాష్ట్ర మండలిలోగల 6 సభ్యత్వ స్థానాల్లో, ఐరోపా వర్తక ప్రతినిధులకు 2 స్థానాలు ఉండగా, భారతీయ వర్తక వర్గాలకు ప్రాతినిధ్యమే లేదు. కేంద్ర శాసనమండలిలో సింధు రాష్ట్రానికి 2 స్థానాలు ఉండగా, పూనా సతారాలకు అసలే స్థానం లేదు.

4. శాసన మండలాల్లో అనధికార సభ్యుల సంఖ్య, చాలా తక్కువగా ఉండేది. కేంద్ర శాసనమండలి; 24 మంది సభ్యుల్లో, 14 మంది అధికార సభ్యులుకాగా, 4 గురు అనధికార సభ్యులు (ఎన్నిక ద్వారా నియమించబడేవారు) 5గురు ప్రభుత్వం నిర్దేశించినవారు, 1 వర్తక సంఘం ప్రతినిధి ఉండేవారు. పంజాబ్ రాష్ట్రానికి కేంద్రంలో ప్రాతినిధ్యం లేదు. బొంబాయి రాష్ట్రానికి కేటాయించిన 8 స్థానాల్లో, 2 స్థానాలు మాత్రమే ప్రజా ప్రతినిధులకు ఇచ్చారు. అందువల్ల, పరిపాలనలో వారికి శిక్షణ లభించే అవకాశాలు లేకుండా పోయాయి. అందువల్ల, ఫిరోజ్‌షా మెహతా ఈ చట్టాన్ని చాలీచాలని అన్నంతో, భిక్ష మెత్తుకొని జీవించే భిక్షగాని జీవితం వంటిదని అభిప్రాయపడ్డాడు.

5. సలహా మండలి సభ్యులకు ఆర్థికపరమైన అధికారాలు లేవు. బడ్జెట్ రూపొందించడంలో వీరికి ఏలాంటి ప్రమేయంలేదు. కేవలం, బడ్జెట్‌పై జరిగే చర్చలలో పాల్గొనేవారు. ప్రశ్నలు అడిగే అధికారం కలిగి ఉన్నప్పటికీ, అవి ప్రాధేయపడేవిధంగా ఉండేవి. అనుబంధ ప్రశ్నలకుగాని, చర్చలకుగాని అవకాశం లేదు. పైగా, అనధికార సభ్యులకు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులను సంస్కరించే అవకాశంలేదు. అందువల్ల, వీటిపై జరిగే చర్చ నామమాత్రంగానే ఉండేది. మదన్ మోహన్ మాలవ్యా ఇది బ్రిటీష్ ప్రభుత్వం అనుసరించే నిరంకుశ విధానానికి తోడ్పడేదని అభిప్రాయపడ్డారు.

6. రాష్ట్రాల శాసన సలహామండలులు చాలా చిన్నవి. వాటిలో, ప్రజాబాహుళ్యపు ప్రాతినిధ్యానికి అవకాశమే లేదు. 7 కోట్ల జనాభాగల బెంగాల్ రాష్ట్రానికి, 7 గురు మాత్రమే ఎన్నుకోబడ్డ ప్రతినిధులకు అవకాశం కల్పించారు. ఈ విధంగా, శాసనమండలుల ప్రాతినిధ్యానికి జనాభాకు ఏలాంటి పొంతన లేదు. ఇతర రాష్ట్రాల్లో కూడా, ప్రాతినిధ్యం ఇదేవిధంగా ఉండేది. ప్రజలయందలి అన్ని వర్గాలవారికి ప్రాతినిధ్యం లేదు. 1892 భారతకౌన్సిళ్ల చట్టం, భారతజాతీయ కాంగ్రెస్ ఆకాంక్షలను తీర్చలేదు. ఈచట్టం, అనేక లోపాలు కలిగి ఉండింది. ఐనప్పటికీ, తొలిసారిగా "ఎన్నికల"ను సిద్ధాంతరూపంగా ఆమోదించడం, ప్రభుత్వ విధానాలను చర్చించే అవకాశం కల్పించడం, కార్యనిర్వాహక మండలి చర్యల్లో పాల్గొనడం ద్వారా, ప్రజాస్వామ్య విధానాలను బలపరచడంలో, మరో మెట్టును అధిరోహించడ మనవచ్చు.

## 20.6 1909 శాసనసభల చట్టం (మింటో-మార్లే సంస్కరణలు) కు దోహదం చేసిన పరిస్థితులు

1892 శాసనసభల చట్టం, భారతీయులకు సంతృప్తి కలిగించలేదు. 1899-1905 వరకు వైస్రాయిగా పనిచేసిన కర్జన్ ప్రభువు నిరంకుశ పాలన, జాత్యహంకారం, జాతి విచక్షత, భారతీయుల పట్ల చిన్న చూపు, కలకత్తా విశ్వవిద్యాలయం సెనేట్‌లో, కలకత్తా కార్పొరేషన్‌లో ప్రజా ప్రతినిధుల సంఖ్యను తగ్గించడం వంటి చర్యలు, ప్రజల్లో తీవ్రమైన నిరసన భావాన్ని కలిగించాయి. 1905 లో జపాన్ రష్యాపై విజయాన్ని సాధించింది. దీనితో, పాశ్చాత్యులు అజేయులనే భావం తొలగిపోయింది. ఐర్లాండ్‌లో ప్రజాస్వామ్య పోరాటం, ఈజిప్ట్‌లో జాతీయతా విజృంభణ, ఐక్య ఇస్లామిక్ ఉద్యమాలు, భారతీయుల్లో తీవ్రమైన సంచలనాన్ని కలిగించాయి. తమ చుట్టుప్రక్కలగల ప్రపంచాన్ని ముంచెత్తిన దేశభక్తి జ్వాలలు, భారతీయుల హృదయాల్లో కూడా, దేశభక్తిని, జాతీయతా దీప్తిజ్వాలలను



BRAOU

2. కేంద్ర శాసనమండలిలో అధికార సభ్యుల మెజారిటీని కల్పించారు. ఇందులో, 37 అధికార సభ్యులు కాగా, 32 మంది అనధికార సభ్యుల మెజారిటి కల్పించారు. ఇందులో 37 అధికార సభ్యులు కాగా, 32 మంది అనధికార సభ్యులు. 37 అధికారసభ్యుల్లో 28 మందిని గవర్నర్ జనరల్ నియమించగా తక్కినవారు ఉద్యోగరీత్యా సభ్యత్వం పొందినవారు. వీరిలో, గవర్నర్ జనరల్ తోబాటు, ఆతని కార్యనిర్వాహక మండలికి చెందిన 7 గురు సభ్యులు, ప్రత్యేక సభ్యులు చేరియుండేవారు. 32 మంది అనధికార సభ్యుల్లో, 5 గురిని గవర్నర్ జనరల్ నియమించేవాడు. మిగతావారు ఎన్నికల ద్వారా, సభ్యులుగా నియమించబడేవారు.

3. రాష్ట్రాల శాసన సలహామండలాల్లో అనధికార సభ్యులకు మెజారిటి ఉండేది. కాని, వీరందరు ఎన్నికల ద్వారా నియమితులైనవారు కాదు. వీరిలో, కొందరిని గవర్నర్ నియమించేవాడు. రాష్ట్రాల శాసనసభల్లో అధికార సభ్యులు, గవర్నర్ నియమించిన సభ్యులు కలిసినప్పుడు, ప్రభుత్వ విధానాలకే మద్దతు ఇచ్చేవారు. ఈ విధంగా, ప్రభుత్వం రాష్ట్ర శాసనసభల్లో తన విధానాలను అమలు జరుపుతూ ఉండేది. ఈ సభల్లో, ప్రభుత్వానికి విధేయులైన వారి మెజారిటి యుండేది.

4. శాసనసభల్లో ప్రాతినిధ్యం సరైన పద్ధతిలో ఉండేది కాదు. వివిధ ప్రాంతాల ప్రాతిపదికపై కాకుండా, వివిధ మత వర్గాలను సమకూర్చిన ప్రాతినిధ్యం, మత ప్రాతిపదికపై ఏర్పడింది. మతవర్గాల స్థానాలు పోను, మిగతా స్థానాలకు మున్సిపాలిటీలు, జిల్లా బోర్డుల ద్వారా, ఎన్నికలు జరిగేవి. వీటినే, 'సాధారణ స్థానాలు' (General electorate) అనడం జరిగింది.

5. శాసనమండలి విధులను విస్తరించారు. బడ్జెట్ పై చర్చ జరిపే హక్కును కల్పించి, అందుకై విస్తృతమైన నియమ నిబంధనలను రూపొందించారు. పన్నుల విధింపులో అవసరమైన సంస్కరణలను సూచించే తీర్మానాలు ప్రవేశపెట్టే హక్కు, సభ్యులకు ఇచ్చారు. కాని, జాతీయ రుణం, సైనిక వ్యయం, మత సంబంధమైన వ్యయాలు, రైల్వే నిర్మాణానికి సంబంధించిన ఇతర ముఖ్యమైన పద్దులను చర్చించే అధికారం వీరికివ్వలేదు. బడ్జెట్ ప్రతిపాదనలను సభలో ప్రవేశ పెట్టకముందే, ఆర్థిక సభ్యుని అధ్యక్షతనగల కమిటి పరిశీలించేది. ఈ కమిటీలోని మెజారిటి సభ్యులు, ప్రభుత్వాన్ని సమర్థించే వారైయుండేవారు.

6. సలహా మండలి సభ్యులు ప్రభుత్వానికి, పరిపాలనా సందర్భాల్లో కావలసిన సలహాలను, "తీర్మానం" రూపంలో ప్రవేశపెట్టవచ్చు. కాని, ఈ సలహాలు విమర్శనలవలెగాని, నివేదికలవలెగాని లేక, అపహాస్యాలుగాగాని ఉండకూడదు. ఇవి, నిర్దిష్టమైనవిగా ఉండవల్సి ఉండేవి. అధ్యక్షునికి వీటిని త్రోసిపుచ్చే అధికారం ఉండేది.

7. శాసనసభలు, ప్రభుత్వ నియమాలకు లోబడి ప్రజాపాలనకు సంబంధించిన విషయాలను మాత్రమే చర్చించగలిగేవి. తమ అధికార పరిధిలో లేనటువంటి అంశాలను, బ్రిటీష్ ప్రభుత్వ విదేశీ విధానాలను, కోర్టుల పరిశీలనలోగల అంశాలను, చర్చించే అధికారం వారికి లేదు.

8. ఈ చట్టం ద్వారా, మద్రాస్, బొంబాయ్, బెంగాల్ రాష్ట్రాల గవర్నర్ల కార్యనిర్వాహక మండలి సభ్యుల సంఖ్యను పెంచారు. చిన్న రాష్ట్రాల లెఫ్టినెంట్ గవర్నర్లకు పరిపాలనలో సహాయపడటానికై, కార్యనిర్వాహకమండలుల ఏర్పాటు కూడా చేయడం జరిగింది.

BRAOU

5. 1909 సంస్కరణలను, భారత జాతీయ కాంగ్రెస్ క్షుణ్ణంగా చర్చించింది. అందలి లోపాలను, పట్టాభి సీతారామయ్యగారు విపులంగా వివరించారు. ప్రత్యేక మత వర్గాలవారికి జన సంఖ్యతో నిమిత్తం లేకుండా, అధిక స్థానాలను కల్పించడం, ప్రజలను హిందూ, ముస్లిం వర్గాలుగా విభజించి, అల్ప సంఖ్యాకులకు అత్యధిక స్థానాలు ఇవ్వడం జన సంఖ్య అర్హతలు, ఇతర అంశాలను పరిగణనలోనికి తీసికోకుండానే, శాసనసభలలో స్థానాలు కల్పించడం, అత్యధికమైన నిబంధనలు, అనవసరపు అర్హతలను ప్రవేశపెట్టి, ఎన్నికలను కలుషితం చేయడం, అధికారేతర సభ్యులను స్వతంత్ర్యంగా వ్యవహరించకుండా వారిపై అనేక ఆంక్షలు నిర్బంధాలు కల్పించడం ద్వారా, ప్రజాస్వామ్యాభి ప్రగతికి అడ్డుకట్టవేయడం జరిగిందని వివరించాడు. ఇవి, "వస్తువునకు బదులు దాని ప్రతిబింబాన్ని ఇచ్చేవిగా" ఉన్నాయని ("The shadow rather than the substance") వ్యాఖ్యానించాడు.

## 20.7 1919 భారత ప్రభుత్వ చట్ట పూర్వ పరిస్థితులు

1770 నుండి 1912 మధ్య కాలంలో, ప్రభుత్వ నిర్వహణకొరకై పార్లమెంటరీ నిబంధనలను రద్దు చేయడమో లేక, కొన్నింటిని పునరుద్ధరించడమో జరిగింది. వీటన్నింటిని, 1915లో జారీచేసిన చట్టంలో పొందుపర్చారు. 1916 లో ఈ చట్టానికి, కొన్ని చిన్న సవరణలు చేయడం జరిగింది. ఈ విధంగా, క్రొత్తగా జారీచేసిన సవరణలతో, 1909 చట్టం 1919 చట్టంగా కొనసాగింది. 1919 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి రావడంతో, రాజ్యాంగ ప్రగతి మరోమజిలీకి చేరింది. మాంట్ ఫర్డ్ సంస్కరణల ద్వారా ఏర్పడి, 1909 భారత ప్రభుత్వ చట్టం, సామాన్య ప్రజలను సంతృప్తి పర్చలేదు. ముస్లింలకు కూడా బ్రిటీష్ వారి విదేశీ విధానాలు నచ్చలేదు. టర్కీపట్ల బ్రిటీష్ ప్రభుత్వం అవలంభించిన వైఖరి, ఈజిప్టు మొరాకోలలో ముస్లింల వ్యతిరేకంగా ప్రవర్తించడం, బెంగాల్ విభజన రద్దుచేయడంవల్ల, ముస్లింలు బ్రిటీష్ వారికి దూరమయ్యారు. బ్రిటీష్ వారికి దూరమైన ముస్లింలు, కాంగ్రెస్‌తో సఖ్యత పెంచుకొని బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొన్నారు. బ్రిటీష్ వారి జాత్యహంకారం, శ్వేతజాతివారిపట్ల చూపే వివక్షత, ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను పెంపొందించింది. 1914లో దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలు, భారతీయులను బాగా ప్రభావితం చేశాయి. బెంగాల్ విభజన రద్దు కావడంతో, తమ తొలి ఉద్యమం విజయవంతమైందని భావించిన ప్రజలు, మరో ఉద్యమానికై సిద్ధపడ్డారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదాన్ని సమర్థించే ప్రకటనలు, మింటో మార్లే ప్రభువుల ధోరణి కూడా, ప్రజలను నిరాశకు గురిచేసింది. మితవాదులు కూడా, బ్రిటీష్ వారిపట్లగల భ్రమలను కోల్పోయారు. సనాతన సామ్రాజ్యవాద భావాలుగల చాంబర్లైన్, భారతరాజ్య కార్యదర్శిగా పదవిచేపట్టడం, 1910 నాటి ముద్రణా చట్టం, 1915 లో ప్రవేశపెట్టిన భారతదేశ రక్షణ చట్టాలు, ప్రభుత్వానికి అవధుల్లేని నిరంకుశాధికారాలను కల్పించడం వల్ల, ప్రజలను మరింత నిరాశకు గురిచేసింది. కార్య నిర్వాహణ శాఖకు కల్పించిన అశేష నిరంకుశాధికారాలను, యుద్ధసమయంలో ప్రభుత్వానికి తాము అందించిన సేవలకు చెల్లించిన క్రూరమైన మూల్యంగా, ప్రజలు భావించారు. ప్రభుత్వాన్ని ఎదిరించటానికై సిద్ధపడిన విప్లవ వాదులు, దేశ విదేశాల్లో అనేక విప్లవ సంఘాలను స్థాపించారు. వారిలో కొందరు, అమెరికా యందలి క్లాన్ - నా - కాయల్ వంటి సంఘాలచే ప్రభావితులై, అరాచక వాదాన్ని సమర్థించగా, హరిదయాళ్ అమెరికాలో గదర్ పార్టీని స్థాపించి, విప్లవాన్ని ప్రోత్సహించాడు. బ్రిటీష్ వారిని భారతదేశం నుండి తరిమివేయడానికి, ఇదొకటే మార్గమని ఉద్ఘాటించాడు. కెనడా, అమెరికాలనుండి అనుమతిలేకుండా ప్రవేశించడానికి, కొందరు శిక్కు విప్లవ కారులు ప్రయత్నాలు చేశారు. 400 మంది విప్లవవాదులు "కోమగట మారో" అనే జపాన్ నౌక ద్వారా, జర్మనీ

పరిశీలించిన మీదట, 1919 సంస్కరణల చట్టాన్ని రూపొందించారు. ద్వంద్వ పాలనా విధానం, ఈ సూచనల వల్లనే ఏర్పడిందని భావిస్తారు.

1917 భారతరాజ్య కార్యదర్శిగా నియుక్తుడైన మాంటేగ్, మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో, భారతీయుల సహకారం సహాయ సంపత్తులు ఎంతో విలువైనవని తెలుసుకొన్నాడు. వారి రాజకీయ ఆకాంక్షలను తృప్తి పర్చాల్సిన అవసరం, ఎంతైనా ఉందని విశ్వసించాడు. అందువల్ల, బ్రిటీష్ కామన్స్ సభలో, బ్రిటీష్ సామ్రాజ్యంలో భాగంగా, భారతదేశంలో స్వపరిపాలనా సంస్థలను అభివృద్ధిపరచి, దశలవారిగా, బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణం తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రకటించాడు. ఆ తర్వాత, ఛెమ్స్‌ఫర్డ్‌తో సంప్రదించి, జూన్ 1919 లో ఒక ముసాయిదా బిల్లు ప్రవేశపెట్టాడు. విస్తృతంగా చర్చలు జరిపి, వివిధ నివేదికలను పరిశీలించిన తర్వాత, బ్రిటీష్ పార్లమెంట్ 18-12-1919 లో ఈ బిల్లును ఆమోదించింది. డిసెంబర్ 23, 1919 రోజున, రాజామోదంపొందిన ఈ బిల్లు, 1919 భారత ప్రభుత్వ చట్టంగా అములులోకి వచ్చింది.

## 20.7.1 1919 భారత ప్రభుత చట్టం: ద్వంద్వపాలన

ఈ చట్టం ద్వారా, భారతీయులను వివిధ ప్రభుత్వ విభాగాల్లో అధికంగా చేర్చుకొని, క్రమానుగతంగా స్వపరిపాలనా సంస్థలను బ్రిటీష్ సామ్రాజ్యంలో, అంతర్భాగంగా నిర్మించాలని, అంతిమంగా, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకొన్నారు. ఈ సంస్కరణలను రెండు భాగాలుగా రూపొందించారు. మొదటి భాగంలో, భారతరాజ్య కార్యదర్శి అతని కార్యాలయానికి సంబంధించిన వివిధ అంశాలను, రెండవ విభాగంలో, భారతదేశపు, ప్రభుత్వానికి సంబంధించిన మార్పులను రూపొందించారు.

భారతరాజ్య కార్యదర్శి అధికారాలను కొన్నింటిని తగ్గించి, వాటిని భారతదేశ గవర్నర్ జనరల్‌కు ఇచ్చారు. భారత రాజ్య కార్యదర్శి, అతని సలహా సభ్యుల జీతభత్యాలు, ఇంగ్లండ్ దేశం నిధులనుండి ఇవ్వాలని, సభ్యుల సంఖ్య 8-12 మధ్య ఉండాలని, వారిలో సగంమంది, కనీసం 10 సంవత్సరాలు భారతదేశంలో పరిపాలనానుభవంగలవారై ఉండాలని నిర్ణయించారు. వారి పదవీకాలం, 5 సంవత్సరాలకు తగ్గించారు. రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో బదలాయించిన శాఖలపై, ఇతని ఆధిపత్యం తగ్గించారు. కేంద్ర పరిపాలనా వ్యవహారాల్లో మాత్రం, భారతరాజ్య కార్యదర్శి, నియంత్రణ, పర్యవేక్షణ, నిర్వహణాధికారాలను తగ్గించలేదు. గవర్నర్ జనరల్ ఆధ్వర్యంలో పనిచేసే "భారత హై కమీషనర్" అనే కొత్త ఉద్యోగ పదవిని ఏర్పాటు చేశారు. బ్రిటన్‌లోని కొనుగోళ్ళు, నిలువలు, భారతీయ విద్యార్థులకు సంబంధించిన శాఖలను నిర్వహించడం, ఇతని ముఖ్యవిధులు. ఇతని పదవీకాలం, 5 సంవత్సరాలు. ఇతని కార్యాలయ నిర్వహణ ఖర్చులు, జీతభత్యాలు, భారతదేశం నిధులనుండి చెల్లించేవారు.

3. ఈ చట్టంలోని రెండవ భాగం, కేంద్ర ప్రభుత్వ నిర్వహణకు సంబంధించింది. కేంద్రంలో, ద్విసభ శాసనసభను ప్రవేశపెట్టారు. మొదటిది రాజ్యసభ అని, రెండవది విధానసభ అనబడేవి. ఎగువసభయైన రాజ్యసభ సభ్యుల సంఖ్య 60. వీరిలో, 27 మందిని ప్రభుత్వం నియమించేది. 33 గురు సభ్యులను ఎన్నిక ద్వారా, నియమించేవారు. ప్రభుత్వ సభ్యులు ప్రధానంగా ఉండేవారు. ప్రభుత్వోద్యోగులు, సభ్యుల పదవి కాలపరిమితి, 5 సంవత్సరాలు. సభాధ్యక్షుణ్ణి గవర్నర్ జనరల్ నియమించేవాడు. దిగువసభ అగు విధానసభ సభ్యుల సంఖ్య, 140 తో ఆరంభమై,

7. కేంద్ర శాసనసభకు, బడ్జెట్‌ను చర్చించడం, దాన్ని ఆమోదించే అధికారం ఉండేది. కాని, కొన్ని పద్దులు మాత్రం సభ ఆమోదంలేకుండానే, మంజూరు అయ్యేవి. గవర్నర్ జనరల్ అవసరమనుకుంటే, "సభ నిరాకరించిన పద్దులను, సభ చర్చించని పద్దులను గాని ఆమోదించే అధికారం ఉండేది. ఈ విధంగా, కేంద్రంలో శాసనసభ, కార్యనిర్వాహక మండలికి లోకువై ఉండేది. గవర్నర్ జనరల్‌కు కలిగించిన విస్తృత అధికారాలు దీనికి నిదర్శనం.

8. ప్రభుత్వ పరిపాలనా శాఖలను, రెండు విభాగాలుగా విభజించారు. యావద్భారతదేశానికి వర్తించే విషయాలను కేంద్ర విషయాలుగా, రాష్ట్రాలకు వర్తించే విషయాలను రాష్ట్ర విషయాలుగా విభజించారు. రక్షణ శాఖ, రైల్వే, తంతి తపాల శాఖలు, విదేశీ విషయాలు నాణాల ముద్రణ మొదలైనవి, కేంద్ర విషయాలుగా, విద్యాశాఖ ప్రజారోగ్యశాఖ, నీటి పారుదల వంటి శాఖలను, రాష్ట్రాల విషయాలుగా రూపొందించారు. ఈ విభజన సక్రమంగా లేనందున, అనేక సందర్భాల్లో ఇవి ఒకదానితో మరొకటి ఘర్షణపడి, ఎన్నో అసౌకర్యాలు కలిగించాయి. శాసనాలు చేపట్టే సందర్భంలో కూడా, అసందిగ్ధత ఏర్పడింది.

9. మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల్లోని అతిముఖ్యాంశం, రాష్ట్ర శాసనసభలకు పరిమితమైన పాలనాధికారాలను బదిలీ చేయడం. ఈ చట్టం ద్వారా, రాష్ట్ర శాసనసభల సభ్యుల సంఖ్యను పెంచడం, ఎన్నుకోబడిన సభ్యుల మెజారిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర శాసనసభల సభ్యుల్లో, 70 శాతం ఎన్నిక ద్వారా, మరి 30 శాతం సభ్యులు గవర్నర్‌చేత నియమితులయ్యే వారు. ఈ సభ కాలపరిమితి 3 సంవత్సరాలు. గవర్నర్‌కు ఈ కాలపరిమితి పెంచడం కాని, తగ్గించడానికి కాని అధికారం కలిగియుండేవాడు. సభ్యులకు ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు అడిగే అధికారం ఉండేది. శాసనాలను వీరు చర్చలు జరిపిన తర్వాత ఆమోదించేవారు. బడ్జెట్‌ను ఆమోదించడంగాని లేక తిరస్కరించే అధికారం సభకు ఉండేది. ఐనప్పటికీ, అవసరమని భావిస్తే, సభ తిరస్కరించిన పద్దులను గవర్నర్ పునరుద్ధరించే అధికారం కలిగియుండేవాడు.

10. 1919 భారత ప్రభుత్వ చట్టంలో, మహమ్మదీయులతోబాటు శిక్కులకు, ఆంగ్లో - ఇండియన్‌లకు, ఐరోపా వారికి భారతీయ క్రైస్తవులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటుచేసి, వారికి ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని కల్పించారు. రాష్ట్రాల్లో కూడా, స్త్రీలకు ఓటింగ్ హక్కు ఇవ్వబడింది. మద్రాస్ రాష్ట్రంలో 50 శాతం సభ్యులు బ్రాహ్మణేతరులుగా ఉండాలని ఆదేశించారు. ఓటుహక్కు, నివాస వసతులు కలిగి, ఏ కొద్దిపాటి పన్నులు చెల్లించే వారికి ఇవ్వబడింది.

11. 1919 భారత ప్రభుత్వ చట్టం, రాష్ట్రాల్లో ద్వందపాలనను ప్రవేశ పెట్టింది. రాష్ట్రాల్లో పరిపాలనా శాఖలను, బదిలీ చేసిన శాఖలు (Transferred Subjects), రిజర్వ్‌డ్ శాఖలు, ప్రభుత్వాధీన అంశాలు అని రెండు విభాగాలుగా, విభజించారు. రిజర్వ్‌డ్ శాఖల్లో, న్యాయనిర్వహణ, పోలీస్ శాఖ, నీటిపారుదల, రెవెన్యూ, ఆర్థిక శాఖల వంటి ముఖ్య విభాగాలు ఉండేవి. వీటిని గవర్నర్ తన కార్యనిర్వాహక మండలి సభ్యుల సహాయంతో నిర్వహించేవాడు. వీరు, తమ పదవి బాధ్యతల నిర్వహణలో, గవర్నర్, జవాబుదారీగా ఉండేవారు. బదిలీ చేసిన శాఖల్లో, స్థానిక పరిపాలన, విద్య, ప్రజారోగ్యం, వ్యవసాయం, వంటి శాఖలుండేవి. వీటిని, శాసనసభల సభ్యులనుండి గవర్నర్‌చే నియమించబడిన భారతీయ మంత్రులు నిర్వహించేవారు. ఈ మంత్రులు శాసనసభలకు, గవర్నర్‌కు కూడా జవాబుదారీగా ఉండేవారు. రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగ అధినేత కాడు - ఇతడు బ్రిటీష్ ప్రభుత్వోద్యోగి కావడంవల్ల, ఆప్రభుత్వాని కనుకూలంగా వ్యవహరించేవాడు. ఇది, పరిమిత బాధ్యతాయుత పరిపాలనకు ఆరంభమని చెప్పొచ్చు.

గవర్నర్లు సమష్టి బాధ్యతా సిద్ధాంతాన్ని ఎప్పుడు పాటించలేదు. మంత్రులందరు ఒక జట్టుగా కలిసి పనిచేసేవారు. వారు, తరుచుగా పరస్పర దూషణలకు పాల్పడుతూ ఉండేవారు. కలకత్తా మున్సిపల్ ఎన్నికల సందర్భంలో, హిందూముస్లిం మంత్రులు పరస్పర విమర్శలకు పాల్పడటం, ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కలసికట్టుగా పనిచేయకపోవడంవల్ల, పరిపాలన అనేక విమర్శలకు గురైంది. ఇదిగాక, సివిల్ సర్వీస్ ఉద్యోగులు భారత రాజ్య కార్యదర్శి అధీనంలో ఉండటంవల్ల, వారు భారతీయ మంత్రులను లెక్క పెట్టేవారు కాదు. వారికి, గవర్నర్ కౌన్సిలర్ల మద్దతుకూడా ఉండేది. వారు, గవర్నర్‌తో నేరుగా సంప్రదించే అధికారం కల్గియుండేవారు. అందువల్ల, పరిపాలనకు సంబంధించిన అనేక విషయాలు భారతీయ మంత్రులకు తెలియకుండానే జరిగిపోయేవి.

ద్వంద్వ పాలనలో, ఆర్థిక శాఖ రిజర్వ్‌డ్ విభాగానికి చెందింది. సర్వసాధారణంగా ఈ శాఖ, గవర్నర్ కార్యనిర్వాహకమండలి సభ్యుని అధీనంలో ఉండేది. అందువల్ల, రిజర్వ్‌డ్ శాఖలకు అవసర మైన నిధులను పుష్కలంగా సమకూర్చి, బదిలీ చేసిన శాఖలకు తగినన్ని నిధులు ఇచ్చేవారు కారు. అందువల్ల, సంక్షేమ చర్యలు, అభివృద్ధి పనులు సరిగా జరిగేవికావు. ఆర్థిక కేటాయింపులకై కౌన్సిలర్ల దయాధర్మాలపై ఆధారపడవల్సివచ్చేది. దురదృష్టవశాత్తు, ఈ కాలంలోనే ఆర్థిక విపత్తి ఏర్పడుటవల్ల, కేంద్రం నిధులను బాగా తగ్గించింది. రాష్ట్రాల పరిస్థితి దయనీయమైంది. ఈ పరిణామాలవల్ల, ద్వంద్వ పాలన విఫలమైంది.

ద్వంద్వ పరిపాలనా కాలంనాటి దురదృష్టకరమైన సంఘటనలు కూడా, అనుమానాలకు, అపన మ్మకాలకు మూలమైనాయి. పంజాబ్ సంఘటనలు, టర్కీపట్ల బ్రిటీష్ వారి ద్వేష వైఖరి, 1920 నాటి కరువుకాటకాలు, ద్రవ్యోల్బణంవల్ల, ప్రజలు అనేక బాధలకు గురయ్యారు. స్వేచ్ఛా వ్యాపార విధానంవల్ల, భారతీయుల వ్యాపారం క్షీణించింది. రాష్ట్రాల్లో, కేంద్రంలో కూడా, ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ పరిస్థితుల్లో, ద్వంద్వ పాలనా సంస్కరణలు ప్రయోగాత్మక రంగంలో పూర్తిగా విఫలమయ్యాయి.

సామాన్య ప్రజల దృష్టిలో, ద్వంద్వపాలన అపహాస్యం పాలైంది. దీన్ని, అసంపూర్తి చర్యగా భావించారు. మున్ముందు మరికొన్ని సంస్కరణలు అవసరమని భావించారు. ఈ సంస్కరణలు ఎవరిని సంతృప్తి పర్చలేదు. ఇన్ని విమర్శలకు గురైనప్పటికి, ఈ సంస్కరణలు బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనాగమనంలో, ముఖ్యమైన మజిలీగా పేర్కొన్నారు. ఈ చట్టం, స్వపరిపాలనా రంగంలో తగినంత మందికి తగినన్ని అవకాశాలు కల్పించి, రాబోయే కాలానికి అవసరమైన అనుభవాన్ని సమకూర్చింది. శక్తివంతమైన రాజకీయ పార్టీలు ఉన్న ప్రాంతాల్లో, ద్వంద్వపాలన కొన్ని సత్ఫలితాలను సాధించింది. మద్రాస్ రాష్ట్రంలో జస్టిస్ పార్టీ, సంపన్న దేవాలయాల నిర్వహణలను సంస్కరించగలిగింది. పంజాబ్ రాష్ట్రంలో, రైతులకు రక్షణ, ప్రజలకు విద్యా సౌకర్యాలు కలిగించారు. అలజడులు, అందోళనలు జరిగినా, ఈ నూతన విధానం, ముందుకు కొనసాగుతూ ప్రజలకు ఆశాజ్యోతిని వెలిగించింది. అందువల్లనే, ప్రస్తుత భారతప్రభుత్వం, మహాత్మా గాంధీతోపాటు, మాంటేగ్ ఉత్తరదాయిత్వమని చెప్పవచ్చు.

## 20.8 1919-1935 రాజ్యాంగ ప్రగతి

1919 సంస్కరణలు భారతీయులను ఏమాత్రం సంతృప్తి పరచలేదు. భారత జాతీయ కాంగ్రెస్ స్వయం నిర్ణయాధికారంతో కూడిన, బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని కోరింది. ఈ కాలంలోనే, భారతీయుల స్వాతంత్ర్యోద్యమాలను అణచుటకై, బ్రిటీష్ ప్రభుత్వం రౌలట్‌చట్టాల పేరుతో, అతి

రాజ్యం ఉండాలని, శాసనసభకు బాధ్యత వహించే మంత్రిమండలి ఏర్పడాలని, ఓటుచేసే హక్కును విస్తృతపరచాలని సూచించింది. మున్ముందు, అఖిల భారత సమాఖ్య ఏర్పాటుకు, ప్రాతిపదికగా ఉండాలని కోరింది. సైమన్ కమీషన్ నివేదికను భారత ప్రజలు తిరస్కరించారు. అందుచేత, భవిష్యత్ రాజ్యాంగాన్ని రూపొందించుటకై నవంబర్, 30, 1930 సంవత్సరంలో, లండన్ నగరంలో రౌండ్ టేబుల్ (అఖిలపక్ష) సమావేశం, ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి, భారత జాతీయ కాంగ్రెస్ ప్రతినిధులు హాజరు కాలేదు. అందువల్ల, రెండవ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి, సుహృద్భావ చర్యగా, కాంగ్రెస్ నాయకులను జైలునుండి విడుదలచేశారు. మహాత్మాగాంధి, జాతీయ కాంగ్రెస్‌కు ఏకైక ప్రతినిధిగా, లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైనాడు. జిన్నా మంకుపట్టువల్ల, భారత రాజ్య కార్యదర్శి హూరే కుటిల తంత్రంవల్ల, సమావేశం విఫలమైంది. 1932 లో రాంసెమెక్డొనాల్డ్ ప్రకటించిన కమ్యూనల్ అవార్డ్‌లోని లోపాలను, పూనా ఒప్పందం ద్వారా, కొంతవరకు తొలగించారు. 1932 లో మూడవ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి, కాంగ్రెస్ ప్రతినిధులెవ్వరూ హాజర్ కాలేదు. ఐనప్పటికీ, బ్రిటీష్ ప్రభుత్వం వివిధ నివేదికలను చర్చించి, భారతదేశ పరిపాలనకు అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి, ఒక విపులమైన శ్వేత పత్రాన్ని, 1933 మార్చిలో ప్రచురించింది. 1933 ఏప్రిల్‌లో ఒక సంయుక్త సెలెక్ట్ కమిటి ఈ అంశాలన్నింటిని చర్చించి, 1934 నవంబర్ 22న కార్యాచరణరూపంగల నివేదికను సమర్పించారు. ఈ పత్రాలన్నింటినీ కూలంకషంగా చర్చించి, వాటి ఆధారంగా 1935 ఫిబ్రవరి 5న ఒక ముసాయిదా సంస్కరణల బిల్లును, కామన్స్ సభలో ప్రవేశపెట్టారు. విపులమైన చర్చల తర్వాత ప్రభుత్వ సవరణలతో ఉభయ సభల ఆమోదం పొంది, 1935 ఆగస్ట్ 2 వ తేదీన రాజామోదం లభించడంతో, ఇది, 1935 భారత ప్రభుత్వ చట్టంగా శాసనరూపాన్ని ధరించింది.

## 20.9 1935 భారత ప్రభుత్వ చట్టం

1935 భారత ప్రభుత్వ చట్టాన్ని సుదీర్ఘమైన పత్రంగా రూపొందించారు. బ్రిటీష్ పాలిత రాష్ట్రాలు, స్వదేశీ సంస్థానాలు కలిపి, ఒక సమాఖ్యగా ఏర్పాటు చేసి, అఖిల భారత సమ్మేళన రాజ్యాంగంగా రూపొందించారు. ఈ చట్టం ప్రకారం, బ్రిటీష్ పాలిత రాష్ట్రాలన్నీ సమాఖ్యలో అంతర్భాగమౌతాయి. స్వదేశీ సంస్థానాలు ఒక ఒప్పందంపై సంతకం చేసి, సమాఖ్యలో చేరాలి. బ్రిటీష్ పాలిత రాష్ట్రాలన్నిటికి సమానత్వపు స్థాయి కలిగి ఉంటుంది. వీటి శాసన నిర్మాణం, కార్యనిర్వాహక వర్గం మొదలైన విభాగాలన్నీ ఒకే తీరుగా ఉంటాయి. సంస్థానాలకు మాత్రం, ఒప్పందం ప్రకారం సమాఖ్యకు సంక్రమింప చేసినవాటిపై మాత్రమే, అధికారం ఉంటుంది.

1. కేంద్రంలో సమాఖ్య శాసనసభను(Federal Assembly), ద్విసభా శాసనసభలుగా ఏర్పాటు చేశారు. ఎగువసభను రాజ్యసభ (కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్)గా, దిగువ సభను సమాఖ్య శాసనసభగా పేర్కొన్నారు. ఈ భారతీయ సంస్థానాధీశులను, 104 మంది సభ్యులను నియమించే వారు. కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో మొత్తం 260 మంది సభ్యులు, వారిలో, 156 మంది సభ్యులను బ్రిటీష్ పాలిత రాష్ట్రాలనుండి ఎన్నుకొనేవారు. సభ్యత్వం విధానంలో, సమత్వం లేదు. రాష్ట్రాలు సభ్యులను ఎన్నికల ద్వారా, నియమిస్తే, సంస్థానాధిపతులు వారిని తామే నియమించేవారు. ఎన్నికల పద్ధతి కూడా, సరైనదికాదు. ఎగువసభకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే, దిగువసభ సభ్యులను పరోక్ష పద్ధతిలో ఎన్నుకొనేవారు.

తన వీటో అధికారాన్ని ఉపయోగించి, రద్దు చేసే అధికారాన్ని కల్గిఉండేవాడు. ఆర్థిక విషయాల్లో కూడా, ఇతనికి విశేషమైన అధికారాలుండేవి.

7. 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా, ఒక సమాఖ్య న్యాయస్థానాన్ని ఏర్పాటు చేశారు. ఈ న్యాయస్థానంలో, ముఖ్య న్యాయాధిపతి మరిద్దరు న్యాయమూర్తులుండేవారు. కేంద్రం, బ్రిటీష్ పాలిత రాష్ట్రాలు స్వదేశీ సంస్థానాలు, దీని అధికార పరిధిలోకి చేర్చారు. దీనికి, సొంత అధికారాలు, అప్పీల్ అధికారాలు ఉండేవి. రాజ్యాంగ సూత్రాలను వ్యాఖ్యానించడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో, వ్యవహరించేటట్లు పర్యవేక్షించడం, దీని ముఖ్య విధులు. న్యాయవిషయాల్లో, తుది నిర్ణయాధికారం, ఇంగ్లాండ్‌లోని ప్రీవీ కౌన్సిల్‌కు ఇచ్చారు.

8. 1935 చట్టం భారత రాజ్య కార్యదర్శి సలహా మండలిని రద్దు చేసింది. సలహా మండలికి బదులు, ఇతనికి సలహాదారులను నియమించారు. వీరి సలహాలను పాటించడంగాని, తిరస్కరించడం గాని ఇతనికి ఉండేది. గవర్నర్ జనరల్, రాష్ట్రాల గవర్నర్లు భారతరాజ్య కార్యదర్శికి, జవాబు దార్లుగా ఉండేవారు. భారతదేశ పాలనలో, బ్రిటీష్ ప్రభుత్వపు జోక్యం చాలావరకు తగ్గింది. రాష్ట్రాల్లో పూర్తి స్వపరిపాలనా, కేంద్రంలో కొంతవరకు బాధ్యతాయుత పరిపాలన ప్రవేశ పెట్టబడింది.

9. 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా, రాష్ట్రాల్లో బాధ్యతాయుత ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం జరిగింది. కాని, అన్ని రాష్ట్రాల శాసనసభలు ఒకే తీరుగా లేవు. కొన్ని రాష్ట్రాల్లో ద్విసభ శాసనసభలుండగా, మరి కొన్నింటిలో ఏకసభ శాసనసభలుండేవి. వీటి సభ్యుల సంఖ్య కూడా, ఒకే పద్ధతిగా నిర్ణయించలేదు. పైగా, ఈ సభల్లో ముస్లింలకు, శిక్కులకు, ఆంగ్లో ఇండియన్లకు, భూస్వాములకు, పారిశ్రామిక వేత్తలకు, ప్రత్యేక స్థానాలు కల్పించారు. ఈ సభల కాలపరిమితి, 5 సంవత్సరాలుగా నిర్ణయించారు. రాష్ట్రాలయందు (శాసనమండలి) ఎగువసభ ఉండేవి. వీటి సభ్యుల సంఖ్య, 25-30 వరకు ఉండేది. వీరిని, స్థానిక నివాస ప్రాతిపదికపై ఎన్నుకొనేవారు. ఆస్తిపరులు, ఆదాయం పన్ను చెల్లించే వారికే ఓటుహక్కు ఉండేది. వారే, ఈ సభ్యులను ఎన్నుకొనేవారు. రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలోగల విషయాలపై, వీరు శాసనాలు చేసేవారు. ఒక వేళ ఈ అంశాలపై సమాఖ్య శాసనసభ చట్టంచేస్తే, ఆశాసనమే, చెల్లుబాటు అయ్యేది. న్యాయనిర్వహణ, పోలీస్ శాఖ, జైళ్ళు మొదలైన విషయాలు, వీరి శాసన పరిధిలో చేరిఉండేవి.

10. రాష్ట్రాల్లో గవర్నర్లకు విశేషమైన అధికారాలను కల్పించారు. ఏ బిల్లునైనా ఏదశలోనైనా ఆపే అధికారం గవర్నర్‌కు ఉండేది. బిల్లును ఆమోదించడం, తిరస్కరించడం, గవర్నర్‌జనరల్ ఆమోదానికై ప్రత్యేకించడం, వీటోను ఉపయోగించి బిల్లును రద్దుచేసే అధికారాలు, అతనికి ఉండేవి. ఇదిగాక "గవర్నర్ చట్టాల" పేరుతో ప్రత్యేక చట్టాలను జారీచేసే అధికారం ఉండేది. ఇవి, ప్రత్యేక ఆజ్ఞల ద్వారా జారీ చేయబడేవి. ఆర్థిక విషయాల్లో ఇతనికి విస్తృత అధికారాలు ఇచ్చారు. రాష్ట్రబడ్జెట్‌లో 50% పద్దులు సభ ఆమోదం లేకుండానే, మంజూరు చేయబడేవి. రాష్ట్ర శాసనసభలేగాక, పార్లమెంట్ కూడా రాష్ట్రాల కనువర్తించే శాసనాలు చేసే అధికారాలు కలిగియుండేది. 1935 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన స్వపరిపాలన అనేక ఆంక్షలు, పరిమితులు కలదై ఉండుటవల్ల, అది సంపూర్ణ స్వపరిపాలన అని అనిపించలేదు.

BRAOU

మాలవ్యా, స్వయంపాలనా ప్రతిపత్తికి ఎంతో దూరమైందని షణ్ముగచెట్టి, ఇది పూర్తిగా కుళ్ళిపోయిన వ్యవస్థవంటిదని, ఇది ఏమాత్రం అంగీకారయోగ్యంకాదని, జిన్నా అభిప్రాయపడ్డాడు. వివిధ విమర్శలను వ్యాఖ్యలను పరిశీలిస్తే, 1935 భారత ప్రభుత్వ చట్టంలోగల "స్వపరిపాలన" అనేక పరిమితులకు, నిర్బంధాలకు గురైన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేసేదిగా ఉందని, వాస్తవంగా బ్రిటీష్ పార్లమెంట్ తన అధికారాలను ఏమాత్రం వదలుకోలేదని తెలుస్తుంది. ఈ విధంగా, 1935 రాజ్యాంగ చట్టం ప్రజలకు తృప్తి నివ్వకపోగా, జాతీయ స్వాతంత్ర్య సమరాన్ని, మరింత ఉధృతం చేయడానికి తోడ్పడింది.

## 20.10 సంగ్రహంగా

1. ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనపై నియంత్రణ చేస్తూ, 1772 లో రెగ్యులేటింగ్ చట్టం, సిపాయిల తిరుగుబాటు తర్వాత, విక్టోరియా రాణి ప్రకటన ఆధారంగా, 1858 చట్టం, అమల్లోకి వచ్చాయి.

2. జాతీయతా భావాలచే ప్రభావితులైన ప్రజలు, ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామ్యం కోరగా, 1861, 1892 శాసనసభల చట్టాలు వాటిచే సంతృప్తి చెందని ప్రజలను సంతుష్టిపర్చుటకు, 1909 సంస్కరణల చట్టాన్ని ఆమోదించి, మత ప్రాతిపదికపై ఎన్నికలు, నియోజకవర్గాలను ఏర్పాటు చేశారు. కాని, ప్రజలు వీటితో తృప్తి చెందలేదు.

3. 1914 మొదటి ప్రపంచ యుద్ధకాలంలో, భారతీయుల సహాయ సహకారాలను పొందుటకై 1919 చట్టం ద్వారా, రాష్ట్రాల్లో పరిమిత స్వపరిపాలన ప్రవేశ పెట్టారు. ఈ ద్వంద్వ పాలనను ప్రజలు అంగీకరించలేదు.

4. సంపూర్ణ స్వరాజ్యం కొరకై ఉద్యమించే ప్రజలను తృప్తి పరచుటకు, రౌండ్ టేబుల్ సమావేశాలు చర్చలు, సైమన్ కమీషన్ నివేదిక ఆధారంగా, కేంద్రంలో సమాఖ్య రాజ్యాన్ని, రాష్ట్రాల్లో సంపూర్ణ స్వపరిపాలనను ఏర్పాటుచేస్తూ, 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రవేశపెట్టారు. అనేక లోపాలు ఉన్న ఈ చట్టం, ప్రజలను తృప్తి పర్చలేదు. ఐనప్పటికి, ఈ చట్టంలోని ముఖ్యాంశాలు ఆధునిక రాజ్యాంగానికి మార్గదర్శకమైనాయి.

## 20.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. తొలి రాజ్యాంగ సంస్కరణలకు దారితీసిన పరిస్థితులను చర్చించండి.

2. 1858 నుండి 1892 వరకు జరిగిన రాజ్యాంగ సంస్కరణలను క్లుప్తంగా వివరించండి.

3. 1909 శాసన సభల చట్టమందలి ముఖ్యాంశాలను విశ్లేషణాత్మకంగా పరిశీలించండి.

4. 1919 భారత ప్రభుత్వ చట్టమందలి ముఖ్యాంశాలను, అందలి గుణదోషాలను అంచనా వేయండి.

BRAOU

## a) August Declaration
## 1917, 20th August

The Policy of His Majesty's Govt. with which the Govt. of India are in complete accord is that of the increasing association of Indians in every branch of the administration and gradual development of self- governing institutions with a view to the progressive realisation of responsible Govt. in India as an integral part of the British Empire. They have decided that, substantial steps in this direction should be taken as soon as possible. —— Montague

**b) రాష్ట్రాల శాసనసభల ప్రతినిధుల సంఖ్య (మాంట్‌ఫోర్డ్ సంస్కరణలు) భారత ప్రభుత్వ చట్టం - 1919**

| రాష్ట్రం | ఎన్నికలద్వారా ఎన్నుకోబడిన సభ్యులు | ప్రభుత్వంచే నియమించబడిన సభ్యులు | మొత్తం సభ్యులు | ఇతర వివరాలు |
|---|---|---|---|---|
| మద్రాస్ | 98 | 23 - 6 | 127 | – |
| బొంబాయ్ | 86 | 20 - 5 | 111 | – |
| బెంగాల్ | 113 | 20 - 6 | 139 | – |
| సంయుక్తరాష్ట్రాలు (U.P.) | 110 | 18 - 5 | 123 | – |
| పంజాబ్ | 71 | 16 - 6 | 93 | – |
| బీహార్ - ఒరిస్సా | 76 | 18 - 9 | 103 | – |
| మధ్యరాష్ట్రాలు (M.P.) | 53 | 10 - 5 | 68 | – |
| అస్సాం | 38 | 9 - 6 | 53 | – |
| బర్మా | 78 | 15 - 8 | 101 | – |

B R A O U

# భాగం-21 : మత రాజకీయాలు, 1933 - 1947

విషయక్రమం

21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 హిందూ-ముస్లిం సంబంధాలు

21.3 ముస్లిం లీగ్ పునరుద్ధరణ

21.3.1 ఆర్థిక కారణాలు

21.3.2 రాజకీయ కారణాలు

21.4 హిందూ మతతత్వం

21.5 మత కలహాలు

21.6 బ్రిటీష్ ప్రభుత్వ విధానం

21.7 జిన్నా : అతడు నిర్వహించిన పాత్ర

21.8 దేశ విభజన

21.9 సంగ్రహంగా

21.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

21.11 ఉపయుక్త గ్రంథాలు

## 21.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదవడం వల్ల మీరు,

- భారతదేశంలో మత రాజకీయాల విజృంభణ, ముస్లిం లీగ్ పునరుద్ధరణ, అందుకై దోహదం చేసిన పరిస్థితులను వివరించగలగాలి.
- హిందూ ముస్లిం మతతత్వాలు - మతకలహాలు, వాటిని రెచ్చగొట్టిన తీరు, బ్రిటీష్ వారి విధానాన్ని చర్చించగలగాలి.
- జిన్నా అధ్యక్షతన ముస్లిం లీగ్ కోర్కెలు, జిన్నా నిర్వహించిన పాత్రను విశ్లేషించగలగాలి.
- దేశ విభజన, పాకిస్తాన్ ఏర్పాటును వివరించగలగాలి.



BRAOU

పంజాబ్, బెంగాల్‌లో కూడా, భూసంస్కరణలు వివాదాస్పదమైన అంశాలుగా తయారై, కాంగ్రెస్, ముస్లిం లీగ్‌ల మధ్య విభేదాలు కలిగించడానికి మూలమైనాయి. కాంగ్రెస్ ప్రతిపాదించిన ప్రజా సంప్రదింపుల కార్యక్రమాలు (Mass Contact Programme), ఆచరణలోకి రాలేదు. కాంగ్రెస్‌కు తనకు లభించిన మెజార్టీతోబాటు, ముస్లింలలోని దేవబంద్ ఉలేమా వర్గం, అహ్రర్‌లు (పూర్వపు ఖిలాఫత్ వర్గం) వారి సమర్ధన కూడా లభించింది. 1924 లో మహమ్మద్ ఆలీ జిన్నా అధ్యక్షతన ముస్లింలు, తమ హక్కులను తమ భవిష్యత్‌ను పరిరక్షించుకోడానికై వ్యవస్థీకృతం కావాలని ప్రబోధించాడు. క్రమేపి, తీవ్రవాద మతనాయకులైన ఆగాఖాన్, మహమ్మద్ షఫీలవంటి వారిచే ప్రభావితుడయ్యాడు. జాతీయవాద ఉదార భావాలను వదిలి, ముస్లింల ప్రయోజనాలను, వారి భవిష్యత్‌ను పరిరక్షించుటకై ముస్లిం లీగ్‌ను, పునస్సంఘటితపర్చి, ముస్లిం లీగ్ 14 కోర్కెలను ప్రకటించాడు. ముస్లింలకు ఆమోదయోగ్యమైన రాజ్యాంగం అవసరమని తెలియబరచాడు. ముస్లిం లీగ్ కోర్కెల్లో అతి ముఖ్యమైనవి, దేశంలో సమాఖ్య రాజ్యాంగం ఏర్పడాలని, కేంద్ర ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలు ఉండాలని, రాష్ట్ర శాసనసభల్లో $\frac{3}{4}$ సభ్యులు, ఏమతానికి చెందిన వారైనప్పటికి, వారికి ఆమోదయోగ్యంకాని శాసనాన్ని రద్దు చేయాలని, శాసనసభల ఎన్నికలు, మత నియోజకవర్గాల ద్వారా, ఆయా మతవర్గాల ప్రతినిధులచే ఎన్నుకోబడాలని కోరాడు. 1936 తర్వాత, ఈ అభిప్రాయ భేదాలు మరింత ఎక్కువై హిందూ ముస్లిం సామరస్యాన్ని వమ్ము చేశాయి. ఇరువర్గాల మత ద్వేషాలు ఎక్కువై, భయంకరమైన మత కలహాలు సంఘర్షణలు, హత్యలు, దోపిళ్ళు మానభంగాలు, ఆస్తినష్టాలు విపరీతంగా సంభవించాయి. జిన్నా తదితర ముస్లిం నాయకులు మతాన్ని బాహాటంగా ఉపయోగించి, గాంధీ గారి స్వరాజ్యం హిందువుల రాజ్యమని, తమను తుడిచిపెట్టడానికి చేసే ప్రయత్నమని, అభివర్ణించారు. ఈ విధంగా, జాతీయ ఉదారభావాలవల్ల ప్రయోజనం పొందలేమని, ఎన్నికల్లో విజయాలను సాధించలేమని విశ్వసించిన జిన్నా, మతద్వేషాన్ని సాధనంగా ప్రవేశపెట్టి, హిందూ, ముస్లింలు రెండు వేర్వేరు జాతులని వారి మధ్య సఖ్యత కుదిరే అవకాశమేలేదని, ముస్లింలకు తమదంటూ ప్రత్యేక రాష్ట్రం ఉండటమే అవసరమని ప్రకటించాడు. ఈ విధంగా, దేశవిభజనకు, పాకిస్తాన్ స్థాపనకు పునాది వేయడం జరిగింది.

## 21.3 ముస్లిం లీగ్ పునరుద్ధరణ

1863లో అబ్దుల్ లతీఫ్ కలకత్తాలో మహమ్మదీయ సారస్వత సంఘాన్ని స్థాపించి, ముస్లింలలో చైతన్యాన్ని కలిగించడానికై కృషిచేశాడు. ఆ తర్వాత వారిలో, ఆధునిక భావాలను వ్యాపింపచేసిన నాయకుల్లో సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ముఖ్యుడు. మొదట్లో, ఉదార జాతీయతా భావాలు కలిగిన సర్‌సయ్యద్ అహమద్ ఖాన్ 1893లో పూర్తిగా హిందూ వ్యతిరేక ధోరణి నవలంభించాడు. ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి, హిందువులు, ముస్లింలు వేర్వేరు జాతులవారని బాహాటంగా ప్రకటించాడు. ఈ భావనలకు సైద్ధాంతిక రూపాన్ని కల్పించినవాడు, సర్ మహమ్మద్ ఎక్బాల్. ఈ విధంగా, ముస్లిం లీగ్ ఆవిర్భవించింది. 1916 నుండి కాంగ్రెస్‌తో కలసి, లక్నో ఒప్పందం కుదుర్చుకొని, ఖిలాఫత్ ఉద్యమాన్ని నిర్వహించింది. ఆ తర్వాత, ఖిలాఫత్ పదవి రద్దైన తర్వాత, ముస్లిం లీగ్ కార్యకలాపాల్లో స్తబ్ధత ఏర్పడింది. 1924 లో మహమ్మద్ ఆలీ జిన్నా అధ్యక్షతతో ముస్లింలీగ్ పునరుద్ధరించబడింది. లీగ్ లక్ష్యం స్వరాజ్య సాధనమే అయినప్పటికీ, వారు తమకు ఆమోదయోగ్యమైన రాజ్యాంగం ఏర్పడాలని కోరారు. రాజకీయ నాయకుల్లో మతాన్ని ఉపయోగించి, లక్ష్యసాధనలో చతురుడైన జిన్నా ముస్లింలకై 14 ప్రత్యేక (డిమాండ్లను) కోర్కెలను ప్రకటించాడు. భారతీయ ముస్లింలు ఇస్లాం మతాన్ని పునరుజ్జీవింపచేసి, తద్వారా, తమ ఆశయాలను

భూస్వామ్యవర్గాల వారి మధ్య పరస్పర అవగాహన లోపించడం, ఒకరినొకరు విశ్వసించక పోవడంవల్ల, ప్రతివర్గమందలి రైతాంగం, వారి నాశ్రయించిన ప్రజలు, తమ ఆర్థిక వనరులను కాపాడుకొనుటకై, ప్రత్యేక రాజకీయ రక్షణను ఆశ్రయించారు. ఈ విధంగా, ఆర్థికావసరాలు, ఉన్నత విద్యాప్రవృత్తి విద్యావకాశాలు, సమాజంలో తమ ఆర్థిక వనరుల పరిరక్షణకై, తమ తమ మత వర్గాల ద్వారా పురోగమించిన ప్రజలు మతరాజకీయాల నాశ్రయించటం ద్వారా, తమ లక్ష్యసాధన సులభమని గ్రహించి, దానికి ప్రోత్సాహాన్ని కల్పించారు.

## 21.3.2 రాజకీయ కారణాలు

మతతత్వ రాజకీయాలు, వలస రాజ్యపాలనా ఫలితంగా ఆవిర్భవించాయి. వలస దేశాలపట్ల అవలంబించిన ఆర్థిక దోపిడి వల్ల, మధ్య తరగతి ప్రజలు వారి క్రింది శ్రేణులవారు, సామాజిక, ఆర్థిక జీవన స్థాయితో అసంతృప్తులయ్యారు. నిరుద్యోగం, ఆర్థికాభివృద్ధి అవకాశాలు మృగ్యం కావడంతో, నిరాశా నిస్పృహలకు గురైన ఈ వర్గాల వారు, సంఘంలో తమకంటూ ఒక స్థాయి పొందాలని ప్రయత్నించారు. ఆర్థిక స్తోమత, ముఖ్యంగా, ప్రభుత్వోద్యోగాల్లో ఆ రక్షణలు వృత్తి విద్యలైన ఇంజనీరింగ్, వైద్య విద్యాభ్యాసంలో ప్రత్యేక సీట్లు పొందాలనే కోరిక, మధ్య తరగతి వారిలో ప్రబలింది. ఆర్థిక స్తోమత, సంఘంలో గుర్తింపు లభించుటకై, రాజకీయ ప్రాముఖ్యత అవసరమైంది. అందుచేత, వలస ప్రభుత్వం శాసన సభల్లో రాజకీయ సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించినప్పుడు, తమకు ప్రత్యేక స్థానాలు కల్పించాలని, ఈ వర్గం ప్రయత్నించింది. సమాజంలో, ముఖ్యంగా, మధ్య తరగతివారికి విద్యావకాశాలు మెరుగుపడటంతో, రాజకీయ చైతన్యం పెరిగింది. రాజకీయంగా తమదంటూ ఒక వర్గం బలపడాలనే తపన, వారిలో అధికమైంది. అందుకై, ఆర్థిక స్తోమత సాధించాలంటే, రాజకీయంగా స్థానం పొందవలసి ఉంటుందని తెలుసుకొన్నారు. మత వర్గాల సమైక్యతతోనే భూస్వామ్య, ధనిక వర్గాలవారి కబంధ హస్తాలనుండి రక్షించుకోవడానికి సాధ్యమౌతుందని, దానికై, రాజకీయంగా పలుకుబడి గుర్తింపు కావలసి ఉంటుందని గ్రహించారు. జాతీయ పోరాటం 3 దశల్లో, 1920-22, 1930-34, 1942-43 లలో కూడా, వివిధ మత వర్గాల నాయకులు, రాజకీయ ఆధిపత్యం సాధించడం ద్వారా, తమ ఆర్థిక స్థితిని, జీవనాన్ని ఉనికిని కాపాడుకోగలుగతామని భావించారు. 1940-42లో జిన్నా, ముస్లింల ఉనికి ఆర్థిక జీవనపు రక్షణ, ప్రత్యేక రాజకీయ స్థానాన్ని సంపాదిస్తేనే సురక్షితమని ప్రబోధించాడు. ఈ విధంగానే భావించిన ఇతర వర్గాలవారు, శిక్కులు, క్రైస్తవులు కూడా, రాజకీయంగా తమ ప్రత్యేకత కాపాడుకోవటానికి కృషి చేశారు. వారు, తమ తమ మత వర్గాలపేరిట సమైక్యమై, ప్రత్యేక ఆ రక్షణలను కోరడం జరిగింది. మత వర్గాల పేరిట సమైక్యమై, రాజకీయ లబ్ధి పొందడం సులభమని భావించారు. అందుకు, బ్రిటీష్ ప్రభుత్వం అవలంభించిన వలస విధానం, బాగా తోడ్పడింది.

## 21.4 హిందూ మత తత్వం

ముస్లిం మతతత్వ నాయకులు, తమ మత వర్గం ప్రత్యేక జాతీయత గలదని బాహాటంగా ప్రకటించిన తరుణంలో, హిందూ మత వర్గాల నాయకులు కూడా, తమ ప్రత్యేక ఉనికివాదాన్ని పటిష్టంగా సమర్థవంతంగా కొనసాగించారు. వారు, భారతదేశ సమగ్ర ప్రాంతం, జాతీయతకు మూలమని విశ్వసించారు. భారతదేశపు రాజకీయ రంగంలో, తొలిసారిగా మతతత్వాన్ని శక్తివంతంగా ప్రదర్శించినవారు, V.D. సావర్కర్, అతని వాదనను M.S. గోల్వాల్కర్ సమర్థించారు. భారతదేశ భౌగోళిక సమగ్రత భారత

గోవధ విషయమై కల్లోలాలు చెలరేగాయి. వాటిలో, ఇరుపక్షాలవారనేకులు గాయపడ్డారు. కొందరు మరణించారు. 1924 లో గుల్బర్గాలో మత కల్లోలాలు చెలరేగి, 15 హిందూ దేవాలయాలు నాశనమైనాయి. నైజాం నవాబ్ వాటి పునరుద్ధరణకై, 25 వేల రూపాయలను మంజూరు చేశాడు.

1925 లో దేశవ్యాప్తంగా, కనీసం 16 సార్లు మతకల్లోలాలు జరిగాయి. వీటన్నింటిలో తీవ్రమైన సంఘటన, కోహట్ వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో జరిగింది. ఈ సంఘటన, హిందూ-ముస్లిం సఖ్యతను దెబ్బతీసింది. సనాతన ధర్మ ప్రచారకులు ప్రచురించారని చెప్పబడిన కరపత్రంలో, ముస్లింలను గూర్చి అసభ్యంగా రాశారనే నెపంతో, గొడవలు ప్రారంభమైనాయి. సనాతన ధర్మసభ కార్యదర్శి జీవన్‌దాస్‌ను ప్రభుత్వం బెయిల్‌పై వదలడంతో, హత్యలు, గృహ దహనాలు, లూటీలు, మానభంగాలు విచ్చలవిడిగా జరిగాయి. వీటిని ఆపే నాథుడు కరువైనాడు. చివరకు, సైన్యం రంగప్రవేశం చేసి హిందువులను రావల్పిండికి తరలించి, శాంతిని స్థాపించగలిగింది. దీనికి నిరసనగా, మహాత్మా గాంధీ, 21 రోజు నిరాహార దీక్ష వ్రతం కొనసాగించాడు. ఈ కల్లోలాలు, చివరకు ఆర్యసమాజ్ ప్రముఖ నాయకుడైన స్వామి శ్రద్ధానందగారి ప్రాణాలను బలిగొన్నాయి. మతోన్మాద పైశాచికత్వం, నాగపూర్, జబల్‌పూర్, ఢిల్లీ మొదలైన ప్రాంతాల్లో విచ్చల విడిగా తాండవించింది. ఈ పట్టణాల్లో, మతోన్మాదులు వీధి పోరాటాలను సాగించారు. 1925 - 26 లలో దేశంలోని అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా, బెంగాల్‌లో 30 సార్లు మత కల్లోలాలు జరిగాయి.

1926లో మోతీలాల్ నెహ్రూ, అబుల్‌కలాం ఆజాద్, మతరహితమైన భారత జాతీయ యూనియన్‌ను స్థాపించాలని సూచించారు. కాని ఆసంస్థ ఏర్పడలేదు. బెంగాల్‌లో అబ్దుల్ రహీం, బెంగాల్ ముస్లిం పార్టీని స్థాపించాడు. భారతదేశమందలి రాజకీయ పార్టీలన్ని మత ప్రాతిపదికపై ఏర్పడ్డవే నని బాహాటంగా ప్రకటించాడు. ఈ విధంగా, మత వైషమ్యాలు తారాస్థాయి నందుకొన్నాయి. కాంగ్రెస్‌తోబాటు ఇతర మితవాద వర్గాలు, హిందూ-ముస్లిం సఖ్యతకై చేసిన యత్నాలు విఫలమైనాయి. స్వాతంత్ర్యోద్యమంలో, దీని ప్రభావం ప్రస్ఫుటంగా కనిపించింది. రౌండ్‌టేబుల్ సమావేశంలో చర్చలు విఫలం కావడం, హిందూ-ముస్లింల మధ్య గల ద్వేషాలను ప్రయోగించి, విభజించి, పాలించే విధానాన్ని బ్రిటీష్ వారవలంభించడం, 1930 లో జిన్నా సత్యాగ్రహోద్యమాన్ని విమర్శిస్తూ, ముస్లింలను దాస్య కూపంలోకి త్రోసే ఉద్యమంలో, తాము చేరబోమని ప్రకటించడం, అతనికి ముస్లింలపై గల పట్టును అధికం చేసింది. అందువల్ల, 1929 నెహ్రూ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ, ముస్లింల 14 కోర్కెలను తెలియబరిచాడు. భారతదేశంలో సమాఖ్య రాజ్యాంగం ఏర్పాటు, రాష్ట్రాలకు ఏకరూపకాధికారాలు ఇవ్వడం, శాసనసభల్లో అల్ప సంఖ్యాకులకు తగినంత ప్రాతినిధ్యం, పంజాబ్, బెంగాల్, వాయవ్య సరిహద్దు రాష్ట్రాల్లో, ముస్లింల మెజార్టీకి భంగం కలిగించే రాష్ట్రాల పునర్నిర్మాణం జరగకూడదని, సింధురాష్ట్రాన్ని బొంబాయి నుండి వేరుచేయాలని, సంపూర్ణ మత స్వేచ్ఛ అన్ని మత వర్గాలవారికి ఇవ్వాలని, ముస్లింల ప్రత్యేక చట్టం, విద్య భాషాసంస్కృతులకు రక్షణ కలిగించాలని కోరాడు. ఈ విధంగా, క్రమేపి ముస్లింలు అనేక సౌకర్యాలు కోరుతూ, కాంగ్రెస్ నుండి పూర్తిగా విడిపోయారు.

## 21.6 బ్రిటీష్ ప్రభుత్వ విధానం

జాతీయ ఉదారవాద ముస్లింలు ప్రాముఖ్యతను కోల్పోయారు. బ్రిటీష్ ప్రభుత్వం కూడా, తన అధికారాన్ని కొనసాగించుటకై, హిందూ-ముస్లిం మత ద్వేషాలను ప్రోత్సహించింది. హిందూ-ముస్లిం

BRAOU

చేరి, బొంబాయ్ ముస్లిం నియోజక వర్గం నుండి ఎన్నికై, ముస్లింలకు ఏకైక ప్రతినిధిగా వ్యవహరించాడు. అప్పటినుండి, ఇతనిలో మార్పు ఆరంభమైంది. 1919 - 20 శాసనోల్లంఘనోద్యమ కాలంలో కాంగ్రెస్‌తో విభేదించి, ఉదార మతవాదంతో ప్రయోజనం లేదని తలచి, మతపరమైన జాతీయతా భావాన్ని ప్రోత్సహించాడు.

1924 లో ముస్లింలీగ్‌ను పునరుద్ధరించి, ముస్లింల హక్కులను రక్షించుటకై పూనుకొన్నాడు. స్వరాజ్య పార్టీకి సహాయాన్ని అందిస్తూనే, బ్రిటీష్ వారితో పోరాడటానికై మరో లక్నో ఒప్పందం వంటిది అంగీకరించబడాలని ఆకాంక్షించాడు. కాని, అతన్ని సమర్థించేవారందరు మత తత్వ వాదులు కావడంవల్ల, క్రమేపి, అతడు మత తత్వం వైపు మొగ్గు చూపడం ఆరంభించాడు.

రాజకీయ చతురుడైన జిన్నా, మత భావాలను రెచ్చగొట్టడం ద్వారా, రాజకీయ ప్రయోజనాలను సాధించడంలో అగ్రగణ్యుడైనాడు. కాంగ్రెస్ సమావేశంలో, నెహ్రూ నివేదికకు అతడు ప్రతిపాదించిన సవరణలు వీగిపోవడంతో, జిన్నా అహం దెబ్బతిన్నది. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ముస్లింలకు వ్యతిరేక చర్యయని, దాన్ని ఎదుర్కోడానికి 1929, మార్చి నెలలో ఢిల్లీలో ముస్లిం లీగ్ సభను ఏర్పాటు చేశాడు. ముసల్మానుల కనీస కోర్కెలుగా, 14 సూత్రాలను ప్రతిపాదించాడు. వాటిలో, భావి రాజ్యాంగం, సమ్మేళన రాజ్యాంగంగా ఏర్పడాలని, రాష్ట్రాలకు మిగులు అధికారాలన్ని సంక్రమించాలని, వాటికి సమానమైన పరిపాలనాధికారాలుండాలని, అల్పసంఖ్యాక వర్గానికి తగిన ప్రాతినిధ్యంతోబాటు, ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పడాలని, పంజాబ్, బెంగాల్ పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రాల్లో, ముసల్మాన్‌ల మెజార్టీకి భంగం కలగకూడదని, బొంబాయి రాష్ట్రం నుండి, సింధురాష్ట్రాన్ని వేరుచేయాలని, ముసల్మాన్‌ల భాషా సంస్కృతుల పరిరక్షణకై, రాజ్యాంగంలో హామీలు కల్పించాలని, కేంద్రం, రాష్ట్రాల్లో, ఏమంత్రివర్గంలోనైనా $\frac{1}{3}$వంతు ముసల్మానులు ఉండాలని, తన డిమాండ్లను ప్రకటించాడు.

నెహ్రూ నివేదిక మరుగున పడడం, జాతీయ ముస్లిం పార్టీ బలహీన పడడంతో, జిన్నాకు ఎదురులేక పోయింది. మత ప్రాతినిధ్యం మరింత విస్తరించాలని ఒత్తిడి తేవడం ప్రారంభించాడు. ఈ విధంగా, హిందూ-ముస్లింల మధ్య సమన్వయావకాశాలు సన్నగిల్లి, వారిమధ్య విభేదాలు తీవ్రమైనాయి. ముసల్మాన్‌లలో ఎన్ని పార్టీలు ఉన్నా, మత ప్రాతినిధ్య విషయంలో మాత్రం, అందరు కలసి పోయారు.

బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని, జిన్నా, ఆలీ సోదరులు తదితరులు హర్షించారు. జాతీయ ముస్లింల ప్రాతినిధ్యాన్ని వారు అంగీకరించలేదు. విభజించి పాలించే విధానాన్ని అనుసరించే బ్రిటీష్ ప్రభుత్వం, దీన్ని హర్షించింది. తమ ప్రయోజనాలకు సరైన రక్షణ కలిగించని రాజ్యాంగం తమకు, ఆమోదయోగ్యం కాదని, సమావేశంలో ప్రతిపాదించే రాజ్యాంగ రక్షణలు, తమకు అనుకూలమైనవో కాదో, నిర్ణయించే అధికారం, ముసల్మాన్ ప్రతినిధులకే ఉండాలని కోరింది. ప్రభుత్వం, ఈ కోర్కెలను చాలావరకు అంగీకరించింది.

రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో, ముస్లింలతో అంగీకారం కుదరాలని, గాంధీగారు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ఈ సమావేశంలో, మధ్యవర్తిగా మాక్డొనాల్డ్ ఇచ్చిన తీర్పు ద్వారా, ముస్లింలకేగాక శిక్కులకు, ఆంగ్లో-ఇండియన్‌లకు, ప్రత్యేక నియోజకవర్గాలు ఇవ్వబడ్డాయి. నిమ్నజాతులవారికి ప్రత్యేక సీట్లను కల్పించారు.

వర్గాలతో కూడిన ఒక సముదాయమని భావించాడు. ఈ విధంగా, మతపరమైన విభేదాలను సృష్టించి, తమ పరిపాలనను కొనసాగించాలనే బ్రిటీష్ ప్రభుత్వ ధ్యేయం, కొన్నాళ్ళ వరకు కొనసాగింది.

హిందూ-ముస్లింల మధ్య సామరస్యం కుదర్చడానికి చేసిన ప్రయత్నాలన్ని విఫలమైనాయి. హిందువులు, ముస్లింలు రెండు ప్రత్యేక జాతులవారని, వారి మధ్య రాజీ కుదిరే ప్రసక్తిలేదని, 1929 నుండి సంభవించిన పరిణామాలు రుజువు పరిచాయి. ఇది చివరకు దేశవిభజనకు దారితీసింది.

మొదట్లో ఆర్థిక, రాజకీయ అవసరాలకై ఉపయోగించిన మత వర్గాల ఏర్పాటు, కాలక్రమంగా బలపడి, హిందూ-ముస్లింల మధ్య పెద్ద అగాధాన్ని సృష్టించింది. ప్రభుత్వోద్యోగాలు, వృత్తి విద్యావకాశాలకై సమీకృత వర్గాలుగా ఏర్పడిన వివిధ జాతులవారు, రాజకీయ ప్రాధాన్యత పొందడం ద్వారా, తమ ప్రయోజనాలను సాధించడానికై కృషిచేశారు.

"రాంసే మాక్డొనాల్డ్ కమ్యూనల్ అవార్డ్" ఈ సమస్యను మరింత జటిలం చేస్తూ, మత కలహాల రూపంలో ప్రకటితమైంది. మొదటి రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతున్న కాలంలో, లండన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థి రహమత్ అలీ అనే యువకుడు, ముస్లింలు అధిక సంఖ్యలో ఉండే రాష్ట్రాలన్నింటిని కలిపి, పాకిస్తాన్ అనే ప్రత్యేక రాజ్యంగా ఏర్పాటు చేయడమే, సమస్యకు పరిష్కారమని సూచించాడు. అదే సమయంలో, అలహాబాద్‌లో సమావేశమైన ముస్లిం లీగ్ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రఖ్యాత తత్వవేత్త, మహమ్మద్ ఇక్బాల్ కూడా ఈలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశాడు. ఈ విధంగా, అఖిలపక్ష సమావేశంలో దేశవిభజనకు పునాదివేయడం జరిగింది.

హిందూ-ముస్లిం మత విభేదాలు, జిన్నా మొండి పట్టుదల, బ్రిటీష్ ప్రభుత్వపు కుటిల రాజనీతి, వివిధ మతవర్గాల నాయకుల స్వార్థ పరత్వం మత రాజకీయాలను బాగా ప్రభావితం చేశాయి. 1937 వరకు, మతతత్వం ఉదారంగా ఉండింది. ఈ విధానంలో, వివిధ మత వర్గాల ప్రయోజనాలు వాటి అవసరాలకు విభిన్నంగా ఉన్నప్పటికీ, అవి ఒకే జాతిగా కలసిమెలసి ఉండేవి. తమ ప్రత్యేక ప్రయోజనాలను కాపాడుకొంటున్నప్పటికీ, సామాన్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. హిందువులు, ముస్లింలు, శిక్కులు, జాతీయ స్రవంతిలో వారు భాగస్వాములయ్యేవారు. కాని, 1937 ఎన్నికల్లో అధిక సీట్లను సాధించలేనందున, జిన్నా, ముస్లింలలో భద్రతా రాహిత్యం, హిందువుల పెత్తనం, వంటి భయాలను కల్పించి, హిందూ-ముస్లింల మధ్య ద్వేషాగ్నికి ఆజ్యం పోశాడు. ఉదార జాతీయతాభావాలుగల ముస్లిం నాయకుల ప్రభావం తగ్గిపోయింది. తీవ్రవాద ముస్లింనాయకులు జాతీయ వాదులను కఠినంగా విమర్శించారు. మౌలానా ఆజాద్ తదితర ముస్లిం జాతీయ నాయకులను, కాంగ్రెస్ పరిచారకులుగా అవహేళన చేశారు. వీరు, మతాన్ని తమ ప్రచార సాధనంగా ఉపయోగించారు. ఈ సందర్భంలో, సరిహద్దు గాంధీగా పేరు గాంచిన ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను కూడా, విమర్శలకు గురిచేయడం జరిగింది. జిన్నా ఇతణ్ణి హిందూత్వానికి విధేయుడై, వీరులైన పఠాన్‌ల శక్తిని నీరుగార్చినాడని, విమర్శించాడు. ఈ విధంగా, తీవ్రరూపం దాల్చిన ముస్లిం మత తత్వ విజృంభణ నెదుర్కొనుటకై మదన్ మోహన్ మాలవ్యా, ఆ తర్వాత, వినాయక్ దామోదర్ సావర్కార్ నాయకత్వంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆవిర్భవించింది. మహారాష్ట్రలో ఆరంభమైన ఈ సంఘ శాఖలు దేశమంతటా విస్తరించాయి. ఈ విధంగా ఏర్పడిన తీవ్రమతోన్మాదంవల్ల, భయంకరమైన మతకల్లోలాలు సంభవించి, తీవ్రమైన ప్రాణ నష్టం, ఆస్తినష్టం, హింసాకాండలు విలయతాండవం చేశాయి. దీంతో, హిందూ

BRAOU

# భాగం-23 : స్వాతంత్ర్య పథంలో భారతదేశం : 1943-47 పోరాటం

విషయక్రమం


23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 స్వాతంత్ర్య సాధన : భారత జాతీయ సైన్య కృషి

23.2.1 భారత జాతీయ సైన్యం

23.2.2 రాస్ బిహారీ బోస్

23.2.3 సుభాస్‌చంద్ర బోస్

23.2.4 స్వాతంత్ర్యానికై భారత జాతీయ సైన్యం జరిపిన పోరాటాలు

23.2.5 భారత జాతీయ సైన్యం : చివరి దశ

23.2.6 భారత జాతీయ సైన్యం : ఒక సమీక్ష

23.2.7 భారత జాతీయ సైనికుల విచారణ : తత్సంబంధిత పరిణామాలు

23.3 భారత నావికుల తిరుగుబాటు

23.4 గాంధీజీ విడుదల : తదుపరి

23.5 రాజాజీ పథకం : గాంధీ-జిన్నా సంప్రదింపులు

23.6 వేవెల్ పథకం : సిమ్లా సమావేశం

23.7 1945-46 ఎన్నికలు

23.8 కాబినెట్ రాయబారం

23.9 మే 16 పథకం పై కాంగ్రెస్, లీగ్‌ల వైఖరి

23.10 తాత్కాలిక ప్రభుత్వం : లీగ్ ప్రత్యక్ష చర్య

23.11 రాజ్యాంగ పరిషత్ సమావేశం

23.12 అట్లీ ప్రకటన

23.13 రాజప్రతినిధి మౌంట్‌బాటన్ : 1947 జూన్ 3 పథకం

23.14 విభజన : స్వాతంత్ర్యం


BRAOU

## 23.2.1 భారత జాతీయ సైన్యం

భారత స్వాతంత్ర్యోద్యమంలో, భారత జాతీయ సైన్యానికి (Indian National Army) ప్రత్యేకమైన స్థానం ఉంది. భారత జాతీయ సైన్యం గురించి మొట్ట మొదట ఆలోచించింది, మోహన్ సింగ్. ఈయన బ్రిటీష్ ఇండియన్ సైన్యంలో ఉద్యోగి. మలయాలో జపాన్ సైన్యం ఎదురుదాడుల్లో, బ్రిటీష్ సైన్యం వెనుకంజ వేస్తుంటే, మోహన్ సింగ్, జపాన్ వారితో కలవడానికి నిశ్చయించాడు. అప్పటి వరకు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా, జపాన్ వలస దేశాల్లోని పౌరులతో మాత్రమే సంబంధాలు పెట్టుకొంటూ వచ్చింది. జపాన్‌కు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా, భారత సైనిక విభాగాన్ని ఏర్పర్చే ఉద్దేశం, అప్పటి వరకూ కలగలేదు.

## 23.2.2 రాస్ బిహారీ బోస్

1941లో తూర్పు రంగంలో యుద్ధం ప్రారంభం కాగానే, అక్కడ నివసిస్తున్న భారతీయుల్లో ఉత్సాహం ఇనుమడించింది. జపాన్, హాంకాంగ్, ఇండోనేషియా, థాయిలాండ్‌లలోని భారతీయులు, అనేక సంఘాలను ఏర్పరచారు. భారతదేశానికి బ్రిటన్‌నుండి విముక్తి కలిగించడం, ఈ సంఘాల లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు రూపం ఇచ్చింది రాస్ బిహారీ బోస్, ఈయన గొప్ప విప్లవవాది. ఆ కారణంగా, బ్రిటీష్ పోలీస్ బలగాలు వెంటబడేసరికి ఆయన 1915 జూన్‌లో జపాన్ పారిపోయి, అక్కడ జపాన్ వనితను వివాహమాడి, జపాన్ పౌరుడయ్యాడు. ఈయన కృషి ఫలితంగా, 1942 మార్చి 28-30 తేదీల మధ్య టోక్యోలో ఒక సమావేశం జరిగింది. భారత జాతీయ సైన్యాన్ని ఏర్పర్చాలని, టోక్యో సమావేశం నిర్ణయించింది. జపాన్‌వారి ఆక్రమణ క్రింద ఉన్న ఆసియా ప్రాంతాల భారతీయులతో, తాత్కాలిక భారత స్వాతంత్ర్య సమితి (Indian Independence League) ఏర్పర్చాలనీ, జూన్ నెలలో అందరు భారతీయులకు ప్రాతినిధ్యం వహించే సమావేశం ఏర్పాటు చేయాలనీ కూడా, టోక్యో సమావేశం నిర్ణయించింది. ఈ నిర్ణయానుసారంగా, 1942 జూన్ 15 నుండి 23 వరకూ, బాంకాంక్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బర్మా, మలయా, థాయ్‌లాండ్, ఇండోచైనా, ఫిలిప్పైన్స్, జపాన్, చైనా, బోర్నియో, జావా, సుమాత్రా, హాంకాంగ్, అండమాన్స్ నుండి, 100 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాస్ బిహారీ బోస్, భారత స్వాతంత్ర్య సమితికి అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. జాతీయ పతాకం ఎగురవేసి, రాస్ బిహారీ లాంఛనంగా, భారత స్వాతంత్ర్య సమితికి ప్రారంభోత్సవం చేశాడు. దీనికి ఒక రాజ్యాంగం కూడా ఏర్పడింది. తక్షణమే, భారతదేశానికి పూర్ణ స్వాతంత్ర్యం సంపాదించడం, తన లక్ష్యమని సమితి ప్రకటించింది. ఈ సమావేశంలో, మొత్తం ముప్పై తీర్మానాలను ప్రతినిధులు ఆమోదించారు. వీటిలో, సుభాస్‌చంద్ర బోస్‌ను వెంటనే తూర్పు ఆసియాకు రమ్మని ఆహ్వానిస్తూ చేసిన తీర్మానం చెప్పుకోతగ్గది.

ఈ మధ్యకాలంలో, భారత జాతీయ సైన్యానికి రూపం అంటూ ఒకటి ఏర్పడింది. 1942 ఫిబ్రవరి 15 న సింగపూర్‌ను జపాన్ సైన్యం ఆక్రమించిన తర్వాత, 40,000 మంది భారత యుద్ధ ఖైదీలు జపాన్ వశమయ్యారు. జపాన్ ప్రభుత్వ ప్రతినిధి మేజర్ ఫ్యూజివారా (Major Fujiwara) ఈ యుద్ధ ఖైదీలను మోహన్ సింగ్‌కు అప్పగించాడు. బ్రిటీష్ వారిని భారతదేశంనుండి తరిమి వేయడానికి యుద్ధ ఖైదీల్లో ఎవరైనా సిద్ధంగా ఉంటే, వారందరూ వచ్చి, భారత జాతీయ సైన్యం (ఆజాద్ హింద్ ఫౌజ్) లో చేరవచ్చని మోహన్ సింగ్ ప్రకటించాడు. 1942 ఆగస్టు చివరి నాటికి, దాదాపు 40,000 మంది యుద్ధ ఖైదీలు మోహన్ సింగ్ క్రింద భారత జాతీయ సైన్యంలో

BRAOU

బోస్, నిరాహార దీక్ష ప్రారంభమైంది. ఆరోగ్యం క్షీణించేసరికి, ఆయన్ని ప్రభుత్వం డిసెంబర్ 5న విడుదల చేసింది. విడుదలైన కొంతకాలం వరకు, ఆయన ఎటువంటి రాజకీయాల్లో పాల్గొనలేదు. 1941 జనవరి 16న, కలకత్తా లోని ఎల్జిన్ రోడ్‌లో ఉన్న స్వగ్రహంనుండి ఆయన అదృశ్యమైనాడు. జనవరి 17 అర్ధరాత్రి బోస్ ఇల్లు వదలి, కారు, రైలులో ప్రయాణంచేసి పెషావర్ చేరుకొన్నాడు. తర్వాత, కాలినడకన, టాంగాలో, కారులో, ట్రక్కులో ప్రయాణం కొనసాగించి, జలాలాబాద్ మీదుగా కాబూల్ చేరుకున్నాడు. 1941 మార్చి 28న, ఇటాలియన్ పాస్‌పోర్ట్‌తో ఆయన మాస్కో వెళ్లి, అక్కడనుండి విమానంలో బెర్లిన్ చేరుకొన్నాడు. కలకత్తానుండి బోస్ బెర్లిన్ చేరిన వైనం, చాలా సంభ్రమాశ్చర్యాలు కలిగించేదిగా ఉన్నదని, ఔరంగజేబ్ కబంధ హస్తాలనుండి శివాజీ తప్పించుకొన్న వైనాన్ని గుర్తు చేసేదిగా ఉందని, ఆర్. సి. మజుందార్ రాశాడు.

బెర్లిన్‌లో హిట్లర్‌కు కుడి భుజంగా వ్యవహరిస్తున్న రిబెన్‌ట్రాప్ (Ribbentrop) బోస్‌ను కలిశాడు. ఈ సమావేశంలో, బోస్ మూడు ప్రతిపాదనలను చేశాడు. అవి : 1) బెర్లిన్ నుండి రేడియో ద్వారా, బోస్ బ్రిటీష్ వ్యతిరేక ప్రసారాలు చేయడం; 2) జర్మనీలో భారత యుద్ధ ఖైదీలుగా ఉన్న వారితో, "స్వతంత్ర్య భారత" సైనిక యూనిట్‌లను ఏర్పర్చడం; 3) వెంటనే అక్షరాజ్యాలు (Axis Powers) భారత స్వాతంత్ర్య ప్రకటన చేయడం. జర్మనీ, ఇటలీలు మొదటి రెండు ప్రతిపాదనలకు అంగీకరించాయి, కానీ, మూడవ ప్రతిపాదనకు తమ ఆమోదాన్ని తెలియచేయలేదు. జర్మనీ, ఇటలీలలోని యుద్ధ ఖైదీలతో, స్వతంత్ర్య భారత సైన్యాన్ని బోస్ నిర్మించాడు. దానిలో, దాదాపు 3,000 మంది చేరారు. కాని, బ్రిటీష్ వారిపై జపాన్‌వారు సాధిస్తున్న విజయాలు, బోస్‌ను ముగ్ధుణ్ణి చేశాయి. అందువల్ల, ఆయన ఐరోపాలోకంటే దూర ప్రాచ్యంలో తన కార్యక్రమాలు నిర్వహిస్తే, లాభసాటిగా ఉంటుందని భావించాడు.

బోస్ 1943 ఫిబ్రవరి 8న ఒక జర్మన్ జలాంతర్గామిలో ప్రయాణమై, బ్రిటీష్ యుద్ధ నౌకలను తప్పించుకొంటూ, మెడగాస్కర్‌కు ఈశాన్యంగా, 400 మైళ్ళలో ఒక ప్రాంతానికి చేరాడు. అక్కడనుండి జపాన్‌వారి జలాంతర్గామిలో, ఆయన సుమాత్రా చేరుకొన్నాడు. సుమాత్రా నుండి బోస్ 1943 జూన్ 13న విమానంలో టోక్యో చేరాడు. జపాన్ ప్రధాని తోజో (Tojo) తో ఆయన సంప్రతింపులు జరిపాడు. భారతదేశం నుండి బ్రిటీష్ వారిని జపాన్ సైన్యాలు తరిమి వేయడం, ఇంకా ఎంతోకాలం పట్టదని, యుద్ధావసరాలు తీర్చుకోవడం తప్ప, భారతదేశం నుండి జపాన్ ఆశించేది ఏమీ లేదని, భారతదేశం స్వతంత్ర్యం కావాలని జపాన్ వాంఛిస్తున్నదని తోజో, బోస్‌కు చెప్పాడు. జపాన్ సైన్యాలు భారతదేశాన్ని ఆక్రమించిన వెంటనే, బోస్ అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడాలని ఆశించాడు. బోస్ 1943 సెప్టెంబర్ 2న సింగపూర్ చేరుకొని, భారత స్వాతంత్ర్య సమితి అధ్యక్ష పదవిని, భారత జాతీయ సైన్యం సర్వ సైన్యాధికారాలను జులై 4న స్వీకరించాడు. తూర్పు ఆసియాలో ఉన్న దాదాపు ముప్పై లక్షల మందికి, ఆవిధంగా బోస్ నాయకుడయ్యాడు. ఆయన్ని ప్రజలు ఆప్యాయంగా 'నేతాజీ' అని పిలవడం మొదలుపెట్టారు. జులై 5న, ఆయన భారత జాతీయ సైన్యం సమర్పించిన సైనిక వందనం తీసుకొన్నాడు. భారత జాతీయ సైనికులకు ఆయన ఉత్తేజకరమైన 'చలో ఢిల్లీ' నినాదాన్ని అందించాడు.

సుభాస్‌చంద్ర బోస్ తర్వాతి చర్య, తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం. ఆసియా ఖండం మొత్తం నుండి ప్రతినిధులు, సింగపూర్ చేరుకొన్నారు. 1943 అక్టోబర్ 21న, సింగపూర్‌లోని కాథె హాల్ (Cathay Hall) లో బహిరంగ సభ జరిగింది. బహిరంగ సభలో పాల్గొనడానికి వచ్చిన భారతీయుల్లో, ఆనందోత్సాహాలు అవధులు దాటాయి. స్వతంత్ర్య, భారత తాత్కాలిక ప్రభుత్వాన్ని

BRAOU

భారత జాతీయ సైన్యానికి చెందిన మరో దళం, జపాన్ సేనతో కలిసి, అస్సాంలోని నాగా కొండల రాజధాని కోహిమాను ఆక్రమించింది. కోహిమా కొండలమీద, భారత పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. భారత జాతీయ సైన్యానికి చెందిన ఇంకో దళం ఇంఫాల్ వైపు పురోగమిస్తూ, బర్మా-ఇండియా సరిహద్దుకు 1944 మార్చ్ 19న దాటి, భారతదేశంలో ప్రవేశించింది, కానీ, అనుకొన్న దానికన్నా ముందుగా వర్షాలు అక్కడ ప్రారంభమై, సరఫరాలు ఆగిపోయాయి. దీనితోబాటు, బ్రిటీష్ సైన్యం వత్తిడి కూడా అధికం అయింది. ఈ కారణాల మూలంగా, జపాన్ సైన్యం, భారత జాతీయ సైన్యం వెనుదిరగవల్సి వచ్చింది.

## 23.2.5 భారత జాతీయ సైన్యం : చివరి దశ

1943 లో మిత్రరాజ్యాలు ఉత్తర, దక్షిణ పసిఫిక్ మహా సముద్ర ప్రాంతాల్లో నౌకలతోనూ, యుద్ధ విమానాలతోనూ ఎదురు దాడులు ప్రారంభించారు. అందువల్ల, జపాన్ తన వైమానిక దళాన్ని బర్మా నుండి దక్షిణ పసిఫిక్ ప్రాంతానికి తరలించింది. బర్మా రంగంలోని తమ సైనికులకు అరణ్య ప్రాంతమైన భూభాగాల గుండా, జపాన్ అతి కష్టం మీద సరఫరాలందించ వలసి వచ్చింది. దానికితోడు, వర్షాలు మామూలుగా గాక, మూడు వారాల ముందు నుంచే పడడం మొదలుపెట్టాయి. ఈ కారణాలవల్ల, జపాన్, భారతదేశ సరిహద్దుల నుండి తన సైన్యాన్ని ఉపసంహరించింది.

1944-45 చలికాలంలో, బ్రిటన్ ఎదురు దాడులను ఉధృతం చేసింది. అరకాన్ బ్రిటీష్ వారి వశమైంది. బ్రిటీష్ సైన్యాలు బర్మా వైపు పురోగమించాయి. జపాన్‌వారు రంగూన్‌ను భారత జాతీయ సైన్యానికి అప్పగించి వెళ్ళిపోయారు. 1945 మేలో భారత జాతీయ సైన్యం నుండి బ్రిటీష్ వారు రంగూన్‌ను వశపర్చుకొన్నారు. బ్రిటీష్ సైన్యం, భారత జాతీయ సైనికుల నుండి ఆయుధాలను వశపర్చుకొని, వారిని యుద్ధ ఖైదీలుగా పట్టుకొంది. దీంతో, ఆగ్నేయాసిలో భారత జాతీయ సైన్యం సాగించిన స్వాతంత్ర్య సమరం అంతమైంది.

బర్మా, బ్రిటీష్ వారి వశమైన తర్వాత, నేతాజీ రంగూన్ వదలి, ఇరవై ఒక్క రోజుల నడకన బాంకాక్ చేరుకొన్నాడు. తరవాత విమానంలో బయలుదేరి, ఆగస్ట్ 18న తైపే చేరుకొన్నాడు. అదే రోజున, తైపేలో విమానమెక్కాడు. ఆ తర్వాత, ఏమి జరిగిందో స్పష్టంగా ఎవరికి తెలియదు. జపాన్ వారు వెలువరించిన ప్రకటన ప్రకారం, బోస్ ఎక్కిన విమానం • అగ్నిప్రమాదానికి గురై నేల కూలింది. బోస్‌కు తీవ్ర గాయాలైనాయి. ఆయన, 1945 ఆగస్ట్ 18 న రాత్రి 8-9 గంటల మధ్య మరణించాడు.

బోస్ మరణవార్తను కొందరు భారతీయులు నమ్మలేదు. ఇది, రాజకీయ వివాదంగా మారింది. కానీ, ఈ విషయంపై విచారణ జరిపిన షా నవాజ్ ఖాన్ కమిటీ, జి.డి. ఖోస్లా ఏక సభ్య కమిషన్, బోస్ మరణించాడనే ధృవీకరించాయి.

## 23.2.6 భారత జాతీయ సైన్యం : ఒక సమీక్ష

ఫాసిజం, కమ్యూనిజంల మధ్య ఏదో ఒకదాన్ని తాను ఎంపిక చేసుకోవల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడితే, తాను కమ్యూనిజాన్నే స్వీకరిస్తానని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పి ఉన్నాడు. కానీ, 'మన శత్రువుకు శత్రువు మన మిత్రుడు' అనే భావంతో, బోస్ భారతదేశ స్వాతంత్ర్యానికై నాజీ జర్మనీ, ఫాసిస్ట్ జపాన్‌ల సహాయాన్ని కోరాడు.

ఉదారంగా వ్యవహరించాలని నెహ్రూ కోరాడు. ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా, ఇటువంటి కోరికనే వెలిబుచ్చారు. యుద్ధం తర్వాత, మొదటిసారిగా, బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటి 1945 సెప్టెంబర్ 21 నుండి 23 వరకు సమావేశమైంది. గట్టి పదజాలంతో యుద్ధఖైదీలకు మద్దతు ప్రకటిస్తూ, కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానం చేసింది. యుద్ధ ఖైదీలను అన్ని విధాలా ఆదుకోడానికి ఒక కమిటీని ఏర్పర్చి, కాంగ్రెస్ విరాళాలను పోగుచేయడం ప్రారంభించింది. దేశంలోని కాంగ్రెస్ వేదికల్లో, యుద్ధ ఖైదీలను విడుదల చేయాలనే నినాదం మార్మోగింది. యుద్ధ ఖైదీలు గొప్ప దేశభక్తులని, స్వరాజ్యం కోసం వారు తమ ప్రాణాలను సైతం పణం పెట్టడానికి సిద్ధపడ్డారని, పత్రికలు వ్యాసాలు, సంపాదకీయాలు వెలువరించాయి. యుద్ధ ఖైదీలకు మద్దతును ప్రకటిస్తున్న అనేక కరపత్రాలు, దేశంలోని అనేక ప్రాంతాల్లో చేతులు మారాయి. 'జైహింద్', 'క్విట్ ఇండియా' నినాదాలు, అజ్మీర్ నగరంలోని గోడలపైన దర్శనమిచ్చాయి. 'రక్తానికి రక్తం', 'శిక్ష పడ్డ ప్రతి యుద్ధ ఖైదీకి ఇరవై మంది ఐరోపీయనులను హతమారుస్తాం' అనే నినాదాలతో, ఢిల్లీ నగర వీధుల్లో కరపత్రాలు, పోస్టర్‌లు కనుపించాయి. 1945 నవంబర్ 12 ను 'భారత జాతీయ సైనిక దినోత్సవం'గానూ, 1945 నవంబర్ 5 నుంచి 11 వరకు 'భారత జాతీయ సైనిక వారోత్సవం'గానూ, ప్రజలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో, వేలాదిమంది పాల్గొన్నారు. యుద్ధ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలనే ఉద్యమానికి ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాస్, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలోని నగరాలు కేంద్రాలైనాయి. ముస్లిం లీగ్, భారత కమ్యూనిస్ట్ పార్టీ, అకాలీలు, జస్టిస్ పార్టీ, యూనియనిస్ట్ పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, హిందూ మహాసభ, శిక్ లీగ్ ముక్త కంఠంతో, యుద్ధ ఖైదీలకు మద్దతు పలికినందువల్ల, ఉద్యమం పాక్షికమైందికాదని, జాతీయమైందని తెలుస్తుంది. రాజకీయ పక్షాలన్నీ, ఈ విషయంపై ఒకే వైఖరి అవలంభించాయని రాజప్రతినిధికి అర్థమైపోయింది.

యుద్ధ ఖైదీలను విడుదల చేయాలని సాగుతున్న ఉద్యమం, జాతీయ స్థాయిలో ఉధృతమయ్యేసరికి, బ్రిటీష్ ప్రభుత్వం సాధారణ సైనికులతో ఉదారంగా వ్యవహరించి, వారి నాయకులను విచారించడానికి నిర్ణయించింది. వీరి తరఫున న్యాయస్థానంలో వాదించడానికి కాంగ్రెస్, భూలాభాయ్ దేశాయి, తేజ్ బహాదూర్ సప్రూ, అసఫ్ అలీలతో ఒక కమిటి ఏర్పరచింది. ఈ కమిటీలో, జవహర్‌లాల్ నెహ్రూ ఒక సభ్యునిగా మాత్రమే వ్యవహరించలేదు. ఆయన, ఏనాడో వదిలి వేసిన 'లాయర్ గౌన్' ధరించి, న్యాయస్థానానికి వచ్చాడు.

1945 నవంబర్ 5న, ఢిల్లీలోని ఎర్రకోటలో మేజర్ జనరల్ షా నవాజ్ ఖాన్, కర్నల్ టి.కె. షెగాల్, కర్నల్ జి. యస్. ధిల్లాన్‌లను ప్రభుత్వం విచారణకు పెట్టింది. వీరు ముగ్గురు యాధృచ్ఛికంగా, వరుసగా ముస్లిం, హిందూ, శిక్కు మతాలకు చెందిన వారు కావడం చేత, వీరి విడుదలకై జరిగిన ఆందోళనలో, వివిధ మతస్తులు ఏకమయ్యారు. హత్యలు, రాజ్యాంగంపై యుద్ధం ప్రకటించడం వీరిపై ప్రభుత్వం మోపిన అభియోగాలు, విచారణ డిసెంబర్ 31న పూర్తి అయింది. ముగ్గురికీ, యావజ్జీవ కారాగార శిక్షలు పడ్డాయి. కానీ, బ్రిటీష్ ఇండియన్ సైన్యానికి సర్వాధికారి ఫీల్డ్ మార్షల్ ఆచెన్‌లెక్ (Field Marshal Auchenlek) యావజ్జీవ శిక్షలను రద్దుపర్చాడు. పై ముగ్గురిని ఉద్యోగాల నుండి బర్తరఫ్ చేయడం, జపాన్ వారి వద్ద ఉన్న కాలానికే, బర్తరఫ్ జీతాలను రద్దు పర్చడం జరిగింది. తర్వాత, ప్రభుత్వం బర్హానుద్దీన్‌ను రాజ్యంపై యుద్ధం ప్రకటించాడనే అభియోగంపై, విచారణకు పెట్టింది. అతడికి కూడా, యావజ్జీవ శిక్ష పడింది, కానీ, ఆచెన్‌లెక్ శిక్షను ఏడు సంవత్సరాలకు తగ్గించాడు.

BRAOU

లక్షలాది కార్మికులు ఈ పిలుపునందుకొని, వీధుల్లోకి వచ్చారు. బొంబాయి నగరంలో పౌర జీవితం అస్తవ్యస్తమైంది. విద్యార్థులు కూడా సమ్మెకు దిగారు.

బొంబాయ్ తర్వాత కరాచీలో నావికుల సమ్మె ఉధృతంగా సాగింది. బొంబాయ్ తిరుగుబాటు గురించిన వార్త, ఆగస్ట్ 19న కరాచీ చేరింది. అక్కడి హెచ్. యం. ఐ. యస్. హిందూస్తాన్ (H.M.I.S. Hindustan) కి చెందిన నావికులు సమ్మెకు దిగారు. మద్రాస్, విశాఖపట్నం, కలకత్తా, కొచ్చిన్, జామ్‌నగర్, అండమాన్స్, బహ్రీన్, ఏడెన్‌లోని నౌకా సైనికులు, బొంబాయ్‌లో ప్రారంభమైన సమ్మెకు మద్దతు పలికారు. మొత్తంమీద, 78 నౌకలు, 20 తీర సైనిక స్థావరాలు, దాదాపు 20,000 మంది నావికులు తిరుగుబాటులో పాల్గొన్నారని ప్రభుత్వ అంచనా. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో, 200 మంది మరణించారు. పరిస్థితి చేయిదాటిపోయే సరికి, 'రాయల్ ఇండియన్ నేవీ' అధికారి అడ్మిరల్ గాడ్‌ఫ్రే (Admiral Godfrey) తిరుగుబాటుదార్లను వెంటనే లొంగిపొమ్మని, లేకపోతే, సైనిక శకటాలతో వారిని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేస్తుందని, రేడియో ద్వారా హెచ్చరించాడు.

పరిస్థితి చేయిదాటిపోయిందని గ్రహించిన వల్లభాయి పటేల్ జోక్యం చేసుకొని, నావికులే గనక లొంగిపోతే, ప్రభుత్వం వారిపట్ల ఉదారంగా వ్యవహరించేటట్లు చూస్తానని హామీ ఇచ్చాడు. దాంతో, తిరుగుబాటు చేస్తున్న నావికులు, బేషరతుగా లొంగిపోయారు.

ఆర్. ఐ. యస్. తిరుగుబాటు ప్రారంభమైన మరు రోజే, అంటే, 1946 ఫిబ్రవరి 19న, బ్రిటీష్ ప్రధాన మంత్రి అట్లీ, కామన్స్ సభ (House of Commons) లోనూ, లార్డ్ పెథిక్ లారెన్స్ (Lord Pethick Lawrence) ప్రభువుల సభ (House of Lords) లోనూ, వేర్వేరు ప్రకటనలు చేస్తూ, భారత రాజ్యాంగ విషయంపై భారత నాయకులతో చర్చలు జరిపేందుకు, ముగ్గురు మంత్రుల రాయబార వర్గాన్ని భారతదేశానికి పంపనున్నట్లు ప్రకటనలు చేశారు. ఈ మంత్రుల రాయబార వర్గానికి 'కాబినెట్ మిషన్' అని పేరు. కాబినెట్ మిషన్ నియామకానికి ఆర్. ఐ. యస్. తిరుగుబాటు ప్రధాన కారణమని కొందరు అభిప్రాయ పడ్డారు.

భారత జాతీయ సైన్యం చర్యలు, ఆర్. యన్. ఐ. తిరుగుబాటు, భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చివరి గొప్ప పోరాటాలు. తర్వాత జరిగింది, అధికార బదిలీ గురించి జరిగిన చర్చలు మాత్రమే. వాటిని గురించి ప్రస్తావించుకొందాం.

## 23.4 గాంధీజీ విడుదల : తదుపరి

1942 ఆగస్ట్, సెప్టెంబర్‌లలో జరిగిన అల్లర్ల తర్వాత, భారతదేశంలో కొంత ప్రశాంతత నెలకొన్నట్లు కనపడింది. కాంగ్రెస్ నాయకులందరూ, జైళ్ళలో ఉన్నందువల్ల ముస్లిం లీగ్, హిందూ మహాసభలు బలం పుంజుకొన్నాయి. ముస్లిం లీగ్ పాకిస్తాన్‌ను ఏర్పర్చడమే, తన ఏకైక లక్ష్య మని ప్రకటిస్తే, దేశ సమైక్యత కాపాడడం, గట్టి కేంద్రాన్ని ఏర్పర్చడం, ఏ వర్గాన్ని దేశంనుంచి విడిపోనీయకుండా చేయడం తన ధ్యేయమని, హిందూ మహాసభ ప్రకటించింది.

1943 అక్టోబర్ 20న లార్డ్ లిన్‌లిత్‌గో రాజప్రతినిధిగా పదవీ విరమణ చేశాడు. ఆయన స్థానంలో, భారతదేశంలో సర్వ సైన్యాధికారిగా పనిచేసిన లార్డ్ వేవెల్ (Lord Wavell), రాజప్రతినిధి అయ్యాడు. 1944 మధ్యకాలంలో, గాంధీజీ మలేరియాతో బాధ పడ్డాడు. జబ్బు నయంకాకపోవడంతో, ఆయన్ని ప్రభుత్వం మే 6న బేషరతుగా విడుదల చేసింది. జూన్ 17న రాజప్రతినిధిని, జైళ్ళలో ఉన్న

BRAOU

బెంగాల్, అస్సాంలలోని ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలను మాత్రమే, పాకిస్తాన్‌లో చేర్చాలని గాంధీజీ వాదించాడు. పాకిస్తాన్‌లో పై ఆరు రాష్ట్రాలు మొత్తంగా చేరిపోవాలని జిన్నా వాదన.

3. ప్రత్యేక ముస్లిం రాజ్యం, భారత స్వాతంత్ర్యానంతరం ఏర్పర్చాలని గాంధీ అభిప్రాయపడితే, సత్వరమే పాకిస్తాన్‌ను ఏర్పర్చాలని జిన్నా పట్టుపట్టాడు.

4. ఉమ్మడి ప్రయోజనాల దృష్ట్యా, విదేశాంగ వ్యవహారాలు, రక్షణ, రవాణాలకు గానూ రెండు రాజ్యాలు ఒప్పందం కుదుర్చుకోవాలని, గాంధీ ప్రతిపాదించాడు. కానీ, ఏ స్వతంత్ర్య రాజ్యానికైనా అవి కీలకాంగాలని, పాకిస్తాన్ సార్వభౌమాధికారాన్ని దృష్టిలో పెట్టుకొని, వాటిని వదులుకొనే ప్రసక్తే లేదని జిన్నా నొక్కిచెప్పాడు.

పై కారణాలవల్ల, గాంధీ-జిన్నా సంప్రదింపులు విఫలమైనాయి. ఈ సంప్రదింపుల వలన, రెండు ఫలితాలు సంభవించాయి: 1) ముస్లింల్లో జిన్నా ప్రతిష్ట పతాకస్థాయికి చేరుకొంది, 2) భారతదేశ సమస్యను హిందువులు, ముస్లింలు కూర్చొని పరిష్కరించుకోలేరని, యుద్ధానంతరం, ఈ సమస్య పరిష్కారానికి బ్రిటీష్ ప్రభుత్వమే చొరవ చూపించాల్సి ఉంటుందని, రాజప్రతినిధికి అర్థమైపోయింది.

## 23.6 వేవెల్ పథకం : సిమ్లా సమావేశం

గాంధీ - జిన్నా సంప్రదింపులు వైఫల్యం చెందినందువల్ల, భారతదేశ సమస్యపై బ్రిటీష్ ప్రభుత్వమే చొరవ చూపించాలనే అభిప్రాయంతో, లార్డ్ వేవెల్ 1945 మార్చి 23న లండన్ చేరుకొన్నాడు. అక్కడాయన రాజ్య కార్యదర్శి (Secretary of State)తో సుదీర్ఘ చర్చలు జరిపాడు. ఈ చర్చల ఫలితంగా, ఒక పథకం రూపం దిద్దుకొంది. భారతదేశ రాజకీయ పక్షాలన్నింటితో సంప్రదింపులు జరపడానికి, ఒక సమావేశం ఏర్పాటు చేయాలని, అందుకుగానూ, జైళ్ళలో ఉన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులందరిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. రాజప్రతినిధి కార్య నిర్వాహక సమితిలో, హిందువులు, ముస్లింలు సమాన నిష్పత్తిలో ఉండాలని, విదేశాంగ వ్యవహారాలను సైతం భారతీయ సభ్యునికి అప్పగించాలని, భారతదేశంలో, బ్రిటీష్ హై కమీషనర్‌ను నియమించాలని, లండన్‌లో నిర్ణయం జరిగింది.

లార్డ్ వేవెల్, లండన్ నుండి ఢిల్లీకి, 1945 జూన్ 4న తిరిగి వచ్చాడు. జూన్ 14న "రాజకీయ పరిస్థితిని చక్కబర్చేందుకు, సంపూర్ణ స్వయం పరిపాలన వైపుకు భారతదేశాన్ని నడిపించేందుకు" తన ప్రతిపాదనలను రేడియో ద్వారా, వేవెల్ వెల్లడించాడు.

లార్డ్ వేవెల్ ప్రతిపాదనలోని ముఖ్యాంశాలు : (1) అన్ని పక్షాల వారికి ప్రాతినిధ్యం కల్పించే, రాజప్రతినిధి కార్యనిర్వాహక సమితిని పునర్నిర్మించేందుకు, సిమ్లాలో జూన్ 25న ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనికి, ఇరవైఒక్క మందిని ఆహ్వానిస్తారు; 2) కార్యనిర్వాహక సమితిలో, హిందువులకు, ముస్లింలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తారు; 3) ఇంతవరకు రాజప్రతినిధి నిర్వహిస్తున్న విదేశాంగ శాఖను, భారత సభ్యునికి అప్పగించడం జరుగుతుంది; 4) ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ పరిధిలోనే, కార్య నిర్వాహక సమితి పనిచేస్తుంది. రాజప్రతినిధికి కార్య నిర్వాహక

## 23.7 1945 - 46 ఎన్నికలు

గత ఆరు సంవత్సరాలుగా సాగుతున్న రెండో ప్రపంచ యుద్ధం, 1945 ఆగస్ట్ 15 న జపాన్ బేషరతుగా లొంగిపోవడంతో, అంతమైంది. దీనికి, కొద్ది కాలం క్రితమే బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 'లేబర్ పార్టీ' (Labour Party) కామన్స్ సభలో స్పష్టమైన మెజారిటీ సంపాదించింది. బ్రిటన్‌లో చర్చిల్ మంత్రివర్గం స్థానే, క్లెమెంట్ అట్లీ ప్రధానమంత్రిగా, లార్డ్ పెథిక్ లారెన్స్ ఇండియా రాజ్య కార్యదర్శిగా లేబర్ ప్రభుత్వం ఏర్పడింది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తామని, లేబర్ పార్టీ ఎన్నికల ప్రచార కాలంలో వాగ్దానం చేసింది. ఆ పార్టీ ఎన్నికల్లో సాధించిన విజయం వల్ల, బ్రిటన్‌లో ప్రజాభిప్రాయం కూడా, భారత స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఉన్నదని తేలిపోయింది.

రెండో ప్రపంచ యుద్ధంవల్ల, ప్రపంచ రూపు రేఖలే మారిపోయాయి. నాజీ జర్మనీ ధ్వంసమైపోయింది. 1945 ఆగస్ట్‌లో జపాన్ లొంగిపోయింది. తూర్పు ఐరోపాలో, కమ్యూనిస్ట్ నాయకత్వం పటిష్టమవుతున్నది. చైనాలో, కమ్యూనిస్ట్‌లు విజయ పరంపర సాధిస్తున్నారు. ఆగ్నేయాసియలో సామ్రాజ్యవాద వ్యతిరేకత, తీవ్రస్థాయికి చేరుకొన్నది. యుద్ధంలో విజయం సాధించినా, బ్రిటన్ ప్రపంచాధిక్యతను కోల్పోయింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ యూనియన్ అగ్రరాజ్యాలయ్యాయి. యుద్ధానంతరం, బ్రిటన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొంది. ఈ కారణాలవల్ల, భారతదేశంలో తన సామ్రాజ్యాన్ని కాపాడుకోవడం అసాధ్యమని బ్రిటన్ గ్రహించింది. భారతదేశంలో తిరుగుబాటు జరగడానికి రంగం సిద్ధంగా ఉన్నదని, అదే గనక సంభవిస్తే, 1942 తిరుగుబాటు కన్నా అది తీవ్రంగా ఉంటుందని, సర్వ సైన్యాధికారి లార్డ్ ఆషిన్‌లెక్ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

మారిన పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించే ఉద్దేశంతో, భారతదేశంలో ఎన్నికలు జరుపుతామని బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర శాసనసభకు 1934లోనూ, రాష్ట్ర శాసనసభలకు 1936 లోనూ, ఎన్నికలు జరిగాయి. తర్వాత ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చింది.

కేంద్ర శాసనసభకు, రాష్ట్ర శాసనసభలకు 1945-46 లో ఎన్నికలు జరిగాయి. ముస్లింలు అధికంగాలేని నియోజక వర్గాల్లో కాంగ్రెస్, ఒక వాయవ్య సరిహద్దు రాష్ట్రం తప్ప, ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న నియోజక వర్గాల్లో, ముస్లిం లీగ్ ఎన్నికల్లో విజయం సాధించాయి. ముస్లిం నియోజక వర్గాల్లో, 1937లో లీగ్ 24% నియోజక వర్గాలను గెల్చుకొంటే, 1946 లో ఆపార్టీ 90% నియోజక వర్గాలను గెల్చుకొన్నది. ఎన్నికల ప్రచారంలో జిన్నా, పాకిస్తాన్ ఏర్పర్చడమే, తన లక్ష్యమని చెప్పాడు, ఎన్నికల ఫలితాలను బట్టి, పాకిస్థాన్ ప్రాతిపదికపైనే ముస్లిం నియోజకవర్గాల్లో అతడు విజయం సాధించినట్లయింది.

## 23.8 కాబినెట్ రాయబారం

1946 మార్చి 15న కామన్స్ సభలో, బ్రిటీష్ ప్రధానమంత్రి క్లెమెంట్ అట్లీ ఒక ప్రకటన చేశాడు. భారతీయుల స్వాతంత్ర్యం హక్కును బ్రిటీష్ ప్రభుత్వం గుర్తిస్తున్నదని, స్వాతంత్ర్య సాధనకు భారతీయులతో బ్రిటీష్ ప్రభుత్వం, అన్ని విధాలా సహకరిస్తుందని అట్లీ తెలియపర్చాడు. రాజ్యాంగాన్ని రూపొందించేందుకుగానూ, భారతీయ నాయకులతో చర్చలు జరపడానికి ముగ్గురు మంత్రులు త్వరలోనే భారతదేశానికి వెళ్ళనున్నారని కూడా అట్లీ ప్రకటించాడు.

## ప్రాతినిధ్య పట్టిక

### సెక్షన్ 'ఎ'

| రాష్ట్రాలు | జనరల్ | ముస్లిం | మొత్తం |
|---|---|---|---|
| మద్రాస్ | 45 | 4 | 49 |
| బొంబాయ్ | 19 | 2 | 21 |
| సంయుక్త రాష్ట్రాలు | 47 | 8 | 55 |
| బీహార్ | 31 | 5 | 36 |
| మధ్య పరగణాలు | 16 | 1 | 17 |
| ఒరిస్సా | 9 | 0 | 9 |
| మొత్తం | 167 | 20 | 187 |

### సెక్షన్ 'బి'

| రాష్ట్రాలు | జనరల్ | ముస్లిం | శిక్కు | మొత్తం |
|---|---|---|---|---|
| పంజాబ్ | 8 | 16 | 4 | 28 |
| వాయువ్య సరిహద్దు రాష్ట్రం | 0 | 3 | 0 | 3 |
| సింధ్ | 1 | 3 | 0 | 4 |
| మొత్తం | 9 | 22 | 4 | 35 |

### సెక్షన్ 'సి'

| రాష్ట్రాలు | జనరల్ | ముస్లిం | మొత్తం |
|---|---|---|---|
| బెంగాల్ | 27 | 33 | 60 |
| అస్సాం | 7 | 3 | 10 |
| మొత్తం | 34 | 36 | 70 |

మొత్తం బ్రిటీష్ ఇండియా ప్రతినిధులు : 292

సంస్థానాలకు కేటాయించిన ప్రతినిధులు : 93

మొత్తం 385

BRAOU

రాజ్యాంగ పరిషత్‌లో కాంగ్రెస్‌కు మెజారిటీ ఉన్నది కాబట్టి, నెహ్రూ ప్రకటన ప్రకారం, కాంగ్రెస్ మే 16 పథకాన్ని మార్చి వేస్తుందని, అందువల్ల, ముస్లింలు హిందువుల నియంతృత్వం క్రింద అణగారి పోవాల్సి వస్తుందని, నెహ్రూ ప్రకటనపై జిన్నా వ్యాఖ్యానించాడు. జిన్నా ఆదేశాన్ని, అనుసరించి, మంత్రివర్గ ప్రతినిధుల ప్రతిపాదనలకు తాము ఇదివరకు తెలియచేసిన ఆమోదాన్ని లీగ్ జులై 29న ఉపసంహరించుకొన్నది. బ్రిటీష్ బిరుదులను త్యజించవల్సిందిగా, లీగ్ తన సభ్యులను కోరింది. తన లక్ష్య సాధనకు 'ప్రత్యక్ష చర్య' కు (Direct Action) దిగడానికి, లీగ్ నిశ్చయించింది. నిజంగా ఇది, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదు. కాంగ్రెస్‌పై వత్తిడి తీసుకొనిరావడానికే, లీగ్ ఈ చర్యకు పూనుకొన్నది. 1946 ఆగస్ట్ 16న "ప్రత్యక్ష కార్యాచరణ దినం" (Direct Action Day) జరపాలని, ముస్లింలకు జిన్నా పిలుపిచ్చాడు. పాకిస్థాన్ ఏర్పాటుకు ఆందోళన, దీనితో ప్రారంభమైంది.

## 23.10 తాత్కాలిక ప్రభుత్వం : లీగ్ ప్రత్యక్ష చర్య

కాంగ్రెస్, లీగ్ ఇరు పక్షాలు అంగీకరిస్తేనే తప్ప, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచే ప్రసక్తి లేదని చెబుతూ వచ్చిన రాజప్రతినిధి, తన వైఖరిని మార్చుకొని, నెహ్రూను తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయవల్సిందిగా ఆగస్ట్ 6న కోరాడు. ఆగస్ట్ 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, బ్రిటీష్ ప్రతినిధుల పథకాన్ని బేషరతుగా ఆమోదించింది. నెహ్రూ జూన్ 10న విలేకరులతో వెలిబుచ్చిన అభిప్రాయాలు, ఆయన వ్యక్తిగతమైనవని, వాటితో తమకు నిమిత్తం లేదని, వర్కింగ్ కమిటీ స్పష్టం చేసింది.

"ప్రత్యక్ష కార్యాచరణ" కు లీగ్ నిర్ణయించిన ఆగస్ట్ 16న కలకత్తాలో, హిందూ-ముస్లిం కలహాలు చెలరేగాయి. వీటికి, 'కలకత్తా మారణకాండ' (The Great Calcutta Killing) అని పేరు వచ్చింది. అప్పటి బెంగాల్ ముఖ్యమంత్రి సుహ్రావర్ది. ఆ రోజు ముఖ్యమంత్రి సెలవు దినంగా ప్రకటించాడని, స్వయంగా 'కంట్రోల్ రూమ్' (Control Room) నుండి అల్లర్లను ప్రేరేపించాడని, అల్లర్లు చేయిదాటి పోయినా, వాటిని అణచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అతడిపైన ఆరోపణలు వచ్చాయి. ఆగస్ట్ 16 నుండి 19 దాకా ఇదివరకెప్పుడు సంభవించనటువంటి మారణహోమం, కలకత్తాలో సంభవించింది. వేలాది మంది మరణించడం, అంతకన్నా ఎక్కువగా క్షతగాత్రులు కావడం జరిగింది. దుకాణాలు, గృహాలు అనూహ్యరీతిలో పరశురామప్రీతి అయ్యాయి.

కలకత్తా మత కలహాలు బీహార్, బొంబాయ్, బెంగాల్‌లోని మరికొన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. బీహార్‌లో పరిస్థితి విషమించింది.

ఇటువంటి పరిస్థితుల్లో, ఆగస్ట్ 24న, నెహ్రూ తాత్కాలిక మంత్రివర్గాన్ని ఏర్పరచాడు. లీగ్ తరపున మంత్రివర్గ సభ్యులను తెలియచేయవల్సిందిగా, జిన్నాను నెహ్రూ కోరాడు. జిన్నా, నెహ్రూ కోర్కెను త్రోసిపుచ్చాడు. రాజప్రతినిధి అధ్యక్షతన నెహ్రూ ఉప ప్రధానిగా ఏర్పాటైన మంత్రివర్గంలో, వల్లభాయి పటేల్, రాజేంద్ర ప్రసాద్, అసఫ్ అలీ, రాజగోపాలాచారి, శరత్‌చంద్ర బోస్, జాన్ మత్తాయి, సర్దార్ బల్‌దేవ్ సింగ్, సి. హెచ్. బాబా, జగ్‌జీవన్‌రామ్, డా. షాఫత్ అహ్మద్ ఖాన్, సయ్యద్ అలీ జహీర్ ఉన్నారు. ముస్లిం లీగ్ కనక మనస్సు మార్చుకొని, మంత్రివర్గంలో చేరదలచినట్లయితే, దానికి గానూ, రెండు స్థానాలను ఖాళీగా ఉంచారు.

BRAOU

ఏది ఏమైనా, ముస్లిం లీగ్ రాజ్యాంగ పరిషత్తును బహిష్కరించినందువల్ల మొదటి, రెండు సమావేశాల్లో, అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. ఒక గాంధీజీ మినహా, గత యాభై ఏళ్ళుగా కాంగ్రెస్‌లో ప్రముఖ పాత్ర నిర్వహిస్తూ వచ్చిన ప్రముఖులందరూ, రాజ్యాంగ పరిషత్‌లో పాల్గొన్నారు. వారిలో, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, మౌలానా అబుల్ కలాం అజాద్, చక్రవర్తుల రాజగోపాలాచార్యి, ఆచార్య కృపలాని, పండిట్ గోవిందవల్లభ్ పంత్ ప్రధానంగా చెప్పుకోతగ్గవారు.

## 23.12 అట్లీ ప్రకటన

ముస్లిం లీగ్ ప్రథమంలో, తాత్కాలిక ప్రభుత్వంలో చేరడానికి నిరాకరించినా, తర్వాత మనస్సు మార్చుకొని, మంత్రివర్గంలో చేరిందని పైన తెలుసుకొన్నాం. లీగ్ మంత్రివర్గంలో చేరడంతో, ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతిష్టంభన ఏర్పడింది. కాంగ్రెస్, లీగ్ మధ్య ఉన్న వైరుధ్యాలే, దీనికి ప్రధాన కారణం. పాకిస్తాన్ ఏర్పర్చడానికే, లీగ్ సభ్యులను మంత్రివర్గంలో జిన్నా చేర్పించాడు. మంత్రివర్గంలో లీగ్ చేరడం వల్ల, ఇరు పక్షాల మధ్య కొద్దిపాటైనా సామరస్యం ఏర్పడలేదు సరిగదా, వైరుధ్యం ఇంకా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా, లీగ్ తరఫున మంత్రివర్గంలో చేరిన వారిలో, ఘజన్‌ఫర్ అలీ ఖాన్, అబ్దుల్ రాబ్ నిష్టార్ మతోన్మాదులు. వీరు బహిరంగంగానే, కాంగ్రెస్ మంత్రులను దుమ్మెత్తిపోశారు. తూర్పు బెంగాల్‌లో జరిగిన సంఘటనలు, పాకిస్తాన్ ఏర్పాటు కోసం దేశం మొత్తంలో జరగబోయే సమరానికి, నాంది ప్రస్తావన మాత్రమేనని, లీగ్ మంత్రులలో ఒకరు బహిరంగ ప్రకటన చేశాడు. ఆర్థిక శాఖ మంత్రి లియాఖత్ అలీఖాన్ కాంగ్రెస్ మంత్రులు సమర్థవంతంగా పనిచేయకుండా చేయడానికి, చేయగలిగినదంతా చేశాడు. అంతేగాక, ముస్లిం లీగ్ రాజ్యాంగ పరిషత్‌లో చేరలేదని కూడా తెలుసుకొన్నాం.

ఇటువంటి పరిస్థితుల్లో, మంత్రివర్గం నుండి లీగ్ వైదొలగాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సర్దార్ వల్లభాయి పటేల్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, రాజప్రతినిధి లీగ్ మంత్రుల నుండి రాజీనామాలు తీసుకోవాలనీ, లేనిపక్షంలో, ప్రభుత్వం నుంచి కాంగ్రెస్ వైదొలగడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించాడు. ఇదే కనక సంభవిస్తే, భారతదేశంలో తీవ్ర సంక్షోభం తలెత్తుతుంది. మత కలహాలు విషమించి, అంతర్యుద్ధం ఏర్పడే ప్రమాదం ఉంది.

ఈ ఉద్రిక్త వాతావరణంలో, 1947 ఫిబ్రవరి 7 న బ్రిటీష్ ప్రధాని క్లెమెంట్ అట్లీ, కామన్స్ సభలో ఒక చారిత్రాత్మక ప్రకటన చేశాడు. అట్లీ ప్రకటనలో క్రిందివి ప్రధానాంశాలు:

1. 1948 జూన్ 30వ తేదీ లోపల బ్రిటన్, భారతదేశంనుండి వైదొలుగుతుంది.

2. ఆలోగా, అన్ని పార్టీలు ఆమోదించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదిస్తే, దాని పర్యవసానంగా ఏర్పడిన ప్రభుత్వానికి, బ్రిటన్ అధికారాన్ని దాఖలుపరుస్తుంది.

3. ఎటువంటి రాజ్యాంగాన్ని ఏర్పర్చక పోతే, రాష్ట్రాల్లో అప్పుడు అధికారంలో ఉన్న వివిధ ప్రభుత్వాలకు అధికారాన్ని అప్పచెప్పడం జరుగుతుంది.

4. ఏ కారణం వల్లనైనా, అదీ సాధ్యంకాని పరిస్థితుల్లో, భారతదేశ ప్రజలకు అత్యంత లాభదాయకమైన ఏ సంస్థకైనా బ్రిటన్ అధికారాన్ని దాఖలుపరుస్తుంది.

ఈ పథకం వెలువడిన వారం రోజుల లోపే, దీన్ని ముస్లిం లీగ్ ఆమోదించింది. పాకిస్తాన్ రెండు భాగాలను తూర్పు పాకిస్తాన్ (ఇప్పటి బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ - కలిపే 800 మైళ్ళ పొడవు దారి కావాలని, మొదట జిన్నా డిమాండ్ చేశాడు. కానీ, దానిని బ్రిటీష్ ప్రభుత్వం తిరస్కరించింది. తరవాత, జిన్నా కూడా, దీనికోసం పట్టుపట్టలేదు. జూన్ 15న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఈ పథకాన్ని ఆమోదిస్తూ తీర్మానించింది. గాంధీ కూడా, దానిమీద ఆమోదముద్ర వేశాడు.

## 23.14 విభజన : స్వాతంత్ర్యం

జూన్ 3 పథకాన్ని అమలుపర్చడానికి ఎంతో చేయవల్సి ఉన్నది. కాలం మాత్రం కొద్దిపాటి. పంజాబ్, బెంగాల్‌లను మత ప్రాతిపదిక మీద విభజించడం సులువైందికాదు. దీనికోసం, ఐదు గురు సభ్యులతో సరిహద్దు నిర్ధారణ సంఘాన్ని నియమించడం జరిగింది. దీనికి, సర్ సిరిల్ రాడ్ క్లిఫ్ (Sir Cyril Radcliff) అధ్యక్షుడు, జూన్ వేసవి దృష్టిలో పెట్టుకొని, జూలైలో పని ప్రారంభిస్తే బాగుంటుందని, సర్ రాడ్ క్లిఫ్ అభిప్రాయపడ్డాడు. దీనికి, మౌంట్‌బాటన్ అంగీకరించలేదు. సరిహద్దు నిర్ధారణ సంఘానికి, పని పూర్తిచేయడానికి, ఐదు వారాల గడువు మాత్రమే పెట్టడం జరిగింది.

సరిహద్దు నిర్ధారణలో ఎన్ని సమస్య లెదురయ్యాయో, ఇక్కడ వాటన్నన్నింటిని వివరించడం అనవసరం. దానికిగాను, ఒక ఉదాహరణ ఇస్తే సరిపోతుంది. భారతదేశానికి ధాన్యాగారం పంజాబ్. నీళ్ళందించే నదులన్నీ, తూర్పు పంజాబ్‌లో ఉన్నాయి. పంట పొలాలు పశ్చిమ పంజాబ్‌లో ఉన్నాయి. కాబట్టి, పంజాబ్‌ను విభజించడంవల్ల గోధుమ పండించే భూములకు, తీరని నష్టం సంభవిస్తుంది. అందువల్ల, పశ్చిమ, తూర్పు పంజాబ్‌ల సరిహద్దు ఏ విధంగా ఉన్నా, పంజాబ్ నీటి వనరుల శాఖ, ఉభయ దేశాల ఉమ్మడి నియంత్రణ క్రింద ఉంటే బాగుంటుందని రాడెక్లిఫ్ సూచించాడు. దానికి, హిందువుల దయాదాతృత్వాల మీద ఆధారపడే ప్రసక్తేలేదని, జిన్నా సమాధానం చెప్పాడు. అందువల్ల, పంజాబ్ పూర్తి విభజన తప్పలేదు. దీనికారణంగా, పంజాబ్ శిక్కులు విపరీతమైన కష్ట నష్టాలు ఎదుర్కొన్నారు. పశ్చిమ పంజాబ్ శిక్కులు ముఖ్యంగా, లయాల్‌పూర్, మాంట్‌గోమరీ జిల్లాలకు చెందిన వారు- తమ సుక్షేత్రమైన భూములను వదలిపెట్టి, తూర్పు పంజాబ్‌కు తరలి రావలసి వచ్చింది. ఈ సమస్యలన్నింటిని అధిగమించి, అనుకొన్నదానికన్నా ముందుగానే, సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ తన కప్పగించిన పని పూర్తిచేసి, ఆగస్ట్ 15న విమానంలో స్వదేశానికి వెళ్ళిపోయాడు.

కార్యాలయాల, ఉద్యోగస్తుల, నిధుల, సైనికుల విభజనలో కూడా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. కానీ, మౌంట్‌బాటన్ స్వంత పర్యవేక్షణ క్రింద ఇది కూడా జరిగింది. మౌలానా ఆజాద్ తన 'ఇండియా విన్స్ ఫ్రీడం' (India Wins Freedom) లో, సైన్య విభజన గురించి ముఖ్యంగా ప్రస్తావించాడు. సైన్యాన్ని వెంటనే విభజించాలా, లేక, రెండు, మూడు సంవత్సరాల పాటు, సైన్యాన్ని ఒకే అధికారం క్రింద ఉంచాలా అనే ప్రశ్న ఉదయించింది. దేశ విభజన తర్వాత, మత కల్లోలాలు ఉద్భృతం కావచ్చు. అటువంటి పరిస్థితి ఏర్పడితే, ఉమ్మడి అధికారం క్రింద సైన్యం ఉంటే బాగుంటుందని, ఆజాద్ భావించాడు. కానీ, ఈ ప్రతిపాదన అటు జిన్నాకుగానీ, ఇటు నెహ్రూకుగానీ ఆమోదయోగ్యంగా లేదు. లార్డ్ మౌంట్‌బాటన్‌కు 'ఛీఫ్ ఆఫ్ ది పర్సనల్ స్టాఫ్' (Chief of the Personal Staff) గా పనిచేస్తున్న లార్డ్ ఇస్మే (Lord Ismay) ఉమ్మడి సైన్యంపై జిన్నాను ఒప్పించడానికి, అన్ని ప్రయత్నాలు చేశాడు. కానీ, జిన్నా తన మొండిపట్టు వీడలేదని; పాకిస్థాన్ ఏర్పడే నాటికే, తన నియంత్రణ క్రింద ముస్లిం సైన్యం ఉండాలని, జిన్నా నిక్కచ్చిగా

BRAOU

నెరవేర్చుకొనే సమయం వచ్చింది. ఆ ప్రతిజ్ఞను పూర్తిగానూ, మొత్తంగానూ మనం నెరవేర్చలేక పోవచ్చు. కానీ, అది దాదాపు నెరవేరిందనాలి. అర్ధరాత్రి పన్నెండు గంటలు కొట్టే సమయంలో, ప్రపంచమంతా నిద్రిస్తున్న సమయంలో, భారతదేశం మేల్కొని, స్వాతంత్ర్యం ప్రకటించుకొంటున్నది. పాత నుండి క్రొత్తకు అడుగువేసే సమయం, ఒకానొక సమయం అంతమయ్యే సమయం, చిరకాలం మౌనం వహించిన జాతి మేల్కొని మాట్లాడుతున్న సమయం, చరిత్రలో బహు అరుదుగా వచ్చే సమయం, ఈనాడు వచ్చింది. ఈ పవిత్ర సమయంలో, భారతదేశ సేవకు, భారత ప్రజల సేవకు ఇంకా మానవాళి ఉన్నతాశయానికి అంకితమవుతామని ప్రతిజ్ఞ చేద్దాం."

## 23.15 సంగ్రహంగా

1. భారత స్వాతంత్ర్య సమరంలో తుది పోరాటాలు, సుభాస్‌చంద్ర బోస్ నాయకత్వంలో భారత జాతీయ సైన్యం జరిపిన సైనిక చర్యలు, భారత నౌకా సైనికులు జరిపిన తిరుగుబాటు.
2. ఆ తర్వాత జరిగినవి అధికార బదలాయింపు విషయంలో జరిగిన చర్చలు, సంప్రదింపులు మాత్రమే.
3. వీటిలో చెప్పుకోతగింది, కాబినెట్ మిషన్ పథకం.
4. గాంధీజీ నాయకత్వంలోని భారత జాతీయ కాంగ్రెస్ రాయితీలతో కూడిన ఎన్ని ప్రతిపాదనలు చేసినా, ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాలతో పాకిస్థాన్‌ను ఏర్పాటు చేయాలని, ముస్లిం లీగ్ నాయకుడు జిన్నా పట్టుపట్టాడు.
5. పాకిస్థాన్‌కోసం ప్రత్యక్ష చర్యకు దిగమని, ముస్లింలకు జిన్నా పిలుపిచ్చాడు. దీనివల్ల, దేశంలో మతకల్లోలాలు చెలరేగాయి.
6. జిన్నా మొండిపట్టు కారణంగా, భారతదేశాన్ని రెండు అధినివేశ రాజ్యాలుగా భారత స్వాతంత్ర్య చట్టంలో విభజించడం జరిగింది.
7. 1947 ఆగస్ట్ 15న భారతదేశం స్వతంత్ర్య రాజ్యంగా అవతరించింది.

## 23.16 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. భారత జాతీయ సైన్యంపై వ్యాసాన్ని రాయండి. భారత జాతీయ సైన్యానికి స్వాతంత్ర్య సమరంలో ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియచేయండి.
2. భారత నౌకా సైనికుల తిరుగుబాటును చర్చించండి.
3. కాబినెట్ మిషన్ పథకంపై విమర్శనాత్మక విశ్లేషణనివ్వండి.
4. భారతదేశ విభజనకు దారితీసిన పరిస్థితులు ఏవి?

**II. క్రింది వాటికి లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. తాత్కాలిక మంత్రివర్గం (1946).

# భాగం-24 : స్వదేశీ సంస్థానాల్లో ప్రజా ఉద్యమాలు

విషయక్రమం


24.0 లక్ష్యాలు

24.1 పరిచయం

24.2 స్వదేశీ సంస్థానాలు : సర్వసమున్నతత్వం

24.3 బ్రిటీష్ రాజమకుటం క్రింద సంస్థానాలు

24.4 సంస్థానాల్లో దుష్పరిపాలన

24.4.1 మైసూర్ సంస్థానం

24.5 సంస్థానాల్లో రాజకీయ జాగృతి

24.6 సంస్థానాలపట్ల కాంగ్రెస్ వైఖరి

24.7 1935 భారత ప్రభుత్వ చట్టం - సంస్థానాలు

24.8 సంస్థానాలపట్ల కాంగ్రెస్ వైఖరిలో మార్పు

24.9 రెండో ప్రపంచ యుద్ధం - సంస్థానాలు

24.10 అధికార బదిలీ - సంస్థాన పాలకుల వైఖరి

24.11 స్టేట్స్ డిపార్ట్‌మెంట్ - సర్దార్ పటేల్

24.12 స్వతంత్ర భారతదేశంలో సంస్థానాల విలీనీకరణ

24.12.1 జునాగఢ్

24.12.2 హైదరాబాద్

24.12.3 కాశ్మీర్

24.13 సంస్థానాల పునర్వ్యవస్థీకరణ

24.14 సంస్థానాల్లో ప్రజాస్వామ్యం అమలు

24.15 సంగ్రహంగా


BRAOU

## 24.2 స్వదేశీ సంస్థానాలు - కంపెనీ సర్వసమున్నతత్వం

బ్రిటీష్ వారికి సర్వసమున్నతత్వం ఏవిధంగా లభించింది తెలుసుకోవడం అవసరం. మొగల్ సామ్రాజ్య పతనానంతరం, భారతదేశంలో రాజకీయంగా ఏర్పడ్డ సంక్షోభాన్ని తొలగించి, ఏకీకరణ సాధించగల శక్తి, ఒక మహారాష్ట్రులకు మాత్రమే ఉన్నది. శక్తివంతమైన హిందూరాజ్యాన్ని పునః ప్రతిష్ఠించిన ఘనత, శివాజీకి చెందుతుంది. కాని, అతడి వారసులు సమర్థులు కానందువల్ల, మహారాష్ట్ర రాజ్యాన్ని పీష్వాలు తమ నియంత్రణ క్రిందకు తెచ్చుకొన్నారు. మహారాష్ట్ర రాజ్య కూటానికి పీష్వాలు నాయకత్వం వహించి, దానికి పటిష్టత చేకూర్చారు. కానీ, కుట్రలు కుహకాలతో వారు సతమతమైనందవల్లా; సింధియా, హోల్కార్‌ల మధ్య నిరంతరం తగాదాలు సంభవించినందువల్లా, మహారాష్ట్ర ఏకీకరణకు తీవ్ర విఘాతం ఏర్పడింది. తాము జయించుకొన్న ప్రాంతాల్లో వారు, 'చౌత్', 'సర్దేశ్‌ముఖి' అనే పన్నులను ప్రజలను నిలదీసి వసూలు చేశారు. దీనివల్ల, పాలిత ప్రజలలో వారిపట్ల శత్రుభావం ఏర్పడింది.

ఇటువంటి గందరగోళ పరిస్థితుల్లో, వ్యాపార నిమిత్తం, ఇంగ్లీష్ వారు, ఫ్రెంచ్ వారు, భారతదేశంలో ప్రవేశించారు. ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ (English East India Company) ఆనాటి ఐరోపా సంస్థలన్నింటిలోనూ పెద్దది. దానికున్న ప్రత్యేక సదుపాయాలతోనూ, ఏర్పడిన అనుకూల పరిస్థితులతోనూ, ఇంగ్లీష్ కంపెనీ, ఫ్రెంచ్‌వారిని ఇండియా నుండి తరిమివేసి, ఇక్కడ గుత్త (monopoly)ను సంపాదించుకోగల్గింది.

భారతదేశంలో, ఆంగ్ల రాజ్య స్థాపన, ప్రత్యేక పరిస్థితుల్లో జరిగింది. మొదట, అది ఒక ఫ్యాక్టరీ స్థాపనతో ప్రారంభమైంది. తర్వాత కంపెనీ అధికారం ఒక రాష్ట్రానికి వ్యాపించింది. అది, చివరకు సామ్రాజ్యమైంది. కంపెనీ రాజ్య విస్తరణకు, కంపెనీ ఏజెంట్లు ముఖ్య కారకులు. ఇంగ్లండ్‌లోని వారి పై అధికారులు, కంపెనీ రాజ్య విస్తరణకు ఎటువంటి ఉత్సాహం చూపించలేదు. అంతేగాక, కంపెనీ అధికారులు స్థానిక రాజకీయాల్లో జోక్యం చేసుకోడానికి కూడా, వారు సుముఖంగా లేరు. యుద్ధాలవల్ల లాభాలు తగ్గిపోతాయని, అందువల్ల, కంపెనీ అధికారులు తమ శక్తినంతటిని వర్తక వాణిజ్యాలకే పరిమితం చేసుకోవల్సిందిగా, కోర్ట్ ఆఫ్ డైరెక్టర్‌లు (Court of Directors) స్పష్టంగా సూచించారు. అందువల్ల, తమ ప్రత్యర్థులనుండి రక్షణ కల్పించుకోడానికి, వ్యాపార రంగంలో తాము సాధించుకొన్న ప్రత్యేక హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే, ఈస్ట్ ఇండియా కంపెనీ వారు మొదట్లో, స్థానిక పాలకులతో ఒప్పందాలు కుదుర్చుకొన్నారు. కానీ తర్వాతి కాలంలో, ఈ పరిస్థితి తారుమారైంది.

1798 నుండి 1805 వరకు, ఈస్ట్ ఇండియా కంపెనీ గవర్నర్‌జనరల్‌గా వ్యవహరించిన వెల్లస్లీ కాలంలో, కంపెనీ రాజ్యవిస్తరణ బాగా జరిగింది. భారతదేశ పాలకుల రాజకీయాల్లో జోక్యం చేసుకోవద్దనీ, కంపెనీ ఆర్థిక వనరులను మెరుగుపర్చడంలోనే తన దృష్టినంతా కేంద్రీకరించాలని, వెల్లసీకి అధికారం చేపట్టే ముందు గట్టి సూచనలివ్వడం జరిగింది. కానీ, భారతదేశంలో అడుగుపెట్టగానే, స్థానిక పరిస్థితులను గమనించిన వెల్లస్లీ, రాజ్యవిస్తరణకు పూనుకొన్నాడు. గవర్నర్ జనరల్ పదవిలో ఉన్న ఏడు సంవత్సరాల్లో, అతడు, రాజ్యవిస్తరణకే తన శక్తియుక్తులన్నింటిని వినియోగించాడు.

BRAOU

వచ్చింది. ఇండోర్ అధివాసికి అన్నీ నాజూకుగా ఉండాలి; అందువల్ల, పాలకుడు అన్ని వస్తువులను అతడికోసం, విదేశాలనుండి దిగుమతి చేసుకోవాల్సివచ్చింది. మైసూర్ అధివాసికి గుర్రాలంటే మక్కువ; అందువల్ల, రాజు గుర్రపు పందాలను నిర్వహించి, బహుమతులు పంచిపెట్టాల్సి వచ్చింది.

1833 ఛార్టర్ చట్టం ప్రకారం, కంపెనీ వ్యాపార కార్యక్రమాలను కట్టబెట్టి, పరిపాలనా బాధ్యతలు స్వీకరించింది. సంస్థానాలపట్ల తాను అనుసరిస్తున్న విధానంలో, కంపెనీ మార్పులు చేసుకొంది. తన రాజ్యానికి ఎటువంటి ప్రమాదం లేకుండా చేసుకోవడం, ఆర్థిక వనరులు పెంచుకోవడం, కంపెనీకి ప్రధాన ధ్యేయాలయ్యాయి.

రాజ్యవిస్తరణ కార్యక్రమం డల్హౌసీ (Dalhousie) కాలంలో, ఇంకా వేగం పుంజుకొంది. రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని (Doctrine of Lapse) అనుసరించి, అతడు, సతారా, ఝాన్సీ, సంభాల్ పూర్, భగత్, తదితర రాజ్యాలను ఆక్రమించాడు. దుష్పరిపాలన సాకు చూపించి, డల్హౌసీ అయోధ్య పరిపాలనను స్వీకరించడానికి సమాయత్తమై, 1856 లో అయోధ్యను కంపెనీ రాజ్యంలో విలీనం చేశాడు.

నిర్దాక్షిణ్యంగా జరిగిన రాజ్య విస్తరణ విధానం వల్ల, ఇతర కారణాల వల్ల, 1857 నాటి తిరుగుబాటు ఏ విధంగా జరిగిందో, ఈ కోర్స్ రెండో భాగంలో చదువుకొన్నారు. తిరుగుబాటు వల్ల, ఒక కంపెనీ రాజ్యంలోనే గాకుండా, సంస్థానాల్లో కూడా గొప్ప పరిణామాలు సంభవించాయి.

## 24.3 బ్రిటీష్ రాజ్యమకుటం క్రింద సంస్థానాలు

1857 తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణిచివేయడం జరిగిందని, ఇదివరకే తెలుసుకొన్నాం. సంస్థాన పాలకులలో చాలా మంది కంపెనీ రాజ్యానికి అండగా నిలిచారు. సంస్థానాధీశులే గనక మనకు అండగా నిలవకపోతే, 1857 పెను తుఫానులో మనందరం దూది పింజలుగా ఎగిరిపోయి ఉండేవారమని, కానింగ్ (Canning) ప్రకటించాడు. "నైజాం, శిక్కు రాజ్యాలనే గనక మనం ఆక్రమించి ఉన్నట్లయితే, మనం ఇక్కడ ఉండగలిగేవారమా?" అని ఎల్ఫిన్‌స్టన్ (Elphinstone) ప్రశ్నించాడు. సంస్థాన పాలకులు తమ విశ్వాసపాత్రులనే భావన, ఆంగ్ల రాజకీయవేత్తల్లో కలిగింది. బ్రిటీష్ ప్రయోజనాలను కాపాడడంలో, సంస్థాన పాలకులు బాగా ఉపకరిస్తారనే భావం కూడా, ఆంగ్ల అధికార వర్గాల్లో నాటుకొంది. 1858లో వెలువడిన విక్టోరియా రాణి అధికార ప్రకటనలో ఇది బాగా వ్యక్తమైంది. సంస్థానాధీశుల హక్కులు, గౌరవాలు, మర్యాదలు కాపాడడం తమ విధి అని, రాణి ప్రకటనలో వివరించడం జరిగింది. కంపెనీ పాలన రద్దై, బ్రిటీష్ ఇండియా బ్రిటీష్ రాజమకుటం క్రిందకు వచ్చింది. 'యాక్ట్ ఫర్ బెటర్ గవర్నమెంట్ ఫర్ ఇండియా' (Act for Better Government for India) 1858లోనే అమలుకు వచ్చింది. దీనితో, విక్టోరియా రాణి ప్రకటనకు అధికార రూపం వచ్చింది. సంస్థాన ప్రభువులతో ఈస్ట్ ఇండియా కంపెనీ చేసు కొన్న సంధులన్నింటిని, బ్రిటీష్ రాజమకుటం గౌరవిస్తుందని చట్టంలో ఉన్నది. బ్రిటీష్ రాజ్యవిస్తరణ విధానం అంతమైంది. అప్పటినుండి సంస్థానాలు, ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తిగల భాగాలుగా మనడం ప్రారంభించాయి. లార్డ్ కానింగ్ ఈ విధానాన్ని ఇంకా కొంచెం ముందుకు తీసుకెళ్ళాడు. 1860 ఏప్రిల్ 30న అతడు, స్వదేశీ సంస్థానాధీశులకు దత్తు తీసుకొనే హక్కును

BRAOU

ఒకరో, ఇద్దరో మినహా ఇస్తే తతిమ్మా సంస్థాన పాలకులందరూ, యథాస్థితివాదులు. రాజకీయాల్లో ఎటువంటి మార్పుకైనా వారు బద్ధ వ్యతిరేకులు. వారు, బ్రిటీష్ ఇండియాకు అండగా నిలవడమే, కాకుండా, కొన్ని సందర్భాల్లో దానిలో భాగస్వాములయ్యారు. 1826 లో పాటియాలా మహారాజు, బెనారస్ రాజు, గవర్నర్‌జనరల్ కార్య నిర్వహక మండలి (Governor-General's Executive Council) లో సభ్యులయ్యారు.

ప్రజాస్వామ్యమన్నా, ప్రాతినిధ్య సభలన్నా, సంస్థానాల పాలకులకు గిట్టేది కాదు. లిట్టన్ పత్రికా చట్టానికి వ్యతిరేకంగా, కలకత్తా టౌన్‌హాల్‌లో గొప్ప బహిరంగ సభ జరిగింది. సభలో చేసిన తీర్మానాలకు, దేశం మొత్తం నుండి వచ్చిన ప్రతినిధులు మద్దతును ప్రకటించారు. బెంగాల్ జమీందారులు మాత్రం, లిట్టన్ చట్టానికి వ్యతిరేకంగా ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ, ఎటువంటి సహకారాన్ని అందివ్వ లేదు. ఇక సంస్థాన పాలకుల విషయం, వేరే చెప్పనవసరం లేదు. బ్రిటీష్ ఇండియా ఎటువంటి అప్రజాస్వామిక చర్య తీసుకొన్నా, సంస్థానాలనుండి ఎటువంటి అభ్యంతరం వచ్చేదికాదు సరిగదా, అటువంటి చర్యలకు, సంస్థానాలనుండి పూర్తి మద్దతు లభించేది.

సంఘ సంస్కరణోద్యమానికి కూడా, చాలామంది పాలకులు వ్యతిరేకులు. భారత సంస్కృతికి, నాగరికతకు, కుల వ్యవస్థ అనుకూలంగా ఉన్నదని; కుల వ్యవస్థ నశిస్తే, భారత జీవన విధానానికే ముప్పు వస్తుందని; అందువల్ల, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఎవరైనా ఉద్యమం లేవనెత్తితే, దాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తానని, దర్పంగా మహారాజు ప్రకటించాడు.

భూమి నుండి వస్తున్న ఆదాయంలో చాలావరకు పాలకులే స్వాహా చేస్తున్నందుల్ల, రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. నీటిపారుదల సౌకర్యాల జోలికి పోయిన పాలకులు చాలా అరుదు. సరైన విత్తనాలు, ఎరువులు, నీటి వనరులు లేని కారణంగా, సంస్థానాల్లో వ్యవసాయం బాగా దెబ్బతిన్నది. రైతుల దుర్భర పరిస్థితి జాతీయ వాదులనేగాక, బ్రిటీష్ ఇండియా పాలకులను కూడా ఆకర్షించింది. స్వదేశీ సంస్థానాల నికృష్ట పరిస్థితికి, బ్రిటీష్ ప్రభుత్వమే ఏదే ఒకరోజు సంజాయిషీ చెప్పకోవలసి ఉంటుందని, బ్రిటీష్ రాజనీతిజ్ఞులు అంగీకరించారు.

## 24.4.1 మైసూర్ సంస్థానం

సంస్థానాలన్నింటిలోనూ పరిస్థితి నికృష్టంగా ఉంటే, మైసూర్ సంస్థానంలో మాత్రం, అది భిన్నంగా ఉంది. భారతదేశంలో విలీనం కావడానికి ముందు, మైసూర్, వడయార్ రాజులపాలన క్రింద ఉంది. ఈ వంశ స్థాపన, 1399లో జరిగింది. రెండు సందర్భాల్లో తప్ప, అప్పటినుండి దేశంలో విలీనం అయ్యేవరకూ, మైసూర్ వడయార్ వంశజుల పాలన క్రిందే ఉంది. 1765 లో హైదర్ ఆలీ మైసూర్‌ను ఆక్రమించాడు. అతడి కుమారుడు టిప్పు సుల్తాన్ 1799లో ఇంగ్లీష్ వారి చేతుల్లో ఓడిపోయిన తర్వాత, మైసూర్‌లో హిందూరాజ్య పునః స్థాపన జరిగింది. 1831 లో అక్కడ తిరుగుబాటు సంభవించగా, బ్రిటీష్ వారు ప్రభుత్వాధికారాలను స్వీకరించారు. 1881 మార్చిలో వడయార్ వంశం వారికే, తిరిగి పట్టం గట్టడం జరిగింది. మహారాజా చామ రాజేంద్ర వడయార్ అధికారానికి వచ్చి, 46 సంవత్సరాలు పాలించాడు. ఇతడి కాలంలో, మైసూర్ బాగా పురోగమించింది. భారత స్వాతంత్ర్యానికి ముందు, మైసూర్‌ను పాలించిన శ్రీజయచామ రాజేంద్ర

ప్రవేశపెట్టమంటూ, పాలకులకు పిలుపు ఇవ్వడం జరిగింది. సంస్థానాల ప్రజలు కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించొచ్చు. కానీ, వారు కాంగ్రెస్ పతాకం క్రింద, ఎటువంటి రాజకీయ కార్యక్రమాలను జరపకూడదు. ఎవరైనా తన వ్యక్తిగత హోదాలో గానీ, లేదా, స్థానిక సంఘాల ఆధ్వర్యంలో గానీ, పోరాటాలు జరపవచ్చు. ఈ పోరాటాల వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలకు, కాంగ్రెస్‌కు ఎటువంటి సంబంధం ఉండదు.

చౌరీచౌరా సంఘటన అనంతరం, సహాయనిరాకరణోద్యమం నిలిపి వేసిన తర్వాత, 1923 లో కాంగ్రెస్‌లోని ఒక వర్గం, చిత్తరంజన్ దాస్, పండిట్ మోతీలాల్ నెహ్రూ నాయకత్వంలో, స్వరాజ్య పార్టీని స్థాపించారు. రాష్ట్రాల్లోనూ, కేంద్రంలో ఏర్పడ్డ శాసనసభల్లో ప్రవేశించి, వాటిని పనిచేయకుండా చూడటమే స్వరాజ్ పార్టీ లక్ష్యం. ఆ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో, స్వరాజ్ పార్టీ గణనీయమైన విజయం సాధించింది. బెంగాల్, మధ్య పరగణాల్లో ద్వంద్వ ప్రభుత్వం పనిచేయకుండా, స్వరాజ్ పార్టీ చూడగలిగింది. అధినివేశ ప్రతిపత్తి వెంటనే కల్గించాలని, స్వరాజ్ పార్టీ కేంద్ర శాసనసభలో డిమాండ్ చేసింది. దానమీద చర్చ జరిగేటప్పుడు, అంతరంగిక శాఖ సభ్యుడు (Home Member) సర్ మాల్కం హెయిలీ (Sir Malcolm Hailey) జోక్యం చేసుకొని, "అధినివేశ ప్రతిపత్తి (Dominion Status) స్వదేశీ సంస్థానాలకు కావాలా? లేదా? కావాలనుకొంటే, సంస్థాన పాలకుల అనుమతి కాంగ్రెస్ వారికి లభించిందా?" అని ప్రశ్నించాడు. కావాలనుకొంటే, సంస్థాన పాలకులు ప్రాతినిధ్యం వహించవచ్చని, లేకపోతే, మానుకోవచ్చని సర్ హెయిలీ ప్రశ్నకు మోతీలాల్ నెహ్రూ సమాధానం చెప్పాడు. ఈ సమాధానం, ఆనాటి కాంగ్రెస్ సంస్థానాలపట్ల కాంగ్రెస్ అవలంబించిన వైఖరికి అనుగుణంగా ఉంది.

ఇక్కడ, ఆనాడు గాంధీజీకి సంస్థానాల విషయంలో ఎటువంటి వైఖరి ఉన్నదో పరిశీలించడం అవసరం. 1925 జనవరిలో కథియవార్ రాజకీయ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, ఆయన ఈ విధంగా అన్నాడు: "సంస్థానాలకు, బ్రిటీష్ ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాల్లో ఏ విధంగా జోక్యం లేదో, అదే విధంగా సంస్థాన పాలకులకు, పాలితులకు మధ్య ఉన్న సంబంధాల్లో కూడా, కాంగ్రెస్‌కు జోక్యం లేదు." బ్రిటీష్ ఇండియాకు స్వయం పాలన ఏర్పడితే చాలుననే భావంతో గాంధీజీ ఉన్నాడు.

ఈ విధమైన విధానాన్ని, కాంగ్రెస్ అవలంబించడానికి గల కారణాలను వెదకడం అంత కష్టం కాదు. ఒకే పర్యాయం రెండు రంగాల్లో, అటు బ్రిటీష్ ఇండియా ప్రభుత్వంతోనూ, ఇటు సంస్థానాల పాలకులతోనూ, పోరాటం చేసి, ఎంతవరకు విజయం సాధించగలమా? అనే సందేహం, కాంగ్రెస్ నాయకులకు ఏర్పడింది. అంతేగాకుండా, బ్రిటీష్ ఇండియా, సంస్థానాల మధ్య చాలా వ్యత్యాసాలున్నాయి. సంస్థానాల్లో పౌరస్వేచ్ఛలు లేకపోవడం, రాజకీయ పక్షాలు ఏర్పడక పోవడం, పాలితులకు బ్రిటీష్ ఇండియాలో మాదిరి, రాజకీయ జాగృతి కలగక పోవడం మొదలైన కారణాలవల్ల, కాంగ్రెస్ ఈ వైఖరిని అవలంబించింది.

కానీ, తమ స్వంత శక్తిమీదనే ఆధారపడి, ఉద్యమానికి పూనుకోమని సంస్థాన ప్రజలను కాంగ్రెస్ ప్రోత్సహిస్తూ వచ్చింది. సంస్థానాల్లో ఏర్పడిన సంఘాలతో, కాంగ్రెస్ దగ్గర సంబంధాలు పెట్టుకొంది. ఉదాహరణకు, హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న తెలంగాణాలో, ఆంధ్ర మహాసభ ఉద్భ

ఎక్కువకాలం సాగే పరిస్థితి కాదని మాత్రం, అందరూ గ్రహించారు. అందువల్ల, బ్రిటీష్ ఇండియాలో కాంగ్రెస్ మంత్రివర్గాలు ఏర్పర్చడం, సంస్థాన పాలకులకు హెచ్చరికగా పరిణమించింది.

బ్రిటీష్ ఇండియాలో కాంగ్రెస్ సాధించిన విజయం, సంస్థాన ప్రజలకు ఎంతో ఉత్సాహాన్ని కల్గించింది. వారు కూడా పౌర స్వేచ్ఛలకు, బాధ్యతాయుత పాలనకు ఆందోళన ప్రారంభించారు. మైసూర్, తిరువాన్కూర్, కాశ్మీర్, హైదరాబాద్, మియాపూర్, రాజ్‌కోట్, ఒరిస్సా సంస్థానాల్లో శాంతిభద్రతల సమస్య తీవ్రమైంది. రాంపూర్‌లో పొలిటికల్ ఏజెంట్ మేజర్ బాజల్‌గెట్ (Major Bazzalgette) హత్యకు గురయ్యాడు. మైసూర్‌లో ఆందోళన ఉధృతమైంది. 1937 అక్టోబర్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మైసూర్ పరిస్థితిని సమీక్షించింది. ప్రజా ఉద్యమాన్ని అణచివేస్తున్న మైసూర్ ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెస్ కమిటీ అభిశంసించింది. మైసూర్ సంస్థాన ప్రజలకు ఇతర సంస్థానాల ప్రజలు, బ్రిటీష్ ఇండియా ప్రజలు మద్దతు ప్రకటించాలని కూడా, కమిటీ తీర్మానించింది. కానీ, కాంగ్రెస్ కమిటీ నిర్ణయం గాంధీజీకి అసంతృప్తి కల్గించింది. ఆ నిర్ణయం, మైసూర్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకొన్నట్లేనని, ఆయన భావించాడు. తన భావాలను 'హరిజన్' లో రాసిన వ్యాసంలో, గాంధీజీ వ్యక్తం చేశాడు. గాంధీజీ అభిప్రాయం, హరిజన్‌లో ఆయన రాసిన వ్యాసం, ప్రభుత్వానికి తృప్తిని కలిగించాయి.

## 24.8 సంస్థానాల పట్ల కాంగ్రెస్ వైఖరిలో మార్పు

జైయపూర్‌లో జరిగిన కొన్ని సంఘటనలవల్ల, గాంధీజీ వైఖరిలో మార్పు వచ్చింది. జైయపూర్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పడాలనే కోరిక ద్విగుణీకృతమైంది. సంస్థాన ప్రభుత్వం ఆందోళనను త్యజించి వేయుడానికి, అనేకమందిని అదుపులోకి తీసుకొన్నది. వారిలో, గాంధీజీ ఆంతరంగిక మిత్రుడు జమన్‌లాల్ బజాజ్ ఒకరు. బజాజ్ అరెస్ట్‌ను జాతీయ సమస్యగా పరిగణిస్తానని, గాంధీజీ ప్రకటించాడు. కాంగ్రెస్ వారి అండదండలు లేనందువల్ల, ఆందోళనను అణచివేయగలమని సంస్థాన ప్రభుత్వం భావిస్తే, అది పొరపాటు అవుతుందనీ, జైయపూర్ ప్రజల ఉత్సాహాన్ని అణచివేయగల శక్తి, సంస్థాన ప్రభుత్వానికి లేదని గాంధీజీ స్పష్టంగా చెప్పాడు.

స్వదేశీ సంస్థానాల పట్ల కాంగ్రెస్ వైఖరిలో వచ్చిన మార్పు, 1938 ఫిబ్రవరిలో జరిగిన హరిపురా కాంగ్రెస్ మహాసభలో బాగా కనపడింది. భారతదేశంలో సంస్థానాలను, భాగాలుగా పరిగణిస్తామనీ, బ్రిటీష్ ఇండియాకు ఏ విధమైన రాజకీయ, ఆర్థిక, సాంఘిక స్వేచ్ఛలు కావాలని కోరుకొంటున్నామో, అదే విధమైనవి సంస్థానాలకు కూడా మంజూరు కావాలని డిమాండ్ చేస్తున్నామని, కాంగ్రెస్ మహాసభ తీర్మానించింది. హరిపుర కాంగ్రెస్ సంస్థానాల విషయంలో మరికొన్ని తీర్మానాలు చేసింది: (1) ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో, సంస్థానాల విముక్తి బాధ్యత సంస్థానాల ప్రజల మీదనే ఉంటుంది. (2) సంస్థాన ప్రజలు కేవలం బయటి సహాయం మీదా, కాంగ్రెస్ శక్తి మీదా ఆధారపడితే, అది పొరపాటవుతుంది; (3) ప్రస్తుతం సంస్థానాల ప్రజలకు నైతిక సహకారాన్ని, నైతిక బలాన్ని మాత్రమే కాంగ్రెస్ అందివ్వగలదు; (4) సంస్థానాల్లో వెలసిన కాంగ్రెస్ కమిటీలు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి లోబడి వ్యవహరించాలేగానీ, స్వతంత్రించి వ్యవహరించ కూడదు; (5) వ్యక్తిగత హోదాలో కాంగ్రెస్ వాదులు, సంస్థాన ప్రజలకు సహకారాన్ని అందించొచ్చు.

BRAOU

1939 లోనే అఖిలభారత సంస్థానాల ప్రజాసదస్సుకు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షుడయ్యాడు. దాంతో, సంస్థానాల ఆందోళనలు జాతీయోద్యమ ప్రవాహంలో సంగమం చెందాయి.

సంస్థానాల్లో మౌలిక మార్పులు వస్తేనే తప్ప, అవి మనజాలవని రాజప్రతినిధి లిన్‌లిత్‌గో పాలకులను హెచ్చరించాడు. పెద్ద సంస్థానాలు, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలవని, వచ్చిన బాధంతా చిన్న మధ్యరకం, సంస్థానాలతోనేనని ఆయన భావించాడు. అందువల్ల, వాటిలో బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా ఉండే విధానానికి స్వస్తి చెప్పాలని, వాటిలో పాలనా సంస్కరణలు ప్రవేశపెట్టేటట్లు, సాంవత్సరిక బడ్జెట్‌లు తయారు చేసేటట్లు, నియామకాలు జాగ్రత్తగా జరిగేటట్లు, ఆర్థిక వనరులను సరిగా ఉపయోగించుకొనేటట్లు పాలకులమీద వత్తిడి తీసుకొని రావాలని, రాజప్రతినిధి రాజకీయ శాఖ (Political Department)కు సూచించాడు. సంస్థానాల్లో ఏదో ఒక రకమైన బాధ్యతాయుత పాలన ప్రవేశపెట్టాలని కూడా, లిన్‌లిత్‌గో సూచించాడు. కానీ, రాజప్రతినిధి అభిప్రాయంతో రాజకీయ శాఖ ఏకీభవించలేదు. పాలకులపై బాధ్యతాయుత పాలన విషయంలో, ఎటువంటి వత్తిడి తీసుకొని రావడం భావ్యం కాదని, రాజకీయ శాఖ అభిప్రాయపడింది.

## 24.9 రెండో ప్రపంచ యుద్ధం - సంస్థానాలు

ఇటువంటి పరిస్థితుల్లో, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. పెద్ద రాజకీయ పక్షాలన్నీ సమాఖ్య ప్రభుత్వ విషయంలో అంగీకారానికి రాలేకపోయేటప్పటికి, కేంద్రంలో సమాఖ్య ప్రభుత్వం ఏర్పడలేదు. సంస్థాన పాలకులు, కేంద్ర శాసనసభకు తమ ప్రతినిధులను నామినేట్ చేస్తామని పట్టుపట్టితే, సంస్థాన ప్రతినిధులు ప్రజలచేత ఎన్నుకోబడినవారై ఉండాలని, రాజకీయ పక్షాలన్నీ పట్టు పట్టాయి. 1935 చట్టంలో మౌలిక మార్పులు రావాలని, కాంగ్రెస్ అభిప్రాయపడింది. కాంగ్రెస్ నాయకుల్లో కొందరు, సమాఖ్య ప్రభుత్వాన్ని ఆచరణలో కొంత పరిశీలించవచ్చని సూచించారు. కానీ, వారి మాట చెల్లలేదు.

రెండవ ప్రపంచ యుద్ధంవల్ల, భారతదేశ వనరుల ఆవశ్యకత బ్రిటన్‌కు ఏర్పడింది. సంస్థాన పాలకుల అవసరం కూడా, బ్రిటన్‌కు ఎక్కువైంది. అందువల్ల, బ్రిటీష్ ప్రభుత్వం వారిని ఏ విధంగానూ దూరం చేసుకోదలచలేదు. 1939 సెప్టెంబర్ 11న లార్డ్ లిన్‌లిత్‌గో శాసనసభ నుద్దేశించి ప్రసంగిస్తూ, భారతదేశంలో సమాఖ్య ప్రభుత్వం ఏర్పర్చడమే, బ్రిటన్ తన కర్తవ్యంగా భావిస్తున్నదని, కాని, యుద్ధంవల్ల ఏర్పడ్డ అత్యవసర పరిస్థితి దృష్ట్యా, అది వీలుపడదని, అందువల్ల, దాని ప్రయత్నాలను తాత్కాలికంగా విరమించుకొంటున్నామని ప్రకటించాడు. దాంతో, కేంద్రంలో సమాఖ్య ప్రభుత్వం ఏర్పర్చే విషయంపై తెర పడింది. దానికిగాను జరిగింది, కేవలం హంగామా మాత్రమే!

రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం కావడంతో, భారతదేశంలో పెద్ద మార్పులు వచ్చాయి. కాంగ్రెస్ మంత్రివర్గాలు రాజీనామా చేశాయి. జాతీయోద్యమాన్ని అణచివేయడానికి, ప్రభుత్వ భారత రక్షణ చట్టాన్ని (Defence of India Act) ప్రయోగించింది. సంస్థానాల్లో కూడా, తీవ్ర నిర్బంధాలు విధించడం జరిగింది. చివరకు, 1942 ఆగస్ట్ 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటి సమావేశమై, 'క్విట్ ఇండియా' ఉద్యమానికి పిలుపునిచ్చింది. ఈ ఉద్యమం విషయంలో, సంస్థాన ప్రజలు భాగస్వాములయ్యారు. బాధ్యతాయుత పాలన ఏర్పర్చాలనేగాక, సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలని కూడా, వారు డిమాండ్ చేశారు.

వారిలో, పాటియాలా మహారాజు, గ్వాలియర్ మహారాజు, బరోడా దివాన్ బి. యల్. మిట్టర్, బికనీర్ దివాన్ కె. యం. పణిక్కార్ ఉన్నారు. ఈ చర్చలు ఫలించాయి. రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, రవాణా విషయాల్లో ఇండియన్ యూనియన్‌లో చేరిపోవాలని, ఇరుపక్షాలకు చెందిన ఇతర విషయాల్లో, యథాతథ ఒడంబడికలు, (Standstill Agreements) కుదుర్చుకోవాలని, స్టేట్స్ డిపార్ట్‌మెంట్‌కు సలహా సమితిని ఏర్పర్చాలని పటేల్ సూచించాడు.

జులై 25న మౌంట్‌బాటన్ తన 25 మంది ముఖ్య సంస్థానాల పాలకులను, 75 మంది సంస్థానాల ప్రతినిధులను కలుసుకొన్నాడు. రాజప్రతినిధిగా సంస్థాన పాలకులతో మాట్లాడడం, లార్డ్ మౌంట్‌బాటన్‌కు ఇది చివరిసారి. తమ పాలకులను వదలి ఏవిధంగా ఉండలేరో, అదేవిధంగా, ఇండియాను వదలి వారు బ్రతకలేరని, పాలకులను ఆయన హెచ్చరించాడు. రక్షణ విషయంలో, సంస్థానాలు స్వతంత్ర్యంగా మనలేవు. విదేశాంగ వ్యవహారాలను ఇంతవరకూ నడుపుకోని కారణంగా, వారికి ఈ రంగంలో అనుభవంలేదు. రవాణా విషయంలో వారు ఇండియాలో కలసిపోతే, ఇరు పక్షాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ మూడు శాసనాంశాల్లో, ఇండియన్ యూనియన్‌లో విలీనమైతే, తతిమ్మా వాటిలో పాలకులు స్వతంత్రంగా వ్యవహరించుకోవచ్చు. ఈ మూడు అంశాల్లో, కూడా, వారు ఎటువంటి ఖర్చు భరించనవసరం లేదు. ఆగస్ట్ 15 లోపల ఈ విషయంపై పాలకులు ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని, మౌంట్‌బాటన్‌కు తెలియపరిచాడు.

మౌంట్‌బాటన్ తన అధికార నివాస గృహంలో సంస్థాన పాలకులకు విందులు, వినోదాలు ఏర్పాటు చేశాడు. తనకున్న ఆకర్షణ శక్తిని, యుక్తిని ఆయన బాగా ఉపయోగించి, సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేర్పించడానికి రంగం సిద్ధం చేశాడు. ఇండియన్ యూనియన్‌లో సంస్థానాలన్నింటిని విలీనం చేయడానికి, కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలు చేస్తుంటే, ముస్లిం లీగ్, జిన్నాలు ఈ ప్రయత్నాలను భగ్నం చేయడానికి, చేతనైందల్లా చేశారు. పాకిస్తాన్‌లో చేరిపోతే, కోరినంతా ఇస్తామని, వారు పాలకులకు వాగ్దానం చేశారు. జోధ్‌పూర్, జైసల్మీర్‌లు పాకిస్తాన్‌కు సరిహద్దు సంస్థానాలు. జోధ్‌పూర్, జైసల్మీర్ పాలకులకు జిన్నా తెల్లకాగితంపై సంతకం చేసి, తమకిష్టమైన షరతులను దానిపై రాసుకోమన్నాడు. తర్వాత మీనన్, మౌంట్‌బాటన్‌లు ఈ రెండు సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి, చాలా శ్రమ పడవలసి వచ్చింది.

ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికి నిశ్చయించి, ఎంతో దూరదృష్టిని, దేశభక్తిని, ప్రదర్శించిన వారిలో బికనీర్ మహారాజు సాధుల్ సింగ్, పాటియాలా మహారాజు సర్ యదువీంద్ర సింగ్, బరోడా పాలకుడు సర్ ప్రతాప్ సింగ్ గైక్వాడ్, కొచ్చిన్ మహారాజు, గ్వాలియర్ సింధియా, నవ్‌నాగర్‌కు చెందిన జామ్ సాహెబ్ ముఖ్యులు. ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిరాకరించిన వారిలో, భోపాల్ నవాబ్, తిరువాన్కూర్ మహారాజు, హైదరాబాద్ నవాబ్, ఇండోర్ మహారాజు ముఖ్యులు. ధోల్పూర్, భరత్‌పూర్, బిలాస్పూర్, నభా పాలకులు, తిరువాన్కూర్, భోపాల్ మొదట స్వతంత్ర్య రాజ్యాలుగా ఉండదలచుకొన్నా, అవి కూడా, ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిశ్చయించాయి. అది, ఏ విధంగా జరిగిందో పరిశీలిద్దాం.

ఇండియన్ యూనియన్‌లో చేరకుండా ఉండడానికే నిశ్చయించుకొన్నందువల్ల, మౌంట్‌బాటన్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడంలో అర్థం లేదని, తిరువాన్కూర్ దివాన్ సర్. సి.పి.

BRAOU

ఉన్నాయి. అదే విధంగా, ఇండియన్ యూనియన్‌కు చెందిన ప్రాంతాలు జునాగఢ్ సంస్థానం చేత చుట్టివేయబడి ఉన్నాయి. జునాగఢ్ సంస్థానంలో ఉన్న పుణ్య క్షేత్రాలకు, దేశం మొత్తం నుండి భక్తులు వస్తుంటారు. సంస్థానానికి చెందిన రైల్వేలు, తంతి, తపాలాలతో ముడిపడి ఉన్నాయి. వీటిని, భారత ప్రభుత్వమే నిర్వహిస్తూ ఉన్నది.

జునాగఢ్ నవాబ్ సర్ మహబత్ ఖాన్ రసూల్‌ఖాన్ వింత ప్రవర్తన కలవాడని, ఇతడికి కుక్కలంటే మహాపిచ్చి అని, ఇదివరకే తెలుసుకొన్నాం. ఐక్య కథియవార్ తన లక్ష్యమని చెప్తూ వచ్చినా, నవాబ్ గుజరాత్ పత్రికలలో ఇండియాపట్ల అనుమానం వ్యక్తం చేస్తూ వచ్చాడు. జునాగఢ్, పాకిస్తాన్‌లో చేరిపోతున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ వార్తలు నిజం కావంటూ, దివాన్‌ఖాన్ బహదూర్ అబ్దుల్ ఖాదిర్ మొహమ్మద్ హుస్సేన్, జునాగఢ్ ప్రభుత్వ గజెట్‌లో ఒక ప్రకటన చేశాడు. జూలై 25న మౌంట్‌బాటన్ ఏర్పాటుచేసిన సమావేశానికి నవాబ్ సోదరుడు, సలహాదారుడు అయిన నబీ బక్ష్ జునాగఢ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. నబీ బక్ష్ సమావేశంలో కొన్ని ప్రశ్నలు అడగడం, వాటికి మౌంట్‌బాటన్ సమాధానాలు ఇవ్వడం జరిగింది. జునాగఢ్‌ను ఇండియాలో విలీనం చేయాలని నవాబ్‌కు సలహా ఇస్తానని, మౌంట్‌బాటన్‌కు నబీ బక్ష్ చెప్పాడు. ఇదే విధంగా, అతడు పటేల్‌కు, మీనన్‌కు తెలియపరిచాడు.

కాని, జునాగఢ్ ప్రభుత్వోద్యోగాలలో జరిగిన కొన్ని మార్పులవల్ల, నవాబ్ అసలు నైజం బయటపడింది. ముస్లిం లీగ్‌కు చెందిన సర్ షా నవాజ్ భుట్టోను కరాచీ నుండి పిలిపించి, అతడికి మంత్రివర్గంలో స్థానం కల్పించాడు. 1947 మే లో సర్‌షా నవాజ్ దివాన్ అయ్యాడు. ఇతడు ముస్లిం లీగ్ అభిమాని అయినందువల్ల, జునాగఢ్ పాకిస్తాన్‌లో చేరిపోయే ప్రమాదం ఉన్నదని, నవనాగర్ జామ్ సాహెబ్, ధ్రాన్ గద్రా పాలకుడు ముందుగానే మీనన్‌ను హెచ్చరించారు.

జునాగఢ్‌ను భారతదేశంలో విలీనం చేసే పత్రాలను, నవాబ్‌కు పంపించడం జరిగింది. 1947 ఆగస్ట్ 12 దాకా, వాటికి ఎటువంటి సమాధానం రాలేదు. ఆగస్ట్ 14 లోపల విలీనం జరిగిపోవాలని, దానికిగానూ, సమాధానం పంపించమని వి.పి. మీనన్ నవాబ్‌కు టెలిగ్రాం పంపించాడు. ఈ విషయం, తమ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, సర్ షా భుట్టో సమాధానం ఇచ్చాడు.

నవాబ్, దివాన్‌ల ఎత్తుగడలను పసిగట్టిన సంస్థాన ప్రజల్లో, కదలిక ప్రారంభమైంది. సంస్థానాల ప్రజలు నవాబుకు ఒక మహజర్‌ను సమర్పించారు. జునాగఢ్, పాకిస్థాన్‌లో చేరిపోతే చాలా ప్రమాదాలు సంభవిస్తాయని, భౌగోళిక పరిస్థితులు దానికి అనుకూలంగా లేవని, జనాభాలో అధిక శాతం హిందువులై నందువల్ల, నవాబ్ తలపెట్టిన చర్యకు వ్యతిరేకంగా చివరిదాకా పోరాటం చేస్తారని, కథియవార్‌లో జునాగఢ్‌కు ఉన్న ప్రాముఖ్యం అంతరిస్తుందని, కథియవార్‌లో చిన్న సంస్థానాలు, ఇప్పటివరకూ చెల్లిస్తున్న 'జోర్తాల్బి' అనే కప్పాన్ని ఇకముందు చెల్లించరని, జునాగఢ్ వ్యాపార రంగంలో కూడా పూర్తిగా దెబ్బతింటుందని, ప్రజలు నవాబ్‌ను హెచ్చరించారు.

భౌగోళిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా, ప్రజాభిప్రాయం పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నా, జునాగఢ్‌ను పాకిస్తాన్‌లో విలీనం చేస్తున్నట్లు, నవాబ్ ఆగస్ట్ 15న ఒక అధికార ప్రకటన చేశాడు. ఈ విషయాన్ని నవాబ్ భారత ప్రభుత్వానికి తెలియపర్చలేదు. పత్రికల్లో వెలువడిన వార్తల

BRAOU

వేశారు. కేవలం, 91 మంది మాత్రమే, పాకిస్థాన్‌కు అనుకూలంగా ఓటు వేశారు. ఈ విధంగా, భారతదేశంలో జునాగఢ్ విలీనమైంది.

## 24.12.2 హైదరాబాద్

దేశంలోని సంస్థానాలన్నింటిలోనూ, హైదరాబాద్ సంస్థానం చాలా పెద్దది. దాని విస్తీర్ణం, దాదాపు 83,000 చదరపు మైళ్ళు, జనాభా, కోటీ అరవై లక్షలు. భాషా ప్రాతిపదికమీద సంస్థానాన్ని, మూడు భాగాలుగా విభజించవచ్చు. (1) నూరింట యాభై వంతు తెలంగాణా, (2) నూరింట ఇరవై ఎనిమిదో వంతు మరాఠ్వాడా, (3) నూరింట ఇరవై రెండో వంతు కన్నడ ప్రాంతం. 1951 జనాభా లెక్కల ప్రకారం, తెలుగు మాట్లాడేవారి సంఖ్య, 90,00,000. అంటే, మొత్తం జనాభాలో నూటికి యాభై వంతు మంది తెలుగు మాట్లాడేవారు. మతపరంగా చూస్తే, నూటికి ఎనభై ఎనిమిది మంది హిందువులు. మిగతావారు, ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మతాల వారు.

పాలకుడైన నైజాం, ముస్లిం. హైదరాబాద్ నగరాన్ని మినహాయిస్తే తతిమ్మా సంస్థానంలో ఉర్దూ మాట్లాడేవారు అరుదు. కానీ, నైజాం అన్ని స్థాయిల్లో, ఉర్దూను అధికార భాషగా చేశాడు. న్యాయ స్థానాల్లో ఉర్దూ పరిపాలనా భాష. ఉర్దూ ప్రాథమిక స్థాయినుండి, విశ్వవిద్యాలయ స్థాయి వరకు బోధనా మాధ్యమం. ఉర్దూ, తెలుగు, మరాఠీ, కన్నడం మాట్లాడేవారు, ప్రైవేటు రంగంలోనైనా, మాధ్యమికస్థాయి నుండి పాఠశాలలను తెరవాలంటే, ప్రభుత్వ అనుమతి అవసరం. ఈ కారణాలవల్ల, నిరక్షరాస్యుల సంఖ్య, తొంభైనాలుగు శాతం ఉండేది.

నైజాం నవాబ్ మతోన్మాదం, అతడి పరిపాలనలో కొట్టవచ్చినట్లు కనపడింది. మొత్తం జనాభాలో ముస్లింల శాతం, కేవలం పన్నెండు మాత్రమే అయినప్పటికీ, ఉన్నతోద్యోగాల్లో వారి శాతం, తొంభై. వారు నైజాం అండ చూచుకొని నిరంకుశంగా వ్యవహరించేవారు. పరిపాలనలో పక్షపాతం విపరీతంగా కనపడేది. హిందూ, ముస్లిం పండగలు ఒకేరోజు వస్తే, హిందూ పండగలను నిషేధించి, ముస్లిం పండగలను భారీ ఎత్తులో జరిపేవారు. కానీ, హిందువులపై ప్రదర్శించిన దూకుడు, నైజాం క్రైస్తవుల మీద చూపించలేదు. దానికి అతడి ఉదార వైఖరి కారణం కాదు. బ్రిటీష్ సర్వసమున్నతత్వాన్ని అంగీకరించిన నైజాం నవాబ్, గత్యంతరం లేక, క్రైస్తవుల పట్ల ఉదార వైఖరిని అవలంబించాల్సొచ్చింది.

పరిపాలనా వ్యవస్థ, మధ్యయుగాలనాటి నిరంకుశత్వాన్ని పోలి ఉంది. పత్రికా స్వాతంత్ర్యం అసలు లేదు. పేరుకు మాత్రం, ఒక శాసనసభ ఉండేది. కానీ, దానిలో సభ్యులందరూ నవాబ్ చేత నామినేట్ చేయబడినారు. కార్యనిర్వహణ శాఖ పేరు, 'ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్' (Executive Council). దీనిలో సభ్యులు, దీనికి అధినేత అయిన ప్రధానమంత్రి నవాబు చేత నామినేట్ చేయబడినవారు. న్యాయశాఖ, కార్య నిర్వాహక శాఖ, పైకి మాత్రం వేర్వేరుగా కనపడినాయి, కానీ, వ్యవహారానికి వస్తే, అవి రెండూ ఒకటిగానే పనిచేశాయి. నైజాం సంస్థానానికి ప్రత్యేక కరెన్సీ, ప్రత్యేక కస్టమ్స్ ఉన్నాయి. దీన్ని ఆధారంగా చేసుకొని, సంస్థానం చుట్టూ కస్టమ్స్ కేంద్రాలు వెలిశాయి. కస్టమ్స్ అధికారులవల్ల, పోలీస్ అధికారులవల్ల, సంస్థానంలో అడుగుపెట్టేవారి మీద గట్టి నిఘా ఉండేది. దానికి తోడు, నైజాంకు స్వంత రైల్వే ఉన్నది. ప్రతి స్టేషన్‌లో అడుగుపెట్టేవారి మీద గట్టి నిఘా ఉండేది. దానికి తోడు, నైజాంకు స్వంత రైల్వే ఉన్నది. ప్రతి స్టేషన్‌లో నవాబు కస్టమ్స్ అధికారులు, పోలీసులు ప్రయాణీకులను, చాలా ఇబ్బందులకు గురిచేసేవారు.

BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం

మొదటి సంవత్సరం

పాఠ్యప్రణాళిక

**కోర్స్ - IV : భారత స్వాతంత్ర్యోద్యమం, 1857-1947**

**ఖండం - I : 1857 తిరుగుబాటు**

భాగం - 1 : బ్రిటీష్ పాలనకు ప్రతిఘటన - 1857 పూర్వపు తిరుగుబాట్లు

భాగం - 2 : 1857 తిరుగుబాటు; కారణాలు, స్వభావం, ఫలితాలు

**ఖండం - II : జాతీయతావాద ఆవిర్భావం**

భాగం - 3 : బ్రిటీష్ ఆర్థిక విధానాలు, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలపై ప్రభావం

భాగం - 4 : పాశ్చాత్య విద్య, భావాల ప్రభావం

భాగం - 5 : నూతన సామాజిక వర్గాల ఆవిర్భావం

భాగం - 6 : సాంఘిక, మత సంస్కరణోద్యమాలు

భాగం - 7 : వార్తాపత్రికలు - వ్యాప్తి

**ఖండం - III : జాతీయోద్యమం, 1905 - 1918**

భాగం - 8 : అతివాద యుగావిర్భావం

భాగం - 9 : స్వదేశీ ఉద్యమం

భాగం - 10 : విప్లవోద్యమంలో ఉగ్రవాదుల పాత్ర-పూర్వ రంగం

భాగం - 11 : మతతత్వ ఆవిర్భావం

భాగం - 12 : హోంరూల్ ఉద్యమం

**ఖండం - IV : జాతీయోద్యమం, 1919-1932**

భాగం - 13 : గాంధీజీ రంగప్రవేశం, రౌలట్ సత్యాగ్రహం, జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ, ఖిలాఫత్ ఉద్యమం

B R A O U

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

## మాదిరి పరీక్షా పత్రం

## కోర్స్ - IV : భారత స్వాతంత్ర్యోద్యమం, 1857 - 1947

సమయం : 3 గంటలు | మార్కులు : 100

భాగం - A

**4 x 15= 60**

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. 1817 నుండి 1857 వరకు, భారతదేశంలో జరిగిన గిరిజనుల తిరుగుబాట్లను గురించి వివరించండి.

లేదా

1857 తిరుగుబాటు ప్రాధాన్యతను, భారత స్వాతంత్ర్యోద్యమానికి దాని తోడ్పాటును సమీక్షించండి.

2. భారతదేశంలో పాశ్చాత్య విద్య ప్రగతిని, భారతీయులపై దాని ప్రభావాన్ని పరిగణించండి.

లేదా

19వ శతాబ్దిలో జరిగిన సాంఘిక, మత సంస్కరణోద్యమాల ప్రాముఖ్యతను వర్ణించండి.

3. హోంరూల్ ఉద్యమ లక్ష్యాలను పేర్కొని, దాని కార్యకలాపాలను, సాధించిన ఫలితాలను సమీక్షించండి.

లేదా

క్విట్ ఇండియా ఉద్యమ స్వభావాన్ని తెలిపి, దానిని అణచివేయడంలో బ్రిటీష్ ప్రభుత్వం చేపట్టిన చర్యలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

4. భారత స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మా గాంధీ పాత్రను విశ్లేషించండి.

లేదా

స్వదేశీ సంస్థానాల విలీనీకరణలో సర్దార్ పటేల్ నిర్వహించిన పాత్ర ఎట్టిది?

భాగం - B

**5 x 8=40**

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

5. వ్యవసాయ వాణిజ్యీకరణ అంటే ఏమిటి? రైతులపై దాని ప్రభావాన్ని అంచనా వేయండి.

లేదా

భారత కుటీర పరిశ్రమలు విచ్ఛిత్తి చెందడానికి దారితీసిన పరిస్థితులను తెలపండి.

BRAOU

భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మోప్లా తిరుగుబాటుకు దారితీసిన కారణాలెవ్వి?

2. ముస్లిం మత సంస్కరణోద్యమాల్లో, సర్‌సయ్యద్ అహ్మద్ ఖాన్ పాత్రను విశ్లేషించండి.



BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్స్ - IV : భారత స్వాతంత్ర్యోద్యమం, 1857-1947

## అభ్యాసం - 3

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయాలి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల, మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి, రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

### భాగం - A

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. 1935 భారత ప్రభుత్వ చట్టమందలి ముఖ్యాంశాలను క్లుప్తంగా పేర్కొని, అవి ఆ రాజ్యాంగ సుస్థిరతకు ఎంతవరకు తోడ్పడ్డాయో పరిశీలించండి.
2. భారతదేశంలో మతతత్వ ఆవిర్భావాన్ని తెలిపి, అది ఎటువంటి పరిణామాలకు దారితీసిందో విశ్లేషించండి.

### భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ సిద్ధాంతాలను గూర్చి క్లుప్తంగా రాయండి.
2. భారత జాతీయ సైన్యానికి (INA) భారత స్వాతంత్ర్య సాధనలో ఉన్న విశిష్ట స్థానాన్ని పేర్కొనండి.

BRAOU

BRAOU